

మహోపాధ్యాయ ప్రఖ్యాత జ్యోతిష-వాస్తు శాస్త్రవేత్త
శైవ శాక్తేయ హోమ క్రతు బ్రహ్మ పండిట్

WORLD TOP ORDER ASTROLOGER

## ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి

### శ్రీ సర్వధారి నామ సంవత్సర

# శుభతిథి పంచాంగము

H TM



2008 2009




**పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు**

2వ అంతస్తు, నారాయణ్ నాయక్ కాంప్లెక్స్
గాంధీ జ్ఞాన మందిరం వెనుక, సుల్తాన్ బజార్-కోఠి, హైదరాబాద్.
ఫోన్ : (040) 24758435 సెల్ : 98494-53449


Price Rs. 40.00


సోల్ డిస్ట్రిబ్యూటర్స్
**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**

# ముందుమాట

ప్రియమైన పాఠకులకు,

**ములుగు రామలింగేశ్వర వరప్రసాదు నమస్కారములు**

మీ అందరి నిజమైన ప్రేమాభిమానాలతో జ్యోతిష శాస్త్రంలో నేను చేస్తున్న కృషి మంచి ఫలితాలను ఇస్తుంది. ఈ శాస్త్రం మీద నమ్మకం లేని వాళ్ళు కూడా నమ్మలేని విషయాలు నిజం అయ్యాయి. ఫలించిన జోస్యాల ఘనత, ఈ శాస్త్రాన్ని మనకు అందించిన మహర్షులది. ఫలించని జోస్యాలకు నా పరిజ్ఞాన లోపమే కారణం. ఈ సర్వధారినామ సంవత్సరం ఉగాది 2008 ఏప్రిల్ 7వ తేదీగా నిర్ణయించాము. నిర్ణయ సింధువులోని ప్రతిపదాది తిథి నిర్ణయం, ధర్మసింధువు, కాలామృతం వంటి ప్రామాణిక గ్రంథాల ఆధారంగా ఈ నిర్ణయం చేయడం జరిగింది. నేను చెప్పిన జోస్యాలలో తప్పినవి కూడా ఉన్నాయి. వీలయినంత వరకు ప్రతి సంవత్సరం మీకు ఉపయోగపడే అంశాలు, వ్యాసాలు నివారణోపాయాలు నా పరిజ్ఞానం సహకరించిన మేరకు తెలియజేస్తున్నాను. రుద్రాక్షల విషయమై వాటి మహత్యం, ఆధ్యాత్మిక ప్రాధాన్యత గురించి గత అయిదు సంవత్సరాలుగా తెలియజేస్తున్న విషయం మీకు విదితమే. స్వచ్ఛమైన రుద్రాక్షలు ధరించడం వల్లనే ఉపయోగం ఉంటుంది. మీ జ్యోతిష శాస్త్ర పరమైన సందేహాలకు, కచ్ఛితమైన జాతక చక్రానికి, నిర్మోహమాటమైన జ్యోతిష ఫలితాలకు, శుభప్రదమైన కంకణాల గురించి తెలుసుకొనడానికి శ్రీ శివజ్యోతి జ్యోతిషాలయం ద్వారా తెలియజేయ గలను. అందరి సమస్యలు పరిష్కరించగల సామర్థ్యం, అందరికీ సలహాలు చెప్పగల పరిజ్ఞానము, మహిమ గల వస్తువులు, నా దగ్గరలేవు. అనువంశిక పరిజ్ఞానముతో నాకు తోచిన పరిధిలో, భగవంతుడు అనుగ్రహించిన మేరకు నా పరిజ్ఞానం సహకరించిన మేరకు నిజాయితీగా శాస్త్రకారునిగా నా సేవలు అందించగలను. నేను చెప్పిన ఫలితాలు మీ ముందు ఉన్నాయి. కొన్ని సంవత్సరాలుగా నేను వ్రాసినవి, చెప్పినవి ఏ మేరకు ఫలించాయో! మీకు తెలుసు. ముఖస్తుతి జ్యోతిష ఫలితాలు చెప్పడం మొదటి నుండీ నా విధానానికి వ్యతిరేకం. ఇతరులకు నచ్చినా నచ్చకపోయినా స్పష్టంగా చెప్పడం నా విధానం. అదే విధానంలో ఈ సంవత్సరం పంచాంగంలో నవగ్రహ సంబంధమైన పుస్తకాలలో వివరించాను. ఈ సంవత్సరం మీకు అన్ని విధాలా బాగుండాలని పరమేశ్వరుని ప్రార్థించుచున్నాను. నా రచనలను (బాగుంటే) ఆదరిస్తారని అశిస్తున్నాను.

అస్మత్ గురు పితామహులు, పితామహి, **( కీ.శే.॥ తాత గారు శివశ్రీములుగు నాగలింగయ్య** గారు వారి ధర్మపత్ని మా బామ్మగారు **భ్రమరాంబ** గార్లు) దయావిశేషంతో సంప్రాప్తించిన పరిజ్ఞానముతో జ్యోతిష శాస్త్ర సేవ చేసుకుంటున్నానని ఈ సందర్భంగా మీ అందరి సమక్షంలో పునశ్చరణ చేయుచున్నాను.

**ముఖ్య గమనిక :** ( సిజేరియన్ ముహూర్తాలు, కోడిపందాలకు, గుర్రపు పందాలకు, లాటరీలకు పేకాట, పులిజూదం వంటి విషయాలకు జ్యోతిష శాస్త్ర సలహాలు చెప్పలేను. – దయ ఉంచి అడగద్దు.)

జన విధేయుడు

**సిద్ధాంతి ములుగు రామలింగేశ్వర వరప్రసాదు**

తెలుగువన్.కామ్

# వ్యక్తిగత వివరాలు

పూర్తి పేరు : ..........................................................................................................................

తండ్రి పేరు : ..........................................................................................................................

చిరునామా : ..........................................................................................................................

జన్మ తేది : ..........................................................................................................................

సమయం : ..........................................................................................................................

జన్మస్థలం : ..........................................................................................................................

జన్మనక్షత్రము : ..........................................................................................................................

రాశి : ..........................................................................................................................

వృత్తి : ...............................................................

కార్యాలయం : ...............................................................

చిరునామా : ...............................................................

గోత్రము : ...............................................................

బ్యాంక్ అకౌంట్ : ...............................................................

నెంబర్ : ...............................................................

## రాహుకాల దీపం - ఫలితాలు

దేవాలయంలో ఎండించిన నిమ్మ డొప్పలలో దీపారాధన చేయాలి. గృహంలో చేయవచ్చును. కానీ, నిమ్మ డొప్పలలో వెలిగించరాదు. మరొకరు తప్పనిసరిగా తోడు ఉండాలి. ఎరుపు వత్తులు మంచిది. స్వాతి అష్టమూలికా తైలం దీపారాధన శ్రేష్ఠము. విదేశీ వ్యవహారములు ఈ దీపారాధన వల్ల అనుకూలిస్తాయి.

**స్త్రీలు, పురుషులు చేయవచ్చు, స్త్రీలకే పరిమితం కాదు**

| | | | |
|---|---|---|---|
| సోమవారం – | అధికారదీపం | మంగళవారం – | ఆరోగ్యదీపం |
| బుధవారం – | విద్యా దీపం | గురువారం – | కీర్తి దీపం |
| శుక్రవారం – | ఐశ్వర్య దీపం | శనివారం – | ఆయుష్య దీపం |

ఆదివారం – ఋణ శత్రువిమోచన దీపం

తెలుగువన్.కామ్

**ఇందులో......**


U ఫలించిన జోస్యాలు - వివరాలు

U దైవప్రార్థనలు

U శ్రీ వీరభద్రస్వామి అష్టోత్తర శతనామావళి

U శ్రీ వెంకటేశ్వర స్తోత్రమ్

U శ్రీ రుద్ర కవచమ్

U మహోపాధ్యాయ భాష్యాలు

U పండుగలు-విశేషాలు

U 2008-2009 దినచర్య

U ప్రతిరోజు రాశిచక్రాలు

U రాశిఫలితాలు - స్త్రీలకు ప్రత్యేక రాశి ఫలితాలు

U పంచాంగము (2008-2009)

U ప్రయాణమునకు ఆనందాది యోగములు.

U గౌరి పంచాంగము

U ఆర్థిక వ్యవహారాలకు, విదేశీ వ్యవహారాలకు శుభముహూర్తాలు

U దినచర్య

U రామాయణం, భారతం, భాగవతం చదవలేని వారు రోజూ ఈ శ్లోకాలు చదివినా ఫలితం లభిస్తుంది

U కన్యాదానం చేసిన తండ్రికి వివాహం అయిన తదుపరి కూతురిపై అధికారం ఉంటుందా? లేదా?

U స్నానము వైశిష్ట్యము

U శని సంచార భాష్యాలు

U తత్వవేత్త - తపస్వి - రావణబ్రహ్మ

U వివిధ హోమాలు ఫలితాలు

U తెలుసుకోవలసిన ప్రాథమిక ఆధ్యాత్మిక విషయాలు

U 2008-2030 గ్రహణముల జాబితా

U జనన మరణ సంబంధిత శౌచము (మైల) విషయాలు తెలుసుకోదగిన సంగతులు

U నక్షత్ర జనన ఫలితాలు

U దిక్కులు, దిక్పాలురు వారి వివరములు

U నామ నక్షత్రాలు - నక్షత్ర గణములు

U శ్రీ సర్వధారినామ సంవత్సర శుభముహూర్తాలు

U నవగ్రహముల అనుకూలతకు సులభమైన ఉపాయాలు

U వివిధ నక్షత్రములలో జన్మించిన వారి లక్షణములు

U శ్రీ సర్వధారినామ సంవత్సరము (2008-2009) నందు ముఖ్యమైన పండుగలు

U నవనాయక ఫలితములు

U శుభప్రద కంకణాలు - శక్తివంతమైనవి

U నవగ్రహ సంచార భాష్యాలు 2008-2009
(ఈ సంవత్సరంలో సంభవించబోయే కొన్ని సంఘటనలు)

U న్యూయార్క్ కాలండర్


ఇవే కాకుండా యింకా ఎన్నో అంశాలు....


పవిత్రమైన అష్టమూలికా తైలము, నాగ సింధూరము, సరస్వతీ తిలకం, అష్టమూలికా గుగ్గిలం, సిద్ధగంధము - స్వాతీ హెర్బల్స్ శ్రీశైలం వారు నా పర్యవేక్షణలో నా ఫార్ములాను అనుసరించి చేయుచున్నారు. వీటినే కొందరు రకరకాల పేర్లతో తయారుచేసి విక్రయించుచున్నారు. అట్టి వాటికి నాకు సంబంధము లేదని అవి నేను సూచించినవి కావని తెలియజేస్తున్నాను. స్వాతీ హెర్బల్స్-శ్రీశైలం లేబుల్‌ను పరిశీలించండి. మీ సందేహాలకు స్వాతీ హెర్బల్స్ డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదించండి. ముఖ్యంగా లేబుల్‌పైన 24758435 ఫోన్ నెంబర్ ఉంటుంది.

**ఫోన్ : 24758435** **ములుగు రామలింగేశ్వర వరప్రసాదు**

**మీకు సందేహం ఉంటే**

**సెల్ : 9440927795, 9394117003 నంబర్లను సంప్రదించి కొనుగోలు చేయండి.**

## ఫలించిన జోస్యాలు - వివరాలు

1. శ్రీ ములాయామ్‌సింగ్‌కు స్వరాష్ట్రంలో చేదు అనుభవాలు (గడ్డుకాలం). అధికార వియోగం.
2. జంటనగరాలలో శాంతి భద్రతలకు పెనువిఘాతం.
3. కర్నాటకలో రాజకీయ సంక్షోభం. ముఖ్యమంత్రి కుమారస్వామి గ్రహస్థితి తిరోగమనం.
4. మహారనగరాల్లో మహా విధ్వంసాలు, విస్ఫోటనాలు శాంతి భద్రతల సమస్యలు.
5. రాజకీయాలలో రాహుల్ గాంధీ హవా.
6. జాతీయ, అంతర్జాతీయ నేర ప్రపంచానికి హైదరాబాద్ కేంద్ర బిందువు అవుతుంది.
7. కీలక సమయంలో రాహుల్ ద్రావిడ్ పొరపాటు నిర్ణయాలు -2007.
8. కోస్తాప్రాంతంలో బంజరు భూములు-బంగారు భూములవుతాయి.
9. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గుముఖం.

మొత్తం మీద ములుగు సిద్ధాంతి గారు చెప్పిన జోస్యాలు 95% ఫలించినవి.



**రాహు కేతువులు సమస్త ప్రభావాలు**




వెల రూ. **100/-**

11 సంవత్సరముల పరిశోధనాత్మక గ్రంథం. ఊబకాయానికి, విదేశీయానానికి, విదేశీ నివాసానికి, విదేశీ ద్రవ్య లాభానికి విశేష కారకుడైన రాహువు తంత్ర విద్యలకు, మోక్ష విద్యలకు అవధూత స్థితికి స్థిరమైన వైరాగ్యానికి కారణమైన కేతువు గురించి సామాన్యులకు అర్థమయ్యే రీతిలో సంఘటనలుగా వ్రాయడం జరిగింది. జీవితంలో వచ్చే అనేక ఆటుపోట్లకు రాహుకేతువులే కారణమవుతున్నారు. అట్టి రాహుకేతువుల దుష్ప్రభావం నుండి ఉపశమనం పొందడానికి కావలసిన శాంతి ప్రక్రియలు వివరంగా వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరికీ నిత్య జీవితంలో ఎంతో కొంత ఉపకరించే ప్రక్రియలు ఇందులో పొందుపరచబడినాయి.

**కుజుడు (అంగారకుడు)**




భూమి పుత్రుడిగా వర్ణించబడుతున్న కుజుడు శక్తివంతమైన గ్రహము. కుజగ్రహం ఇచ్చే ఫలితాలు సంపూర్ణంగా తెలియపరిచే గ్రంథం.

వెల రూ. **25/-**



## సర్వదేవతా ప్రార్థన

### శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన

శ్లో॥ శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాంతయే।

శ్లో॥ వందే నిరంతర సమస్త కళా కలాపం
సంపత్కరం భవహరం గిరిజాకుమారం।
లమ్బోదరం గజముఖం ప్రణవస్వరూపం
లక్ష్మీగణేశ మఖిలాశ్రిత కల్పభూజం॥

ఉ॥ తొండము నేకదంతమును తోరపు బొజ్జయు వామ హస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జు రూపమున గోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీతనయ ఓయి గణాధిప నీకు మ్రొక్కెదన్॥

## శ్రీ వేంకటేశ్వర స్తోత్రమ్

1) కమలాకుచచూచుక కుంకుమతో
నియతారుణితాతుల నీలతనో
కమలాయతలోచన లోకపతే
విజయీభవ వేంకటశైలపతే ॥

2) సచతుర్ముఖ షణ్ముఖ పంచముఖ
ప్రముఖాఖిలదైవత మౌళిమణే।
శరణాగత వత్సల సారనిధే
పరిపాలయ మాం వృషశైలపతే ॥

3) అతివేలతయా తవ దుర్విషహైః
అనువేలకృతై రపరాధశతైః।
భరితం త్వరితం వృషశైలపతే
పరయా కృపయా పరిపాహి హరే ॥

4) అధివేంకటశైల ముదారమతే
రనతాభిమతాధిక దాన రతాత్ ।
పరదేవతయా గతితాన్నిగమైః
కమలాదయితాన్న పరం కలయే ॥

5) కలవేణురవాశతగోపవధూ
శతకోటి వృతాత్స్మర కోటి సమాత్
ప్రతివల్లవికాభిమతాత్సుఖదాత్
వసుదేవసుతాన్న పరం కలయే ॥

6) అభిరామ గుణాకర దాశరథే
జగదేక ధనుర్ధర ధీరమతే ।
రఘునాయక రామరమేశ విభో
వరదో భవ దేవ దయాజలధే ॥

7) అవనీతనయా కమనీయకరం
రజనీకరచారుముఖాంబురుహం ।
రజనీచర రాజతమోమిహిరం
మహనీయమహం రఘురామమయే ॥

8) సుముఖం సుహృదం సులభం సుఖదం
స్వనుజం చ సుకాయ మమోఘశరమ్।
అపహాయ రఘూద్వహమన్యమహం
నకదంచన కంచన జాతు భజే ॥

9) వినా వెంకటేశం న నాథో ననాథః
సదా వేంకటేశం స్మరామి స్మరామి ।
హరే వేంకటేశ ప్రసీద ప్రసీద
ప్రియం వెంకటేశ ప్రయచ్ఛ ప్రయచ్ఛ॥

10) అహం దూరతస్తే పదాంభోజ యుగ్మ
ప్రణామేచ్ఛయా గత్య సేవాంకరోమి।
సకృత్సేవయా నిత్య సేవాఫలం త్వం
ప్రయచ్ఛ ప్రయచ్ఛ ప్రభో వేంకటేశ ।
అజ్ఞానినా మయా దోషాన శేషాన్వి
హితాన్ హరే క్షమస్వ త్వం క్షమస్వ త్వం
శేషశైల శిఖామణే॥

# శ్రీ సుబ్రహ్మణ్య కరావలంబాష్టకం



హే స్వామినాథ కరుణాకర దీనబంధో।
శ్రీ పార్వతీశ ముఖపంకజ పద్మబంధో।
శ్రీశాది దేవగణ పూజిత పాదపద్మ
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్॥

దేవాది దేవసుత దేవగణాధినాథ।
దేవేంద్ర వంద్య మృదుపంకజ మంజుపాద।
దేవర్షి నారద మునీంద్ర సుగీత కీర్తే ।
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥

నిత్యాన్నదాన నిరతాఖిల రోగ హారిన్।
భాగ్యప్రదాన పరిపూరిత భక్త కామ।
శ్రుత్యాగమ ప్రణవ వాచ్య నిజస్వరూప।
వల్లీనాథ మమ దేహి కరావలంబమ్॥

కౌంచామరేంద్ర పరిఖండన శక్తి శూల।
పాశాది శస్త్ర పరమండిత దివ్య పాణే।
శ్రీ కుండలీశ ధృత తుండ శిఖీంద్రవాహ।
వల్లీస నాథ మమ దేహి కరావలంబమ్ ॥

దేవాధిదేవ రథమండల మధ్య వేద్య।
దేవేంద్ర పీఠ నగరం దృఢ చాపహస్తం।
శూరం నిహత్య సురకోటిభి రీడ్యమాన।
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥

హారాది రత్న మణియుక్త కిరీట హార।
కేయూర కుండల లసత్కవచాభిరామ।
హేవీర తారక జయామర బృంద వంద్య।
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥
పంచాక్షరాది మమ మంత్రిత గాంగతోయైః
పంచామృతైః ప్రముదితేంద్ర ముఖై - ర్మునీంద్రైః।
పట్టాభిషిక్త హరియుక్త వరాసనాథ
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్॥

శ్రీ కార్తికేయ కరుణామృత పూర్ణదృష్ట్యా।
కామాదిరోగ కలుషీత దుష్ట చిత్తం।
సిక్త్వాతు మా మమ కళాధర కాంతికాంత్యా।
వల్లీసనాథ మమ దేహి కరావలంబమ్ ॥

సుబ్రహ్మణ్యాష్టకం పుణ్యం యే పఠంతి ద్విజోత్తమాః।
తే సర్వే ముక్తిత మాయాంతి సుబ్రహ్మణ్య ప్రసాదతః ॥
సుబ్రహ్మణ్యాష్టక మిదం ప్రాత రుత్థాయ యః పఠేత్।
కోటిజన్మకృతం పాపం తత్ క్షణా దేవ నశ్యతి ॥

# ఋణ విమోచక అంగారక స్తోత్రమ్

**సర్ప ఉంగరాన్ని ధరించి-నాగసింధూరంతో పూజిస్తే మంచిది**

**ధ్యానం :** రక్తమాల్యాంబర ధరం-శూల శక్తి గధాదరః చతుర్భుజో మేషగతో-వరదశ్చ ధరాసుతః మంగళో భూమిపుత్రశ్చ-ఋణహర్తా ధనప్రధః- స్థిరాసనో మహకాయో-సర్వకామ ఫలప్రదః-లోహితో లోహితాక్షశ్చ-సామగానం కృపాకరం:-ధరాత్మజః కుజో భౌమో భూమిదో భూమి నందనః- అంగారకోయమ శ్చైవ సర్వరోగాపహారకః-హృష్టేః కర్తాచ హర్తాచ సర్వ దేవైశ్చ పూజితః -ఏతాని కుజనామాని-నిత్యం యః ప్రయతః పఠేత్-ఋణం న జాయతే తస్యధనం ప్రాప్నోత్య సంశయః అంగారక మహీ పుత్ర భగవన్ భక్తవత్సల-నమో స్తుతే మమా శేష ఋణ మాశు వినాశయ రక్తగంధై శ్చ పుష్పైశ్చ-ధూపదీపైర్గు డోదనైః-మంగళం పూజయిత్వాతు-మంగళా హని సర్వదా ఏకవింశతి నామాని-పఠిత్వాతు తదంతికే-ఋణరేఖాః ప్రకర్తవ్యాః-అంగారేణ తదగ్రతః-తాశ్చ ప్రమార్జయేం త్పశ్చాత్-వామపాదేన సంస్పృశన్-మూల మన్త్రః-అంగారక మహీపుత్ర భగవన్ భక్తవత్సల-నమో స్తుతే మమా శేష ఋణ మాశు విమోచయ-ఏవం కృతేన సందేహ-ఋణం హిత్వాధనీ భవేత్-మహతీం శ్రియ మాప్నోతి హ్యపరో ధనదో యువా-అర్ఘ్యం -అంగారక మహీపుత్ర భగవన్ భక్తివత్సల మనోస్తుతే మమా శేష ఋణ మాశు విమోచయ-భూమి పుత్ర మహాతేజ సేహదో ధ్భవ పినాకినః-ఋణా ర్తస్త్వాంప్రసన్నోస్మి-గృహాణార్ఘ్యం నమోస్తుతే. ఇతి అంగారక స్తోత్రమ్.

సంపూర్ణమ్

**కృత్తిక నక్షత్రం ఉన్న రోజున ప్రారంభించుట మంచిది. కృత్తిక మంగళవారం, కృత్తిక సోమవారం ప్రారంభించుట మరింత మంచిది.**

# శ్రీ సరస్వతీ స్తోత్రం

యా కుందేందు తుషార హార ధవళా యాశుభ్ర వస్త్రాన్వితా ।
యా వీణా వరదండ మండిత కరాయాశ్వేత పద్మసనా ।
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభిర్దేవైస్సదా పూజితా ।
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేష జాడ్యాపహా ॥

దోర్భిర్యుక్తా చతుర్భిః స్ఫటిక మణ్ణినిభై రక్షమాలాన్దధానా ।
హస్తేనైకేన పద్మం సితమపి చశుకం పుస్తకం చాపరేణ ।
భాసా కుందేందు శంఖస్ఫటిక మణి, నిభా భాసమానా సమానా ।
సా మే వాగ్దేవతేయం నివసతు వదనే సర్వదా సుప్రసన్నా ॥

సురావరైస్సేవిత పాదపంకజాకరే విరాజత్కమనీయ పుస్తకా ।
విరించి పత్నీ కమలాసన స్థితా సరస్వతీ నృత్యతు వాచిమేసదా ॥
సరస్వతీ సరసిజ కేసర ప్రభా తపస్వినీసిత కమలాసన ప్రియా ।
ఘనస్తనీ కమల విలోల లోచనా మనస్వినీ భవతు వరప్రసాదినీ ॥

సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి ।
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమే సదా ॥
సరస్వతి నమస్తుభ్యం సర్వదేవి నమో నమః ।
శాంతిరూపే శశిధరే సర్వయోగే నమో నమః ॥

నిత్యానందే నిరాధారే నిష్కళాయై నమో నమః ।
విద్యాధరే విశాలాక్షి శుద్ధజ్ఞానే నమో నమః ॥
శుద్ధస్ఫటిక రూపాయై సూక్ష్మరూపే నమో నమః ।
శబ్దబ్రహ్మి చతుర్హస్తే సర్వ సిద్ధ్యై నమో నమః ॥

ముక్తాలంకృత సర్వాంగ్యై మూలాధారే నమో నమః ।
మూలమంత్ర స్వరూపాయై మూలశక్త్యై నమో నమః ॥
మనోన్మని మహాభోగే వాగీశ్వరీ నమో నమః ।
వాగ్మ్యై వరద హస్తాయై వరదాయై నమో నమః ॥
వేదాయై వేదరూపాయై వేదాంతాయై నమో నమః ।
గుణదోష వివర్జిన్యై గుణదీప్త్యైనమో నమః ॥

సర్వజ్ఞానే సదానందే సర్వరూపే నమో నమః ।
సంపన్నాయై కుమార్యైచ సర్వజ్ఞేతే నమో నమః ॥

యోగానార్య ఉమాదేవ్యై యోగానందే నమో నమః ।
దివ్యజ్ఞాన త్రినేత్రాయై దివ్యమూర్త్యై నమో నమః ॥

అర్ధచంద్ర జటాధారి చంద్రబింబే నమో నమః ।
చంద్రాదిత్య జటాధారి చంద్రబింబే నమో నమః ॥

అణురూపే మహారూపే విశ్వరూపే నమో నమః ।
అణిమాద్యష్టసిద్ధాయై ఆనందాయై నమో నమః ॥

జ్ఞాన విజ్ఞాన రూపాయై జ్ఞానమూర్తే నమో నమః ।
నానాశాస్త్ర స్వరూపాయై నానారూపే నమో నమః ॥

పద్మదా పద్మవంశా చ పద్మరూపే నమో నమః ।
పరమేష్ఠ్యై పరమూర్త్యై నమస్తే పాప నాశినీ ॥

మహదేవ్యై మహాకాళ్యై మహాలక్ష్మ్యై నమో నమః ।
బ్రహ్మ విష్ణు శివాయైచ బ్రహ్మ నార్యై నమో నమః ॥

కమలాకర పుష్పా చ కామరూపే నమో నమః ।
కపాలి కర్మదీప్తాయై కర్మదాయై నమో నమః ॥

సాయంప్రాతః పఠేన్నిత్యం షాణ్మాసాత్సిద్ధిరుచ్యతే ।
చోరవ్యాఘ్ర భయం నాస్తి పఠతాం శృణ్వతామపి ॥

ఇత్థం సరస్వతీ స్తోత్ర మగస్త్య ముని వాచకమ్ ।
సర్వసిద్ధి కరం నౄణాం సర్వపాప ప్రణాశనమ్ ॥

## శ్రీ సరస్వతీ దేవి ప్రార్థన

**శ్లో॥ సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ**

**విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా।**

**పద్మపత్ర విశాలాక్షి పద్మకేసర వర్ణనీ**

**నిత్యం పద్మాలయాం దేవీ సామాంపాతు**

**సరస్వతీ భగవతీ భారతీ నిశ్శేష జాడ్యాపహా॥**

# నవగ్రహ స్తోత్రములు

**అందరూ పఠించదగినది – మంచి జరుగుతుంది,**
**ప్రయత్నించండి, సంఖ్యను శక్తి మేరకు నిర్ణయించుకోండి.**

**నవగ్రహములు**

శ్లో॥ ఆదిత్యాయచ సోమాయ, మంగళాయ బుధాయచ ।
గురు, శుక్ర, శనిభ్యశ్చ, రాహవే కేతవే నమః ॥

**శ్రీ సూర్యగ్రహము**

శ్లో॥ జపాకుసుమ సంకాశం, కాశ్యపేయం మహాద్యుతిమ్।
తమోరిం సర్వపాపఘ్నం, ప్రణతోస్మి దివాకరమ్ ॥

**శ్రీ చంద్రగ్రహము**

శ్లో॥ దధిశంఖ తుషారాభం । క్షీరోదార్ణవ సంభవమ్ ।
నమామి శశినం సోమం। శంభో ర్మకుట భూషణమ్ ॥

**శ్రీ అంగారకగ్రహము**

శ్లో॥ ధరణీ గర్భ సంభూతం। విద్యుత్కాంతి సమప్రభమ్ ।
కుమారం శక్తి హస్తం। తం మంగళం ప్రణమామ్యహమ్ ॥

**శ్రీ బుధగ్రహము**

శ్లో॥ ప్రియంగు కలికాశ్యామం। రూపేణా ప్రతిమం బుధమ్ ।
సౌమ్యం సౌమ్య గుణోపేతం। తం బుధం ప్రణమామ్యహమ్॥

**శ్రీ గురుగ్రహము**

శ్లో॥ దేవానాంచ ఋషీణాంచ। గురుం కాంచన సన్నిభమ్ ।
బుద్ధిమంతం త్రిలోకేశం। తం నమామి బృహస్పతిమ్॥

**శ్రీ శుక్రగ్రహము**

శ్లో॥ హిమకుంద మృణాతాభం। దైత్యానాం పరమం గురుమ్ ॥
సర్వశాస్త్ర ప్రవక్తారం। భార్గవం ప్రణమామ్యహమ్ ॥

**శ్రీ శనిగ్రహము**

శ్లో॥ నీలాంజన సమాభాసం। రవి పుత్రం యమాగ్రజమ్।
ఛాయామార్తాండ సంభూతం। తం నమామి శనైశ్చరమ్॥

**శ్రీ రాహుగ్రహము**

శ్లో॥ అర్ధకాయం మహావీరం। చంద్రాదిత్య విమర్దనమ్।
సింహికాగర్భ సంభూతం। తం రాహుం ప్రణమామ్యహమ్॥

**శ్రీ కేతుగ్రహము**

శ్లో॥ ఫలాశ పుష్ప సంకాశం। తారకా గ్రహమస్తకమ్।
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం। తం కేతుం ప్రణమామ్యహమ్॥

సంధ్యాసమయంలో ప్రయాణాలు, నిద్రపోవుటం, తినడం చేయకూడదు.

శ్రీ శంకర భగవత్ పాదులు రచించిన

# కనకధారా స్తోత్రమ్

సిద్ధగంధము ధరించి ఈ స్తోత్రము పఠించండి

**వందే వందారు మందా**రం ఇందిరానంద కందలం ।
అమందానంద సందోహం బంధురం సింధురాననమ్ ॥

అంగం హరేః పులక భూషణ మాశ్రయంతీం ।
భృంగాంగసేవా ముకుళాభరణం తమాలం ।
అంగీకృతాఖిల విభూతి రసాంగలీలా ।
మాంగల్యదాస్తు మమ మంగళదేవతాయాః ॥

ముగ్ధా ముహుర్విదధీ వదనే మురారేః
ప్రేమత్రపా ప్రణిహితా నిగతా గతాని ।
మాలాదృశోరు మధుకరీవ మహోత్పలేయా ।
సామే శ్రియం దిశతు సాగర సంభవాయాః ॥

విశ్వామరేంద్ర పద విభ్రమ దాన దక్షా ।
మానంద హేతురేథికం మురవిద్విషోపి ।
ఈషన్నిషీదతు మయిక్షణ వీక్షణార్థం ।
ఇందీవరోదర సహోదర మిందిరాయాః ॥

అమీలితాక్షా మధిగమ్య ముదా ముకుంద ।
మానంద కంద మనీ మేష మనంగ తంత్రం ।
ఆకే కర స్తితి కనీనికపక్ష నేత్రం ।
భూత్యై భవేన్మమ భుజంగ శయాంగనాయాః ॥

కాలాంబుతాళీ లలితోరసి కై టభారే ।
ధారాధ్ధరే స్ఫురతి యా దటి దంగనేవా ।
మాతు స్సమస్త జగతాం మహనీయ మూర్తిం।
భద్రాణిమే దిశతు భార్గవ నందనాయాః ॥

బాహ్యేంతరే మురజిత శ్రిత కౌస్తుభేయా ।
ఆరావళీవా హరినీల మయీవిభాతి ।
కామప్రదా భగవతోపి కటాక్ష మాలా ।
కల్యాణమావహతుమే కమలాలయాయాః ॥

ప్రాప్తం పదః ప్రథమతః ఖిలయత్ప్రభావాత్ ।
మాంగల్య భాజీ మధు మాదిని మన్మథేన ।
మయ్యాపదేత్త ఇహమందర మీక్షణార్థం ।
మందాలసంచా మకరాలయ కన్యకాయాః ॥

దద్యాద్ధయాను పవనో ద్రవిణాంబుధారా ।
మస్మి న్న కించ న్నవిహంగ శిశౌ విషణ్ణే ।
దుష్కర్మ ఘర్మ మపనీయ చిరాయదూరం ।
నారాయణప్రణయిని నయనాంబు వాహః ॥

ఇష్టా విశిష్ట మతయోపి నరాయ యాద్రా ।
గ్డృష్టా స్త్రివిష్టప పదం సులభం లభంతే ।
సృష్టిః ప్రవృష్ట కమలోదర దీప్తి రిష్టాం ।
పుష్టిం కృషీష్టా మమ పుష్కర విష్టరాయాః ॥
గిర్దేవదేతి గరుడధ్వజ సుందరేతి ।
శాకంభ రేతి శశిశేఖర వల్ల భేతి ।
సృష్టిస్థితి ప్రలయకేశిషు సంస్థితాయా ।
తస్యై నమస్త్రిభువనైక గురో స్తరుణైః ॥

శృత్యై నమోస్తు శుభకర్త ఫలప్రసూత్యై ।
రత్యైనమోస్తు రమణీయ గుణార్ణవాయై ।
శక్త్యై నమోస్తు శతపత్ర నికేతనాయై ।
పుష్ట్యై నమోస్తు పురుషోత్తమ వల్లభాయై ॥

నమోస్తు నాశీక నిభాననాయై ।
నమోస్తు దుగ్ధోదధి జన్మభూమ్యై ।
నమోస్తు సోమామృత సోదరాయై ।
నమోస్తు నారాయణ వల్లభాయై ॥

నమోస్తు హేమాంబుజ పీఠికాయై ।
నమోస్తు భూమండల నాయికాయై ।
నమోస్తు దేవాది దయాపరాయై ।
నమోస్తు శార్ఙ్గాయుధ వల్లభాయై ॥

నమోస్తు దేవ్యై భృగునందనాయై ।
నమోస్తు విష్ణోరురసి స్ధితాయై ।
నమోస్తు లక్ష్మై కమలాలయాయై ।
నమోస్తు దామోదర వల్లభాయై ॥
నమోస్తు కాంత్యై కమలేక్షణాయై ।
నమోస్తు భూత్యై భువన ప్రదాత్యై ।
నమోస్తు దేవాదిభిరర్చితాయై ।
నమోస్తు నందాత్మజ వల్లభాయై ॥

సంపత్కరాణి సకలేంద్రియ నందనాని ।
సామ్రాజ్య దాన నిరతాని సరోరుహాక్షీ ।
తద్వందనాని దురితా హరణోద్యతాని ।
మామేవ మాత రనిశం కలయంతు మాత్రె॥

యత్కటాక్ష సముపాసనా విధిః ।
సేవకస్య సకలార్థ సంపదః ।
సంతతోతి వచనాంగ మానసై ।
స్త్వాం మురారి హృదహేశ్వరీం భజే ॥

సరసిజ నయనే సరోజహస్తే ।
ధవళతరాంశుక గంధమాల్య శోభే ।
భగవతి హరివల్లభే మనోజ్ఞే ।
త్రిభువన భూతికరి ప్రవసీద మహ్యాం ॥

దిగ్గస్తభిః కనకకుంభ ముఖావసృష్టా ।
స్వర్వాహినీ విమల దారు జలుప్లుతాంగీం ।
ప్రాతర్నమామి జగతాం జననీ మశేషా ।
లోకాధినాద గృహిణీ మమృతాబ్ది పుత్రీం ॥

కమలే కమలాక్ష వల్లభే ।
త్వం కరుణాపూర తరంగి-తై రపాంగైః ।
అవలోకయ మా మకించనానాం ।
ప్రథమం పాత్రా ప్రకృతి మంద యాయాః ॥

స్తువంతిమే స్తుతిభి రమూభి రన్వహం ।
త్రయీ మయీం త్రిభువన మాతరం రమాం।
గుణాధికా గురుతర భాగ్యభాజినో ।
భవంతి తే భువి బుధ భావితాశయాః ॥

సువర్ణధారాస్తోత్రం యచ్ఛంకరాచార్య నిర్మితం।
త్రిసంధ్యం యఃపఠేన్నిత్యం స కుబేర సమోభవేత్॥
శ్రీ శంకర భగవత్పాదవిరచితం
కనకధారాస్తోత్రం సంపూర్ణమ్

**ఈ కనకధారా స్తోత్రము ఇంట్లో ఉంటే మంచిది. చదివితే మరింత మేలు**

**ఇది ఆదిశంకరులు పఠించి లోకానికి తెలియజేసిన కనకధారాస్తోత్రము ఆదిశంకరులంతటి మహానుభావుడు లక్ష్మీదేవిని స్తోత్రం చేస్తే, మహాలక్ష్మి అంతటి మహానుభావుడు ఏమి కోరుకున్నాడు ? ఆ కోరికలు నెరవేర్చడం తనవల్లకాదేమోనన్న శంకతో ముక్కోటి దేవతలతో సహా తరలివచ్చిందట ఎందుకైనా మంచిదని.**

## సంకటహర గణపతి స్తోత్రం

ప్రణమ్య శిరసా దేవం గౌరీపుత్రం వినాయకం ।
భక్తావాసం స్మరేన్నిత్యమాయుః కామార్థ సిద్ధయే॥
ప్రథమం వక్రతుండం చ ఏక దంతం ద్వితీయకం
తృతీయం కృష్ణపింగాక్షం గజవక్త్రం చతుర్ధకం ॥
లంబోదరం పంచమం చ షష్ఠం వికటమేవచ।
సప్తమం విఘ్నరాజం చ ధూమ్రవర్ణం తథాష్టకం ॥
నవమం ఫాలచంద్రం చ దశమంతు వినాయకం ।
ఏకాదశం గణపతిం ద్వాదశంతు గజాననమ్ ॥
ద్వాదశైతావి నామాని త్రిసంధ్యం యఃపఠేన్నరః।
నచవిఘ్నభయం తస్య సర్వసిద్ధికరం ప్రభో॥
విద్యార్థీ లభతే విద్యాం ధనార్ధీ లభతే ధనం ।
పుత్రార్ధీ లభతే పుత్రాన్ మోక్షార్ధీలభతే గతిమ్॥
జపేత్ గణపతిస్తోత్రం షడ్భిర్మాసైఃఫలంలభేత్ ।
సంవత్సరేణ సిద్ధించ లభతే నాత్ర సంశయః॥
అష్టభ్యో బ్రాహ్మణేభ్యశ్చ లిఖిత్వాయః సమర్పయేత్।
తస్యవిద్యా భవేత్సర్వా గణేశస్య ప్రసాదతః

అమృత యోగ సంకల్పంతో వినాయక పూజ చేయండి. పోటీ పరీక్షలలో విజయం తథ్యమని గ్రహించండి.

సన్యాసయోగాలు 4 విధాలు. దొంగ సన్యాసయోగములు 64 రకాలు.

మేషంలో రాహుగ్రహ సంచారం మూలికలపై ప్రభుత్వ అజమాయిషికి సంకేతం.

## శ్రీ వీరభద్రస్వామి ప్రార్థన

రుద్రం రౌద్రావతారం – హుతవహనయనం
ఊర్ధ్వరేతం సుదంష్ట్రం వ్యోమాంగం భీమరూపం
కిణికిణిరభస జ్వాలమాలావృతాంగమ్ ॥
భద్రకాళీ ప్రియాయ శ్రీ వీరభద్రం నమామి ॥
అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
పాహిమాం వీరభద్ర రక్షమాం వీరభద్ర

## వీరభద్రస్వామి అష్టోత్తర శత నామావళి



ఓం సత్యాత్మనేన్నమః
ఓం శివభక్తరంజితాయ నమః
ఓం సర్వాభీష్టఫలదాయకాయన్నమః
ఓం శ్రీఘ్ర ప్రతిస్పందన గణక్తాయ నమః
ఓం భవభంధ హరాయ నమః
ఓం సద్భక్త శరణాయ నమః
ఓం శాంభవ విభవాయ నమః
ఓం యోగనాయకాయ నమః
ఓం భోగదాయకాయ నమః
ఓం కరాళ హస్తాయ నమః
ఓం కార్తికేయానుజాయ నమః
ఓం శంభు పుత్రాయ నమః
ఓం రుద్రాంశ సంభూతాయ నమః
ఓం పరమేశ్వర జటాధరోద్భవాయ నమః
ఓం మహేశ్వర ప్రియాయ నమః
ఓం మహాకాళీవృతాయ నమః
ఓం మహామణి గణాలంకృతాయ నమః
ఓం దుష్ట సంహరిణే నమః
ఓం మహాధీరాయ నమః
ఓం దైత్యాంతకాయ నమః
ఓం పట్టిసాయుధాయ నమః
ఓం శూలకరాలంకృతాయ నమః
ఓం మహావీర ఖడ్గధారిణే నమః
ఓం శివద్వేష భంజనాయ నమః
ఓం సర్వలోకైక వీరాయ నమః
ఓం సంపూర్ణ కామాయ నమః
ఓం నిష్కామాయ నమః
ఓం సుదర్శనాయ నమః
ఓం అచలాయ నమః
ఓం చరాచరాయ నమః
ఓం జటినే నమః
ఓం ఢంఢంఢం ఢమరుధ్వని ఘోషితాయ నమః
ఓం శర్వాయ నమః
ఓం పవిత్రాయ నమః
ఓం దక్షయజ్ఞ విధ్వంసకాయ నమః
ఓం నిరీశ్వర యాగ భంగాయ నమః
ఓం భద్రకాళీశ్వర నమః
ఓం వరదాయ నమః
ఓం విరూపాక్షాయ నమః
ఓం ఘోరాయ నమః
ఓం అఘోరాయ నమః
ఓం వామదేవాయ నమః
ఓం భవోద్భవాయ నమః
ఓం జ్యేష్టాయ నమః
ఓం శ్రేష్టాయ నమః
ఓం భూతప్రేతాదినాధాయ నమః
ఓం వీర రసాయ నమః
ఓం భీమబలాయ నమః
ఓం ధక్షాధ్వరహరాయ నమః
ఓం వీర శిఖామణినే నమః

పడమర ముఖముగా కూర్చొని భోజనం చేయటం వలన సంపద వృద్ధి కలుగుతుంది.

ఓం మహాబలాయ నమః
ఓం విజయాయ నమః
ఓం కాలజ్ఞాన పురుషాయ నమః
ఓం పిశాచగ్రహపీడా పరిహారాయ నమః
ఓం క్షుద్రపీడా పరిహారాయ నమః
ఓం నీలగ్రీవాయ నమః
ఓం తక్షణ ఫలిత ప్రసాదితాయ నమః
ఓం సుప్రసన్నాయ నమః
ఓం స్మృతి మాత్ర ప్రసన్నాయ నమః
ఓం భూతనాధాయ నమః
ఓం రక్తవర్ణనేత్రాయ నమః
ఓం భక్తసులభాయ నమః
ఓం ఫాలాకాయ నమః
ఓం మహా భీషణాయ నమః
ఓం ఆగ్రహానుగ్రహ సంపన్నాయ నమః
ఓం దధీచి వర ప్రదాయ నమః
ఓం వ్యోమగాయ నమః
ఓం భద్రకాళీప్రియాయ నమః
ఓం పరమ కృపాజలనిధే నమః

ఓం శిష్టరక్షకాయ నమః
ఓం దుష్టశిక్షణాయ నమః
ఓం భద్రకృతే నమః
ఓం సకలభర్త్రే నమః
ఓం పశుపతయే నమః
ఓం శత్రుకృత అపచార నిర్మూలనే నమః
ఓం భద్రకాళేశ్వరాయ నమః
ఓం భుక్తి ముక్తి ప్రదాయినే నమః
ఓం కామఫల ప్రదాత్రే నమః
ఓం గణేశ్వరాయ నమః
ఓం అభయ ప్రదాయ నమః
ఓం శరభాయ నమః
ఓం దశ్శరభాయ నమః
ఓం అద్భుతతాండవాయ నమః
ఓం సర్పదోష నివృత్తయే నమః
ఓం మహాతేజాయ నమః
ఓం భస్మోధూళిత విగ్రహాయ నమః
ఓం భాను వరప్రదాయ నమః
ఓం ఊర్ధ్వకేశాయ నమః

ఓం రుద్రావతారయ నమః
ఓం విశ్వభాయ నమః
ఓం త్రివిక్రమాయ నమః
ఓం అకాల మృత్యు సంహర్త్రే నమః
ఓం కాల మృత్యు భయంకరాయ నమః
ఓం సకలాగ్రమ శోభితాయ నమః
ఓం యజ్ఞ పురుషాయ నమః
ఓం దీర్ఘ ఆయురారోగ్యప్రదాయకాయ నమః
ఓం సౌభాగ్యదాయకాయ నమః
ఓం వీరభద్రాయ నమః
ఓం భద్రకాళీ మనోహరాయ నమః
ఓం సభాశిఖామణయే నమః
ఓం కుమారాయ నమః
ఓం స్కందపూర్వజాయ నమః
ఓం పరమాయ నమః
ఓం పవిత్రాయ నమః
ఓం రవ్యాది గ్రహాపీడానివృత్తాయ నమః
ఓం సకల సౌఖ్యకరాయ నమః
ఓం సాధ్యాసాధ్యాసమర్ధాయ నమః
ఓం సకలాభీష్ట ప్రదాయ నమః

**శరభ శరభ దశ్శర భశ్శరభ శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామినే నమః**
**అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ తస్మాద కారుణ్య భావనే రక్ష రక్ష వీరభద్రా రక్ష రక్ష భద్రకాళీ**
**శ్రీ వీరభద్రస్వామి అష్టోత్తర శతనామావళి**
**సంపూర్ణం అని చెప్పి ఎర్రని అక్షింతలు స్వామికి సమర్పించి**
**వాటిని శిరస్సున ధరించవలెను**
**అనేన మయాకృతేన వీరభద్ర స్వామి పూజా ఫలం పరమేశ్వరార్పణం-అని అక్షింతలు చేతిలోకి తీసుకొని చిన్న ఉద్ధరిణతో నీళ్ళను చేతిలోపోసి- స్వామి వారి పటం వద్ద సమర్పించవలెను.**
**ఇది నిష్ఠతో, దీక్షతో నిర్వహించాలి. పొరపాట్లు దొర్లరాదు.**

## శ్రీ వీరభద్రస్వామి చరిత్ర

శ్రీ వీరభద్రస్వామి సతీమణి భద్రకాళి మహోగ్ర స్వరూపానికి సంపూర్ణ రూపమే వీరభద్రుడు. ఈయన ఆయుధం పేరు పట్టెశం వేయి చేతులు కలిగి అనేక ఆయుధములు శస్త్రాస్త్రములు ధరించిన సంపూర్ణ రుద్ర స్వరూపుడు. సమస్తములైన భూత, ప్రేత, పిశాచ గణాలు, శాకినీ, ఢాకినీ, కామినీ, వంటి ప్రధమ గణ పిశాచాలు –ఈయన అధీనము–రుద్రగణాలు ఈయనను సేవిస్తాయి. విపత్కర సమయంలో–దిక్కుతోచని పరిస్థితిలో భక్తులను ఆదుకొనే పరమభోళామూర్తి. సమస్త క్షుద్ర గణాలకు–వీరభద్రుడంటే పరమ భయం–స్వామిని తలంచిన వారికి, సేవించిన వారికి పిశాచ బాధలు–సర్పదోషాలు, క్షుద్ర శక్తులు దరిజేరవు. పిశాచ గణాలకు అధిపతి అంటే వాటిని ప్రోత్సహించే వాడని అర్ధం కాదు. అమంగళమైన శక్తులన్నింటికి వీరభద్రుడంటే మిక్కిలి భీతి అని గ్రహించండి.

అందరి కోరికలు తీర్చేవాడు పరమేశ్వరుడైతే ఆయన ఆదేశాన్ని అనుసరించి–దక్షుని యజ్ఞాన్ని సర్వనాశనం చేసి–శివునికే మానసిక ఉపశమనాన్ని కలుగజేసిన మహత్తర–పరాక్రమవంతుడు శివ మానసపుత్రుడు శ్రీ వీరభద్రుడు.

శివద్రోహి అయిన దక్షుడు పరమేశ్వరుని అవమానించడానికి భృగు మహర్షి సారధ్యంలో చేసిన నిష్ఫల కార్యమే దక్షయజ్ఞము. తన తండ్రి దక్షుడు తల పెట్టిన యాగాన్ని గురించి తెలుసుకున్న సతీదేవి–తండ్రితో చెప్పి ఇట్టి యాగాన్ని నిర్వహించ కుండా నచ్చ జెప్పాలని దక్షుని యాగశాలకు వేంచేసింది. శంకరపత్ని సతీదేవి. సతీదేవి ప్రయత్నాలు ఫలించలేదు. దక్షుని బుద్ధిమారలేదు. కైలాసం వీడి–నన్ను విడిచి–దక్షుని యజ్ఞవాటికకు వెళ్ళవద్దని–పరమేశ్వరుడు ముందుగానే తన అర్ధాంగి అయిన సతీదేవికి చెప్పడం జరిగింది. తన తండ్రి శివద్వేష బుద్ధిని మార్చి నిరీశ్వర యాగాన్ని మాన్పించే

**మోక్షాన్ని కోరుకునే వారు ఉత్తర ముఖముగా భుజించాలి.**

అవకాశం కల్పించమని అందులకు దక్షుని ఇంటికి, తన పుట్టింటికి వెళ్ళేందుకు అనుమతి ప్రసాదించమని పరమేశ్వరుని వేడుకున్నది. జగన్మాత సతీదేవి. త్రికాలవేత్త పరమేశ్వరుడు జరిగినది, జరుగుతున్నది, జరగబోతున్నది సర్వం ఆయనకు తెలుసు. ఎంతగా జెప్పినా–మంకుపట్టు వీడని సతీదేవికి "వెళ్ల"డానికి అనుమతించాడు.

సతీదేవి వెంట "వెళ్ళిరావల్సిందిగా" నందికి, భృంగికి అనుమతినిచ్చాడు. పరమేశ్వరుడు–ఏకాగ్ర ధ్యానంలో నిమగ్నమయ్యాడు. కైలాస పర్వత ప్రాంతం అంతటా ప్రళయం ముందరి ప్రశాంతత ఆవరించింది.

దక్ష యజ్ఞ వాటికలో ప్రవేశించిన సతీదేవికి అవమాన పరంపర ఎదురైనది. దధీచి మహర్షి మాట పెడ చెవిన బెట్టినట్లుగానే–సతీదేవి మాట కూడా వినలేదు దక్షుడు. పిలవని చోటుకు వెళ్ళిన ఇంద్రునికైనా అవమానం తప్పదు గదా! సతీదేవి విషయంలోను అదే జరిగింది. దక్షుని శివద్వేషాన్ని–శివదూషణను విని–చూసి–మిక్కిలి రోదించి మనస్సు బాధాతప్త హృదయంలో జ్వలితం కాగా తీవ్ర వేదనతో, ఎడమ కాలి బొటన వేలును భూమిపై రాసి యోగాగ్నిని సృష్టించుకొని ఆత్మార్పణ గావించింది సతీదేవి. ఆ దృశ్యం చూసిన దేవతా గణాలు, ఋషులు మహర్షులు, పౌరాణికులు స్థాణువులై నారు. చేతన భూతనములు స్తంభించెను. భూమ్యాకాశములు ఏకమగునట్లు శివ గణములు రోదించినవి. అగ్నిపర్వతములు బ్రద్దలయ్యెను. సముద్రమందు బడబాగ్ని పుట్టినది, పంచభూతములు అదుపు తప్పినవి. రక్తధారలతో మబ్బులు వర్షించెను. సమస్త పశుపక్షి జాలమంతయు హాహాకారములు చేయుచున్నవి. రోదన వేదనలు కైలాసపతి కర్ణములకు సోకె. సతీ వియోగము గ్రహించి, భరించలేని ఆగ్రహంతో పరమేశ్వరుడు జటాజూటం నుండి ఓ జడను లాగి కైలాస పర్వతంపై మోదినాడు. ఆ జడ రెండు పాయలుగా చీలినది. అందు నుండి మొదటగా శ్రీ వీరభద్రస్వామి తదుపరి భూత కోటితో భద్రకాళి ఉద్భవించెను. వెయ్యి మంది సూర్యుల కాంతితో వెలిగిపోతున్నాడు. "వీరభద్రుడు" ప్రళయాగ్ని స్వరూపుడై వెయ్యి చేతులతో లెక్క లేనన్ని ఆయుధాలతో, మహోగ్ర రూపంతో, అరుణ వర్ణమైన నేత్రములతో విశాలమైన చేతులతో మహాపరాక్రమానికి మూలవిరాట్టుగా వెలిగిపోతున్నారు వీరభద్రస్వామి భద్రకాళీ సమేతుడైన వీరభద్రుడు పరమేశ్వరుని ఎన్నో విధములుగా స్తుతించి–తండ్రి మీ ఆజ్ఞ ఏమి? నిర్వర్తించెదను అని పలికిన వీరభద్రుని చూసి పరమేశ్వరుడు–దక్షుని యజ్ఞం వినాశనం చేయమని ఆజ్ఞాపించాడు. ముల్లోకములలో ఎవ్వరూ ఎదురొడ్డి పోరాడలేని అపూర్వశక్తిని ప్రసాదించాడు వీరభద్రస్వామికి. "పట్టిశం" చేతబూనినాడు వీరభద్రుడు, వేయి సింహాలు రథాన్ని లాగుచుండగా ఆ రథాన్ని అధిరోహించారు. భద్రకాళీ సమేతుడైన వీరభద్రస్వామివారు రుద్ర గణాలు, భూత, ప్రేత, పిశాచ గణాలు స్తుతిస్తూ అనుసరించాయి. జయ జయ ధ్వానాలు మిన్నుముట్టాయి. దక్ష యజ్ఞ వాటిక స్మశాన వాటిక అయింది. దేవతా గణాలకు వీరభద్రుని చేతిలో పరాజయం, పరాభవం ఎదురైనది. రక్తం ఏరులై, నదులై ప్రవహించినది. యజ్ఞాన్ని ప్రోత్సహించిన భృగు మహర్షికి ఘోర పరాజయం, పరాభవం మిగిలినది. దక్షుని తలను మండుతున్న యజ్ఞ గుండంలోకి నరికి పడేశాడు వీరభద్రుడు. సూర్య భగవానుడికీ పరాభవం తప్పలేదు. మహోజ్వల భీకర రూపంతో పరాక్రమంతో విరాజిల్లుతూ తన ఆయుధ ఘాతంతో కనిపించిన వారిని కనిపించినట్లుగా యమపురికి పంపుతున్నాడు వీరభద్రుడు.

శ్రీ భద్రకాళి మాతకూడా పరాక్రమంలో స్వామికి తీసిపోలేదు. భూతప్రేత, పిశాచ గణాలు, రుద్రగణాలు యజ్ఞాన్ని సంపూర్ణ విధ్వంసం చేసాయి. దక్షుడు తలపెట్టిన నిరీశ్వర యాగం విషాదాంతమైనది. తదుపరి ఈశ్వరేచ్ఛను అనుసరించి మిగిలిన చరిత్ర ముగిసింది. దక్షుని మన్నించి పునర్జీవితుని చేశాడు ఈశ్వరుడు. మరణించిన వారిని తిరిగి బ్రతికించాడు.

నిరీశ్వర దక్ష యజ్ఞ కారణంగా పరమేశ్వరుని సంకల్పంతో జన్మించిన వీరభద్రుడు–మహోగ్ర స్వరూపుడైన అఖండ మహిమాన్వితుడు. కొలిచే భక్తులకు స్వామి ప్రసాదించే వరాలు, లీలలు, అనేకం సర్వసాధారణం. భారతదేశంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయాలు ఎన్నో వున్నాయి. (స్వయం భువములు, ప్రతిష్టతములు)

ప్రసిద్ధి చెంది ప్రఖ్యాతి వహించిన శ్రీ వీరభద్రస్వామి దేవాలయాల్లో ప్రముఖమైనది **కురవి** పడమట ముఖ మంటపం గలిగిన ఈ వీరభద్రస్వామి దేవాలయం చాలా పురాతనమైనది. స్వామి మహిమలు అనంతములై వెలిసిన దేవాలయం ఇది. కురవి దేవాలయంలో నిద్ర చేయడం తడి బట్టలతో స్వామి దేవాలయ ప్రదక్షిణ చేయడం భక్తులకు ఆనవాయితీ, ఆచారం. వరంగల్ జిల్లా కురవి మండలంలోని కురవి గ్రామంలో ఈ దేవాలయం గలదు. స్వామివారి గుడి ప్రక్కన భద్రకాళీ దేవాలయం ఉంది. జీవితంలో ఓ సారైనా కురవి వీరభద్రుడిని దర్శించాలని ఉబలాటపడేవారు శాశ్వత భక్తులుగా మారిపోవడం. చాలా సాధారణమైన విషయం. మహిమలు, భగవత్ సంబంధమైన అనుభూతులు ఎవరి మనసుకి వారికే పరిమితం కావాలి. స్వామిని దర్శించి కటాక్షాన్ని పొందండి.

మహిమలు గురించి ఎంత ఎక్కువగా వ్రాసినా వాస్తవంలో అంతకంటే ఎక్కువ మంచి జరుగుతున్నది. క్రమపద్ధతి ప్రకారం–స్వామిని సేవించి–ధన్యులగుదురు గాక.

శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి
అనుగ్రహ ప్రాప్తిరస్తు
క్షేత్ర సందర్శన ఫలా ప్రాప్తిరస్తు–శివ సంకల్పమస్తు

**కీర్తి కాంక్ష కలిగిన వారు, దక్షిణాముఖముగా భుజించాలి.**

# మహామృత్యుంజయ మంత్రము

ఓం త్ర్యంబకం యజామహే సుగన్ధిం పుష్టివర్ధనం
ఉర్వారుకమివబన్ధనా న్మృత్యోర్ముక్షీయ మామృతాత్ ॥
(ఉపదేశం తీసుకుని పఠించండి)

## మహా మృత్యుంజయ స్తోత్రమ్

ఓం అస్య శ్రీమహామృత్యుంజయ స్తోత్రమహామంత్రస్య
శ్రీ మార్కండేయ ఋషిః, అనుష్టుప్ ఛందః
శ్రీమృత్యుంజయో దేవతా, గౌరీ శక్తిః
మమ సర్వారిష్టసమస్త మృత్యుశాంత్యర్థే జపే వినియోగః

### ధ్యానమ్

చంద్రార్కాగ్ని విలోచనం స్మితముఖం – పద్మద్వయాంతః స్థితం।
ముద్రాపాశమృగాక్షస్రక్స్రవిలస – త్పాణిం హిమాంశుప్రభమ్।
కోటీందుప్రగలత్సుధాప్లుతతనుం – హారాదిభూషోజ్జ్వలమ్।
కాంతం విశ్వవిమోహనం పశుపతిం–మృత్యుంజయం భావయే. 1
ఓం రుద్రం పశుపతిం స్థాణుం – నీలకంఠ ముమాపతిమ్।
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 2
కాలకంఠం కలామూర్తిం – కాలాగ్నిం కాలనాశనమ్,
నీలకంఠం విరూపాక్షం – నిర్మలం నిలయప్రభుమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 3
వామదేవం మహాదేవం – లోకనాథం జగద్గురుం,
దేవదేవం జగన్నాథం – దేవేశం వృషభధ్వజమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 4
గంగాధరం మహాదేవం – సర్పాభరణ భూషితమ్,
అనాథపరమానందం – కైవల్యపదగామినం,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 5
స్వర్గాపవర్గ దాతారం – సృష్టిస్థితివినాశనమ్,
ఉత్పత్తిస్థితిసంహార – కర్తారం గురు మీశ్వరమ్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 6
మార్కండేయకృతం స్తోత్రం – యః పఠే చ్ఛివసంనిధౌ
తస్య మృత్యుభయం నాస్తి – నాగ్నిచోరభయం క్వచిత్.
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 7
శతావర్తం ప్రవర్తవ్యం – సంకటే కష్టనాశనమ్
శుచిర్భూత్వా పఠేత్ స్తోత్రం – సర్వసిద్ధి ప్రదాయకమ్.
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 8
మృత్యుంజయ మహాదేవ – త్రాహి మాం శరణాగతం
జన్మమృత్యుజరారోగైః – పీడితం కర్మబంధనైః
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 9
తావత స్త్వద్గత ప్రాణః – త్వచ్చిత్తోఽ హం సదామృడ,
ఇతి విజ్ఞాప్య దేవేశం – త్ర్యంబకాఖ్యం మనుం జపేత్,
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 10
నమ శ్శివాయ సాంబాయ – హరయే పరమాత్మనే
ప్రణతక్లేశనాశాయ – యోగినాం పతయే నమః
నమామి శిరసా దేవం – కిం నో మృత్యుః కరిష్యతి. 11
ఇతి మృత్యుంజయ స్తోత్రమ్.

# శ్రీ శివ తాండవ స్తుతి

1. జటాటవీ గల జ్జల ప్రవాహ పావితస్థలే।
గలేవలంబ్య లంబితాం భుజంగతుంగ మాలికామ్।
డమడ్డమ డ్డమమడ్డమ న్నినాదవడ్డమర్వయం
చకార చండతాండవం తనోతు న శ్శివ శ్శివమ్
2. జటాకటాహ సంభ్రమ భ్రమ న్నిలింప నిర్ఘరీ
విలోల వీచివల్లరీ విరాజమాన మూర్ధని।
దగద్ధగద్ధగ జ్జ్వల ల్లలాట పట్టపావకే
కిశోర చంద్రశేఖరే రతిః ప్రతిక్షణం మమ।
3. ధరాధ రేంద్ర నందనీ విలాసంబంధ బంధుర
స్ఫురద్దృగంత సంతతి ప్రమోద మాన మానసే।
కృపా కటాక్ష ధోరణీ నిరుద్ధ దుర్ధరాపది
క్వచి ద్దిగంబరే మనో వినోద మేతు వస్తుని॥
4. జటాభుజంగ పింగళ స్ఫుర త్ఫణామణిప్రభా
కదంబ కుంకుమద్రవ ప్రలిప్త దిగ్వధూముఖే।
మదాంధసింధుర స్ఫురత్త్వగుత్తరీయ మేదురే
మనో వినోద మద్భుతం బిభర్తు భూతభర్తరి॥
5. సహస్రలోచన ప్రభృత్వ శేష లేఖ శేఖర
ప్రసూనధూళి ధోరణి విధూసరాంఘ్రి పీఠభూః।
భుజంగ రాజ మాలయా నిబద్ధజాటజూటక
శ్రియై చిరాయ జాయతాం చకోరబంధు శేఖరః॥
6. లలాటచత్వర జ్వలద్ధనంజయ స్ఫులింగ భా
నిపీత పంచసాయకం నమ న్నిలింపనాయకం।

సుధామయూఖ లేఖయా విరాజమాన శేఖరం
మహాకపాలి సంపదే శిరో జటాల మస్తు నః॥

7. కరాలఫాల పట్టికా ధగద్ధగద్ధగజ్వల
ద్ధనుంజయా ధరీకృత ప్రచండ పంచసాయకే।
ధరాధరేంద్రనందినీ కుచాగ్ర చిత్రపత్రక
ప్రకల్పనైక శిల్పని త్రిలోచనే మతిర్మమ॥

8. నవీనమేఘమండలీ నిరుద్ధ దుర్ధర స్ఫుర
త్కుహూ నిశీధినీ తమః ప్రబంధ బంధ కంధరా।
నిలింప నిర్ఝరీ ధరస్త నోతు కృతి సింధురః॥
కళానిదాన బంధుర శ్రియం జగద్ధురంధరః

9. ప్రపుల్ల నీలపంకజ ప్రపంచకాలిమప్రభా
విలంబి కంఠకంధ రుచి ప్రబద కంధరం।
స్మరచ్ఛిదం పురచ్ఛిదం భవచ్ఛిదం ముఖచ్ఛిదం
గజచ్ఛిదాంధకచ్ఛిదం తమంతకచ్ఛిదం భజే॥

10. అఖర్వ సర్వ మంగళా కళాకదంబ మంజరీ
రసప్రవాహ మాధురీ విజృంభణా మధువ్రతమ్।
స్మరాంతకం పురాంతకం భవాంతకం మఖాంతకం
గజాంతకాంధ కాంతకం తమంత కాంతకం భజే॥

11. జయత్వదభ్రవిభ్రమ భ్రమద్భుజంగ మస్ఫుర
ద్ధగద్ధగద్వినిగమత్క రాళఫాల హవ్యవాట్
ధిమిద్ధమి ద్ధిమిధ్వన స్మృదంగ తుంగ మంగళ
ధ్వనిక్రమప్రవర్తిత ప్రచండ తాండవ శ్శివః॥

12. దృషద్విచిత్ర తల్పయో ర్భుజంగ మౌక్తిక స్రజో
గ రిష్ఠరత్నలోష్ఠయో స్సుహృద్విపక్షపక్షయోః।
తృణారవింత చక్షుషోః ప్రజామహీ మహేంద్రయో
స్సమం ప్రవర్త యన్మనః కదా సదాశివం భజే॥

13. కదానిలింప నిర్ఝరీ నికుంజకోటరే వస
న్విముక్త దుర్మతి స్సదా శిరస్థ మంజలిం వహన్।
న్విముక్త లోల లోచనో లలాటఫాల లగ్నక శ్శివేతి
మంత్ర ముచ్చర స్సదా సుఖీ భవా మ్యహమ్॥

14. ఇమం హి నిత్యమేవ యుక్తముత్త మోత్తమం స్తవం
పఠ స్స్మరన్ బ్రువన్నరో విశుద్ధిమేతి సంతతమ్।
హరే గురౌ సుభక్తి మాశుయాతి నాన్యథాగతిం
విమోహనం హి దేహినాం సుశంకరస్య చింతనమ్॥

15. పూజావసాన సమయే దశవక్త్ర గీతం
యశ్శంభు పూజనమిదం పఠతి ప్రదోషే।
తస్యస్థిరాం రథ గజేంద్రతురంగ యుక్తాం
లక్ష్మీం సదైవసుమఖీం ప్రదదాతి శంభుః॥

ఇతి రావణాకృత శివతాండవ స్తోత్రం సంపూర్ణం

## ప్రామాణిక - విషయాలు

అశ్వని, అనూరాధ, శ్రవణం, పుష్యమి, రేవతి, స్వాతి, నక్షత్రములు. ప్రయాణానికి, విద్యారంభానికి, ఉద్యోగంలో చేరుటకు ఏకాదశి మినహా పైన చెప్పిన తిథులలో, వివాహ యత్నాలు, పెళ్ళి చూపులు - వివాహాలు చేయవచ్చు. ఏకాదశి మినహా మిగిలిన పై తిథులు గృహారంభానికి, గృహ ప్రవేశానికి, భూమి పూజకు కొనుగోలుకు మంచివి. నక్షత్రాలు కూడా అనుకూలమైనవి.

ఇవి సాధారణ ప్రామాణిక అంశాలు మాత్రమేనని గ్రహించగలరు.

***

అందమైన పక్షులు ఎన్నో ఉన్నాయి. ఆహారం పెడితే తింటాయి. కాకి మాత్రం ఆకలిలో నున్న తోటి కాకులను పిలిచి వాటితో పాటే తింటుంది. అందుకే కాకిని పిలిచి అన్నం (ఆహారం) పెడతారు.

## శ్రీ రుద్ర కవచమ్

**దూర్వాస ఉవాచః**

ప్రణమ్యశిరసాదేవం స్వయంభుం పరమేశ్వరమ్।
ఏకం సర్వగతం దేవం సర్వదేవమయం విభుమ్॥ 1

రుద్రవర్మ ప్రవక్ష్యామి అంగ ప్రాణస్య రక్షయే ।
అహోరాత్రమయం దేవం రక్షార్ధం నిర్మితం పురా॥ 2

రుద్రోమే చాగ్రతః పాతు ముఖంపాతు మహేశ్వరః।
శిరోమే ఈశ్వరః పాతు లలాటం నీలలోహితః॥ 3

నేత్రయోస్త్ర్యంబకంః పాతు ముఖంపాతు మహేశ్వరః।
కర్ణయోః పాతు మే శంభుర్నాసికాయాం సదాశివః॥ 4

వాగీశః పాతుమే జిహ్వా మోష్ఠాంబికాపతిః
శ్రీకంఠంః పాతు మేగ్రీవాం బహూంశ్చైవ పినాకధృత్॥ 5

హృదయంమే మహాదేవ ఈశ్వరోవ్యాత్ స్తనాంతరమ్॥
నాభింకటిం సవక్షశ్చ పాతు శ్చర్వ ఉమాపతిః॥ 6

బాహుమధ్యాంతరం చైవ సూక్ష్మరూపస్సదాశివః।
సర్వం రక్షతు సర్వేశో గాత్రానిచ యధాక్రమమ్॥ 7

వజ్రశక్తిధరం చైవ పాశాంకుశధరం తధా।
గండశూల ధరం నిత్యం రక్షతు త్రిదశేశ్వరః॥ 8

ప్రస్థానేషు పదే చైవ వృక్షమూలే నదీతటే!
సంధ్యాయాం రాజభవనే విరూపాక్షస్తు పాతుమామ్ ॥ 9

శీతోష్ణదధ కాలేషు తుహిన ద్రుమకంటకే।
నిర్మాణుష్యే సమేమార్గే త్రాహిమాం వృషభధ్వజ॥ 10

ఇత్యేత రుద్రకవచం పవిత్రం పాపనాశనమ్।
మహాదేవ ప్రసాదేన దుర్వాసోముని కల్పితమ్॥ 11

మమాఖ్యాతం సమాసేన నభయం విందతిక్వచిత్।
ప్రాప్నోతి పరమారోగ్యం పుణ్యమాయుష్యవర్ధనమ్॥ 12

విద్యార్థీ లభతే విద్యాం ధనార్జీ లభతే ధనమ్।
కన్యార్థీ లభతే కన్యాం నభయం విందతేక్వచిత్ 13

అపుత్రోలభతే పుత్రం మోక్షార్థీ మోక్షమాప్నుయాత్।
త్రాహిత్రాహి మహాదేవ త్రాహిత్రాహి త్రయీమయ॥ 14

త్రాహిమాం పార్వతీనాథ త్రాహిమాం త్రిపురాంతక।
పాశం ఖట్వాంగదివ్యాస్త్రం త్రిశూలం రుద్రమేవచ॥ 15

నమస్కరోమి దేవేశ త్రాహిమాం జగదీశ్వర।
శత్రుమధ్యే సుభామధ్యే గ్రామమధ్యే గృహంతరే॥ 16

గమనాగమనే చైవ త్రాహి మాం భక్తవత్సల। త్వంచిత్తం త్వంమానసంచ త్వం బుద్దిస్త్వం పరాయణమ్
కర్మణా మనసాచైవ త్వం బుద్ధిశ్చ యధాసదా। జ్వరభయం ఛింది సర్వజ్వరభయం ఛింది గ్రహభయం
ఛింది సర్వశత్రున్ని వత్యాపి సర్వవ్యాధి నివారణమ్॥ అస్య రుద్రలోకం సగచ్ఛతో శ్రీ రుద్రోలోకం సగచ్ఛతోన్నమ ఇతి॥

**సర్వమనోభీష్టములు సిద్ధింప చేయగల ఈ రుద్రకవచం నిత్యము పారాయణ చేసి వర్ధిల్లెదరుగాక. ఇది లోకకళ్యాణార్థం దూర్వాస మహాముని రచించినది. దూర్వాస మహాముని పేరు తలచి వస్త్రదానం చేయండి – మంచిది. కోపాన్ని అదుపులో వుంచుకోండి శక్తి పెరుగుతుంది.**

**- ములుగు సిద్ధాంతి**

# శ్రీ సుదర్శన కవచము

సౌదర్శనుజ్జిహనా దిశి విదిశి తిరస్కృత్య సావిత్రీమర్చిః
బాహ్య బాహ్యేస్థకారక్షత జగదగదజ్కార భూమ్నా స్వధామ్నా !
ధోఃఖర్జూదూర గర్జ దివబుధ రిపు వధూ కంఠ వైకల్య కల్యా
జ్వాలా జాజ్వల్యమానా వితరతు భవతాతం వీప్సయాభీప్సితాని॥

యస్యస్మరణ మాత్రేణ విత్రవన్తి సురారయః!
సహస్రార! నమస్తుభ్యం విష్ణు పాణితలాశ్రయ॥ 1

శృణు ష్వేహ ద్విజశ్రేష్ఠ! పవిత్రం పరమాద్భుతం!
సౌదర్శనంతు కవచం దృష్ట దృష్టార్ధ సాధకమ్॥ 2

శిరస్సు దర్శనః పాతు లలాటం చక్రనాయకః।
ఘ్రాణం పాతు మహాదైత్యరిపు రవ్యాత్ దృశౌ మమ॥ 3

సహస్రార శ్రృతింపాతు కపోలం దేవవల్లభః।
విశ్వాత్మా పాతు మే వక్త్రం జిహ్వాం విద్యామయో హరిః॥ 4

కంఠం పాతు మహాజ్వాలః స్కంధే దివ్యాయుధేశ్వరః।
భుజై మే పాతు విజయీ కరౌ కైటభనాశనః॥ 5

షట్కోణ సంస్థితః పాతు హృదయం ధామ మామకం।
మధ్యంపాతు మహావీర్య త్రినేత్రోః నాభిమండలమ్॥ 6

సర్వాయుధమయ పాతు కటిం శ్రోణీం మహాద్యుతిః।
సోమసూర్యాగ్నినయనః ఊరూ పాతు చ మౌమకౌ॥ 7

గుహ్యంపాతు మహామాయాః జానునీ తు జగత్ప్రతిః॥
జంఘే పాతు మమాజస్త్రం అహిర్బుద్న్యః సుపూజితః॥ 8

గుల్ఫౌ పాతు విశుద్ధాత్మా పాదౌ పరపురంజయః।
సకలాయుధ సంపూర్ణః నిఖిలాంగం సుదర్శనః॥ 9

య ఇదం కవచం దివ్యం పరమానంద దాయినం।
సౌదర్శన మిదం యో వై సదా శుద్ధః పఠే న్నరః॥ 10

తుస్వార్ధ సిద్ధి ర్విపులా కరస్థా భవతి ధృవం।
కూష్మాండచండ భూతాద్యాః యేచ దుష్టాః గ్రహా స్మృతాః॥ 11

పలాయన్తే నిశం భీతాః వర్మణోస్య ప్రభావతః।
కుష్టాపస్మార గుల్మాద్యాః వ్యాధయః కర్మ హేతుకాః॥ 12

నశ్యన్త్యే తన్మంత్రితాంబుపానాత్ సప్తదినావధి।
అనేన మంత్రితాం మృత్స్నాం తులసీమూల సంస్థితామ్॥ 13

లలాటే తిలకం కృత్వా మోహయేత్ త్రిజగ న్నరః।
వర్మణోస్య ప్రభావేన సర్వాన్కామా నవాప్నుయాత్॥ 14

సుదర్శన కవచం సంపూర్ణమ్॥

---

ఈ స్తోత్రము నేను రాసింది కాదు –
పరమహంసపరివ్రాజకులు
శ్రీమన్నారాయణ స్వరూపులు రచించినది. మీ కొరకు
పొందుపరిచాను.
ధ్యానం॥ శాంతం పద్మాసనస్థం నమామి॥

## శ్రీ వేంకటేశ్వర వజ్ర కవచం

**మార్కండేయోవాచః**

నారాయణం పరంబ్రహ్మ సర్వకారణ కారణం ।
ప్రపద్యే వేంకటేశాఖ్యం తదేవ కవచంమమ ॥
సహస్రశీర్షా పురుషో వేంకటేశః శ్శిరోవతు ।
ప్రాణేశఃప్రాణ నిలయః ప్రాణం రక్షతు మేహరిః ॥
ఆకాశరాట్ సుతానాథ ఆత్మానం మే సదావతు ।
దేవదేవోత్తమః పాయాద్దేహం మే వేంకటేశ్వర ః॥
సర్వత్ర సర్వకాలేషు మంగాంబాజాని రీశ్వరః ।
పాలయే న్మామకం కర్మసాఫల్యం నః ప్రయచ్ఛతు ॥
య ఏ ద్వజ్రకవచ మభేద్యం వేంకటేశ్వరః।
సాయం ప్రాతః పఠేన్నిత్యం మృత్యుం తరతి నిర్భయః ॥



## ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

ఆదిశంకరులు మార్గం చూపిన అద్వైత సిద్ధాంతము అందరికీ ఆమోదయోగ్యమై, ఆచరణీయములై హిందూ ధర్మశాస్త్ర వైభవాన్ని ఉద్దీప్తం చేసింది. అయ్యప్ప దీక్ష పూనడం ఆదిశంకరుల సిద్ధాంతాన్ని పాటించడమే. శివకేశవులు అభేదభావాన్ని తెలియజేసే పరమాత్మ స్వరూపమే శ్రీ అయ్యప్ప – అయ్యప్ప దీక్ష చేసినవారికి దీర్ఘకాలిక రోగాలు, ఆస్మా వంటి మొండి రోగాలు మటుమాయం కావడం ఆశ్చర్యం కాదు. పెళ్ళికాని ఆడపిల్లల సోదరులు దీక్ష చేయడం వల్ల సహోదరి వివాహం నిస్సంశయం. మతసామరస్యానికి అయ్యప్ప దీక్ష ఓ నిదర్శనం. హిందూ ముస్లింల ఐక్యతకు చిహ్నంగా వావర్ స్వామిని ముందుగా దర్శించి విభూది ప్రసాదంగా తీసుకొనడం భక్తుల ఆనవాయితీ. అయ్యప్ప – భక్తులను ఉద్ధరించ డమే గాక దక్షిణ భారతంలోని అనేక దేవాలయాలకు మహర్దశ కల్పించాడు. అయ్యప్ప భక్తులు మారుమూల దేవాలయాలను కూడా సందర్శించడంతో దక్షిణ భారతంలో అనేక దేవాలయాలకు నూతన శోభ వచ్చింది. ఏల్నాటి శని కాలంలో అత్యంత శుభ ఫలితాలు పొందడానికి శ్రీ అయ్యప్ప స్వామి కరుణే కారణం.

## సూర్యాష్టకమ్



ఆది దేవ! నమస్తుభ్యం ప్రసీద మమ భాస్కర !
దివాకర! నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే.

సప్తాశ్వరథమారూఢం ప్రచండం కశ్యపాత్మజమ్,
శ్వేత పద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్.

లోహితం రథ మారూఢం సర్వలోకపితామహమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్.
త్రైగుణ్యం చ మహాశూరం బ్రహ్మ విష్ణు మహేశ్వరమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్.

బృంహితం తేజసాం పుంజం వాయుమాకాశమేవ చ,
ప్రభుం చ సర్వలోకానాం తం సూర్యం ప్రణమామ్యహమ్.

బంధూకపుష్పసంకాశం హారకుండల భూషితమ్,
ఏకచక్రధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్.

తం సూర్యం లోకకర్తారం మహాతేజః ప్రదీపనమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్!

తం సూర్యం జగతాం నాథం జ్ఞానవిజ్ఞాన మోక్షదమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్.

సూర్యాష్టకం పఠేన్నిత్యం గ్రహపీడా ప్రణాశనమ్,
అపుత్రో లభతే పుత్రం దరిద్రో ధనవాన్ భవేత్.

# మహోపాధ్యాయ భాష్యాలు

- కాశీలో గంగా సమీపమున నివసించువారు పాపరహితులు
- కాళ్ళు కడుగుకొని పరిశుద్ధంగా భుజించడం వలన దీర్ఘాయువు కలుగుతుంది.
- తడికాళ్ళతో పడుకోరాదని ధర్మశాస్త్రం
- సంధ్యాసమయంలో ప్రయాణాలు, నిద్రపోవుటం, తినడం చేయకూడదు.
- తూర్పుముఖముగా కూర్చొని భోజనం చేయటం వలన ఆయుష్షు పెరుగుతుంది.
- పడమర ముఖముగా కూర్చొని భోజనం చేయటం వలన సంపద వృద్ధి కలుగుతుంది.
- మోక్షాన్ని కోరుకునే వారు ఉత్తర ముఖముగా భుజించాలి.
- కీర్తి కాంక్ష కలిగిన వారు, దక్షిణముఖముగా భుజించాలి.
- పూర్వజన్మలో చేసిన పాపమే ఈ జన్మలో వ్యాధి రూపములో బాధిస్తుంది.
- విధివ్రాతను తప్పించుకొనుటకు ఎవరూ సమర్ధులు కారు.
- ఒక చక్రంతో బండినడువనట్లు దైవానుగ్రహం లేనిదే ఏదీ సాధ్యపడదు.
- అంతర్లీనమగు వైరాగ్యము విజయపథంలో నడిపిస్తుంది.
- ఆశను వదలని వాడు సుఖమును పొందలేడు.
- గుణహీనుడయిన వాని అందము వ్యర్థము.
- ఓర్పు గొప్పది కోపము నుండి రక్షిస్తుంది.
- సంతోషమే అన్ని సుఖాలకు మూలం.
- అందరిలోనూ మంచిని చూడు–సాధ్యమైనంతవరకు ఆచరించు.
- విఘ్నములకు ఐకమత్యం ఎక్కువ కలిసికట్టుగా వస్తాయి.
- తెలుసుకొన్న కొద్ది తెలియవలసిన విషయాలు ఉంటూనే ఉంటాయి. విద్య అనంతము.
- సజ్జన సహవాసం ఎన్నో జన్మల పుణ్యఫలం.
- నిలకడలేని గెలుపుకన్నా దైవాన్ని నమ్ముకోవడం వలన స్థిరమైన మనశ్శాంతి కలుగుతుంది.
- అన్ని ఆశ్రమాలలోకి గృహస్థాశ్రమం గొప్పది.
- తొర్రలోని నిప్పు చెట్టును దహించినట్టు–దురాశ మానవుని దహించివేస్తుంది.
- తామరాకు మీద నీటి బిందువు వలె జ్ఞానులు మమకారం చెందరు.
- ధైర్యశాలియైన కార్యదక్షుడు అదృష్టాన్ని నమ్ముకోడు.
- మన ఆలోచన సరియైనప్పుడు మార్గాలు కూడా సుగమంగా ఉంటాయి.
- క్రమశిక్షణ విజయానికి పునాది.
- మంచి అలవాట్లను అలవరచుకోవడం సుసాధ్యమే. (ప్రయత్నిస్తే)
- లక్ష్యంలేని జీవితం–తీరం చేరని పడవ.
- మానవునికి ముసలితనం ఉందికాని, కోరికలు ఎప్పుడూ పడుచువే.
- యావజ్జీవితం సుదీర్ఘగ్రంథం పఠనం వల్ల తెలియని జ్ఞానం యోగుల అనుభవం ద్వారా తేలిగ్గా తెలుసుకోవచ్చు.
- రేపుకు రూపులేదు. కృషితో కానిది లేదు.
- ఆత్మవిశ్వాసమే అభివృద్ధికి తొలిమెట్టు.
- నిజమైన విజేత ఓటమికి కృంగిపోకుండా కారణాలు అన్వేషిస్తాడు.
- నిద్రించడానికి ముందు ఆరోజు చేసిన మంచి పనిని గుర్తు చేసుకోండి.
- సోమరికానంతవరకు విజయలక్ష్మీ కటాక్షం లభిస్తుంది.
- ఉభయ సంధ్యలలో నిద్రించువారికి–లక్ష్మీ ప్రసన్నం ఎప్పటికో?
- నిపుణుల సలహామేరకు చేసే పనులు త్వరితగతిన ఫలిస్తాయి.
- సజ్జన సాంగత్యం కల్పవృక్ష ఛాయ వంటిది – సర్వసుఖాలకు మూలం.
- గోమహాలక్ష్మికి అర్పించే గుప్పెడు పచ్చిక కొండంత పుణ్యాన్ని ఇస్తుంది.
- పాప పుణ్యముల వల్లనే జన్మ కలుగుతుంది.
- అధర్మం వల్ల పుట్టి అనుభవానికి చేదుగా ఉండే గుణమే దుఃఖం.
- చిత్త వృత్తులను నిరోధించడమే యోగం.
- కర్మరాహిత్యం వలన ఏర్పడిన ఆత్మానుభవమే మోక్షం.
- తల్లిదండ్రుల తరువాత హితాన్ని కోరేవాడు స్నేహితుడొక్కడే.
- పెద్దలు ఇచ్చే ఆశీర్వాదం వలన ఆయువు యశస్సు విద్యాబలం వృద్ధి చెందుతాయి.
- శరీరంతో ఆత్మకేర్పడే సంబంధమే జన్మ.
- మేధావికి ఏకాంతము–ప్రాణ మిత్రుడు.
- జ్ఞానాన్ని మించిన సుఖము–కోపమును మించిన అగ్ని లేవు.
- అన్నిటికన్నా ఆత్మబలం గొప్పది.
- ప్రియభాషిత్వం కార్యసాధకుని ప్రథమ లక్షణం.

- సజ్జన సహవాసము కలిగి ఉండటమే అదృష్టమునకు పునాది.
- సోమరి తనముగల వారికి విద్య ఆమడదూరంలో ఉంటుంది.
- ధనవంతులకు లోకమంతా బంధువులే.
- సూర్యనారాయణుని సేవించు-ఆరోగ్యం కలిగి ఉండు.
- సాత్వికాహారం తీసుకోవడం వలన సత్వగుణ వృద్ధి కలుగుతుంది.
- తీసుకొన్న దక్షిణతో బ్రాహ్మణుడు తృప్తి పడాలి.
- వేదము వినడం వలన శుభాలు కలుగుతాయి.
- భారతీయ విజ్ఞానమే వేద శాస్త్రములు.
- నిరంతరము దైవనామము చేయగలిగిన వాడు ధన్యుడు.
- కోపమును ధ్యానముతో జయించవచ్చు.
- తల్లిని దైవంగా పూజించువానికి భూమి మీద సకల సంపదలు లభిస్తాయి.
- కండబలముకన్నా బుద్ధిబలము గొప్పది.
- పండితులకు కీర్తికాంక్ష అధికంగా ఉంటుంది.
- సాధన లేకుండా సంగీతం-ప్రజ్ఞలేకుండా కీర్తి కలగవు.
- ఆత్మబుద్ధి సుఖమును-పరబుద్ధి చేటును కలిగిస్తాయి.
- ఎవరు ఎట్టి ప్రయత్నము చేయుదురో వారికి అట్టి ఫలితమే లభించును.
- పూర్వజన్మ సుకృతం కలవారికే లలిత కళలు అబ్బుతాయి.
- పాపపుణ్యములే సుఖ దుఃఖములకు మూలము.
- దాన ధర్మములు చేయువారికి-కీర్తి త్వరితగతిన లభిస్తుంది.
- మేరుపర్వతం కన్నా బాధ్యతలు బరువైనవి.
- పుస్తకపఠనానికన్నా అనుభవ జ్ఞానమే గొప్పది.
- వర్తమానంలో శ్రమించే వారికి భవిష్యత్తు సుఖవంతంగా ఉంటుంది.
- వినడానికి తేలిగ్గా, ఆచరించడానికి కష్టంగా ఉండేది ధర్మం.
- కొండకంటే నింద బరువైంది.
- స్త్రీలను గౌరవించు వారి ఇంట సంపదలు వృద్ధిచెందుతాయి.
- అన్ని సంపదలకన్నా ఆరోగ్యము ఎంతో ముఖ్యమైనది.
- ఎవ్వరి మనస్సు నొప్పించని వాడు ధన్యుడు.
- విద్య వల్లనే మానవుడు గౌరవింపబడుతున్నాడు.
- న్యాయముగా ఆర్జించిన ధనమే నిలకడగా నిలుస్తుంది.
- బ్రాహ్మణ క్షత్రియులు వడ్డీవ్యాపారం చేయరాదు.
- మృత్యువు కన్నా వ్యసనమునకే మానలువులు భయపడాలి.
- అర్ధరాత్రియందు స్నానము చేయకూడదు.
- భోజనము చేసిన తరువాత స్నానము చేయకూడదు.
- గోభూదానముల కన్నా విద్యాదానం గొప్పది.
- క్రమ పద్ధతిగా ప్రాణాయామం చేయడం వలన ఆయుర్వృద్ధి కలుగుతుంది.
- బ్రహ్మ జ్ఞానానికి కర్మఫలము అంటదు.
- చిత్తశుద్ధి లేక చేయు దానములు ఫలించవు.
- వృధాగా కాలము గడుపు వాడు వ్యర్ధుడు
- కామముతో సమానమైన వ్యాధి మరొకటి లేదు.
- ఆశను జయించిన వాడు సర్వమునూ జయించినట్టే.
- ఆపదలలో ఆదుకొను వాడే నిజమైన మిత్రుడు.
- ఎన్ని కష్టములు వచ్చినా ఆత్మసాక్షికి విరుద్ధముగా పోరాదు.
- అందరిలోని మంచిని గుర్తించు
- అన్ని వ్రతములలోకి అహింస గొప్పది.
- అన్ని ధర్మములలోకి స్వధర్మాచరణమే ముఖ్యమైనది.
- కలహ మూలకారణము ఈర్ష్యయే అవుతున్నది.
- భగవత్ సృష్టిలో వ్యర్థమైనది ఏదీ లేదు.
- ప్రయత్నశీలికి మాత్రమే భగవత్ సహాయం లభిస్తుంది.
- దేశకాలాదులననుసరించి ధర్మ స్వరూపము మారుతూ ఉంటుంది.
- మౌనమనే ఆయుధంతో కలహాన్ని జయించవచ్చు.
- అప్పులేని వాడు నిజమైన పొదుపరి
- సద్గుణములు కలిగి ఉండటమే మహదైశ్వర్యము.
- నలుగురికి పంచి తాను తినవలసినది ప్రసాదం.
- సంతోషమును నలుగురితో పంచుకొనవలెను.

- రావిచెట్టుకు ఏడుసార్లు ప్రదక్షిణ చేయడం మంచిది.
- భగవంతుని స్మరించిన క్షణములే అమృత ఘడియలు.
- తల్లిదండ్రులను విడనాడిన వాడు గొప్ప పాపి.
- లోకమున ధర్మార్జితమైన కీర్తి మాత్రమే శాశ్వతమైనది.
- ధర్మము నీడలో మెలిగేవారికి ఓటమి ఉండదు.
- ప్రతిఫలాపేక్ష లేక సహాయ పడువాడే నిజమైన మిత్రుడు.
- ప్రపంచమున అన్నిటికన్నా చంచలమైనది మనస్సు.
- అన్నిటికన్నా నిత్యనూతనంగా ఉండేది ఆశ.
- ధర్మశీలుడు, సంతృప్తిపరుడు ఎన్నడూ ఎవరికి భయపడడు.
- కత్తి యుద్ధము కన్నా-వాగ్వివాదము వల్లనే కష్టనష్టములు ఎక్కువ.
- జ్ఞానికి ఎన్నడూ చింత ఉండదు.
- కార్యసాధకుడికి ఆరంభ శూరత్వము కూడదు.
- ధనసంపదనైనను వీడవచ్చు కాని ఆత్మ గౌరవమును వీడరాదు.
- ఎదుటి వారిని యాచించనంతవరకే కీర్తి స్థిరముగా ఉంటుంది.
- పరోపకార బుద్ధిలేని వాడు భూమికి భారము.
- అహంభావము అగ్నికన్నా ప్రమాదమైనది. వివేకమును సైతం దహించి వేస్తుంది.
- శ్రేయస్సు కోరువాడు కృతఘ్నున్ని వెనువెంటనే వదిలి వేయాలి.
- దైవభక్తి, దేశభక్తి లేని వాడు వ్యర్థుడు.
- దేహసౌందర్యము కన్నా మానసిక సౌందర్యము గొప్పది.
- మరిణించినా వెంటవచ్చునది. ధర్మమొక్కటే.
- సంపదలను పెంపు చేసుకుంటూ దానశీలుడైన ధనవంతుడు ధన్యుడు.
- కారణము లేకయే అతిగా బాధపడువాడు నిజమైన వ్యాధిగ్రస్తుడు.
- కష్టకాలం తరువాత వచ్చే సుఖం కొద్దిదైనా ఎక్కువ సుఖాన్ని ఇస్తుంది.
- శాంతిగలవాడు సూర్యుడికన్నా ఎక్కువగా ప్రకాశిస్తాడు
- క్షమ, దయ, శాంతి వంటి సుగుణములను ఎప్పుడు ఎల్లరు కలిగి ఉండాలి.
- ప్రయత్నంతోనయినా పాప బుద్ధికి దూరంగా ఉండాలి. అప్రయత్నంగానైనా దాన శీలత కలిగి ఉండాలి.
- తన ప్రవర్తనతో తల్లిదండ్రులను సంతోష పెట్టడం పుత్రధర్మం.
- సాధన వలన ఎంతటి మహత్కార్యాన్నయినా సాధించ వచ్చు.
- ఆపదలలో వదలకూడని బంధువు - ధైర్యము.
- ఇతరుల వలన పొందిన చిన్న మేలునైనా మరువక యుండటమే మానవత.
- మానవుల పాపాలు దగ్ధం చేయడానికే భగవంతుడు గోవును సృష్టించాడు.
- అడగనిదే ఎవరికీ సలహాలు ఇవ్వరాదు.
- మితిమీరిన ఆత్మవిశ్వాసం మొదటికే చేటు.
- బంధువులను కూడా శతృవుగా మార్చే శక్తి ధనానికి మాత్రమే ఉంది.
- దుష్టుడిని ఎదిరించడం కన్నా దూరంగా ఉండటం మేలు.
- భగవత్ నివేదితమైన అన్నము దేహపుష్టిని, మానసిక పుష్టిని ఇస్తుంది.
- ఎంతటి ప్రయోజనమున్నా దుర్జనులను ఆశ్రయించకూడదు.
- పాలలో నెయ్యిదాగినట్లు అందరిలోనూ దైవం ప్రకాశిస్తోంది.
- వివేకవంతుడు గాని విద్యార్థి- వాసనలేని పుష్పము ఒక్కటే.
- అన్ని గుణమములలోకి క్షమాగుణము గొప్పది.
- ఆత్మబలం కలవాళ్ళు ఐక్కచిక్కిన వారైనా బలవంతులు.
- తనలాగే అందరినీ చూసే మంచి గుణాలు కలిగిన వాడే పండితుడు.
- అన్నిటికీ మనస్సే మూలం. మనస్సు స్వచ్ఛంగా ఉంటే ఏదుటివారు మంచి వారుగా కనబడతారు. మనస్సు పాప పంకిలమైతే ఎదుటి వారు దుర్మార్గులుగా తోస్తారు.
- ధనవంతునికి అహంభావము కూడా అలంకారమై వర్ధిల్లుతుంది. (ఇది కలియుగంలో లోక నీతి)
- సంస్కారమును కలుగజేయని విద్య-సువాసన లేని పుష్పం వంటిది.
- దుష్ట మంత్రి వలన రాజు నశించునట్లు, భార్యాభర్తలలో ఏ ఒక్కరు సహకరించకపోయినా కుటుంబంరాణించదు.
- తామరల వలన కొలను అందంగా ఆహ్లాదకరంగా ఉంటుంది. సత్సంతానం వలన గృహస్థాశ్రమం ఆహ్లాదకరంగా ఉంటుంది.
- గురువులను ఎదిరించడం అధర్మం
- సమయస్ఫూర్తితో మెలగటమే సత్పురుషులకు ప్రథమ లక్షణంగా చెప్పబడింది.
- ఎంతటి వ్యాధి ఔషధం వలన నశించినట్లు మంచి స్నేహం వలన ఎంతటి మానసిక దౌర్భల్యము దూరం అవుతుంది.

- గురువులకు కూడా గురువు విద్య- అదిలేని వాడు వ్యర్థుడు.
- మేఘముల గర్జనలకు -భార్యాభర్తల కలహములకు ఆరంభం సూరత్వము ఎక్కువ. ఫలితం మాత్రం శూన్యం.
- అపాత్ర దానము, అడవికాచిన వెన్నెల ఒక్కటే.
- నీటిలో కనబడే సూర్యుని ప్రతిబింబమును చూడరాదు.
- గోవులను, తులసిని, మారేడు వృక్షమును, ధర్మముగల వారిని మహాలక్ష్మి ఎప్పటికి వీడకుండా ఉంటుంది.
- ఒకరు ధరించిన చెప్పులను వేరొకరు ధరించరాదు.
- ఉప్పు, నెయ్యి, నువ్వులు, పత్తి, నూనె, ఒకరి చేతి మీదగా వేరొకరు తీసుకొనరాదు.
- ఎదుటి వారిని చూసి గేళి చేయరాదు. అలా చేసిన.. కాలము నిన్ను ఎగతాళి చేయును.
- మాటలతో జయించలేనిది-కోపముతో నశించనిది ఏదీలేదు.
- ధైర్యమే నిజమైన స్నేహితుడు.
- పండితులకు కూడా పరనింద వలన పాపం కలుగుతోంది. కనుక ఎవ్వరినీ పరనింద చేయరాదు.
- వర్షం వలనే వ్యవసాయం లాభించినట్లు, కృషివలనే మానవ ప్రయత్నాలు ఫలిస్తాయి.
- పితృకర్మలను సభక్తికంగా నిర్వహించడం వలన వంశవృద్ధి కలుగుతుంది.
- దయాదాక్షిణ్యాలు చూపలేని మానవజన్మకన్నా గుండెలేని బండ మేలు.
- భయంకరమగు వైతరణీ నదిని దాటించే శక్తి-దాన ఫలితానికి మాత్రమే ఉంది.
- గుడ్లగూబ సూర్యకాంతిని చూడలేనట్లు-దుర్మార్గులకు మంచి వారే కనిపించరు.
- బుద్ధిమంతుడి దగ్గర ఉండే సంపద వల్ల పదుగురికి మేలు కలుగుతుంది. బుద్ధిహీనుని సంపద వానికి కూడా ఉపకరించదు.
- అహింసను మించిన ధర్మం-దానాన్ని మించిన వ్రతం మరిలేవు.
- పరుల సొమ్ముతో చేసే దానం బూడిదలో పోసిన పన్నీరవుతుంది.
- రజోగుణం వల్ల పుట్టిన కామక్రోధాలు మానవునికి ప్రధాన శత్రువులని భగవద్గీత ఉపదేశిస్తోంది.
- అందరి మంచిని మనసారా కోరుకోవడం దయ అనబడుతుంది.
- తాను సహాయం చేయలేకపోయినా, సహాయం చేసే దారినైనా చూపాలి.
- సంసారాన్ని అంటిముట్టకుండా వైరాగ్యాన్ని అవలంబించిన వారికే నిజమైన శాంతి లభిస్తుంది.
- పరాక్రమవంతుని కన్నా అదృష్టమంతుడు గొప్పవాడు.
- చుక్కలలో చంద్రుని వలే కలియుగంలో ధనవంతునికే ఖ్యాతి లభిస్తోంది.
- రాగద్వేషాలనే కత్తెరలో చిక్కకుండా తప్పుకు తిరుగువాడే నిజమైన ఆత్మజ్ఞాని.
- పుస్తక జ్ఞానముకన్నా అనుభవ జ్ఞానమే గొప్పది.
- నిరంతరము మంచి మాటలే వినడం వలన అప్రయత్నంగానే మంచి చేయగలుగుతాం.
- ధనవంతునికి అందరూ బంధువులే. బీదవానికి అందరూ విరోధులే.
- శరీరం అనే రథానికి బుద్ధి సారథి. ఇంద్రియాలే ఆ రథానికి గుర్రాలు, మనస్సే ఆ గుర్రాలకు కళ్ళెం.
- ఎవరి కర్మను వారే నిర్మించుకుంటారు. కనుక మంచి కర్మలు చేయటం ఉత్తమం.
- ఆశ విజయానికి తొలిమెట్టైతే-ఆత్మనూన్యతా భావం అపజయానికి తొలిమెట్టు.
- చరాచర జగత్తు యావత్తులో భగవంతుని చూడగలగడమే నిజమైన సాధన.
- మలినం కలిగిన అద్దంలో ప్రతిబింబం కనబడనట్లు, మాలిన్యం కలిగిన మనస్సుకు భగవంతుడు గోచరించడు.
- కష్టాలు వచ్చినా నిబ్బరంగా ఉండగలిగే వారు అరుదు.
- అనురాగంతో మనస్సును - ఓర్మితో కష్టాలను జయించవచ్చు.
- కక్షాకార్పణ్యాల వల్ల రాగద్వేషాలు-దయాదాక్షిణ్యాల వల్ల సుఖశాంతులు వర్ధిల్లుతాయి.
- స్త్రీలంతా దేవీ స్వరూపులని పురాణాలు చెబుతున్నాయి.
- నిండుకుండ తొనకనట్లే అల్పుల మాటలకు ధీరులు ప్రతిస్పందించరు.
- భార్య గర్భవతిగా ఉన్నప్పుడు భర్త దూరదేశ యానాలు చేయరాదు. ఇది ధర్మశాస్త్ర వచనం.
- క్రోధం ఆయుష్షును హరించి వేస్తుంది.
- అష్టకష్టాలకు మూలం అజ్ఞానమే అవుతోంది.
- ఆధ్యాత్మిక బలం ఉంటేగాని మానవుడు విజయకేతనం ఎగుర వేయలేడు.
- నిష్కామమై మనస్సే మంచి చెడుల తారతమ్యాన్ని తూచి ధర్మానికి బాటలు వేయగలుగుతుంది.
- అన్ని వ్రతాలలోకి కష్టమైనది, ఉత్కృష్టమైనది సత్యవ్రతాచరణ (ఎప్పుడూ సత్యమే పలకడం)
- ప్రాపంచిక సుఖాల వల్ల రోగం- పరమార్థిక చింతన వల్ల మోక్షం లభిస్తాయి.
- విచక్షణ అద్దం వంటిది. మనలోని ప్రకోపాలను అది ఎంతో చక్కగా చూపిస్తుంది.
- కోరికలు లేని వాడికి చెట్టునీడ కూడా సుఖాన్ని ఇస్తుంది. కోరికలు కలవానికి ఏడు అంతస్తుల మేడ కూడా ఎడారిగా తోస్తుంది.
- మోక్షానికి రాచబాట కారణ జన్ముల సహచర్య భాగ్యం లభించడమే.

- b శాంతమనే నందనవనంలోనే భగవంతుడు విహరిస్తున్నాడని తెలుసుకో.
- b సముద్రంలోని అలలనైనా నియంత్రించవచ్చుకానీ మనస్సులో మెదిలే కోరికలను నియంత్రించడం చాలా కష్టం.
- b అష్టకష్టాలలో " అప్పు" మొదటిది. " అప్పు- ముప్పు" అనే పదాలు ఎంతదగ్గరగా ఉన్నాయో గమనిస్తే ఆసత్యం తెలుస్తుంది.
- b మహాశక్తివంతమైన ఇంద్రియాలు మనలను మింగివేయకుండా భగవదనుగ్రహాన్ని ఆశ్రయించి ఉండాలి.
- b చుక్కాని పడవను నడిపినట్లు, స్థిర చిత్తము విజయం వైపు నడుపుతుంది.
- b అందరిలోనూ మంచిని చూసే కళ్ళు ఆనంద భాష్పాలు కారిస్తే, చెడును చూసే కళ్ళు అసూయతో ఎరుపెక్కి వేడికన్నీళ్ళు కారుస్తాయి.
- b ఎన్నోజన్మల పుణ్యఫలంగా కోరకుండానే భగవంతుడు ఈ జన్మలో అనుకూలురైన భార్య లేక భర్తను అనుగ్రహిస్తాడు.
- b జాగ్రత్త కలవారికి కాలం ఎప్పుడూ పూల బాటగానే తోస్తుంది.
- b చీమల బారును చూసైనా ఐకమత్యంలో గొప్పతనాన్ని తెలుసుకోవాలి.
- b స్వాధీనంలో లేని మనస్సు గమ్యం చేరని మార్గం వంటిది.
- b ధనాన్ని ఇచ్చిపుచ్చుకొనే విషయంలో నిర్మొహమాటంగా వ్యవహరించాలి.
- b అక్కరకు రాని చుట్టాలు, దానము చేయని ధనము, పదునులేని వజ్రాయుధం వంటివి. వాటి వలన ప్రయోజనం ఉండదు.
- b ఇతర ప్రాణులను కూడా తన ప్రాణంతో సమానంగా చూడగలగడమే భూతదయ. భూతదయ కలవారికి గ్రహ బాధలు ఉండవు.
- b లోకంలో గడ్డిపరకకన్నా తేలికగా చూడబడే వాడు యాచకుడొక్కడే అందుకనే ఎప్పుడు ఎవరిని యాచించరాదు.
- b భవిష్యత్తు తెలుసుకొనే పరిజ్ఞానం లేదు కనుక వర్తమానంలోనే కావలసినవన్నీ సమకూర్చుకోవాలి.
- b జింకలోని చురుకుదనాన్ని, చీమలలోని శ్రామిక శక్తిని గుర్తించు ప్రకృతే మానవునికి అన్నీ నేర్పుతోందని గ్రహించు.
- b వయోభారం కలిగిన వారిని వృద్ధులంటారు. చిన్న వయస్కులైన, విద్వాంసులైన వారిని జ్ఞానవృద్ధులంటారు. వయోవృద్ధునికన్నా... జ్ఞాన వృద్ధుడు గొప్పవాడు.
- b పరస్పర ఆత్మీయత లేని మిత్రత్వం-నూనెలేని దీపం వంటిది.
- b రోగికి రుచికరమైన ఆహారం రుచించనట్లు పాపబుద్ధి గలవారికి మంచి మాటలు రుచించవు.
- b ఎన్ని ఆస్తిపాస్తులు ఉన్నను తల్లిదండ్రులకు సంతానము పెంపు వలనే సంతోషం కలుగుతుంది.
- b ఎన్ని కష్టములు వచ్చినా మహాత్ములు సంతోషంగానే ఉంటారు. సుఖదుఃఖాలు వారిని అంటవు. అటువంటి స్థితికి అందరూ ప్రయత్నించాలి.
- b అమాయకత్వం ఇచ్చినంత నిశ్చింత ఇంకేదీ ఇవ్వదు.
- b వాగ్ధాటి కలవారికే సభాజయం లభిస్తుంది.
- b ముగ్గురు బ్రాహ్మణులు, తొమ్మిది మంది స్త్రీలు కలిసి ప్రయాణం చేయరాదని శాస్త్ర నియమం.
- b దేవాలయములలోని కోనేరులందు స్నానమాచరించటం వలన శారీరక కాంతి పెంపొందుతుంది.
- b దానము వలన కీర్తి-చెడు పనుల వలన అపకీర్తి కలుగుతాయి.
- b ఏ పనిని ఆలోచించకుండా తొందరపడి చేయకూడదు. ఆవేశము తొందరపాటు అగ్నిహోత్రము వలె దహించి వేస్తాయి.
- b స్వాతిచినుకులు ముత్యములైనట్లు-మహాత్ముల వాక్యములు ఎప్పటికి ఆచరణయోగ్యము లవుతున్నాయి.
- b బంధువుల మధ్యదరిద్రుడుగా జీవించేకన్నా అడవుల యందు నివసించడం మేలు.
- b ఎదుటి వారి తప్పులనే కాని తన తప్పులను ఎంచకపోవటం మానవలక్షణాలలో ప్రధానంగా కనబడుతుంది.
- b నదులన్నీ సముద్రాన్ని చేరినట్లు సత్యవ్రతుని అష్టలక్ష్ములు చేరుతాయి.
- b అన్ని దానాలలోకి అన్నదానం గొప్పది. అంతకన్నా విద్యాదానం ఇంకా గొప్పది.
- b సంగీత సాహిత్యములు సరస్వతీదేవి స్తనద్వయమని ప్రతీతి.
- b ధనమును ఆర్జించుట ఎంత కష్టమో పరిరక్షించుకొనుట అంతకంటే కష్టమని అనుభవగ్నుల మాట.
- b సుఖవంతునికి అభ్యాసలోపము కలవారికి విద్యా సిద్ధి కలుగదు.
- b స్త్రీలు, వృద్ధులు, వికలాంగులు, పిల్లల పట్ల కఠినంగా ప్రవర్తించువాడు మానవ రూపంలో ఉన్న దానవుడు.
- b చేయవలసినవి చేయకపోవడం, చేయకూడనివి చేయటం కలియుగ ధర్మం.

## శ్రీ సర్వధారి నామ సంవత్సరము - వాతావరణము - ధరవరలు

### వాతావరణము

మొత్తం మీద వాతావరణ పరిస్థితులు ఈ సంవత్సరం ప్రతికూలంగా ఉన్నాయి. సముద్రంలో వచ్చే మార్పుల వల్ల సముద్ర మధ్యదీవులకు తీరప్రాంతములకు తీరని నష్టం జరుగుతుంది. జల సంబంధమైన ఉపద్రవాలు అధికమవుతాయి. మహా పట్టణాలకు ఇబ్బందులు తప్పని సరిగా సూచిస్తున్నాయి. ఈదురుగాలి విశేష నష్టానికి కారణం అవుతుంది. గాలిలో వేగం, తేమ పెరుగుతాయి. ఎండాకాలం చండప్రచండంగా ఉంటుంది. సూర్య ప్రతాపానికి జలచర, భూచర, కేచర ప్రాణులు సొమ్మసిల్లి పోతాయి. కులపర్వతాలు కంపిస్తాయి. భూకంపాలు నమోదు అవుతాయి. లండన్, అమెరికా వంటి దేశాలలో తుఫానులు, మంచువర్షాలు విశేష నష్టం కలిగిస్తాయి. వాతావరణంలో కాలుష్య ప్రభావం అధికమవుతుంది. పర్వత ప్రాంత వాతావరణాలలో ఎన్నో ప్రతికూల మార్పులు వస్తాయి. అన్ని ఆటుపోట్లకు తట్టుకొని వ్యవసాయరంగం నిలబడుతుంది. చలిగాడ్పులు గత దశాబ్దం కన్నా అధికంగా ఉంటాయి. అమెరికా ఖండంలో ప్రకృతి భీభత్సాలు జన నష్టం, ధననష్టం ఎక్కువ. (గత శతాబ్దం కంటే ఎక్కువ.)

### ధరవరలు

లోహాలు అధిక ధర కలిగి ఉంటాయి. ఇనుము, ఉక్కు, ధరలు కూడా పెరుగుతాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం ప్రధాన ప్రస్తావనాంశం అవుతుంది. మిరపకాయలు అధిక ధర కలిగి ఉంటాయి జొన్న, వేరుశెనగ, దుంపకూరలు, ఆకుకూరలు, వాణిజ్య దిగుమతులు, లవంగాలు, ధనియాలు, యాలకులు, సుగంధ ద్రవ్యాలు, వక్క, ఆయుర్వేద మందులు, అధిక ధర కలిగి ఉంటాయి. గృహ నిర్మాణ సామాగ్రి ధర సామాన్యులకు అందుబాటులో ఉండదు. వంటగ్యాస్, కిరోసిన్ ధర కలిగి ఉన్నా అందుబాటులో ఉంటాయి. రవాణా ఛార్జీలు పెరుగుతాయి. వస్త్రాలు, అలంకార సామాగ్రి అధిక ధర కలిగి ఉంటాయి. చిన్న పిల్లలు తినే తినుబండారాలు, క్రొత్తగా వస్తున్న ఫాస్ట్‌ఫుడ్స్, మాంసాహారము, ధరలు పెరుగుతాయి. కోడిగుడ్డు ధర కూడా పెరుగుతుంది. బంగారం, వెండి, ఇత్తడి, రాగి మొదలయిన వాటి ధరలు కూడా పెరుగుతాయి. ధరలు తగ్గించడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు అమలులోకి వస్తాయి.

## మేధా దక్షిణామూర్తి రూపు

సమస్తమైన విద్యలకు, మేధస్సుకు, అధిపతి మేధాదక్షిణామూర్తి స్వామివారు. అందుచేత మేధా దక్షిణామూర్తి రూపుని మెడలో ధరించినవారికి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. విద్యాభివృద్ధి కలుగుతుంది. మనశ్శాంతి ఏర్పడుతుంది. ఏరాశివారైనా, ఏ నక్షత్రమువారైనా ఈ రూపుని ధరించ వచ్చు. విద్యార్థినీ, విద్యార్థులకు అత్యంత ఉత్తమమైనది. ఉపయుక్తమైనది. మంచి తెలివి తేటలను, సమయస్ఫూర్తిని, వర్ఛస్సును పెంపొందిస్తుంది ఈ రూపు. రూపుని ధరించి మేధా దక్షిణామూర్తి స్తోత్రము చదువుకొనడం వలన మంచి మేలు జరుగుతుంది. ఇది చెప్పదగిన సూచన.

## తెలుగు - సంవత్సరములు - 60

| | |
|---|---|
| శ్రీ ప్రభవ | శ్రీ హేళంబి |
| శ్రీ విభవ | శ్రీ విళంబి |
| శ్రీ శుక్ల | శ్రీ వికారి |
| శ్రీ ప్రమోదూత | శ్రీ శార్వరి |
| శ్రీ ప్రజోత్పత్తి | శ్రీ ప్లవ |
| శ్రీ అంగీరస | శ్రీ శుభకంతు |
| శ్రీ శ్రీముఖ | శ్రీ క్రోధి |
| శ్రీ భవ | శ్రీ విశ్వావసు |
| శ్రీ యువ | శ్రీ పరాభవ |
| శ్రీ ధాత | శ్రీ ప్లవంగ |
| శ్రీ ఈశ్వర | శ్రీ కీలక |
| శ్రీ బహుధాన్య | శ్రీ సౌమ్య |
| శ్రీ ప్రమాది | శ్రీ సాధారణ |
| శ్రీ విక్రమ | శ్రీ నిరోధికృత |
| శ్రీ వృష | శ్రీ పరీధావి |
| శ్రీ చిత్రభాను | శ్రీ ప్రమాదీ |
| శ్రీ స్వభాను | శ్రీ ఆనంద |
| శ్రీ తారణ | శ్రీ రాక్షస |
| శ్రీ పార్థివ | శ్రీ నల |
| శ్రీ వ్యయ | శ్రీ పింగళ |
| శ్రీ సర్వజిత్ | శ్రీ కాళీయుక్తి |
| శ్రీ సర్వధారి | శ్రీ సిద్దార్ధి |
| శ్రీ విరోధి | శ్రీ రౌద్రి |
| శ్రీ ఖర | శ్రీ దుర్మతి |
| శ్రీ వందన | శ్రీ దుందుభి |
| శ్రీ విజయ | శ్రీ రుధిరోద్గారి |
| శ్రీ జయ | శ్రీ రక్తాక్షీ |
| శ్రీ మన్మధ | శ్రీ క్రోధన |
| శ్రీ దుర్ముఖి | శ్రీ అక్షయ |

## నక్షత్రములు

| | |
|---|---|
| అశ్వని | చిత్త |
| భరణి | స్వాతి |
| కృత్తిక | విశాఖ |
| రోహిణి | అనూరాధ |
| మృగశిర | జ్యేష్ఠ |
| ఆరుద్ర | మూల |
| పునర్వసు | పూర్వాషాఢ |
| పుష్యమి | ఉత్తరాషాఢ |
| అశ్లేష | శ్రవణం |
| మఖ | ధనిష్ఠ |
| పుబ్బ | శతభిషం |
| ఉత్తర | పూర్వాభాద్రా |
| హస్త | ఉత్తరాభాద్రా |
| | రేవతి |

## మాసములు - 12

| | |
|---|---|
| చైత్రము | ఆశ్వీయుజం |
| వైశాఖం | కార్తీకం |
| జ్యేష్ఠం | మార్గశిరం |
| ఆషాఢం | పుష్యం |
| శ్రావణం | మాఘం |
| భాద్రపదం | ఫాల్గుణం |

a a a

## యోగములు - 27

| | |
|---|---|
| విష్కంభ | వజ్ర |
| ప్రీతి | సిద్ధి |
| ఆయుష్మాన్ | వ్యతీపాత |
| సౌభాగ్య | వరీయన్ |
| శోభన | పరిఘ |
| అతిగండ | శివ |
| సుకర్మ | సిద్ధి |
| ధృతి | సాధ్య |
| శూల | శుభ |
| గండ | శుక్ల |
| వృద్ధి | బ్రహ్మ |
| ధృవ | ఇంద్ర |
| వ్యాఘాత | వైధృతి |
| హర్షణ | |

## శుక్లపక్ష తిథులు -15

| | |
|---|---|
| పాడ్యమి | నవమి |
| విదియ | దశమి |
| తదియ | ఏకాదశి |
| చవితి | ద్వాదశి |
| పంచమి | త్రయోదశి |
| షష్ఠి | చతుర్దశి |
| సప్తమి | పూర్ణిమ |
| అష్టమి | |

## ఋతువులు - 6

| | |
|---|---|
| వసంత ఋతువు | శరదృతువు |
| గ్రీష్మ ఋతువు | హేమంత ఋతువు |
| వర్ష ఋతువు | శిశిర ఋతువు |

| కరణములు శుక్లపక్షంలో కరణములు | కరణములు బహుళపక్షంలో కరణములు |
|---|---|
| కింతుఘ్నం – బవ | తైతిల – గరజి |
| బాలవ – కౌలవ | వణిజ – భద్ర |
| తైతిల – గరజి | బవ – బాలవ |
| వణిజ – భద్ర | కౌలవ – తైతుల |
| బవ – బాలవ | గరజి – వణిజ |
| కౌలవ – తైతుల | భద్ర – బవ |
| గరజి – వణిజ | బాలవ – కౌలవ |
| భద్ర – బవ | తైతిల – గరజి |
| బాలవ – కౌలవ | వణిజ – భద్ర |
| తైతిల – గరజి | బవ – బాలవ |
| వణిజ – భద్ర | కౌలవ – తైతుల |
| బవ – బాలవ | గరజి – వణిజ |
| కౌలవ – తైతుల | భద్ర – శకుని |
| గరజి – వణిజ | అమావాస్య |
| భద్ర – బవ | చతుష్పాత్ |
| బాలవ – కౌలవ | – నాగ |

## కృష్ణ పక్ష తిథులు -15

| | |
|---|---|
| పాడ్యమి | అష్టమి |
| విదియ | నవమి |
| తదియ | దశమి |
| చవితి | ఏకాదశి |
| పంచమి | ద్వాదశి |
| షష్ఠి | త్రయోదశి |
| సప్తమి | చతుర్దశి |
| | అమావాస్య |

# తెలుసుకోవలసిన ఆధ్యాత్మిక విషయాలు

0 శ్రవణం, కీర్తనం, స్మరణం, అర్చనం, వందనం, సఖ్యం, ఆత్మనివేదనం, పాదసేవనం, దాస్యం అని భక్తి తొమ్మిది విధాలు.

0 భగవంతునిపై తరగని గాఢ ప్రేమ పాశమే భక్తి.

0 భక్తిగలవారికి మోక్షము సులభంగా లభిస్తుంది.

0 పరిపూర్ణ విశ్వాసంతో, నిస్వార్థంగా, నిష్కామంగా భగవంతునికి తన సమస్తమగు కార్యకలాపాలను అప్పగించడమే ఆత్మార్పణం అనబడుతుంది.

0 సభక్తికంగా భగవంతునికి గంధము సమర్పించడం వలన మనకు సహన శక్తి పెరుగుతుంది.

0 బ్రాహ్మీముహూర్తంలో చేసే ధ్యానము శీఘ్రఫలితాలను ఇస్తుంది.

0 ఆగామి సంచిత ప్రారబ్ధములనబడే పాపములన్నీ పరమేశ్వరునికి బిల్వపత్రం (మారేడుదళం) సమర్పించడం వలన నశిస్తాయి.

0 పిల్లవాన్ని తల్లి తీర్చితీర్చిదిద్దినట్లు, సద్గురువు సశిష్యులను తీర్చిదిద్దుతాడు.

0 దాస్యభావమును తెలియజెప్పునదే నమస్కారము.

0 భారత యుద్ధానంతరం ధర్మరాజు 36 సంవత్సరములు రాజ్యపాలన చేసాడు.

0 వసుదేవుని చెల్లెలైన కుంతీదేవి అసలు పేరు పృథ

0 ప్రభాసుడనే వసువునకు, దేవగురువైన బృహస్పతి చెల్లెలు యోగస్థితికి జన్మించిన వాడే దేవతాశిల్పియైన విశ్వకర్మ

0 సూర్యరథము నిమిషమునకు మూడు వందల అరవైనాలుగు యోజనాల వేగంగా ప్రయాణిస్తుంది.

0 సూర్యాష్టోత్తర శతనామావళిని నియమంగా పఠించే ధర్మరాజు అక్షయపాత్రను పొందాడు.

0 గోవును సేవించడం వలన అగ్నిహోత్రం చేయడం వలన వచ్చే ఫలం లభిస్తుంది.

0 యజ్ఞవల్క్య మహర్షి వేద విద్యను ఒక సందర్భమున క్రక్కివేయగా నది తిత్తిరి పిట్టలు తిని తిరిగి పలుకగా ఆవిర్భవించినదే తైతిరీయోపనిషత్తు.

0 కశ్యప అదితి దేవులే, వసుదేవ దేవకీదేవులుగా అవతరించి శ్రీ కృష్ణపరమాత్మకు జన్మనిచ్చారు.

**విఘ్నములకు ఐకమత్యం ఎక్కువ కలిసికట్టుగా వస్తాయి.**

0 శక్తి దృశ్యంతి అనే ఋషిదంపతులకు కలిగిన సంతానమే జ్యోతిషాస్త్ర నిధియైన పరాశర మహర్షి.

0 పరమేశ్వరుని భర్తగా పొందటం కోసం పార్వతీదేవి మూడువేల సంవత్సరాలు తపస్సు చేసింది.

0 శ్రీ కృష్ణ ప్రేమ నిధియగు రాధాదేవి తండ్రి పేరు వృషభానుడు.

0 శివునకు పినాక ధనస్సును కానుకగా ఇచ్చినది బ్రహ్మదేవుడు.

0 శ్రీ మహావిష్ణువు సుదర్శనాయుధం చేతబట్టినది శనివారం నాడు.

0 హరిర్హరతి పాపాని – హరిని స్మరించడం వలన పాపాలు నశిస్తాయి.

0 ఒక అంచనా ప్రకారం ప్రమథ గణాలు మొత్తం ఇరవై వేల కోట్లు అంటారు.

0 మొదటగా వృషభమును ఈశ్వరునికి కానుకగా ఇచ్చినది బ్రహ్మదేవుడు.

0 పద్మావతి శ్రీనివాస పరిణయం జరిగినది శనివారం నాడు.

0 మార్గశిర మాసము – విష్ణు స్వరూపము మాసానాం మార్గశీర్షోహం అని గీతలో భగవద్వచనం.

0 హరి హరుల ఇరువురి స్వరూపం కార్తీకమాసం.

0 బ్రహ్మ విష్ణు మహేశ్వరాత్మకమైనది వైశాఖమాసము.

0 భారతదేశంలో చిత్రగుప్తుడి దేవాలయం కాంచీపురంలో ఉన్నది.

0 ధృవుడు తపమాచరించి శ్రీమన్నారాయణ సాక్షాత్కారం పొందినది మధురలో.

0 దక్షయజ్ఞ విధ్వంసమున ఉగ్రడైన పరమేశ్వరుని స్వేదము నుండి జ్వర పురుషుడు పుట్టాడు. అందుకే జ్వరం వచ్చిన వారికి విభూతి పెట్టడం ఆనవాయితీ అయింది.

0 ధర్మము శ్రీ మహావిష్ణువు యొక్క చిరునామా.

0 ప్రపంచంలో అతి పెద్ద దేవాలయం శ్రీ రంగపట్నం. (విచిత్రమేమంటే పట్నంలో దేవాలయం కాక ఆలయంలోనే పట్టణం ఉంటుంది.)

0 ప్రపంచంలో సముద్రముపై మొట్టమొదట కట్టిన సేతువు రామసేతువు. దీనిని శ్రీరామాజ్ఞతో నీలుడు నిర్మించాడు.

0 దేవతా శిల్పియైన విశ్వకర్మ తనయుడే! నీలుడు.

0 ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు భ్రమింపచేయునదే మాయ.

0 వేయి సూర్యగ్రహణములతో సమానమైన శక్తి వంతమైన రోజు రథసప్తమి.

0 మార్కండేయ మహర్షిని చిరంజీవిగా పరమేశ్వరుడు దీవించి యముని శిక్షించినది, మాఘశుద్ధ సప్తమి నాడు.

0 ఆత్మపరమాత్మల ఏకత్వాన్ని సిద్ధాంతీకరించి చెప్పునదే అద్వైతము.

0 వశిష్ఠాగత్యులను మిత్రావరుణులంటారు.

0 చిత్రగుప్త వ్రతము నోచిన వారి పాపాల చిట్టాలను చిత్రగుప్తుడు హరించి వేస్తారు.

0 భస్మధారణ వలన సమస్తమైన పాపాలు హరించుకుపోతాయి.

0 సంతాన వంతుడైన గృహస్తు ఆదివారం సంక్రమణంలో ఉపవాసం చేయకూడదు.

0 జనన–మరణ అశౌచంలోనూ, గ్రహణం తదుపరి నూతన యజ్ఞోపవీతం ధరించాలి.

0 గ్రహణ మధ్య సమయంలో చేసే హోమం విశేష ఫలితాన్నిస్తుంది.

0 గ్రహణ సమయంలో సువాసినీ స్త్రీలు తల స్నానం చేయకూడదు.

0 శ్రవణా నక్షత్రంతో కూడిన ద్వాదశి ఉపవాసానికి విశేషమైనది.

0 సూర్యోదయాత్పూర్వం నాలుగు ఘడియలని అరుణోదయం అంటారు.

0 షష్ఠితో కూడిన సప్తమి ఆదివారం వస్తే పద్మకం అంటారు. పుణ్యప్రదం

0 మృణ్మయ లింగమును కానీ, భస్మలింగమును కానీ యథావిధి ఒక్కసారి పూజించినా దేవలోకంలో పదివేల కల్పములు నివసించే భాగ్యము లభిస్తుంది.

0 108 సంఖ్యగల రుద్రాక్షమాల ధరించిన పరమేశ్వరుని అనుగ్రహం లభిస్తుంది.

0 27 సంఖ్యగల రుద్రాక్షమాల ధరించి చేసే దానాలు కోటి గుణితమవుతాయి.

0 దక్షిణాభి ముఖముగా దంతదావనము చేయకూడదు.

0 దర్భయొక్క మొదలు బ్రహ్మ స్వరూపము, మధ్యప్రదేశము విష్ణుస్వరూపము, అగ్రము శివస్వరూపము. కనుక దర్భలు త్రిమూర్త్యాత్మకమైనవి.

0 జుట్టు ముడి వేసుకోకుండా, ఉత్తరీయం లేకుండా శ్రౌతస్మార్తాది కర్మలను చేయకూడదు.

0 సూర్యస్తమయం తదుపరి తులసి దళాలు పుష్పాలు కోయరాదు.
0 అర్హతలు తెలుసుకొని తులసిదళాలు కోయాలి. పవిత్రతో కోయాలి.
0 పూలు ఫ్రిజ్‌లో వుంచి మరుసటి రోజుతో పూజించడం అదే విధంగా పాలు ఫ్రిజ్‌లో వుంచి మరుసటి రోజు దైవ కార్యాలకు ఉపయోగించడం పనికి రాదు.
0 స్నానాంతరం తలదువ్వుకొని, పౌడర్ రాసుకొని పూజకు కూర్చోవడం పనికి రాదు.
0 కుంకుమ పూజ చేసేటప్పుడు అమ్మవారి విగ్రహం, ఫోటోమీద కుంకుమ విసిరి విసిరి వేయడం చేయరాదు. (అమ్మవారి పాదాల మీదనే నెమ్మదిగా కుంకుమ పడేటట్లు పూజించాలి.)
0 బంగారు పట్టీలు మట్టెలు ధరించకూడదు.
0 విష్ణుపూజలో కొండగోపు, జిల్లేడు పూలు, ఉమ్మెత్తపూలు, గిరిమల్లి, ఉమ్మెత్త, దిరిసిన బూరుగు పూలు నిషిద్ధము, గణపతి పూజలో తులసీదళాలు ఉపయోగించరాదు.
0 పూజకు ఉపయోగించబడిన పూలను చెత్త కుండీలలో వేయరాదు. తొక్కని చోట ఉంచాలి.
0 పూలమాలను త్రుంచి సగం దేవుడికి మిగతా సగం తలలో ధరించుట చేయరాదు.
0 సోమవారం నాడు మినహా మిగిలిన రోజులలో కోసిన మారేడు పత్రిని పూజానంతరము కడిగి మరల ఉపయోగించవచ్చును.
0 దేవతా విగ్రహాల ముఖం మీదకు వచ్చే విధంగా దీపారాధన చేయరాదు. ఒక ప్రక్కకు దీపారాధన ఉండాలి.
0 పురుషులుగాని,స్త్రీలు గాని దిగంబర స్నానాలు చేయరాదు.
0 కార్తీక మాసంలో వేడినీళ్ళ స్నానం అమంగళం.
0 ఇంట్లో ఎవరైనా ఊరికి బయలుదేరితే వాళ్ళు వెళ్ళిన వెంటనే స్నానం చేయరాదు. చాలా తప్పు.
0 పర్వదినాలలో సముద్ర స్నానం చేయాలి. మామూలు రోజులలో చేయకూడదు.(రామేశ్వరం ధనుష్కోటికి మినహాయింపు.)
0 గ్రహణ రోజున సంభోగం మిక్కిలి దోషం.
0 మీరు తీసుకున్న తాంబూలంను మరొకరికి ఇచ్చుట మంచిది కాదు.
0 షష్ట్యబ్దిమహము 60 సంవత్సరములు నిండిన దంపతులకు వర్తిస్తుంది. ఇందులో ఉగ్రరథశాంతి ప్రధానమైనది.
0 సప్తతి మహము 70 సంవత్సరములు నిండిన దంపతులకు వర్తించును. సప్తాగ్నుల సహితంగా 60 కలశాలు స్థాపించి ఉగ్రరథశాంతి ప్రధానాంశము. అధిదేవతా –ప్రత్యధి దేవతాపూజ ముఖ్యమైనది.
0 పంచసప్తతి 75 సంవత్సరములు నిండిన దంపతులకు వర్తించును. మహామృత్యుంజయ మంత్రము హోమము ప్రధానమైనది.
0 సహస్రమాన చంద్ర దర్శనామహము 81 సంవత్సరములు నిండిన వారికి ఇది వర్తించును. పూర్ణపురుషులని అర్థము. సువర్ణాభిషేకమునకు అర్హత లభించును.
0 శత సంవత్సర మహము 100 సంవత్సరాలు నిండిన వారు అర్హులు. శతపత్రపద్మము వేసి పూర్ణకుంభం సమంత్రకంగా ఉంచాలి. ఇందులో శ్రీరామచరిత్ర–శ్రవణం ప్రధానమైనది.
0 చంద్రు కుజులు కలిసిన ముహూర్తము పనికి రాదు.
0 అష్టమంలో చంద్రుడున్న ముహూర్తము నైదనతార ఫలము. (వ్యతిరేక ఫలితము అని అర్థము.)
0 శత్రువులను ఓడించడానికి సక్రమమైన ముహూర్తంలో కార్యం ప్రారంభించవచ్చు.శాస్త్రాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా ఓడించకూడదు.
0 తన గోత్రం గలిగిన స్త్రీని వివాహం చేసుకొన్న ఎడ ప్రాయశ్చిత్త క్రతువు చేయాలి.
0 పూజ చేసే సమయంలో మంచి కుంకుమనే ధరించాలి. (బొట్టు బిళ్లలు పనికి రావు.)
0 దుర్గాదేవిని గరికతో, తులదీ దళాలలతో పూజించరాదు.
0 నందీశ్వరుని తండ్రి పేరు శిలాధ మహర్షి
0 శివార్చనలో మొగలిపూవు వాడకూడదు.
0 భైరవ పూజలో మల్లెపూలు ఉపయోగించరాదు.
0 శ్రీవేంకటేశ్వర స్వామి వారిని సిద్ధ గంధంతో అర్చించడం –అనంతఫలం.
0 అమ్మవారి పూజకు బంతిపూలు నిషిద్ధం.
0 సువాసన లేనివి, మరుసటి దినమే కోసినవి, పురుగు తొలిచినవి, వాడినవి పూర్తిగా విచ్చునివి అయిన పూలు ఉపయోగించరాదు.
0 లక్ష్మీతామర పూలు పూజకు సర్వశ్రేష్టం. (అందరు దేవతలకు)
0 తెల్లని పూలతో పూజించడం వలన మనః శాంతి కలుగుతుంది.
0 బ్రహ్మచారి, సన్యాసి, పూర్వ సువాసిని తాంబూల చర్వణం చేయరాదు.
0 ఆసనములో సర్వశ్రేష్ఠమైనది దర్భాసనము.
0 గృహస్తువు, పతివ్రతా సదా తాంబూల చర్వణం చేయాలి.
0 బియ్యం పిండితోనే ముగ్గు వేయాలి. (రాతి ముగ్గు వాడరాదు.)
0 మొగ్గలు కోయకూడదు. భ్రూణ హత్య చేసిన పాపం కలుగుతుంది.
0 అగరవత్తులు వెలిగించి దేవుడి చుట్టూ తిప్పకూడదు. ధూపం మాత్రం చేతితో చూపించాలి.

0 ప్రదక్షిణ చేయునప్పుడు చాలా నిదానముగా అడుగులో అడుగు వేస్తూ ప్రదక్షిణం చేయాలి.
0 రావణబ్రహ్మ నివాసమైన లంక–త్రికూటాది పర్వతం మీద వుంది.
0 రావణబ్రహ్మ అసలు పేరు పౌలస్త్య బ్రహ్మ రావణ బిరుదము ఇచ్చినది శివుడు.
0 శివుడి త్రిశూలం పేరు –విజయం.
0 శివుడి ధనుస్సు పేరు –పినాకము.
0 శివుడికి ఇష్టమైన వాద్యములలో ముఖ్యమైనది మృదంగం.
0 వ్యాకరణము – శివప్రసాదం.
0 వ్యాఘ్రపాద మహర్షి, పతంజలి మహర్షి కోరికపై శివుడు ఉమా సమేతంగా ఆనంద తాండవం చేసిన చోటు చిదంబర మహా పుణ్యక్షేత్రం. అందుకే అక్కడ నటరాజా స్వామి వారికి నిత్య పూజలు జరుగుచున్నాయి. దీనినే శివ నాట్య సభ అని కూడా అంటారు.
0 పార్వతీదేవి పులివాహనం–శ్వేతనంది.
0 పార్వతీ అమ్మవారి ముఖ్యపరిచారికల పేర్లు, జయ,విజయ.
0 పార్వతీదేవికి గల మరో పేరే అపరాజిత(ఓటమి లేనిది అని అర్థం.)
0 పార్వతీదేవి అమ్మవారి జన్మనక్షత్రము ఆరుద్ర నక్షత్రము.
0 విష్ణువు చక్రము–సుదర్శనము.
0 విష్ణువు శంఖము–పాంచజన్యము.
0 విష్ణువు గద – కౌముది.
0 విష్ణువు ఖడ్గము– నందకము.
0 విష్ణువు ధనుస్సు – శారఙ్గం
0 శ్రీమన్నారాయణుని సేనాధిపతి – విష్వక్సేనుడు.
0 ధర్మరాజు జన్మించినది అభిజిత్ లగ్నం–ఉత్తరాషాఢ శ్రవణా నక్షత్రం మధ్యలో వుంటుంది. అభిజిత్ లగ్నం.
0 ధర్మరాజు జన్మించినది సింహరాశి.
0 అర్జునుడు ఉత్తరాఫల్గుణి నక్షత్ర మందు జన్మించాడు.
0 దుర్యోధనుడు జరాసంధుడు, కీచకుడు, బకాసురుడు, భీమసేనుడు జన్మించినది–మూలా నక్షత్రంలో
0 శ్రీ ఆదిశంకరాచార్యుల వారిజన్మలగ్నం కర్కాటక లగ్నం – ఆరుద్ర నక్షత్రం.
0 శ్రీరామచంద్రస్వామి వారు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నం కర్కాటక రాశిలో జన్మించారు.
0 శ్రీవేంకటేశ్వర స్వామి వారి వక్షస్థలములో నివాసమున్నది – కలియుగ లక్ష్మి.
0 శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కుబేరుని వద్ద చేసిన అప్పు– పద్నాలుగు లక్షల రామనిష్కముద్రలు.
0 మన్మథుడు భార్యపేరు–రతి
0 మన్మథుడి మంత్రి–వసంతుడు (ఋతువు)
0 మన్మథుడికి ఐదేఐదు పుష్పబాణాలు అవి. ద్రావణ బాణము, తాపన బాణము, శోషణ బాణము, మోహన బాణము, ఉన్మాదన బాణము.
0 మన్మథుడి వాహనం చిలుక.
0 మన్మథుడి రథం మలయమారుతం.
0 సర్వతీదేవి వీణ పేరు –కచ్ఛపము.
0 నారద మహర్షి వీణ పేరు –మహతి
0 శ్రీ కృష్ణ పరమాత్మకు నీడనిచ్చినది –కదంబ వృక్షము.
0 భీష్మడి అసలు పేరు – దేవ వ్రతుడు.
0 భీషణమైన ప్రతిజ్ఞ చేశాడు కనుక భీష్ముడు.
0 గంధర్వ రాజు పేరు విశ్వావసువు.
0 మాతృభక్తిలో అగ్రగణ్యుడు గరుత్మంతుడు
0 అయ్యప్పస్వామి వారు కూర్చునే ఆసన భంగిమ–సుఖాసనము.
0 విభాండక మహర్షి తనయుడు ఋష్యశృంగమహర్షి. నాటి ఋష్యశృంగమహర్షి ఆశ్రమమే నేటి (శంగగిరి) శృంగేరీ పుణ్యక్షేత్రం.
0 వాల్మీకి మహర్షి పూర్వనామం రత్నాకరుడు
0 బ్రహ్మ విష్ణువులకు జ్ఞాన బోధ చేయడానికి పరమేశ్వరుడు అగ్నిస్తంభంగా అవతరించిన ప్రదేశమే అరుణాచలం.
0 చిత్తవృత్తులను నిరోధించడమే యోగము.
0 వేద విహిత కర్మాచరణమే ధర్మము
0 మార్కండేయ మహర్షి తపోభూమి సప్తశృంగి (అక్కడి శక్తి పీఠం ఎంతో ప్రసిద్ధమైనది.)
0 సృష్టి విజ్ఞానం కొరకు బ్రహ్మ తపస్సు చేసి పరాంబను కాంచిన, (దర్శించిన) చోటు కాంచీపురం. (నేటికంచి)
0 దుర్గాదేవి చేతిలోని కపాలం పేరు విశ్వభక్షణం
0 గాయత్రిదేవి చేతిలోని కపాలం పేరు బ్రహ్మ కపాలం.

**బంధువులను కూడా శత్రువుగా మార్చే శక్తి ధనానికి మాత్రమే ఉంది.**

0 లౌకిక ప్రపంచానికి ఉపకరించేది చదువు. ఇహపరాల రెండింటికీ ఉపకరించేది విద్య.
0 విభీషనునికి శ్రీరాముడు ప్రసాదించిన అర్చా విగ్రహమే శ్రీ రంగంలోని శ్రీ రంగనాథ స్వామి వారు.
0 కలిపురుషుడు అడుగిడలేని ప్రదేశం నైమిశారణ్యం.
0 తొమ్మిది రాత్రులు కాశీలో ఉండిన వారికి గర్భవాస నరకముండదు.
0 తిరుమల గోవింద వరదరాజ స్వామి వారి విగ్రహం సైకత నిర్మితం- అభిషేకముండదు.
0 కంచి ఏకామ్రేశ్వర స్వామి వారికి మల్లెనూనెతో అభిషేకం చేస్తారు.
0 నరనారాయణుల తపో భూమి బదరికాశ్రమం.
0 మాతృభక్తి వల్ల ఇహలోక సౌఖ్యము, పితృభక్తి వల్ల స్వర్గాది సుఖాలు, గురుభక్తి వల్ల మోక్షము. కలుగుతాయి.
0 మననము చేయుట ద్వారా రక్షించేది మంత్రము
0 మంత్రక్రియలను విస్తరించి చెప్పేది తంత్రము.
0 పన్నెండు సంవత్సరముల దీర్ఘకాల యాగమునకు సత్రమని పేరు.
0 పరమేశ్వరుడు త్రిపురాసురులను సంహరించినది కార్తీక పౌర్ణమి నాడు. కృతయుగం నాటి దీపావళి పండుగ ఇదే.
0 యక్షులకు రాజు కుబేరుడు. పురాణాలలో గాజుకన్ను గలవాడు ఇతడు.
0 అగ్ని దేవుడి పేరు వైశ్వానరుడు.పరమేశ్వర అనుగ్రహము వలన ఆగ్నేయ దిక్పాలకుడై అగ్ని అయినాడు.
0 గానకలలో అగ్రగణ్యుడు గంధర్వుడు. ఆహా,ఊహూ, అనే పేర్లు కలిగిన గంధర్వులు గంధర్వ గానంలో మరింత దిట్టలు.
0 తూర్పు దిక్కుకు అభిముఖంగా చేసే జపధ్యాన పూజా దానాది సత్కర్మలు విశేష ఫలవంతాలు.
0 మారేడు చెట్టు శివ స్వరూపము.
0 రావిచెట్టు ఆది నారాయణ స్వరూపము.
0 శనివారం తప్ప ఇతర వారములలో రావి చెట్టును తాకరాదు.
0 కదంబ వృక్షము శ్రీదేవి స్వరూపము.
0 మేడి చెట్టు మేధాదక్షిణామూర్తి స్వరూపము.
0 వేప చెట్టు దుర్గాదేవి ప్రతిరూపము.
0 గండకీ నది ఒడ్డున లభించే శిలలే సాలగ్రామ శిలలు. విష్ణుమూర్తికి ప్రతిరూపాలు.
0 చంద్రుడు మృత్యుంజయ మంత్రము జపించి క్షయ వ్యాధి పోగొట్టుకున్న ప్రదేశమే. సౌరాష్ట్రలోని సోమనాథ ప్రభాస క్షేత్రము.
0 మహిషాసుర సంహారము చేసిన పిదప అమ్మవారు నెలవైన చోటే కొల్హాపురం.
0 కంసునికి శ్రీకృష్ణ జననము గూర్చి తెలిపిన యోగమాయయే వింధ్యపర్వతాగ్రమున వింధ్యవాసినీదేవిగా వెలిసింది.
0 నరకాసురుని రాజధాని ప్రాగ్జ్యోతిషపురం. నాటి ప్రాగ్జ్యోతిషపురమే! నేటి అస్సాంలోని గౌహతి.
0 నరకాసురుని పురదేవతే శక్తి పీఠములలోని కామాఖ్యాదేవి.
0 సామవేదంలోని ఉదాత్తస్వరం నుండి ని,గ,అనుదాత్త స్వరం నుండి రి,ద, స్వరితం నుండి స,మ,ప అనే ఏడు స్వరాలు పుట్టి సంగీత మూలమయినాయి.
0 రామాయణంలో ఏడు కాండలు ఐదువందల సర్గలు, ఇరవై నాలుగు వేల శ్లోకాలు ఉన్నాయి.
0 చతుస్సాగర పర్యంతం లేక సాగర పర్యంతం (సముద్రం) భూభాగానికి అధిపతి అయిన వారు పూర్ణ కుంభ స్వాగతానికి అర్హుడు.
0 చతపరంగ దళాధిపతి పూర్ణ కుంభ స్వాగతానికి (దేవాలయంలో) అర్హుడు. సన్యాసి, పరివ్రాజకులు కూడా అర్హులే.
0 మహనీయుల్ని అనుసరించాలి అనుకరించకూడదు.
0 అష్టదిక్‌బంధన – ఆకర్షణ–లక్ష్మీస్థాపన, సరస్వతి స్థితం గృహ వాస్తులో –ప్రధానమైనది.
0 ఆధ్యాత్మిక విషయాల్లో అపశృతులను –ప్రోత్సహించవద్దు.
0 ఎక్కువ మందికి జాతకాలు చూపించడం వల్ల – ఎక్కువ కష్టాలు వినాల్సి వస్తుంది.
0 ఎంతో అవసరం అయితేనే జాతకాలు పరిశీలనకు ఇవ్వాలి.
0 పెద్ద సిద్ధాంతులు, చిన్న సిద్ధాంతులు లేరు అందరూ విద్యార్థులే. పెద్ద సిద్ధాంతి – పరమేశ్వరుడొక్కడే.
0 విభూదిరేఖలు భక్తితో పెట్టుకోవాలి. మేకప్ జోడించకూడదు
0 గంధం స్వచ్ఛమైనది ఉపయోగించాలి. ధరించాలి ఇదే శుభప్రదం
0 సప్తమితో కూడిన సూర్యషష్ఠినాడు–సూర్యుని పూజించి పంచగవ్యప్రాశనము చేసిన అనంత శుభయోగము.
0 సప్తమితో కూడిన సూర్యషష్ఠినాడు కుమారస్వామిని పూజించి,వస్త్రములు సమర్పించిన జీవితంలో మహత్తర కార్యజయం సొంతమగుతుంది.
0 ఋషిపంచమి నాడు అడవిలో కాసిన పండ్లు, ఫలాలు తిని మీ గోత్రీకులైన ఋషులను, సప్తర్షులకు పూజించిన అనంత అదృష్టము సంప్రాప్తించును.
0 జ్యేష్ఠాదేవి పూజ అష్టమి ప్రాధాన్యత గలది. అనూరాధ నక్షత్రంలో జ్యేష్ఠ దేవిని అహ్వానించి జ్యేష్ఠా నక్షత్రం ఉన్న రోజున పూజించి మూలా నక్షత్రం రోజున ఉద్వాసన చెప్పాలి. స్త్రీలు

ఈ పూజ చేసిన అరిష్టములు పోవును.

0 మహాలయ పక్షములలో (వినాయక చవితి, ఋషి పంచమి తదుపరి ఈ పక్షాలు వస్తాలు) భరణీ నక్షత్రం ఉన్న రోజున శ్రాద్ధ కర్మలు చేస్తే గయాశ్రాద్ధ ఫలితము. ఇది అధికారం ఉన్న వాళ్ళు నిర్వహించవలసిన పితృకర్మలు.

0 భార్య రజస్వల అయిన-మహాలయ శ్రాద్ధము కూడదు. అమావాస్య యందు (మహాలయపక్షంలో) అశ్వీయుజ మాసము శుక్లపంచమిలోపు కార్యక్రమం పూర్తి చేయాలి.

0 గయాశ్రాద్ధము చేసిన వారు కూడా మహాలయ పక్షములో పితృకర్మలు చేయవలెను.-ఇందులో ఏవిధమైనమినహాయింపు లేదు.

0 పితృ పితామహాప్రపితామహా, మాతృ పితామహి, ప్రపితా, మహి, మాతా మహామాతృ పితామహా మాతృ ప్రపితామహాలను ఇతర బంధుగణ, రక్తసంబంధీకులకు, మహాలయ పక్షములలో తర్పణాదులు చేసి శుభంబులు పొందెదరు గాక.

0 అపరాహ్ణం - (మధ్యాహ్నం) శస్త్రహతునికి (మహాలయం) శ్రాద్ధ కర్మలు చేయవలెను. ఇందుకు చతుర్దశి తిథి శ్రాద్ధ సాగరమందు నిర్ణయించబడినది.

0 రవిచంద్రులు హస్తానక్షత్రము నందు ఉండగా ఏర్పడే అమావాస్య నాడు చేసే శ్రాద్ధ కర్మలు. యమాగజచ్చాయ అందురు. వీటిని నిర్వర్తించాలి.

0 వడగండ్ల వాన-ఆంధ్రప్రదేశ్‌కు నష్టాల వాన

0 ఉపాంగ లలితా వ్రతము దేవీ నవరాత్రులలో పంచమి తిథినాడు చేయవలెను. పంచమి మధ్యాహ్నం ఉండాలి.

0 విష్కంభ యోగమున్న సమయములో కార్యసిద్ధి - అర్ధఫలితము వ్యతీపాత యోగకాలములో సర్వకార్య విఘ్నములు కలుగును.

0 అంధకార నక్షత్రమందున్న గ్రహదశయందు ఆటంకాలు సంభవిస్తాయి.

0 భూమికి జీవశక్తి ఉంది-కట్టడానికి లేదు.

0 స్థలం లోపభూయిష్టమైనప్పుడు -వాస్తు మార్పులు నిష్ఫలం.

0 జ్యోతిశాస్త్రంలో 22 లక్షలకు పైగా శ్లోకాలు (అధ్యాయాలు) తెలిసిన వారు -బృహస్పతి (గురుగ్రహం)

0 44 లక్షల శ్లోకములు (అధ్యాయాలు) తెలిసిన వారు శుక్రుడు.

0 నవకోటి (9 కోట్లు) శ్లోకాలు తెలిసిన పార్వతీదేవి జ్యోతిష శాస్త్రంలో అగ్రస్థానం.

## ధర్మ - నిర్ణయాలు

D నిశ్చయ తాంబూలాలు స్వీకరించిన తదుపరి వరుడు (అబ్బాయి) ఏ కారణం చేతనైనా అమ్మాయిని వివాహం చేసుకొనకపోతే 6 నెలల తదుపరి మరియొక సంబంధం చూసుకోవచ్చు.

D నిశ్చయ తాంబూలముల సందర్భముగా సువర్ణం ఇచ్చిన ఎడల 1 సంవత్సర కాలము వేచి యుండి మరియొక సంబంధం చూసుకోవచ్చు.

D అన్నగారి కంటె ముందు వివాహం చేసుకొన్న తమ్ముడు "పరివేత్త" - అన్న "పరివిత్తి" - అనబడును.

D అక్కకంటె ముందు వివాహం చేసుకున్న చెల్లి "యగ్రేది దిషు" అక్క "దిధిషు" అనబడును.

D యాత్రాయాం - యుద్ధ కార్యేషు, ఘాత చంద్రం వివర్జయేత్. ఘాత చంద్రుడున్న ముహూర్తం పనికిరాదు.

D వ్యతీ పాత యోగము నందు కార్యము ప్రారంభించిన ఓటమి.

D మృత్యు యోగము నందు కార్య ప్రారంభము వ్యవహార ప్రారంభము వలన శత్రువుల వల్ల పరాజయము పరాభవము కలుగును.

D విష్కంభ యోగ నిషిద్ధ కాలమందు ఏకార్యము ప్రారంభించినా అపజయము, నిందారోపణలు.

D ఘాత చంద్రుడున్న యజ్ఞము యోగ ఫలము గాదు

D పరిఘు యోగము ప్రారంభకాలము నందు కార్య అరిష్ట నందు తిథి ద్వయం క్షయతిథి, వృద్ధి తిథి రోజున కార్య భంగము కలుగును.

D గురు శుక్ర మౌఢ్యమి దినములలో, నూతన కార్యములు, మంత్రోపదేశం పనికిరావు.

D కాకులు ముట్టిన, కాకుల సంభోగమును చూసినను, కాకి చూసినా తగిన శాంతి అవసరము.

D రోలు, తిరుగలి, రోకలి బండ, చేతి పనిముట్టు - విచ్ఛిన్న మయినచో ప్రాజపత్య శాంతి చేయవలెను.

## సప్తద్వీపములు

జంబు ద్వీపము, పక్షద్వీపము, కుశద్వీపము, క్రౌంచద్వీపము, శాకద్వీపము, శాల్మల ద్వీపము, పుష్కర ద్వీపము.

## నవవర్షములు

భారత వర్షము, కింపురుష వర్షము, హరివర్షము, ఇలావృత వర్షము, రమ్యక వర్షము, హిరణ్యక వర్షము, కురువర్షము, భద్రాశ్వ వర్షము, కేతు మూల వర్షము.

## పర్వతములు

హిమాచలము, హేమకూటము, నిషధము, నీలము, శ్వేత, శృంగి మాల్యవంతము, గంధ మాధనం

## నవ ఖండములు

భరత ఖండము, ఇంద్రఖండము, చరుఖండము, గభస్తిఖండము, నాగఖండము, తామ్ర ఖండము, వారుని ఖండము, సౌమ్య ఖండము, గంధర్వ ఖండము.

## విజయప్రాప్తి

- కృతికా నక్షత్రం కూడిన సోమవారంనాడు తుమ్మి పూలతో ఈశ్వరుని పూజించి చెరుకు రసంతో అభిషేకం చేస్తే ఐశ్వర్యప్రాప్తి కలుగుతుంది.
- కృతికా నక్షత్రంతో కూడిన మంగళవారంనాడు ఉపోషం, సుబ్రహ్మణ్యస్వామిని మారేడు దళములుతో పూజించుట వలన జీవిత స్థిరత్వము.
- అష్టమి శనివారమునాడు మామిడి పండ్ల రసంతో, భస్మజలం శివలింగానికి అభిషేకం చేయడం వల్ల గండ దోషములు నశిస్తాయి. వాహన చోదకులకు ఇది ఉపయుక్తం.
- పరీక్షలకు ముందు మూలా నక్షత్రం ఏ రోజున ఉంటే ఆ రోజు సరస్వతి పూజ. జ్ఞాన సరస్వతి కవచపారాయణ గొప్పమేలు చేస్తుంది.
- ఆరుద్రా నక్షత్రం రోజున గాని తదియ తిథి, రోజంతా వ్యాపించి యున్న రోజున గాని, పార్వతి కళ్యాణం జరిపిస్తే వివాహ ప్రాప్తి, సంతాన ప్రాప్తి.
- చంద్రగ్రహణం రోజున చంద్రగ్రహ జపం - రవి గ్రహణం రోజున రవిగ్రహ జపం నిర్వహించుట వల్ల గ్రహణానంతరం మేలు జరుగుతుంది.
- రోగ భయ, ఋణ బాధ అధికం అయినప్పుడు భరణీ నక్షత్రంనాడు మీకంటే తక్కువ స్థాయివారి వద్ద అప్పు చేయండి. ఉపశాంతి కలుగుతుంది.
- శనివారంనాడు రాహుకాల సమయంలో రాహుగ్రహ కవచం పఠించుట అపస్మారక భయం నిశిస్తుంది. దూర ప్రాంతాలలో మనోవాంఛ నెరవేతుతుంది. ప్రయాణ లాభం
- కేతుగ్రహ కవచపఠనం వల్ల దుర్‌మూహుర్తకాలం, జనన, ప్రయాణ, కార్యనిర్వాహణా దోషం పోతుంది.
- కన్యాపాశుపత పారాయణ వల్ల వివాహప్రాప్తి, అధికార ప్రాప్తి.
- అఘోర పాశుపతపారాయణ వల్ల సంకట పరిస్థితుల నుండి, అనారోగ్యం నుండి బైటపడుట జరుగుతుంది.
- అమృత మహ పాశుపత పారాయణ వల్ల శంభు సమాన పుత్రప్రాప్తి, అధికార ప్రాప్తి.
- త్రిపుండ్ర ధారణ లేకుండా చేసే సమస్త దైవ కార్యాలు నిరుప యోగం అవుతాయి. విభూతి కుంకుమ ధరించాలి. స్త్రీలు కుంకుమ మాత్రమే ధరించాలి. (లింగధారులకు, ఆరాధ్యులకు, వీర శైవులకు, లింగాయతులకు మరియు జంగమ దేవరులకు వర్తించదు.) స్త్రీలు కుంకుమ, విభూతి రెండూ ధరిస్తారు.
- ఆంజనేయ స్వామి పూజ చేసినప్పుడు రామనామం జపం కొంతయినా చేయాలి.
- మూలా నక్షత్రం ఉన్న రోజున సరస్వతి జపం, హోమం మంచి ఫలితాలనిస్తుంది.
- శివ నిర్మాల్యంలో చండేశ్వరునికి భాగం ఉంది. శివ పూజానంతరం చండేశ్వర భాగం శివ నిర్మాల్యం సమర్పించిన వారికి శత్రుపీడ తొలగి పోతుంది.
- అమృత మహ పాశుపత పారాయణం వల్ల వ్యాపారాభివృద్ధి, ధన ప్రాప్తి, ప్రఖ్యాతి కలుగుతుంది.
- శని త్రయోదశి నాడు నల్లని వస్త్రం, బెల్లం, ఉప్పు, నల్ల నువ్వులు, నువ్వుల నూనె, శనికి సమర్పించి కొబ్బరికాయలు 11 సమర్పించాలి. అభిషేకం చేయాలి. నాలుగు శనివారాలు ఈ విధంగా చేస్తే వ్యాపార విస్తరణ, గృహప్రాప్తి, గృహలాభము.
- అష్ట ద్రవ్యములతో గణపతికి హోమం చేస్తే, విద్యా, వ్యాపార రంగాలలో విఘ్నాలు పోతాయి.
- సుదర్శన కవచం పునర్వసు నక్షత్రం ఉన్న రోజున పారాయణ చదవడం ప్రారంభించి కనీసం పూర్వాభాద్ర నక్షత్రం రోజు వరకు సుదర్శన కవచం చదివితే స్వయంశక్తి, స్వయం కృషి వెలుగులోకి వస్తాయి.

## దశహారతులు

| | | |
|---|---|---|
| ఏక హారతి | - | ఒకవత్తి |
| నేత్ర హారతి | - | రెండువత్తులు |
| బిల్వహారతి | - | మూడువత్తులు |
| నాగహారతి | - | నాలుగువత్తులు |
| పంచ హారతి | - | అయిదువత్తులు |
| సద్యోజాతాది హారతి | - | అయిదువత్తులు |
| కుంభ హారతి | - | ఒకవత్తి |
| నక్షత్ర హారతి | - | 27 వత్తులు |
| రథహారతి | - | 7 వత్తులు లేక తొమ్మిది వత్తులు |
| | | కర్పూర హారతి |

## ప్రళయములు నాలుగు విధాలు

నైమిత్తిక ప్రళయము, ప్రాకృతి ప్రళయము, ఆత్యంతిక ప్రళయము, నిత్య ప్రళయము

## ఆచార-భాష్యాలు

- రాజమార్గమునందు - రచ్చబండ వద్ద మలమూత్రాలు విసర్జించరాదు
- తినే అన్నాన్ని విమర్శించరాదు
- ఉదయిస్తున్న సూర్యుని చూడరాదు
- నగ్న వనితను చూడరాదు
- తన పక్కనున్న వారికి పెట్టకుండా తొనొక్కడే భుజింపరాదు.
- ఆకలి గొన్న జీవి చూస్తుండగ తినరాదు.
- గురువు వెనుక నడువాలి. వడివడిగా ముందుకు నడవకూడదు.
- ధ్యానమునకు సత్రమునకు చెరువునకు హాని పవిత్రతకు భంగం కలిగించుట ధర్మశాస్త్రానికి విరుద్ధం
- దుర్మార్గులకు సత్ప్రవర్తన లేనివార్కి అధికారం-బాధ్యతలు అప్పగించరాదు.
- సాధు జంతువులను హింసించరాదు.
- పెంపుడు జంతువులను చంపి తినరాదు.
- జంతువులను వేటాడు విధానము ఇతరులకు చెప్పరాదు (వేటగాడి ధర్మం)
- వేటసామాగ్రి ఇతరులకు అందుబాటు బాటలో ఉంచరాదు.
- సన్యాసి ధర్మాలు, రాజధర్మాలు, విద్యార్థి ధర్మాలు, పతివ్రతా ధర్మాలు, గురుధర్మాలు, సంసార ధర్మాలు, వేటధర్మాలు, చోరధర్మాలు, లంచగొండి ధర్మాలు, యమధర్మాలు, శాస్త్ర ధర్మాలు పాటించవలెనని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి.
- ఏక వృక్ష సమారూఢా నానాజాతి విహంగమాః
  ప్రభాత్ దశదిశో యాంతికాతత్రి పరినేదానా
- స్నేహ బంధం,సోదర బంధం- కలియుగంలో ఈ శ్లోకం మాదిరిగానే ఉన్నాయి. అన్ని బంధాలను పెంచి పోషించడంలో ధనమే ప్రధాన పాత్ర వహిస్తుంది.- ఆప్యాయత, అనురాగాలు, పెద్దల పట్ల గౌరవం-భక్తి-గురువుల పట్ల విశ్వాసం పుణ్య నదులు ఎడారులు అయినంత బాధ కలిగిస్తుంది. సున్నిత మనస్కులకు ఇంతకీ ఆ శ్లోకం అర్థం ఏమిటంటే జనుహా వృక్షం కొమ్మున రాత్రి పూట రకరకాల పక్షులు కలిసి ఉంటాయి. నిదురిస్తాయి సుమారు ఉదయించడాన్నే తలో దిక్కుగా తరలి పోతాయి. యాంత్రిక మానవ జీవితం సత్సంస్కృతిని, అనుబంధాలను ప్రేమయు యమపురికి పంపింది. వాస్తవాలు గ్రహించి మనసు దిటవు చేసుకున్న వాళ్ళు ధన్యులు.

## సభా మర్యాదలు

- సభకు నమస్కరించవలెను.
- సభలో నిష్కారణ నవ్వులు అనర్థం
- సభలో కాలుపై కాలు వేసుకొని కూర్చుండరాదు.
- సభలో పాదరక్షలు ధరించరాదు.
- సభలో ఆవలించుట మధ్యలో మాట్లాడుట సభధర్మానికి విరుద్ధం.
- సభ మధ్యలో వెళ్ళిపోరాదు.
- సభలో తాంబూల చర్వణం చేయరాదు.
- సభలో ఒకరు మాట్లాడుతుండగా కలుగచేసుకొని మాట్లాడరాదు.

ఆపదలలో వదలకూడని బంధువు - ధైర్యము.

- సభలో అహంభావాన్ని దర్పాన్ని ప్రదర్శించరాదు.
- సభ సరస్వతీ స్వరూపమని గ్రహించి వినమ్రంగా ఉండాలి.

**హరిః ఓం**

వేద గానమునకు తొలుత **" శ్రీ గురుభ్యో నమః " " హరిః ఓం"** అని గురువును శ్రీ హరిని స్మరించడం సాంప్రదాయం. ఇందుకు సంబంధించిన కథ ఒకటి ప్రచారంలో ఉంది. వైకుంఠధామంలో పాల సముద్రముపై శేషపానుపు మీద శ్రీ మహావిష్ణువు యోగనిద్రామగ్నుడై విలాసముగా లక్ష్మీదేవి పాద సంవాహనము చేస్తుండగా, తన నాభి కమలము నుండి జన్మించిన బ్రహ్మను స్మరించాడు. అప్పటికి బ్రహ్మగారికి పసిప్రాయం అవడం వలన పద్మపుతూడును ఆధారం చేసుకొని చిన్నగా ప్రాకి విష్ణుమూర్తి ముందు నిలిచాడు. చిన్నారి బ్రహ్మదేవునికి మాటలు నేర్పడానికి ఆదినారాయణుడు **'ఓం'** కారం పలికించడానికి ప్రయత్నించాడు. బ్రహ్మ **'ఓం'** కార నాదాన్ని పలుక లేక తత్తరపాటు పడగా " హరిహరి" అంటూ తన నామాన్ని పలికించాడు. అంతటి సృష్టికర్తయైన బ్రహ్మగారి నోటినెంట తొలుతగా వచ్చినది **'హరిఃఓం'** అనే పదం కనుక, ఆది బ్రాహ్మణుడైన బ్రహ్మ ప్రీత్యర్థం వేద పఠనానికి ముందు **'హరిఃఓం'** అనడం సాంప్రదాయం అయింది.

## మన వేదాలు

వేదాలు అనాది సిద్ధాలు. వేదయతీతి వేదః తెలియజెప్పేవి వేదాలు అని అర్థం. వేదాలు మొత్తం నాలుగు **1. ఋగ్వేదం 2. యజుర్వేదం 3. సామవేదం 4. అధర్వణ వేదం ఇందు యజుర్వేదం మరల రెండు విధాలు శుక్లయజుర్వేదం కృష్ణయజుర్వేదం.**

**ఋగ్వేదంలో** 10580 ఋక్కులు, 153826 శబ్దాలు, 432000 అక్షరాలు ఉన్నాయి. కృష్ణయజుర్వేదంలో 7 కొండలు, 18000 మంత్రాలు ఉన్నాయి.

శుక్లయజుర్వేదంలో మాధ్యందిన శాఖ కణ్వశాఖ అని రెండు శాఖలు, 40 అధ్యాయాలు ఉన్నాయి. పూర్వం మొత్తం 101 శాఖలుండేవంటారు. సామవేదంలో 100 శాఖలు ఉండేవని ప్రసిద్ధి. ప్రస్తుతం అన్ని శాఖలు లభ్యం అవడం లేదు. ఈ వేదంలో 136 అనువాకాలు, 32 అధ్యాయాలు, 460 మండలాలు, మొత్తం 1875 మంత్రాలు ఉన్నాయి. అధ్వరణ వేదంలో 20 కాండలు, 760 సూక్తాలు, 5987 మంత్రాలు ఉన్నాయి. ఈ వేదానికి 9 శాఖలు ఉండేవని ప్రతీతి ప్రస్తుతం రెండు శాఖలే లభ్యమవుతున్నాయి.

వేదాలలో మంత్రము (లేక సంహితలు) బ్రాహ్మణము, ఆరణ్యకము, ఉపనిషత్తు అని నాలుగు విభాగాలు ఉన్నాయి. వేద సంహితలలో యాగాది కర్మలు చేయడానికి ఉపకరించే మంత్రములు ఉన్నాయి. ఇవి పద, క్రమ , జట,ఘనలుగా విభజింపబడినాయి. బ్రాహ్మణాలు మొత్తం 1130 గ్రంధాలుగా ఉండేవని చెప్పడినా, నేడు లభ్యం అవుతున్నవి 18 మాత్రమే

ఆరణ్యకాలు మొత్తం 130 ఉండేవట ప్రస్తుతం 8 మాత్రమే లభ్యమవుతున్నాయి. ఉపనిషత్తులు అసంఖ్యాకాలు నేడు 108 ఉపనిషత్తులు లభ్యమవుతున్నాయి.

## పాపాలు హరించే వివిధ పుష్పార్చన

పద్మాలతో పూజించిన పరనింద చేసిన దోషము, తెల్లజిల్లేడుతో చేసిన పుష్పార్చన వలన పరస్త్రీగమన దోషము, శివ మల్లి పుష్పార్చన వలన తల్లిదండ్రులను నిందించిన పాపము, నల్ల ఉమ్మెత్త పూలతో పూజించిన వాగ్దాన భంగదోషము, గన్నేరు పూలతో పూజించిన అన్యాయార్జిత ద్రవ్య దోషము, బంగారు మారేడు దళముతో అర్చించిన అపాత్రదాన దోషము, తుమ్మి పూలతో పూజించిన మిత్రద్రోహము చేసిన పాపము, మారేడు దళార్చన స్త్రీ, శిశు, గో హత్యాది మహా పాపమును హరిస్తాయి. పాపము చేసి ఇట్టి పుష్పార్చన చేయమని భావం కాదు. చేసిన తప్పిదమును మన్నించమని భక్తితో పశ్చాత్తాప హృదయంతో పరమేశ్వరారాధన చేయడం వలన కలిగే మహత్యాన్ని వివరించడమే అంతరార్థము.

### యుగాదులు

కార్తీక శుక్ల నవమి– కృతయుగాది
వైశాఖ శుక్ల తృతీయ–త్రేతాయుగాది
మాఘ బహుళ అమావాస్య– ద్వాపరయుగాది
భాద్రపద బహుళ త్రయోదశి –కలియుగాది

## అక్షయ ఫలప్రద తిథులు-

- శ్రావణ పౌర్ణమి రోజు హయగ్రీవ సాలగ్రామమును పూజించినా, హయగ్రీవ స్తోత్రము చదివినా జ్ఞాన వృద్ధి కలుగుతుంది.
- జ్యేష్ఠ పౌర్ణమినాడు తిలలు దానం ఇవ్వడం వలన అశ్వమేథయాగ ఫలము లభిస్తుంది.
- పూర్వాషాఢ నక్షత్రముతో కూడిన ఆషాఢ పౌర్ణమి నాడు అన్న పానాదులు దానం చేయడం వలన అక్షయముగా అన్న పాన వృద్ధి కలుగుతుంది.
- సోమవారంతో కూడిన అమావాస్య, ఆదివారముతో కూడిన సప్తమి, మంగళవారంతో కూడిన చవితి,బుధవారంతో కూడిన అష్టమి ఈ నాలుగు సూర్యగ్రహణ తుల్యములు, ఈరోజులలో చేసే స్నాన దానాదులు అక్షయం అవుతాయి. ఈ యోగము ఉదయము ఉండేటట్లు జాగ్రత్త వహించాలి.
- ఏకాదశి, ద్వాదశి తిథిద్వయంతో శ్రవణా నక్షత్రం కూడిన దానిని 'విష్ణుశృంఖల'మంటారు. ఈ రోజు ఉపసించిన పాపక్షయం అవుతుంది.
- పుష్య శుద్ధ అష్టమి బుధవారంతో కూడిన నాడు భరణి ఆరుద్ర రోహిణి నక్షత్రములు ఉండిన బహుపుణ్యఫలప్రదము. ఆ రోజు జపతప హోమబ్రాహ్మణ భోజనాదులు చేయడానికి ప్రశస్తము.
- మంగళవారంతో కూడిన అమావాస్య గంగాస్నానం చేయడం వలన వెయ్యిగోవులు దానం చేసిన ఫలితం లభిస్తుంది.
- రోహిణీ నక్షత్రం బుధవారం వైశాఖ శుద్ధ తదియ అయిన అమోఘ ఫలదాయకము ఆరోజు చేసే కొద్దిపాటి పుణ్యం కూడా అక్షయమవుతుంది.
- సోమవారం పగలు పౌర్ణమి ఘడియలలో మౌనంగా స్నానం చేసిన వెయ్యిగోవులు దానం చేసిన ఫలితం లభిస్తుంది.
- ఆదివారం సూర్యగ్రహణం, సోమవారం చంద్రగ్రహణం అయిన దానిని చూడామణి యోగం అంటారు. ఆ గ్రహణ సమయంలో చేసే దానం ఇతర వారాలలో గ్రహణం నాడు చేసిన దానికి కోటి గుణితం అవుతుంది.
- సర్వకాల సర్వావస్థలలోను దానం ప్రశస్తమైనది. కర్ణుని దాన కర్ణునిగా నేటికీ మనం గుర్తు చేసుకుంటాము. వామనునకు మూడు అడుగులు దానం ఇచ్చిన బలి చక్రవర్తి ఖ్యాతి నేటికి మాయక దాన ఫల ప్రభావాన్ని నిరూపిస్తున్నాయి.

## సౌభాగ్యవృద్ధి కారకాలు

- చైత్ర శుద్ధ తదియనాడు గౌరీదేవిని పూజించిన సౌభాగ్య వృద్ధి కలుగుతుంది.
- మంగళ గౌరీ వ్రతము ఆచరించిన వారికి పార్వతీదేవి కరుణాకటాక్షం వలన మాంగల్య బల పుష్టి కలుగుతుంది.
- కార్తీక మాసములో శివకేశవుల ఎదుట రంగవల్లులు తీర్చిదిద్దిన ఏడు జన్మల వరకు తరగని సౌభాగ్యం కలుగుతుంది.
- భాద్రపద శుక్లపక్ష అష్టమి దూర్వాష్టమి ఈరోజు గరికను పూజించిన సౌభాగ్యవృద్ధి కలుగుతుంది. (జ్యేష్ఠ, మూల నక్షత్రములు లేకుండునట్లు జాగ్రత్త వహించండి.)
- చిత్తా నక్షత్రముతో కూడిన చైత్రపూర్ణిమ నాడు చిత్ర వస్త్రములు దానము చేయడం వలన సౌభాగ్య వృద్ధి కలుగుతుంది.
- ఎల్లవేళలా పాపిట సింధూరం ధరించుట వలన అక్షయ సౌభాగ్యం కలుగుతుంది.
- ఆశ్వీయుజ శరన్నవరాత్రులు శ్రద్ధాభక్తులతో అమ్మవారికి కుంకుమార్చన చేసిన వారికి పసుపు కుంకుమలకు లోటు ఉండదు.
- నిత్యం తులసికి ప్రదక్షిణలు చేయటం, అరుంధతి నక్షత్రమునకు నమస్కరించడం, మంగళగౌరీ పూజ చేయడం వలన సౌభాగ్య సిద్ధి కలుగుతుంది.

## జాతకచక్ర ప్రామాణిక సూత్రాలు

- ఫలితాలు నిర్ణయించడానికి జన్మలగ్నంతో పాటు, చంద్రలగ్నం కూడా ప్రధానమైనది.
- ఏకాదశ శుక్రుడు దోష ప్రదుడు.
- కేంద్రాధిపత్య దోషం లేని గురుడు లగ్నంలో శుభప్రదుడు.
- మేష, వృశ్చిక రాశుల షష్ఠాష్టకాన్ని అన్యోన్య షష్ఠాష్టకం అంటారు. ఇది దోషం కాదు.
- గురు,శుక్ర,బుధ గ్రహములు వరుసగా ఉన్నట్లయితే అది గొప్ప యోగం. జాతకునికి ఖండాంతర ప్రఖ్యాతి లభిస్తుంది.
- స్త్రీ సంతానం పట్ల ప్రేమకు శుక్రుడు కారకుడు.
- జూదంలో నష్టపోవడానికి కారకుడు రాహువు.

**మానవుల పాపాలు దగ్ధం చేయడానికే భగవంతుడు గోవును సృష్టించాడు.**

- స్త్రీ వ్యసనానికి కుజు, శుక్రులు కారకులు.
- బలవంతుడైన దశమాధిపతితో లగ్నాధిపతి కలిసిన విశేష అధికారయోగం సంప్రాప్తిస్తుంది.
- చతుర్ధ స్థానానికి రెండు శుభగ్రహాల దృష్టి ఉన్న గొప్ప విద్యాయోగం.
- పంచమ స్థానానికి పాపగ్రహ దృష్టి ఉండి పంచమాధిపతి బలహీనుడై ఉన్న నిస్సంతాన యోగము.
- పంచమాధిపతితో క్రూర గ్రహాలు కలిసి ఉండి, లగ్న దశమాధిపతులు శతృక్షేత్రంలో ఉన్న అట్టి జాతకుడు నేర సామ్రాజ్యానికి అధిపతి అవుతాడు.
- దశమ స్థానంలో లగ్నాధిపతితో శనిగ్రహ సంబంధం వల్ల జాతకుడు పూలతోటలను, పండ్ల తోటలను విరివిగా పెంచి పోషించగలడు.
- లగ్న భాగ్యాధిపతులు మిత్ర క్షేత్రంలో ఉండి, ద్వితీయాధిపతి ఉచ్ఛ స్థితిలో ఉన్న యెడల అట్టి జాతకుడు కోట్లకు అధిపతి అగును.
- దశమ ద్వితీయాధిపతులు భాగ్య స్థానంలో ఉంటే అట్టి జాతకుడు గొప్ప దాత అవుతాడు.
- పంచమ స్థానానికి ఏకనక్షత్రంలో ఉన్నటువంటి రెండు గ్రహాల దృష్టి ఉండటం వల్ల కవల పిల్లలు జన్మించెదరు.
- లగ్నంలో శుక్రుడు ఉండి, ద్వితీయాధిపతి దృష్టి ఉన్న యెడల మంచి అందగాడు కాగలడు.
- సప్తమ స్థానానికి రాజయోగ కారకుని దృష్టి వలన మంచి భర్త, మంచి దాంపత్య యోగం లభిస్తాయి.
- బలీయుడైన లగ్నాధిపతికి ఉచ్ఛ శుక్ర గ్రహ సంబంధముచే ఐ.ఎ.ఎస్. అధికారి అగును.
- బలీయుడైన లగ్నాధిపతికి కుజగ్రహ సంబంధముచే ఐ.పి.ఎస్. అధికారి అగును.
- ఏదేని ఒక శుభయోగమున జన్మించిన లగ్నాత్ విద్యాస్థానాధిపతికి శని, బుధుల శుభ సంబంధము ఉన్న సివిల్ ఇంజనీరు, శని కుజ గ్రహముల శుభ సంబంధము ఉన్న ఎలక్ట్రానిక్ ఇంజనీరు - శని, ఇంద్రగ్రహముల శుభ సంబంధము ఉన్న కంప్యూటర్ ఇంజనీర్ అగును.
- దశమాధిపతికి శుభ శని సంబంధముచే మెకానికల్ ఇంజనీరు అగును.
- లగ్నదశమాధిపతులకు శుభులైన శని,శుక్ర-చంద్రుల సంబంధంచే సినీ నటి అగును.
- దశమాధిపతికి శుభ గురు సంబంధముచే ప్రఖ్యాత నవలా రచయిత ఆగును.
- న్యాయమూర్తి పదవికి బృహస్పతి - న్యాయవాద వృత్తికి కుజుడు కారకుడు.
- న్యాయబద్ధమైన రాజకీయ అధికారం, ప్రజామద్దతు శని వల్లనే కలుగుతుంది.
- అప్రజాస్వామ్య రాజకీయాధికారానికి కుజ రాహువులు కారకులు.
- ఎయిర్ హోస్టెస్ ఉద్యోగానికి చంద్ర-కుజ-రాహువులు కారకులు. ప్రధాన గ్రహం-చంద్రుడు.
- ఉన్నత పోలీస్ అధికారి కావడానికి కుజుడు కారకడు.
- చిన్న పోలీస్ అధికారి కావడానికీ కుజుడే కారకుడు.
- కలెక్టర్ కావడానికి శుక్ర-రాహువులు కారకులు.
- అటవీశాఖాధికారి కావడానికి శని కారకుడు.
- ఇన్‌కమ్‌టాక్స్ అధికారి కావడానికి రవి కారకుడు.
- వాణిజ్య పన్నుల అధికారి కావడానికి బుధుడు కారకుడు.
- ప్రాధాన్యత లేని పదవులకు గురు రాహువులు కారకులు.
- ట్రాన్స్‌పోర్ట్ అధికారి కావడానికి చంద్ర కుజులు కారకులు
- సంక్రాంతి గండదోషములో శుక్రుడున్న ముహూర్తము - అశుభం.
- జన్మలగ్నానికి అష్టమ లగ్నం మంచిది కాదు.
- విపత్తారలో సంతానం జన్మించిన యజమానికి అయుష్యహోమం,అపమృత్యు జపం జరిపించుకోవాలి.
- కుజ, కేతువుల కలయిక మంచి యోగం సిద్ధ పురుషయోగం.
- వధూవరుల నక్షత్రాలు దీర్ఘాయు నక్షత్రములయిన ఇద్దరికీ శ్రేయస్కరం.
- మాంగల్య స్థానాధిపతి శుభానర్గళలో నున్న సుమంగళీ యోగము.
- అష్టమ కర్మ స్థానాధిపతులైన గ్రహములు బలవంతులై, చతుర్ధాధిపతి బలహీనుడైన సుమంగళిగా మరణప్రాప్తి.
- జ్యేష్ఠ, భరణి, కృత్తిక, ఆశ్లేష నక్షత్రాలు బాలారిష్టమని గ్రహించండి. వివాహానికి ఈ దోషం వర్తించదు.
- లగ్న-సప్తమాధిపతులు బలవంతులైన అన్యోన్య దాంపత్యము.
- అష్టమ, సప్తమ, దశమ లగ్న చతుర్ధాధిపతులైన గ్రహములు బలవంతులైన దీర్ఘ సుమంగళి - సువాసినీ మరణప్రాప్తి.
- తప్పుడు వ్యాపారాలు చేసి నష్టపోవడానికి తృతీయాధిపతి కారణం.
- తప్పుడు వ్యాపారాలు చేసి లాభం గడించడానికి పంచమాధిపతి కారకుడు.
- స్త్రీ సంబంధమైన నీచమైన ఆరోపణలకు షష్టాధిపతి కారణం.

- ప్రేమ స్త్రీ, సంబంధిత అనుకూల విషయాలకు సప్తమాధిపతి, పంచమాధిపతి కారకులు.
- కష్టపడి పనిచేసి ఫలితం కొరకు ఎదురు చూడడం శని వల్ల కలుగుతుంది.
- పని చేయకుండా అనుకూల ఫలితాల కొరకు ఎదురు చూసే తత్వం రాహువు వల్ల కలుగుతుంది.
- జాతకంలో ఉన్న గ్రహస్థితిని బట్టి జాతకుడు అతని సంబంధీకులు ఎంతకాలం భోగభాగ్యాలు అనుభవిస్తారో తేల్చేది షోడశాంశ చక్రము.
- జాతకంలో కనిపిస్తున్న గ్రహబలంలో నిజంగా ఉపయోగ పడేది ఎంత అది నిర్ణయించేది భావచక్రం.
- గ్రహబలం-పూర్వ జన్మకృతం ప్రకారం ఎంతవరకు మంచి ఫలితాలు చెడ్డ ఫలితాలు ఉంటాయో తెలియజెప్పేది.
- సన్మానాలు జరగడానికి భాగ్యాధిపతి కారణం
- సన్యాసులుగా ప్రచారం చేయించుకనే తత్వానికి లగ్నాధిపతి కారకుడు.
- మేధావిగా ప్రచారం రావడానికి చంద్రుడు కారకుడు.
- నిజమైన మేధస్సు, విజ్ఞానం గురుశుక్రుల వల్ల కలుగుతుంది.
- అవసరం లేని ప్రతి విషయానికీ అబద్ధం ఆడే మనస్తత్వం అష్టమాధిపతి వల్ల కలుగుతుంది.
- ఎంతో అవసరమైతే తప్ప అబద్ధం ఆడే మనస్తత్వం శని వల్ల కలుగుతుంది.
- అమ్మాయి పెళ్లికి నచ్చక పోవడం అనేక సంబంధాలు చూడడం శుక్రుని వల్ల కలుగుతుంది.
- ఏ అమ్మాయి అయినా నచ్చే తత్వం రాహువు వల్ల కలుగుతుంది.
- సన్యాసయోగానికి కేతువు కారకుడు.
- జలాంతర గ్రాములకు రాహువు కారకుడు.
- వ్యసనాలకు శుక్రుడు కారకుడు, వ్యసనాల భ్రష్టుపట్టడానికి, నీచ వ్యసనాలకు రాహుకేతువులు కారకులు.
- ఆలస్య వివాహానికి లగ్నకాల సర్పదోషం కారణం. సప్తమ కాలసర్పదోషం కారణం.
- మధుమేహ వ్యాధికి రాహువు కారకుడు.
- రక్తపోటుకు కుజుడు కారకుడు.
- రక్తంలో మధుమేహానికి గురువు కారకుడు.
- క్యాన్సర్‌లో ఓ భాగానికి రవి కారకుడు. (రాచపుండు).
- మితాహారానికి శనికేతువులు కారణం.
- అమిత భోజనానికి బుధరాహువులు కారణం.
- తీపి పదార్థాల పట్ల (స్వీట్స్) ఇష్టం గురువు వల్ల కలుగుతుంది.
- పండ్లరసాల పట్ల ఇష్టానికి కారణం శుక్రుని వల్ల కలుగుతుంది.
- నూనె పదార్థాలు, కారపు రుచి, వగరు, పదార్థాల పట్ల ఇష్టత శని వల్ల కలుగుతుంది. పండ్లు,ప్రకృతి సిద్ధమైన ఆరోగ్యపదార్థాలు, ఖరీదైన మద్యం పట్ల ఇష్టత శుక్ర, ఇంద్ర గ్రహముల వలన ఏర్పడుతుంది.
- పొగత్రాగడం పట్ల ఇష్టతకు రాహువు కారకుడు.
- గంజాయి, పాన్‌పరాగ్, మాదక ద్రవ్యాల అలవాట్లకు కేతువు కారకుడు.
- గంజాయి, మాదక ద్రవ్యాల ఎగుమతికి, వ్యాపారానికి రాహువు కారకుడు.
- డాక్యుమెంట్స్ నకిలీ పత్రాల మోసానికి బుధుడు కారకుడు.

**తిథులు అధిదేవతలు**

| | | |
|---|---|---|
| 1. పాడ్యమి | - | అగ్ని |
| 2. విదియ | - | బ్రహ్మ |
| 3. తదియ | - | గౌరి |
| 4. చవితి | - | వినాయకుడు |
| 5. పంచమి | - | సర్పము |
| 6. షష్ఠి | - | కుమారస్వామి |
| 7. సప్తమి | - | సూర్యుడు |
| 8. అష్టమి | - | శివుడు |
| 9. నవమి | - | దుర్గాదేవి |
| 10. దశమి | - | యముడు |
| 11. ఏకాదశి | - | శివుడు |
| 12. ద్వాదశి | - | విష్ణువు |
| 13. త్రయోదశి | - | మన్మథుడు |
| 14. చతుర్దశి | - | శివుడు |
| 15. పూర్ణిమ | - | చంద్రుడు. |

## కోపానికీ ధర్మ సూత్రాలు ఉన్నాయి

1. ఉపకారికి అపకారం చేసే వానిపై కోపం వహించడం అధర్మం కాదు.
2. క్షణకాలం మాత్రమే కోపం కలిగి ఉండటం ఉత్తమ లక్షణం.
3. ఒక రోజంతా కోపం వహించి ఉండటం అధమ లక్షణం.
4. జీవితాంతము కోపమును పెంచిపోషించి పగగా మార్చుకొనేవాడు వ్యర్థుడు.
5. అధికారి అవినీతి పరులపై క్రోధం వహించుట అధర్మం కాదు.
6. యుక్తాయుక్తములు లేక అందరినీ కోపమనే అంకుశంతో పొడిచేవాడు మహాపాపి.
7. తల్లితండ్రి, గురువు జ్ఞానవయోవృద్ధులపై ఏపరిస్థితులలోనైనను కోపం వహించకూడదు.
8. పేదవానిపైన, గర్భవతిపైన కోపం వహించకూడదు.

## నాలుగు యుగాలు

| | | |
|---|---|---|
| **కృతయుగము** | - | **1,78,000 సంవత్సరాలు** |
| **త్రేతాయుగము** | - | **12,96,000 సంవత్సరాలు** |
| **ద్వాపర యుగము** | - | **8,64,000 సంవత్సరాలు** |
| **కలియుగము** | - | **4,32,000 సంవత్సరాలు** |

## స్వాహా - స్వధా

పూర్వం యుగాదిన దేవతలకు ఎంతగా ఆహారం స్వీకరించినా తుష్టిపుష్టి కలుగలేదు. సృష్టికర్తయైన బ్రహ్మదేవునికి మొరపెట్టుకున్నారు. బ్రహ్మదేవుడు దేవతలారా సృష్టించుటయే నా కర్తవ్యం. సృష్టిపోషణ శ్రీహరి కర్తృత్వం కనుక వైకుంఠమునకు పోయి శ్రీమహా విష్ణువును ఉపాయము అడుగుదాం పదండని, దేవతాకోటిని ముందిడుకొని బ్రహ్మదేవుడు వైకుంఠమునకు వెళ్ళాడు. దేవతల విన్నపాన్ని విన్న శ్రీహరి స్వాహా స్వధా అను వారిని సృష్టి చేసి అగ్నికి వారిని అప్పగించాడు. ఓ దేవతాలారా నేటి నుండి మీకు హోమ మందు అగ్నిముఖముగా ఇవ్వబడే హవిస్సులన్నీ స్వాహాకారముతో ఇవ్వబడతాయి. అందువలన వారికి తుష్టి కలుగుతుందని సెలవిచ్చాడు. ఈ కారణముననే హోమమున స్వాహా అని, శ్రాద్ధ సమయములలో స్వధా అని పలకడం జరుగుతోంది.

## శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం.

ఆంజనేయుని పూజించడం వలన భూతప్రేత పిశాచ దుష్టగ్రహ పీడలు తొలగుతాయని ప్రతీతి. పనికి మాలిన భయాలు దరిచేరవు. విశేషించి శనిగ్రహ శాంతి కలుగుతుంది. కొంతమంది మంగళవారం, మరికొంత మంది శనివారం స్వామి వారిని పూజించటం పరిపాటి. ఈ శని, మంగళవార విశేషాలు తెలుసుకుందాం.



శ్రీరామదూతగా హనుమంతులవారు ఆశోకవనంలో శోక తప్తమైన సీతమ్మవారిని చూసారు. తల్లీ శ్రీరామచంద్రుడు వస్తాడు. నీ కష్టం తీరుస్తాడని అమ్మవారికి ధైర్యం చెప్పారు. సీతమ్మవారు సంతోషించింది. అదే సమయంలో ఆంజనేయునికి అమ్మవారి పాపిటలోని సింధూరం మెరుస్తూ కనిపించింది. అమ్మా నీవు సింధూరం ధరించడానికి కారణం ఏమిటని హనుమంతుడు అడిగాడు. అందుకు సీతాదేవి " నాయనా నేను పాపిట ధరించే ఈ సింధూరం వలన నా స్వామియైన శ్రీరామచంద్రునికి క్షేమం కలుగుతుంది. అందుకనే పతివ్రతాధర్మంగా సీమంతంలో సింధూరం ధరించాను అని చెప్పింది. వెంటనే హనుమంతుని మదిలో మెరుపులాంటి ఆలోచన మెరిసింది. ఆహా ఒక్క చిటికెడు సింధూరం ధరిస్తే శ్రీరామునికి క్షేమం కలుగుతుందంటే నేను ఒంటినిండా వీడకుండా ఎప్పుడూ సింధూరం ధరించి ఉంటాను అని అనుకున్నాడు. వెంటనే ప్రక్కనే ఉన్న నువ్వుల నూనెలో పొర్లి ఒంటినిండా సింధూరం అలముకున్నాడు. శ్రీరామునిపై ఆంజనేయునికి ఉన్న భక్తి అటువంటిది. ఆంజనేయునికి సింధూరం అంటే అందుకనే అంత ప్రీతి. స్వామి వారికి సింధూరం పూయించటం వలన ఐశ్వర్య సిద్ధి కలుగుతుంది. ఈ విధంగా హనుమంతుల వారు సీతమ్మవారికి శ్రీరాముడు వస్తాడని చెప్పి, సీతాదేవికి శోకం పోగొట్టినది మంగళవారం నాడు. అందుకనే మంగళవారం ఆంజనేయుని పూజించినా, స్వామి వారికి ప్రదక్షిణలు చేసినా తీవ్రమైన కష్టాలు తీరతాయి. మంగళవారం ఉపవసించడం వలన ఋణబాధలు కూడా తీరతాయి.

అన్ని ఆశ్రమాలలోని గృహస్థాశ్రమం గొప్పది.

శనివారం ఆంజనేయస్వామి వారి జన్మవారం. అందుకని శనివారం ఆంజనేయుని పూజించే సాంప్రదాయం ఏర్పడింది. శనివారం నాడు స్వామికి వడమాల సమర్పించడం, తమలపాకులతో పూజించడం వలన శని బాధలు తొలగుతాయి. స్వామి వారి అనుగ్రహం లభిస్తుంది.

అది మంగళవారమయినా, శనివారమయినా మరి ఏ ఇతర వారాలయినా హనుమత్ పూజలో శ్రీరామనామ జపం మాత్రం తప్పక చేయాలి.

## భస్మము

నుదుటన త్రిపుండరముగా ధరించే భస్మము పవిత్రమైనదై ఉండాలి. మంగళప్రదమైన భస్మమును సభక్తికంగా నుదుటున ధరించిన వాడు సాక్షాత్తు సాంబశివునిలో ఐక్యమవుతాడు. ఆవుపేడ పిడకలతో తయారు చేయబడిన భస్మమే శ్రేష్ఠమైనది అందులో కూడా కొన్ని అధికార భేదాలు ఉన్నాయి. కపిల వర్ణపు గోవును 'నంద' అంటారు. ఈ గోమయంతో చేయబడినది 'విభూతి' అనబడుతుంది. నలుపురంగు గోవును 'భద్ర' అంటారు. ఈ గోమయంతో చేయబడినది 'భసితము' అనబడుతుంది. తెల్లని తెలుపురంగు ఆవును 'సురభి' అంటారు. ఈ గోమయంతో చేయబడినది 'భస్మము' అనబడుతుంది. పొగరంగు ఆవును "సుశీల" అంటారు. ఈ గోయమంతో తయారైనది 'క్షారము' అనబడుతుంది. ఎరుపురంగు ఆవును 'సుమన' అంటారు. ఈ గోమయంతో తయారు చేయబడినది 'రక్ష' అనబడుతుంది.

## మహిమాన్వితమైన వివిధ ద్వాదశులు

పరమ పవిత్రమైన ఏకాదశి తిథి విష్ణు ప్రీతికరమైనది. ఈ రోజు ఉపవాసం అర్చన దానం జపం గో పూజ విశేషమైనవి. ఏకాదశి ఉపవాసం వలన శ్రీమహావిష్ణు కటాక్షం లభిస్తుంది. ఏకాదశి యొక్క ఉపవాసాన్ని ద్వాదశి తిథినాడు విడువాలి. దీనిని పారణ అంటారు. ద్వాదశి రోజు విష్ణువును పూజించి స్వామి వారికి వివిధ భోగాలు నివేదన చేసి అతిథికి అన్నం పెట్టిన తరువాత ద్వాదశి ఘడియలు దాటకుండా తాను భుజించాలి. శక్తిలేని వారు ఈ క్రింద సూచించిన విధంగా ఆయా మాసాలలో వచ్చే ద్వాదశలలో శ్రీమహావిష్ణువును పూజించినా మంచి ఫలితం ఉంటుంది.

| | | |
|---|---|---|
| 1. | చైత్ర శుద్ధ ద్వాదశి | వామనావతారుడైన విష్ణువును పూజించాలి |
| 2. | వైశాఖ శుద్ధ ద్వాదశి | పరశురామావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 3. | జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి | శ్రీరామావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 4. | ఆషాఢ శుద్ధ ద్వాదశి | శ్రీకృష్ణావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 5. | శ్రావణ శుద్ధ ద్వాదశి | బుద్ధావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 6. | భాద్రపద శుద్ధ ద్వాదశి | కల్క్యావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 7. | ఆశ్వీయుజ శుద్ధ ద్వాదశి | పద్మనాభుడైన విష్ణువును పూజించాలి. |
| 8. | కార్తీక శుద్ధ ద్వాదశి | వరాహరూపుడైన విష్ణువును పూజించాలి. |
| 9. | మార్గశిర శుద్ధ ద్వాదశి | మత్స్యావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 10. | పుష్యశుద్ధద్వాదశి | కూర్మావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 11. | మాఘశుద్ధ ద్వాదశి | వరాహావతారుడైన విష్ణువును పూజించాలి. |
| 12. | ఫాల్గుణ శుద్ధ ద్వాదశి | నృసింహావతారుడైన విష్ణువును పూజించాలి. |

విశేషమైన ద్వాదశులు మరికొన్ని –

పుష్యమి నక్షత్రంతో కూడిన ద్వాదశి జయ అనబడుతుంది.

శ్రవణా నక్షత్రంతో కూడిన ద్వాదశి విజయ అనబడుతుంది.

పునర్వసు నక్షత్రంతో కూడిన ద్వాదశి జయంతి అనబడుతుంది.

రోహిణి నక్షత్రంతో కూడిన ద్వాదశి పాపనాశిని అనబడుతుంది.

## నవనిధులు

**ఐశ్వర్యమునకు ప్రతి నిధులైన నవనిధులు ఇవి –**

| | | |
|---|---|---|
| 1. పద్మనిధి | 2. మహాపద్మనిధి | 3. మకరనిధి |
| 4. కచ్ఛప నిధి | 5. ముకుంద నిధి | 6. నందనిధి |
| 7. నీల నిధి | 8. శంఖనిధి | 9. మహాశంఖనిధి |

## సూర్యుని రథసారథి

సూర్యభగవానుని రథం అత్యంత ఆశ్చర్యకరమైనది. సూర్య రథానికి ఒకే చక్రం ఉంటుంది. సమ సంఖ్య లేని ఏడు గుర్రాలతో ఇది ముందుకు సాగుతుంది. సూర్యరథసారథి కూడా కాళ్ళు లేని వాడు. ఇతని పేరు అరుణుడు. గొప్ప పరాక్రమ శాలి. సూర్యోదయానికన్నా ముందు మనకు కనబడేది అరుణకాంత్యోదయం (ఎర్రని ఎరుపురంగు) ఇతని ప్రభావమే.

పూర్వము కశ్యప ప్రజాపతిని భార్యలైన కద్రువ వినత అనే వారు పుత్రుల కోసమని వేల సంవత్సరాలు సేవించారు. కశ్యప ప్రజాపతి వారిని మీకు ఏమి కావాలో కోరుకోమనగా, కద్రువ ఎంతో బలవంతులు, దృఢకాయులు, మంచి తేజస్సు కలవారు అయిన వేయి మంది పుత్రులు కావాలని కోరుకుంది. వినత కద్రువ సంతతి కన్నా గొప్పవారైన ఇద్దరు పుత్రులను ప్రసాదించమని కోరుకుంది. కశ్యప ప్రజాపతి సరేనన్నాడు.

వరప్రభావం వలన కద్రువకు బలవంతులైన వేయి మంది సంతానం కలిగారు. వారే **కర్కోటక, శంఖ, వాసుకి, తక్షకాది సర్పాలు**, ఎంతకాలమైనా వినతకు సంతానం కలగకపోవడంతో తాను పెట్టిన రెండు గుడ్లలో ఒక గుడ్డును పగులునట్లు చేసింది. పూర్తిగా ఫలవంతంకాని గుడ్డు వల్ల నడుము వరకు మాత్రమే శరీరం కలిగిన **అరుణుడు** గొప్ప కాంతితో జన్మించాడు. పుడుతూనే తన వికృత రూపానికి కారకురాలైన తల్లిని తూలనాడి తాను సూర్యమండలానికి వెళ్ళాడు. సూర్యభగవానుని ప్రార్థించి త్రైలోక్య పూజ్యమైన సూర్య రథసారథియైనాడు. రథసప్తమి నాడు విశేషించి ఇతనినే అందరూ పూజించేది. సూర్యుని కన్నా ముందు మనకు కనబడేది ఈ అరుణుడే. అరుణోదయ వేళ దేవతాశక్తులన్నీ ప్రసన్నత కలిగి ఉంటారు.

## ఆయా నక్షత్రాలలో చేయదగిన దానాలు

| నక్షత్రం | | చేయదగిన దానం |
|---|---|---|
| భరణి, ఆరుద్ర,రేవతి | – | ఆవు |
| కృత్తిక | – | పాయసము |
| రోహిణి | – | మినుములు |
| మృగశిర | – | అన్నము |
| పునర్వసు | – | తీపి పులగము |
| పుష్యమి | – | బంగారం |
| ఆశ్లేష | – | వెండి |
| మఖ | – | ఉప్పు నువ్వులు |
| పూర్వఫల్గుణి, ఉత్తరాషాఢ | – | తేనే తోటి అన్నము |
| ఉత్తరాఫల్గుణి | – | పాల అన్నము |
| చిత్త | – | మంచిగంధపు చెక్కలు |
| స్వాతి | – | బాగా ఇష్టమైన వస్తువు |
| విశాఖ | – | ఎద్దు |
| అనూరాధ | – | కొత్తబట్టలు |
| జ్యేష్ఠ | – | కరివేపాకు ముల్లంగి |
| మూల | – | దుంపలు |
| పూర్వాషాఢ | – | పెరుగు |
| శ్రవణం | – | కంబళి |
| శతభిషం | – | యవలు |

అన్నదానానికి కాల నియమం పాటించకూడదు. ఆకలి కలిగిన వారికి ఎల్లవేళలా అన్నదానం చేయాలి.

## కాశీతాడు అంటే ఏమిటి?

"అహం కాశీం గమిష్యామి తత్రైవ నివాస్యామ్యహం-ఇతి బ్రువాన సతతం సోపి దేశాంతరే వాసే కాశీ వాస ఫలం లభేత్ " నేను కాశీ వెళతాను, కాశీలోనే జీవిస్తాను అని సతతము తలిచే వారికి కాశీ వెళ్ళక పోయినా... సాంబశివానుగ్రహం వల్ల కాశీలో నివసించినంత ఫలితం లభిస్తుంది. కాశీమహత్యం అటువంటిది. ఈ కాశీ క్షేత్రానికి కాలభైరవుడు క్షేత్రపాలకుడు. కాలభైరవ ఆజ్ఞలేనిదే ఎవ్వరూ కాశీనగరంలో అడుగుపెట్టలేరు. కాశీవెళ్ళినప్పుడు కాలభైరవుని తప్పక దర్శనం చేసుకొని పూజించాలి. ఇలా కాలభైరవుని పూజించనప్పుడు నల్లని రక్షాతాడును చేతికి కడతారు. దీనినే కాశీతాడు అంటారు. కాలభైరవ దండన అనే వాడుక కూడా కొన్ని ప్రాంతాలలో ఉన్నది. ఈ విధంగా ధరించిన రక్షను చూసి కాలయముడు కూడా భయపడతాడట. అంతటి మహిమను కలిగినది కాశీతాడు. ప్రయాణ సాధనలు ఎక్కువగా లేని రోజులలో కాశీకి వెళ్ళి వచ్చిన వారు తమ బంధువులకు, ఆత్మీయులకు, శ్రేయోభిలాషులకు కాలభైరవ సన్నిధి నుండి తెచ్చిన కాశీతాడును రక్షగా చేతికి కట్టేవారు. కాశీవిశేషాలు గొప్పగా చెప్పేవారు. ఆకర్షితులైన వారు తాము కూడా కాశీ వెళ్ళాలి, విశ్వేశ్వరుని దర్శించాలి. అని అనుకునేవారు. అటువంటి వారికి ఈ కాశీతాడు అనుక్షణం కాశీ ప్రయాణాన్ని గుర్తు చేస్తూ ప్రేరణ కలిగిస్తూ ఉండేది. రానురాను ఈ సాంప్రదాయం అన్ని పుణ్యక్షేత్రాలకు పాకింది. ఏ పుణ్యక్షేత్రమునకు వెళ్ళినా అక్కడ రక్షాతాడును ధరించడం తమ ఆత్మీయులకు తీసుకు వచ్చి ఇవ్వడం ఆచారంగా మారింది.

# 2008-2009 ప్రతిరోజు ఆధ్యాత్మిక దినచర్య

## ఏప్రిల్ - 2008

7. ఉగాది పండుగ సాంప్రదాయ కార్యక్రమములు నిర్వహించవలసిన రోజు. కులదైవాన్ని పూజించవలసిన రోజు.
8. హనుమాన్ చాలీసా పఠించవలసిన రోజు.
9. శ్రీమహాగణపతికి అటుకులు బెల్లం నివేదన చేయడం మంచిది.
10. యధాశక్తి మహాలక్ష్మిని పూజించవలసిన రోజు.
11. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం చేయించడం వలన విశేష ఫలితం ఉంటుంది.
12. శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని పూజించుటకు విశేషించి సూర్యభగవానుని ఆరాధించుటకు మంచి రోజు.
13. నేడు దుర్గాదేవి సన్నిధిలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం మంచిది.
14. శ్రీరామ నవమి. ఈ రోజు శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి కళ్యాణం చేయించండి. వీలును బట్టి రామాయణం పఠించండి.
15. నేడు రోజంతా " శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం" అని జపించడం వలన మంచి ఫలితాలు లభిస్తాయి.
16. నేడు విష్ణు సహస్రనామం పారాయణ చేయుటకు మంచిరోజు. శక్తిలేని వారు శ్రీరామనామం జపించినా ఫలితం ఉంటుంది.
17. శ్రీ సాయిబాబా వారి పేరుమీద రెండు రూపాయలు దానం చేయండి.
18. ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవి పూజచేయడానికి ఉత్తమమైన రోజు.
19. నేడు యధాశక్తి శనిస్తోత్రం పఠించండి.
20. ఈ రోజు యధాశక్తి అమ్మవారికి పానకం వడపప్పు నివేదన చేయండి.
21. నేడు పరమేశ్వరుని సన్నిధిలో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి.
22. నేడు అంగారక మహీపుత్ర భగవాన్ భక్తవత్స నమోస్తుతే మమాశేష ఋణం మాశు వినాశయ, అనే మంత్రాన్ని యధాశక్తి జపించండి.
23. శ్రీ రామరక్షా స్తోత్రం పఠించండం వలన మంచి జరుగుతుంది.
24. నేడు యధాశక్తి విఘ్నేశ్వరుని పూజించి కష్టాలు తీర్చమని ప్రార్థించండి.
25. కనకధారాస్తోత్రం పఠించుటకు ఉత్తమమైన రోజు.
26. శ్రీ వేంకటేశ్వర వజ్రకవచం పఠించండి.
27. నేడు సూర్యభగవానునికి నమస్కరించడం వలన ఆయురారోగ్యాలు లభిస్తాయి.
28. నేడు శివశివా అంటూ శివ నామాన్ని జపించండి.
29. నేడు దుర్గా అష్టోత్తరశతనామావళితో అమ్మవారిని పూజించండి.
30. శ్రీకృష్ణునకు తులసీదళాలు సమర్పించండి.

## మే - 2008

1. బాబా వారి పేరు మీద రొట్టెలు దానం చేయండి.
2. తులసి చెట్టుకు నీరు పోసి పసుపు కుంకాలు సమర్పించండి.
3. నేడు శనికి తైలాభిషేకం చేయించడం వలన విశేష ఫలితం ఉంటుంది.
4. యధాశక్తి శివాలయంలో రుద్రాభిషేకం చేయించండి (లేక) శివదర్శనం చేసుకోండి.
5. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలో ధూపం వేయవలసిన రోజు.
6. హనుమాన్ చాలీసా పఠించవలసిన రోజు.
7. నేడు చేసే జపతప దాన పూజా హోమాదులన్నీ అక్షయ ఫలితాన్ని ఇస్తాయి.
8. " శ్రీ దత్త శరణం మమ" అనే నామ మన్త్రాన్ని యధాశక్తి జపించండి.
9. ఆదిశంకరులను స్మరించి బీదవారికి ఏదేని దానం చేయండి.
10. శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి చలిమిడి నివేదన చేయండి.
11. " జపాకుసుమసంకాశం, కాశ్యపేయం మహాద్యుతిమ్ తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరమ్ " అనే శ్లోకంతో సూర్యునికి నమస్కరించండి.
12. నేడు లింగాష్టకాన్ని పఠించండి.
13. దుర్గాదేవికి పానకం వడపప్పు నేడు నివేదన చేయండి.
14. నేడు " శ్రీరామ" నామాన్ని జపించండి.

15. నేడు వైష్ణవాలయాలను దర్శించడం మంచిది.
16. ఆరావళికుంకుమతో నేడు మహాలక్ష్మీ అమ్మవారిని పూజించండి.
17. నేడు శనీశ్వరునికి తైలాభిషేకం చేయించండి.
18. నేడు " శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని " పూజించడం వలన తీవ్రమైన కష్టాలు తీరతాయి. స్వామికి పానకం నివేదన చేయండి.
19. నేడు వైశాఖపూర్ణిమ సూర్యోదయమునకు పూర్వమే బ్రహ్మ ముహూర్తంలో స్నానమాచరించడం వలన ఏడు జన్మల పాపం నశిస్తుంది. దానం కూడా చేయడం మంచిది.
20. తెల్లజిల్లేడు వత్తులతో ఈ రోజు విఘ్నేశ్వరుని సన్నిధిలో దీపారాధన చేయండి.
21. నేడు " శ్రీ కృష్ణ పరమాత్మకు " పాలు నివేదన చేయండి.
22. నేడు శ్రీసాయిబాబా వారి ఆలయానికి వెళ్ళి హారతికి హాజరు కండి.
23. నేడు రాహుకాలంలో అమ్మవారి సన్నిధిలో దీపారాధన చేయండి. రాహుగ్రహ అనుగ్రహం లభిస్తుంది.
24. నేడు "సంకటహరగణపతి స్తోత్రం" పఠించడం మంచిది.
25. నేడు విష్ణుసహస్ర నామస్తోత్ర పారాయణ చేయండి.
26. నేడు శివాలయానికి వెళ్ళి పరమేశ్వర దర్శనం చేసుకోండి.
27. నేడు ఆంజనేయస్వామి వారికి అరటిపండ్లు నివేదన చేయండి.
28. నేడు భగవద్గీతలోని ఒక శ్లోకాన్నైనా పఠించండి.
29. నేడు నానబెట్టిన శనగలు గోవుకు ఆహారంగా సమర్పించండి.
30. నేడు యధాశక్తి ఆంజనేయస్వామి వారిని పూజంచడం వలన స్వామి వారి కటాక్షం లభిస్తుంది.
31. కాలభైరవాష్టకం పఠించండి. లేక చపాతీలు కుక్కకు ఆహారంగా సమర్పించండి.

## జూన్ - 2008

1. నేడు తోటకూర దానం చేయండి.
2. నేడు రుద్రాభిషేకం చేయించండి. శివనామాన్ని జపించండి.
3. నేడు రాహుకాలంలో దుర్గాదేవి సన్నిధిలో రాహుకాల దుర్గాదీపం వెలిగించండి.
4. ఈ రోజు శ్రీరామరక్షా స్తోత్రం పఠించండి.
5. నేడు " ఓంసాయి శ్రీసాయి జయజయసాయని" రోజంతా యధాశక్తి జపించండి.
6. నేడు ఉలవలను గోవుకు (ఆవుకు) ఆహారంగా సమర్పించండి.
7. శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి పానకం పడపప్పు నివేదన చేయండి.
8. నేడు సభక్తికంగా నవగ్రహ స్తోత్రం పఠించండి.
9. నేడు శివాష్టకం పఠించండి.
10. ఎర్రని పూలతో అమ్మవారిని పూజించండి.
11. కష్టాలు తొలగించమని విఘ్నేశ్వరునికి అటుకులు బెల్లం నివేదన చేయండి.
12. బియ్యపు నూక గోధుమ పిండి కలిపి పక్షులకు ఆహారంగా సమర్పించండి.
13. నేడు కనకధారాస్తోత్రం పారాయణ చేయండి.
14. ఈ రోజు సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని యధాశక్తి పూజించండి.
15. ఇష్టదైవం సన్నిధిలో ఎరుపు వత్తులతో దీపారాధన చేయండి.
16. నేడు యధాశక్తి ఎంతోకొంత ధాన్యాన్ని బీదవారికి దానం చేయండి.
17. నేడు కుజగ్రహ స్తోత్రం పఠించండి.
18. నేడు సుదర్శన కవచం పఠించండి.
19. నేడు యధాశక్తి సాయిబాబా సూక్తులను పఠించండి. ఒకసూక్తి నైనా ఆచరణలో పెట్టండి.
20. నేడు ముత్తైదువులకు తాంబూలం ఇవ్వండి.
21. చీమలకు పంచదారను ఆహారంగా ఇవ్వండి.
22. గణపతి స్వామి వారి సన్నిధిలో తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయండి.
23. నేడు శివతాండవ స్తోత్రం పఠించండి.
24. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం చేయించండి.
25. శ్రీ కృష్ణునకు పాలు నివేదన చేయండి.
26. నేడు లక్ష్మీదేవిని యధాశక్తి పూజించండి.
27. నేడు ఆవును పూజించండి.
28. నేడు ఆంజనేయస్వామి వారిని తమలపాకులతో పూజించండి.
29. నేడు శ్రీవిష్ణు సహస్రనామ పారాయణ చేయండి.
30. నేడు కూర్మావతార స్వరూపుడైన విష్ణువును స్మరించండి.

## జూలై - 2008

1. నేడు శివాలయంలో రుద్రాభిషేకం చేయించండి. (లేక) శివదర్శనం చేసుకోండి.
2. నేడు " శ్రీరామ" నామాన్ని యధాశక్తి జపించండి.
3. నేడు అష్టమూలికా గుగ్గిలంతో అమ్మవారి సన్నిధిలో లేక గృహంలో ధూపం వేయండి.
4. నేడు శ్రీకృష్ణుని పూజించి పాలు నివేదన చేయండి. దగ్గరలోని వైష్ణవాలయాన్ని దర్శించండి.
5. నేడు సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని పూజించండి.
6. ఎర్రని పూలను దగ్గరోని ఆలయంలోని దేవునికి సమర్పించండి.
7. నేడు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం చేయించండి.
8. నేడు ఋణవిమోచక అంగారక స్తోత్రం పఠించండి.
9. నేడు ప్రాతః కాలంలోనే స్నానం చేసి సూర్యనారాయణునికి నమస్కరించండి తీపి నివేదన చేయండి.
10. నేడు మహిషాసుర మర్ధినీ అమ్మవారికి (దుర్గాదేవికి) పానకం వడపప్పు నివేదన చేయండి.
11. నేడు మహాలక్ష్మీ స్వరూపమైన ఆవుకు యధాశక్తి ఆహారం సమర్పించండి.
12. నేడు శనీశ్వరునికి నల్లని వస్త్రం (కనీసం 1 మీటరు) సమర్పించండి. లేక శనీశ్వరుని వద్ద దీపారాధన చేయండి.
13. నేడు శేషసాయి రూపంలో ఉన్న శ్రీ మహావిష్ణువును పూజించండి. పేల పిండిని నివేదన చేయండి.
14. నేడు తెల్లని పూలతో ఇష్టదైవాన్ని పూజించండి.
15. నేడు ఎరుపురంగు అక్షింతలతో దుర్గాదేవిని పూజించండి
16. నేడు ఉదయాన్నే స్నానాదికాలు చేసి శ్రీ మహావిష్ణువును పూజించాలి. యధాశక్తి విష్ణు సహస్రనామ పారాయణ చేయండి.
17. నేడు శ్రీ సాయిబాబా వారి పేరు మీద బీద వారికి చపాతీలు దానం చేయండి.
18. నేడు మీ గురువులను పూజించండి. అష్టాదశపురాణకర్తయైన వ్యాసభగవానుని స్మరించండి.
19. నేడు సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని పూజించండి.
20. నేడు నవగ్రహాలకు 11 ప్రదక్షిణలు చేయండి నవగ్రహ స్తోత్రం పఠించండి.
21. నేడు "శివ శివ" అంటూ శివనామాన్ని జపించండి.
22. నేడు శ్రీ మహాగణపతిని పూజించి అటుకులు బెల్లం నివేదన చేయండి.
23. నేడు సుదర్శన కవచం పఠించండి.
24. నేడు బీదవారికి రెండు రూపాయి బిల్లలు దానం చేయండి.
25. నేడు శ్రీలలితా సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
26. ఈ రోజు నల్ల నువ్వులు దానం చేయండి.
27. నేడు ఆదిత్య హృదయ స్తోత్రాన్ని పఠించండి.
28. నేడు యధాశక్తి శ్రద్ధాభక్తులతో శ్రీ శివతాండవ స్తోత్రాన్ని పఠించండి.
29. అమ్మవారి సన్నిధిలో రాహుకాల దుర్గా దీపం వెలిగించండి. లేక రాహుగ్రహ స్తోత్రం పఠించండి
30. నేడు " శ్రీ కృష్ణ పరబ్రహ్మణేనమః అనే నామాన్ని యధాశక్తి జపించండి.
31. నేడు శివాలయంలో రుద్రాభిషేకం చేయించండి. లేక శివదర్శనం చేసుకోండి.

## ఆగస్టు - 2008

1. నేడు గ్రహణ జాగ్రత్తలు పాటిస్తూ,గ్రహణ సమయంలో ఇష్టదేవతా స్తోత్రాలు పఠించండి.
2. నేడు గ్రహణ శాంతికి శివాలయంలో రుద్రాభిషేకం చేయించుకోండి.
3. నేడు నవగ్రహ ధ్యాన శ్లోకాలు పఠించండి.
4. నేడు బీదవారికి అన్నదానం చేయండి లేక చేతనైన సహాయం చేయండి.
5. నేడు యధాశక్తి గౌరీదేవిని పూజించండి. సువాసినులకు తాంబూలాలను ఇవ్వండి.
6. నేడు నాగపూజ చేయడం వలన సంతాన క్షేమం కలుగుతుంది.
7. నేడు సూర్యాష్టకాన్ని పఠించండి. లేక సూర్యభగవానునికి నమస్కరించండి.
8. ఆరావళికుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి.
9. నేడు బియ్యపు రవ్వ,పంచదారను చీమలకు ఆహారంగా సమర్పించండి.
10. నేడు తోటకూర దానం చేయండి.
11. నేడు ' సాంబశివ' అనే నామాన్ని జపించండి.
12. నేడు శ్రీలలితాసహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.

13. నేడు శ్రీకృష్ణ పరమాత్మకు పాలు నివేదన చేయండి.
14. నేడు బాబావారి గుడికెళ్ళి హారతికి హాజరు కండి.
15. ఆరావళి కుంకుమతో వరలక్ష్మీ అమ్మవారిని పూజించండి. వరలక్ష్మీ వ్రతాచరణ చేయండి.
16. నేడు గ్రహణ జాగ్రత్తలు పాటించండి. ఇష్టదైవాన్ని శ్రద్ధాసక్తులతో పూజించండి.
17. నేడు సూర్యాష్టకాన్ని పఠించండి.
18. నేడు శివదర్శనం చేసుకోండి గ్రహణ శాంతికి శివాలయంలో రుద్రాభిషేకం చేయించుకోండి.
19. నేడు శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
20. శ్రీ మహాగణపతిని ఈరోజు పూజించి అటుకులు బెల్లం నివేదన చేయండి.
21. నేడు " శ్రీరామజయరామ జయజయరామ" అనే నామాన్ని యధాశక్తి జపించండి.
22. నేడు ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీఅమ్మవారిని పూజించండి.
23. నేడు శ్రీ వేంకటేశ్వర వజ్రకవచం పఠించండి.
24. నేడు శ్రీ కృష్ణ భగవానుని యధాశక్తి పూజించి పాలు, వెన్న నివేదన చేయండి.
25. నేడు రుద్రకవచం పఠించండి.
26. నేడు మహాలక్ష్మీ ప్రసన్నతకు కనకధారాస్తోత్రం పఠించండి.
27. నేడు విష్ణు సహస్రనామ పారాయణ చేయండి.
28. నేడు నానబెట్టిన శనగలు ఆవుకు ఆహారంగా సమర్పించండి.
29. తెల్లని పూలతో పరమేశ్వరుని పూజించండి లేక ' శివ శివ' అంటూ యధాశక్తి శివనామాన్ని జపించండి.
30. నేడు శనీశ్వరునికి తైలాభిషేకం చేయించండి. శని ప్రీతికి నల్ల నవ్వులు దానం చేయండి.
31. నేడు ఎర్రని పూలతో ఇష్టదైవాన్ని పూజించండి.

## సెప్టెంబరు - 2008

1. నేడు శ్రీ శివతాండవ స్తోత్రం పఠించండి.
2. బియ్యపు నూక, గోధుమ పిండి, పక్షులకు ఆహారంగా ఈ రోజు సమర్పించండి.
3. నేడు వినాయక చవితి పూజలను శ్రద్ధాసక్తులతో నిర్వహించండి.
4. నేడు కనకధారాస్తోత్రాన్ని పఠించండి. మహనీయ మహర్షి బృందాన్ని స్మరించండి.
5. నేడు సకల దేవతా స్వరూపమైన గోవుకు ఉలవలు ఆహారం సమర్పించండి.
6. నేడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి తులసీదళాలు సమర్పించండి.
7. నేడు సమీపంలోని ఆలయానికి వెళ్ళి భగవద్దర్శనం చేసుకోండి.
8. నేడు భగవద్గీతను యధాశక్తి పఠించండి.
9. నేడు ఆంజనేయ స్వామి వారిని యధాశక్తి పూజించండి. హనుమాన్‌చాలీసా పఠించండి.
10. నేడు శ్రీలక్ష్మీ అష్టోత్తర శతనామావళితో అమ్మవారిని పూజించండి.
11. నేడు " శ్రీకృష్ణశరణం మమ" అనే నామాన్ని యధాశక్తి జపించండి. శేషశాయియైన విష్ణుమూర్తిని పూజించండి.
12. నేడు పానకం వడపప్పు అమ్మవారికి నివేదన చేయండి. పసుపువత్తులతో దీపారాధన చేయండి.
13. నేడు శనీశ్వరునికి తైలాభిషేకం చేయించండి.
14. నేడు సూర్యభగవానునికి నమస్కరించండి. సూర్యాష్టకాన్ని పఠించండి.
15. నేడు లింగాష్టకాన్ని పఠించండి శివనామాన్ని జపించండి.
16. నేడు ఋణమోచక అంగారక స్తోత్రాన్ని పఠించండి.
17. శ్రీమహాగణపతిని పూజించి అటుకులు బెల్లం నివేదన చేయండి.
18. ఈరోజు ఉండ్రాళ్ళ తద్దె సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించండి.
19. నేడు సంకటహర గణపతి స్తోత్రం పఠించండి. తెల్లజిల్లేడు వత్తులతో దీపారాధన చేయండి.
20. నేడు చపాతీలను కుక్కకు ఆహారంగా సమర్పించండి. లేక కాలభైరవాష్టకం పఠించండి.
21. నేడు ఆదిత్య హృదయ స్తోత్ర పారాయణ చేయండి.
22. నేడు శివతాండవ స్తోత్రం పఠించండి.
23. అమ్మవారి సన్నిధిలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి.
24. నేడు 'శ్రీరామ' నామాన్ని యధాశక్తి జపించండి.
25. నేడు శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
26. ఎర్రని పూలతో లేక పసుపు రంగుపూలతో మహాలక్ష్మీదేవిని పూజించండి.
27. నేడు శివాలయంలో రుద్రాభిషేకం చేయించండి. శని ప్రీతికి తిలలు (నల్ల నువ్వులు)

దానం చేయండి.
28. ఈ రోజు మీ దగ్గరలోని ఆలయానికి వెళ్ళి దైవదర్శనం చేసుకోండి.
29. నేడు నవగ్రహస్తోత్రాన్ని పఠించండి.
30. నేడు అమ్మవారిని ఎర్రని పూలతో పూజించండి.

## అక్టోబరు - 2008

1. నేడు శ్రీరామ రక్షాస్తోత్రాన్ని పఠించండి.
2. నేడు ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని పూజించండి.
3. నేడు పానకం వడపప్పు అమ్మవారికి నివేదన చేయండి.
4. ఈ రోజు లలితా సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
5 నేడు నవగ్రహాలకు 11 ప్రదక్షిణలు చేయండి.
6. నేడు పుస్తక రూపమైన సరస్వతీ దేవిని పూజించడం మంచి మేలు కలిగిస్తుంది.
7. నేడు దుర్గాఅష్టోత్తర శతనామావళితో అమ్మవారిని పూజించండి.
8. నేడు అమ్మవారి సన్నిధిలో దీపారాధన చేయండి. అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. సువాసినులకు పండు తాంబూలం సభక్తికంగా సమర్పించండి.
9. నేడు జమ్మిచెట్టును పూజించండి. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సిద్ధగంధంతో అర్చించండి.
10. నేడు రాహుకాలంలో అమ్మవారి సన్నిధిలో దీపారాధన చేయండి.
11. నేడు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
12. నేడు ఆవును పూజించి గోవుకు అరటిపండ్లు ఆహారంగా సమర్పించండి.
13. నేడు మృత్యుంజయ స్తోత్రం పఠించండి.
14. నేడు ఆంజనేయస్వామి వారిని పూజించండి. వాల్మీకి మహర్షిని స్మరించండి.
15. నేడు శ్రీకృష్ణపరమాత్మకు పాలు నివేదన చేయండి.
16. నేడు బాబా వారి పేరు మీద బీదవారికి చపాతీలు దానం చేయండి.
17. నేడు అట్ల తదియ సాంప్రదాయ కార్యక్రమాలు పాటించండి.
18. నేడు శ్రీ మహాగణపతికి అటుకులు, బెల్లం నివేదన చేయండి.
19. నేడు " జపాకుసుమ సంకాశం, కాశ్యపేయం మహాద్యుతిమ్ తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరమ్" అనే శ్లోకంతో సూర్యనారాయణునికి నమస్కరించండి.
20. ఈ రోజు శివదర్శనం చేసుకోండి. శివతాండవ స్తోత్రాన్ని పఠించండి.
21. నేడు " శ్రీ ఆంజనేయం, ప్రసన్నాంజనేయం" అనే నామాన్ని యధాశక్తి జపించండి.
22. నేడు సుదర్శన కవచాన్ని పఠించండి.
23. నేడు ఆవుకు నానబెట్టిన శనగలు ఆహారంగా సమర్పించండి.
24. నేడు ఆరావళి కుంకుమతో మహాలక్ష్మి అమ్మవారిని పూజించండి.
25. నేడు బియ్యపు రవ్వ, పంచదారను చీమలకు ఆహారంగా సమర్పించండి.
26. నేడు కనకధారాస్తోత్రాన్ని పఠించండి.
27. ఈ రోజు తలంటు స్నానం చేయండి. శివదర్శనం చేసుకోండి.
28. దీపావళి పండుగ మహాలక్ష్మీ అమ్మవారిని పూజించండి.
29. నేడు సూర్యోదయానికి ముందే స్నానం చేసి ఇష్టదైవం సన్నిధిలో అష్టమూలికాతైలంతో దీపారాధన చేయండి.
30. ఈ రోజు " ఓం సాయి శ్రీసాయి అనే నామాన్ని జపించండి. సోదరీ వర్గం చేతివంటను ఆరగించండి.
31. నేడు ఉలవలు ఆవుకు ఆహారంగా సమర్పించండి.

## నవంబరు - 2008

1. నేడు చపాతీలు కుక్కలకు ఆహారంగా సమర్పించండి.
2. నేడు చేసే నాగపూజ వలన సంతాన క్షేమం కలుగుతుంది.
3. నేడు శివాలయానికి వెళ్ళి శివదర్శనం చేసుకోండి.
4. నేడు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి పాలాభిషేకం చేయించండి. (లేక) సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.
5. నేడు " అచ్యుతానంత గోవింద " అనే నామాన్ని యధాశక్తి జపించండి.
6. నేడు గోష్టాష్టమీ ఆవును పూజించండి.
7. నేడు శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
8. నేడు హనుమాన్ చాలీసా పఠించండి.

9. నేడు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
10. ఈ రోజు ఉసిరిక కొమ్మతో కూడిన తులసిని పూజించండి. శివదర్శనం చేసుకోండి. ఉసిరి దీపారాధన చేయండి.
11. నేడు అమ్మవారి ఆలయంలో రాహుకాల దుర్గాదీపం వెలిగించండి.
12. "శ్రీ రామ" నామాన్ని యధాశక్తి ఈరోజు జపించండి.
13. నేడు కార్తీక పౌర్ణమి పర్వదినం శివాలయంలో లేక వైష్ణవాలయంలో కార్తీకదీపం వెలిగించండి.
14. నేడు లలితా సహస్రనామస్తోత్ర పారాయణ చేయండి.
15. సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఈరోజు యధాశక్తి పూజించండి.
16. ఈ రోజు శ్రీమహాగణపతిని యధాశక్తి పూజించి అటుకులు బెల్లం నైవేద్యం పెట్టండి.
17. నేడు శివాలయంలో రుద్రాభిషేకం చేయించుకోండి. లేక శివదర్శనం చేసుకోండి.
18. నేడు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం చేయించండి.
19. నేడు సూర్యాష్టకం పఠించండి. సూర్యానారాయణునికి నమస్కరించి యధాశక్తి ఎర్రని పూలు సమర్పించండి.
20. ఈ రోజు శ్రీ సాయిబాబా వారి పేరు మీద బీదలకు చపాతీలు దానం చేయండి.
21. నేడు ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవి పూజ చేయండి.
22. నేడు యధాశక్తి శ్రీ వేంకటేశ్వర స్వామి వజ్రకవచం పఠించండి.
23. నేడు " శ్రీరామ జయరామ" అనే నామాన్ని యధాశక్తి జపించండి.
24. నేడు శివదర్శనం చేసుకోండి. " సాంబసదాశివ" అనే నామానిన యధాశక్తి జపించండి.
25. నేడు రుద్రకవచం పఠించండి శివాలయంలో దీపదానం చేయండి.
26. నేడు " శ్రీ కృష్ణపరమాత్మకు" పాలు నివేదన చేయండి.
27. నేడు బీదవారికి యధాశక్తి దానం చేయండి. గృహంలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి.
28. నేడు ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని పూజించండి.
29. నేడు శనీశ్వరునికి తైలాభిషేకం చేయించండి.
30. ఈ రోజు తోటకూర దానం చేయండి.

## డిసెంబరు - 2008

1. నేడు శివతాండవ స్తోత్రం పఠించండి.
2. నేడు విఘ్నేశ్వరునికి పాలాభిషేకం చేయించండి.
3. నేడు సుదర్శన కవచం పఠించండి.
4. నేడు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం చేయించండి. స్వామి వారి పేరుమీద బ్రహ్మచారికి స్వయం పాకం ఇవ్వండి.
5. నేడు నమస్కారప్రియుడైన సూర్యనారాయణ స్వామి వారికి నమస్కరించడం వలన ఆయురారోగ్యాలు కలుగుతాయి.
6. నేడు కాలభైరవాష్టకం పఠించండి. రెండు చపాతీలు నల్లని కుక్కకు ఆహారంగా సమర్పించండి.
7. నేడు నవగ్రహస్తోత్రం పఠించండి.
8. నేడు మృత్యుంజయ స్తోత్రం పఠించండి. " శివశివ" అంటూ శివ నామాన్ని జపించండి.
9. నేడు భగవద్గీత పారాయణ చేయండి.
10. నేడు చేసే తుంగభద్రానదీ స్నానమునకు మంచి ఫలితం ఉంటుంది. తులసీదళాలతో విష్ణుమూర్తిని పూజించండి.
11. నేడు శ్రీ సాయిబాబా వారిని దర్శించండి. రెండు రూపాయలు దానం చేయండి.
12. " జయదత్త గురుదత్త" అనే నామాన్ని యధాశక్తి ఈ రోజు జపించండి.
13. నేడు శనీశ్వరునికి తైలాభిషేకం చేయించండి.
14. ఈ రోజు ఆదిత్యహృదయం పఠించండి.
15. నేడు శివదర్శనం చేసుకోండి.
16. శ్రీ మహాగణపతికి ఈ రోజు అటుకులు బెల్లం నివేదన చేయండి.
17. నేడు శ్రీ కృష్ణ పరమాత్మకు పాలు నివేదన చేయండి.
18. నేడు ఆరావళికుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని పూజించండి.
19. నేడు ఆవుకు ఉలవలు ఆహారంగా సమర్పించండి.
20. నేడు ఉదయమే శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించండి.
21. నేడు నవగ్రహాలకు 11 ప్రదక్షిణలు చేయండి.

22. ఈ రోజు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
23. నేడు ‘ శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం” అనే నామాన్ని యధాశక్తి ఈ రోజు జపించండి.
24. ఈ రోజు చలిమిడి పానకం వడపప్పు ఇష్టదైవానికి నివేదన చేయండి.
25. నేడు శివాలయంలో రుద్రాభిషేకం చేయించుకోండి.
26. ఈ రోజు లలితా సహస్రనామాలు పఠించండి.
27. నేడు గృహంలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి.
28. ఈ రోజు మీ సమీపంలోని దేవాలయానికి వెళ్ళి మూడు రంగుల పూలు సమర్పించండి.
29. నేడు లింగాష్టకాన్ని పఠించండి.
30. నేడు ఋణవిమోచక అంగారక స్తోత్రం పఠించండి.
31. శ్రీ గణపతి స్వామి వారిని పూజించి అటుకులు బెల్లం నివేదన చేయండి.

## జనవరి - 2009

1. నేడు దేవాలయానికి వెళ్ళి ఇష్టదైవ దర్శనం చేసుకోండి.
2. నేడు ఆవుకు ఉలవలు ఆహారంగా సమర్పించండి.
3. నేడు శనికి తైలాభిషేకం చేయించండి.
4. నేడు బియ్యపు నూక, గోధుమ పిండి పక్షులకు ఆహారంగా సమర్పించండి.
5. నేడు శ్రీ శివతాండవ స్తోత్రం పఠించండి.
6. నేడు అమ్మవారి ఆలయంలో రాహుకాల దుర్గాదీపం వెలిగించండి.
7. నేడు తెల్లవారు ఝామునే వైష్ణవాలయానికి వెళ్లి ఉత్తర ద్వార దర్శనం చేసుకోండి.
8. నేడు శ్రీ సాయిబాబా వారి పేరుమీద బీదవారికి చపాతీలు దానం చేయండి.
9. నేడు కనక ధారాస్తోత్ర పారాయణ చేయండి.
10. నేడు ‘ సాంబ సదాశివ’ అనే నామాన్ని జపించండి.
11. నేడు సూర్యాష్టకం పఠించండి.
12. నేడు ఆవును పూజించండి.
13. ఈ రోజు భోగి పండుగ ఉదయమునే నిదురలేచి తలంటు స్నానం చేయండి. భోగి సాంప్రదాయ కార్యక్రమాలు పాటించండి.
14. నేడు మకర సంక్రాంతి పుణ్యకాలం యధాశక్తి విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
15. నేడు కనుమ పండుగ సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించండి.
16. నేడు ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని పూజించండి.
17. నేడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తులసీదళాలతో పూజించండి.
18. నేడు నవగ్రహాలకు 11 ప్రదక్షిణలు చేయండి.
19. నేడు శివాలయానికి వెళ్ళి శివదర్శనం చేసుకోండి.
20. నేడు శ్రీ ఆంజనేయస్వామి వారి అనుగ్రహం కోసం హనుమాన్ చాలీసా పఠించండి.
21. నేడు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
22. నేడు ఇష్ట దైవం సన్నిధిలో తీపి నివేదన చేయండి.
23. నేడు శ్రీలలితా సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
24. నేడు శనీశ్వరునికి తైలాభిషేకం, పరమేశ్వరునికి రుద్రాభిషేకం చేయించండి. శక్తిలేని వారు రుద్రకవచం పఠించండి.
25. నేడు సూర్యభగవానునికి సభక్తికంగా నమస్కరించండి.
26. నేడు గృహంలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. గ్రహణ జాగ్రత్తలు పాటించండి.
27. నేడు శివాలయంలో రుద్రాభిషేకం చేయించడం ఉత్తమం.
28. నేడు ‘ శ్రీరామజయరామ’ అనే నామాన్ని యధాశక్తి జపించండి.
29. నేడు సుదర్శన కవచం పఠించండి.
30. నేడు ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని పూజించండి.
31. నేడు పంచదార, బియ్యపు రవ్వ చీమలకు ఆహారంగా వేయండి. సరస్వతీ స్తోత్రం పఠించండి.

## ఫిబ్రవరి - 2009

1. నేడు తోటకూర దానం చేయండి.
2. నేడు రథ సప్తమి, పొంగలి సూర్యభగవానునికి నివేదించండి. నేడు చేసే మాఘస్నానం వల్ల ఏడు జన్మల పాపం నశిస్తుంది.
3. నేడు ఋణవిమోచక అంగారక స్తోత్రం పఠించండి.

4. నేడు శ్రీ కృష్ణ పరమాత్మకు పాలు నివేదన చేయండి.
5. నేడు గోవుకు ఆహారం సమర్పించండి.
6. నేడు శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
7. నేడు శనీశ్వరునికి తైలాభిషేకం చేయించండి.
8. ఈ రోజు ఆదిత్య హృదయ స్తోత్రం పఠించండి.
9. నేడు మాఘ పూర్ణిమ. ఈ రోజు చేసే స్నాన జపతపదాన హోమ పూజాదులన్నీ విశేషమైన ఫలితాలనిస్తాయి. ' శ్రీరామ'నామాన్ని యధాశక్తి జపించండి.
10. నేడు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం చేయించండి.
11. నేడు సుదర్శన కవచం పఠించండి.
12. నేడు తెల్లని పూలతో ఇష్టదైవాన్ని పూజించండి.
13. నేడు సంకటహరగణపతి స్తోత్రం పఠించండి.
14. నేడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సిద్ధగంధంతో పూజించండి.
15. నేడు సూర్యాష్టకం పఠించండి.
16. నేడు 'శివశివ అంటూ యధాశక్తి శివనామాన్ని జపించండి.
17. నేడు ఎర్రని అక్షింతలతో అమ్మవారిని పూజించండి.
18. నేడు భగవద్గీతను పఠించండి. తులసిని పూజించండి.
19. నేడు సాయిబాబా వారి గుడిలో హారతికి హాజరుకండి.
20. నేడు లక్ష్మీ అష్టోత్తరాన్ని విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
21. నేడు శనీశ్వరునికి తైలాభిషేకం చేయించండి.
22. నేడు సమీపంలోని ఆలయానికి వెళ్ళి దైవదర్శనం చేసుకోండి.
23. నేడు మహాశివరాత్రి పర్వదినం రుద్రాభిషేకం, ఉపవాసం, జాగరణ చేయడం ఉత్తమం.
24. నేడు గృహంలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి.
25. నేడు శ్రీకృష్ణ పరమాత్మకు పాలు నివేదన చేయండి.
26. నేడు నానబెట్టిన శనగలు ఆవుకు ఆహారంగా సమర్పించండి.
27. నేడు శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
28. గణపతిని పూజించి ఈ రోజు అటుకులు బెల్లం నివేదన చేయండి.

## మార్చి - 2009

1. నేడు నవగ్రహ స్తోత్రం పఠించండి.
2. నేడు శివదర్శనం చేసుకోండి.
3. నేడు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం చేయించండి.
4. నేడు గణపతిని పూజించండి.
5. శ్రీ కృష్ణ పరమాత్మకు నేడు పాలు నివేదన చేయండి.
6. నేడు ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని పూజించండి.
7. నేడు సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజించండి.
8. నేడు నృసింహా స్వామి వారికి పానకం నివేదన చేయండి.
9. నేడు శ్రీశివతాండవ స్తోత్రం పఠించండి.
10. నేడు ఎర్రని పూలతో అమ్మవారిని పూజించండి.
11. నేడు ఇష్టదైవానికి పానకం వడపప్పు నివేదన చేయండి.
12. నేడు సుదర్శన కవచం పఠించండి.
13. ఈ రోజు లలితా సహస్రనామ స్తోత్రాన్ని పఠించండి.
14. ఈ రోజు మహాగణపతిని పూజించి అటుకులు బెల్లం నివేదన చేయండి.
15. నేడు మహాలక్ష్మీ కటాక్షం కొరకు కనకధారాస్తోత్రం పఠించండి.
16. ఈ రోజు శివదర్శనం చేసుకోండి.
17. నేడు ఋణవిమోచక అంగారక స్తోత్రం పఠించండి.
18. నేడు ' శ్రీరామ జయరామ జయజయరామ ' అనే నామాన్ని జపించండి.
19. నేడు బాబా వారి ప్రీతికి చపాతీలు బీదవారికి దానం చేయండి.
20. నేడు ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీ అమ్మవారిని పూజించండి.
21. నేడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తులసీమాలతో పూజించండి.
22. నేడు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ చేయండి.
23. నేడు మృత్యుంజయ స్తోత్రాన్ని పఠించండి.
24. నేడు ' శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం' అని యధాశక్తి జపించండి.
25. నేడు శివాలయంలో రుద్రాభిషేకం చేయించుకోండి.
26. నేడు ఇష్టదైవాన్ని ఎర్రని పూలతో పూజించండి.

క్షమ, దయ, శాంతి వంటి సుగుణములను ఎప్పుడు ఎల్లరు కలిగి ఉండాలి.

## కేతుకాల దీపము.

ప్రతి గ్రహానికి ప్రతి రోజు పాలిత సమయం ఉంటుంది. రవి, చంద్ర, కుజ, బుధ, గురు, శుక్ర, శని గ్రహాలకు ప్రతి రోజూ హోరా కాలము ఉంటుంది. ఆ హోరా కాలం ప్రపంచ పాలిత సమయం అదే విధంగా రాహువుకు కూడా పాలిత సమయం వుంది. దానినే రాహుకాలం అంటారు. ఈ రాహు కాలంలో స్త్రీ దేవతా సన్నిధిలో నిమ్మ డొప్పలలో నూనె పోసి దీపారాధన చేస్తారు. దీనినే రాహుకాల దీపం అంటారు. ఇలా ప్రతి గ్రహానికి పాలిత సమయం అంటూ వుంది. రాహు కాలంలో చేసే రాహుకాల దీపం వలన కనకదుర్గాంబ అనుగ్రహం కలుగుతుందని ప్రతీతి. నవగ్రహాలలో ఒక్కడైన కేతువునకు పాలిత సమయం వుంది. అయితే ఇది బహుళ ప్రాచుర్యంలోనికి రాలేదు. దుర్ముహూర్తమే కేతుగ్రహ పాలిత సమయం. కేతువునకు నియంత్రణా దైవం మహాగణపతి దుర్ముహూర్త కాలంలో గణపతి స్వామి వారి వద్ద దీపారాధన చేయడం వలన ఆటంకాలు తొలగిపోతాయి. అభివృద్ధి పదం కలుగుతుంది. దీనినే కేతు కాలదీపం అంటారు. అంతుబట్టని గ్రహ బాధలకు, సమస్యలకు, ఇదే పరిష్కార మార్గము. ఆదివారం, నాడు బుధవారం నాడు, గణపతి స్వామి వారి దగ్గర దీపారాధన చేయండి. దీపారాధన చేసే ప్రమిద గరిక లేక దర్భలపైన ఉండాలి. ఇందువలన సత్ఫలితాలు సంప్రాప్తిస్తాయి.

## మోక్ష మార్గము

మధురైలో జననం వలన, శ్రీకాళహస్తిలో అర్చన వలన, శ్రీశైలంలో శిఖర దర్శనం వలన, కాశీలో మరణం వలన, మోక్షము లభిస్తుంది.
మోక్షము నాలుగు విధాలు . సాలోఖ్యము, సామీప్యము, సారూప్యము, సాయుధ్యము. భగవంతునితో కలిసి ఒకే లోకంలో నివసించడం సాలోఖ్య మోక్షము, భగవంతునికి చేరువగా నివసించగలగటము సామీప్య మోక్షము, ఆరాధ్యదేవతా స్వరూపాన్ని పొందడం సారూప్య మోక్షము, భగవంతుని యందు లీనమవడం సాయుధ్య మోక్షము.

## దశావతార ఆవిర్భావ శుభతిథులు

1. చైత్ర శుద్ధ తృతీయ మత్స్యావతారం 2. వైశాఖ శుద్ధ పూర్ణిమ కూర్మావతారం 3. భాద్రపద శుద్ధ తృతీయ వరాహావతారం. 4. వైశాఖ శుద్ధ చతుర్దశి నృసింహావాతారం 5. భాద్రపద శుద్ధ ద్వాదశి వామనావతారం 6. వైశాఖ శుద్ధ తృతీయ పరశురామావతారం 7. చైత్రశుద్ధ నవమి శ్రీరామావతారం 8.శ్రావణ బహుళ అష్టమి శ్రీ కృష్ణావతారం. 9.ఆశ్వీయుజ శుద్ధ దశమి బుద్ధావతారం 10. శ్రావణ శుద్ధ షష్ఠి కల్క్యవతారం

## మంగళవాయిద్యాలు

శంఖనాదం శ్రేష్టమైనది. పూజా సమయంలో శంఖనాదం చేయడం వలన ఎంతమేర శంఖధ్వని విన బడుతుందో.... అంతవరకూ ఉన్నటువంటి సూక్ష్మ క్రిములు నశిస్తాయి. ఘంటానాథం దేవతలకు ఆహ్వాన లాంఛనం. అందుకే పూజకు ముందు ఘంట మ్రోగించాలి. బయటకు వెళ్ళు నప్పుడు శంఖధ్వని ఘంటానాథం, జేఘంటలు వినబడిన కార్యజయం కలుగుతుంది.

## స్వర్ణాకర్షణ భైరవ యంత్రం

భక్తసులుభుడైన పరమేశ్వరుడు తన భక్తుల ఆర్తి తీర్చడానికి ధరించిన అవతార విశేషము స్వర్ణాకర్షణ భైరవ అవతారము. భైరవుడు అంటే సృష్టి స్థితి లయములు చేయువాడని అర్థము. స్వర్ణాకర్షణ భైరవుని పూజించిన వారికి దారిద్ర్య బాధ ఉండదు. ఎర్రని వస్త్రము పరచి దాని మీద 1 కిలో బియ్యం పోసి, బియ్యపు రాశి మీద స్వర్ణాకర్షణ భైరవ యంత్రాన్ని ఉంచి మండలం రోజులు( శక్తిననుసరించి 11 లేక 21లేక 41 రోజులు) పూజించాలి. పూజలో ఎర్రని పువ్వులు, ఎర్రని అక్షింతలకు ప్రాధాన్యత నివ్వాలి. ఈ విధంగా పూజించిన వారికి స్వర్ణాకర్షణ భైరవ స్వామివారి అనుగ్రహం వలన ఐశ్వర్య సిద్ధి కలుగుతుంది. వ్యాపారం వృద్ధి చెందుతుంది. రావలసిన ఋణములు త్వరి తగతి లభిస్తాయి. ఆదాయ మార్గాలు కలిసి వస్తాయి. దారిద్ర్య బాధ క్రమేపీ తగ్గి ధన, ధాన్య సమృద్ధి కలుగుతుంది. భక్తి శ్రద్ధలు కలిగిన వారికి తప్పకుండా దైవానుగ్రహం ఉంటుంది. అర్చనా నంతరం తీపి నివేదన చేయడం వలన విశేష ఫలితం ఉంటుంది. స్వర్ణాకర్షణ భైరవయంత్రార్చన ఆర్థిక వృద్ధికి ఎంతో ఉపకరిస్తుంది. అర్చన చేయలేని వారు స్వర్ణాకర్షణ భైరవ యంత్రాన్ని పూజా మందిరంలో వుంచినా.. సత్ఫలితాలు కలుగుతాయి.

## ధన స్థానంలో ఉండవలసినవి

మారేడు కాయ, సింధూరము, తులసి, మారేడు దళము, కస్తూరి, భగవదర్పితమైన కుంకుమ, బంగారు లక్ష్మీ రూపు, రూపాయి కాసులు, పద్మము, ఇష్టదేవతా చిత్రము, ముత్యాల హారము, దక్షిణావృత శంఖము ధనస్థానంలో ఉండటం వల్ల ఎంతో శుభప్రదం.

## కష్టహర సూత్రాలు

– ప్రతి బహుళ త్రయోదశి ఉపవశించి ప్రదోష శివార్చన చేయడం వలన తీవ్రమైన కష్టనష్టములు తీరతాయి.
– అరటినార వత్తులు అష్టమూలికా తైలంతో కలిపి ఆంజనేయ స్వామి వారి వద్ద దీపారాధన చేసి నిష్టగా హనుమాన్ చాలీసా పఠించడం మేలు
– సంకటహర చతుర్థినాడు ఉపవసించి రాత్రి గణపతిని యధాశక్తి అర్చిండం వలన ఎంతటి కష్టాలైనా తీరతాయి.
– నవమి తిథితో కూడిన శుక్రవారం నాడు అమ్మవారిని అర్చించడం దుర్గా పదుద్ధారక స్తోత్రం పఠించడం వలన శ్రీదేవి కటాక్షం కలుగుతుంది.
– మంగళవారం ఆంజనేయ స్వామి వారికి ప్రదక్షణాలు చేసి అప్పాలు నివేదన చేయడం వలన ఆటంకాలు తొలగుతాయి.
– శనివారం ఆంజనేయ స్వామి వారిని తమల పాకులతో అర్చించి వడమాల సమర్పించడం వలన శత్రు పీడ ఉండదు.
– శ్రవణా నక్షత్రయుక్త శనివారం ఏకాదశి నాడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రీత్యర్థం ఉపవసించి సిద్ధ గంధంతో పూజించడం వలన కష్టాలు తీరతాయి.
– కృత్తికా నక్షత్రంతో కూడిన మంగళవారం నాడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం చేయించి, మారేడు పత్రితో పూజించండి.
– ఆరుమాసాలు నిత్యం సంకట హర గణపతి స్తోత్రం చదువుతూ గృహంలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. ఉపశమనం లభిస్తుంది.
– ప్రతి రోజు శివాలయానికి వెళ్ళి విశేషించి మాస శివరాత్రి నాడు రుద్రాభిషేకం చేయించి శక్తి లేని వారు శివ దర్శనం చేసుకుని తీర్థ ప్రసాద విభూదులను స్వీకరించడం వలనకష్టాలు తీరతాయి.
– కాలభైరవాష్టకం రోజుకి 8 సార్లు చదవడం వలన కూడా కష్టాలు నశిస్తాయి.

## అక్షింతలు

అక్షతం అక్షయం అంటే తరగనవి అని అర్థం ఎప్పటికి తరగని ధాన్య సంవృద్ధిని ప్రసాదించమని ప్రార్థించడమే అక్షతలతో భగవంతుని పూజించడంలోని పరమార్థం ధవళాక్షతలు పరమేశ్వరునికి, ఎర్రని అక్షతలు అమ్మవారికి, పసుపు అక్షతలు గణపతికి, సింధూర అక్షతలు ఆంజనేయ స్వామి వారికి ప్రియమైనవి.

## విభూతి

విభవం దదతీతి విభూతిః ఐశ్వర్యాన్ని యిచ్చునది. విభూతి అని అర్థం యజ్ఞయాగాది హోమాలకు, జపాది పూజలకు ముందు నుదుటిపై విభూతిని ధరించటం ఎంతో అవసరం. విభూతిని ధరించిన పిదప చేతులు కడుగుకొనరాదు. విభూతిని మూడు రేఖలుగా ధరించాలి. పగలు విభూతిని శుద్ధమైన నీటితో తడిపి, రాత్రివేళ నీటితో తడపకుండా ధరించాలి.

**స్వాతి హెర్బల్స్ - శ్రీశైలం**

**డిస్ట్రిబ్యూషన్ ఆఫీస్ :**

**2వ అంతస్థు, నారాయణ్ నాయక్ కాంప్లెక్స్, కోఠి సెంటర్, హైదరాబాద్ - 500 195.**

**ఫోన్ : 040-24758435, 9440927795**

**యు. ఉమాదేవి, 3వ లైను, బ్రాడీపేట, గుంటూరు.**

**ఫోన్ : 0863-2354252, 9394117003**

**డిస్ట్రిబ్యూటర్స్, పూజా సామాగ్రి అమ్ము షాప్‌ల వారు సంప్రదించగలరు.**

**గమనిక :** నకిలీ అనుకరణ వస్తువులు కొని మోసపోకండి! స్వాతి హెర్బల్స్ లేబుల్ చూడండి. డూప్లికేటులు అమ్ముతున్నారని భక్తులకు ఈ సూచన చేయటమైనది.

# పండుగలు - విశేషాలు

## ఉగాది

తెలుగు వారి ప్రధానమైన పండుగల్లో ఉగాది అతి ముఖ్యమైనది. యుగం ఆరంభమైన రోజు కనుక యుగాది-తమిళులకు కూడా ఉగాది సాంప్రదాయం ముఖ్యమైనదే. వివిధ ప్రాంతాలలో సంవత్సర ప్రారంభవేడుకలు వారివారి సాంప్రదాయాలను అనుసరించి ఆచరణలో ఉన్నాయి. విదేశీయులు డిసెంబరు 31వ తేది రాత్రి నూతన వేడుకలు ప్రారంభిస్తారు. సంవత్సర ఆరంభ కార్యక్రమంలో ముఖ్యమైనది. దీపాలు ఆర్పటం చప్పట్లు కొట్టడం, మనది దీపాలు ఆర్పే సాంప్రదాయం కాదు. వెలుగులు చిమ్మే దీపాలు వెలిగించడమే మన ఆచారం ఏమైనా దేశకాలమాన పరిస్థితులు ప్రపంచగతులు అపశృతులలో నడుస్తున్నది. కాలం కఠినంగా ఉన్నట్లు తోస్తుంది. ప్రపంచంలో ఏమూల చూసిన అశాంతి భగవంతుడు దయచూసి అందరూ సంతోషంగా, ఉన్నప్పుడే సంబరాలు, పండుగల జనులు సంతోషంగా పండుగలు జరుపుకునే వాతావరణాన్ని, అభివృద్ధిని, ఆర్థికశక్తిని ఈ సంవత్సరమైనా ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము. మొక్కుబడిగా చేసేవి ఆచారాలు, సంతోషంగా జరుపుకునేవి పండుగలు అని నా అభిప్రాయం.

## శ్రీ సిద్ధి వినాయక చవితి

ఇంటిల్లిపాదీ ఆనందంగా జరుపుకునే పండుగ వినాయక చవితి. 21 రకముల పత్రులతో, స్వామి పూజచేస్తే విశేషఫలితం. ఉండ్రాళ్ళు, అష్టద్రవ్యాలు, గణపతికి నివేదనగా సమర్పించాలి. వినాయక వ్రతకథ విని అక్షింతలు ధరించండి. ఈ కథలో నీతి, నిత్యజీవితంలో ఉపయోగపడేది. 1 నవ్వు నాలుగు విధాల చేటు. 2. కొండకంటే నిందబరువైనది. నింద మీదబడినా తన నిజాయితీని నిరూపించుకోగలిగారు శ్రీకృష్ణపరమాత్మ. ఇది అందరికీ సాధ్యంకాదు. అపనిందలు మనసుకు చాలాకష్టం కలిగిస్తాయి. మంచి పనులు చేయడానికి మానసిక ఉత్సాహాన్ని చంపేస్తాయి. మానవునికి సంకెళ్ళు వేయగల శక్తి నిందకు మాత్రమే ఉంది. అపనిందలు, కార్యవిఘ్నాలు, తొలగిపోవడానికి, కృషి గుర్తింపుకు నోచుకొనడానికి గణపతి అనుగ్రహం చాలా అవసరం. పూజిస్తే వెంటనే మహిమలు చూపించే దైవంగా ప్రసన్న, జ్ఞానగణపతిగా వర్థిలుతున్న శ్రీ వినాయకస్వామిని అర్పించండి. తప్పకమేలు జరుగుతుంది. వినాయక చవితి 9 రోజులు పూజా కార్యక్రమాలు చేయండి. ఫలితం ఉంటుంది. ఈ పండుగను నిర్లక్ష్యం చేసే ధైర్యం మాత్రం చేయవద్దు.

## మహాలయ పక్షాలు

పితృదేవతల కర్మలు – విస్మరించరానివి పితృదేవతల కర్మలనే, శ్రాద్ధకర్మలని అంటారు. శ్రద్ధవహించి చేయునవే శ్రాద్ధకర్మలు సంవత్సరంలో ఒకసారి గతించిన వారికి దినము పెడతారు. ఇది కాక మహాలయ పక్షాలు ప్రతి సంవత్సరం వినాయక చవితి తదుపరి వస్తాయి. ఈ మహాలయ పక్షాలలో గతించిన వారికి తిలోదకములు, పిండప్రదానాదులు చేయాలి. సంవత్సరంలో ఒకసారి కూడా దినము పెట్టని వాళ్ళు కూడా ఉంటారు. శ్రద్ధవహించి చేసేవాళ్ళుకూడా ఉన్నారు. అయితే చచ్చినవాళ్ళు చావగా, ఈ దినాలేంటి వీటిని పెట్టలేక మేము ఛస్తున్నాము అని కొందరు, మరికొందరు సంవత్సరానికి 3 తద్దినాలు పెద్దలకు పెడుతున్నాం. ఆస్థులు ఇవ్వలేదు గాని ఈ తద్దినాలు తగిలించిపోయారు. అయినా పెద్దవాడికి ఉద్యోగం లేదు, నాకు ఆరోగ్యం బాగాలేదు, అమ్మాయి పెళ్ళి కాలేదు, వారికి ఉద్యోగంలో పైసా డబ్బులు రావడంలేదు, తద్దినాలు పెట్టని మాతోడి కోడళ్ళు మా కన్నా నిక్షేపంగా ఉన్నారు. ఎక్కడున్నారయ్యా పితృదేవతలు ఏంచేస్తున్నారు? ఈవిధంగా కొందరు ఆలోచన చేస్తున్నారు మరి కొందరు గయలో పిండం పెట్టాము దినాలు, పితృదేవతల కార్యాలు చేయాల్సిన పనిలేదు అంటున్నారు మరికొందరు ఓ అడుగు ముందువేసి ఇక్కడ పెట్టె పిండాలు, తర్పణాలు, చచ్చినవాళ్ళకి చేరతాయా? నాన్‌సెన్స్ నేను నమ్మను అందుకే మాయింట్లో నా హయాం రాగానే ఇవన్ని ఆపేశాం అంటారు. అటకెక్కించాలనే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నది. ఈ వాదనలు సరియైనవి కాదు. కర్మజీవియైన మానవుడు తాను మరణించిన పిమ్మట అంత్యక్రియలు తదనంతరం తర్పణ పిండ ప్రదానం చేయు ఒకానొక కూమారుని కొరకు పరితపిస్తాడో అంత్యక్రియలు కర్మలు నిర్వహించే అధికారముగల వారసుని కొరకే ఎందరో పూర్వం తపస్సులు, యజ్ఞ, యాగాది క్రతువులు చేసి వారు ఈరోజు కూడా మగదిక్కులేదు, సంతానం లేదు, ఛస్తే మున్సిపాలిటి వాళ్ళు ఈడ్చెయవలసిందే. అని బాధపడే వారు ఉన్నారు. హిందూధర్మ శాస్త్రానికి మూలాధారమైన కర్మసిద్ధాంతమును నమ్మిన జీవునకు తాను గతించిన పిమ్మట అపరకర్మలు, శ్రాద్ధకర్మలు చేయుటకు వారసునికై పరితపించుట పుత్రులు లేకపోతే దత్తుడు

(దత్తత తీసుకున్న కుమారుడు) లేకపోతే దౌహిత్రుడు, (మనువడు) శ్రాద్ధ కర్మలు నిర్వహించి ఉద్భవిస్తారని ఆశిస్తారు. పితృదేవతల కర్మలు ఎంతమాత్రం అశ్రద్ధచేయకూడదు. చనిపోయిన రోజునను సరించిదినము, మహాలయ పక్షాలలో పిండప్రదానాదులు నిర్వహించవలెను. ఇందువలన ప్రయోజనం అశించకూడదు. కర్మజీవియైన మానవునిపై వున్న నైతిక బాధ్యత ఇది. వంహోమాలు, పుణ్యకార్యాలు మాని పితృదేవతల కర్మలు చేయవచ్చు. అనంతఫలము. పితృదేవతలకార్యాలు, ప్రక్కనబెట్టి చేసే దైవకార్యాలు ఎంత గొప్పవైనా ఫలితం ఉండదు. గతించిన పెద్దలను విస్మరించి, దినాలు మాని, శ్రాద్ధకర్మలు వదిలేసిన మానవునికి ఇహపరాలలో ఇబ్బందికరమైన స్థితి తప్పదు. పితృ దేవతల కర్మలు నిర్వహించుట వంశానికే శ్రేయస్కరం పితృదేవతల కర్మలను అచరించనివారు విశ్వదేవతల ఆగ్రహానికి గురి అవుతారు. ఇది వేదంలో చెప్పబడినది. మహర్షులచే బోధించబడినది. నా సొంతకవిత్వం కాదు ఫలాపెక్ష లేక భక్తిశ్రద్ధలతో ఈపితృకార్యాలు నిర్వహించుట మానవ ధర్మము (అధికారం, అవశ్యకత, బాధ్యత ఉన్నవాళ్ళు) గయలో పిండ ప్రదానం చేయడం అనేది ఆ క్షేత్రధర్మము అంతేగాని పితృకర్మలు నిర్వహించకుండా ఏర్పడిన సీజన్ టికెట్ లాంటి సౌకర్యం కాదు. సంవత్సరాని కొకసారి దినము బెట్టువారు మహాలయ పక్షాలలో కూడా గతించిన జీవుని తిధి ననుసరించి లేక మహాలయ అమావాస్య నాడైనా పిండప్రదానాదులు చేయాలి. మహాలయ పక్షాల విధులు నిర్వహించి కర్మజీవులు వారివారి బాధ్యతలు నిర్వహించి ధన్యులగుదురు గాక. భరణీ మహాలయము సన్యాస మహాలయము శస్త్రహత మహాలయము, అన్నశ్రాద్ధము, హిరణ్య శ్రాద్ధము శ్రాద్ధభేదములు, దేశములు, మొదలైనవి పండితుల ద్వారా తెలుసుకొని మహాలయపక్షములలో పుష్కర దినములలో శాస్త్ర ప్రమాణికంగా నిర్వహించుట చెప్పదగిన సూచన. శస్త్రహతునికి లేక మారణాయుధముల వల్ల మరణించిన వానికి ప్రత్యేకమైన నిర్దేశిత విధానంలో మహాలయం చేయవలెను.

## శ్రీ కృష్ణాష్టమి

శ్రీకృష్ణుడు బ్రహ్మచర్యవ్రత నిష్టాగరిష్టుడు. యోగులకే యోగీశ్వరుడు మహర్షులకు మనోల్లాసం గలిగించువాడు జగన్నాటక సూత్రధారి. కృష్ణపరమాత్మ స్త్రీలోలుడుకాదని తక్షణం గ్రహించవలసినదిగా చెప్పదలచుకున్నాను. భగవద్గీతను ఉపదేశించి ముల్లోకాలకు ఆచరణీయమైన అనుకరణీయమైన ప్రామాణిక సూత్రాలను ప్రభోదించిన గీతాచార్యుడు. ఈ మహానీయుని దయవల్లనే ధర్మరాజు యుద్ధంలో జయించాడు. మృత్యుముఖంలోకి వెళ్ళిన అర్జునుని రక్షించి ఉత్తర గర్భంలోని శిశువుకు ప్రాణం పోసి ధర్మ సంస్థాపన చేసిన తత్వవేత్త. స్నేహితుడు, పేదవాడైతే తరిమితంతున్న ధర్మానికి భిన్నంగా స్నేహానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి నిరుపేద స్నేహితుడు కుచేలుని ఆదరించి స్నేహానికి భాష్యం చెప్పిన మహనీయుడు తల్లి దండ్రులను, కాపాడిన శ్రీమన్నారాయణుడు. సంసార జీవితం గడుపుతూ మోక్షం సాధించటానికి అనుసరించాల్సిన పద్ధతులను ప్రపంచానికి తెలియజెప్పిన మోక్షప్రదాత స్త్రీలకన్నను, ముదుసలివారి బాధల్ని ఎంత మాత్రం సహించని ఈ కరుణమూర్తి స్త్రీలకు వయోవృద్ధులకు బహువిధములుగా ఊరట కల్పించినాడు. శ్రీ కృష్ణుని తత్వంయోగులకు, ఋషులకు కూడా అంతుపట్టనిది. అష్టమితిధి, రోహిణి నక్షత్రం అర్ధరాత్రి వ్యాపించిన సమయంలో శ్రీకృష్ణపరమాత్మ జన్మించాడు. తప్పుచేసిన వాళ్ళు తన వర్గంలో ఉన్నా శిక్షించిన ఈయన తత్వం ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచంలో న్యాయం ధర్మం కొంత ఉద్భవించబడతాయి. నమ్మిన వాళ్ళను నడిఏట్లో ముంచని ఈయన చరిత్ర ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచంలో ప్రజలకు సౌఖ్యవంతమైన జీవితం సంప్రాప్తిస్తుంది. సరియైన వ్యక్తులను ఎంపిక చేసి వారికి తగిన బాధ్యతలు అప్పగించి కార్యసాధన చేసిన ఈయన చరిత్ర అందరికీ ఆదర్శవంతమైనది. ఆచరించగలిగితే గొప్ప గొప్ప విజయాలు సాధించవచ్చు. శ్రీకృష్ణజన్మాష్టమి ఆగష్టు 16వ తేది వచ్చింది. మనసు బెట్టి శ్రీకృష్ణున్ని పూజించండి, ఈ పూజాకూడా చాలాముఖ్యం జీవితంలో అండగా ఉండే వ్యక్తులు అపరిచిత వ్యక్తుల సహాయం లభిస్తుంది. కృషి అంటే అర్జునుడు దైవం అంటే కృష్ణుడు కృషికి దైవసహాయం తోడైతే విజయం లభిస్తుంది. అదే కృష్ణార్జునుల వల్ల ప్రపంచానికి తెలిసిన సందేశం. శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడు ఉన్న పెద్ద ఫోటో ఫ్రేమ్ కట్టించినంత మాత్రన విజయములు సిద్ధించవు. కృషిచేసిన వాడికే దైవసహాయం లభిస్తుందని ఆ పటంలోని అర్థం అంతరార్థం కృషి చేసే శ్రమజీవుల చింతనలో శ్రీకృష్ణ పరమాత్మ తప్పక కొలువై ఉంటాడు.

ఓం నమో భగవతే వాసుదేవాయ

శ్రీకృష్ణాష్టమి రోజున సుదర్శన కవచం పారాయణ ప్రారంభించండి. అరు నిమిషాలు పడుతుంది. ఈ కవచం చదవడానికి 24 గంటల్లో 6 ని॥లు కేటాయించండి ఆరు కాలాలపాటు స్వామి చల్లగా చూస్తాడన్న నమ్మకం నాకుంది. ప్రయత్నించండి ఫలితం పొందండి. సుదర్శన కవచం ఈ పంచాంగంలో ఉంది.

## దేవీనవరాత్రులు

శరత్ ఋతువులో వచ్చే అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను, శరన్నవరాత్రులు అంటారు. అందరికీ సెలవులు, సరదాగా గడిపే దసరాఉత్సవాలు బహుసందడి ఉల్లాసం కలిగించేవి మన ప్రాంతంలో ఇది అల్లుళ్ల పండగుగా ప్రసిద్ధికెక్కింది. 9 రోజులు ఉత్సవాల తదుపరిరోజు. పండుగ మొత్తం పదిరోజులు ఆదిపారశక్తిని వివిధ రూపాల్లో తొమ్మిది రోజులు అలంకరిస్తారు. మహకాళి, మహాసరస్వతి, మహాలక్ష్మీ బాలత్రిపుర సుందరి, లలితాదేవి, దుర్గాదేవి, గాయిత్రి, చండి, స్థానిక సాంప్రదాయాలను అనుసరించి కొద్ది మార్పులు ఉన్నాప్రాధమికాంశం. నవరాత్రులలో తొమ్మిది రూపాలుగా అమ్మను కొలుస్తారు. విజయదశమినాడు మహిషాసుర మర్ధిని ప్రధానంగా ఆదిపరాశక్తిని మూడు తత్వములు గలిగిన దేవతల సంపూర్ణ స్వరూపమే ఆదిపరాశక్తి దేవీనవరాత్రులు స్త్రీ దేవతోపాసకులకు మహాత్తర పర్వదినాలుగా చేయదగినవి. ఈ దేవీనవరాత్రులు, శక్తిని సముపార్జించుకొనడానికి ఈ దేవతార్చన దేవీనవరాత్రుల పూజలు ఉపయుక్తమైనవి. సహజ పరిమళ కుంకుమ తయారు చేసి ఆ కుంకుమతో పూజించండి. అష్టమూలికతైలంతో దీపారాధన శ్రేష్ఠము. ఏదిఏమైనా పరస్త్రీవ్యామోహం లేనివార్కి మాత్రమే ఈ పూజలు సత్ఫలితాలను ఇస్తాయని గ్రహించుటమేలు. తోడబుట్టిన అక్కచెల్లింద్రను గౌరవంగా, ప్రేమగా చూసేవార్కి ఈపూజలు ఫలించి అమ్మవారి అనుగ్రహం లభిస్తుంది. స్త్రీల పట్ల గౌరవంలేని వాళ్ళు, సోదరీవర్గాన్ని ఆదరించని వాళ్ళు, స్త్రీ వ్యామోహపరులు ఎంత అట్టహాసంగా ఈ దేవీనవరాత్రులు చేసినా ఆ పూజలు ఫలించవు. ఇంటికి అయిన ఆడవాళ్ళను (తల్లి, భార్య, అక్క, చెల్లెలు, కూతురు మొదలగునవి) దుఃఖించకుండా సంతోషముగా ఉంటే అమ్మవారి అనుగ్రహానికి కొదువ ఉండదు. తోడబుట్టిన వాళ్ళకు జాకెట్టు ముక్క కూడా పెట్టక, నిరాకరించి, అమ్మవార్కి ఆభరణాలు పట్టు చీరలు సమర్పించి చేసే పూజలు అర్థరహితం. దరిద్రానికి ఉద్వాసన, లక్ష్మీదేవికి స్వాగతం పలికే పండుగగా చెప్పదగినది పిల్లలు ఎక్కువగా ఇష్టపడతారు. అందుకే సంక్రాంతి సంబరాలు దీపావళి వేడుకలు అన్నారు. దీపావళి అమవాస్యనాడు లక్ష్మీదేవి సంచరిస్తుంది. ఆ రోజు బాణాసంచా కాల్చి లక్ష్మీదేవి పూజ చేసిన తర్వాతనే విశ్రమించాలి. లక్ష్మీదేవికి మధుర పదార్థాలు నివేదన బెట్టాలి. బాణా సంచాకాల్చిన తదుపరి స్వీట్స్ తినాలి కారణం లేకుండా నిప్పుచేత బట్టకూడదు. మంచి కొరకు నిప్పుచేత బట్టి బాణా సంచాకాల్చడం జరిగిందన్న దానికి గుర్తుగా స్వీట్స్ తినడం శాస్త్రధర్మం ఖాళీకడుపుతో పడుకోవద్దు. తెల్లవార్లు దీపాలు వెలుగుతూ ఉంటే శుభప్రదం అర్ధరాత్రి 12–1 మధ్య లక్ష్మీదేవికి కుంకుమార్చన చేసి అష్టోత్తర శతనామావళి పఠించి శక్తి మేరకు పూజించాలి. పాయసం నివేదన ఉత్తమం పూజానంతరం సర్వసాధారణంగా దేవతా ఉద్వాసన చెప్పినట్లుగా లక్ష్మీదేవికి ఉద్వాసన చెప్పకూడదు. (ఉద్వాసన మంత్రం పఠించకూడదు) దీపావళీ, దేశవ్యాపిత పండుగ, జైనులకు ఇది మహాత్తర పర్వదినం. దీపావళి రోజున వారు దస్త్రం (నూతనపుస్తకాలు) పెడతారు. వారు వ్యాపారంలో భారతదేశంలోనే అగ్రస్థానంలో లాభాలు అర్జిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే లక్ష్మీదేవి అనుగ్రహం వారికి లభించినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. దీపావళి అమావాస్య మంచిదని నా అభిప్రాయం. అభివృద్ధి పథంలో నున్న స్థితి గతులను విచారించి ఈ నిర్ణయానికి రావడం మట్టి ప్రమిదలలో దీపారాధన చేయుట ఉత్తమం. పసుపువత్తులు దీపారాధనలో ఉపయోగించుట శ్రేష్ఠము.

## కార్తీకమాసము – శివార్చనా ఫలితాలు

నకార్తికోసమోమాసః కార్తీకంతో సమానమైన మాసములేదు

శాశ్వత శుభప్రాప్తికి పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహాన్ని పొందడానికి అనువైన మాసం, కార్తీకమాసం, దీక్షలు స్వీకరించేకాలము ఈమాసంలో, ఉపోషం, స్నానము దీపారాధన సమారాధన, కార్తీక వనభోజనాలు ఉసిరి, మారేడు వృక్షముల పూజ రుద్రాభిషేకం, పార్వతి కళ్యాణము మొ॥వి. ఆచరించదగిన మహత్తర కార్యాలు కార్తీకదీపం అనంతపుణ్యఫల ప్రదాయిని ఈ మాసంలో చలిఎక్కువగా ఉంటుంది. కనీసం ప్రారంభమైనా అవుతుంది. చన్నీళ్ళస్నానం చేయాల్సినది ఈమాసంలోనే పగలంతా ఉపోషం ఉండి రాత్రిపూట భోజనం చేయడం ఆనవాయితీ. శివార్చన (శివపూజ) సాయంత్రం సంధ్యాసమయంలో కార్తీకదీపం వెలిగించుట. శక్తిని బట్టి వివిధ ద్రవ్యములలో రుద్రాభిషేకం చేయుట వల్ల మంచి జరుగుతుంది. కార్తీకమాసంలో ఏ విద్యతో కూడిన కార్యాలు మంచిచేస్తే పుణ్యం వస్తుంది. అవకాశం ఉంటే పైన చెప్పిన విధంగా కార్తీకమాసంలో శివుని ఆరాధించి మనశ్శాంతిని పొందండి లేకపోతే ఓ నమస్కారం చేసి ఊరుకొండి. కార్తీక మాసంలో కూడని పనులు మాత్రం గ్రహించకుండుట మేలు. కార్తీక

వనసమారాధన పేరుతో కొందరు పొరపాట్లు చేస్తున్నారు. బస్సులేక ఇతర వాహనాల్లో ఏదో ఒక తోటకు చేరడం అక్కడ పేకాట, జూదంలో ఇంకా వినూత్నమైనవి తాగుడు, మొదలైనవి చోటు చేసుకుంటున్నాయి. కోడిపందాలు కూడా ప్రముఖ స్థానాన్ని ఆక్రమించాయి. వనసమారాధన అనుట మాత్రం ఉంటుంది. తాగి మద్యం తలకెక్కి వెర్రికేకలు, వెకిలి జోకులతో అల్లకల్లోలు సృష్టించడం ఎంత మాత్రం మంచిది కాదు. భక్తితో నిజంగా పూజలు పునస్కారాలు చేసుకునే వాళ్ళకు ఇబ్బంది వాళ్ల ఏకాగ్రతకు భంగం కలుగుతుంది. ఇలాంటి ప్రవర్తన ఎప్పుడూ సమర్ధనీయం కాదు అది ప్రబోదించే స్వామిజీ స్థానంలో నేనున్నాను గనుక కార్తీకమాసంలో చేయకూడదగని ప్రాశస్త్యాన్ని తెలియజేసే సంధర్భంలో మాత్రమే మనవి చేస్తున్నాను. కార్తీకవన సమారాధన పేరుతో తోటలో పేకాడుతున్న వాళ్ళను పోలీసులు ఆరెస్టు చేశారన్న వార్తా అనేకసార్లు చూశాం. మనసుకు కష్టం అనిపిస్తుంది. ఆధ్యాత్మికలోకంలో ఇవి అపశృతులు మనసు నిగ్రహించుకొని కార్తీకమాసంలో క్రమశిక్షణ కలిగి యుండుట చెప్పదగినది.

## ఉండ్రాళ్ళ తద్దె

భాద్రపద బహుళ తదియ ఉండ్రాళ్ళతద్దె 5 ఉండ్రాళ్ళను శ్రీగౌరీదేవికి నివేదనము చేసి పూజించాలి. ఐదుగురు ముత్తయిదులకు ఉపచారం చేసి అయిదు ఉండ్రాళ్ళు వాయనం ఇవ్వాలి. ఐదుగురు ముత్తయిదువులకు తలంటు పోసి గోరింటాకు, రవికె, కుడుములు తాంబూలం దక్షిణను యివ్వాలి. ఉపోషణము ఉండాలి. ఇతర నియమములు సాధారణమైనవి. భాద్రపద బహుళ తదియ శుక్రవారంనాడు వస్తుంది. మాంగల్యబలం స్థిరంగా అవుతుంది.

## అట్ల తద్దె

పగలు ఉపోషం ఉండి నక్షత్రాలు పొడిచిన తర్వాత శ్రీ గౌరీదేవికి పదియట్లు నివేదన చేసి – పదిఅట్లు ముత్తయిదువుకు తోరణము గట్టి వాయన మీయవలెను. ఆశ్వీయుజ బహుళ తదియ ఆదివారంనాడు అట్లు తదియ – సంతానానికి విజయప్రాప్తి వంశవృద్ధి.

## మత్స్య – జయంతి

చైత్రమాసం బహుళ పంచమినాడు శ్రీ మహావిష్ణువు. మత్స్యావతారంతో దర్శనమిచ్చిన రోజు. పర్వదినం.

# 2008-2009 ప్రతిరోజు దినచర్య ఏ రోజు ఏం చేస్తే మంచిది

## ఏప్రిల్ - 2008

07 నూతన సంవత్సరాది. సాంప్రదాయకార్యక్రమాలు, నూతన కార్యక్రమాలు ప్రారంభించడానికి అనుకూలం.
08 ముఖ్యమైన ఉత్తరప్రత్యుత్తరాలకు అనుకూలమైన రోజు.
09 విద్యాసంబంధమైన విషయాలకు అనుకూలమైన రోజు.
10 జల సంబంధమైన విషయాలకు అనుకూలమైన రోజు.
11 శ్రీసుబ్రహ్మణ్యస్వామి వారికి పాలాభిషేకం చేయించడం ఉత్తమం. భూమి సంబంధమైన లావాదేవీలకు అనుకూలమైన రోజు.
12 సూర్యగ్రహ ప్రార్ధన చేయవలసిన రోజు. రాజకీయపరమైన వ్యవహారాలకు అనుకూలమైన రోజు.
13 నూతన పరిచయాలను మరింత పెంచుకొనడానికి అనువైన రోజు.
14 శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణము చేయించుటకు ఉత్తమమైన రోజు. వైద్య సంబంధమైన విషయాలకు అనుకూలమైన రోజు.
15 వైరి వర్గం గమనికలు తెలుసుకొనడానికి అనువైన రోజు.
16 సాంకేతిక విద్యా సంబంధమైన విషయాలకు అనువైన రోజు.
17 శుభకార్యాలకు సంబంధించిన చర్చలకు అనువైన రోజు.
18 ముఖ్యమైన అధికారులకు మీ సమస్యలు చెప్పుకొనడానికి అనువైన రోజు.
19 ముఖ్యమైన వస్తు భద్రత పట్ల జాగ్రత్త వహించవలసిన రోజు.
20 రాజకీయ కార్యకలాపాలకు అనుకూలమైన రోజు. ప్రయాణాలు వాయిదా వేయవలసిన రోజు.
21 ఆర్ధిక పరమైన విషయాలకు అనుకూలమైన రోజు.
22 క్రమశిక్షణాయుతమైన అంశాలను అమలుచేయడానికి అనుకూలమైన రోజు.
23 ఇష్టంలేని విషయాలను, వ్యక్తులను వదిలించుకోవడానికి అనుకూలమైన రోజు.

24 రహస్య సమాచారం సేకరించడానికి అనుకూలమైన రోజు.
25 విద్యాసంబంధమైన విషయాలకు అత్యంత అనుకూలమైన రోజు.
26 వివాదాస్పద అంశాలకు దూరంగా ఉండవలసిన రోజు.
27 ఆకర్షణకు సంబంధించిన అంశాలకు (పెళ్ళిచూపుల వంటి వాటికి ) మంచి రోజు.
28 ప్రజాసంబంధాలు పెంపొందించుకోవడానికి అనువైన రోజు.
29 మీ వైరివర్గం లేక సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్ళుటకు అనుకూలమైన రోజు.
30 వివాదాస్పదంగా ఉన్న, అనుమానాస్పదంగా ఉన్న లెక్కలను పరిశీలించుకోవడానికి అనుకూలమైన రోజు.

## మే- 2008

01 దూరప్రాంత విషయాలకు సంబంధించిన చర్చలకు అనుకూలమైన రోజు.
02 వివాహాది శుభకార్యవిషయాలు అందుకు సంబంధించిన చర్చలకు అనుకూలమైన రోజు.
03 నూతన వ్యాపార విషయాలకు అనుకూలమైన రోజు. శనికి తైలాభిషేకం చేయించడం వలన విశేషమైన మేలు జరుగుతుంది.
04 శివాలయంలో రుద్రాభిషేకం చేయించడం మంచిది. మృత్యుంజయ స్తోత్రం పఠిస్తే మేలు జరుగుతుంది.
05 సాధారణమైన విషయాలు చర్చించడానికి అనువైన రోజు.
06 యోగాభ్యాసాలు ఆరోగ్యం పెంపొందించుకొనేందుకు చేసే ప్రయత్నాలకు అనుకూలమైన రోజు.
07 జఠిలమైన వివాదాలు పరిష్కరించుకోవడానికి అనువైన రోజు. యధాశక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించవలసిన రోజు.
08 పోటీపరీక్షలకు సంబంధించిన విషయాలకు, విద్యాసంబంధమైన విషయాలకు అనుకూలమైన రోజు.
09 సాహిత్యకళారంగాలకు సంబంధించిన విషయాలకు అనుకూలమైన రోజు.
10 వివాదాస్పద విషయాలను మీకు అనుకూలంగా మలచుకోవడానికి అనువైన రోజు.
11 తెల్లజిల్లేడు వినాయకున్ని పూజించుటకు, రాజకీయకలాపాలకు అనుకూలమైన రోజు.
12 సహోదర, సహోదరీ సంబంధమైన విషయ వ్యవహారాలు పరిష్కరించుకోవడానికి అనుకూలమైన రోజు.
13 నష్టపోయిన ధనాన్ని తిరిగి రాబట్టుకొనేందుకు యత్నములు చేయుటకు అనుకూలమైన రోజు.
14 వైద్యసంబంధమైన, జ్యోతిష్యసంబంధమైన, వాస్తు సంబంధమైన విషయాలకు అనుకూలమైన రోజు.
15 ఆర్థికపురోగతి సాధించడానికి -చేసే ప్రయత్నాలకు అనుకూలమైన రోజు.
16 మీకు రావలసిన ధనాన్ని మొండిబాకీలను వసూలు చేసుకొనే యత్నాలకు అనుకూలమైన రోజు.
17 శనికి తైలాభిషేకం చేయించండి. నూతన ఒప్పందాలు కుదుర్చుకొనుటకు అనువైన రోజు.
18 మీమీద వచ్చిన ఆరోపణలకు వివరణ ఇవ్వటానికి అనుకూలమైన రోజు.
19 మీ వైరివర్గం చేస్తున్న అరాచకాలను తగిన వ్యక్తుల దృష్టికి తీసుకువెళ్ళడానికి అనువైన రోజు.
20 భూమిసంబంధమైన వ్యవహారాలకు, కట్టడాలకు సంబంధించిన విషయాలను చర్చించడానికి అనుకూలమైన రోజు.
21 స్వల్పకాలిక వ్యాపార వ్యవహారాలకు అనుకూలమైన రోజు.
22 విద్యాసంబంధమైన వ్యాపార వ్యవహారాలకు అనుకూలమైన రోజు.
23 సరస్వతీ స్తోత్రం పఠించుట ఉత్తమం. విద్యాసంబంధమైన నిర్ణయాలకు అనుకూలమైన రోజు.
24 విందులు, వినోదాల ద్వారా పరిచయాలు బలపరచుకోవడానికి అనువైన రోజు.
25 ఉమ్మడికొనుగోళ్ళ గురించి బంధుమిత్రులతో సమాలోచించుటకు అనుకూలమైన రోజు.
26 రాయబారం నడిపి వివాదాలు తెరదించడానికి అనుకూలమైన రోజు.
27 ముఖ్యమైన అధికారులకు కీలకమైన సమాచారం అందించడానికి అనుకూలమైన రోజు.
28 యూనియన్‌లకు సంబంధించిన విషయ వ్యవహారాలకు అనుకూలమైన రోజు.
29 ఆభరణాలు డాక్యుమెంట్స్ భద్రత గురించి జాగ్రత్త వహించవలసిన రోజు.
30 హనుమాన్‌చాలీసా పఠించండి. మిత్రవర్గాన్ని సన్నిహితం చేసుకోవడానికి చేసే ప్రయత్నాలకు అనుకూలమైన రోజు.
31 విదేశీయాన విషయ వ్యవహారాలకు అనుకూలమైన రోజు.

## జూన్- 2008

01 కుటుంబ వ్యవహారాలను పరిశీలించి అవసరమైన నిర్ణయాలు తీసుకోవడానికి అనువైన రోజు.
02 శివాలయంలో రుద్రాభిషేకం చేయించండి. ఇష్టంలేని విషయాలను, ఇష్టం లేని వ్యక్తులను వదిలివేయడానికి మంచి రోజు.
03 నూతన కార్యక్రమాలు ప్రారంభించవద్దు ప్రతివిషయంలోనూ సంయమనం పాటించండి.
04 రాయబార యత్నాలకు మధ్యవర్తిత్వానికి అనుకూలమైన రోజు.
05 దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి అధికారులను ఆశ్రయించడానికి అనుకూలమైనరోజు.
06 ఇష్టంలేని పనులు, వత్తిడి వల్ల చేయవలసిన పనులను నిరాకరించవలసిన రోజు.
07 విద్యాసంబంధమైన విషయాలకు, ఆర్థిక పరమైన అంశాలకు అనుకూలమైన రోజు.
08 ఇచ్చిన వాగ్దానం చెల్లించమని అడగడానికి అనుకూలమైన రోజు.
09 కోర్టు సంబంధమైన వ్యవహారాలను, కోర్టుబయట పరిష్కరించుకోవడానికి అనుకూలమైన రోజు.
10 ఇతరుల లోపాన్ని తెలియజేస్తూ జరిగిన అన్యాయాలను లిఖితపూర్వకంగా సంబంధించిన వ్యక్తులకు లేఖలు పంపించడానికి అనుకూలమైన రోజు.
11 ఆర్థికపరమైన విషయాలకు బ్యాంకు ఖాతాలు ప్రారంభించడానికి మంచిరోజు.
12 విదేశీ విద్యా విషయాలకు అందుకు సంబంధించిన ప్రయత్నాలకు అనువైన రోజు.
13 నూతన వ్యాపార వ్యవహారాల గురించి చర్చించడానికి అనుకూలమైన రోజు.
14 ధనాన్ని పెట్టుబడి పెట్టడానికి అవసరమైనటువంటి చర్చలకు మంచిరోజు.
15 స్థిరచరాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను చేజిక్కించుకోవడానికి అనుకూలమైన రోజు.
16 పగటిపూట ప్రయాణాలు మేలు. సొంతవారిని కార్యోన్ముకులను చేయుటకు మంచిది.
17 ప్రభుత్వ సంబంధమైన రాయితీలు మినహాయింపులు మొదలైనవి పొందటానికి అనుకూల ఉత్తర్వులు సాధించటానికి అనుకూలమైన రోజు.
18 చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న విషయాలను ఓ కొలిక్కి తీసుకురావడానికి అనువైన రోజు.
19 ఉన్నత విద్యకు సంబంధించిన నిర్ణయాలను చేయడానికి అనుకూలమైన రోజు.
20 ఉన్నతాధికారులకు అర్జీలు సమర్పించి ప్రయోజనం పొందడానికి అనువైన రోజు.
21 ప్రజాసంబంధాలు మెరుగుపరచుకోవడానికి, వృద్ధిచేసుకోవడానికి అనుకూలమైన రోజు.
22 కళాసాహిత్యరంగాలకు అనుకూలమైన రోజు.
23 రానిబాకీల గురించి ప్రయత్నాలు చేయడానికి అనుకూలమైన రోజు.
24 ప్రభుత్వపరమైన లీజులు లైసెన్సులు సాధించడానికి అనువైన రోజు.
25 మీ వర్గంలో బలమైన వ్యక్తులను ఉత్సాహపరచి, కీలకమైన బాధ్యతలు అప్పచెప్పటానికి అనుకూలమైన రోజు.
26 కాంట్రాక్ట్‌లకు సంబంధించిన విషయాలకు, అందుకు సంబంధించిన ప్రయత్నాలకు అనుకూలమైన రోజు.
27 దూరప్రాంత ప్రయాణ యత్నాలకు అనుకూలమైన రోజు. వ్యాపార సంబంధమైన విషయాలు చర్చించడానికి అనుకూలమైన రోజు.
28 ప్రత్యర్థుల వ్యూహానికి-ప్రతివ్యూహం రచించడానికి అనువైన రోజు.
29 ప్రకటనలకు, మీ మనస్సులోని భావాలు ఇతరులకు తెలియజేయడానికి అనువైన రోజు.
30 చెరుకురసంతో శివార్చన ఉత్తమం. వైద్యసంబంధమైన నిర్ణయాలకు అనువైన రోజు.

## జూలై- 2008

01 శివాలయంలో రుద్రాభిషేకం చేయించడం వలన మేలు జరుగుతుంది. వైరి వర్గం తప్పిదాలను మీకు అనుకూలంగా మార్చుకోవడానికి అనువైన రోజు.
02 వ్యాపారంలో చిన్నచిన్న మార్పులు చేయడానికి అనువైన రోజు.
03 చర్మవ్యాధులకు సంబంధించిన అనారోగ్యకరమైన స్థితిని పరిష్కరించుకోవడానికి అనువైన రోజు.
04 రథారోహణ చేసిన శ్రీ మహా విష్ణువును దర్శించడం వలన విశేషమైన ఫలితం లభించే రోజు. ఆత్మీయ వర్గానికి మంచి సూచన చేయడానికి అనుకూలమైన రోజు.
05 ఋణసంబంధమైన విషయాలు పరిష్కరించుకోవడానికి అనువైన రోజు.
06 ఏదో ఒక వర్గానికి మేలు చేయడం ద్వారా వారిని దరికి చేర్చుకోవడానికి అనుకూలమైన రోజు.
07 గోప్యమైన విషయాలను రహస్యంగా పరిష్కరించుకోవడానికి అనువైన రోజు. సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకం చేయించవలసిన రోజు.
08 మీకు రావలసిన ప్రయోజనాలను పోరాడి సాధించుకొనుటకు అనువైన రోజు.

09 శుభకార్యాలకు సంబంధించిన విషయాలు అందుకు సంబంధించిన చర్చలకు అనువైన రోజు. సూర్యాష్టకం పఠించవలసిన రోజు.

10 రహస్యంగా ఆత్మీయ వర్గానికి సహాయపడుటకు అనుకూలమైన రోజు.

11 న్యాయబద్ధమైన మీ వాదనలను సంబంధిత అధికారులకు తెలియజేయవలసిన రోజు.

12 గోప్యముగా అభ్యర్థనలను రాయబారములను చేయటానికి అనుకూలమైన రోజు.

13 శ్రీ వైష్ణవ దేవాలయాలను దర్శించవలసిన రోజు. అపోహలు, నిందారోపణలు తొలగించుటకు మంచి రోజు.

14 మొండిబాకీలు వసూలు చేసుకొనుటకు మంచి రోజు.

15 ఆంతరంగిక వర్గంలోని నయవంచకులను తొలగించుకొనడానికి అనుకూలమైన రోజు.

16 యధాశక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించవలసిన రోజు. స్థిరాస్తులు కొనుగోలు చేయడానికి అనుకూలమైన రోజు.

17 లీజులు లైసెన్సులు తిరిగి పొందడానికి చేసే ప్రయత్నాలకు అనుకూలమైన రోజు.

18 గురువులను సత్కరించవలసిన రోజు. పరిశోధనాత్మక ప్రయత్నాలకు అనుకూలమైన రోజు.

19 రాజకీయకార్యక్రమాలకు, ముఖ్యమైన రాజకీయనాయకులను కలవడానికి అనుకూలమైన రోజు.

20 రాజకీయ సమాలోచనలకు, ఆంతరంగిక చర్చలకు సానుకూలమైన రోజు.

21 ఆర్థికపరమైన విషయ వ్యవహారాలు పరిష్కరించుకోవడానికి అనుకూలమైన రోజు.

22 పలుకుబడి ఉపయోగించి పనులు సాధించుకోవడానికి అనుకూలమైన రోజు.

23 దూరప్రాంత విషయాలకు అందుకు సంబంధించిన విషయాలకు అనుకూలమైన రోజు.

24 మీకు ఇష్టమైన దైవ కార్యక్రమాలు చేయడానికి, సామాజిక సేవలు చేయడానికి అనుకూలమైన రోజు.

25 నూతన వ్యాపార విషయాలకు, వ్యాపారాలలో మార్పులు చేర్పులకు అనుకూలమైన రోజు.

26 న్యాయపరమైన విషయాలకు, న్యాయపరమైన పోరుకు అందుకు సంబంధించిన విషయాలకు అనుకూలమైన రోజు.

27 ఆంతరంగిక జనసమీకరణకు అనుకూలమైన రోజు.

28 నూతన బాధ్యతలు స్వీకరించడానికి, కొత్త విషయాలు ప్రవేశపెట్టడానికి అనుకూలమైన రోజు.

29 మొండికిబడ్డ విషయాలను, అందుకు సంబంధించిన బాధ్యతలను ఇతరులకు అప్పగించుటకు మంచి రోజు.

30 వ్యాపారపరమైన విషయాలకు, ముఖ్యమైన అధికారులను కలవడానికి అత్యత అనుకూలమైన రోజు.

31 రహస్య సమాచారం రాబట్టడానికి అనుకూలమైన రోజు.

## ఆగస్టు- 2008

01 గ్రహణ సంబంధమైన జాగ్రత్తలు పాటిస్తూ....మంత్రపునశ్చరణ చేయడానికి అనుకూలమైన రోజు.

02 దేవీ పూజలు ప్రారంభించడానికి శుభస్కరమైన రోజు. ప్రయాణాలు వాయిదా వేయవలసిన రోజు.

03 విద్యాసంబంధమైన విషయాలకు అనుకూలమైన రోజు.

04 శుభకార్యాలకు సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభించుటకు అనుకూలమైన రోజు.

05 దుర్వ్యసనాలకు స్వస్తి చెప్పి క్రమశిక్షణాయుతమైన చర్యలను అమలు చేయడానికి అనుకూలమైన రోజు.

06 ఇతరుల ప్రమేయం లేకుండా ముఖ్యమైన కార్యక్రమాలు ప్రారంభించడానికి అనుకూలమైన రోజు.

07 వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి అనుకూలమైనరోజు

08 వివాహ చర్చలకు, పెళ్ళి చూపులకు అనుకూలమైన రోజు.

09 ప్రజాసంబంధాలు పెంచుకొనడానికి అనుకూలమైన రోజు.

10 ఆంతరంగిక వర్గంలోని ముఖ్యులకు బాధ్యతలు అప్పగించడానికి అనుకూలమైన రోజు.

11 ఆర్థికపరమైన విషయాలకు,లావాదేవీలకు అనుకూలమైన రోజు.

12 సుదూరప్రాంతాల యందు ఉన్న సొంత వ్యక్తులను సహాయం అర్థించడానికి అనుకూలమైన రోజు.

13 విద్యాసంబంధమైన విషయాలలో నిర్ణయాలు చేయడానికి, సమీక్షకు అనుకూలమైన రోజు.

14 పోటీ పరీక్షలకు సంబంధించిన విషయాలకు అనుకూలమైన రోజు.

15 వరలక్ష్మీ వ్రత సాంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించవలసిన రోజు. శుభకార్యాలకు సంబంధించిన విషయాలలో తుదినిర్ణయాలు చేయడానికి అనుకూలమైన రోజు.

16 యధాశక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించవలసిన రోజు. గ్రహణ జాగ్రత్తలు పాటించవలసిన రోజు. ఆత్మీయులకు మీ మనస్సులో మాట చెప్పి వారిని ఒప్పించడానికి అనుకూలమైన రోజు.

17 ఋణ సంబంధమైన విషయాలకు అందుకు సంబంధించిన చర్చలకు అనుకూలమైన రోజు.

18 గృహనిర్మాణ సంబంధమైన విషయాలకు అనుకూలమైన రోజు.

19 పన్నులు వసూలు చేయు అధికాల నుండి ఇబ్బందులు రాకుండా అన్ని విధాలుగా జాగ్రత్తలు వహించవలసిన రోజు.

20 లెక్కలు పద్దులు పరిశీలించి వివిరాలు గ్రహించడానికి అనుకూలమైన రోజు.

21 వ్యాపారపరమైన విషయాలకు, కొనుగోలు అమ్మకాలకు, అనుకూలమైన రోజు.

22 స్త్రీల వల్ల కావలసిన పనులు సాధించుకొనడానికి అనుకూలమైన రోజు.

23 శుభకార్యాలకు సంబంధించి ఆత్మీయులతో నిర్ణయాలు చేయడానికి అనుకూలమైన రోజు.

24 శ్రీ కృష్ణ జన్మాష్టమి సాంప్రదాయ కార్యక్రమాలకు, భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణకు అనువైన రోజు. మొండికిబడ్డ క్లిష్టమైన కార్యక్రమాలు తిరిగి ప్రారంభించడానికి అనుకూలమైన రోజు.

25 జలసంబంధమైన విషయాలకు అనుకూలమైన రోజు.

26 సహోదర వర్గంతో విషయ వ్యవహారాలను పరిష్కరించుకోవడానికి అనుకూలమైన రోజు.

27 విడిపోయిన వ్యక్తులను కలవడానికి అందుకు చేసే పనులకు అనుకూలమైన రోజు.

28 నూతన వ్యాపార వ్యవహార చర్చలు జరపడానికి, ప్రారంభానికి మంచి రోజు.

29 విదేశీయాన విషయాలకు వెళ్ళే ప్రయత్నాలకు అనుకూలమైన రోజు.

30 శనికి తైలాభిషేకం చేయించడానికి అనుకూలమైన రోజు. ఇతరుల మాటలకు స్పందించవద్దు.

31 మీ మనస్సులోని భావాలను వెళ్ళడించడానికి, ప్రకటనలకు మంచిరోజు.

## సెప్టెంబరు- 2008

01 ఆర్థిక రాజకీయపరమైన లావాదేవీలకు అనుకూలమైన రోజు.

02 నిర్మాణ నాణ్యతను పరిశీలించుటకు అనుకూలమైన రోజు.

03 విఘ్నేశ్వరుని యధాశక్తి పూజించ వలసిన రోజు. సుదీర్ఘమైనటువంటి లేఖలను వ్రాయడానికి సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళుటకు అనుకూలమైన రోజు.

04 ఋషులను, మహనీయులను తలచుకొనవలసిన రజు. సన్నిహితుల మధ్య భేదాభిప్రాయాలు పోగొట్టడానికి, వారిని ఐక్యంగా ఉంచడానికి చేసే ప్రయత్నాలకు మంచి రోజు.

05 ఉపాధ్యాయులను సన్మానించుటకు విశేషమైన రోజు. న్యాయపరమైన విషయాలకు, న్యాయ శాస్త్ర అధ్యయనానికి అనుకూలమైన రోజు.

06 దూరప్రాంత ప్రయాణాల గురించి నిపుణులతో చర్చించటానికి అనుకూలమైన రోజు.

07 జల సంబంధమైన, భూమి సంబంధమైన వివాదాలు పరిష్కరించుకోవడానికి అనుకూలమైన రోజు.

08 గృహంలో ప్రశాంత వాతావరణం ఏర్పరచుకొనుటకు, ఏకాంతమైన ఆలోచనలకు మంచి రోజు.

09 అధికారుల పరంగా, ప్రభుత్వఅధికారుల పరంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించడానికి అనుకూలమైన రోజు.

10 కళాసాంస్కృతిక అంశాలకు అనుకూలమైన రోజు.

| చం కు | | | |

కరణం : హర్షణ యోగం : వనిజ

సూ.ఉ.6.39 సూ.అ.6.00

| | | | |
|---|---|---|---|
| | | | |
| శ | 25.01.09 | | కే |
| ర బు గు రా | ఆదివారం | | శు |
| చం కు | | | |

కరణం : శకుని యోగం : వజ్ర

| పగటి లగ్నాంతకాలములు | | | | | | | రాత్రి లగ్నాంతకాలములు | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తేది | మకరం | కుంభం | మీనం | మేష | వృష | మిధు | కర్కా | సింహ | కన్య | తుల | వృశ్చి | ధనస్సు |
| 17 | 8.23 | 10.02 | 11.39 | 1.24 | 3.25 | 5.37 | 7.48 | 9.54 | 11.59 | 2.08 | 4.21 | 6.28 |
| 18 | 8.19 | 9.58 | 11.35 | 1.20 | 3.21 | 5.33 | 7.44 | 9.50 | 11.55 | 2.04 | 4.17 | 6.24 |
| 19 | 8.15 | 9.54 | 11.31 | 1.16 | 3.17 | 5.29 | 7.41 | 9.46 | 11.51 | 2.00 | 4.13 | 6.20 |
| 20 | 8.11 | 9.50 | 11.27 | 1.12 | 3.13 | 5.25 | 7.37 | 9.43 | 11.47 | 1.56 | 4.10 | 6.16 |
| 21 | 8.07 | 9.46 | 11.23 | 1.08 | 3.09 | 5.21 | 7.33 | 9.39 | 11.43 | 1.52 | 4.06 | 6.12 |
| 22 | 8.03 | 9.42 | 11.19 | 1.04 | 3.05 | 5.17 | 7.29 | 9.35 | 11.39 | 1.48 | 4.02 | 6.08 |
| 23 | 7.59 | 9.38 | 11.15 | 1.00 | 3.01 | 5.13 | 7.25 | 9.31 | 11.35 | 1.44 | 3.58 | 6.04 |
| 24 | 7.55 | 9.34 | 11.11 | 12.56 | 2.57 | 5.09 | 7.21 | 9.27 | 11.31 | 1.41 | 3.54 | 6.00 |
| 25 | 7.51 | 9.30 | 11.07 | 12.52 | 2.53 | 5.05 | 7.17 | 9.23 | 11.27 | 1.37 | 3.50 | 5.56 |







సూ.ఉ.6.39 సూ.అ.6.01

| | | | |
|---|---|---|---|
| | | | |
| శ | 26.01.09 | | కే |
| చం ర బు గు రా | సోమవారం | | శు |
| కు | | | |

కరణం : నాగ యోగం : సిద్ధి

సూ.ఉ.6.39 సూ.అ.6.01

| | | | |
|---|---|---|---|
| | | | |
| శ | 27.01.09 | | కే |
| చం ర గు రా | మంగళవారం | | శు |
| బు కు | | | |

కరణం : బవ యోగం : వ్యతిపాత

సూ.ఉ.6.39 సూ.అ.6.02

| | | | |
|---|---|---|---|
| శ | | | |
| చం | 28.01.09 | | కే |
| ర కు రా గు | బుధవారం | | శు |
| బు | | | |

కరణం : కౌలవ యోగం : వరీయాన్

సూ.ఉ.6.39 సూ.అ.6.02

| | | | |
|---|---|---|---|
| శ | | | |
| చం | 29.01.09 | | కే |
| ర కు రా గు | గురువారం | | శు |
| బు | | | |

కరణం : గరజి యోగం : పరిఘ

సూ.ఉ.6.39 సూ.అ.6.03

| | | | |
|---|---|---|---|
| శ | | | |
| చం | 30.01.09 | | కే |
| ర కు రా గు | శుక్రవారం | | శు |
| బు | | | |

కరణం : భద్ర యోగం : శివ

సూ.ఉ.6.39 సూ.అ.6.03

| | | | |
|---|---|---|---|
| చం శ | | | |
| | 31.01.09 | | కే |
| ర కు రా గు | శనివారం | | శు |
| బు | | | |

కరణం : బాలవ యోగం : సిద్ధ

సూ.ఉ.6.38 సూ.అ.6.04

| | | | |
|---|---|---|---|
| చం శ | | | |
| | 01.02.09 | | కే |
| ర కు రా గు | ఆదివారం | | శు |
| బు | | | |

కరణం : తైతుల యోగం : సాధ్య

సూ.ఉ.6.38 సూ.అ.6.04

| | | | |
|---|---|---|---|
| శ | చం | | |
| | 02.02.09 | | కే |
| ర కు రా గు | సోమవారం | | శు |
| బు | | | |

కరణం : వనిజ యోగం : శుభ

సూ.ఉ.6.38 సూ.అ.6.05

| | | | |
|---|---|---|---|
| శ | చం | | |
| | 03.02.09 | | కే |
| ర కు రా గు | మంగళవారం | | శు |
| బు | | | |

కరణం : బవ యోగం : శుభ్ర

| పగటి లగ్నాంతకాలములు | | | | | | | రాత్రి లగ్నాంతకాలములు | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తేది | మకరం | కుంభం | మీనం | మేష | వృష | మిధు | కర్కా | సింహ | కన్య | తుల | వృశ్చి | ధనస్సు |
| 26 | 7.47 | 9.26 | 11.03 | 12.48 | 2.49 | 5.01 | 7.13 | 9.19 | 11.23 | 1.33 | 3.46 | 5.52 |
| 27 | 7.43 | 9.23 | 10.59 | 12.45 | 2.45 | 4.57 | 7.09 | 9.15 | 11.20 | 1.29 | 3.42 | 5.49 |
| 28 | 7.40 | 9.19 | 10.55 | 12.41 | 2.41 | 4.54 | 7.05 | 9.11 | 11.16 | 1.25 | 3.38 | 5.45 |
| 29 | 7.36 | 9.15 | 10.51 | 12.38 | 2.37 | 4.51 | 7.01 | 9.07 | 11.12 | 1.21 | 3.34 | 5.41 |
| 30 | 7.32 | 9.11 | 10.47 | 12.34 | 2.33 | 4.47 | 6.57 | 9.03 | 11.08 | 1.17 | 3.30 | 5.37 |
| 31 | 7.28 | 9.07 | 10.44 | 12.29 | 2.30 | 4.42 | 6.53 | 8.59 | 11.04 | 1.13 | 3.26 | 5.33 |
| 1 | 7.24 | 9.03 | 10.40 | 12.25 | 2.26 | 4.38 | 6.49 | 8.55 | 11.00 | 1.09 | 3.22 | 5.29 |
| 2 | 7.20 | 8.59 | 10.36 | 12.21 | 2.22 | 4.34 | 6.45 | 8.51 | 10.56 | 1.05 | 3.18 | 5.25 |
| 3 | 7.16 | 8.55 | 10.32 | 12.17 | 2.18 | 4.30 | 6.41 | 8.47 | 10.52 | 1.01 | 3.14 | 5.21 |

సూ.ఉ.6.38 సూ.అ.6.05

| | | | |
|---|---|---|---|
| శు | | చం | |
| | 04.02.09 | | కే |
| ర కు రా గు | బుధవారం | | శ |
| బు | | | |

కరణం : కౌలవ యోగం : బ్రహ్మ

సూ.ఉ.6.37 సూ.అ.6.06

| | | | |
|---|---|---|---|
| శు | | చం | |
| | 05.02.09 | | కే |
| ర కు రా గు | గురువారం | | శ |
| బు | | | |

కరణం : గరజి యోగం : మహేంద్ర

సూ.ఉ.6.37 సూ.అ.6.06

| | | | |
|---|---|---|---|
| శు | | | చం |
| | 06.02.09 | | కే |
| ర కు రా గు | శుక్రవారం | | శ |
| బు | | | |

కరణం : భద్ర యోగం : వైధృతి

సూ.ఉ.6.37 సూ.అ.6.07

| | | | |
|---|---|---|---|
| శు | | | చం |
| | 07.02.09 | | కే |
| ర కు రా గు | శనివారం | | శ |
| బు | | | |

కరణం : కౌలవ యోగం : ప్రీతి

సూ.ఉ.6.37 సూ.అ.6.07

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| | 08.02.09 | | చం కే |
| ర కు రా బు గు | ఆదివారం | | శ |
| | | | |

కరణం : గరజి యోగం : ఆయుష్మాత్

సూ.ఉ.6.36 సూ.అ.6.08

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| | 09.02.09 | | చం కే |
| ర కు రా బు గు | సోమవారం | | శ |
| | | | |

కరణం : భద్ర యోగం : సౌభాగ్య

సూ.ఉ.6.36 సూ.అ.6.08

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| | 10.02.09 | | కే |
| ర కు రా బు గు | మంగళవారం | | చం శ |
| | | | |

కరణం : బాలవ యోగం : శోభన

సూ.ఉ.6.35 సూ.అ.6.09

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| | 11.02.09 | | కే |
| ర కు రా బు గు | బుధవారం | | చం శ |
| | | | |

కరణం : గరజి యోగం : అతిగండ

సూ.ఉ.6.35 సూ.అ.6.09

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| | 12.02.09 | | కే |
| ర కు రా బు గు | గురువారం | | శ |
| | | | చం |

కరణం : వనిజ యోగం : సుకర్మ

**పగటి లగ్నాంతకాలములు / రాత్రి లగ్నాంతకాలములు**

| తేది | మకరం | కుంభం | మీనం | మేష | వృష | మిధు | కర్కా | సింహ | కన్య | తుల | వృశ్చి | ధనస్సు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 4 | 7.12 | 8.51 | 10.28 | 12.13 | 2.14 | 4.26 | 6.38 | 8.44 | 10.48 | 12.57 | 3.11 | 5.17 |
| 5 | 7.08 | 8.47 | 10.24 | 12.09 | 2.10 | 4.22 | 6.34 | 8.40 | 10.44 | 12.53 | 3.07 | 5.13 |
| 6 | 7.04 | 8.43 | 10.20 | 12.05 | 2.06 | 4.18 | 6.30 | 8.36 | 10.40 | 12.49 | 3.03 | 5.09 |
| 7 | 7.00 | 8.49 | 10.16 | 12.01 | 2.02 | 4.14 | 6.26 | 8.32 | 10.36 | 12.45 | 2.59 | 5.05 |
| 8 | 6.57 | 8.35 | 10.12 | 11.17 | 1.58 | 4.10 | 6.22 | 8.28 | 10.32 | 12.42 | 2.55 | 5.01 |
| 9 | 6.53 | 8.31 | 10.08 | 11.53 | 1.54 | 4.06 | 6.18 | 8.24 | 10.28 | 12.38 | 2.51 | 4.57 |
| 10 | 6.49 | 8.27 | 10.04 | 11.49 | 1.50 | 4.02 | 6.14 | 8.20 | 10.24 | 12.34 | 2.47 | 4.53 |
| 11 | 6.45 | 6.23 | 10.00 | 11.45 | 1.46 | 3.58 | 6.10 | 8.16 | 10.20 | 12.30 | 2.43 | 4.49 |
| 12 | 6.41 | 8.20 | 9.56 | 11.42 | 1.42 | 3.55 | 6.06 | 8.12 | 10.17 | 12.26 | 2.39 | 4.46 |







సూ.ఉ.6.35 సూ.అ.6.09

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| ర | 13.02.09 | | కే |
| కు రా బు గు | శుక్రవారం | | శ |
| | | | చం |

కరణం : బాలవ యోగం : ధృతి

సూ.ఉ.6.34 సూ.అ.6.10

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| ర | 14.02.09 | | కే |
| కు రా బు గు | శనివారం | | శ |
| | | | చం |

కరణం : కౌలవ యోగం : గండ

సూ.ఉ.6.34 సూ.అ.6.10

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| ర | 15.02.09 | | కే |
| కు రా బు గు | ఆదివారం | | శ |
| | | చం | |

కరణం : వనిజ యోగం : వృద్ధి

సూ.ఉ.6.33 సూ.అ.6.11

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| ర | 16.02.09 | | కే |
| కు రా బు గు | సోమవారం | | శ |
| | | చం | |

కరణం : బవ యోగం : ధృవ

సూ.ఉ.6.33 సూ.అ.6.11

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| ర | 17.02.09 | | కే |
| కు బు రా గు | మంగళవారం | | శ |
| | చం | | |

కరణం : కౌలవ యోగం : వ్యాఘాత

సూ.ఉ.6.32 సూ.అ.6.11

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| ర | 18.02.09 | | కే |
| కు బు రా గు | బుధవారం | | శ |
| | చం | | |

కరణం : గరజి యోగం : హర్షణ

సూ.ఉ.6.32 సూ.అ.6.12

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| ర | 19.02.09 | | కే |
| కు బు రా గు | గురువారం | | శ |
| | చం | | |

కరణం : వనిజ యోగం : హర్షణ

సూ.ఉ.6.31 సూ.అ.6.12

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| ర | 20.02.09 | | కే |
| కు బు రా గు | శుక్రవారం | | శ |
| చం | | | |

కరణం : బవ యోగం : వజ్ర

సూ.ఉ.6.31 సూ.అ.6.12

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| ర | 21.02.09 | | కే |
| కు బు రా గు | శనివారం | | శ |
| చం | | | |

కరణం : కౌలవ యోగం : సిద్ధ

**పగటి లగ్నాంతకాలములు / రాత్రి లగ్నాంతకాలములు**

| తేది | మకరం | కుంభం | మీనం | మేష | వృష | మిధు | కర్కా | సింహ | కన్య | తుల | వృశ్చి | ధనస్సు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 13 | 6.37 | 8.16 | 9.52 | 11.38 | 1.39 | 3.51 | 6.02 | 8.08 | 10.13 | 12.22 | 2.35 | 4.42 |
| 14 | 6.33 | 8.12 | 9.48 | 11.34 | 1.35 | 3.47 | 5.58 | 8.04 | 10.09 | 12.18 | 2.31 | 4.38 |
| తేది | కుంభం | మీనం | మేష | వృష | మిధు | కర్కా | సింహ | కన్య | తుల | వృశ్చి | ధనస్సు | మకరం |
| 15 | 8.08 | 9.45 | 11.30 | 1.31 | 3.43 | 5.54 | 8.00 | 10.05 | 12.14 | 2.27 | 4.34 | 6.25 |
| 16 | 8.04 | 9.41 | 11.26 | 1.27 | 3.39 | 5.50 | 7.56 | 10.02 | 12.10 | 2.23 | 4.30 | 6.21 |
| 17 | 8.00 | 9.37 | 11.22 | 1.23 | 3.35 | 5.46 | 7.52 | 9.58 | 12.06 | 2.19 | 4.26 | 6.17 |
| 18 | 7.56 | 9.33 | 11.18 | 1.19 | 3.31 | 5.43 | 7.48 | 9.53 | 12.02 | 2.16 | 4.22 | 6.13 |
| 19 | 7.52 | 9.29 | 11.14 | 1.15 | 3.27 | 5.39 | 7.45 | 9.49 | 11.58 | 2.12 | 4.18 | 6.09 |
| 20 | 7.48 | 9.25 | 11.10 | 1.11 | 3.23 | 5.35 | 7.41 | 9.45 | 11.54 | 2.08 | 4.14 | 6.05 |
| 21 | 7.44 | 9.21 | 11.06 | 1.07 | 3.19 | 5.31 | 7.37 | 9.41 | 11.50 | 2.04 | 4.10 | 6.01 |

వేదము వినడం వలన శుభాలు కలుగుతాయి.

| సూ.ఉ.6.30 సూ.అ.6.13 | సూ.ఉ.6.29 సూ.అ.6.13 | సూ.ఉ.6.29 సూ.అ.6.13 |
|---|---|---|
| 22.02.09 ఆదివారం | 23.02.09 సోమవారం | 24.02.09 మంగళవారం |
| కరణం : గరజి యోగం : వ్యతీపాత | కరణం : భద్ర యోగం : వరీయాన్ | కరణం : చతుష్పాత్ యోగం : పరిఘ |

| సూ.ఉ.6.28 సూ.అ.6.11 | సూ.ఉ.6.28 సూ.అ.6.14 | సూ.ఉ.6.27 సూ.అ.6.14 |
|---|---|---|
| 25.02.09 బుధవారం | 26.02.09 గురువారం | 27.02.09 శుక్రవారం |
| కరణం : నాగ యోగం : శివ | కరణం : బవ యోగం : సిద్ధ | కరణం : కౌలవ యోగం : సాధ్య |

| సూ.ఉ. సూ.అ. | సూ.ఉ.6.26 సూ.అ.6.15 | సూ.ఉ.6.25 సూ.అ.6.15 |
|---|---|---|
| 28.02.09 శనివారం | 01.03.09 ఆదివారం | 02.03.09 సోమవారం |
| కరణం : గరజి యోగం : శుభ్ర | కరణం : భద్ర యోగం : బ్రహ్మ | కరణం : కౌలవయోగం : మహేంద్ర |

| పగటి లగ్నాంతకాలములు | | | | | | | రాత్రి లగ్నాంతకాలములు | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తేది | కుంభం | మీనం | మేష | వృష | మిథు | కర్కా | సింహ | కన్య | తుల | వృశ్చి | ధనస్సు | మకరం |
| 22 | 7.40 | 9.17 | 11.02 | 1.03 | 3.15 | 5.27 | 7.33 | 9.37 | 11.47 | 2.00 | 4.06 | 5.58 |
| 23 | 7.36 | 9.13 | 10.58 | 12.59 | 3.11 | 5.23 | 7.29 | 9.33 | 11.43 | 1.56 | 4.02 | 5.54 |
| 24 | 7.32 | 9.09 | 10.54 | 12.55 | 3.07 | 5.19 | 7.25 | 9.29 | 11.39 | 1.52 | 3.58 | 5.50 |
| 25 | 7.28 | 9.05 | 10.50 | 12.51 | 3.03 | 5.15 | 7.21 | 9.25 | 11.35 | 1.48 | 3.54 | 5.46 |
| 26 | 7.25 | 9.01 | 10.47 | 12.47 | 3.00 | 5.11 | 7.17 | 9.22 | 11.31 | 1.44 | 3.51 | 5.42 |
| 27 | 7.21 | 8.57 | 10.43 | 12.44 | 2.56 | 5.07 | 7.13 | 9.18 | 11.27 | 1.40 | 3.47 | 5.38 |
| 28 | 7.17 | 8.53 | 10.39 | 12.40 | 2.52 | 5.03 | 7.09 | 9.14 | 11.23 | 1.36 | 3.43 | 5.34 |
| 1 | 7.13 | 8.49 | 10.35 | 12.36 | 2.48 | 4.59 | 7.05 | 9.10 | 11.19 | 1.32 | 3.39 | 5.30 |
| 2 | 7.09 | 8.46 | 10.31 | 12.32 | 2.44 | 4.55 | 7.01 | 9.06 | 11.15 | 1.28 | 3.35 | 5.26 |







| సూ.ఉ.6.25 సూ.అ.6.15 | సూ.ఉ.6.24 సూ.అ.6.15 | సూ.ఉ.6.23 సూ.అ.6.16 |
|---|---|---|
| 03.03.09 మంగళవారం | 04.03.09 బుధవారం | 05.03.09 గురువారం |
| కరణం : గరజి యోగం : వైధృతి | కరణం : భద్ర యోగం : విష్కంభ | కరణం : బాలవ యోగం : ప్రీతి |

| సూ.ఉ.6.22 సూ.అ.6.16 | సూ.ఉ.6.22 సూ.అ.6.16 | సూ.ఉ.6.21 సూ.అ.6.17 |
|---|---|---|
| 06.03.09 శుక్రవారం | 07.03.09 శనివారం | 08.03.09 ఆదివారం |
| కరణం : తైతుల యోగం:ఆయుష్మాన్ | కరణం : వనిజ యోగం : సౌభాగ్య | కరణం : బాలవ యోగం : శోభన |

| సూ.ఉ.6.20 సూ.అ.6.17 | సూ.ఉ.6.20 సూ.అ.6.17 | సూ.ఉ.6.19 సూ.అ.6.17 |
|---|---|---|
| 09.03.09 సోమవారం | 10.03.09 మంగళవారం | 11.03.09 బుధవారం |
| కరణం : తైతుల యోగం : సుకర్మ | కరణం : వనిజ యోగం : ధృతి | కరణం : బవ యోగం : శూల |

| పగటి లగ్నాంతకాలములు | | | | | | | రాత్రి లగ్నాంతకాలములు | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తేది | కుంభం | మీనం | మేష | వృష | మిథు | కర్కా | సింహ | కన్య | తుల | వృశ్చి | ధనస్సు | మకరం |
| 3 | 7.05 | 8.42 | 10.27 | 12.28 | 2.40 | 4.51 | 6.57 | 9.02 | 11.11 | 1.24 | 3.31 | 5.22 |
| 4 | 7.01 | 8.38 | 10.23 | 12.24 | 2.36 | 4.47 | 6.53 | 8.58 | 11.07 | 1.20 | 3.27 | 5.18 |
| 5 | 6.57 | 8.34 | 10.19 | 12.20 | 2.32 | 4.43 | 6.49 | 8.54 | 11.03 | 1.16 | 3.23 | 5.14 |
| 6 | 6.53 | 8.30 | 10.15 | 12.16 | 2.28 | 4.40 | 6.46 | 8.50 | 10.59 | 1.13 | 3.19 | 5.10 |
| 7 | 6.49 | 8.26 | 10.11 | 12.12 | 2.24 | 4.36 | 6.42 | 8.46 | 10.55 | 1.09 | 3.15 | 5.06 |
| 8 | 6.45 | 8.22 | 10.07 | 12.08 | 2.20 | 4.32 | 6.38 | 8.42 | 10.51 | 1.05 | 3.11 | 5.02 |
| 9 | 6.41 | 8.18 | 10.03 | 12.04 | 2.16 | 4.28 | 6.34 | 8.38 | 10.47 | 1.01 | 3.07 | 4.58 |
| 10 | 6.37 | 8.14 | 9.59 | 12.00 | 2.12 | 4.24 | 6.30 | 8.34 | 10.44 | 12.57 | 3.03 | 4.55 |
| 11 | 6.34 | 8.10 | 9.56 | 11.56 | 2.08 | 4.20 | 6.26 | 8.30 | 10.40 | 12.53 | 3.00 | 4.51 |

సూ.ఉ.6.18 సూ.అ.6.17

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| ర కు బు | 12.03.09 | | కే |
| గు రా | గురువారం | | శ |
| | | | చం |

కరణం : కౌలవ యోగం : గండ

సూ.ఉ.6.17 సూ.అ.6.17

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| ర కు బు | 13.03.09 | | కే |
| గు రా | శుక్రవారం | | శ |
| | | | చం |

కరణం : వనిజ యోగం : వృద్ధి

సూ.ఉ.6.17 సూ.అ.6.17

| | | | |
|---|---|---|---|
| శు | | | |
| ర కు బు | 14.03.09 | | కే |
| గు రా | శనివారం | | శ |
| | | చం | |

కరణం : బవ యోగం : ధృవ

సూ.ఉ.6.16 సూ.అ.6.18

| | | | |
|---|---|---|---|
| శు ర | | | |
| బు కు | 15.03.09 | | కే |
| గు రా | ఆదివారం | | శ |
| | | చం | |

కరణం : కౌలవయోగం : వ్యాఘాత

సూ.ఉ.6.15 సూ.అ.6.18

| | | | |
|---|---|---|---|
| ర శు | | | |
| బు కు | 16.03.09 | | కే |
| గు రా | సోమవారం | | శ |
| | చం | | |

కరణం : తైతుల యోగం : హర్షణ

సూ.ఉ.6.14 సూ.అ.6.18

| | | | |
|---|---|---|---|
| ర శు | | | |
| బు కు | 17.03.09 | | కే |
| గు రా | మంగళవారం | | శ |
| | చం | | |

కరణం : వనిజ యోగం : వజ్ర

సూ.ఉ.6.13 సూ.అ.6.18

| | | | |
|---|---|---|---|
| ర శు | | | |
| బు కు | 18.03.09 | | కే |
| గు రా | బుధవారం | | శ |
| | చం | | |

కరణం : బవ యోగం : సిద్ధి

సూ.ఉ.6.13 సూ.అ.6.18

| | | | |
|---|---|---|---|
| ర శు | | | |
| బు కు | 19.03.09 | | కే |
| గు రా | గురువారం | | శ |
| చం | | | |

కరణం : కౌలవ యోగం : వ్యతిపాత

సూ.ఉ.6.12 సూ.అ.6.18

| | | | |
|---|---|---|---|
| ర శు | | | |
| బు కు | 20.03.09 | | కే |
| గు రా | శుక్రవారం | | శ |
| చం | | | |

కరణం : గరజి యోగం : వరీయాన్

### పగటి లగ్నాంతకాలములు / రాత్రి లగ్నాంతకాలములు

| తేది | కుంభం | మీనం | మేష | వృష | మిథు | కర్కా | సింహ | కన్య | తుల | వృశ్చి | ధనస్సు | మకరం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 12 | 6.30 | 8.06 | 9.52 | 11.52 | 2.04 | 4.16 | 6.22 | 8.26 | 10.36 | 12.49 | 2.56 | 4.47 |
| 13 | 6.26 | 8.02 | 9.48 | 11.48 | 2.00 | 4.12 | 6.18 | 8.22 | 10.32 | 12.45 | 2.52 | 4.43 |
| 14 | 6.22 | 7.58 | 9.44 | 11.45 | 1.57 | 4.08 | 6.14 | 8.19 | 10.28 | 12.41 | 2.48 | 4.39 |
| 15 | 6.18 | 7.54 | 9.40 | 11.41 | 1.53 | 4.04 | 6.10 | 8.15 | 10.24 | 12.37 | 2.44 | 4.35 |
| తేది | మీనం | మేష | వృష | మిథు | కర్కా | సింహ | కన్య | తుల | వృశ్చి | ధనస్సు | మకరం | కుంభం |
| 16 | 7.51 | 9.36 | 11.37 | 1.49 | 4.00 | 6.06 | 8.11 | 10.20 | 12.33 | 2.40 | 4.31 | 6.10 |
| 17 | 7.47 | 9.32 | 11.33 | 1.45 | 3.56 | 6.02 | 8.07 | 10.16 | 12.29 | 2.36 | 4.27 | 6.06 |
| 18 | 7.43 | 9.28 | 11.29 | 1.41 | 3.52 | 5.58 | 8.03 | 10.12 | 12.25 | 2.32 | 4.23 | 6.02 |
| 19 | 7.39 | 9.24 | 11.25 | 1.37 | 3.49 | 5.54 | 7.59 | 10.08 | 12.22 | 2.28 | 4.19 | 5.58 |
| 20 | 7.35 | 9.20 | 11.21 | 1.33 | 3.45 | 5.51 | 7.55 | 10.04 | 12.18 | 2.24 | 4.15 | 5.54 |







సూ.ఉ.6.11 సూ.అ.6.19

| | | | |
|---|---|---|---|
| ర శు | | | |
| బు కు | 21.03.09 | | కే |
| చం రా గు | శనివారం | | శ |
| | | | |

కరణం : భద్ర యోగం : పరిఘ

సూ.ఉ.6.10 సూ.అ.6.19

| | | | |
|---|---|---|---|
| ర శు | | | |
| బు కు | 22.03.09 | | కే |
| చం గు రా | ఆదివారం | | శ |
| | | | |

కరణం : బాలవ యోగం : శివ

సూ.ఉ.6.10 సూ.అ.6.19

| | | | |
|---|---|---|---|
| ర బు శు | | | |
| కు | 23.03.09 | | కే |
| చం గు రా | సోమవారం | | శ |
| | | | |

కరణం : కౌలవ యోగం : సిద్ధి

సూ.ఉ.6.09 సూ.అ.6.19

| | | | |
|---|---|---|---|
| ర బు శు | | | |
| చం కు | 24.03.09 | | కే |
| గు రా | మంగళవారం | | శ |
| | | | |

కరణం : గరజి యోగం : సాధ్య

సూ.ఉ.6.08 సూ.అ.6.19

| | | | |
|---|---|---|---|
| ర బు శు | | | |
| చం కు | 25.03.09 | | కే |
| గు రా | బుధవారం | | శ |
| | | | |

కరణం : భద్ర యోగం : శుభ

సూ.ఉ.6.07 సూ.అ.6.19

| | | | |
|---|---|---|---|
| చం ర బు శు | | | |
| కు రా | 26.03.09 | | కే |
| గు రా | గురువారం | | శ |
| | | | |

కరణం : చతుష్పాత్ యోగం : శుబ్ర

సూ.ఉ.6.06 సూ.అ.6.19

| | | | |
|---|---|---|---|
| చం ర బు శు | | | |
| కు | 27.03.09 | | కే |
| గు రా | శుక్రవారం | | శ |
| | | | |

కరణం : కింతుఘ్నం యోగం : బ్ర

పవిత్రమైన అష్టమూలికా తైలం, నాగసింధూరం, సరస్వతీ తిలకం, అష్టమూలికా గుగ్గిలం, సిద్ధ గంధం స్వాతి హెర్బల్స్ శ్రీశైలంవారు నా పర్యవేక్షణలో నా ఫార్ములాను అనుసరించి చేయుచున్నారు. వీటిని కొందరు రకరకాల పేర్లతో తయారు చేసి విక్రయించుచున్నారు. అట్టివాటికి నాకు సంబంధంలేదని అది నేను సూచించినవి కావని తెలియజేస్తున్నాను. స్వాతి హెర్బల్స్ శ్రీశైలం లేబుల్‌ను పరిశీలించండి. మీ సందేహాలకు స్వాతి హెర్బల్ డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదిచండి.

**పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి**

040-24758435, 98492 38958, 94409 27795

### పగటి లగ్నాంతకాలములు / రాత్రి లగ్నాంతకాలములు

| తేది | మీనం | మేష | వృష | మిథు | కర్కా | సింహ | కన్య | తుల | వృశ్చి | ధనస్సు | మకరం | కుంభం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 21 | 7.31 | 9.16 | 11.17 | 1.29 | 3.41 | 5.47 | 7.51 | 10.00 | 12.18 | 2.20 | 4.11 | 5.50 |
| 22 | 7.27 | 9.12 | 11.13 | 1.25 | 3.37 | 5.43 | 7.47 | 9.56 | 12.14 | 2.16 | 4.07 | 5.46 |
| 23 | 7.23 | 9.08 | 11.09 | 1.21 | 3.33 | 5.39 | 7.43 | 9.52 | 12.10 | 2.12 | 4.03 | 5.42 |
| 24 | 7.19 | 9.04 | 11.05 | 1.17 | 3.29 | 5.35 | 7.39 | 9.49 | 12.02 | 2.08 | 4.00 | 5.39 |
| 25 | 7.15 | 9.00 | 11.01 | 1.13 | 3.25 | 5.31 | 7.35 | 9.45 | 11.58 | 2.04 | 3.56 | 5.35 |
| 26 | 7.11 | 8.56 | 10.57 | 1.09 | 3.21 | 5.27 | 7.31 | 9.41 | 11.54 | 2.00 | 3.52 | 5.31 |
| 27 | 7.07 | 8.52 | 10.52 | 1.05 | 3.17 | 5.23 | 7.27 | 9.37 | 11.50 | 1.56 | 3.48 | 5.27 |

నిరంతరము దైవనామము చేయగలగిన వాడు ధన్యుడు.



# మేషరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం-14 | వ్యయం-2 | గౌరవం-4 | అగౌరవం-5 |

**అశ్వని 1,2,3,4 పాదములు, భరణి 1,2,3,4 పాదములు, కృత్తిక 1వ పాదముల యందు జన్మించిన వారు "చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, ఆ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మేషరాశికి చెందినవారు.**

## 2008-2009 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరం ఎక్కువగా అనుకూల ఫలితాలు సూచిస్తున్నాయి. పంచమ స్థానంలో ఉన్న శని, నవమ, దశమ స్థానాలలో సంచరించు గురువు, రాహుకేతువుల సంచారం ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. వృత్తి ఉద్యోగాల పరంగా నూతన అవకాశాలు కలిసి వస్తాయి. దూరప్రాంత ప్రయాణాలు విదేశీయానం ముఖ్యమైన కొనుగోళ్ళ అమ్మకాలు, కలిసి వచ్చే పరిస్థితి సంభవం. సంతాన విషయంలో కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కొంతమంది స్నేహితులను, బంధువులను,దూరంగా ఉంచుతారు. కొంతమంది వ్యక్తులతో కలవడం ఇష్టంలేక కొన్ని ప్రయోజనాలను కూడా వదులుకుంటారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. అయితే మీరు ఆశించిన స్థానం రావడానికి కొంత సమయం పడుతుంది. మీ ద్వారా సహాయం పొంది ఉన్నత స్థానాలలో ఉన్నవారు కీలక సమయంలో నిరాశకు గురి చేస్తారు. చేతిలో ఉన్న సహాయం కూడా చేయరు. కోర్టు వ్యవహారాలు, వివాదంలో ఉన్న భూమి సంబంధమైన వ్యవహారాలు మే తదుపరి మీకు అనుకూలంగా మలుపు తిరుగుతాయి. కోర్టు తీర్పుపై అప్పీలు కోరడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది. కారణంలేని తగాదాలు కొంతకాలం చికాకు కలిగిస్తాయి. అవసరమైన సమయంలో విదేశాలలో ఉన్న మీ వారి ద్వారా సహాయసహకారాలు అందుతాయి. వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తగా ఉండటం చెప్పదగిన సూచన. రవి చంద్రులకు గ్రహణాలు, గురుశుక్రులకు మౌఢ్యమి సంప్రాప్తించినప్పుడు ప్రతికూల ఫలితాలు సంప్రాప్తిస్తాయి. కనుక ఆయా సమయాలలో తగిన శాంతి క్రతువులు, జాగ్రత్తలు పాటించడం చెప్పదగిన సూచన. మహోన్నతమైన ఆశయాలు కలిగిన వ్యక్తులతో కలిసి పనిచేస్తారు. సమాజంలో ఉన్నత స్థానాలలో ఉన్నవారికి మీరు ఆంతరంగికులు అవుతారు. సమాజంలో పరపతి పెంచుకోవాలనుకునే మీ యొక్క ప్రయత్నాలు ఫలిస్తాయి. లీజులు, కాంట్రాక్టులు, సబ్‌కాంట్రాక్టులు, ఆక్షన్ వంటివి కలిసివస్తాయి. పలుకుబడి ఉపయోగించి మీ వైరివర్గానికి రావలసిన ప్రయోజనాలను మీరే దక్కించుకుంటారు. సాధారణమై నటువంటి శ్రమతో అసాధారణమైనటువంటి కార్యక్రమాలను విజయవంతం చేయగలుగుతారు. ఆత్మీయుల మధ్య, భార్యాభర్తల మధ్య వివాదాలు, విభేదాలు రాకుండా జాగ్రత్త వహించాలి. మీ ఓర్పునకు సహనానికి చాలా పరీక్షలు ఎదురవుతాయి. వాటిని తట్టుకొని నిలబడాలి. మీ మనోభావాలు ఇతరులకు అర్థం కాకుండా ప్రవర్తిస్తారు. వ్యక్తిగతమై నటువంటి సంస్థాగతమైనటువంటి రహస్యాలను అతికష్టం మీద పదిలపరచుకోగలుగుతారు. వాహన సంబంధమైన విషయాలలో జాగ్రత్తగా ఉండండి. నష్టపోయే అవకాశం ఉంది. మధ్యే మార్గంగా ఎవరికి ఇబ్బంది లేకుండా మీ ప్రవర్తన ఉన్నప్పటికీ, మీరు ఏదో ఒక వర్గానికి చెందిన వారిగా మీపై ముద్ర పడుతుంది. ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. చేస్తున్న వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి కనబడుతుంది. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎక్కువ ధనాన్ని పెట్టుబడిపెడతారు. స్థిరాస్థి వృద్ధి చేస్తారు. చేస్తున్న కృషికి దైవానుగ్రహం లభిస్తుంది. దూరప్రాంత ప్రయాణాలు విదేశీయానం సంభవం. ఆత్మీయుల మధ్య విభేదాలు పరిష్కరించరించవలసిన సంక్లిష్టమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఈపరిణామం మీకు ఇబ్బందిగా తయారు అవుతుంది. ఒక ప్రతిష్మాత్మకమైన పదవికి మీ పేరు సిఫార్సు చేయబడుతుంది. అంతర్గతమైన రాజకీయాలు, నిష్కారణమైన విరోధాలు, అసూయ కొన్ని ఇబ్బందులకు కారణం అవుతుంది. కళాసాహిత్య రంగాలకు సంబంధించి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. 2008 మే తదుపరి కుటుంబంలో అంతర్గత విభేదాలు అశాంతికి గురి చేస్తాయి. శుభకార్యాలకు సంబంధించి శారీరకంగా, మానసికంగా ఎక్కువగా కృషి చేస్తారు. వ్యవహారాలు ఎన్ని మలుపులు తిరిగినా చివరికి మీరనుకున్నదే అవుతుంది.కొన్ని శుభకార్యాలు పూర్తి చేస్తారు. బరువు బాధ్యతలని తీర్చుకో గలుగుతారు. వ్యవసాయసంబంధమైన, జలసంబంధమైన విషయాలు అనుకూలిస్తాయి. ఎంత జాగ్రత్త వహించినా సహచరవర్గము, అనుచరవర్గము, సహోదర వర్గము వలన కొన్ని చికాకులు, ఇబ్బందులు తప్పవు. ఎవరిని నమ్మాలో ఎవరితో కలిసి కార్యక్రమాలు ప్రారంభించాలో నిర్ణయించుకోవడమే అత్యంత కష్టతరవుతుంది. స్వల్పకాల పరిచితులను నమ్మి అపరిమితమైన అనుకూల ఫలితాలు సాధిస్తారు. చెవి, ముక్కు, గొంతు సంబంధమైన ఇబ్బందులు మోకాళ్ళ నొప్పులు వంటి చిన్నచిన్న చికాకు కలిగించే అనారోగ్యాలు సంభవం. కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేయబోయే ముందు నిపుణుల సలహాలు తీసుకోవడం మంచిది. వివాహప్రయత్నాలు, ప్రేమ వివాహాలు అనుకూలిస్తాయి. కాకతాళీయంగా మీరు పరిచయం చేసిన వ్యక్తులు మీ పలుకుబడిని పేరును అడ్డం పెట్టుకొని అడ్డదారిలో ధనసంపాదన చేస్తారు. ఈ విషయం మీ దృష్టికి ఆలస్యంగా వస్తుంది. మీరు మీ నిజాయితీని నిరూపించుకోవలసి వస్తుంది. మీరు చెల్లించవలసిన ఒక బిల్లు గురించి న్యాయస్థానాన్ని ఆశ్రయించవలసి వస్తుంది. అదనపు ఆదాయ మార్గాలు లభించే ప్రయత్నాలు అణుకూలిస్తాయి. మీకు దక్కిన అధికార పత్రముల ద్వారా పరోక్షంగా లాభపడతారు. డాక్యుమెంట్సు, అప్లికేషన్స్, ఇంటర్వ్యూకార్డులు, పాస్‌పోర్టులు మొదలయిన విషయాలను అతిజాగ్రత్తగా పరిశీలించాలి. కాగితాలు డాక్యుమెంట్స్ పరిశీలించకుండా సంతకంచేయవద్దు. నవమస్థానంలో ఉన్న గురు గ్రహకారణం చేత విలువైన వస్తువుల భద్రతపట్ల జాగ్రత్త వహించాలి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటం మంచిది. మొండికేసిన స్థిరాస్తి రిజిస్ట్రేషన్ కాకుండానే మీ అనుభవంలోనికి, స్వాధీనంలోకి వస్తుంది. స్త్రీలకు

సంబంధించిన వివాదాలలోనికి మీ పేరు లాగబడుతుంది. మీకు లభించవలసిన ప్రయోజనాలకు, గౌరవానికి ఓ స్త్రీ వల్ల ఆటంకాలు ఏర్పడతాయి. ప్రతిష్ఠకు పోకుండా సమస్యను చర్చలతో పరిష్కరించుకుంటారు. నిందల బరువులను దింపుకుంటారు. విద్యా రంగంలో ఉన్నవారికి మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. శత్రువర్గం ప్రమేయం వల్ల ప్రభుత్వ సంబంధమైన ఇబ్బందులు వస్తాయి. శత్రువర్గానికి విమర్శకులకు కాలమే సమాధానం చెబుతుందని మౌనం వహిస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో అప్పుచేస్తారు. అప్పు చేసింది తక్కువైనా ఎక్కువగా మనోభీతి చెందుతారు. జ్యేష్ఠ సంతానం వల్ల కొంత ఆందోళన కలుగుతుంది. వాళ్ళ పద్ధతులలో ప్రవర్తనలో మార్పు కోసం మీరు శ్రమించ వలసి వస్తుంది. మీరు కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేని వ్యక్తుల పట్ల కోపం పెంచుకుంటారు. సంవత్సర ద్వితీయార్థంలో ఉద్యోగంలో స్థాన చలనం, వృత్తి మార్పులు మాసిక అశాంతికి గురి చేస్తాయి. బాల్య స్నేహితులు చిరకాల పరిచితుల సలహాలను అమలు చేసే ముందు నిపుణుల సూచనలు తీసుకోండి. డాక్యుమెంట్లు, లిఖితపూర్వక వ్యవహారముల యందు జాగ్రత్త వహించాలి. కొనుగోలులో మోసపోయే అవకాశం ఉంది. తస్మాత్ జాగ్రత్త. అసమర్థులకు అధికార దుర్వినియోగము చేసే వారికి మీ నుండి తగిన దండన లభించకపోవడం చేత పరోక్షముగా మీరే వారిని సమర్థించారన్న అపోహలు రావచ్చు. వ్యక్తిగత విషయాలు కుటుంబ విషయాలతో ముడిపడిన వ్యవహారాలలో తొందరపడుట సరియైన చర్యకాదని మనస్సులో సరిపెట్టుకుంటారు. ఉద్యోగపరంగా స్థానచలనానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. మీకు వ్యతిరేకంగా ఇతరులు చేసే దుష్ప్రయత్నాలు మీకు అనుకూలంగా మారతాయి.లౌక్యం లేపించడం వలన, స్వతంత్ర భావాల వలన కొన్ని సమస్యలను ఒంటరిగా ఎదుర్కొనవలసి వస్తుంది. మీ మనస్సులోని ఆలోచనా వ్యూహం ఇతరులకు తెలియనివ్వరు. కార్యాచరణకు ముందుగా వ్యూహమును ప్రకటించే విషయము, సమయమును ఆత్మీయులతోటి రహస్యంగా చర్చిస్తారు. మీ ప్రత్యర్థివర్గములోనికి మీ అనుచరులను చేర్చుటలో విజయం సాధిస్తారు. " సింహగర్జనకు సాధు జంతువులు పరుగిడినట్లు, మిమ్ములను చూసి మీ శత్రువర్గం పరుగుబెట్టాలనేటువంటి ఆలోచనలు మనస్సులో మెరుపువలె మెరుస్తాయి. ఆంతరంగిక భయాన్ని కప్పిపుచ్చి ప్రతివిషయం లోనూ విజయం నాదేననే ధీమాతో వ్యవహరించడం వంటి అంశాలు, మితిమీరిన ఆత్మవిశ్వాసం తో గాడితప్పు తున్నామేమో! అన్న ఆలోచన ఒకానొక సందర్భంలో మనస్సులో మెదులుతుంది. అయితే ఆత్మీయవర్గం చేసే హెచ్చరికలను అందిపుచ్చుకొని లాభపడతారు". మత ప్రభోదకులు మీకు సన్నిహితులుగా మారతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ముఖ్యపాత్ర పోషిస్తారు. మీ మాట మంచితనం వల్ల చాలా మందికి మీరు దగ్గరవుతారు. వృద్ధి చెందుతున్న మీ స్థాయిని చూసి కొంతమంది అసూయపడతారు. ఉన్నత స్థానాలలో ఉన్న వారు మీ విషయంలో చిన్న పిల్లలాగా ప్రవర్తించి మీ ప్రయోజనాలను సందిగ్ధంలో పెడతారు. మీ పరోక్షంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోబడతాయి. అయితే వాటికి సంబంధించి బాధ్యత మాత్రం మీదే అవుతుంది. సన్నిహిత వర్గం అభివృద్ధి సంతోషం కలిగిస్తుంది. అవసర సమయంలో మిమ్మల్ని ఆదుకుంటారు. ఈ రాశివారు నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించుట, నాగసింధూరం ధరించుట, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయుట మంచిది. గురుమౌఢ్యమి, శుక్రమౌఢ్యమి, రవి,చంద్ర గ్రహణములు ఏర్పడినప్పుడు జాగ్రత్తలు పాటించండి. ఈ రాశి విద్యార్థినీ,విద్యార్థులు మేధాదక్షిణామూర్తి రూపు ధరించుట, సరస్వతీ తిలకం ధరించుట మంచిది.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం ఎక్కువగా అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. సాంకేతిక విద్య సాంస్కృతిక రంగాలలో విశేషంగా రాణిస్తారు. సమాజంలో పేరు ప్రఖ్యాతులు సూచిస్తున్నాయి. ఆర్థికంగా పురోగతి బాగుంటుంది. ఆత్మీయులతో విభేదాలు రావచ్చు మీరు కోరుకున్న ఉద్యోగం లభిస్తుంది. రక్తసంబంధీకులకు మీతోడబుట్టిన వారికి సహాయసహకారాలు అందిస్తారు. శారీరకంగా, మానసికంగా కష్టం అధికమవుతుంది. ఖర్చుపెట్టిన సొమ్ముకు సరియైన ఫలితాలు రాక కొద్దికాలం ఆందోళన పడతారు. గురు సమానులు, ఆధ్యాత్మిక రంగంలో పెద్దల ఆశీస్సులు అందుకుంటారు. తప్పనిసరి పరిస్థితులలో కొన్ని వాగ్దానాలు చేస్తారు. రాజకీయపరమైనటువంటి పురోగతిని కోరుకుంటారు. స్వయం ఉనికిని కాపాడుకొనుటకు, వ్యూహరచన చేస్తారు. రహస్య చర్చలు చేస్తారు. ఉన్నతాధికారులు మీ పట్ల మంచి అభిప్రాయం కలిగి ఉంటారు. ముఖ్యమైన, శుభప్రదమైన లేఖలను వ్రాయడానికి, లేఖ వ్రాయించడానికి నిపుణులు లేక ఆత్మీయుల సలహాలు తీసుకోండి. ఇతరుల మాటలకు మోసపోయే అవకాశం ఉంది. కొన్నాళ్ళు ఆదాయం, ఖర్చు సరిసమానంగా ఉంటాయి. శుభకార్యాల విషయంలో మనోభీష్టం నెరవేరుతుంది. కుటుంబ సభ్యులు సంతానం ఇతరులకు సంబంధించిన సున్నితమైన సమస్యలపైన మీరు దృష్టి సారించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. స్వతంత్రించి కఠినమైన నిర్ణయాలు చేస్తారు. ప్రతిష్ఠకు విద్యకు ప్రాధాన్యత నిస్తారు. దయాదాక్షిణ్యాలు లేని వ్యక్తిగా మీ మీద ముద్రపడవచ్చు. ఇతరుల కోసం కొన్ని త్యాగాలు చేస్తారు. ప్రేమ పెళ్ళి వ్యవహారాల గురించి పునఃపరిశీలన చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ఉన్నత విద్యను అభ్యసించే యోగం కలుగుతుంది. వీసా లభిస్తుంది. కుటుంబ పురోభివృద్ధికి విశేషంగా కృషి చేస్తారు. వ్యాపార సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. మీ పరోక్షంలో మీ పేరు మీద నిర్వహించే వ్యాపార వ్యవహారాలు కూడా బాగుంటాయి. కొన్ని ముఖ్యమైన విషయాలలో జీవిత భాగస్వామి మాట కాదని ఇతరుల మాటకు విలువనిస్తారు. నరదృష్టి వల్ల ఎక్కువగా ఇబ్బంది పడతారు. కీళ్ళకు సంబంధించిన ఆరోగ్యపరమైన ఇబ్బందులు రావచ్చు. చట్టనిబద్ధత లేని కొన్ని స్కీముల వలన నష్టపోతారు. మహిమాన్వితమైనవని భావించి కొన్ని వస్తువులు కొని మోసపోతారు. వినోద కార్యక్రమలాకు ఎక్కువ ప్రాధానతనిస్తారు. ఇది ఎక్కువ విమర్శలకు దారి తీస్తుంది. మానవాతీత శక్తులు పనిచేస్తాయనే భావన మనస్సులో కలుగుతుంది. అందులో ఎంతమాత్రం నిజం లేదని గ్రహించి నిబ్బరంగా ఉండండి. ప్రతిపనిలోనూ నిపుణుల సలహాలు తీసుకుంటారు. విమర్శలకు తావులేని వాతావరణాన్ని సృష్టించుకొంటారు. పునః వివాహాలు చేసుకునే వారికి అనుకూల కాలం. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. ఈరాశి స్త్రీలు నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించుట, ఆరావళి కుంకుమతో మహాలక్ష్మిదేవిని అర్చించుట మంచిది.



# వృషభరాశి ఫలితములు

| ఆదాయం-8 | వ్యయం-11 | గౌరవం-7 | అగౌరవం-5 |
|---|---|---|---|

**కృత్తిక 2,3,4 పాదములు, రోహిణి 4 పాదములు, మృగశిర 1,2 పాదములందు పుట్టినవారు మరియు "ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వు, వె, వో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృషభరాశికి చెందినవారు.**

## 2008-2009 సంవత్సర ఫలితములు

ఈ రాశివారికి ఈ సంవత్సరం అనుకూల ఫలితాలు ఎక్కువగా సూచిస్తున్నాయి. చతుర్థ స్థానంలో ఉన్న శని,అష్టమ,నవమ స్థానాల్లో సంచరించు గురువు, రాహు,కేతువుల సంచారము ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. వృత్తి ,ఉద్యోగాలపరంగా అభివృద్ధి పురోగతిని గోచరిస్తున్నాయి. దీర్ఘకాలిక వివాదాస్పద వ్యవహారాలను అతి కష్టం మీద పరిష్కరించుకోగలుగుతారు. కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన విషయాలలో మధ్యవర్తుల వల్ల మోసపోయే ప్రమాదం ఉంది. జాగ్రత్త వహించండి. వివాహాది, శుభకార్యాలకు సంబంధించిన విషయాలు ఓ కొలిక్కి వస్తాయి. దూరప్రాంత ప్రయాణాలు,విదేశీయాన యత్నాలు ఫలిస్తాయి. దూరప్రాంతాల్లోని అత్మీయుల నుంచి తగిన సహాయ సహకారాలు లభిస్తాయి. అనుకూలమైన రాహు,గ్రహ ప్రభావం వల్ల స్పెక్యులేషన్ లాభిస్తుంది. మీ అంచనాలు నిజమవుతాయి. నిత్యం రాహుగ్రహ కవచం పఠించండి. మంచి జరుగుతుంది. సంతాన పురోగతి బాగుంటుంది. అయితే ప్రారంభంలో సంతానం వల్ల కొన్ని చిక్కు సమస్యలను ఎదుర్కొంటారు. క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇచ్చి సంతానాన్ని సరియైన దారిలో పెడతారు. ఆత్మీయులతో విభేదాలు వచ్చే అవకాశం ఉంది. సన్నిహితులతో తగాదాలు సూచిస్తున్నాయి. వీటిని పరిష్కరించడానికి మీరు చేసే ప్రయత్నాలు నిదానంగా ఫలిస్తాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. అయితే అందుకు సంబంధించిన ఫలితాలు రావడానికి కాలయాపన జరుగుతుంది. ప్రేమ వివాహం, పునర్వివాహం వంటి విషయాలలో మీ అభిప్రాయం స్పష్టంగా తెలియజేయాల్సి వస్తుంది. ప్రభుత్వ సంబంధమైన లీజులు, కాంట్రాక్టులు, అనుకూలిస్తాయి. విద్య సంబంధమైన విషయాలు పురోగమనంలో ఉంటాయి. మీరు పనిచేస్తున్న ప్రదేశంలో,కార్యాలయంలో మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. ప్రముఖుల ప్రశంసలు, అధికారుల ప్రశంసలు అందుకుంటారు. మీ చుట్టు ప్రక్కల ఉన్న వాతావరణం అంతా మీకు అనుకూలంగాను,స్నేహపూరితంగాను వున్నట్లు కన్పిస్తుంది. చిరునవ్వుల వెనుక ఉన్న వైషమ్యాలను, అసూయ, గుప్తమైన మనస్తత్వాలను ఆలస్యంగా గ్రహిస్తారు. ఆలస్యానికి తగిన మూల్యం చెల్లిస్తారు. అసూయద్వేషాలు, మీరు ఊహించని చోట కూడా ప్రత్యక్షం కావడం మీకు దిగ్భ్రాంతి కలిగిస్తుంది. కష్టపడి సాధించుకున్న పేరు, ప్రఖ్యాతలకు ఇలాంటి ఫలితాలు లభిస్తాయని మీరు ఊహించరు. ఊహించి వుంటే నష్టం రాకుండా సరిదిద్దుకునే వాళ్ళు. మీ మీద వున్న కొన్ని నైతిక బాధ్యతల్ని, బరువుల్ని దింపుకో గలుగుతారు. శుభకార్యాలకు సంబంధించిన ప్రయత్నాలు ఫలిస్తాయి. మహోన్నతమైన ఆశయాలు కలిగిన వ్యక్తులతో కలిసి పనిచేస్తున్నామన్న సంతృప్తి కలుగుతుంది. కాలక్రమేణా వాళ్ళ నిజస్వరూపం తెలిసి నిరాశ, నిస్పృహలకు లోనవుతారు. ఒక స్థానం సాధించడానికి ఎంత నీచానికైనా దిగజారే వ్యక్తులున్నారని గ్రహించుకొని, వాళ్ళ సాన్నిహిత్యాన్ని వదులుకొని, మీదారిన మీరు కార్యక్రమాలను కొనసాగిస్తారు. మీ అభిరుచికి తగ్గట్లుగా గృహాన్ని నిర్మించుకోగలుగుతారు. ఆర్థిక ప్రణాళికలు వ్యూహాత్మకంగా ఉంటాయి. వ్యాపార, విషయాలు నిర్లక్ష్యం చేయవద్దు. భాగస్వాముల నిజాయితీ మీద ఆ నమ్మకం పెట్టుకోవద్దు. మీ వాళ్ళకు సరియైన అవకాశాలు కల్పించడానికి, మీరు శక్తికి మించి కష్టపడతారు. ఒంటరి తనాన్ని పోగొట్టుకొనడానికి శత విధాలా ప్రయత్నిస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో వృత్తి, ఉద్యోగాలలో ఒత్తిడి అధికం అవుతుంది. అర్ధష్టపు శని వల్ల చెవి,ముక్కు గొంతుకు సంబంధించిన సమస్యలు , మోకాళ్ళ నొప్పులు, వెన్ను నొప్పి వంటివి ఇబ్బంది కలిగిస్తాయి. పొదుపు చేసిన ధనాన్ని దీర్ఘకాలిక ప్రయోజనాలు వున్న వాటిలో పెట్టుబడి పెడతారు. సహోదర, సహోదరీ వర్గానికి అండగా నిలబడాల్సి వస్తుంది. ఉద్యోగంలో ఆకస్మిక మార్పులు మంచికి దారి తీస్తాయి. ఉద్యోగపరంగా మీ స్థాయి తగ్గనున్నదని శత్రువర్గ ప్రచారం అధికమవుతుంది. నరదృష్టి అధికం అవుతుంది. పెద్ద మొత్తంలో అడ్వాన్సులిచ్చి విలువైన ఆస్తుల మీద న్యాయపరమైన హక్కులు సంపాదిస్తారు. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. కోర్టులను ఆశ్రయించవలసిన పరిస్థితి కూడా రావచ్చు. ప్రేమ వివాహాలు ఫలిస్తాయి. విడిపోదాం అనుకున్న వ్యక్తులతోటి చట్టపరంగానే విడిపోతారు. వృత్తి, ఉద్యోగాల పరంగా మీతో కలిసి వచ్చే వ్యక్తులు మంచిస్థాయి కలిగి వుంటారు. వాళ్ళతో కలిసి అసాధ్యమైన పనుల్ని సుసాధ్యం చేస్తారు. గొప్పగొప్ప కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. స్థిరచరాస్తులకు సంబంధించిన విషయాలలో కొన్ని సాంకేతి కపరమైన ఇబ్బందులు ఎదురవుతాయి. బంధువులలోని ఆత్మీయవర్గం మీతో కలిసి రాకపోవడం, వ్యతిరేక వ్యాఖ్యానాలు చేయడం మనస్సుకి కష్టం కలిగిస్తాయి. వ్యాపారాలలో నూతన విధానాలు లాభిస్తాయి. మీకు రావాల్సి పెండింగ్ బిల్స్ సకాలంలో చేతికి అందుతాయి. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి. మీరు చాలా మందికి జవాబుదారి అవుతారు. దీర్ఘకాలిక ఆశయాలను నెరవేర్చుకొనడానికి కీలక స్థానాలలో వున్న వ్యక్తులను ఆశ్రయిస్తారు. ఒకప్పటి మీ రాజకీయ మిత్రులతో భేదాభిప్రాయాలు పెరుగుతాయి. మీరు ఆరాధించి అందలం ఎక్కించిన వారే మీ శత్రువర్గానికి అండగా నిలుస్తారు. హిత, సన్నిహిత

బ్రహ్మర్షులలో భృగు మహర్షి అధికుడు.

వర్గంలో భేదాభిప్రాయాల వల్ల కొన్ని విషయ, వ్యవహారాలు స్థబ్దతగా ఉంటాయి. శ్రమించక పోయినా.. ఇతరులు మీకంటే అధికంగా లాభపడతారు. ఇందువల్ల వైరాగ్యం, కోపం అధికమవుతాయి. కొన్ని వక్ర మార్గాలు, పద్ధతులు అనుసరించడం ఇష్టంలేక మీకు మీరుగా కొన్ని ప్రయోజనాలు వదులుకుంటారు. కొన్ని ఆరోపణలకు సంబంధించి లిఖితపూర్వకంగా సుదీర్ఘ వివరణలు ఇవ్వవలసి వస్తుంది. దొంగలని తెలిసి వారి మీద చర్యతీసుకోలేని పరిస్థితి ఏర్పడు తుంది. వ్యవసాయ సంబంధమైన విషయాలు అనుకూలిస్తాయి. సంవత్సర ద్వితీయార్థంలో కుటుంబ ఖర్చులు అధికం అవుతాయి. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి. సంవత్సరము మొత్తం మీద ప్రథమార్థంకంటే ద్వితీయార్థం బాగుంటుంది. సంవత్సర ద్వితీయార్థంలో మొండిబాకీలు వసూలు అవుతాయి. ప్రభుత్వపరంగా రావలసిన అనుకూల ఉత్తర్వులు చేతికి అందుతాయి. మీ ఆత్మీయవర్గంలో మీరు కోరుకున్న మంచి మార్పులు కనబడతాయి. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. రాజకీయ నాయకులతో సంబంధ బాంధవ్యాలు పెంచుకుంటారు. వాళ్ళు కూడా మిమ్ములను అభిమానించి ఆదరిస్తారు. ఉమ్మడిగా రాజకీయ వ్యూహరచన చేస్తారు. శతృవర్గం బలహీనతలు తెలుసుకుని అందుకు ధీటుగా ప్రణాళికలు రూపొందిస్తారు. సామాజిక వర్గ విచక్షణలు రాజకీయాలలో మీకు లాభిస్తాయి. వ్యాపారపరంగా తీసుకునే నిర్ణయాలు మొదట్లో కొంత అయోమయంగా ఉన్న కొద్ది రోజులలోనే మంచిదారి పడతాయి. డిస్ట్రిబ్యూషన్, మందులు హోటల్ వ్యాపారం, ఆహారపదార్థలకు సంబంధించిన వ్యాపారాలు, వస్త్ర వ్యాపారం, విద్యాసంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. జీవిత భాగస్వామితో సంబంధబాంధవ్యాలు బాగున్నప్పటికి మధ్యమధ్యలో అభిప్రాయ భేదాలు, విభేదాలు సంభవిస్తాయి. అయితే ఈ విభేదాలు కీలకమైన అంశాలకు సంబంధించినవి కనుక ఎవరి పట్టింపులు వారికి ఉంటాయి. క్రీడా జీవితంలో అవార్డులు, పేరు ప్రఖ్యాతలు సంప్రాప్తిస్తాయి. మిత్రుల ప్రోత్సాహంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దీక్షాకార్యక్రమాలు చేపడతారు. పెద్దలకు సంబంధించిన సెంటిమెంటు వ్యవహారాలు ఏ లోటు లేకుండా విధి విధానంగా నిర్వహిస్తారు. సెంటుమెంటు వస్తువులకు సంబంధించిన భద్రత విషయంలో మూఢమి కాలంలో జాగ్రత్త వహించండి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. వాటి భద్రత విషయంలో అజాగ్రత్త వహిస్తారు. యోగా, మెడిటేషన్ వంటివి ప్రారంభిస్తారు. వాటి వలన మానసిక ప్రశాంతతను పొందుతారు. " పరుగులు తీసే పోటీ ప్రపంచంలో అడుగడుగునా స్వార్థం అంతర్లీనం కావటం, స్వప్రయోజనాల కోసం ఎంతగానైనా దిగజారే మనుషుల మధ్య ఉండవలసి రావటం మానసికంగా కృంగతీస్తుంది. పరువు, ప్రతిష్ఠ, గౌరవం, హోదా ఇన్నింటిని కాపాడుకుంటూ నైతిక విలువలు లేని సమాజంలో మచ్చలేకుండా సన్మార్గంలో నడవడం కత్తిమీద సాము అవుతుంది. అయినా లెక్కపెట్టరు. ఆత్మసాక్షికి విలువనిచ్చి మున్ముందుకు సాగిపోతారు." స్థిరాస్తి వ్యవహారాలు కోర్టు వివాదాలు అన్యాక్రాంతమైన భూములు, ఆస్తులు, గృహోపకరమైన పరికరములు, ఇవ్వవలసిన ఋణాలు, చదివించవలసిన బహుమతులు మొదలయిన విషయాలన్నీ మీరు అనుకున్నట్టుగా చేయగలుగుతారు. మీకు అనుకూలంగా మలుపుతిరుగుతాయి. ముఖ్యమైన తనఖాలు విడిపిస్తారు. ప్రయివేటు చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీలు, లక్కీడ్రాలు, మనీరొటేషన్ స్కీములు వీటన్నింటికి దూరంగా ఉండటం చెప్పదగిన సూచన. మీ పట్టుదల వల్ల సామాజిక పోరాటం వల్ల కార్యాలయంలో మీ సహోద్యోగులకు చాలా మేలు జరుగుతుంది. నిత్యం అష్టమూలికాతైలంతో దీపారాధన చేయండి. నాగసింధూరాన్ని ధరించండి. వృషభరాశి వారు రవి,చంద్ర గ్రహణములు ఏర్పడినప్పుడు జాగ్రత్త వహించడం చెప్పదగిన సూచన. గురుమౌఢ్యమి, శుక్రమౌఢ్యమి ఏర్పడి నప్పుడు ముఖ్యకార్యక్రమాలకు దూరంగా ఉండండి. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోండి.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము చాలా బాగుంది. మీరు అభిమానించే వ్యక్తులు మీకు సన్నిహితం అవుతారు. స్వయం శక్తితో కొన్ని విషయాలు సాధిస్తారు. చేతివరకు వచ్చిన అవకాశాలు కొన్ని తప్పిపోయినా...ముఖ్యమైన అవకాశాలు చేజిక్కించుకోగలుగుతారు. మీ ఆత్మీయవర్గం మీ వైపు పెంచుకున్న ఆశల్ని గుర్తుంచు కుంటారు. అందుకు తగినట్లుగా ప్రవర్తిస్తారు. మీరు ఆలోచించకుండా చేసిన వాగ్ధానాలు కర్ణుని వలె ఇబ్బంది పెడతాయి. దాన ధర్మాలు మంచివే గాని అపాత్రదానాలు మంచివి కావని గ్రహించండి. ఉన్నత విద్యను అభ్యసించడానికి మంచి అవకాశాలు లభిస్తాయి. నరదృష్టి విరోధాలు అధికం అవుతాయి. ఒకానొక సమయంలో మిమ్మల్ని అర్థం చేసుకునే వ్యక్తులు కరువవుతారు. భూములకు సంబంధించిన విషయాలు, షేర్లకు సంబంధించిన విషయాలు లాభిస్తాయి. ముఖ్యమైన వ్యక్తులతో అనుబంధాల్ని కాపాడుకోవడం కష్టం అవుతుంది. అన్ని విషయాలు మీ చేతిలో లేవని ఆలస్యంగా గ్రహిస్తారు. విభేదాల కన్నా విడిపోవడమే శ్రేయస్కరం అని కొన్ని సందర్భాలలో నిర్ణయించుకుంటారు. సంతాన విషయమై అధిక జాగ్రత్తలు తీసుకుంటారు. ముఖ్యంగా జ్యేష్ఠ సంతాన విషయమై అధిక జాగ్రత్తలు అవసరమవుతాయి. పొదుపు చేసిన ధనాన్ని సద్వినియోగం చేస్తారు. వ్యాపార పరమైన విషయాలు లాభాలు సాధారణంగా ఉంటాయి. మార్పులు చేయాల్సి వస్తుంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి అవివాహితులకు వివాహ కాలం. మీ అభిప్రాయాలతో పెద్దలు ఏకీభవించకపోవచ్చు. స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. కళా,సాహిత్య రంగాల్లోని వారికి మంచి గుర్తింపు లభించే సంవత్సరము. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించడం చెప్పదగిన సూచన ప్రతిశుక్రవారం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని అర్చించండి. మంచి జరుగుతుంది. సాంకేతిక విద్యారంగంలోని వారికి మంచి అవకాశాలు వస్తాయి. ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నించే వారికి ఉద్యోగం లభిస్తుంది. దూరప్రాంత ప్రయత్నాలు ఫలిస్తాయి.



# మిధునరాశి ఫలితములు

| ఆదాయం-11 | వ్యయం-8 | గౌరవం-3 | అగౌరవం-1 |
|---|---|---|---|

**మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 4 పాదములు, పునర్వసు 1,2,3 పాదములందు పుట్టినవారు “కా,కి,కూ,ఖం,జ్ఞ,చ్ఛా, కే,కో,హా” అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మిధునరాశికి చెందినవారు.**

## 2008-2009 సంవత్సర ఫలితములు

ఈ రాశివారికి ఈ సంవత్సరం ఎక్కువగా అనుకూల ఫలితాలు సూచిస్తున్నాయి. జీవితాశయం నెరవేరుతుంది. సప్తమ,అష్టమ స్థానాలలలో సంచరించే గురువు, మూడవ స్థానంలో శని సంచారం రాహుకేతువుల సంచారం గురు,శుక్రుల గ్రహముల మౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ప్రతివిషయంలోనూ పోరాటం అధికంగా ఉంటుంది. సమాజంలో ఉన్నత స్థానాలలో ఉన్నవారి సహాయసహకారాలు లభిస్తాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా మంచి అభివృద్ధిని సాధిస్తారు. ప్రతి చిన్న పనికి ఒకటికి నాలుగు సార్లు తిరిగి అనుకూల ఫలితాలు సాధిస్తారు. శారీరక, మానసిక శ్రమ అధికంగా ఉంటుంది. నిష్కారణ శతృవర్గం పొంచి ఉంటుంది. మీరు చేసే పనిని చాలా మంది గమనిస్తూ ఉంటారు. అందుచేత తగిన జాగ్రత్తలు అవసరం. తొందరపాటు నిర్ణయాల వల్ల వచ్చే లాభాలకు గండిపడే అవకాశం ఉంది కనుక జాగ్రత్త పడండి. ఇతరుల పేరు మీద చేసే వ్యాపార వ్యవహారాలు ఇరకాటంలో పడతాయి. ఆస్తుల సంరక్షణకు శ్రమపడవలసి వస్తుంది. మీపై అపవాదులు, నిందలు ప్రచారంలో ఉంటాయి. కానీ అవి మీపై ఎటువంటి ప్రభావాన్ని చూపించవు. కుటుంబంలో సంతోషం అభివృద్ధి క్రమశిక్షణ కనిపిస్తాయి. మీకు మీరుగా కొన్ని కఠినమైన బాధ్యతల నుండి తప్పుకొంటారు. అందువల్ల భవిష్యత్తులో మంచి జరుగుతుంది. వ్యూహాత్మకంగా ఈ పని చేస్తారు. నష్టాల దిశగా పయనిస్తున్న వ్యవహారాలు మీ కృషి వల్ల పలుకుబడి వల్ల లాభాల బాటలో నడుస్తాయి. ఋణాల గురించి కొంత ఒత్తిడి ఎదురవుతుంది. అయినప్పటికి ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. భాగస్వాములు మీరు నమ్మిన సన్నిహితుల పనితీరు మీకు నచ్చదు. ప్రతి చిన్న విషయానికి తగాదాలు పడేవారి వల్ల చెప్పుకోదగిన స్థాయిలో చికాకు కలుగుతుంది. అర్థంలేని తగాదాలకు పరిష్కారం కనిపించదు. మీరు అందరి విషయంలో ఒకే విధానాన్ని అనుసరించి విమర్శలు రాకుండా జాగ్రత్తలు పడతారు. గతంలో మీ ద్వారా సహాయం పొంది మీ పట్ల ఏమాత్రం కృతజ్ఞత చూపని వారలకు మరోసారి సహాయం చేసి అండగా నిలుస్తారు. మీరు కృషి చేసి విజయం సాధించిన కార్యక్రమాలకు కారకులం మేమంటే మేమని ఇతరులు కీర్తి తెచ్చుకునే ప్రయత్నాలు చేస్తారు. డబ్బుకోసం, కీర్తి కోసం ఎంతకైనా దిగజారి పనులుచేసేవారుంటారని గ్రహించి ఆశ్చర్యపోతారు. మీ వైరివర్గంలో ఐకమత్యత లేని కారణంగా వారిలో భేదాభిప్రాయాలు ఉండటం వలన లాభపడతారు. సన్నిహిత వర్గం సహోదర వర్గం చేసిన తెలివితక్కువ పనులకు మీరు బాధ్యత వహించవలసి వస్తుంది. విద్యా సాహిత్య క్రీడారంగాలలో ప్రత్యక్షంగా,పరోక్షంగా రాణిస్తారు. స్వల్పకాలిక వ్యాపారాలు లాభిస్తాయి. శుభకార్యాలు పూర్తి చేస్తారు. బాధ్యతలు బరువులు చాలా వరకు తీరతాయి. అవినీతి అధికారుల వల్ల సంవత్సర ప్రథమార్థంలో కొంత ఇబ్బంది పడతారు. శక్తిసామర్థ్యాలు కలిగి సమాజంలో గుర్తింపు పొందనటువంటి వ్యక్తులను చేరదీసి విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. మీ మనోధైర్యం, దైవానుగ్రహం మీకు ప్రతిష్టను తెచ్చిపెడతాయి. తెల్లవారుఝామున చేసే ఆలోచనలు వ్యూహాలు ఫలిస్తాయి. రాత్రిపూట ఆలోచనలు పెద్దగా ఫలించవు. ప్రేమ వివాహాలు ఫలిస్తాయి. శుభకార్యాల విషయంలో బంధువులలో భేదాభిప్రాయాలు వచ్చినా మీరు అనుకున్న సంబంధమే ఖరారు చేస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. దూరప్రాంతంలో ఉన్న మీ రక్తసంబంధీకులకు, సంతానానికి స్థిరత్వం లభిస్తుంది. మంచి స్థితి లభిస్తుంది. మీ అభిరుచికి తగిన విధంగా గృహం కట్టుకోలేక పోయినా స్వగృహ యోగ్యత కలుగుతుంది. ఉద్యోగంలో ప్రమోషన్స్ లభిస్తాయి. దీర్ఘకాలిక కోర్టుసంబంధమైన వ్యవహారాలు, విదేశీ సంబంధమైన విషయాలు విజయవంతమవుతాయి. మీ శక్తికి మించి మీ సహోదర, సహోదరీ వర్గానికి సహాయ సహకారాలు అందించవలసి వస్తుంది. ఎంతచేసినా సొంతవాళ్ళలో ఆదరణ గుర్తింపు తగ్గుతుంది. స్వజనుల నిరాదరణకు తగిన కారణాలు కనిపించక ఆవేదనకు గురౌతారు. స్థిరాస్తుల వృద్ధి, వాహనాల కొనుగోలు మొదలయినవి లభిస్తాయి. స్థిరాస్తులు జీవితభాగస్వామి పేరుమీద కొనండి లేదా పిల్లల పేరు మీద కొనండి. కమీషన్లు తీసుకొని పనులు చేసే వారి వల్ల చికాకులు ఎదురుకొన్నా మంచి గుర్తింపు లభిస్తుంది. కొందరి వ్యక్తుల ప్రవర్తన బాగాలేదని వ్యవహారాలకు దూరంగా పెట్టకండి. ప్రస్తుతానికి సర్దుకుపోవడమే మీకు లాభించే అంశం. ఎందరికో మంచి సలహాలు ఇచ్చి నష్టపోకుండా కాపాడిన మీరు ఓ అనామకుడి వల్ల మోసపోయే అవకాశం ఉంది. ప్రతి విషయంలోనూ జాగ్రత్త వహించడం చెప్పదగిన సూచన. మీ వ్యక్తిగత విషయాలలో కుటుంబ విషయాలలో ఇతరుల అధికజోక్యం సలహాలు నివారించండి. మేలు జరుగుతుంది. మీరు చేస్తున్న చేయబోతున్న కార్యక్రమాలకు అనవసర ప్రచారం ఇవ్వొద్దు. అన్ని విషయాలు పూర్తి అయిన తరువాతనే వెల్లడించడం మంచిది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనే విషయంలో కాలయాపన జరగటం వల్ల ప్రతికూలమైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. దీర్ఘకాలికంగా ఉపయోగపడే అంశాలే కాక స్వల్ప కాలంలో కొద్దిగా ప్రయోజనం కలిగే విషయాల వైపు మొగ్గు చూపిస్తారు. మీ విచక్షణాధికారంతో అర్హులైన వారికి మేలు చేస్తారు. మీ ప్రతిపాదనలు దూరప్రాంతాలలో విదేశాలలో ఆమోదించబడతాయి. ఇది మీకు లాభించే అంశం. కొన్ని డాక్యుమెంట్స్ తిరిగి పరిశీలించవలసిన పరిస్థితి రావడం వలన మీకు లాభం కలుగుతుంది. అమ్మకాలు తాలూకూ ధనాన్ని పొదుపుచేస్తారు. కొన్ని జ్ఞాపకాలు మనస్సుని తొలుస్తాయి. ఒంటరిగా బాధపడతారు. ప్రత్యామ్నాయం లేని సమస్యలకు భగవంతుడు విధించిన శిక్షకు పరిష్కార మార్గం తోచదు. బలీయమైన కాలచక్రమే ఈ సమస్యకు పరిష్కారం. మనస్సులో బాధ ఉంచుకొని పైకి నవ్వుతూ.. మీ కార్యక్రమాలు యాంత్రికంగా పూర్తి చేస్తూ ఉంటారు. దుర్మార్గులైన వారికి ఉన్నత సింహాసనం లభించడం దేవుడు మిమ్ములను వెక్కిరిస్తున్నట్లుగా తోస్తుంది. కాల ప్రవాహానికి

ఎదురీదుతారు. సమస్యలను అధిగమించి ప్రతిష్ఠాత్మకమైన విజయాలనే అందుకోవడానికి ప్రయత్నిస్తారు. చాలా సందర్భాలలో మీరు ప్రదర్శించే మనోధైర్యం మీ సన్నిహిత మిత్రులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఆడిటింగు, ట్యాక్స్ చెల్లింపు, రెన్యువల్స్ చలన చిత్ర పరిశ్రమకు సంబధించిన వ్యవహారాలు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలు లాభిస్తాయి. క్రమశిక్షణ లోపించనంతవరకు ఫలితాలు మీకు అనుకూలంగానే ఉంటాయి. సీనియారిటీ నిర్ణయం వంటి విషయాలు కొంత ఇబ్బంది పెడతాయి. ప్రభుత్వపరంగా, సామాజిక సంస్థల పరంగా అవార్డులు లభిస్తాయి. పోటీ పరీక్షలలో విజయప్రాప్తి ప్రభుత్వ ఉద్యోగం లభించడం వంటివి సంభవం. విద్యారంగంలో అనారోగ్య వాతావరణం వల్ల ఇబ్బందులు వస్తాయి. మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల చిక్కులు రాకుండా జాగ్రత్తలు వహించండి. ఖచ్చితమైన సమయంలో అశ్రద్ధ చేయకుండా మీరు పంపవలసిన దరఖాస్తులు పంపండి. ఈ విషయంగా జత చేయవలసిన ముఖ్యమైన పత్రాలు మరిచపోయే అవకాశం ఉంది. శ్రద్ధ వహించండి. పోయిందనుకున్న పెట్టుబడి తిరిగి లభిస్తుంది. దైవకార్యక్రమాలు, దీక్షలు పెద్దలను జ్ఞప్తికి తెచ్చుకొని చేసే కార్యక్రమాలు నిర్విఘ్నంగా నిర్వహిస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండడం మంచిది. నిర్మాణ విషయంలో నాణ్యతను పరిశీలించుకోవాలి. నిర్మాణపనులు సంతృప్తికరంగా తోచవు. ఏప్రియల్, మే నెలలో ఆర్థిక సంబంధమైన నిర్ణయాల పట్ల జాగ్రత్త వహించండి. చెల్లించిన బిల్లులే తిరిగి చెల్లించాలని మీ పై ఒత్తిడి వస్తుంది. పంటి నొప్పులు, మోకాళ్ళ నొప్పులు బాధిస్తాయి. కండరాల నొప్పులు కూడా ఇబ్బంది పెడతాయి. మీరు పొందలేని కొన్ని సౌఖ్యాలను, మీరు పొందలేని కొన్ని విజయాలను మీ కుటుంబ సభ్యులు సాధించుట సంతోషం కలిగిస్తుంది. ఉద్యోగంలో మీ స్థానం స్థిరమౌతుంది. అధికార పరిధి బాధ్యతలు పెరుగుతాయి. ముఖ్యమైన కార్యక్రమాలు భయపడిన విధంగా వాయిదా పడవు. ఇష్టంలేని దూరప్రయాణాన్ని పూర్తి చేసి మంచి వ్యక్తిగా, మధ్యవర్తిగా పేరు గడిస్తారు. రాబోయే రోజులను దృష్టిలో ఉంచుకొని కొంతమంది వ్యక్తులు సందర్భానుసారంగా మీకు వచ్చే లాభాలలోను కీర్తి ప్రతిష్టలోనూ భాగం కొరకు ప్రయత్నాలు చేస్తారు. న్యాయమని మీరు భావిస్తే నేరుగానే మీరు సహాయపడండి. " మీ బలహీనతను ఉపయోగించుకొని లాభపడ్డామన్న సంతృప్తి ఇతరులకు కలిగించవద్దు. సామూహిక న్యాయం కొరకు మీరు చేసే ప్రయత్నాల వల్ల వ్యక్తిగతంగా ఇబ్బంది పడతారు. పొదుపు చేయటం చేతగాని వారిని నిందించకండి. పదేపదే మంచి బోధనలను కూడా చేయవద్దు. సంవత్సర ద్వితీయార్థంలో దూర ప్రాంతాలలో కొనుగోలు చేసిన స్థిరాస్తుల పురోగతి బాగుంటుంది. విద్యా సంబంధమైన విషయాలలో కూడా మంచి పురోగతి కనబడుతుంది. సంతాన పురోభివృద్ధి కొరకు మీ పలుకుబడిని, మీ మిత్రుల పలుకుబడిని కూడా ఉపయోగించవలసి వస్తుంది. కళా, సాహిత్యరంగాలకు సంబంధించిన వ్యవహారాలు, రచనలకు సంబంధించిన విషయాలు లాభిస్తాయి. సంవత్సర ద్వితీయార్థంలో ఒక నెల మీ నేర్పుకు, ఓర్పుకు పరీక్షా కాలంగా చెప్ప దగినది. మంచి పనులకు సైతం విమర్శలు ఆత్మీయవర్గం శతృత్వం వహించుట, మీ సన్నిహితులు మీరు చేసిన పనిని మరిచి మిమ్ములను శతృవులుగా భావించుట, మీ శతృవర్గానికి వారు సహాయపడుట సర్వసాధారణమైన అంశంగానే భావించండి. మానవత లేని మనుషులు అడుగడుగునా ఎదురైనా మీరు ధైర్యం వహించండి. మీ ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నాలను చెప్పుకోదగిన స్థాయిలో ఫలించవు. వివాదాస్పద విషయాలు ప్రతికూలం కాకుండా వాయిదా పడటం జరుగుతుంది. ఇది మీకు మంచి పరిణామంగానే భావించవచ్చును. మీకు నచ్చిన ఒకానొక మంచి ఆలోచన ప్రజాదరణ పొందుతుంది. మీరు కూడా ఊహించనటువంటి విజయాన్ని మీరు అందుకుంటారు. మీ సామర్థ్యాన్ని చేతలలో నిరూపించుకొంటారు. మిమ్ములను లెక్కచేయని వ్యక్తులకు కూడా మీరంటే గౌరవం, భయం ఏర్పడుతుంది. ఇతరులకు సంబంధించిన వస్తువులుగాని పత్రాలుగాని మీ దగ్గర ఉండటం వలన ఇబ్బందులు కలుగవచ్చు. ఎవరిని నొప్పించకుండా మీ జాగ్రత్తలు మీరు తీసుకోండి. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం, నిత్యం నాగసింధూరం ధరించడం చెప్పదగిన సూచన. విద్యార్థినీ, విద్యార్థులు నుదుటున సరస్వతీ తిలకం, మెడలో మేధాదక్షిణామూర్తి రూపు ధరించడం శుభప్రదం. అష్టమూలికా గుగ్గిలంతో వ్యాపార ప్రదేశంలోనూ, గృహంలోనూ ధూపం వేయండి. గురు,శుక్రమౌఢ్యములు, రవి,చంద్ర గ్రహణాలు ఏర్పడినప్పుడు జాగ్రత్తలు పాటించండి.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా యోగవంతంగా ఉంది. విద్యా సంబంధమైన విషయాలలో స్వల్ప ఒడిదుడుకులు ఎదురైనా నిబ్బరంగా ఉండండి. చివరికి అనుకూల ఫలితాలే సంప్రాప్తిస్తాయి. ప్రతిరంగంలోనూ శ్రమకు తగునటువంటి ఫలితాలే వస్తాయి. అను కూలమైనటువంటి శనిగ్రహ ప్రభావం వల్ల ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని విజయం సాధిస్తారు. ఆర్థిక ఉద్యోగ సంబంధమైన విషయాలు సానుకూలంగా ఉన్నాయి. స్వగృహ యోగ్యత ఉంది. మీ మనస్సుకు నచ్చిన ఆభరణాలను, వస్తువులను కొనుగోలు చేస్తారు. మానసికంగా కొంత వైరాగ్యం విసుగుదల ఏర్పడుతుంది. మీ మనస్సును అర్థం చేసుకోని ఆత్మీయుల వల్ల అర్థంలేని వితండవాదంతో మీ మనస్సును కష్టపెట్టే చర్యలు అప్రశాంతతకు దారి తీస్తాయి. కఠినమైన నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితి మీకు మీరుగా శిక్ష విధించుకున్న పరిస్థితిగా తయారవుతుంది. వృత్తి ఉద్యోగాలపరంగా నూతన అవకాశాలు కలిసి వస్తాయి. పనిచేస్తున్న కార్యాలయంలో మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. మీ కుటుంబ వ్యవహారాలలో ఇతరుల జోక్యం నష్టానికి, మానసిక ఆందోళనకు దారి తీస్తుంది. న్యాయం కోసం ఒంటరి పోరాటి చేయ వలసి వస్తుంది. మీ సమస్యలను ఇతరులకు చెప్పుకోవడానికి కూడా ఇష్టపడరు. కాని చెప్పక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. మీరు కోరుకున్న విద్యను చదువుకోవడానికి తగిన అవకాశం వస్తుంది. సంవత్సర ద్వితీయార్థంలో కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. మనోధైర్యం పెరుగుతుంది. విడాకులు, పునఃవివాహం కొరకు ప్రయత్నిస్తున్న వారికి పరిష్కారమార్గాలు లభిస్తాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. చదువుకున్న చదువుకు చేస్తున్న ఉద్యోగానికి సంబంధంలేని పరిస్థితి కొంతకాలం ఏర్పడుతుంది. అవివాహితుల యిన వారికి వివాహ కాలం. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. మొండి వైఖరితో సమ స్యలను పరిష్కరించుకోవాలనుకొనే భావనను విడనాడి ఓర్పు సంయమనంతో ఆత్మీయులను దగ్గకు చేర్చు కోండి. సమస్యలను భూతద్దంలో చూడకుండా... వాస్తవ దృక్పథంతో పరిశీలించండి. నిబ్బరంగా ఉండండి. మంచిరోజులు సంప్రాప్తిస్తాయి. ఈ రాశివారు నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించి, ఆరావళికుంకుమతో మహాలక్ష్మీదేవిని అర్చించడం శ్రేయోదాయకం.



# కర్కాటకరాశి ఫలితములు

| ఆదాయం-5 | వ్యయం-8 | గౌరవం-6 | అగౌరవం-1 |
|---|---|---|---|

**పునర్వసు 4వ పాదము, పుష్యమి 1,2,3,4 పాదములు, ఆశ్లేష 1,2,3,4 పాదముల యందు పుట్టినవారు "హీ,హూ,హే,హో,డా,డీ,డూ,డే,డో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కర్కాటకరాశికి చెందినవారు.**

## 2008-2009 సంవత్సర ఫలితములు

ఈ రాశివారికిఈ ఏడాది మిశ్రమ ఫలితాలు సూచిస్తున్నాయి. షష్ఠమ,సప్తమ స్థానాలలో సంచరించు గురువు, ద్వితీయ స్థానంలో సంచరించు శని, రాహుకేతువుల సంచారం, గురు,శుక్ర గ్రహముల మౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణాలు, ఏలిననాటి శని ప్రభావం ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తు న్నాయి. సంవత్సర ప్రథమార్థం ఆర్థికంగా బాగుంటుంది. అప్పులు తీరుస్తారు. కొన్ని ముఖ్యమైన వాటిలో పెట్టుబడులు పెడతారు. విద్యాసంబంధమైన విషయాలకు ధనాన్ని ఖర్చు చేస్తారు. ధనం ఖర్చు అయినప్పటికీ దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమాలకు సంతాన భవిష్యత్తుకు వెచ్చించామన్న సంతృప్తి కలుగుతుంది. ప్రతి కార్యక్రమాన్ని మీరే స్వయంగా పర్యవేక్షించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వాస్తవరూపంలో ఇది ఇబ్బంది కరంగా మారుతుంది. మీరు వెళ్ళలేని పరిస్థితిలో మీకు బదులుగా ఇతరులను పంపించడానికి, పనులను నిర్వహించడానికి అవసరమైన సన్నిహిత వర్గం కరువవుతారు. పనికి ఉపయోగపడకపోయినా.. స్నేహితులతో పనివారితో, సహోద్యోగులతో మైత్రీ బంధాలు బలపడతాయి. వివాదాలకు, గొడవలకు చాలా దూరంగా ఉంటారు. యూనియన్ వ్యవహారాలకు కూడా దూరంగా ఉంటారు. గతంలో మీకు అనుకూలంగా వచ్చినటు వంటి కోర్టు ఉత్తర్వులు, ప్రభుత్వ ఉత్తర్వులు అమలులోకి వస్తాయి. ఉద్యోగంలో మీ స్థాయి పెరుగుతుంది. ప్రమోషన్ లభిస్తుంది. వ్యాపారాస్తులకు రొటేషన్ లాభాలు బాగుంటాయి. మందుల వ్యాపారాలు, విదేశీ వ్యవహారములు, ఎగుమతి దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. రియల్ ఎస్టేట్, ఆహార ధాన్యాలు వ్యవ సాయోత్పత్తులకు సంబంధించిన వ్యాపారాలు, కెమికల్స్, వస్త్ర వ్యాపారాలు, అలంకార సామాగ్రి, గృహనిర్మాణ సంబంధమైన వస్తువులకు సంబంధించిన వ్యాపారాలు లాభిస్తాయి. సౌందర్య సామాగ్రి మీద మోజు పెరుగుతుంది. విలాసవంతమైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తారు. వైద్య విధానాలలో నూతన పద్ధతులు అవలంబిస్తారు. లాభాలు ఎక్కడ వస్తాయో మార్కెట్ విలువ ఎక్కువగా ఎక్కడ జరుగుతుందో, సంపాదనకు అవకాశాలు ఎక్కడ ఎక్కువగా ఉంటాయో మీ నేర్పుతో మేధస్సుతో తెలుసుకోగలుగుతారు. అనుకూలమైనటువంటి ఫలితాలను సాధిస్తారు. విద్యాసంబంధమైన విషయాలలో పురోగతి కోసం ఎక్కువగా శ్రమించవలసి వస్తుంది. స్వల్పమైన ఇబ్బందులు, ఆటంకాలు రావచ్చు. అన్య భాషలు నేర్చుకొనడానికి, కొత్త కోర్సులలో జాయిన్ కావడానికి మీరు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. అయితే సంపూర్ణమైన ఫలితాలు సాధించటానికి శనికి తైలాభిషేకం, జమ్మిసమిధలతో హోమం చేయించడం చెప్పదగిన సూచన. వివాదాలలో ఉన్న ఆస్తిలో భాగం లభిస్తుంది. ఏలిననాటి శని ప్రభావం వల్ల కీళ్లకు సంబంధించిన ఇబ్బందులు ఎదురవుతాయి. కుడి మోకాలు ఎక్కువగా ఇబ్బంది పెట్టవచ్చు.జాగ్రత్త వహించండి. దూరప్రాంత యానానికి సంబంధించిన విషయాలు అతికష్టం మీద ఓ కొలిక్కి వస్తాయి. ఇతరుల వాదనలు వినిపించుకొనని వ్యక్తులు, తాను పట్టినకుందేటికి మూడే కాళ్ళని వాదించే వ్యక్తులు, రెండవపక్షం వాదనను కనీసం వినిపించుకొనని వ్యక్తులు, తాము చెప్పిందే నెగ్గాలనే మూర్ఖపు వ్యక్తిత్వం కలిగిన వారితో ఇబ్బందులు ఏర్పడతాయి. ఒక ఉత్తరం కాని, ఒక నోటీసు గాని మిమ్మల్ని కలవరపెడుతుంది. శుభకార్యానికి సంబంధించిన విషయంలో ఏకాభిప్రాయం కుదరదు. అయినప్పటికీ ఇతరుల ప్రమేయం వలన శుభకార్యాలు నిర్విఘ్నంగా జరుగుతాయి. గతంలో ఆగిపోయిన నిర్మాణ కార్యక్రమాలు కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన విషయాలు కాంట్రాక్టు వ్యవహారాలు దిగ్విజయంగా పూర్తి చేస్తారు. జూలై నెలలో పంటి నొప్పి బాధించవచ్చు. జాగ్రత్త వహించండి. బంగారం, వెండి వంటి విలువైన వస్తువుల భద్రత విషయంలో ఖచ్చితమైన నిర్మొహమాటమైన నిర్ణయాలు తీసుకోండి. సమాజంలో ఉన్నత స్థానాలలో ఉన్నవారి వల్ల దుష్టులైన అధికారుల వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. పంచాయితీలు, మధ్యవర్తి పరిష్కారాలు, కోర్టు వ్యవహారాలు సూచిస్తున్నాయి. ప్రింట్‌మీడియా వల్ల, ఎలక్ట్రిక్ మీడియావల్ల పరోక్షంగాని, ప్రత్యక్షంగా గాని నష్టపోతారు. నిత్యం నాగసింధూరం ధరించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. రాజకీయ వ్యవహారాలు మీకు అనుకూలమైన మలుపులు తిరుగుతాయి. కొందరిని సంతృప్తి పరచడానికి నగదు లేదా విలువైన వస్తువులను కానుకగా ఇస్తారు. మీ సన్నిహితులలోని ఒక వ్యక్తి తీవ్ర అనారోగ్యానికి లోనుకావడంలో వ్యక్తిగత వ్యవహారాలలో లోటు ఏర్పడుతుంది. పోటీలు ఆక్షన్, లిటిగేషన్ వ్యవహారాలు, లీజుకు సంబంధించిన వ్యవహారాలలో మీ ప్రత్యర్థుల ఆధిక్యత కనిపిస్తుంది. మీరు సర్వశక్తులు ఒడ్డి కష్టించినా ప్రత్యర్థులదే పై చేయి అయ్యే అవకాశం ఉంది. ఒక పదవికి సంబంధించి మీ పేరు ప్రతిపాదింపబడే అవకాశం ఉంది. సంసార జీవితంలో విసిగి విడాకులు కోరుకునే వారికి ( స్త్రీలకు గాని, పురుషులకు గాని) విడాకులు మంజూరు అయ్యే అవకాశం ఉంది. సంతాన పురోగమనం బాగుంటుంది. విద్యారంగంలో రాణిస్తారు. వారు వారి రంగాలలో కృషి చేసి మంచి స్థానాలు సంపాదించే అవకాశం ఉంది. సంతానం వల్ల, బంధువులలోను సన్నిహితులలోను మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. అదే స్థాయిలో నరదృష్టి కూడా పెరుగుతుంది. ఆర్థిక బలం చేకూర్చే ఒప్పందాలు, ముఖ్యమైన వ్యక్తుల అండదండలు లభిస్తాయి. విద్యా,సాంస్కృతిక,సాహిత్యరంగాలకు సంబంధించిన అంశాలు వివాదాస్పదం కాకుండా జాగ్రత్తలు వహించడం అవసరం. తొందరపడి అగ్రిమెంట్స్‌కు అంగీకరించడం చెప్పదగిన సూచన కాదు. బంధువర్గం పాతస్నేహితుల వల్ల వివాదాలు సూచిస్తున్నాయి. పెద్దలు, వృద్ధులు పదేపదే విసుగు తెప్పిస్తారు. వాళ్ళను ఏమీ అనలేని పరిస్థితి అలాగని వాళ్లు చెప్పింది చేయలేని పరిస్థితి చికాకు కలిగిస్తుంది. పోటీపరీక్షలకు అధిక సమయం కేటాయిస్తారు. సాంప్రదాయ సూత్రాలను ఇంటిలో ప్రవేశ పెట్టాలని నిర్ణయించుకుంటారు. ఆధునిక పోకడలు ఇంటిలో ప్రవేశించకుండా కళ్ళెం వేస్తారు. మీకు సన్నిహితులయిన రాజకీయ నాయకులను రక్షించడానికి ఉద్యోగ పరంగా ఎక్కువ శ్రమ తీసుకుంటారు. ద్వంద్వ వైఖరి అవలంబించారని మీపై ఎక్కువ విమర్శలు వస్తాయి.మీకు మేలు జరిగే పత్రాలు ఫైల్స్ మొదలైనవి ఆలస్యంగా అధికారుల పరిశీలనకు చేరుతాయి. వృథా అయిన సమయాన్ని సాంకేతికంగా మీకు అనుకూలంగా మలచుకుంటారు. వృత్తి ఉద్యోగాలలో ఆధిపత్యం కొరకు శ్రమ అంతర్గత పోరు తప్పదు. మీ కృషికి తగిన ఫలితం సవ్యంగా రాదు. తగాదాలు న్యాయపోరాటం ద్వారా మీ కృషికి తగిన ఫలితాన్ని రాబట్టుకుంటారు. మీ మీదవచ్చిన ఆరోపణలు, నిందలు, కల్పితాలని తేలిపోతుంది. పన్నులు చెల్లించవలసిన దానికన్నా అధికంగా చెల్లించ వలసి వస్తుంది. అధికార స్థానాలలో ఉన్నవారు తాత్కాలికంగా మీకు సన్నిహితులు అవుతారు.

స్వప్రయోజనాల కొరకు, అభివృద్ధి కొరకు మీ పరపతిని ఉపయోగించుకుంటారు. ఉద్యోగ వ్యాపారాలలో మీ అంచనాలు నిజం అవుతాయి. ముందు జాగ్రత్త చర్యలు అనుకూల ఫలితాలను ఇస్తాయి. ప్రభుత్వరంగా రావలసిన రాయితీలు, మినహాయింపులు, బిల్లులు సరియైన సమయంలో మంజూరు అవుతాయి. ఉద్యోగంలో అబద్ధాలు చెప్పి పని తప్పించుకునే వారి వలన మీకు ఇబ్బందులు కలుగుతాయి. విశ్రాంతికి సమయం ఉండదు. మీ నైపుణ్యానికి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి శారీరకంగా, మానసికంగా శ్రమిస్తారు.ప్రయాణాలు చర్చలు ఫలించి అనుకూలమైన ఉత్తర్వులు వస్తాయి. సొంతవాళ్లుగా భావించిన వ్యక్తులు మీ దగ్గర రహస్యాలు దాచడం మీ కోపానికి, అసంతృప్తికి కారణం అవుతుంది. కాకతాళీయంగా చేసిన చిన్న చిన్న వ్యాపార వ్యవహారాల వల్ల ప్రయోజనాలు ఎక్కువగా లభిస్తాయి. కపటం లేని మనుషులు సహాయంగా ఉంటారు. దాని వల్ల మీకు ఎంతో ఊరట కలుగుతుంది. భార్యా,భర్తల మధ్య ఐకమత్యత ఏర్పడుతుంది. కొన్ని ముఖ్యమైన విషయాలలో విజయం సాధించడానికి ఉమ్మడిగా శ్రమిస్తారు. నూతన బాధ్యతలు సంతోషం కలిగిస్తాయి. ఆ బాధ్యతల వెనుకున్న క్లిష్టమైన సమస్యలు ఒక్కటొక్కటిగా మీ ముందుకు వస్తాయి. ఉద్యోగం చేయలేక పారిపోతారని ఇతరులు అంచనాలు వేస్తారు. వారి అంచనాలను మీరు తలక్రిందులు చేస్తారు. ఇష్టం లేకపోయినా.. నమ్మకం లేకపోయినా.. అనుమానిస్తూనే కొందరిని తాత్కాలికంగా నమ్మవలసిన స్థితి ఏర్పడుతుంది. ముఖ్యమైన బాధ్యతలు అప్పగించవలసిన స్థితి తప్పదు. ఐతే దైవానుగ్రహం వల్ల అంతా సక్రమంగానే జరుగుతుంది. ఉద్యోగంలో ఇబ్బంది కలిగించే వర్గం ఇంటిదారి పడతారు. కుటుంబపరమైన విషయాలు నిర్లక్ష్యం చేసారన్న విమర్శలు వస్తాయి. విమర్శకులకు భయపడరు. ఆ విమర్శలలో ఉన్న వాస్తవాలకు మాత్రం భయపడతారు. వాటిని సరిదిద్దుకొనే ప్రయత్నాలను చేస్తారు. స్పెక్యులేషన్ వ్యవహారాలకు, వడ్డీవ్యాపారాలకు దూరంగా ఉండమనడం చెప్పదగిన సూచన. " ఆక్షణం మీ ఆత్మీయులకు మీరిచ్చిన వాగ్దానం చాలామంది పాలిట శాపం అవుతుందని, ఓ విధ్వంసానికి కారణమవుతుందని మీరు ఉహించరు. సహజ ధోరణిలో మీరు చేసిన ఈ పని అందరినీ బాధిస్తుంది. ఆరోపణలు, ఆపోహల పొగలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయని మీరు ఊహించరు. గడిచిన కాలాన్ని చేసిన పొరపాటును వెనక్కితీసుకురాలేరు. విధి బలీయమైనది. కాలం కఠినమైనది. కొన్ని సందర్భాలలో మనం నిమిత్తమాత్రులమేనని సరిపెట్టుకోవడం మినహా మనం చేయగలిగినది లేదు." సంగీత సాహిత్యరంగాలలో పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. క్రీడలలో ఉన్న ప్రావీణ్యత సర్టిఫికేట్లు ఉపయోగపడతాయి. ఉద్యోగపరంగా ఓ నెలపాటు అశాంతి ఏర్పడుతుంది. వ్యతిరేకవర్గం అనుకూల వర్గంగా మారుతుంది. దీనివలన చెప్పుకోదగిన లాభాలు రాకపోయినా నష్టాలు నివారింపబడ తాయి. సమర్థులైనటువంటి వర్గం కొత్తవారు, ఎంతోకాలంగా ఉన్న వాళ్ళు అంతగా సమర్థతలేని వారు వీళ్ళలో ఎవరికి ప్రాముఖ్యతను ఇవ్వాలో తేల్చుకోలేరు. విమర్శలు పక్కన పెట్టి సమర్థులైన కొత్తవారికే ప్రాధాన్యతనిస్తారు. మీరు మాట్లాడే విధానంలో ఉపయోగించే పదజాలం వల్ల ఎక్కువమందికి సన్నిహితం అవుతారు. సభలు, సమావేశాలలో అందరూ మాట్లాడినది విని అందులో సారాంశము, లోపాలను గ్రహించి మీరు తగిన నిర్ణయాలు తీసుకొని లాభపడతారు. ఆంతరంగిక చర్చలు, రహస్య విషయాలు బయటకు పొక్కడం వలన ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితి వస్తుంది. సహచరవర్గం వల్ల ముఖ్యమైన అధికారుల వల్ల ఇటువంటి సమస్యలను అధిగమిస్తారు. ఇతరులకు నష్టం కలుగని అబద్ధాలు తప్పకపోవచ్చు. రాత్రిపూట చేసే ఏకాంతపు ఆలోచనలు మంచిఫలితాలను ఇస్తాయి. ఈతలు, విందులు, వినోదాలు, ర్యాష్‌డ్రైవింగు చెప్పదగినవి కావు. దొంగల గురించి, ఇంటి దొంగల గురించి జాగ్రత్తలు అవసరమవుతాయి. దేశకాలమాన పరిస్థితులు ఎవరిని నమ్మలేని విధంగా మారతాయి. కోర్టులు, పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన సమస్యలు వస్తాయి. చట్టపరమైన సమస్యలలో చిక్కుకున్న వాళ్ళను రక్షించవలసిన బాధ్యతలు మీపై పడతాయి. మీ పరపతి కొంతమేరకు దుర్వినియోగం అవుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో గృహంలో ప్రశాంతత వాతావరణం కరువవుతుంది. ఈ రకమైన వాతావరణం పిల్లలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. తప్పులు ఎంచకుండా మీరే సర్దుకుపోవడం మంచిది. అన్ని బాధ్యతలు నిర్వహించే వరకు ఈ సహనం మీరు భరించాలి. దైవ కార్యక్రమాలు , దీక్షలు, దానధర్మాలు మనస్ఫూర్తిగా చేసి మానసిక ప్రశాంతతను పొందగలుగుతారు. విదేశాలకు వెళ్లడానికి మీ కుటుంబ సభ్యులలో ఒకరికి వీసా వస్తుంది. రాజకీయాలు రాజకీయనాయకులతో సంబంధాలు సంవత్సర ద్వితీయార్థంలో బాగా లాభిస్తాయి. క్రమశిక్షణకు ప్రాధాన్యతను ఇచ్చి దురభ్యాసాలకు దూరంగా ఉండటం చెప్పదగిన సూచన. సంవత్సర ద్వితీయార్థంలో ఫైనాన్స్‌వ్యాపారం చేయవద్దు. చీటీలు, ఫైనాన్స్ స్కీములు, లక్కీడ్రాల వల్ల నష్టపోయే సూచనలు ఉన్నాయి. కనుక దూరంగా ఉండడం మంచిది.ఈ రాశివారు చంద్రగ్రహణం ఏర్పడినప్పుడు శివాలయంలో సర్పసూక్తసహిత మహన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేకం చేయించుకొనడం చెప్పదగిన సూచన. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం శ్రేయోదాయకం. ఈ రాశి విద్యార్థినీ, విద్యార్థులు, సరస్వతి తిలకం, మేధా దక్షిణామూర్తి రూపు ధారణ చేయడం మేలు.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈరాశిలో జన్మించిన స్త్రీలు ఈ సంవత్సరం అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తారు. విద్యారంగంలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. సమాజంలో పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతారు. శక్తి సామర్థ్యాలకు తగిన ఉద్యోగం లభిస్తుంది. కుటుంబాన్ని ఆత్మీయులను ఆర్థికంగా ఆదుకుంటారు. పోటీపరీక్షలలో మంచిఫలితాలు సాధిస్తారు. అయితే ఆఫలితాలకు సంబంధించిన అంశాలు అమలులోకి రావడానికి కొంత సమయం పడుతుంది. కళా,సాహిత్యరంగాలలో ఉన్న అభిరుచి, గుర్తింపులకు నోచుకుంటుంది. వైవాహిక సంబంధమైన విషయాలలో పెద్దలతో అభిప్రాయ భేదాలు రావచ్చు. కొంత సర్దుకుపోయే తత్త్వం వల్ల మేలు జరుగుతుంది. విదేశాలలో చదువుకునే యత్నాలు, ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన కోర్సులు అభ్యసించే విషయంలో కొంత నత్తనడక సూచిస్తోంది. పరుషమైన మాటలతోటి అయినవారిని, ఆత్మీయులను దూరం చేసుకుంటారు. జీవిత భాగస్వామితో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించటం మంచిది. స్వీయ సంపాదనతో స్వగృహం కట్టుకోగలుగుతారు. స్వయం కృషితో నెలకొల్పిన వ్యాపారాలు సజావుగా సాగుతాయి. భాగస్వామ్య వ్యాపారాలు కూడా కలిసి వస్తాయి. మీ మనస్సును అర్థం చేసుకొని నడచుకునే ఆత్మీయులు కరువవుతారు. కీలక విషయాలలో పెద్దలు చెప్పిన సలహాలు పాటించడం మంచిది. మహోన్నతమైన ఆశయాలు సాధించడానికి మీరు చేస్తున్న కృషి ఒక్కటే సరిపోదు. ఆత్మీయుల సహకారం ఇంటివాతావరణం కూడా అనుకూలించాలి. ఈ విషయాన్ని గమనించి తగిన విధంగా నడుచుకోవడం చెప్పదగిన సూచన. విడిపోవాలని భావించిన వ్యక్తులతో చట్టబద్ధంగా విడిపోతారు. విలువైనటువంటి వస్తు, వాహనాలను కొనుగోలు చేస్తారు. సెల్ఫ్‌డ్రైవింగ్ పట్ల ఆసక్తి చూపుతారు. పునః వివాహ ప్రయత్నాలు చేస్తున్నవారికి అంత అనుకూల కాలం కాదు. అన్ని విషయాలు పరిశీలించి పరీక్షించి నిర్ణయం తీసుకోవడం చెప్పదగిన సూచన. సహోదర వర్గానికి సహాయ, సహకారాలు అందిస్తారు. సంతానం లేని వారికి సంవత్సర ద్వితీయార్థంలో సంతాన ప్రాప్తి కలుగుతుంది. ప్రత్యేకించి ఈ రాశి గర్భిణీ స్త్రీలు గ్రహణ సమయాలలో తగు జాగ్రత్తలు తీసుకోవడం చెప్పదగిన సూచన. క్రీడారంగంలోని వారికి మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. ఈరాశి స్త్రీలు నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించి, ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవి పూజ అనునిత్యం చేయడం వలన మరిన్ని అనుకూల ఫలితాలు కలుగుతాయి.



# సింహరాశి ఫలితములు

| ఆదాయం-8 | వ్యయం-2 | గౌరవం-2 | అగౌరవం-4 |
|---|---|---|---|

**మఘ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు, ఉత్తర 1వ పాదముల యందు పుట్టినవారు "మా,మీ,మూ,మే,మో,టా,టీ,టూ,టే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు సింహరాశికి చెందినవారు.**

## 2008-2009 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు సూచిస్తున్నాయి. శని జన్మరాశి సంచారం,పంచమ, షష్ఠమ స్థానాలలో గురుగ్రహ సంచారం, రాహుకేతువుల సంచారం, గురు, శుక్ర గ్రహముల మౌఢ్యమి సూర్యగ్రహణం ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. అనుకూలమైన గురుగ్రహ ప్రభావం వల్ల కొన్ని ఋణాలు తీరుస్తారు. ఆర్థిక పరమైన చిక్కుల నుండి బయటపడతారు. శుభకార్యాలు పూర్తి చేస్తారు. మనస్ఫూర్తిగా దైవకార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తారు. కుటుంబపరంగా... పెద్దగా ప్రోత్సాహం లేకపోయినా.. సంతాన పురోగతి బాగుంటుంది. మీరు ఊహించినదానికంటే మంచి ఫలితాలు సాధిస్తారు. సంతానానికి సంపూర్ణంగా సహకరించలేకపోయామన్న బాధ కలుగుతుంది. దూరప్రాంతంలో ఉండే బంధువర్గం నుండి ఆత్మీయ మిత్రవర్గం నుండి నైతిక ప్రోత్సాహం లభిస్తుంది. ఆర్థిక సహాయం అందదు. ఆస్తుల పరిరక్షణకు శారీరకంగా, మానసికంగా శ్రమించవలసి వస్తుంది. నిష్కారణమైనటువంటి వైరాలు, నిష్కారణంగా మీ ఆస్తులు కాజేయాలని పథకాలు పన్నే వారితో ఇబ్బందులు ఎదురవుతాయి. సభ్యసమాజంలో చట్టాలు, కోర్టులు ఉన్నాయన్న సంగతి మరచి మీపై ఆకారణంగా దౌర్జన్యానికి పాలుపడే శత్రువర్గం ఆగడాలు మితిమీరిపోతాయి. ఎలాంటి అన్యాయం చేసినా... ఏమి మాట్లాడినా కూడా మీరు ఏమీ చేయలేరన్న ధీమాతో ప్రత్యర్థివర్గం యొక్క భావన. సాత్విక స్వభావం సౌమ్యమైన ప్రవర్తన ఓర్పు ఇవన్నీ మీ చేతగాని తనంగా ఎదుటి వారు భావిస్తారు. బలవంతుడైన మీ స్నేహితుని సహాయ,సహకారాల వల్ల ఇలాంటి సమస్యలను అధిగమించగలుగుతారు. కష్టపడి సంపాదించుకున్న ఆస్తులకు రక్షణ కరువైందన్న భావం మీలో మెదులుతుంది. కొన్ని పోటీపరీక్షలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఐతే వాటి వల్ల చెప్పుకోదగిన మంచి ఫలితాలు సంప్రాప్తించవు. ప్రతి చిన్న పనికి పదేపదే తిరుగవలసి వస్తుంది. పదేపదే పరపతి ఉపయోగించ వలసి వస్తుంది.ఒరిగిపోయిన ఒకజీవి (గతించిన)జ్ఞాపకాలు వెంటాడి బాధిస్తాయి. సమాజంలో ఎదురయ్యే సంఘటనలు మానసిక వైరాగ్యానికి దారితీస్తాయి. ఉద్దేశపూర్వకంగా కొన్ని మంచి అవకాశాలను వదులుకుంటారు. మీ మానసిక పరిస్థితిని సమాజం అర్థం చేసుకోదు. కుటుంబంలో కూడా ఇదే పరిస్థితి పునరావృతం అవుతుంది. మనసుకు సన్నిహితమైన వారి ప్రవర్తన కూడా మీకు ఊరట కలిగించదు. ఏకాంతవాసాన్ని కోరుకుంటారు. ఒంటరిగా చాలా విషయాల గురించి ఆలోచిస్తారు. సమస్యలకు పరిష్కార మార్గం లభించదు. దైవం మీద భారం వేసి మిన్నకుంటారు. న్యాయబద్ధంగా మీకు రావలసిన ప్రయోజనాలని మీరంటే పడనటువంటి ఒక కూటమి ఇతరులకు కట్టబెడుతుంది. న్యాయపోరాటం తప్పక పోవచ్చు. కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాలు సంవత్సర ప్రథమార్థం వరకు స్తబ్దతలో ఉంటాయి. మానసికంగా ఒత్తిడి పెరుగుతుంది. దైవానుగ్రహం వల్ల కొన్ని సమస్యలకు పరిష్కారమార్గం లభిస్తుంది. (మే) స్త్రీలు, వృద్ధులు సంవత్సర ద్వితీయార్థంలో అండగా నిలుస్తారు. ఇందువల్ల కొన్ని తగాదాలు పరిష్కారమ వుతాయి. వృత్తి ఉద్యోగాల పరంగా శ్రమ అధికం అవుతుంది. ఇతరులు చేయవలసిన పనికి సంబంధించిన బాధ్యతలు కూడా మీ పై పడతాయి. అయితే ఎదుగుదల ఉండదు. అవసరానికి ఉపయోగించు కొనే వాళ్ళే అధికం అవుతారు. మీ పై అధికారుల ప్రేమ కూడా మీకు పనులు అప్పగించడానికే కాని నిజమైన ప్రేమతో కాదు. ప్రయోజనాలు సమకూర్చడానికి కాదు. అవసరానికి ఉపయోగించుకొనే వ్యక్తులే అడుగడుగునా ఎదురవుతారు. వ్యాపారాభివృద్ధి మధ్యస్తంగా ఉంటుంది. మీ అవసరాలకు మేర డబ్బు సర్దుబాటు అవుతుంది. వెన్నెముక నొప్పి బాధించవచ్చు. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోండి. ప్రభుత్వపరంగా ప్రయివేటు పరంగా రావలసిన బిల్లులు కాలయాపన తరువాత చేతికందుతాయి. ఉద్యోగపరంగా ప్రమోషన్ లభిస్తుంది. అయితే బదిలీ వేటు బాధిస్తుంది. కుటుంబ వ్యవహారాలు బజారున పడకుండా జాగ్రత్త వహించి అందరినీ సర్దుబాటు చేస్తారు. ప్రేమ, వివాహాలు కలిసిరావు. వైవాహిక జీవితంలో ఒడిదుడుకులు సంభవిస్తాయి. ఆర్థిక స్థితిగతులు చక్కబరచడానికి మీరు చేసే ప్రయత్నాలు సంవత్సర ద్వితీయార్థంలో ఫలిస్తాయి. స్పెక్యులేషన్ లాభించదు. దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు. అందుకు అవకాశాలు కలిసి వస్తాయి. ఎవరికి లభించని అరుదైన అవకాశాలు కలిసివచ్చినా మానసిక ప్రశాంతత ఉండదు. ఎవరికోసం శ్రమించాలన్న భావన కొన్నాళ్లు బాధపెడుతుంది. సమాజం కోసం అంతాబాగున్నట్టు నటిస్తారు. కళా సాహిత్య రంగాలలో రాజకీయాలు ప్రారంభంలోనే మీ ఉత్సాహానికి గండికొడతాయి. మీరు ఎక్కువగా కోరుకొనేది మానసిక ప్రశాంతత మాత్రమే. రాజకీయ నాయకులతో సంబంధ బాంధవ్యాలు బాగుంటాయి. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలు కొన్ని లాభిస్తాయి. ఆధ్యాత్మిక ప్రసంగాలు మనసుని ఆకట్టుకొంటాయి. ఆ ఉత్సాహంతోనే కొన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సెంటిమెంటు వస్తువుల భద్రత గురించి జాగ్రత్తలు అవసరం అవిచేజారిపోయే అవకాశం ఉంది. విద్యాపరంగా కొన్ని నూతన కోర్సులను పూర్తి చేస్తారు. కొన్ని అదనపు అర్హతలు చేజిక్కించుకొంటారు. వృత్తి, ఉద్యోగాలపరంగా మీ సామర్థ్యాన్ని ఎదుర్కొనలేని వారు, మీకు మీరుగా తప్పుకోవడానికి పొగబెడతారు. ప్రత్యామ్నాయం లేని పరిస్థితులలో గత్యంతరం లేక ఉన్నతాధికారులు మిమ్మల్నే పదవిలో కొనసాగిస్తారు. చాలా విషయాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. ఇతరులకు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించినా... మీ పర్యవేక్షణ లోపం ఉండదు. ప్రతి విషయంలోనూ ఎంతోకొంత స్వలాభం లేకుండా తల దూర్చరు. గతంలో ఉచితంగా చేసిన కార్యక్రమాలకు ప్రజాసేవకు కొన్ని వ్యాఖ్యానాలు రావడం మీలోని ఈమార్పుకు కారణం, సమాజంలో నిత్యం జరుగుతున్న సంఘటనలు మీలో ఎంతో మార్పు రావడానికి కారణం అవుతాయి. అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం సాధించాలన్న తపనకు ఈ సంఘటనలే. వ్యాపారంలో రొటేషన్ పెరుగుతుంది. లాభాలు అప్పుల రూపంలో కొంత ఉంటాయి. నష్టపోయే పరిస్థితి లేదు. ప్రజా సంబంధాలు వ్యాపారపరంగా మలచుకోవడానికి శ్రమిస్తారు. అనుకున్నది సాధిస్తారు. నూతన భాగస్వామ్య వ్యాపారాలను తిరస్కరిస్తారు.

మీ వైరి వర్గానికి కొమ్ముకాస్తున్న ముఖ్యనాయకులు బలహీనులవడం మీకు వరంగా మారుతుంది. కోర్టుతీర్పులు అనూహ్యంగా మీకు అనుకూలంగా వస్తాయి. మధ్యవర్తిత్వం రాయభారాలు చేసి కొందరి మధ్య సయోధ్య కుదుర్చుతారు. ఒక శుభకార్యం పూర్తి కావడానికి కారకులు అవుతారు. ప్రకృతి వైపరీత్యాలు రాజకీయంగా మార్పులు చూడటానికి మీకు ప్రతికూలంగా ఉన్నా..లోపాయికారిగా అవి మీకు ప్రయోజనం కలిగిస్తాయి. అవినీతిపరులు అధికారుల వల్ల లాభం పొందుతారు. మీ పద్ధతులు,సిద్ధాంతాలు మార్చుకొని అందరిలాగానే స్వప్రయోజనాల ప్రాతిపదిక నడుచుకొంటారు. ఎగుమతి ఆర్డరులు లభిస్తాయి. బంధువులతో, స్నేహితులతో గట్టిగా మాట్లాడతారు. వాళ్ల సహాయ సహకారాలు అందించే వరకు ఊరుకోరు. నిర్మొహమాటంగా బంధాలు, బాంధవ్యాల గురించి మాట్లడతారు. ఖచ్చితమైన వైఖరి అవలంబిస్తారు. అవకాశం ఉండికూడా సహాయ సహకారాలు అందించని వ్యక్తులను, బంధువులను వదులుకుంటారు. విమర్శలను ఉపేక్షించరు. తగిన విధంగా బుద్ధి చెబుతారు. మీలో వచ్చినటువంటి ఆకస్మికమైన ఈ మార్పునకు మీ సన్నిహిత వర్గం ఆశ్చర్యపోతారు. ధైర్యం చేసి కొన్ని కొనుగోళ్ళను ఆర్థిక ఒప్పందాలను, పెట్టుబడులను మదుపుచేయుట వంటి నిర్ణయాలు చేస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో చిన్ననాటి స్నేహితులు ఉన్నత స్థానాలలో ఉండి కొద్దిపాటి ఉపకారాన్ని చేస్తారు. దైవం మీద భారం వేసి శక్తి సామర్థ్యాలను నమ్ముకొంటారు. వాటికే మెరుగులుదిద్ది పదునుపెట్టి, ఒంటరి పోరాటం చేసి విజయం సాధిస్తారు. వ్యక్తిగత విషయాలను, బాధలను బయటసమస్యలను వేరువేరుగా చూడాలని నిర్ణయించుకొంటారు. ఒకదాని ప్రభావం మరొకదాని మీద పడకుండా ఉండాలని అనుకుంటారు. “శతృవర్గం కోసం జీవించాలి, సాధించాలి. మనస్సులో అగ్నిపర్వతాలు, మానసికంగా అల్లకల్లోల వాతావరణం, బాధ, అవమానం,కోపం భగవంతుడు అన్యాయం చేసాడనే తీవ్రమైన ఆవేదన, ఎటూ తోచని స్థితి మనోవ్యధ ఇవన్నీ భరిస్తూ, సమాజం కోసం నటించాలి, శతృవర్గం కోసం జీవించాలి వాళ్ళు సంతోష పడే విధంగా నేను జారిపోకూడదు. నిలబడాలని, కృతనిశ్చయంతో తెచ్చిపెట్టుకున్న ధైర్యంతో కార్యక్రమాలు మునుపటి కంటే ఉత్సాహంగా ప్రారంభిస్తారు.” మీ మీద నమ్మకమును గుడ్‌విల్‌ను ఋజువు చేసుకొంటారు. శ్రమ విభజన(వర్క్ డిస్ట్రిబ్యూషన్) సక్రమంగా చేస్తారు. ఇతరుల సామర్థ్యాన్ని మీకు అనుకూలంగా ఉపయోగించుకోగలరు. టీమ్ వర్క్‌ను టీమ్ స్పిరిట్‌తోనే పూర్తి చేస్తారు. నాయకత్వ లక్షణాలు అదనంగా ఆపాదించబడతాయి. సుదూరప్రాంత కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. మీ స్థాయికి తగిన వారితో బంధుత్వం కలుస్తుంది. ముఖ్యప్రయాణ యత్నములు కొద్దిపాటి ఆలస్యముతో సానుకూలపడతాయి. మీ ఆధ్వర్యంలో నడిచే కొన్ని సేవా సంస్థలకు అవార్డులు లభిస్తాయి. ఆధ్యాత్మిక దీక్షలు, పుణ్యక్షేత్ర సందర్శనలు మెదలయిన ఆధ్యాత్మిక కార్యకలాపాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తారు. మీ మాట మంచితనం నడవడిక వల్ల చాలా మందికి మీరే ముఖ్యఅంతరంగికులు అవుతారు. మీమీద ఇతరులు చెప్పే చాడీలు పెద్దగా ప్రభావం చూపవు. మీ ప్రత్యర్థి వర్గం మీకు అవమానాలు కలిగేలా చేస్తారు. వాటిని మీరు ఏమాత్రం లెక్కచేయవద్దు. మీ సలహాల వల్ల సహచరవర్గం లాభపడతారు. అయితే మీ తెలివితేటలు మీకు లాభించవు. గతంలో కంటే నిద్రకు ప్రాముఖ్యతను ఇస్తారు. లేనిపోని అపోహలు అనవసరమైన భయాలు తొలగిపోతాయి. మీ సంస్థలో ఉద్యోగస్తులుగా చేరిన వారు నూతన భాగస్వాములుగాను, అత్యంత సన్నిహితులు గాను మారే అవకాశం ఉంది. యూనియన్ కార్యకలాపాలు, రాజకీయాల ప్రభావం మీ పై పడకుండా జాగ్రత్త వహిస్తారు. డిసెంబరు నెలలో గతంలో దూరమైన కొంతమంది వ్యక్తులు తిరిగి చేరతారు. రాని బాకీలు, పాతబాకీలు కొన్ని వసూలు అవుతాయి. చాలాకాలం క్రితం పరిష్కరించబడిన కుటుంబ సమస్య తిరిగి తలెత్తుతుంది. తనకా పెట్టిన డాక్యుమెంట్స్‌ను అతికష్టం మీద విడిపించుకుంటారు. నూతన వాహనయోగం ఏర్పడుతుంది. వృత్తి ఉద్యోగాల రీత్యా మీకు తెలియని కొన్ని రహస్యాలు తెలుసుకుంటారు. పెద్దల ఆరోగ్యం గురించి వైద్యుల సలహాలు అమలు పరుస్తారు. మీ నిర్లక్ష్యం వల్ల ముఖ్యమైన చిరునామాలు, టెలిఫోన్ నెంబర్లు పెట్టిన చోట కనబడకపోవచ్చు. శ్రద్ధ వహించండి. సూర్యగ్రహణం ఏర్పడినప్పుడు సర్పసూక్తసహిత మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించండి. ఈ రాశివారు నిత్యం రుద్రకవచం పఠించడం మంచిది. నిత్యం సర్వ రక్షాచూర్ణముతో స్నానమాచరించుట, అష్టమూలికా తైలముతో దీపారాధన, నాగసింధూరం, ధరించుట చెప్పదగిన సూచన. ఈ రాశి విద్యార్థినీ, విద్యార్థులు సరస్వతీ, తిలకం, మేధాదక్షిణామూర్తి రూపు ధరించుట మేలు.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. అయిన వాళ్ళతో ఆత్మీయులతో విభేదాలు వస్తాయి. మధ్యవర్తుల ప్రమేయం వల్ల మాటల వల్ల విభేదాలు ఎక్కువ అవుతాయి. సమస్యను పరిష్కరించవలసిన వాళ్ళే సమస్యను పెద్దది చేస్తారు. నమ్మి మోసపోయామన్న భావన కలుగుతుంది. సమస్య పరిష్కారానికి కఠినమైన నిర్ణయాలు తప్పనిసరై తీసుకోవలసిన పరిస్థితి గోచరిస్తోంది. విదేశాలకు వెళ్లే అవకాశాలు లభిస్తాయి. సాంకేతిక విద్యారంగంలో రాణిస్తారు. ఆత్మీయులు హేళన చేసి నందుకు మీ మనస్సు ఎంతగానో నొచ్చుకుంటుంది. ఆపట్టుదలతోనే విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. ఆర్థికస్థితి బాగుంటుంది. సహోదర వర్గానికి సహాయ,సహకారాలు అందిస్తారు. పెద్దలు చేసిన బాకీలు తీరుస్తారు. మీ వరకు మీరు విభేదాలు మరిచి ఐకమత్యంగా ఉంటారు. పెద్దల ఆరోగ్య విషయమై తగిన శ్రద్ధ తీసుకొంటారు. ప్రభుత్వ సహాయ, సహకారాలతో నెలకొల్పబడిన వ్యాపారాలు అభివృద్ధిపథంలో ఉంటాయి. యోగాభ్యాసాలు, ఆహారంలో మార్పులు, నూతన వైద్యం, ఉద్యోగసంబంధమైన పోటీ పరీక్షలలో మధ్యస్తమైన ఫలితాలు సాధిస్తారు. ఇతరులు ఇచ్చిన తప్పుడు సమాచారాన్ని నమ్మి మోస పోతారు. క్రీడలలో ప్రఖ్యాతి లభిస్తుంది. కళా,సాహిత్య, సాంస్కృతిక రంగాలలో రాజకీయాలు ఎదురవుతాయి. వంశవృద్ధి, స్థిరాస్థి వృద్ధి సూచిస్తోంది. పెద్దలు కుదిర్చిన వివాహం జరుగుతుంది. ప్రేమ వివాహాలు సత్ఫలితాలను ఇవ్వవు. మీకన్నా మీ సంపాదనపైన ప్రేమ కలిగిన వారి పట్ల అప్రమత్తత వహించండి. కంటిఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించండి. శక్తికి మించిన కార్యక్రమాలు నిర్వహించవలసి వస్తుంది. స్త్రీకి స్త్రీయే శత్రువన్న నానుడి మీ పట్ల ఇంతకాలం నిజమౌతూ.... వచ్చింది. మొదటిసారిగా స్త్రీల వల్ల మేలు జరుగుతుంది. అందరినీ సమన్వయ పరిచి మంచిఫలితాలు చాలా వరకు సాధిస్తారు. సూర్యగ్రహణం మీ కార్యక్రమాలకు ఇబ్బంది కలిగిస్తుంది. నియామకాలకు సంబంధించిన వివాదాలు, ఋణాలకు సంబంధించిన విషయాలు ప్రధానంగా పరిష్కరిస్తారు. దూరప్రయాణం రెండవ ప్రయత్నంలో లాభిస్తుంది. సంగీత పరిజ్ఞానం కలిగిన వారికి గొప్ప అవకాశాలు కలిసి వస్తాయి. విలువైనటువంటి ఆభరణాలు, నూతన వస్త్రాల కొనుగోలు వంటివి మీ మనస్సును పెద్దగా ఆకర్షించవు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం, హనుమాన్ చాలీసా పఠించడం మంచిది.



# కన్యరాశి ఫలితములు

ఆదాయం-11 వ్యయం-8 | గౌరవం-5 అగౌరవం-4

**ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు, చిత్త 1,2 పాదముల యందు పుట్టినవారు "టో, పా, పి, పూ, షం, ణా, ఠా, పే, పో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కన్యరాశికి చెందినవారు.**

## 2008-2009 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరము బాగుంది. వ్యయంలో శని గ్రహసంచారం, చతుర్ధ,పంచమ స్ధానాలలో గురుగ్రహ సంచారము, రాహుకేతువుల సంచారము, గురుశుక్రమౌఢ్యములు, సూర్యచంద్ర గ్రహణములు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. సంవత్సర ప్రారంభంలో ఆర్ధిక వ్యవహారాలు సర్దుబాట్లు ఫలిస్తాయి. దూరప్రాంత లావాదేవీలు అనుకూలిస్తాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా కొన్ని ఒడిదుడుకులు సంభవిస్తాయి. ప్రయోజనం లేని అదనపు బాధ్యతలు చేపట్టవలసి వస్తుంది. ఆర్ధిక ప్రయోజనాలు సాధించడానికి మీరు చేసే నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. కొనుగోలు అమ్మకాల వల్ల లాభాలు చేకూరుతాయి. చాలా విషయాలలో మీ అంచనాలు నిజమవుతాయి. సంతాన పురోగతి బాగుంటుంది. అయితే ప్రత్యక్ష, పరివేక్షణ అన్ని విషయాలలోను సంతానానికి అవసరమవుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించి ప్రజా సంబంధాలను వృద్ధి చేసుకుంటారు. కళాసాహిత్య విద్యా పరిశోధన రంగాల్లో చేస్తున్న కృషికి, చేసిన కృషికి తగిన గుర్తింపు గౌరవం లభిస్తాయి. ఇతరుల అభిప్రాయాలను ఖాతరు చేయకుండా స్వంతంత్రించి ఒక శుభకార్యాన్ని పూర్తి చేస్తారు. బరువు, బాధ్యతలు దించుకోవడానికి శక్తివంచన లేకుండా కృషి చేసి విజయం సాధించగలుగుతారు. స్థిరాస్తుల విషయంలో వివాదాలు ఏర్పడతాయి. పెద్దలు మీకు అనుకూలంగా వ్యవహరిస్తారు. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన సంవత్సరం ఇది. సమాజంలోనూ,సంస్థలోనూ, యథాలాపంగా జరిగిన సంఘటనలు మీ ప్రాధాన్యతను పెంచుతాయి. మధ్యమధ్యలో సంతానానికి సంబంధించిన విషయాలు కోపానికి గురి చేస్తాయి. స్పెక్యులేషన్ వైపు మనస్సు లాగుతుంది. ఇది లాభించే అంశం కాదు. స్త్రీల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. విమర్శలకు ఆస్కారం ఉన్న బాధ్యతలు పనులు తప్పుక పోవచ్చు. కీలకమైన అధికారి ఒకరు మీ పట్ల ద్వేషంతో మరొకరిని అందలం ఎక్కించే ప్రయత్నం చేస్తాడు. అయితే సాంకేతిక కారణాల వల్ల ఈ విషయం మరుగున పడుతుంది. సెల్ఫ్ డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు అవసరం. ఈతలు, సాహసకృత్యాలు వంటి వాటికి దూరంగా ఉండడం చెప్పదగిన సూచన. మీ వ్యక్తిగత విషయాలు, కుటుంబ విషయాలను ప్రచారం చేసి ప్రతిష్టను దెబ్బతీసే వ్యక్తులను దూరంగా ఉంచుతారు. చిన్నచిన్న గృహ కలహాలు ప్రతిష్ఠను బాగా దెబ్బ తీస్తాయి. వీలైనంత వరకు సర్దుకుపోవడానికి ప్రయత్నించండి. మీ ఇంటి వాతావరణం పిల్లలపై వ్యతిరేక ప్రభావం చూపకుండా జాగ్రత్త వహించండి. కార్యాలయంలో, సమాజంలో, ఇంట్లో మీరు పని చేసుకుంటూ ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలిగించకపోయినా కోరి తగాదాలు పెట్టుకునే వారి మనస్తత్వం మిమ్మలను బాధిస్తుంది. దూరప్రాంతాలకు సంబంధించిన విషయ వ్యవహారాలు అనుకూలిస్తాయి. విద్యను అభ్యసించడానికి తగిన మంచి అవకాశాలు కలిసివస్తాయి. అన్యభాషలలో ప్రావీణ్యత ఏర్పడుతుంది. చెవి,ముక్కు గొంతు సంబంధమైన ఇబ్బందులు ఎలర్జీ ప్రాబ్లమ్స్ సంభవం. విదేశాలలో ఉన్న మీ ఆత్మీయుల నుంచి ఆర్ధిక సహాయం అందుతుంది. మీరు కూడా మీ రక్తబంధువుకు, స్నేహితునకు రహస్యంగా ఆర్ధిక సహాయం చేస్తారు. సన్నిహితమైన స్త్రీతో విభేదాలు సంభవిస్తాయి. మాట పట్టింపు వలన కొన్ని ఆర్ధిక ప్రయోజనాలు వదులుకుంటారు. దీర్ఘకాలిక ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని నూతన వ్యాపార ఒప్పందాలు చేస్తారు. సంతానం లేని వారికి నూతన వైద్య విధానాలు అనుకూలిస్తాయి. పోటీ పరీక్షలలో అతి కష్టం మీద విజయం సాధిస్తారు. అయితే ఇందుకు సంబంధించి సాంకేతిక పరమైన ఇబ్బందులు రావచ్చు. సమాజంలో ఉన్నత స్థానాలలో గౌరవ స్థానాలలో ఉన్నవారు మీపట్ల అన్యాయమైన తీరుపులు చెబుతారు. పక్షపాత ధోరణిలో వ్యవహరిస్తారు. సమాజంలో అందరికీ లభిస్తున్న సమన్యాయం మీ విషయములో లోపిస్తుంది. ఉద్యోగపరంగా ప్రమోషన్‌లు లభిస్తాయి. బదిలీ విషయం కొంత వివాదాస్పదం అవుతుంది. మీ అభిప్రాయాలకు, సిద్ధాంతాలకు మనస్సాక్షికి వ్యతిరేకంగా కొందరికి సహాయపడతారు. ఇబ్బందుల నుండి బయటపడవేస్తారు. మీ ఆత్మీయులను చూడడానికి దూరప్రాంత ప్రయాణం చేస్తారు. ఆర్ధిక వ్యవహారాలలో జీవితభాగస్వామి తోడ్పాటు మీకు వెసలుబాటు కలిగిస్తుంది. చిన్నచిన్న నిర్మాణపు విషయాలకు పన్నులు కట్టడానికి ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. ఖర్చు మీ అంచనాలను దాటి ఉంటుంది. ఆత్మగౌరవం, ఆత్మాభిమానం తాత్కాలిక ప్రయోజనాలకన్నా ముఖ్యమని భావించి ఆ విధంగానే ప్రవర్తిస్తారు. మీ విధానాలు, మాటలు కఠినంగా ఉన్నా.. అవి ఖచ్చితమని భావించి సన్నిహితులు అర్ధం చేసుకుంటారు. చాలా సందర్భాలలో మీ మౌనము, సహనము మేలు చేస్తాయి. కొందరితో ఏర్పడిన సంబంధ బాంధవ్యాలను తెంచుకోవాలని ప్రయత్నం చేసినా అవి ఫలించే అవకాశాలు లేవు. పేరు ప్రఖ్యాతల కోసం మానసికంగా అలసట, పనిభారం ఆర్ధిక భారాలను భరిస్తారు. మీ కృషికి తగిన కీర్తి లభిస్తుంది. కార్యాలయంలో ఆధిపత్యం కొరకు కొన్ని సవాళ్ళు ఎదురవుతాయి. కొందరి ప్రవర్తన ఇష్టం లేకపోయినా అభ్యంతరకరంగా ఉన్నా మౌనం వహిస్తారు. సమయం కొరకు నిరీక్షిస్తారు. ఒక వర్గాన్ని విడదీసి కొంతమంది వ్యక్తులను మీ వైపుకు మలచుకుంటారు. స్థిరత్వం ధైర్యం వలన చాలా ఫలితాలను అనుకూలంగా సాధిస్తారు. వాహన సంబంధిత విషయాలు స్థిరాస్తి సంబంధిత విషయాలు కలిసి వస్తాయి. ముఖ్యమైన పనులు వాయిదా వేసి చిన్ననాటి స్నేహితులను కలుసుకొని కాలాన్ని ఆనందంగా గడుపుతారు. మనస్సు విశ్రాంతి కోరుకుంటుంది. అయితే! కాలము, మీ పరిస్థితులు,అందుకు అనుకూలించవు. మీరు అభిమానించే వ్యక్తులు ఇబ్బందులలో పడతారు. ఇది మీ మానసిక వేదనకు కారణమవుతుంది. మాట మీద నిలబడే వ్యక్తిగా మీకు ప్రఖ్యాతి లభిస్తుంది. మీకు మాట ఇచ్చిన వారు మాత్రం వాయిదాలతో కాలక్షేపం చేస్తారు. అనుకూలమైన ఆర్డర్లు, ముఖ్యమైన పత్రాలు చేతికి అందుతాయని రూఢీగా తెలుస్తుంది. ఇష్టదేవతా ప్రార్ధనలు పూజలు చేస్తారు. ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తారు. ఆరోగ్యపరమైన విషయాలలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సంవత్సర ద్వితీయార్ధంలో ఆర్ధిక వ్యవహార లావాదేవీలు ఏ దిశలో వెళుతున్నాయో గ్రహించడం కష్టం అవుతుంది. స్వయం కృతాపరాధాలు, పొరపాటు నిర్ణయాలు నోరుజారుట వంటివి సంభవించకుండా మీరు జాగ్రత్తపడాలి. ఇందువల్ల నష్టం సంభవించే అవకాశం ఉంది. గ్రహణ జాగ్రత్తలు తీసుకోండి. అధికంగా శ్రమించి నూతన కార్యక్రమాల గురించి స్పష్టమైన అవగాహనకు వస్తారు. దూరమైనారని భావించిన వర్గం తిరిగి చేరువ అవుతుంది. మీరంటే ఇష్టపడే వ్యక్తుల పేరు మీద, సంతానం పేరు మీద కొంత

**తల్లిని దైవంగా పూజించువానికి భూమి మీద సకల సంపదలు లభిస్తాయి.**

పెట్టుబడి పెడతారు. ఆత్మ విశ్వాసం బలపడుతుంది. పద్ధతిగా నడుచుకోవటం వల్ల మీ భాగస్వాములు, సన్నిహితులు మిమ్ములను తప్పుపట్టే స్థితిలో ఉండరు. అయితే మీ వైపు ఏతప్పు దొర్లుతుందా అని ఆసక్తిగా ఎదురుచూసే వర్గం మాత్రం ఉంటుంది." కాలమంతా మీకు అనుకూలంగా ఉన్నట్లు భవిష్యత్తు బంగారు బాటగా ఉన్నట్లు అనిపిస్తుంది. అంతలోనే ఏదీమన చేతిలో ఉండదు. అదృష్టం కలిసి రావాలని అనుకుంటారు. ఈద్వంద్వ ఆలోచనలలో పడి నలిగిపోతారు. ఎటూ తేల్చుకోలేక పోతారు. ఏదైనా ఛమత్కారం జరిగి ఆకస్మిక అదృష్టం కలిసి రావాలని కలలు కంటారు. కలల లోకంలోనే ఆనందంగా విహరిస్తూ... వాస్తవ ప్రపంచానికి దూరంగా ఉంటారు. ఈ విపరీత ధోరణికి కారణం తెలుసుకోవాలని కూడా ఆనుకోరు. అల్లా ఉద్దీన్ అద్భుత దీపం కోసం అన్వేషిస్తూనే ఉంటారు." ప్రేమ వ్యవహారాలకు సంబంధించిన విషయ వ్యవహారాలలో మానసిక అశాంతికి లోను అవుతారు. ఒకప్పుడు ఎంతో గొప్పగా భావించి సంతోషంగా ధైర్యంగా చేసిన కార్యక్రమాల విషయంలో ఇప్పుడు పొరపాటు చేసామన్న ఆలోచన మనస్సులో మెదలుతుంది. ఇది మీ ఆలోచనా విధానంలో తప్పుకాదు. మారినటువంటి కాలమే దీనికి కారణం. క్రమశిక్షణ లోపించకుండా జాగ్రత్త వహిస్తారు. సంయమనంతో, ఓర్పుతో అన్ని విషయాలను గ్రహించి మీకు ఉపయోగపడే అంశాలను వ్యక్తులను ఎంచుకొంటారు. భవిష్యత్తులో ఉపయోగపడే సంస్థలు, వ్యక్తుల అభిమానం అనుబంధము, వారి స్థాయి ఎలాంటిది అనే విషయాలు తెలుసుకుంటారు. మీ నిర్ణయాలు సరియైనవేనని మీ ఆత్మీయ సహచర వర్గం మెచ్చుకుంటారు. మీరు మీ కోసం తీసుకునే నిర్ణయాలను సమర్థించుకొంటారు. దానికోసం ఎంతయినా పోరాడతారు. అయితే ఇతరుల కోసం మీరు తీసుకున్న నిర్ణయాలకు, విమర్శలు ప్రశ్నలు ఎదుర్కోవటం కష్టతరం అవుతుంది. కొన్ని తప్పుడు లెక్కలు, అబద్ధాలు మీ దృష్టికి వస్తాయి. మీ అంచనాలకన్నా మీ ఇంటిలోని వారి ఊహే నిజమవుతుంది. కోర్టు వెలుపల మధ్యవర్తిత్వం సమస్య పరిష్కారానికి ప్రత్యర్థి వర్గం మిమ్ములను ఆశ్రయిస్తుంది. చట్టమా లేక నైతిక ధర్మమా అనే నిర్ణయాన్ని తీసుకోవలసి ఉంటుంది. నూతన కార్యక్రమాల గురించిన ఆలోచనలు, చర్చలు వాస్తవ రూపంలోకి వస్తాయి. ప్రింటింగ్, స్టేషనరీ, ఆహారధాన్యాలు, ఎరువులు, వ్యవసాయ, వైద్యం, విద్య డిస్ట్రిబ్యూషన్ వ్యాపారస్తులకు అనుకూల కాలం. స్వగృహ ప్రాప్తి కలుగుతుంది. క్రీడలలో రాణిస్తారు. వృత్తి వ్యాపారాల పరంగా సమయస్ఫూర్తి అవసరమవుతుంది. సమాధానాలు, పరిష్కారాలు లేని కొన్ని విషయాలు సమయస్ఫూర్తితో నిబ్బరంతో వ్యవహరించి ప్రయోజనాలు కాపాడుకుంటారు. విశేషించి అన్ని పనులు సకాలంలో నిర్వహిస్తారు. దానికే ప్రధాన్యతనిస్తారు. అనుభవం చాలా విషయాలు శ్రమ లేకుండా నడిపిస్తుంది. రాబోయేకాలంలో చెల్లించ వలసిన ధనం గురించి ఇప్పుడే సంఘర్షణ పడవద్దు. శాశ్వత ప్రయోజనాలు చేకూర్చే పత్రాల మీద సంతకాలు చేస్తారు. ఆత్మీయత, అనుబంధాలు, మంచి మాటలతో గొప్పగొప్ప కార్యక్రమాలు సులువుగా సాధించవచ్చునని నిరూపిస్తారు. ముఖ్యమైన కాగితాలను, రశీదులను, జీవోలను భద్రపరచుట చెప్పదగిన సూచన. మొత్తం మీద ముక్కుసూటిగా ప్రవర్తించరు. లౌకికంగా ప్రవర్తిస్తారు. భాగస్వాముల నుండి మీరు ఆశించిన ఫలితాలు లభించవు. కీలకమైన విషయాలలో స్త్రీల సలహాలు తీసు కుంటారు. వృత్తి ఉద్యోగాలలలో ఉన్న ఒత్తిడి వల్ల గృహ సంబంధిత విషయాలను కొన్ని నిర్లక్ష్యం చేస్తారు. జీవితభాగస్వామితో, సంతానంతో కలిసి పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. సంవత్సరాంతంలో అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న కార్యక్రమాలు పూర్తి అవుతాయి. అతికష్టం మీదనే పెండింగ్‌లో ఉన్న ఆర్డర్లు వస్తాయి. ప్రతికార్యక్రమము పురోగతిలో ఉన్నా ఏదో ఒక మెలిక ఏర్పడుతుంది. అయితే చెప్పుకోదగిన నష్టం మాత్రం రాదు. మీ ప్రత్యర్థి వర్గం వారు, వైరి వ్యాపా రస్తులు, సహోద్యోగులు కొద్దిగా పురోగతి సాధించినా అది తాత్కాలికమే. మీరు పోల్చి చూసుకోవలసిన అవసరం ఎంత మాత్రం లేదు. ప్రతి నిత్యమూ అష్టమూలికా తైలముతో దీపారాధన చేయుట, నాగసింధూరం, ధరించుట, సర్వరక్షాచూర్ణంతో స్నానం చేయుట చెప్పదగిన సూచన. సూర్యచంద్ర గ్రహణాలు ఏర్పడినప్పుడు సర్వసూక్త సహిత మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించండి. గురు,శుక్రమౌఢ్యములు, ఏర్పడినప్పుడు అప్రమత్తంగా ఉండండి. ఈ రాశివిద్యార్థినీ, విద్యార్థులు సరస్వతి తిలకం, మేధాదక్షిణామూర్తి రూపు ధరించుటమేలు.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈరాశిలో జన్మించిన స్త్రీలకు చాలా అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. సాధారణమైన విద్యలలో, సాంకేతిక విద్యలలో, వైద్య విద్యలలో రాణిస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తారు. ప్రైవేటు కంపెనీల ఇంటర్వ్యూలలో ప్రతిభ చూపుతారు. కానీ ఫలితాలు ఆలస్యంగా వస్తాయి. కుటుంబంలోని అప్రశాంత వాతావరణం అభివృద్ధికి ఆటంకంగా మారుతుంది. ఇష్టపడ్డ వ్యక్తులను మీ జీవితంలోకి ఆహ్వానించాలన్న మీ ప్రయత్నాలు పెద్దగా ఫలించవు. కుల వర్గమత విచక్షణలు మీపై ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అన్నీ విషయాలలోనూ ప్రభావం చూపుతాయి. బంధువుల ప్రోత్సాహం గురువుల ప్రోత్సాహం లభిస్తుంది. సమాజంలో పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. స్వయం శక్తితో మీకు మీరుగా నిలబడగలుగుతారు. మీపై ఆశలు పెంచుకున్న పెద్దలకు అన్ని విధాలుగా అండదండగా ఉంటారు సహోదర, సహోదరీ వర్గానికి ఎక్కువగా సహాయపడలేక పోయామన్న చింత మిగులుతుంది. విలువైనటువంటి విజ్ఞానదాయకమైనటువంటి పుస్తకాలను కొనుగోలు చేస్తారు. సేకరిస్తారు. ఆర్థిక పరమైన విషయాలలో ఆత్మీయులతో విభేదాలు వస్తాయి. ముఖ్యమైన ఆత్మీయులతో చట్టపరంగా విడిపోయే అవకాశం ఉంది. మీ ప్రమేయం వల్ల మీ చొరవ వల్ల కొన్ని దీర్ఘకాలిక విభేదాలు సమసిపోతాయి. మీ చొరవతోనే ఒక శుభకార్యం ఘనంగా జరుగుతుంది. క్షుద్ర రాజకీయాలను అధిగమించి కళలు,రాజకీయ రంగాలలో రాణిస్తారు. మీరు ఒకదారిని అనుసరిస్తూ వెళుతుంటే.... మీ వాళ్ళు మరొకదారికి లాగుతారు. ఆర్థికంగా కొంత సాహసవంతమైన నిర్ణయాలు తీసుకోవలసి వస్తుంది. విదేశాలకు సంబంధించిన విషయాలలో కొన్ని సాంకేతికపరమైన ఇబ్బందులు చోటుచేసుకుంటాయి. ఉద్యోగం చేసే వారికి ప్రమోషన్‌లు బదిలీలు సంభవిస్తాయి. విద్యారంగంలో రాణింపుకు నూతన కోర్సులు నేర్చుకోవడానికి ఎటువంటి ఇబ్బంది కలుగదు. జూన్ తదుపరి ఆర్థిక స్థితి మానసిక స్థితి కొంత మెరుగుపడుతుంది. కుటుంబ పరిస్థితులలో ఆకస్మికంగా మీకు అనుకూల మార్పులు ఏర్పడతాయి. అవివాహితులకు వివాహం నిశ్చయమవుతుంది. సంతానం లేని వారికి పుత్ర సంతాన ప్రాప్తి కలుగుతుంది. వైద్యపరంగా సంతాన ప్రాప్తికి చేసే ఆధునిక ప్రయోగాల అవసరం లేకుండా పోతుంది. బాధ్యతారహితంగా ప్రవర్తించే వారి ప్రవర్తన ఆందోళన కలిగిస్తుంది. ఎన్ని విధాలుగా మార్చాలని ప్రయత్నించినా మార్పురాదు. టీ.విలు వినోద సాధనాలు మీ మీద ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ప్రభావం చూపుతాయి. ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకొనటానికి మీరు చేసే ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తాయి. తల్లివైపు బంధువులతో ఆత్మీయత ఏర్పడుతుంది. క్రీడారంగంలో నిరుత్సాహమైన వాతావరణం ఏర్పడుతుంది. అందరూ వద్దంటున్నా మానవతా దృక్పథంతో జాలిపడి ఆపద గట్టెక్కించి ఒక ఉన్నత స్థానం కల్పించడం ఆనాడు చేసిన చర్య. దానికి జీవితాంతం సంతోషించవలసిన పరిస్థితి తప్ప బాధపడవలసి వస్తుందని ఊహించరు. విధి విచిత్రం చేసిన పనికి సహాయానికి విచారించవలసి రావడం మింగుడుపడని అంశంగా మారుతుంది. స్త్రీకి స్త్రీయే శత్రువన్న నానుడి నిజం కావడం కాకతాళీయం. బాధాకరం. భృగుపాశుపత హోమం చేయించండి. అష్టమూలికా గుగ్గిలంతో ఉదయం సాయంత్రం ధూపం వేయండి. ఇవి చెప్పదగిన సూచనలు.



# తులారాశి ఫలితములు

| ఆదాయం-8 | వ్యయం-11 | గౌరవం-1 | అగౌరవం-7 |
|---|---|---|---|

**చిత్త 3,4 పాదములు, స్వాతి 1,2,3,4 పాదములు, విశాఖ 1,2,3 పాదముల యందు పుట్టినవారు "రా, రి, రూ, రే, రో, త, తీ, తూ, తే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు తులారాశికి చెందినవారు.**

## 2008-2009 సంవత్సర ఫలితములు

ఈ రాశివారికి ఈ సంవత్సరము ప్రధానమైన విషయాలు బాగున్నాయి. ఏకాదశంలో శనిగ్రహ సంచారం, తృతీయ, చతుర్ధ స్థానాలలో గురుగ్రహ సంచారం, రాహుకేతువుల సంచారం, గురు శుక్ర గ్రహముల మౌఢ్యమి, సూర్యచంద్రగ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఈ సంవత్సరం ఆర్థికంగా చాలా బాగుంది. ధనాన్ని ధనంతోనే సంపాదిస్తారు. వృత్తి ఉద్యోగాల పరంగా చెప్పుకోదగిన స్థాయిలో అభివృద్ధి కనబడుతుంది. మానసికంగా కఠినమైన నిర్ణయాలు తీసుకొని క్రమశిక్షణాయుతమైన జీవితానికి అలవడుతారు. మొండి మనిషిగా కుటుంబ సభ్యులు, బంధువులు ముద్ర వేసినా అనుకున్నది సాధించే వరకు విశ్రమించరు. అధికంగా శ్రమిస్తారు. నిజాయితీ పరులైన వ్యక్తుల వల్ల లాభపడతారు. దూకుడు మనస్తత్వాన్ని అదుపులో ఉంచుకోవాలి. సాధించబోయే విజయం గురించి చేతికి రాబోతున్న ప్రయోజనాల గురించి ముందుగా ప్రచారం పనికి రాదు. అసూయ, ద్వేషాల వాతావరణంలో లౌకింకంగా ప్రయోజనాలను రక్షించుకోగలుగుతారు. స్థిరాస్తుల వృద్ధికి ప్రాముఖ్యతను ఇస్తారు. అనుకున్నవి చాలా వరకు కొనుగోలు చేస్తారు. రియల్ ఎస్టేట్ వంటి స్పెక్యులేషన్ వ్యాపారాలు లాభిస్తాయి. సువర్ణ ఆభరణాల జాగ్రత్త విషయంలో అప్రమత్తంగా ఉండాలి. కోర్టు వ్యవహారాలలో విజయం సాధిస్తారు. కొన్ని విషయాలు లాభసాటిగా కోర్టు బయట పరిష్కరించుకోగలుగుతారు. వివాహాది శుభకార్యాల విషయంలో తామరాకు మీద నీటి బొట్టులాగా అంటీ అంటనట్టుగా వ్యవహరిస్తారు. నైతిక బాధ్యతలు విస్మరించారని మీపై ఆరోపణలు వచ్చినా నిందలు మోసే ఓపిక లేక నైతిక బాధ్యతల జోలికి పోరు. స్త్రీలతో విభేదాలు సమసిపోతాయి. ఆరోగ్యకరమైన కుటుంబ వాతావరణంలో అభివృద్ధి సాధించగలుగుతారు. అనారోగ్య బాధలు తగ్గుముఖం పడతాయి. తృతీయ స్థానంలో సంచరిస్తున్న గురుగ్రహ కారణం చేత సంవత్సర ప్రథమార్ధంలో సహోదర, సహోదరీ వర్గంతో, బంధువులతో విభేదాలు సంప్రాప్తిస్తాయి. వాహనం మార్పుచేస్తారు. వ్యవసాయ సంబంధమైన ఉత్పత్తుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించి వ్యవసాయ సంబంధమైన లాభం గడిస్తారు. రాత్రి పూట చేసే ఆలోచనలు కలిసి వస్తాయి. అసుర సంధ్యాసమయాలలో తీసుకునే నిర్ణయాలు మంచి ఫలితాలను ఇస్తాయి. ఇనుము, నూనె, నవధాన్యాలు, కెమికల్స్, అలంకార సామాగ్రి, మందులు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, ప్రింటింగ్ స్టేషనరీ, కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు, డిస్ట్రిబ్యూషన్ వ్యాపారం మొదలైనవి లాభిస్తాయి. భాగస్వామ్య వ్యాపారంలో భాగస్వాముల పాత్ర నామమాత్రం అవుతుంది. కర్త,కర్మ క్రియ అన్నీ మీరే అయి వ్యవహరిస్తారు. పెట్టుబడికి కావలసిన ధనాన్ని ధైర్యం చేసి అప్పుచేస్తారు. గడువుకంటే ముందే తీర్చివేస్తారు. సాంకేతిక విద్యారంగంలో అఖండమైన ఖ్యాతిని ఆర్జిస్తారు. విద్య పూర్తి అయిన వెనువెంటనే ఉద్యోగం వస్తుంది. మీ జీవితానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలను వాయిదా వేసుకుంటారు. ఉన్నత విద్యకోసం, కుటుంబం కోసం శ్రమిస్తారు. కొన్ని త్యాగాలు చేస్తారు. కీలకమైన పోటీ పరీక్షలలో నామమాత్రంగా శ్రమపడి మంచి ఫలితాలు సాధిస్తారు. కళా సాహిత్యరంగాలకు మీరు దూరంగా ఉండాలని ప్రయత్నించినా మీ అవసరాన్ని గుర్తెరిగి మీ సన్నిహిత వర్గం మీరు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా చేస్తారు. సహాయం పొంది దూరమైన వర్గం దగ్గర అవుతుంది. మీతో అవసరాలు ముంచుకొస్తున్నాయని వారు గ్రహిస్తారు. మోకాళ్ళకు, పాదాలకు సంబంధించిన నొప్పులు బాధిస్తాయి. కొంతమందికి నడకలో స్వల్పమైన మార్పులు రావచ్చు. సమాజంలో ఉన్నత స్థానాలలో ఉన్నవారు మీపై సవతి ప్రేమ చూపుతారు. మీ ప్రయోజనాలకు గండి కొడతారు. మీ స్థానంలో అసమర్థులను అందలం ఎక్కించేప్రయత్నం చేసి విఫలం అవుతారు. మీ ప్రయోజనాలు సుస్థిరంగా ఉంటాయి. స్త్రీ, వృద్ధులు, పెద్దల ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ వహించ వలసి వస్తుంది. వృత్తి ఉద్యోగాల పరంగా మీ స్థాయి పెరుగుతుంది. బదిలీలవేటు ఉండదు. వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకోవాలన్న ఆలోచనను విరమించుకుంటారు. భూమి సంబంధమైన వ్యాపారాలు, కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన విషయాలు సంవత్సర ప్రథమార్ధంలో లాభిస్తాయి. సంవత్సర ద్వితీయార్ధంలో మరింత లాభిస్తాయి. దండగమారి ఖర్చులు పొదుపుకి గండికొడతాయి. ఆభరణాలు వస్తువుల కన్నా యంత్రాలు, భూములపై పెట్టుబడి అధికంగా పెట్టడం మంచిదని మీరు భావిస్తారు. అడ్వాన్స్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకొన్న, ఓ ఆస్తి వల్ల పరోక్షంగా లాభపడతారు. నష్టానికి గురికాకుండా తప్పించుకోగలుగుతారు. విద్యారంగంలోని వారికి మంచి లాభాలు సంప్రాప్తిస్తాయి. ఫలితాలు కూడా అనుకూలంగా ఉంటాయి. అయితే అపోహలు, నిందలు తీవ్రమైన ప్రచారంలో ఉంటాయి. గుడ్‌విల్‌ను దెబ్బతీసే విధంగా ప్రచారం కొనసాగుతుంది. దూరప్రాంతాలలో ఉన్న వ్యక్తులతో కలిసి ఆస్తులను సమిష్టిగా కొనుగోలు చేస్తారు. లాభాల పంపిణీ సక్రమంగా చేసి మంచి పేరు తెచ్చుకుంటారు. ప్రయాణాలు, ప్రజాసంబంధాలు ఎక్కువగా ఉంటాయి. చిన్న మాట పట్టింపు వల్ల ఓ రాజకీయ నాయకుడితో విరోధం ఏర్పడుతుంది. ఈ విరోధం పట్ల అప్రమత్తంగా ఉండాలి. వృత్తి, ఉద్యోగాల పరంగా మీకు లభించిన స్థానం గురించి ఇతరులు కోర్టును ఆశ్రయించే పరిస్థితి కనిపిస్తోంది. మీతో సన్నిహితంగా ఉంటూ మీ చాటున వెకిలిగా మాట్లాడడం, మీకు సంబంధించిన వ్యక్తిగత రహస్యాలను బహిర్గతం చేస్తున్న వ్యక్తులను కట్టుదిట్టంగా పట్టుకుంటారు. దయలేకుండా వెళ్ళగొడతారు. ట్యాక్సులు వసూలు చేసే అధికారుల వల్ల కృత్రిమంగా ఇబ్బందులు రావచ్చు. మీ ఆదాయ,వ్యయాలకు సంబంధించిన జమాఖర్చులకు సంబంధించిన పుస్తకాలను సరియైన పద్ధతిలో ఉంచుకోవడం మంచిది. విదేశాలకు వెళ్ళటానికి వీసా లభిస్తుంది. పదేపదే అంతర్గత చర్చలు రహస్య చర్చలు చేస్తారు. సమాజంలోని కీలక వ్యక్తులతోటి మంచి సంబంధాలు ఏర్పడతాయి. క్రమంగా అవి వ్యాపార సంబంధాలుగా మారతాయి. మీరు పెద్దగా పట్టించుకోక పోయినా.... సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. సంతానం మీ పట్ల చూపించే అభిమానానికి మనఃసంతోషం కలుగుతుంది. సమాజం పనికిరాదని, వెలివేసిన వ్యక్తులను దగ్గరకు తీస్తారు. వారికి ఒక మంచి మార్గం చూపిస్తారు. ప్రజా సంబంధాలు సంతృప్తిగా ఉన్నప్పటికీ మరింత సంబంధాలు పెంచుకోవటానికి విశేషంగా కృషి చేస్తారు. ఈ సందర్భంగా మీరు వెచ్చించే ధనానికి కుటుంబంలో విమర్శలు వస్తాయి. ఏపని ఎందుకు చేస్తున్నారో! ఒక రూపాయి ఎందుకు ఖర్చు పెడుతున్నారో! మీకు తప్ప ఇతరులకు తెలియనివ్వరు. గతించిన వ్యక్తుల జ్ఞాపకార్థం, దాన ధర్మాలు చేస్తారు. ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులు అవుతారు. దైవకార్యక్రమాలు, దీక్షలు సంతృప్తికరంగా ముగుస్తాయి. దైవ సంబంధమైన వస్తువులు, పూజకు

సంబంధించిన వస్తువులు ఎక్కువగా కొనుగోలు చేస్తారు. జ్యేష్ఠ సంతానం వల్ల కుటుంబానికి మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. వినోద కార్యక్రమాల వల్ల విసుగు కలుగుతుంది. అందువల్ల కుటుంబ వృద్ధికి గండి పడుతుందని భావిస్తారు. ఈ విషయంలో మీది ఒంటరి పోరాటంగానే మిగులుతుంది. సమాజంలోకి వస్తున్న మార్పులకు అనుగుణంగా మీ మనస్తత్వాన్ని మార్చుకోలేరు. ఆధునిక పోకడలకు అనుగుణంగా మనస్సునకు సర్ది చెప్పుకోలేరు. ఇది మీకు కొంత లోటుగా పరిణమిస్తుంది. రాజకీయ పరమైన పలుకుబడి సాగించడానికి అన్ని రకాలుగా వ్యూహాలు పన్నుతారు. ఇవి ఫలించే వ్యూహాలే. గ్రహస్థితి అనుకూలంగా ఉంది. ఆర్థిక స్థితిగతుల పురోగతి గురించి కొన్ని కారణాల వల్ల రహస్యంగా ఉంచుతారు. జీవిత భాగస్వామికి కూడా చెప్పరు. వైవాహిక జీవితంలో స్వల్ప ఒడిదుడుకుల్లు ఏర్పడతాయి. నేర్పుగా గోరంత కొండంతలు కాకుండా జాగ్రత్తను వహిస్తారు. పెద్దలు రాసిన పురాతన డాక్యుమెంట్లలో మీకు అనుకూలమైన అంశాలు బయటకు వస్తాయి. అవి మీకు ఎంతగానో ప్రయోజనం చేకూరుస్తాయి. ఉన్నతాధికారులకు సన్నిహితులు అవుతారు. వారు చేసే తప్పిదాలకు మీరే కారకులని ఇతరులు భావిస్తారు. మీ మాట వల్ల, ప్రమేయం వల్ల, మాకు అన్యాయం జరిగిందని భావించే వ్యక్తులు, విమర్శకులు ఉంటారు. అయితే ఏ విషయంలోనూ మీ పాత్ర నామమాత్రమని మీకు తప్ప ఇతరులకు తెలియదు. ఇనుముతో చేరిన అగ్నివలె నిష్కారణమైన సమ్మెటపోట్లు తప్పవు. ప్రేమ,పెళ్ళి మొదలయిన విషయాలు ఆందోళన కలిగిస్తాయి. ఇందుకు సంబంధించి ఎంత ఒత్తిడి చేసినా మీ అభిప్రాయాన్ని తెలియ చెప్పరు. అయితే మీ ప్రవర్తన మాత్రం అలాంటి విషయాలకు వ్యతిరేకంగా ఉంటుంది. ఆప్తులయిన వారికి కష్టసమయంలో కొంత ధనాన్ని ఋణంగా ఇస్తారు. అందువల్ల దీర్ఘకాలంలో విరోధాలు ఏర్పడతాయి. సొమ్ముచేతికి రాదు. కోర్టులు, పోలీస్ స్టేషన్లు,పంచాయితీలకు దూరంగా ఉండాలని ప్రయత్నిస్తారు. అయితే రక్తసంబంధీకుల వల్ల ఆయా విషయాలలో కొంత జోక్యం చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. రచనా, వ్యాసంగాలు మంచి పేరు ప్రఖ్యాతకు కారణం అవుతాయి. సాంకేతిక రంగంలో ఉన్న వారికి సినిమారంగంలో ఉన్నవారికి నూతన అవకాశాలు కలిసి వస్తాయి. మీ " స్వయం కృతాపరాధం వల్ల, నోటి దురుసుతనం వల్ల ప్రాణానికి ప్రాణము, మీ హృదయము అనుకున్న మీ ఆత్మీయున్ని దూరం చేసుకుంటారు. అతను మీ శతృవర్గంతో చేరి మీకు హాని కలిగిస్తాడని అనుకుంటారు. మీ తొందరపాటుకు మీరు ఎంతగానో బాధపడతారు. అయితే దైవానుగ్రహం వల్ల మరో ఆత్మీయునితో రాయభారం నడిపి తిరిగి సఖ్యతను ఏర్పరచుకుంటారు. దీర్ఘంగా ఆలోచించి గత అనుభవాలను నెమరు వేసుకుని ఒకటికి పది సార్లు మీలోని లోపాలను సరిదిద్దుకోవాలనుకుంటారు. కానీ ఆచరణలో అమలు చేయలేక పోతారు. పదేపదే విఫలమవుతారు." ఒక నెల వృత్తి ఉద్యోగాల పరంగా ఒడిదుడుకులు తీవ్రంగా ఇబ్బంది చేస్తాయి. నిష్కారణమైన వేధింపులు, అసూయ మానసిక ప్రశాంతతను చెడగొడతాయి. అయితే మీ పేరు ప్రతిష్ఠలను మాత్రం దెబ్బతీయలేవు. ఉద్యోగంలో నిపుణత, నైపుణ్యం, సామర్థ్యం మరింత వృద్ధిచేసుకుంటారు. ఎవరు మానసికంగా మనస్సులోకి తీసుకోకపోవడం పైకి మాత్రం అభిమానించడం సర్వసాధారణమైపోతుంది. రహస్యంగా ఆర్థిక పత్రాలు కొన్ని డాక్యుమెంట్స్ దాచి పెడతారు. ఎన్ని విధాలుగా సంయమనం పాటించినా రెచ్చగొట్టేవారితో సంయమనం పాటించడం కష్టం అవుతుంది. యూనియన్స్, క్లబ్స్, సామాజిక సేవా కేంద్రాలు, క్రీడా సంఘాలు, సాంస్కృతిక సంఘాలు మీకు అనుకూలంగా ఉంటాయి. స్వగృహ యోగ్యత ఉంటుంది. సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. సాధ్యమైనంత వరకు సెల్ఫ్‌డ్రైవింగ్ తగ్గించండి. సెంటిమెంటు వ్యవహారాలు మానసిక ప్రశాంతతను దెబ్బతీస్తాయి. అయిన వాళ్ళను ఒప్పించలేక, వాళ్లు చెప్పిన పనులు చేయలేక సతమతమవుతారు. మొండివాడు రాజుకన్నా బలవంతుడన్న సామెత గుర్తుకు వస్తుంది. మధ్య వర్తిత్వం చేయడానికి ఇష్టపడరు. మీ సలహాలు నైపుణ్యము ఇతరులకు ఉపయోగపడతాయి అందుకుగాను మీకు రావలసిన ప్రతిఫలము కొద్దికొద్దిగా చేతికందుతుంది. న్యాయబద్ధంగా రావలసిన ధనం వాయిదాల పద్ధతిలో డొనేషన్‌లు స్వీకరించినట్లుగా తీసుకోవలసి వస్తుంది. వ్యాపార లావాదేవీలలో భాగస్వాములు పరోక్షంగా లాభం చూసుకొని సామూహిక సంస్థాగత ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తారు. సహజీవనం కొనసాగించవలసిన వ్యక్తుల విషయంలో విప్లవాత్మక నిర్ణయాలు తప్పవు. ప్రభుత్వ ప్రయివేటు, సంస్థల అవార్డులు లభిస్తాయి. ఈ రాశివారు సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించడం, నిత్యం నాగసింధూరం ధరించడం, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగినది. గురు,శుక్రమౌఢ్యములు వచ్చినప్పుడు జాగ్రత్తలు వహించాలి. ఈ రాశి విద్యార్థినీ,విద్యార్థులు సరస్వతీ తిలకంను, మేధాదక్షిణామూర్తిరూపును ధరించడం మరింత మంచిది.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈరాశిలో జన్మించిన స్త్రీలకు సంవత్సర ప్రథమార్థ కన్నా ద్వితీయార్థం అనుకూలంగా ఉంటుంది. విద్యారంగంలోని అన్ని విభాగాలలోనూ రాణిస్తారు. సాంకేతిక విద్యలో విశేషంగా రాణిస్తారు. మీ తెలివితేటలతో సామర్థ్యంతో కుటుంబాన్ని పురోగమనంలో నడుపుతారు. అయితే అన్ని విషయాలలోనూ మీ పెత్తనం అధికమయిందన్న ఆరోపణలు అధికమవుతాయి. బంధువులతో నూతన బంధుత్వం కలుస్తుంది. జ్యేష్ఠ సంతానం తీసుకునే స్వతంత్ర నిర్ణయాలు మీకు నచ్చవు. బంధువులలో ఉన్న విభేదాలు పొగడటానికి మీరు చేసే కృషి ఫలిస్తుంది. ఉన్నత విద్య అభ్యసించాలన్న అభిలాష నెరవేరుతుంది. ఆర్థికపరమైన సర్దుబాట్లు కొంత చికాకు కలిగిస్తాయి. ఒకరికి తెలియకుండా... మరొకరికి సర్దుబాటు చేయవలసి వస్తుంది. విదేశీయాన ప్రయత్నాలు కలిసి వస్తాయి. వారసత్వం,హక్కులు, ఆస్తి, గౌరవ మర్యాదలకే కాక ఇబ్బందులకు దారి తీస్తాయని గ్రహిస్తారు. వివాదాస్పద అంశాలలో తలదూర్చకూడదని నిర్ణయించు కొంటారు. చాలా విషయాలలో పోరాటం మీది,ఫలితం ఇతరులది అవుతుంది. కుటుంబ పురోగతి కొందరి అసూయకు కారణమవుతుంది. అందువల్ల తక్షణం ఇబ్బంది లేకపోయినా...శుభకార్యాల విషయంలో ఈ అసూయ ప్రభావం చూపుతుంది. ఉద్యోగం లభిస్తుంది. ఆర్థికపరమైన వెసలుబాటు కలుగుతుంది. ఆరోగ్య పరమైన విషయాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఆరోగ్యపరమైన ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. ప్రతిపనికి అనేక మంది సలహాలు తీసుకుంటారు. ఇందువల్ల ఏపని చేయాలో! చేయకూడదో! నిర్ధారించుకోలేని పరిస్థితి వస్తుంది. ముఖ్యమైన నిర్ణయాలు, సంతకాలు, ప్రకటనలు నిపుణుల సహాయ సహకారాలతోనే చేయండి. వీసా లభిస్తుంది. వృత్తి ఉద్యోగాల పరంగా పురోగతి బాగుంటుంది. శారీరక,మానసిక శ్రమ అధికమవుతుంది. ప్రశాంతంగా పదినిమిషాలు వినోదకరమైన కార్యక్రమాలు చూద్దామన్నా ఇబ్బందికరమైన వాతావరణము, దానికి అనుకూలించని పరిస్థితులు ఏర్పడతాయి. బరువు, బాధ్యతలలో భాగం పంచుకోవలసిన వారు ముఖం చాటు వేస్తారు. కొన్ని పుకారులు మానసికంగా ఆందోళన కలిగిస్తాయి. మానవతాతీత శక్తులు పనిచేస్తున్నాయన్న భావన బలపడుతుంది. అందుకు సంబంధించి నటువంటి ఆలోచనలు ఇబ్బంది కలిగిస్తాయి. వివాహాది శుభకార్యాల విషయంలో స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రెండు పడవల మీద ప్రయాణం శ్రేయస్సు కాదని తెలిసినా ఇరువర్గాలతోటి సఖ్యత ఏర్పరచుకుంటారు. సకాలంలో అవకాశాలను వినియోగించుకొనుటకు అవసరమైన ధనము కొద్ది పాటి మాట సహాయము చేసే వ్యక్తులు అందుబాటులో ఉంటారు. వారసత్వ హక్కుల కొరకు పోరాటం, గౌరవ మర్యాదలకు ఇబ్బంది కలిగిస్తుంది. సాహిత్య, సాంస్కృతిక రంగాలలో మీరనుకున్న అంచనాలు నెరవేరతాయి. కుటుంబ పరిస్థితి మెరుగుడటంలో మీ పాత్ర ఎంతో ఉంటుంది. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానం చేయండి. అష్టమూలికా గుగ్గిలంతో గృహంలో ధూపం వేయండి.



# వృశ్చికరాశి ఫలితములు

ఆదాయం-14 వ్యయం-2 | గౌరవం-4 అగౌరవం-7

**విశాఖ 4వ పాదము, అనూరాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ట 1,2,3,4 పాదముల యందు పుట్టినవారు "తో,నా,నీ,నూ,నే,నో,య,యా,యూ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృశ్చికరాశికి చెందినవారు.**

## 2008-2009 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. దశమ స్థానంలో సంచరించు శని, ద్వితీయ,తృతీయ స్థానాలలో సంచరించు గురువు, రాహుకేతువుల సంచారం గురు,శుక్ర గ్రహముల మౌఢ్యమి, సూర్యచంద్రగ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. సంవత్సర ప్రథమార్థంలో వృత్తి ఉద్యోగాల పరంగా ప్రతికూల వాతావరణంలో అనుకూల ఫలితాలు కొంతమేర సాధిస్తారు. విద్య, సాంకేతిక విద్యకు సంబంధించిన అంశాలు బాగుంటాయి. నూతన గృహయోగ్యత ఏర్పడుతుంది. ప్రతికూలమైనటువంటి శనిగ్రహప్రబావం వల్ల సమసిపోయిన సమస్యలు తిరిగి ప్రత్యక్షమవుతాయి. ఆ సమస్యల పరిష్కారానికి అవిశ్రాంతంగా శ్రమిస్తారు. స్వతంత్రించి అప్పటికప్పుడుగా తీసుకునే నిర్ణయాలు ఫలిస్తాయి. కొంతకాలం కుటుంబంలో ప్రశాంతత లోపిస్తుంది. చేస్తున్న ఉద్యోగాలలో కఠినమైన సవాళ్ళను విజయవంతంగా ఎదుర్కొంటారు. అయితే శ్రమకు తగిన ఫలితం గుర్తింపు లభించడం కష్టతరమవుతుంది. మహోన్నతమైన శిఖరాలు అధిరోహించడానికి అవసరమైనటువంటి భాగస్వాములు కరవు అవుతారు. చాలా విషయాలలలో ఒంటరి పోరాటం విజయాలే సంప్రాప్తిస్తాయి. కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన విషయాలు సంవత్సర ద్వితీయార్థంలో బాగుంటాయి. వ్యాపారాంలో కొంత స్తబ్దత ఏర్పడుతుంది. స్థిరాస్తుల భద్రత ఇబ్బందికరంగా మారుతుంది. అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వపరంగా ప్రయివేటుపరంగా రావలసిన బిల్లులు వివాదాస్పదం అవుతాయి. మీ ప్రయోజనాల పరిరక్షణకు కోర్టును ఆశ్రయించవలసి వస్తుంది. వివాదాస్పదమైన ఆర్థిక వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి. వచ్చిన లాభాలలో శ్రమించనటువంటి వారికి భాగం పంచవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. సాటివారు ఎంతగానో ఎదిగిపోతున్నారన్న భావం మనస్సును ఇబ్బందికి గురిచేస్తుంది. వృత్తి ఉద్యోగాల పరంగా కార్యాలయంలో తప్పులు ఎంచేవారు ఎక్కువ అవుతారు. మీరు చేస్తున్న ప్రతి పనికి వివరణ ఇవ్వవలసి రావడం ఇబ్బందికరంగా మారుతుంది. ఉద్యోగపరంగా ప్రమోషన్ లభించినా! బదిలీ జరుగుతుంది. బదిలీ నిలుపుదల చేసుకోవటానికి రాజకీయ పలుకుబడి ఉపయోగించి, అతికష్టం మీద నిలుపుదల చేసుకుంటారు. అమ్ముడుపోని స్థిరాస్తులు గుదిబండగా మారతాయి. వివాహాది శుభకార్యాల విషయంలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. కుటుంబ వ్యవహారాలలలో బంధువుల సలహాలు, జోక్యం అధికమవుతాయి. వాటిని నివారిస్తేగాని కుటుంబంలో ప్రశాంతత ఏర్పడదు. సమయం కోసం ఎదురు చూస్తారు. విద్య కొరకు అధికంగా ధనాన్ని వెచ్చిస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. అభిమానించే వారికోసం ఏదయినా చేయాలని ఎంతగానో శ్రమిస్తారు. ప్రేమ వ్యవహారాలు, పెళ్ళిళ్లు, చికాకు కలిగిస్తాయి. ఇలాంటి విషయాలలో మీకు ఏమాత్రం సంబంధం లేకపోయినా కొన్ని నిందలు మీకు అంటకడతారు. మీ అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పడం వల్ల దీర్ఘకాలికంగా మీకు మేలు కలుగుతుంది. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరం. చెవి,ముక్కు,గొంతు సంబంధమైన ఎలర్జీ ఇబ్బంది పెడతాయి. వైవాహిక జీవితంలో కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. స్పెక్యులేషన్ లాభించదు. వివాదాస్పద మైన కొనుగోళ్ళు, అమ్మకాళ్ళకు దూరంగా ఉండటం మంచిది. మధ్యవర్తి వ్యవహారాల వల్ల పెద్దల తీర్పు వల్ల నష్టపోతారు. ఆంతర్యం చెప్పని అధికారగణం నూతన బాధ్యతలు, ముఖ్యమైన పనులు ఏది చేయాలో, ఏది చేయకూడదో సలహాలు కూడా చెప్పని పెద్దవాళ్ళ మధ్య కత్తిమీద సామువంటి కఠిన బాధ్యతలు నిర్వహిస్తారు. కాలక్రమేణా మీ గురించి అందరికీ అర్థమవుతుంది. శక్తివంతమైన కూటమి క్రమంగా మీకు అనుకూలిస్తుంది. దీర్ఘకాలిక ప్రయోజనాలు రక్షించుకొనడానికి, ఆర్థికంగా నిలదొక్కుకొనడానికి గుడ్‌విల్ పెంచుకొనడానికి కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటారు. వివాదాస్పద వ్యక్తులను, మీ సన్నిహిత వర్గాన్ని దూరంగా ఉంచుతారు. కార్యనిర్వహణకు సామర్థ్యం కలిగిన వారిని దరిజేర్చుకుంటారు. సాన్నిహిత్యం కంటే ప్రయోజనాలు ముఖ్యమని ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారు. ఆర్థిక స్థితిగతులు ఒడిదుడుకులు లేకుండా నిలకడగా ఉంటాయి. దూరప్రాంత ప్రయాణాలు రహస్య చర్చలు లాభిస్తాయి. మనస్సులో విషయాలు చెప్పుకోవడానికి పంచుకోవడానికి ఆత్మీయవర్గం కరువవుతారు. విదేశీ ద్రవ్యం సంపాదిస్తారు. నియమనిబంధనలకు వ్యతిరేకంగా మీ తోటి వాళ్ళు మీకన్నా అధికంగా లబ్ధిపొందుతారు. కొంతకాలం ఈ విషయం మిమ్మల్ని బాధిస్తుంది. తదుపరి మీకు కూడా అదే దొడ్డిదారిలో ప్రయోజనాలు చేకూరుతాయి. న్యాయస్థానాలకు సంబంధించిన విషయాలు చికాకు కలిగిస్తాయి. అబద్ధాలు చెప్పి మధ్యవర్తులు మీ దగ్గర డబ్బు గుంజుతారు. మీ బలహీనతలని సొమ్ము చేసుకుంటారు. డబ్బు దుర్వినియోగం అవుతోందని తెలిసినా.. ప్రయోజనాలు దెబ్బతింటాయన్న భయంతో సొమ్ము చెల్లిస్తారు. భాగస్వాములు మీ పరోక్షంలో సొంతనిర్ణయాలు తీసుకొని వచ్చే లాభాలకు గండికొడతారు. గొప్ప ప్రయోజనాలు పొందవలసిన చోట, స్వల్పప్రయోజనాలతో సరిపెట్టుకోవలసి వస్తుంది. ఓర్పులేని మనుషులతోటి ఇబ్బందులు నష్టాలు వస్తాయి. సంవత్సర ద్వితీయార్థంలో కొంతకాలం అధికారులు మీపై వ్యతిరేకతను పెంచుకుంటారు. రహస్య సమాచారం ఆధారంగా వృత్తి ఉద్యోగాలలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఊహాలోకాలకు తెరదించి వాస్తవికత దృష్టితో విషయాలను పరిశీలించి అర్థం చేసుకుంటారు. ఇది మీకు లాభించే అంశం. పురాతన వస్తు సామాగ్రి కొనుగోలు కొంత వివాదాస్పదం అవుతుంది. మీ నైపుణ్యానికి సంబంధించి సర్టిఫికెట్స్ చేతికి అందుతాయి. రీవాల్యుయేషన్ లాభిస్తుంది. ఆత్మీయులకు కీలక సమయంలో ఆర్థిక సహాయం చేసి విరోధం కొని తెచ్చుకుంటారు. నూతన బాధ్యతలు, ప్రజాసంబంధాలను అభివృద్ధి పరచుకొనుట మీ స్థాయికి తగిన వ్యక్తులతో పోరాటములు, రాని బాకీలు, స్థిరాస్థుల వ్యవహారములు, అమ్మకాలు ప్రతికూల వాతావరణంలోనే ఉంటాయి. వ్యవహారాలను పూర్తిగా సానుకూలపరచుకొనే బలము, బలగము లోపిస్తాయి. ప్రత్యర్థి వర్గానికి దెబ్బతీసే అవకాశాలను మీరే కల్పిస్తారు. అయితే ప్రత్యర్థి వర్గం మీకంటే బలహీనంగా ఉండుట ఆ వర్గంలోని వారిలో కొంతమంది మీ సానుభూతిపరులగుట వలన ప్రత్యర్థి వర్గం చేసే ప్రయత్నాలు ఏవీ మీపై ప్రభావం చూపించలేవు. మీ అభిప్రాయాలలో రాజీధోరణి పట్టువిడుపు, లౌక్యము లేనిదే కార్యసాధన కష్టమని భావిస్తారు. ముఖ్యంగా మీ మీద ఆధారపడిన వారికోసం మీ అభిప్రాయాలను

వీరులలో అర్జునునిది అగ్రస్థానం

మార్చుకొంటారు. సంతానం వల్ల సంతోషం కలుగుతుంది. ప్రేమ, పెళ్ళి, పునర్వివాహము మొదలయిన విషయాలు కొద్దికాలం ఆటంకంగా మారతాయి. సంవత్సర ద్వితీయార్థంలో సాంకేతిక పరమైన ఇబ్బందులను అధిగమించి మీ ప్రయోజనాలను మీరు దక్కించు కొనగలుగుతారు. సంకుచిత మనస్తత్వంగల వ్యక్తులు మీ ప్రయోజనాలకు అడ్డంగా నిలుస్తారు. కృతజ్ఞత లేని వ్యక్తులను పట్టించుకొనవద్దు. తెలిసిన వాళ్ళ ద్వారా కాని, సుపరిచితుల ద్వారా కాని ఆత్మీయవర్గం వల్ల కాని సులభంగా కావలసిన పనులను ఇతరుల ద్వారా ధనవ్యయం చేసి సాధిస్తారు. అయినవాళ్ళను ఆశ్రయించడానికి ఇష్టపడరు. అందుకే ఈ విధంగా చేస్తారు. చాలామంది ప్రశ్నలకు మీ నుండి మౌనమే సమాధానమవుతుంది. అవధులు దాటిన ఆవేశము సహించలేని దుర్మార్గములు మానసికంగా కఠిన నిర్ణయాలు తీసుకునే పరిస్థితిని కల్పిస్తాయి. అందరూ అనుకునే విధంగా కోపము ప్రతీకారము లేని వ్యక్తిగా పైకి మంచిగా కనిపించినా, మీ ఆంతర్యం ఏమిటో మీకు మాత్రమే తెలుస్తుంది. ధర్మబద్ధమైన నిర్ణయాలనే తీసుకుంటారు. అవకాశం వచ్చినా ఎదుటివారికి చెడుపుచేయడానికి ఇష్టపడరు. జూన్, జూలై నెలలో ఆరోగ్యపరంగా జాగ్రత్తలు వహించాలి. మీపేరు చెప్పి అప్పులు చేసే వారు, అప్పులు చేయడం అవి మీకు చెప్పక పోవటం, మీ సిబ్బంది మీద మీకన్నా ఎక్కువగా అధికారం చెలాయించడం పద్ధతి లేకుండా ప్రవర్తించే ఆత్మీయుల ప్రవర్తన ఇబ్బందికరంగా మారుతుంది. స్థాయికి తగని వ్యక్తులను నెత్తికెక్కించుకున్నందుకు తగిన మూల్యం చెల్లిస్తారు. నష్టపోయామని భావించిన ధనం కొంత చేతికి వస్తుంది. సూర్యచంద్ర గ్రహణాలు ఏర్పడినప్పుడు జాగ్రత్త వహించండి. సామూహికమై నటువంటి అంశాలను ప్రస్తావనకు తెచ్చి వ్యక్తిగతమైన ప్రయోజనాలకు ఇబ్బంది తెచ్చుకుంటారు. ధర్మం మనవైపు ఉన్నది అన్న సంతృప్తి మాత్రమే మిగులుతుంది. పన్నులను చెల్లించే విషయంలో జాగ్రత్తలు అవసరము. ఋజువులను, సాక్ష్యములను మీ దగ్గరే ఉంచుకొనండి. చెల్లించిన బిల్లులనే మళ్లీ చెల్లించుట వీటి మీద అప్పీలు వంటివి సూచిస్తున్నాయి. మధ్యవర్తిత్వము నిర్వహించి సమస్యలను రూపుమాపవలసిన బాధ్యతల నుండి తప్పుకుంటారు. అయితే సమస్యలు శృతిమించి రాగాన పడకుండా చేయగలుగుతారు. సుదూరప్రాంత లాభాలకు ఇబ్బంది కలుగకుండా ముందు జాగ్రత్తలు అవసరమవుతాయి. మీకు అనుకూలంగా సిఫారసు చేసిన పత్రము చేరవలసిన చోటుకు చేరుతుంది. "మన అనుకొని ఎవరిని ఆదరించాలి? ఎవరిని నమ్మాలి? అనే ఆలోచనలు సాగుతూనే ఉంటాయి. గత అనుభవాల సారం ఎదుటివారిని అంచనా వేయడానికి సరిపోతుందా? ఎంతగా ఆలోచించినా భూతద్దం పెట్టి వెతికినా ఉపకార బుద్ధికలవారు కంటికి కనబడకపోవడం, ప్రతి విషయానికి కొండంతలుగా ఎదుటివారిని అనుమానించడం మనోప్రశాంతతకు తీరని శాపం అవుతుంది. అనుమానం పెనుభూతమై సానుకూల పడవలసిన విషయాలను కూడా ప్రతికూల వాతావరణంలోనికి తీసుకుపోతుంది. ఈ పరిస్థితి ఏ పనిని కూడా ముందుకు సాగనివ్వదు. ఫలితాలు చేతికి రావు. అనుమానం వీడి, మీ సామర్థ్యంతో చేసే పనిమీద పట్టు సాధించడం వలన ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు." దైవకార్యాలు, దీక్షలు విజయవంతంగా పూర్తి చేస్తారు. దానధర్మాలు చేసే విషయంలో పునరాలోచనలో పడతారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాజకీయ వ్యూహాలు సిద్ధం చేసుకుంటారు. కళాసాంస్కృతిక రంగాలలో కొంతమేరకు విజయాలు నమోదు చేసుకుంటారు. స్పెక్యులేషన్‌కు, సెల్ఫ్ డ్రైవింగ్‌కు వీలైనంత దూరంగా ఉండండి. గృహంలో అశాంతికి ప్రత్యేక కారణం వెతుకనవసరం లేదు. గ్రహణాల కారణంగా ఫలితాలు ఇదే విధంగా ఉంటాయి. మీలో లోపం ఉన్నదనో, తప్పు చేసాననో ఆత్మపరిశీలన అనవసరం, సమయం వృధా. ధర్మం తప్పకుండా మీరు చేసే కృషికి భగవంతుడు తోడ్పడతాడు. దూరంగా ఉన్న ఆత్మీయులు అపార్థం చేసుకున్నామని దరికి చేరే రోజు వస్తుంది. మాటల వరకే మీ కోపాన్ని పరిమితం చేయడం మీకు మేలు కలుగుతుంది. సంవత్సరం చివరిలో ఆర్థిక చిక్కులు తొలగిపోయి, ఆర్థిక స్థిరత్వం ఏర్పడుతుంది. అష్టమూలికా తైలంతో నిత్యం ఇష్టదైవం వద్ద దీపారాధన చేయండి. నాగసింధూరం విధిగా ధరించండి. సూర్యచంద్ర గ్రహణములు ఏర్పడినప్పుడు శివాలయంలో సర్వసూక్తసహిత మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించుకొనండి. విద్యార్థినీ, విద్యార్థులు సరస్వతి తిలకం, మేధా దక్షిణామూర్తి రూపు ధరించడం మంచిది.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈరాశిలో జన్మించిన స్త్రీలకు మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. విలువైన నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆభరణాలు కూడా కొనుగోలు చేస్తారు. విద్యాపరంగా పురోగతి బాగుంటుంది. కుటుంబ సమస్యల వలన, విద్యావ్యవస్థకు కొద్దిపాటి ఆటంకాలు కలిగినా అధిగమిస్తారు. ఉద్యోగం దొరుకుతుంది. ఆర్థికంగా స్థాయి పెరుగుతుంది. మీ పేరు మీద జరిగే వ్యాపారాలు అనుకూల ఫలితాలను ఇస్తాయి. కుటుంబపురోభివృద్ధి కొరకు కృషి చేస్తారు. సంపాదించుకున్న దానిని దాచుకోవాలన్న ఆలోచనే రాదు. ఎవరో ఒకరి కోసం ఖర్చు చేస్తూనే ఉంటారు. సంవత్సర ద్వితీయార్థంలో ఉద్యోగంలో స్థాయి పెరుగుతుంది. ఎంత సన్నిహితంగా ఉన్నా మనసులో మాట చెప్పని మిత్రులతో ఇబ్బందులు తప్పవు. మీ ఇంటిలో మీ సొంత మనుషులు మిమ్ములను నమ్మికకు తీసుకొనక పోవటం చాలా బాధ కలుగిస్తుంది ఆంతరంగిక విషయాలలో జీవిత భాగస్వామి మీ మాటకన్నా ఇతరుల మాటకు విలువ ఇవ్వటం జరుగుతుంది. పుకారులను నమ్మకండి. కంటితో చూస్తేనే నమ్మండి. ఆధ్యాత్మిక రంగంలో అపశృతులు, దొంగస్వామీజీ వలన నష్టపోవడం, వాళ్ళు సూచించినవి కొని నష్టపోవడం జరుగుతుంది. అతీంద్రియ శక్తులు మీ మీద పని చేయడం లేదని గ్రహించండి. విదేశాలకు వెళ్ళాలని చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. కొనుగోలు అమ్మకాల విషయంలో నిపుణుల సలహాలతో పాటు అనేక మంది సలహాలు తీసుకుంటారు. చివరికి మీకు తోచిందే చేస్తారు. స్వగృహ యోగ్యత ఏర్పడుతుంది. కళాసాంస్కృతిక రంగాలలో రాణిస్తారు. మీలో ఉన్న ప్రతిభకు పదును పెడితే మంచి ఫలితాలు వస్తాయి. కాని అందుకు తగిన సమయం దొరకదు. రాజకీయాలకు,స్పెక్యులేషన్‌కు దూరంగా ఉంటారు. దైవ కార్యక్రమాలు, యోగ మొదలయిన వాటిని ఆచరిస్తారు. వైవాహిక జీవితంలో స్వల్ప ఒడిదుడుకులు ఉంటాయి. సర్దుకుపోవడం చెప్పదగిన సూచన. ఆరోగ్యపరంగా స్వల్ప ఇబ్బందులు చోటు చేసుకుంటాయి. మోకాళ్ళ నొప్పులు, ఎలర్జీప్రాబ్లమ్స్ ఇబ్బంది పెడతాయి. పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తారు. ఇతరులపై ఆధారపడకుండా మీ శక్తి సామర్థ్యాలతో ఆర్థిక స్థిరత్వం ఏర్పరచుకుంటారు. వివాహం కాని వారికి వివాహ ప్రాప్తి. ప్రేమ వివాహాలు ఫలించవు. సంతానంలేని వారికి సంవత్సర ద్వితీయార్థంలో సంతాన ప్రాప్తి. మీ ఆరాటాన్ని మానసిక భావాలను అర్థం చేసుకునే వ్యక్తులు కరువవుతారు. వారసత్వపు ఆస్తుల విషయాలు, పంపకాలు వివాదాస్పదం అవుతాయి. వ్యాపారానికి అవసరమయినటువంటి ఆర్థిక పెట్టుబడులను ఏదో ఒక విధంగా అధిగమిస్తారు. ప్రతి పనిలోనూ ఆటంకాలు ఎదురయినా చివరలో అనుకూలిస్తాయి. మీకు ఆత్మవిశ్వాసం తగ్గినట్టుగా అనిపిస్తుంది. బంధువులు, స్నేహితుల సహాయ సహకారాలు లభిస్తాయి. సమాజంలో ఉన్నత స్థానాలలో ఉన్న వారితో విభేదాలు సంభవిస్తాయి. ఉద్యోగపరంగా రెండునెలలు కఠినమైన పరిస్థితులను ఎదుర్కొనవలసి ఉంటుంది. సాధ్యమైనంత వరకు వివాదాలకు దూరంగా కుటుంబాన్ని నడిపిస్తారు. కోర్టు వ్యవహారాలు అనుకూలంగా మలుపు తిరుగుతాయి. సూర్యచంద్రగ్రహణాల ప్రభావం ఉంటుంది. శాంతి చేయించడం అవసరం. వీసా లభిస్తుంది. మీ వాక్చాతుర్యంతో పలుకుబడితో మంచి విజయాలు, లాభాలు పొందగలుగుతారు. నిపుణతతో కూడిన వ్యాపారాలు, అలంకార సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. ఆరావళికుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి.

# ధనుస్సురాశి ఫలితములు

| ఆదాయం-2 | వ్యయం-11 | గౌరవం-7 | అగౌరవం-7 |
|---|---|---|---|

**మూల 1,2,3,4 పా॥లు, పూర్వాషాఢ 1,2,3,4 పా॥లు, ఉత్తరాషాఢ 1వ పాదముల యందు పుట్టినవారు “యే,యో,బా,బి,భూ,ధా,భా,డ,భే” అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు ధనుస్సురాశికి చెందినవారు.**

## 2008-2009 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ ఈ సంవత్సరము ఎక్కువగా అనుకూల ఫలితాలు సూచిస్తున్నాయి. ఆర్థిక వ్యాపార విషయాలు ఆశాజనకంగా ఉంటాయి. వృత్తి ఉద్యోగాలలో పురోగతి సూచిస్తోంది. అదృష్టానికి దగ్గరగా గ్రహస్థితి నడుస్తోంది. భాగ్యంలో శనిగ్రహ సంచారం, లగ్నంలో, ద్వితీయంలో గురుగ్రహ సంచారం, రాహుకేతువుల సంచారం, గురుశుక్ర గ్రహముల మౌఢ్యమి, సూర్యచంద్రగ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. సంవత్సర ప్రథమార్థంలో నూతన గృహ యోగ్యత ఉంది. కొనుగోళ్లు అమ్మకాలలో లాభపడతారు. ప్రాధాన్యతలేని ఉద్యోగం చేస్తున్న వారికి ప్రాధాన్యత గల సీటులోనికి రావటం సంభవం. అధికారుల అనుకూల ఉత్తర్వులు, కోర్టు తీర్పులు ఎంతో ఉశమనం కలిగిస్తాయి. వృత్తి ఉద్యోగాల పరంగా స్థిరమైన స్థానం లభిస్తుంది. సువర్ణ ఆభరణాలు, స్థిరాస్థి వ్యవహారాలు కలిసి వస్తాయి. సంతాన పురోగతి బాగుంటుంది. విద్యా సాహిత్య సాంస్కృతిక రంగాలలో సంతాన పురోగతి బాగుంటుంది. మంచి పేరు ప్రఖ్యాతలు సాధిస్తారు. విదేశీ నివాసం, విదేశాలలో ఉద్యోగం వంటి కీలకమైన అంశాలు కలిసి వస్తాయి. జూలై నుండి ఆర్థిక స్థితిలో స్వల్ప మందగమనం. పెట్టిన పెట్టుబడి లాభాల రూపంలో ఉండిపోవడం సంభవం. విశేషంచి వ్యక్తిగత అవసరాలకు, కుటుంబ అవసరాలకు ఖర్చులు అధికంగా సూచిస్తున్నాయి. మీ దైనందిన జీవితంలో వినూతనమైన మంచి మార్పులు వస్తాయి. కార్యాలయంలో రాజకీయాలు అధికమవుతాయి. వర్గసంబంధమైన రాజకీయాలు చోటు చేసుకుంటాయి. భవిష్యత్తు కార్యక్రమాలకు సంబంధించి ఏకపక్షంగా ఆలోచనల్ని మాని వాస్తవ పరిస్థితిని బేరీజు వేసుకొని అందుకు తగినట్టుగా వ్యవహరించడం ఉత్తమం. ఇతరుల సలహాలు నచ్చితే అమలు చేయండి. సలహాలు ఇతరులు చెప్పలేని వాతావరణం మాత్రం కల్పించవద్దు. పట్టుదలలో, పట్టువిడుపులు మంచికి దారితీస్తాయి. నూతన కొనుగోళ్ళు లాభిస్తాయి. కోర్టుబయట విషయాలు వివాదాస్పదమై తదుపరి మీకు అనుకూలమవుతాయి. వైరివర్గం గుడ్‌విల్‌ను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తారు. భవిష్యత్తులో వ్యాపారానికి ఉపయోగపడే ఓ ఖాళీ స్థలాన్ని రహస్యంగా కొనుగోలు చేస్తారు. యోగాభ్యాసాల ద్వారా ఆరోగ్యం ఎంతో మెరుగవుతుంది. ప్రభుత్వపరంగా ప్రయివేటుపరంగా రావలసిన బిల్లులు ఆలస్యమవుతాయి. లైసెన్స్‌ల రెన్యువల్, సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడుతుంది. ఆర్థిక సంస్థల నుండి, బ్యాంకుల నుండి లోను తీసుకుంటారు. అతికష్టం మీద ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. ప్రాధాన్యత లేనటువంటి సీటుకు తాత్కాలికంగా బదిలీ చేయబడతారు. వృత్తి ఉద్యోగాలపరంగా ఎదురవుతున్న రాజకీయాలను, రాజకీయ పలుకుబడితోనే అధిగమిస్తారు. కుటుంబ వ్యవహారాలలో కొంత అప్రశాంతత ఏర్పడుతుంది. ఎవరిని ఏమీ అనకుండా తలవంచుకొని వెళితే గొడవలు ఉండవు. ఇది ఏమిటని ప్రశ్నిస్తే? గొడవలు తగాదాలు. చిన్నపిల్లలకు కూడా సమాధానం చెప్పలేని పరిస్థితులు ఏర్పడతాయి. కుటుంబంలో సమీప బంధువుల జోక్యం ఈ అప్రశాంత వాతావరణానికి కారణం అవుతుంది. యుక్తిగా వ్యవహరించి వాళ్ళను కుటుంబ వ్యవహారాలకు దూరంగా ఉంచడం మంచిది. విద్యా సంబంధమైన విషయాలు, సాంకేతిక విద్యకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉన్నాయి. మంచి మార్కులు పర్సంటేజి, ర్యాంకులు లభిస్తాయి. విద్య కొరకు ధనాన్ని కూడా ఎక్కువగా ఖర్చు చేయవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. పోటీ పరీక్షలలో ఘన విజయం సాధిస్తారు. తద్వారా మంచి అవకాశాలు కలిసి వస్తాయి. అన్యభాషలు నేర్చుకొనే ప్రయత్నాలు ఫలిస్తాయి. వాటి వలన ఉపయోగాలు ఉంటాయి. ఒకానొక సందర్భంలో మీ ఉద్యోగానికి సంబంధం లేనటువంటి చదువుని ప్రారంభిస్తారు. పెద్దల ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. గతించిపోయిన వ్యక్తుల జ్ఞాపకాలు మధ్యమధ్యలో బాధిస్తాయి. విద్యారంగంలో కృషి చేసే వారికి ఆరంగంలోనే ఉద్యోగం వస్తుంది. వ్యాపార సంబంధమైన విషయాలు నిశితంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటారు. మీ ఆలోచన మీ భాగస్వాములతో చెప్పి వారిని ఒప్పించి మీరు చేసే నూతన వ్యవహారాల వల్ల అధికంగా లబ్ది పొందుతారు. కోర్టు తీర్పులు మీ సంస్థకు అనుకూలంగా వస్తాయి. కోర్టు తీర్పు అమలుకు నోచుకోవడానికి చాలా సమయం పడుతుంది. చాలా సందర్భాలలో మీ మేధస్సు ప్రశంసింపబడుతుంది. వాస్తవిక దృష్టితో ఆలోచించి మేధావులని శక్తి సామర్థ్యాలు కలిగిన వారిని దరిచేర్చుకుంటారు. కులమత వర్గాలకు అతీతంగా శక్తి సామర్థ్యాలకు పెద్దపీట వేస్తారు. ఇది మీకు లాభించే అంశం. ఇతరులపై వచ్చిన నిందలు, ఆరోపణలు ఎంతవరకు వాస్తవమో తేల్చి నివేదిక ఇవ్వవలసిన బాధ్యత మీపై పడుతుంది. సున్నితమైన ఈ అంశంలో వాస్తవాలకన్నా మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్ణయాలు చేస్తారు. మధ్యవర్తుల మాటలు నమ్మి, వాస్తవాలను విస్మరించి, ఓ పొరపాటు సమాచారాన్ని మీరు కూడా ధృవీకరిస్తారు. ఇందువల్ల మీ సన్నిహిత వర్గంగాని, బంధువర్గం గాని నష్టపోయే అవకాశం ఉంది. అదనపు ఆదాయ మార్గాలను అన్వేషిస్తారు. మీ అన్వేషణ ఫలిస్తుంది. నూతన ఆదాయ మార్గాలలో శ్రమించి ప్రయోజనాలు పొందగలుగుతారు. ఎట్టి పరిస్థితులలోను, వ్యక్తిగతప్రతిష్ఠ, కుటుంబ ప్రతిష్ఠ నిలబెట్టుకోవడానికి పట్టుదలగా కృషి చేస్తారు. ఇదే విషయం మీ సంతానానికి కూడా బోధిస్తారు. బాగా చదువుకొని కుటుంబ ప్రతిష్ఠ నిలబెట్టటానికి సంతానం ఉత్సాహంగా శ్రమిస్తారు. కొన్ని ముఖ్యమైన ఆర్థిక అవసరాల కొరకు విలువైన స్థిరచరాస్తులు తాకట్టు పెడతారు. ప్రయాణాలు రహస్యమైన చర్చలు ఫలిస్తాయి. మీ ఓపిక, ఓర్పు, చాలా విజయాలకు కారణమువతుంది. విదేశాలకు వెళ్ళడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థినీ, విద్యార్థులకు విదేశాలలో చదువుకునే అవకాశాలు కూడా లభిస్తాయి. పగటిపూట చేసే ఆలోచనలు కలిసి వస్తాయి. మధ్యవర్తిత్వం చేయడం వల్ల కొన్ని చట్టపరమైన ఇబ్బందులు రావచ్చు. ఆర్థిక పరమైన విషయాలలో మధ్యర్తిత్వం చేయవద్దు. వివాహాది శుభకార్యాల విషయంలో మద్యవర్తిత్వం వహిస్తారు. బాధ్యత అంతా మీపైనే వేసుకుంటారు. మీ ఇంటిలో జరిగే శుభకార్యానికి బంధుమిత్రుల నుండి ఇదేరకమైన సహాయసహకారాలు లభిస్తాయి. ఒక పదవికి సంబంధించి మీ పేరు పరిశీలనలో ఉంటుంది. ఇన్సూరెన్స్ విషయంలో జాగ్రత్త వహించండి. అందుకు సంబంధించిన పత్రాలను కూడా భద్రంగా ఉంచండి. ఖర్చు పెట్టినందుకు తగిన లాభం, శ్రమించినందుకు తగిన ప్రతిఫలం లభిస్తాయి. వైరివర్గం గురించి రహస్య సమాచారం మీ చేతి అందుతుంది. వాళ్లు తప్పుచేసారని నిరూపించే సాక్ష్యాధారాలు కొన్ని మీ చేతికి లభిస్తాయి. తొందరపడకుండా సమయం, సందర్భం కోసం ఎదురు

చూస్తారు. ప్రేమ పెళ్ళిళ్ళకు సంబంధించిన వ్యవహారాలు చికాకు కలిగిస్తాయి. నిర్ద్వందంగా తోసి పుచ్చుతారు. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకొనే వారికి ప్రయత్నాలు ఫలిస్తాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటం చెప్పదగిన సూచన. కొన్ని అమ్మకాలకు సంబంధించిన విషయాలలో విశేషంగా లాభపడతారు. ఋణాలు తీరుస్తారు. తనకాలు విడిపించుకొంటారు. విలువైనటువంటు వస్తువులని, ఆభరణాలని కొనుగోలు చేస్తారు. నూతన వాహనయోగ్యత కూడా గోచరిస్తోంది. అమ్మే ఉద్దేశంతో ఓ స్థిరాస్థిని వృద్ధి చేస్తారు. మీ సహోదర, సహోదరీ వర్గానికి రహస్యంగా మీరు చేసిన సహాయం బట్టబయలు అవుతుంది. అందువల్ల కుటుంబంలో కలతలు వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. గృహం మార్పు చేయటం గాని, మరమ్మత్తులు చేయటం కాని సంభవం. ఆరోగ్యపరమైన విషయాలలో జాగ్రత్తలు వహించడం చెప్పదగిన సూచన. ఎలర్జీ సంబంధిత ఇబ్బందులు ఏర్పడతాయి. పార్శ్వపు నొప్పి కూడా బాధించవచ్చు. కొన్ని ముఖ్యమైన విషయాలకు సంబంధించి బంధువులతో, సన్నిహితులతో తీవ్ర వాగ్వివాదాలు సంభవిస్తాయి. వైవాహిక జీవితంలో స్వల్ప ఒడిదుడుకులు ఏర్పడతాయి. పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది. సంవత్సరాంతానికి ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. వృత్తి ఉద్యోగాల పరంగా స్థిరత్వం కూడా బాగానే ఉంటుంది. ప్రతి పని స్వయంగా చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇతరులను నమ్మి పని పూర్తిగా అప్పగించరు. ఒకవేళ అప్పగించవలసి వచ్చినా మీ పర్యవేక్షణలోనే కార్యక్రమాలు పూర్తి అయ్యే విధంగా చూసుకుంటారు. ఇది ఒక్కటే చెప్పుకోదగిన లోటుగా ఉంటుంది. " జీవిత పాఠశాలలో కష్టాలే పాఠాలు. సమర్థవంతంగా సమస్యలు గట్టెక్కగలగడమే ఉత్తీర్ణత. నిస్వార్థంగా మబ్బును తాకి గాలి వర్షాన్ని కురిపించినట్లు, ప్రతిఫలాపేక్ష లేక సహాయపడే మిత్ర వర్గం, కష్టకాలంలో దూరంగా తప్పుకునే బంధువర్గం, ఈ రెండు వర్గాలు మీకు ప్రతి సందర్భంలోనూ తారసపడుతూనే ఉంటాయి. మీరు విచక్షణా జ్ఞానంతో ఎటువంటి మొహమాటాలకు తావివ్వకుండా ప్రాధాన్యతలను అనుసరించి వ్యవహరించడం వలన లాభపడతారు." దైవకార్యాలు, దీక్షల వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది. పెద్దల జ్ఞాపకార్థం కొన్ని దానధర్మాలు చేస్తారు. కళాసాహిత్య సాంస్కృతిక రంగాలలో రాణింపు వల్ల నూతన ఉత్సాహం కలుగుతుంది. చేబదులుగా ఎక్కువ మొత్తాలను సర్దుబాటు చేయవలసి వస్తుంది. మొహమాటాలను కాదనలేని పరిస్థితి ఏర్పడుతుంది. వస్త్ర,వ్యాపారం, రియల్ ఎస్టేట్ వ్యాపారం, మందులు, ఎరువులు, గృహనిర్మాణ సామాగ్రి తినుబండారాలు, విద్యా సంబంధమైన వ్యాపారాలు, పుస్తక ప్రచురణలు, అలంకార సామాగ్రి, పూజా సామాగ్రి లాభసాటిగా ఉంటాయి. నూనెల వ్యాపారం కూడా కలసి వస్తుంది. స్వల్పకాలిక ట్రాన్స్‌సాక్షన్స్ లాభిస్తాయి. స్త్రీలకు సంబంధించిన విషయాలు విజయవంతంగా పరిష్కరిస్తారు. విమర్శలు ఎదురయినా సెంటిమెంటు వ్యవహారాలు పూర్తి చేస్తారు. సంవత్సరం మొత్తం మీద సెప్టెంబరు నెల అంత ఆశాజనకంగా ఉండదు. మిత్రుల సహకారంతో స్వయంగా నిర్వహించే ధార్మిక కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుంది. అందరినీ మంచి చేసుకునే ప్రయత్నంలో నిజమైన స్నేహితులను దూరం చేసుకొనే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. ఆపదలు, ఇబ్బందులు, నివురుగప్పిన నిప్పులాగా ఉన్నాయని గ్రహించండి. మీకు సహాయం చేస్తామన్న వారు అందుబాటులో ఉండరు. మీకు న్యాయంగా రావలసిన డబ్బు కూడా సమయానికి సర్దుబాటు కాదు. ఇరుగుపొరుగు వారితో నిష్కారణముగా విభేదాలు, ద్వేషాలు వచ్చే అవకాశం ఉంది. వాటిని సరిదిద్దడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. కొన్ని ప్రతిష్ఠాత్మకమైనటువంటి సంస్థలలో సభ్యత్వం కీలక సమయంలో ఉపయోగపడుతుంది. గురుమౌఢ్యమి కాలంలో ముఖ్యమైన విషయాలన్నిటినీ వాయిదా వేయండి. ఆర్థికలావాదేవీలు,లక్కీడ్రాలు, మనీరొటేషన్ స్కీముల వల్ల నష్టపోతారు. దొంగస్వామీజీల వల్ల నష్టపోవడం సూచిస్తోంది. వంశవృద్ధి, మానసిక ఆనందాన్ని కలిగిస్తుంది.

నిత్యం రుద్రకవచం పఠించండి. ప్రతినిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. నాగసింధూరం ధరించండి. గురు, శుక్ర, మౌఢ్యములు, రవి,చంద్రగ్రహణాలు ఏర్పడినప్పుడు జాగ్రత్తలు వహించండి. విద్యార్థినీ విద్యార్థులు సరస్వతీ తిలకం, మేధాదక్షిణామూర్తి రూపు ధరించడం శ్రేయోదాయకం.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈరాశిలో జన్మించిన స్త్రీలకు అత్యంతయోగదాయకముగా ఉంది. సాధారణ విద్యలోనూ, వైద్య విద్యలోనూ బాగారాణిస్తారు. శ్రమకు తగిన ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగం లభిస్తుంది. మీరు కోరుకున్న చోట చదువుకోవడానికి చక్కని అవకాశాలు లభిస్తాయి. విద్యకోసం దివారాత్రులు శ్రమిస్తారు. స్వగృహయోగ్యత ఏర్పడుతుంది. ఇష్టమైనటువంటి వస్తువులు కొనుగోలు చేయగలుగుతారు. అసూయాద్వేషాల వల్ల చిన్నచిన్న విషయాలే చిలికి చిలికి గాలి వాన అవుతాయి. స్వయంగా ఆర్థిక పరిపుష్టి సాధిస్తారు. సంపాదించిన ధనాన్ని కొంత సద్వినియోగం చేస్తారు. మంచికి ఉపయోగిస్తారు. కళాసాహిత్య రంగాలలో ప్రతిభను పెంచుకోగలుగుతారు. ఆత్మీయులతో లేక జీవితభాగస్వాములతో అభిప్రాయభేదాలు వచ్చే అవకాశం ఉంది. ప్రేమ వివాహాలు సఫలం కావు. ఇష్టలేని వ్యక్తులతోటి చట్టబద్ధంగా విడిపోతారు. ఆరోగ్యము, విలువైనటువంటి వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించాలి. జుట్టుకు సంబంధించిన, చర్మరోగాలకు సంబంధించిన జాగ్రత్తలు చాలా అవసరం. పి.హెచ్.డికి సంబంధించిన ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి ఉద్యోగాల పరంగా నూతన అవకాశాలు కలిసి వస్తాయి. జీతం ఆధారంగా ఉద్యోగం నిర్ణయం చేయరు. ప్రదేశం ఆధారంగా ఉద్యోగం నిర్ణయం చేస్తారు. ధనాన్ని పొదుపు చేస్తారు. లాభాలు వచ్చే వాటిలో పెట్టుబడిగా పెడతారు. మీరు వినోదానికి ఎక్కువగా ప్రాధాన్యతనిస్తున్నారని మీపై ఎక్కువగా విమర్శలు వస్తాయి. కొన్ని పుకార్లు తాత్కాలికంగా ఇబ్బంది పెడతాయి. మీరు చేయదలుచుకున్న కార్యక్రమాన్ని నిర్భీతిగా చేయండి. ఎక్కువమంది సలహాలు తీసుకోవద్దు. జీవితభాగస్వామి మాటలు మీరు ఖాతరు చేయుటలేదన్న నిందలు వస్తాయి. మీరు ఎంత సర్దుకుపోయినా వివాదాస్పద వ్యక్తిగానే ముద్రపడతారు. వ్యాపారాలు కలిసి వస్తాయి. మీ పేరుమీద ఇతరులు చేసే వ్యాపారాలు కూడా కలిసి వస్తాయి. మాతృవర్గం వైపు బంధువులకు సహాయం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మీరు కష్టపడి సంపాదించిన సొమ్ముమీద కూడా మీకు అధికారం లేకుండా పోతుంది. మీరు అభిమానించే చిన్నచిన్న వస్తువులు చేజారిపోతాయి. ఇంట్లో చిల్లర దొంగతనాలు ఆశ్చర్యం కలిగిస్తాయి. కీలక సమయంలో సహోదర వర్గం సహాయపడతారు. అన్యభాషలు నేర్చుకోవాలన్న మీ ప్రయత్నాలు నత్తనడక నడుస్తాయి. ఆత్మవిశ్వాసం మనోబలం పెరుగుతుంది. అవకాశవాదులు మళ్లీ దరిచేరతారు. అతికష్టం మీద వాళ్ళను మీ దరిజేరనీయకుండా నిరోధించగలుగుతారు. ప్రతిష్టాత్మకమైన పోటీలలో విజయం లభిస్తుంది. మిమ్ములను అదరించి అభిమానించినటువంటి ఉపాధ్యాయి లను ఆదుకుంటారు. వారు కోరిన సహాయాన్ని చేస్తారు. ఉమ్మడిగా ఏ కార్యకలాపాలు చేపట్టకండి. ఒంటరిగా చేయడమే మంచిది. సీటు బదిలీకి చేసే ప్రయత్నాలు సానుకూలపడతాయి. ముఖ్యమైన డాక్యు మెంట్స్ సరియైన సమయంలో కనబడకపోవడం వల్ల ఇబ్బందులకు గురిఅవుతారు. వీసా లభిస్తుంది. గ్రీన్‌కార్డ్ లభిస్తుంది. గృహ సౌఖ్యం, వాహన సౌఖ్యం ఏర్పడుతుంది. వీలైనంత వరకు విభేదాలకు దూరంగా ఉండండి. మీకు మీరుగా సమస్యను పెద్దది చేయవద్దు. మరొకరు సమస్యను పెద్దది చేస్తే మీరు చేయగలిగినది లేదు. అప్పటికప్పుడు మీరు నిర్ణయం తేసుకోవచ్చు. మీ ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని నిలబెట్టుకోవడానికి ఎంతగానో శ్రమించవలసి వస్తుంది. బహుమతులు కానుకలు వచ్చే అవకాశం ఉంది. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మిదేవిని పూజించండి.

**పండితులకు కీర్తికాంక్ష అధికంగా ఉంటుంది.**



# మకరరాశి ఫలితములు

| ఆదాయం-5 | వ్యయం-5 | గౌరవం-3 | అగౌరవం-3 |
|---|---|---|---|

**ఉత్తరాషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు, ధనిష్ట 1,2 పాదముల యందు పుట్టినవారు “బో, జా, జీ, జూ, జే, ఖా, గా, గీ” అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మకరరాశికి చెందినవారు.**

## 2008-2009 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు సూచిస్తున్నాయి. అష్టమంలో శనిగ్రహ సంచారం,వ్యయంలో గురుగ్రహ సంచారం, రాహుకేతువుల సంచారం, గురు,శుక్ర గ్రహముల మౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణాలు ప్రధాన ఫలితాలను నిర్దేషిస్తున్నాయి. ఆర్థికపరమైన సర్దుబాట్లలో ఎవరిని నొప్పించకుండా అందరికి న్యాయం చేస్తారు. మీకు రావలసిన వడ్డీలు, బిల్లులు పూర్తిగా చేతికి అందవు. కొత్త ఋణాల కోసం ప్రయత్నించి కొంతమేరకు అనుకూల ఫలితాలు సాధిస్తారు. పాత బాకీలు ఇబ్బంది పెడతాయి. వ్యాపారంలో లాభాలు గతంలో కంటే మెరుగ్గా ఉంటాయి. ఖర్చులు అధికం కావడం వల్ల లాభాలు కనిపించవు. నష్టం కలిగించే ఒప్పందాన్ని అతికష్టం మీద రద్దు చేసుకుంటారు. వృత్తి ఉద్యోగాల పరంగా నిరాశకలిగినా సంతానం అభివృద్ధి చెందడం సంతోషం కలిగిస్తుంది. ప్రయోజనం లేని అదనపు బరువుబాధ్యతలు తప్పవు. రావలసిన బాకీలు కొద్దికొద్దిగా వస్తాయి. బంధువర్గంలోని పెద్దలే నవ్వుతూ ద్రోహం చేస్తారు. మీకు వ్యతిరేకమైన తీర్పులు చెబుతారు. ఆర్థికంగా పరిపుష్టి కలిగిన వారికే ఇంకా మేలు చేయాలని అన్యాయమయిన పంచాయితీలు చేస్తారు. వాళ్లను ఎదిరించి, ధిక్కరించి ప్రయోజనం లేదని తెలుసుకుంటారు. వయస్సులో పెద్దవారనే నమ్మకం ఉంచినందుకు మీ పొరపాటుకు ఈ శిక్షపడవలసినదేనని మౌనంగా బాధను దిగమింగుకుంటారు. కాలగమనం ఎప్పుడూ ఒకలా ఉండదు. అలా ఉంటే అది కాలమే కాదు. వివాదాలను నిదానంగా అధిగమిస్తారు. కోర్టుతీర్పులు కొన్ని మీకు అనుకూలంగా వస్తాయి. స్నేహితుల సహాయ సహకారాల వల్ల వ్యాపారంలో లాభించే ఆర్డర్లు వస్తాయి. వ్యక్తిగత స్థాయి ఉద్యోగంలోనూ, వ్యాపారంలోనూ కొద్దిగా పెరుగుతుంది. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లాభపడతారు. ఎంతచిన్న పనికైనా ఒకటికి పదిసార్లు తిరుగవలససి వస్తుంది. పోటీ కార్యక్రమాలలో రాజకీయాలు చోటుచేసుకుంటాయి. కాంట్రాక్టుల వర్క్ ఆర్డర్లు, టెండర్లు సబ్‌లీజ్ కాంట్రాక్టులు ఫలితం తేలకుండా పెండింగ్‌లో ఉంటాయి. గతంలో చేసిన బాకీలను తీర్చమని ఒత్తిడి ఎక్కువ అవుతుంది. తనకాలో ఉంచిన డాక్యుమెంట్లు, వస్తువులు విడిపించి కొన్ని మొండిబాకీలకు సర్దుబాటు చేస్తారు. చిన్నచిన్న ప్రయోజనాలకు సహితం ఎంతో సంతోషిస్తారు. ఉన్నంతలో తృప్తిపడతారు. నిర్మాణమైన కార్యక్రమాలు మెల్లిగా పురోగమనంలో ఉంటాయి. సన్నిహితుడయిన ఆత్మీయుడికి మధ్యవర్తిగా లేక, హామీగా ఉండవలసి రావచ్చు. అదనపు బరువు బాధ్యతలు విసుగుపుట్టిస్తాయి. ఉద్యోగపరంగా, వ్యాపార పరంగా మనసుకు సంతృప్తి లభించదు. వ్యాపార పరంగా వచ్చిన లాభాలను వ్యాపార విస్తరణకు, పాతబాకీలు తీర్చడానికి ఖర్చు పెడతారు. శారీరకంగా, మానసికంగా ఒత్తిడి అధికమవుతుంది. వ్యాపార వ్యవహారంతో కూడిన ఓ కీలక ప్రయాణం లాభిస్తుంది. దూప్రాంత విదేశీయాన ప్రయత్నాలు లాభిస్తాయి. ప్రతిపనిలోనూ క్రమశిక్షణగా వ్యవహరిస్తూ..... కఠోరంగా శ్రమిస్తూ సాధారణమైన ఫలితాలు సాధిస్తారు. ప్రభుత్వపరంగా మీకు రావలసిన ప్రయోజనాలు అవార్డులు ప్రమోషన్స్ వంటి వాటి కొరకై అంతర్గతంగా పోరాటం తప్పనిసరి అవుతుంది. నవంబరు నెలలో కొంతమేరకు మీకు న్యాయం జరుగుతుంది. భాగస్వాముల ఖర్చు ఉమ్మడి ఖాతాలలో వాడకం వాళ్ళవాటాలను మించిపోతుంది. ఇలాంటివి సామరస్యంగా నాలుగు గోడల మధ్య పరిష్కరిస్తారు. విశేషంగా శ్రమించి ఓ శుభకార్యాన్ని పూర్తి చేస్తారు. బాకీల గురించి కొందరి నుండి మీ పై వత్తిడి రావచ్చు.బలవంతంగా చర్చలలో యూనియన్‌కు సంబంధించిన కార్యక్రమాలలో మీ అవసరం లేదన్నట్టుగా ప్రవర్తించిన ఓ వర్గం ఇప్పుడు మీపై ఆధారపడుతుంది. ప్రతిపనికి మీరే ముందుకు వెళ్ల వలసి ఉంటుంది. యూనియన్‌లో, సమాజంలో మీ ప్రతిష్ఠ పెరుగుతుంది. మీపై మోపబడిన నిందలన్నీ కూడా ఒట్టి బూటకాలని తేలిపోతుంది. ఇలాంటి కార్యక్రమాల వల్ల మీ వ్యక్తిగత పనులకు ఆటంకాలు ఏర్పడతాయి. దీనిని గమనించి మీ వ్యక్తిగత పనులకు ప్రాధాన్యత నివ్వడం మంచిది. మీ వ్యాపారాలపై ఎక్కువగా టాక్స్‌పడే అవకాశం ఉంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఏ పనిని అయినా పట్టుదలతో సాధించి తీరాలని ఒక స్థిరమైన నిర్ణయానికి వస్తారు. కుటుంబ విషయాలలో మర్మంగా వ్యవహరిస్తారు. ఆస్తి మీ కష్టార్జితమని ఋజువు చేసుకొనవలసిన పరిస్థితి వస్తుంది. పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించడానికి జాగ్రత్తలు తీసుకుంటారు. కుటుంబ విషయాలు, వ్యక్తిగత విషయాలు పిల్లల ముందు చర్చించరు. అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలలో ఎంత జాగ్రత్తగా ఉన్నా మాటతప్పని మనుషుల వల్ల కొంత నష్టపోతారు. జలవనరులు ఆదుకుంటాయి. విదేశాలలో ఉన్న మీ వాళ్ళు మిమ్ములను ఆదుకుంటారు. ఇతరుల నిష్కారణమైన ద్వేషానికి మీరు ముందుకనిపెట్టలేరని గ్రహించండి. ముఖ్యమైన అధికారులు కొందరు నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి మీకు న్యాయం చేసారని విచారించవద్దు. మీ ప్రయోజనాలు రాచబాటలో వస్తాయి. ప్రజాప్రతినిధులు రాజకీయ నాయుకులు మీరు చేసిన ప్రయోజనాలను మర్చిపోతారు. డబ్బులు తీసుకొని మీ వ్యతిరేక వర్గానికి మేలు చేస్తారు. దీర్ఘకాలిక పోరాటానికి మీరు సంకల్పించ వలసిన స్థితి ఏర్పడుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో కష్టకాలం పోయి, మంచికాలం వచ్చినట్లుగా కొన్ని సంఘటనలు నిరూపిస్తాయి. మారిన సామాజిక, రాజకీయ పరిస్థితులు మీకు సంతోషం కలిగిస్తాయి. చట్టపరమైన చిక్కులు, ట్యాక్సులు వసూలు చేయు అధికారుల వలన ఇబ్బందులు, మీకు మీ సన్నిహిత వర్గానికి, శతృవర్గం పిటిషన్ల వల్ల సంభవిస్తాయి. గృహంలోని వ్యక్తుల ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధలు వహించవలసిన పరిస్థితులు వస్తాయి. స్పెక్యులేషన్‌లో నష్టపోకుండా జాగ్రత్తపడుటయే మీకు పరోక్షమైన లాభము. క్లిష్టసమయంలో ఎవరి వద్దనూ చెప్పుకోదగిన స్థాయిలో ధనంలేకపోయినప్పుడు మీ వద్ద ఉన్న ధనం గొప్ప అవకాశమును అందిస్తుంది. సాంకేతిక వైద్యరంగాలలోని వారికి ప్రజాదరణ ప్రభుత్వ ఆమోదనను సూచిస్తున్నాయి. వ్యాపారంలో చేసిన మార్పులు ప్రచారం సత్ఫలితాలను ఇస్తాయి. మాటలను కటువుగా ఉపయోగించే వైఖరి, ఆలోచించకుండా వెంటనే సమాధానము చెప్పుట, శక్తిని పరిశీలించుకోకుండా వాగ్దానాలు చేయుట వలన కొన్ని చేదు అనుభవాలు తప్పవు. పరిస్థితుల ప్రభావం వల్ల పొదుపు చేయుట, ఖర్చులు తగ్గించుట తప్పదు. కరస్పాన్‌డెన్స్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, వైద్య విద్య మందుల వ్యాపారము, ఎరువుల వ్యాపారాము ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు రియల్ ఎస్టేట్, వస్త్ర వ్యాపారం, విదేశీ యత్నములు అనుకూల దిశలో పయనిస్తాయి. మానవత్వం అక్కడక్కడ మిగిలి ఉన్నదని కొన్ని సంఘటనలు ఋజువు చేస్తాయి. వ్యాపార సంబంధమైన నూతన ఒప్పందాలకు కొన్ని

మార్పులకు, శుభకార్యాలకు మీరు అంగీకరించని కారణంగా అవి వాయిదా పడతాయి. విలువైన వస్తువుల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. చోరభయం పొంచి ఉంది. ప్రత్యర్థివర్గంలోని గ్రూప్ రాజకీయాలను మీకు అనుకూలంగా మార్చుకుంటారు. ఈ విషయంలో కుటుంబ సభ్యుల సహకారం మీకు సంతృప్తిని కలిగిస్తుంది. మీ మంచి ప్రవర్తనతో ముఖ్యమైన వ్యక్తులను, ఆత్మీయులను దగ్గరకు చేర్చుకుంటారు. ఏకపక్ష నిర్ణయాలు చేయకుండా ఎదుటి వారు చెప్పిన విషయాలను సంగ్రహంగా వినండి. మీ వలన మంచి కార్యక్రమాలు వాయిదా పడ్డాయన్న నిందలు రాకుండా జాగ్రత్తలు వహించంచండి. మీ మిత్ర వర్గమునకు శత్రువులైన వారందరికీ మీరు శత్రువులుగా ఉండనవసరం లేదని గ్రహించండి. కృషి క్రమశిక్షణ వల్ల మరింత మేలు కలుగుతుంది. వైవాహిక జీవితంలో కొన్ని అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. దీని ప్రభావం వృత్తి, ఉద్యోగాల మీద లేకుండా జాగ్రత్త వహించండి. సమస్యలని ప్రారంభంలోనే పరిష్కరించుకొనటం మంచిది. రాజకీయ పరమైన సంబంధ బాంధవ్యాలు పెంచుకుంటారు. ఎప్పుడు లేనివిధంగా రాజకీయనాయకులతోటి సఖ్యత పెంచుకొనే ప్రయత్నాలు చేస్తారు. సన్మానాల వంటివి చేసి రాజకీయనాయకులను ప్రసన్నం చేసుకుంటారు. ప్రభుత్వ పరంగా ప్రయివేటు పరంగా రావలసిన బిల్లులు సాంకేతిక కారణాల వల్ల మంజూరు అవకుండా ఆలస్యమవుతాయి. దీర్ఘకాలిక అనారోగ్య విషయాలలో ప్రత్యేక శ్రద్ధ కనబరచవలసి ఉంటుంది. ప్రత్యేకమైన కోరికతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు దీక్షలు నిర్వహిస్తారు. సంతాన విషయంలో మీరు ఎదురు చూస్తున్న వీసా వస్తుంది. వాళ్ళ పురోగతికి ఖర్చు చేయవలసిన ధనం చేతికి అందదు. ఈ విషయంలో కొంత ఆత్మనూన్యతాభావం అలుముకొంటుంది. మానసిక ప్రశాంతత ఏర్పరచుకోవడానికి శ్రమిస్తారు. అయితే మానసిక ప్రశాంతత పరిస్థితుల ప్రాబల్యం వల్ల లభించేది కాని తెచ్చిపెట్టుకొంటే వచ్చేదికాదు. కొన్ని సమస్యలు పరిష్కారం కావాలి. అప్పుడే మీకు అన్ని విధాలుగా స్థిరత్వం వస్తుంది. స్పెక్యులేషన్ ప్రయాణాలు వాయిదా వేయడం, రచనా వ్యాసంగాలకు పేరు వస్తుంది. ఒక కొత్త కోణంలో వాటిని ఆవిష్కరిస్తారు. " కోరికలు అనంతాలు అవి తీరవు. ఒక కోరిక తీరితే! మరొక కోరిక, ఇలా కోరికలు చీమల బారులాగా సాగుతూనే ఉంటాయి. ఈ ఆశాపాశాల వలయంలో నుండి బయపడాలి. అందుకు తగిన విధంగా సన్నద్ధం కావాలి. ఎంతకష్టపడినా అవిశ్రాంతంగా శ్రమించినా ఒరిగేదేమీలేదు. ఏవయినా ఒకనాటికి తరగవలసినవే! మంచితనం మనకీర్తి ప్రతిష్టలే సుస్థిరంగా నిలిచేవి ఈ విధమైన వైరాగ్య ధోరణి నివురుగప్పిన నిప్పులా అంతర్గతమౌతుంది. పరిస్థితులు కలిసి రాక, కలిగిన నిర్వేదమే ఈ వేదాంతం అని ప్రపంచం అంటుంది. కార్యసాధనకు ఈ వేదాంతమే మూలమవుతుంది. సంవత్సర ద్వితీయార్థంలో వ్యక్తిగత విషయంలో జాగ్రత్తలు అవసరమవుతాయి. సంస్థాపరమైన రహస్యములను, కుటుంబ విషయములను గోప్యముగా ఉంచుటకు జాగ్రత్తలు తీసుకుంటారు. ఆంతరంగిక వ్యక్తులను దూరంగా ఉంచుతారు. లేదా స్థానమార్పులు చేస్తారు. సేవకా సిబ్బంది వలన, సహోద్యోగుల వలన నష్టములు, ఇతరులకు మీరు సంజాయిషీ ఇవ్వవలసిన పరిస్థితులు వస్తాయి. సుదూరప్రాంతంలో ఉన్న మీ ఆత్మీయవర్గం అభివృద్ధిని సాధిస్తారు. ఆర్థికంగా ఆదుకుంటారు. ఇతరులకు సంబంధించిన వస్తువులుగాని, పత్రములుగాని, డాక్యుమెంట్సుగాని మీ దగ్గర ఉండటం వలన ఇబ్బందులు కలుగవచ్చును. ఎవరిని నొప్పించకుండా మీ జాగ్రత్తలు మీరు వహించండి. మీ శక్తి సామర్థ్యాలు మీ ప్రతిభ అకస్మాత్తుగా గుర్తుకు వస్తాయి. రాకుండా స్థంబించుకు పోయిన ధనం మెల్లిమెల్లిగా చేతికి వస్తుంది. సామాజిక జీవితంలో సెంటిమెంట్స్‌కు ప్రాధాన్యతనిస్తారు. అందుకు విరుద్ధంగా సంతానం ప్రేమ వివాహాలకు సంబంధించి స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తారు. ఎందరు ఎన్ని విధాలుగా చెప్పినా.. మీ అభిప్రాయంలో మార్పు రాదు. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. నిత్యం నాగసింధూరం ధరించండి. అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. గురు,శుక్రమౌఢ్యములు ఏర్పడినప్పుడు రవి,చంద్ర గ్రహణాలు ఏర్పడినప్పుడు జాగ్రత్తలు పాటించండి. విద్యార్థినీ, విద్యార్థులు సరస్వతీ తిలకం, మేధాదక్షిణామూర్తి రూపు ధరించండం శ్రేయోదాయకం.

## స్త్రీలకు ప్రత్యేకం

మకరరాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. విద్యాసంబంధమైన విషయాలలో కొంత అసంతృప్తి ఏర్పడినా విద్య సజావుగానే సాగుతుంది. వైద్యవిద్యలో బాగా రాణిస్తారు. మంచి ఉద్యోగం లభిస్తుంది. ఆర్థికంగా సొంతకాళ్ళమీద నిలబడగలుగుతారు. చిన్నచిన్న వ్యాపారాలు పెట్టుబడులు లాభిస్తాయి. పెద్దలతోటి విభేదాలు సంభవించే అవకాశం ఉంది. మీ స్వతంత్ర నిర్ణయాలకు స్వేచ్ఛా జీవితానికి పెద్దల నుండి ఆటంకాలు వస్తాయి. పోటీ పరీక్షలకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో అనుకున్న చోటికి బదిలీ అవుతుంది. ఆత్మీయులతో, సన్నిహితులతో వాగ్వివాదాలు సంభవిస్తాయి. అందరూ నేరుగా చూస్తున్నారన్న భావన మీలో బలపడుతుంది. సహోదరీ వర్గం అండగా ఉంటారు. వాళ్ళ బాగోగులకు సంబంధించి మీ నుండి సహాయ సహకారాలు వారికి లభిస్తాయి. దూరప్రాంతంలో చదువుకోవాలనుకునే మీ ఆశలు, ఉద్యోగం చేయాలనే పట్టుదల కొంత నిదానం మీదట ఫలిస్తాయి. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు అవసరం. పార్శ్వపు నొప్పి బాధించే అవకాశం ఉంది. పెద్దలు చేసిన పాతబాకీలు తీరుస్తారు. వివాహాది శుభకార్యాల విషయాలు సానుకూల పడతాయి. సంవత్సర ద్వితీయార్థంలో వృత్తి ఉద్యోగాల పరంగా మీ స్థాయి పెరుగుతుంది. ముఖ్యమైన సందర్భాలలో జీవిత భాగస్వామి లేక ఆత్మీయులు మీ మాటకన్నా ఇతరుల మాటకు విలువనిస్తారు. మీ కుటుంబ జీవితంలో మరో స్త్రీ ప్రవేశించడం వివాదాలకు కారణం అవుతుంది. మీలో లోపాలు లేకపోయినా అందరూ మిమ్ములను శత్రువులుగా చూడటం రకరకాల ఆలోచనలకు దారి తీస్తుంది. విలువైనటువంటి ఆభరణాలు కొనుగోలు చేస్తారు. అయితే వాటిని ధరించకుండా భద్రపరుస్తారు. నూతన గృహయోగ్యత ఏర్పడుతుంది. విద్యారంగంలో మంచిఫలితాలు సంప్రాప్తిస్తాయి. తండ్రివైపు బంధువుల నుండి కొన్ని ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. ఇతరులను నమ్మి ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. గురువులు, ఆధ్యాపకులు, సమాజంలో ఉన్నత స్థానాలలోని వారు మీ మీద వ్యతిరేకత కలిగి ఉంటారు. రాజకీయ నాయకులకు, అధికారగణానికి వీలైనంత దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు. కోర్టు తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. చిరకాలంగా విడిపోవాలని భావిస్తున్న వ్యక్తుల తోటి విడిపోతారు. పైపై మెరుగులు చూసి మోసపోయామన్న భావనకు వస్తారు. మీకు లభించిన అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు. ఇతర సహోద్యోగులతో తాత్కాలికంగా భేదాభిప్రాయాలు ఏర్పడతాయి. నిరుద్యోగులు చేసే ప్రయత్నాలు, ఉన్నతావకాశాల కోసం చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. జీవితభాగస్వామి విషయంలో మీ తప్పులేకుండా వ్యవహరిస్తారు. " నూరు రక్తపు బిందువులు ఏకం చేసి సంపాదించిన ఒక్కోరూపాయి లక్ష్మీ చాంచల్యానికి నిలువుటద్దంలాగా చేజారి పోవడం సమస్యలు వెక్కిరిస్తున్నట్లు కనిపిస్తాయి. చేతిలో ధనం లేక కనీస అవసరాలకు కూడా లోటు ఏర్పడుతుంది. అనంతకోటి కష్టాలకు శతకోటి ఉపాయాలు. ఓర్పు,నేర్పులతో భవితను బంగారు బాటగా మార్చే ఉపాయం తోచి ముందుకు సాగకపోతానా అనే ఆశ మనస్సు మారుమూలలో మెదులుతుంది. ఆశే శ్వాసై ముందుకు నడుపుతుంది." సంతానం లేని వారికి సంతానం కలుగుతుంది. పునర్వివాహం కోసం ప్రయత్నించే వారికి అనుకూల ఫలితాలు వస్తాయి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి. ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి.

# కుంభరాశి ఫలితములు

| ఆదాయం-5 | వ్యయం-5 | గౌరవం-6 | అగౌరవం-3 |
|---|---|---|---|

**ధనిష్ట 3,4 పాదములు, శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదముల యందు పుట్టినవారు "గు, గే, గో, సా, సీ, సు, సే, సో, దా" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు కుంభరాశికి చెందినవారు.**

## 2008-2009 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరం చాలా బాగుంది. సప్తమంలో శనిగ్రహ సంచారం, లాభంలో గురుగ్రహ సంచారం, గురు,శుక్ర గ్రహముల మౌఢ్యమి, సూర్యచంద్ర గ్రహణములు, రాహుకేతువుల సంచారం ప్రధాన ఫలితములను నిర్దేశిస్తున్నాయి. సంవత్సర ప్రథమార్థం వృత్తి ఉద్యోగాల పరంగా అభివృద్ధి సాధిస్తారు. ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతారు. స్థిరత్వం సాధిస్తారు. నూతన గృహయోగ్యత ఏర్పడుతుంది. విలువైన వస్తువులను, స్థిరాస్తులను కొనుగోలు చేస్తారు. కొనుగోలు చేసిన స్థిరాస్తుల భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకొంటారు. ప్రభుత్వరంగా ప్రయివేటుపరంగా రావలసిన ధనం చేతికి అందుతుంది. ప్రభుత్వ సంబంధమైన లైసెన్సులు మంజూరవుతాయి. రెన్యువల్ అవుతాయి. ఇన్సూరెన్స్‌లను నిర్లక్ష్యం చేయకండి. ఆర్థిక సంస్థల నుండి ఋణాలు తీసుకొంటారు. ఆ ఋణాలు అభివృద్ధికి ఉపయోగపడతాయి. ఎన్నో చిక్కులను అధిగమించి ఉద్యోగంలో ప్రమోషన్ సాధిస్తారు. ప్రతివిషయంలోనూ కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పడం వలన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. అంతర్గత కుటుంబ వ్యవహారాలు, జీవితభాగస్వామితో మాటతేడాలు లేకుండా ఉంటే మరింత మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది. సంతాన పురోగతి మీరు ఆశించిన దానికంటే ఎక్కువగా ఉంటుంది. సంతానం క్రమశిక్షణాయుతమైన బాటలో విద్యారంగంలో పురోగతి సాధిస్తారు. మీ కుటుంబ సభ్యులు వినోద కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయించడం మీ చికాకు కారణం అవుతుంది. వాళ్ళలో మార్పురాదని తెలిసి వదిలివేస్తారు. నూతన విద్యా ప్రయత్నాలు, విద్యకు సంబంధించిన వ్యవహారాలు లాభిస్తాయి. ఇందువల్ల మంచి ఉద్యోగం కూడా లభించే అవకాశం ఉంది. ప్రేమ అనుభవాలు చేదు అనుభవాలను మిగులుస్తాయి. స్వల్పంగా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరమవుతాయి. మోకాళ్ళ నొప్పులు, పార్శ్వపు నొప్పి, పాదాల నొప్పులు, వెన్నెముక నొప్పి మొదలయినవి స్వల్పకాలం ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. భాగస్వాములతో కలిసి చేసే స్పెక్యులేషన్ వ్యవహారాలలో లాభించే అవకాశం ఉంది. తరచుగా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. అందులో కొన్ని రహస్య ప్రయాణాలు కూడా ఉంటాయి. మొత్తం మీద ప్రయాణాల వల్ల వ్యవహార విజయం, లాభం పొందుతారు. రాజకీయ సంబంధమైనటువంటి స్నేహాలు, పరిచయాలు వృద్ధి చెందుతాయి. వారిని నమ్మి మోసపోవద్దు. చరిత్ర పునరావృతం కానీయొద్దు. రాజకీయ పలుకుబడి సాధించడానికి ఇది అనుకూల సమయమని భావించి అందుకు అనుకూలంగా పావులు కదుపుతారు. మీ వర్గాన్ని బలోపేతం చేసుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు విజయవంతమవుతాయి. మిమ్ములను దెబ్బతీయటానికి మీ శతృవర్గం చేసే దుష్ప్రచారం నిష్ఫలమవుతుంది. జ్యేష్ఠకుమారుడు లేక జ్యేష్ఠ కుమార్తె విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసి ఉంటుంది. అభినందించిన వాళ్ళందరు మీ వాళ్ళని మురిసిపోవద్దు. ఆ అభినందనల వెనుక వున్న ఆంతర్యం ఏమిటో గ్రహించండి. విదేశీయాన సంబంధమైన ప్రయత్నాలు, వీసా సంబంధమైన ప్రయత్నాలు ఎవరికి చెప్పకుండా గోప్యంగా చేస్తారు. అవి విజయవంతమవుతాయి. నలుగురికి చెప్పి ముందుగానే ప్రచారం చేసుకొన్న విషయాలు అంత ఆశాజనకమైన ఫలితాను ఇవ్వవు. మానసిక ప్రశాంతత, మనోధైర్యం ఏర్పడుతుంది. ముఖ్యంగా దైవ కార్యాలు, దీక్షలు, మొండిపట్టుదలతో చేసి ప్రశాంతత పొందుతారు. ఆర్థికబలం చేకూర్చే వాగ్దానాలు, ఒప్పందాలు ముఖ్యమైన వ్యక్తుల అండదండలు లభిస్తాయి. భూములకు సంబంధించిన విషయాలు వివాదాస్పదం కాకుండా కట్టుదిట్టమైన చర్యలుతీసుకోండి. తొందరపడి ఎగ్రిమెంట్స్ చేయవద్దు. పోటీ పరీక్షలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. అనుకూల ఫలితాలు చేతికి అందుతాయి. జీవితంలో స్థిరత్వం సాధిస్తారు. స్థిరాస్తులు రూపాంతరం చెందవచ్చు. ఇందువల్ల లాభమే తప్ప నష్టం జరుగదు. ఆధ్యాత్మిక గ్రంధాలను ఆసక్తిగా ఓ క్రమపద్ధతిలో అభ్యసిస్తారు. ఆధునిక పోకడలు ఇంటిలో ప్రవేశించకుండా కళ్ళెం వేస్తారు. ఇందువల్ల కుటుంబంలో విభేదాలు తీవ్రస్థాయిలో ఏర్పడినా మీరు వెనుకకు తగ్గరు. మీకు సన్నిహితుడైన రాజకీయ నాయకుని రక్షించడానికి ఉద్యోగపరంగా ఎంతోశ్రమ పడతారు. పక్షవాత వైఖరి అవలంబించారని మీపై విమర్శలు వస్తాయి. మీడియాతో మీ సత్సంబంధాలు కొంతకాలం దెబ్బతింటాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. జీర్ణకోశం పనితీరు మెరుగవుతుంది. మీకు మేలుచేసే పత్రాలు, ఫైల్సు మొదలయినవి ఆలస్యంగా ముఖ్యమైన అధికారుల పరిశీలనకు వస్తాయి. ఎంతో సమయం వృధా అవుతుంది. వృధా అయిన సమయాన్ని సాంకేతికంగా సరిచేసుకోగలరు. శుభకార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుస్తారు. నైతిక బలం ఏర్పడుతుంది. రాజకీయ, సాహిత్య,సాంస్కృతిక, చలనచిత్ర రంగములలోని వారికి, వైద్య విద్యారంగములలోని వారికి, వస్త్రాభరణాల వ్యాపారులకు, నూనె, ఇనుము మొదలయిన లోహపు వ్యాపారాస్తులకు వడ్రంగులకు, చేతిపనివారికి,అలంకార వస్తువులు సత్సంబంధమైన వ్యాపారులకు అనుకూల కాలం. ఫైనాన్స్ వ్యాపారస్తులు జాగ్రత్త పడవలసిన కాలం. వ్యవసాయ సంబంధమైన ఉత్పత్తుల వ్యాపారస్తులకు కూడా అనుకూలమైన కాలం. టాక్సులు చెల్లించవలసిన వాటికన్నా తక్కువగా చెల్లిస్తారు. మినహాయింపులు వస్తాయి. బంధువులకు సంబంధించిన బాధ్యతలలో సహాయ పడటం తప్పకపోవచ్చు. అందులో ఒకరి బాధ్యతను పూర్తిగా స్వీకరిస్తారు. ఇది అనేక విమర్శలకు కేంద్రబిందువు అవుతుంది. అధికార స్థానాలలో ఉన్నవారు అత్యంత సన్నిహితం అవుతారు. స్వప్రయోజనాలు అభివృద్ధి కొరకు పరపతి ఉపయోగపడుతుంది. ఆర్థిక వనరులను గోప్యంగా పెట్టుబడి పెడతారు. ఉద్యోగ వ్యాపారాలలో అంచనాలు నిజమవుతాయి. విశేషించి ముందు జాగ్రత్త చర్యలు అనుకూల ఫలితాలను ఇస్తాయి. మీకు అనుకూలంగా వచ్చిన ఉత్తర్వులు అమలు లోకి వస్తాయి. మీకుటుంబ పెద్దలు లేక కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం సామాజిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. పోటీలు లిటిగేషన్‌లలో ప్రత్యర్థుల ప్రభావం ప్రత్యక్షంగా కనబడుతుంది. వృత్తి ఉద్యోగాల పరంగా మీరు తీసుకున్న నిర్ణయాలు వివాదాస్పదమై పునః పరిశీలనకు వస్తాయి. మీ ప్రయాణ విషయాలు, దినచర్య రహస్యంగా ఉంచడం చెప్పదగిన సూచన. ఒక ప్రముఖ వ్యక్తి మీకు మాట ఇచ్చిన ప్రకారం చేయూతనందిస్తాడు. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో మీ వాళ్ళు చేసిన పనులను మీరే అడ్డుకుంటారు. మీ శతృవర్గానికి ఆయుధం లేకుండా చేస్తారు. దూరప్రాంతాలలో ఉన్నటువంటి మీ సన్నిహితులకు, (మీ సంతానం, రక్తసంబంధీకులకు) గ్రీన్ కార్డు లభిస్తుంది. రావలసినటువంటి బకాయిలకు గట్టి హామీ లభిస్తుంది. స్థిరాస్తులకు విలువ అనూహ్యంగా పెరుగుతుంది. క్రెడిట్ కార్డ్‌లు, బ్యాంకు వ్యవహారాలు పొదుపు డిపాజిట్లు తదితర వ్యవహారాలలో జాగ్రత్తగా ఉండటం మంచిది. ఇన్‌కంటాక్స్ ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించండి. గతంలో ఆగిపోయిన నిర్మాణ కార్యక్రమాలను, కాంట్రాక్ట్ వ్యవహారాలను

త్వరితగతిన పూర్తి చేస్తారు. స్నేహితులతో అభిరుచిగలిగిన వ్యక్తులతో ఒక మంచి ప్రయాణం చేస్తారు. మనస్సుకి ఎంతో ఆనందం కలుగుతుంది. కుటుంబంలో మీరు అనుకున్న మంచి మార్పులకోసం ఎదురుచూడవలసి వస్తుంది. పరువుప్రతిష్ఠల కొరకు లాభం ఆశించకుండా సేవాదృక్పథంతో కష్టమైన పనులు నిర్వహిస్తారు. వృత్తి ఉద్యోగాలకు సంబంధించి కోర్టు తీర్పులు ఉపశమనం కలిగిస్తాయి. మీ ప్రయోజనాలు రక్షించుకొనడానికి ఎవ్వరు సహకరించలేని, విధిలేని పరిస్థితులలో లంచాలు ఇచ్చి కార్యక్రమాలను విజయవంతం చేసుకుంటారు. వ్యక్తిగత సంభాషణల ద్వారా ప్రత్యర్థుల కార్యకలాపాలు బయటపడతాయి. ఉద్యోగపరంగా దొర్లిన పొరపాటులకు సంజాయిషీలు ఇచ్చి సమస్య పెద్దది కాకుండా జాగ్రత్త వహిస్తారు. నూతనంగా చేపట్టే సంస్థలకు, రాజకీయనాయకుల సహాయం అర్థిస్తారు. స్థిరాస్తులకు సంబంధించి సరిహద్దు వివాదాలు ఏర్పడతాయి. కొన్ని కోర్టు వ్యవహారాలు ఎటూతేల్చక చికాకు కలిగిస్తాయి. విందులు, వినోదాలు మీకు లాభించేవి కావని గుర్తించండి. ఇతరులు ఇచ్చే విలువైన కానుకలు బహుమతులుగా స్వీకరించవద్దు. ఆర్థిక వ్యవహారాల గురించి పెద్దలతో మాట్లాడునప్పుడు సంయమనం పాటించండి. దీర్ఘకాలికంగా వాయిదా పడుతున్న దైవ సంబంధమైన మొక్కులను తీరుస్తారు. అంతరంగిక చర్చలు జరిగేచోట కొత్తవారిని రానీయకండి. ముఖ్యమైన పత్రాలు ఆర్థిక లావాదేవీల వివరముల పత్రాలు ఎవరూ ఊహించని చోట భద్ర పరచండి. వృత్తి వ్యవహారములలో బంధుత్వములకు తావులేకుండా ప్రవర్తించుట వంటి పనులు చేస్తారు. ఈ పరిణామాలు మీ విలువను పెంచుతాయి. టెండర్లు జాబ్‌వర్కులు ఎగుమతి ఆర్డర్లు అనుకూలిస్తాయి. " మనోధైర్యంతో మీరు తీసుకొన్న ఆ నిర్ణయం మీ జీవితాన్నే మలుపు తిప్పబోతోందని ఆక్షణం మీకు తెలియదు. అయిన వాళ్లు, ఆత్మీయులు వద్దని వారించినా మీ ఆత్మసాక్షికి విరుద్ధంగా నిర్ణయం చేయలేక మీ మనస్సు చెప్పిందే చేస్తారు. అది ఒక సాధారణ నిర్ణయమని మాత్రమే మీరు భావిస్తారు. కాని అది అసాధారణ నిర్ణయమని కాలం నిరూపిస్తుంది" వృత్తి ఉద్యోగాల పరంగా ఏదో ఒక వర్గానికి కాపు కాయవలసిన పరిస్థితి నుండి తప్పుకుంటారు. వాహన సంబంధిత విషయాలు కలిసి వస్తాయి. ఊహించని ఆహ్వానాలు అందుతాయి. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుంది. మీ మాటతీరు వల్ల కొందరు వ్యక్తులు దూరమవుతారు. తొందరపాటు తనం, దుడుకుతనం మానుకొనుటకు ధ్యానము, యోగా చేయండి. కొంతమందితో ఏకాంత చర్చల వలన చేపట్టిన కార్యక్రమలు ఫలవంతమవుతాయి. సంఘంలో పలుకుబడి, గౌరవ ప్రతిష్టలు కాపాడు కొనుటకు కొన్ని త్యాగాలు చేయడానికి సహితం వెనుకాడరు. సామాజికసేవా సంస్థలను, వృద్ధాశ్ర మాలను సందర్శిస్తారు. మీశక్తి కొలది సహాయం చేయటమేకాక ఇలాంటి వాటిని ప్రోత్సహించమని మీ పలుకుబడిని ఉపయోగిస్తారు. ప్రసంగములు, ప్రకటనలు, ప్రచురణలు, గోష్ఠులు మొదలయిన వాటి ఆకర్షణకు లోనవుతారు. పెంపుడు జంతువుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు వహించండి. వాటి సంరక్షణా బాధ్యతలు ఇతరులకు అప్పచెప్పవద్దు. గృహోపకరణాలకు ఎక్కువగా ఖర్చు చేస్తారు. జమాఖర్చులు రాయడం వంటి పద్ధతులు అవలంబిస్తారు. నాణ్యతలేని వస్తువులు కొని మోసపోయే అవకాశం ఉంది జాగ్రత్త. అనుకోకుండా అదృష్టం కలిసి వచ్చి ఒక ముఖ్యమైన కార్యక్రమం విజయవంతమవుతుంది. అయితే లాభాలు మీ ఒక్కరికే సొంతం కాదు. ఇతరులకు కుడా భాగం పంచవలసి ఉంటుంది. దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా మీకు ఇష్టం లేకపోయినా కొందరితో కలిసి పనిచేయక తప్పక పోవచ్చు. ఈ రాశి వారు నిత్యం నాగసింధూరం ధరించడం, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగినవి. గురు,శుక్ర మౌఢ్యమి సంభవించినప్పుడు గ్రహశాంతి చేయించండి. సూర్యచంద్ర గ్రహణములు ఏర్పడినప్పుడు శివాలయంలో సర్పసూక్త సహిత మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించండి. విద్యార్థినీ, విద్యార్థులు సరస్వతీ తిలకం, మేధాదక్షిణామూర్తి రూపు ధరించడం శ్రేయోదాయకం.

## స్త్రీలకు ప్రత్యేకం

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం అత్యంత యోగవంతమైన కాలం. విద్యా,వృత్తి ఉద్యోగాలపరంగా మంచి పురోగతి సాధిస్తారు. విద్యాసంబంధమైన విషయాలలో శ్రమకు తగిన ఫలితం కన్నా ఎక్కువే వస్తుంది. మంచిర్యాంకులు వస్తాయి. సమాజంలో గౌరవం పెరుగుతుంది. అదే విధంగా మీలో ఉన్న లోపాలను కొండంతలుగా ప్రచారం చేసే వారు కూడా ఉంటారని గ్రహించండి. మీ మానసిక ఉత్సాహం, పురోగతి మీఆంతరంగీకులతోనే పంచుకోండి. ఇతరులకు మీ భావాలు తెలియనివ్వొద్దు. అనుకూలమైన శనిగ్రహ ప్రభావం వల్ల మంచి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి. వాటిలో దేనికి ప్రాముఖ్యతనివ్వాలన్నది నిపుణుల సలహాతో నిశ్చయించండి. దూరప్రాంతంలో చదువుకోవాలనే మీ ఆకాంక్ష నెరవేరుతుంది. జీవిత లక్ష్యం నెరవేర్చుకుంటారు. కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటారు. పెద్దలు చేసిన అప్పులు తీరుస్తారు. సహోదర, సహోదరీ వర్గానికి అండగా నిలుస్తారు. అన్ని కార్యక్రమములు సమర్థవంతంగా నిర్వహిస్తున్నా స్వల్ప అనారోగ్యం వల్ల చికాకులు ఏర్పడతాయి. విదేశీయాన యోగం ఉంది. వ్యాపారపరమైన విషయాలలో రొటేషన్ బాగుంటుంది. లాభాలు సాధారణం. వ్యాపారంలో ప్రవేశ పెట్టిన నూతన విధానాలు జనాకర్షణకు కారణమవుతాయి. అప్పుచేసి కొన్ని ముఖ్యమైన పెట్టుబడులు పెడతారు. దీర్ఘకాలంలో లాభించే కొన్ని స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. మీ వ్యూహం ఫలిస్తుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఇతరులకు ఆచరణ సాధ్యం కాని పనులను కూడా చేసి మంచి ఫలితాలను సాధిస్తారు. అందరినీ సమానంగా, ప్రేమగా చూస్తున్నప్పటికీ ఎవరో ఒకరిపట్ల పక్షపాతం చూపించారన్న విమర్శలు వస్తాయి. ఈ విమర్శలు మీ మనస్సును బాధిస్తాయి. వృత్తి ఉద్యోగాల పరంగా మంచి గుర్తింపు, ఆర్థిక ప్రయోజనాలు దక్కుతాయి. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. మీ స్థాయి పెరుగుతుంది. నిరుద్యోగులయిన వారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. నూతన గృహం గురించి మీ కలలు నిజం అవుతాయి. ఇన్‌కంటాక్స్ అధికారులతో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. జాగ్రత్తలు వహించండి. లైసెన్స్‌లు, లీజులు, రెన్యువల్ అవుతాయి. ఇష్టం లేకపోయినా ఇంటిలోని వారి పోరుతోటి విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. మీ శక్తిసామర్థ్యాల వల్ల ఇంటిలోని ఓ శుభకార్యాన్ని పూర్తి చేయగలుగుతారు. తండ్రిపట్ల, తండ్రివైపు బంధువుల పట్ల ప్రేమాభిమానాలు పెరిగే పరిస్థితి గోచరిస్తోంది. మిమ్ములను హేళన చేసిన వారికి మీ పురోగతితోనే సమాధానం చెబుతారు. పరస్పర విరుద్ధమైనటువంటి రెండు విద్యాకోర్సులను పూర్తి చేయగలుగుతారు. ఆత్మీయులతో లేక జీవిత భాగస్వామితో విభేదాలు రావచ్చు. మొత్తం మీద కొంతమేరకు ఇంటిలో మానసిక ప్రశాంతతను అనుభవించామన్న భావన మీలో కలుగుతుంది. " కుటుంబ పురోభివృద్ధి ఒకవైపు, వ్యక్తిగత జీవితాశయం మరొకవైపు పరిస్థితుల ప్రభావం ఒక్కటి దక్కితే మరొకటి దక్కదనే భయం కలిగిస్తుంది. మంత్రమో!మాయో! జరిగి కలల సౌధం కదలక నిలబడాలనుకుంటారు. సమాజంలో ఈ సంఘర్షణ సర్వసాధారణం. నిరాశా నిస్పృహలకు తావు ఇవ్వవద్దు." ప్రేమ వివాహాలు మంచికి దారి తీయవు. ఇందుకు సంబంధించి పునఃపరిశీలన చాలా అవసరం. కారణాలు ఏవి అయినప్పటికి కనిపెంచిన వారిని ఇబ్బంది పెట్టడం మంచిది కాదని గుర్తించండి. అవివాహితులైన వారికి వివాహప్రాప్తి సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి సంవత్సర ద్వితీయార్థంలో సంప్రాప్తం. కోర్టు వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించి, ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి.

# మీనరాశి ఫలితములు

| ఆదాయం-2 | వ్యయం-11 | గౌరవం-2 | అగౌరవం-6 |
|---|---|---|---|

**పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు, రేవతి 1,2, 3,4 పాదముల యందు పుట్టినవారు "ది,దు,శ్యం,ఝా,దా,దే,దో,చా,చి" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మీనరాశికి చెందినవారు.**

## 2008-2009 సంవత్సర ఫలితములు

ఇవిగాక సముద్ర స్నానమూ పుణ్యప్రదమే అయినప్పటికీ అన్ని రోజులూ సముద్ర స్నానములకు పనికిరావు. సముద్రంలో శుక్రవారం, మంగళవారం స్నానమాచరించరాదు. పౌర్ణమి అమావాస్య మొదలగు పర్వములలో మాత్రమే సముద్రస్నానము చేయాలి. సేతుబంధము (రామేశ్వరం)లో ఈ నియమం వర్తించదు. ఇంతేకాక మన మహర్షులు, శాస్త్రకారులు మన కోసం గ్రహ సంబంధిత బాధలు తీర్చుకోవడానికి సులభ సాధ్యంగా అందరికీ అందుబాటులో వుండే విధంగా ఒక్కొక్క గ్రహ పీడా పరిహారార్థం ఒక్కొక్క విధమైన స్నానముల గురించి చెప్పారు. అహో శాస్త్రమెంత గొప్పది! ఆ బ్రహ్మ పర్యంతం అందరినీ తలక్రిందులు చేయగల నవగ్రహముల శుభదృష్టి సాధించడానికి స్నానం వంటి ఎంతో సులభమైన ఉపాయాలు తెలిపి మన సుఖజీవనానికి దోహదం చేస్తోంది. ఈ స్నానములకు కావలసిన మూలికలు రాగి, వెండి, బంగారం వంటి కొన్ని విలువైన లోహములు మరి ఎన్నో లభ్యం కావడం కష్టంగా వుంది. కనుక ప్రస్తుత కాలమాన పరిస్థితులకు శాస్త్ర వచనమైన నవగ్రహ స్నానములు చేయడం కష్టం. శాస్త్రసమ్మతముగా సర్వ రక్షా చూర్ణము తయారు చేయడం జరిగినది. ఈ చూర్ణంను నీటిలో వేసుకొని ఆ నీటితో స్నానం చేయడం వలన నవగ్రహ అనుగ్రహం లభిస్తుంది. నవగ్రహముల మూలికలు సమిధులను చూర్ణం చేసి తయారు చేసిన సర్వరక్షా చూర్ణముతో స్నానం చేయడం వలన అన్ని గ్రహముల బాధలు తొలగిపోయి మంచి జరుగుతుంది. మూలికలు, సమిధలు ఒక్కొక్క గ్రహానికి సంబంధించి అనుకూల నక్షత్రాలు ఏవైతే ఉన్నవో ఆయా రోజులలో వీటిని సేకరించి ఆదివారం నాడు చూర్ణం చేయడం జరుగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి మూలికలు సమిధలు సేకరించడం జరుగుతుంది. ఇది సులభమైన తంత్రం (ఉపాయం). అందరూ నవగ్రహ హోమాలు, యాగాలు, యజ్ఞాలు ఇతరత్రా ఖరీదైన మార్గదర్శకాలు అవలంబించలేరు. శాస్త్ర సమ్మతమైన ఈ చూర్ణంతో ప్రతిరోజు స్నానం చేస్తే సరిపోతుంది (తలస్నానం కాదు తలకు నూనె వుంటుంది కనుక పనికి రాదు) స్నానం చేయడానికి ముందు బొక్కెనలో కొద్దిగా సర్వరక్షా చూర్ణం కలిపి స్నానం చేయండి. నవగ్రహ దోషాలు పోయి మంచి జరుగుతుంది. ఎంతో మంది ఇబ్బందులను వాస్తవ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని సూచించిన సులభతంత్రము ఈ సర్వరక్షా చూర్ణము.

ఆదివారం సర్వరక్షా చూర్ణంతో స్నానం - రవి గ్రహానుకూలత.

సోమవారం సర్వరక్షా చూర్ణంతో స్నానం - చంద్రగ్రహానుకూలత.

మంగళవారం సర్వరక్షా చూర్ణంతో స్నానం - కుజ, కేతు గ్రహానుకూలత.

బుధవారం సర్వరక్షా చూర్ణంతో స్నానం - బుధగ్రహానుకూలత.

గురువారం సర్వరక్షా చూర్ణంతో స్నానం - గురుగ్రహానుకూలత.

శుక్రవారం సర్వరక్షా చూర్ణంతో స్నానం - శుక్ర, రాహు గ్రహానుకూలత.

శనివారం సర్వరక్షా చూర్ణంతో స్నానం - శనిగ్రహానుకూలత.

చిన్న పిల్లలు, వృద్ధులు, స్త్రీలు, యువకులు అందరూ ఉపయోగించదగినది. ఆయా గ్రహ దోషములు ప్రతిరోజు సర్వరక్షా చూర్ణంతో స్నానం చేయడం వలన తొలగిపోతాయి.

## మహా దేవుడు-వివిధ ద్రవ్యములతో అభిషేక ఫలములు

| | |
|---|---|
| ఆవుపాలతో | సర్వసౌఖ్యములు |
| ఆవు పెరుగు | ఆరోగ్య, బల,యశస్సులు |
| ఆవు నెయ్యి | ఐశ్వర్యవృద్ధి |
| మెత్తని పంచదార | దుఃఖనాశనము |
| తేనె | తేజోవృద్ధి |
| చెరకు రసము | ధనవృద్ధి |
| కొబ్బరి నీళ్ళు | సర్వసంపద వృద్ధి |
| భస్మ జలము | మహాపాపహరము |
| సుగంధోదకము | పుత్రలాభము |
| పుష్పోదకము | భూలాభము |
| బిల్వజలము | భోగభాగ్యములు |
| దూర్వోదకము | నష్టద్రవ్యప్రాప్తి |
| నువ్వుల నూనె | అపమృత్యుహరము |
| రుద్రాక్షోదకము | మహదైశ్వర్యము |
| సువర్ణజలము | దరిద్రనాశనము |
| అన్నము | రాజ్యప్రాప్తి, ఆయుర్వృద్ధి, సుఖజీవనము. |
| ద్రాక్షపండ్లరసము | కార్యజయము |
| నేరేడు పండ్లరసము | వైరాగ్యము |
| కస్తూరి జలము | చక్రవర్తిత్వము |
| నవరత్న జలము | ధాన్యగృహ,గోప్రాప్తి |
| మామిడి పండ్ల రసము | దీర్ఘవ్యాధి నాశనము |
| పసుపునీళ్ళు | సౌభాగ్యమంగళప్రదము |

విశిష్ట ద్రవ్యములతో మహాదేవుని మీద మనస్సుపెట్టి అభిషేకించిన యెడల పైన చెప్పిన ఫలితములు తప్పక కలుగును. కాన ఎవరికి వారు వారి శక్త్యానుసారముగా పై ద్రవ్యములతో శివాలయంలో శివలింగాన్ని అభిషేకించి పై ఫలితములు పొందెదరుగాక.


## శ్రీ ఉమామహేశ్వర రుద్రాక్ష నిలయం

రుద్రాక్షలు శక్తి వంతమైనవి, శుభప్రదమైనవి. ఆధ్యాత్మికంగా ఆరోగ్య పరంగా రుద్రాక్ష ధారణ ఎంతో శుభప్రదం. రుద్రాక్షలలో సప్తముఖి రుద్రాక్షది ప్రత్యేక స్థానం. సప్తముఖి రుద్రాక్ష సాక్షాత్తు మహాలక్ష్మి స్వరూపమని ప్రతీతి. సప్తముఖి రుద్రాక్షని అందరూ (పురుషులు ఎవరైనా) ధరించవచ్చు. సప్తముఖి రుద్రాక్ష ధరించడం వలన లక్ష్మీ కటాక్షం కలుగుతుంది. దీనిని ధరించిన వారికి ఏ విషయంలోనూ కొరత ఉండదని శాస్త్ర వచనం. పదోన్నతి సంఘంలో పేరు-ప్రతిష్టలు ఇనుమడిస్తాయి. రుద్రాక్ష పవిత్రత పట్ల ఎవరికీ అపనమ్మకం లేదుగానీ.. వచ్చిన చిక్కల్లా సరియైన రుద్రాక్ష ఏదీ? ఎక్కడ లభిస్తుంది. అన్నదే! వంద సంవత్సరము లకు పైగా శైవ సంబంధిత క్రతువుల పరిజ్ఞానం- రుద్రాక్షల పట్ల స్పష్టమైన అవగాహన వున్నటువంటి ములుగు వంశం వారు ప్రఖ్యాత జ్యోతిష్య శాస్త్రవేత్త పండిట్ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి గారి పర్యవేక్షణలో సప్తముఖి రుద్రాక్షను స్వచ్ఛమైన అసలైన దానిని అందిస్తున్నారు. సప్తముఖి రుద్రాక్ష పొందగోరు వారు "ములుగు రామలింగేశ్వర వరప్రసాదు" అనే పేరుమీద 500/- డి.డి.తో పాటు తమ చిరునామా వివరాలతో పంపించగలరు.

మా చిరునామా

**శ్రీ ఉమామహేశ్వర రుద్రాక్ష నిలయం**

రెండవ అంతస్తు, నారాయణ నాయక్ కాంప్లెక్స్,

సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్.

ఫోన్. 040-24758435, 9440927795

## ధర్మరాజుయొక్క ఔన్నత్యం

పాండవులు ద్వైతవనం చేరుకున్నారు. ఎన్నడూ వేయనంత దప్పిక వేసింది వారికి. ధర్మరాజు నకులుని పిలిచి దాపులలోని సరస్సుకుపోయి మంచినీళ్ళు తెచ్చిపెట్టమన్నాడు. నలుకుడు సరస్సును సమీపించాడు. నీరు దోసిట తీసుకోబోయాడు. ఇంతలో అశరీరవాణి ఎక్కడ నుండో హెచ్చరిస్తూ వినబడింది. " ఓ నకులా ఈ సరస్సు నాది నేను అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా ఈ సరోవరంలోని నీరు త్రాగితే ప్రమాదం కలుగుతుందని" ఈ హెచ్చరికలను లెక్కపెట్టకుండా నకులుడు నీరు త్రాగాడు. సరోవరాన్ని రక్షించే యక్షుని ప్రభావం వలన కుప్పకూలాడు. ఎంతకీ నకులుడు రాకపోవటంతో ధర్మరాజు సహదేవుని పంపాడు. సహదేవుడు కూడా నకులుని వలెనే ప్రవర్తించి యక్షుని శాపానికి గురి అయ్యాడు. ఏం జరిగిందో చూసి రమ్మని ఈ సారి అర్జునున్ని పంపాడు. ధర్మజుడు. అర్జునుడు సరోవరం దాపున పడి వున్న నకుల,సహదేవులను చూసాడు. వెనుకటి వలెనే యక్షుని హెచ్చరిక విని నిర్లక్ష్యం వహించాడు. యక్షుని ప్రభావం వలన అర్జునుడు కూడా నిర్వీర్యుడై పడిపోయాడు. తదుపరి ధర్మరాజు భీముని పంపాడు. భీముడు కూడా యక్షుని కోపాన్ని చవిచూడవలసి వచ్చింది. ఇక ధర్మరాజే స్వయంగా తన తమ్ముళ్లను వెతుకుతూ సరోవరాన్ని చేరుకున్నాడు. అక్కడపడివున్న భీమార్జున, నకుల సహదేవులను చూచి దుఃఖించాడు. ఎప్పటిలాగానే యక్షుడు " ఓ ధర్మరాజా నేను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పక నీ సోదరులు నా ఆధీనంలోని ఈ సరోవరం నీటిని త్రాగ యత్నించారు. శాసనాన్ని ధిక్కరించి నందుకు ఫలం అనుభవించారు. నీ వైనా నా ప్రశ్నలకు సమాధానాలు చెప్పి నీరు త్రాగు. లేకుంటే నీకు ఇదే గతి అన్నాడు. వినయ, విధేయతలు మూర్తీభవించిన మహనీయుడు ధర్మరాజు. యక్షుని గౌరవించాడు. యక్ష ప్రశ్నలకు సమాధానం చెప్పనారంభించాడు. ప్రతి ప్రశ్నకు సావధానుడై ధర్మసమ్మతమైన సమాధానాలు చెప్పాడు. యక్షుడు సంతుష్టి చెందాడు." ఓ ధర్మరాజా నాకు సంతోషం కలిగింది. నీ తమ్ములలో ఒకరిని బతికిస్తాను. ఎవరిని బ్రతికించాలో కోరుకొమ్మన్నాడు". వెంటనే ధర్మరాజు నకులుని బతికించమని వరం కోరాడు. యక్షుడు ఆశ్చర్యపోయనాడు. ఇదేమిటి భీమార్జునులు మహా వీరులు వారిని గాక నకులుని ఎందుకు కోరుకుంటున్నావు అని అడిగాడు. అందుకు ధర్మరాజు " ఓ మహానుభావా మా తల్లి కుంతీదేవికి నేను భీముడు, అర్జునుడు సంతానం. అందుకనే మమ్ములను కౌంతేయులన్నారు. మా పిన తల్లి మాద్రికి నకుల, సహదేవులు సంతానం. మా తండ్రి పాండురాజు పేరున పాండవులమని పిలవబడుతున్నాం. నా తల్లి సంతతిలో జ్యేష్ఠుడనయిన నేను జీవించి ఉన్నట్లే నా పిన తల్లి మాద్రి దేవి సంతతిలోని జ్యేష్ఠుడైన నకులుడు జీవించి ఉండటం ధర్మం. కనుక ఓ ధర్మమూర్తి నకులని బతికించు." అని ధర్మరాజు ప్రార్థించాడు. సార్థకనామధేయుడైన ధర్మరాజు యొక్క ధర్మనిరతికి యక్షుడు ముగ్ధుడైనాడు. తాను యక్షుని కాదని ధర్మదేవతనని పరీక్షలో నెగ్గినందుకు ధర్మరాజుకు తన నిజరూపం తెలియపరిచాడు. నకుల,సహదేవులతో భీమార్జునులను కూడా బతికించాడు. ఆపద సమయంలో కూడా ధర్మం తప్పని ధర్మరాజు యొక్క ఔన్నత్యాన్ని అందరూ పొగిడారు.

## కపిల గోవు మహత్యం

గోవు హైందవులకు ఆరాధ్యదైవము. గోవు లేనిదే యజ్ఞ యాగాది కర్మలు సఫలము కావు. యజ్ఞయాగాది కర్మల వలనే దేవతా తుష్టి కలుగుతుంది. ఎంతో మహిమాన్వితమైన గోవులలో కపిల గోవు మరింత ప్రాశస్త్యం కలిగినటువంటిది. కపిల గోవుకు ఇంతటి ప్రాశస్త్యం కలగడానికి ఒక పురాణ కథ ఉంది. అదేమంటే, పూర్వం దేవతలు ఆకలి తీర్చమని బ్రహ్మను కోరగా, బ్రహ్మదేవుడు వారికి అమృతాన్ని ఇచ్చాడు. అమృత పరిమళం నుండి సురభి అనే గోవు పుట్టింది. ఆ సురభి సౌరభీయులనబడే గో సంతతిని వర్ధిల్లజేసింది. ఓ సారి గోవులు హిమాలయాపర్వత ప్రాంతములలో నెలవైన కైలాస పరిసరాలలో విహరించసాగాయి. ఒక లేగ దూడ తల్లి వద్ద చన్ను కుడుస్తుండగా దాని యొక్క ఎంగిలి తుషారమునకు ఎగిరి నిశ్చల తపోనిష్టలో నిమగ్నమైన పరమేశ్వరుని శరీరముపై పడింది. మహాదేవుడు కోపించి తన ఫాలనేత్రాన్ని తెరువగా భయంకరమగు అగ్నికీలలు వెలువడి గోవులను దహించి వేయబూనగా గోవులు భీతిల్లి ఊర్ధ్వలోకములకు పరుగిడగా, బ్రహ్మదేవుడు కైలాసమునకు వచ్చి, మహాదేవునితో దేవా గోవులు పవిత్రములు వాటికి ఎంగిలి ఉండదు. అందునా లేగ దూడ తల్లి వద్ద తాగిన పాలు మరింత పవిత్రములు, కినుక మాని శాంతించి గోసంతతిని రక్షించమనగా పరమేశ్వరుడు శాంతచిత్తు డయ్యాడు. తిరిగి కైలాసమున గోవులు మేతమేయుచుండగా, పరమేశ్వర త్రినేత్రాగ్ని జ్వాలలకు కపిల వర్ణమైన గోవులను చూచి జాలి పడిన మహాదేవుడు గోవులలో కపిల వర్ణమైన గోవులకు శ్రేష్ఠత్వము కలుగునట్లు వరమిచ్చాడు. శివ శాసనాన్ని అనుసరించి కపిల గోవుకు చేసే పూజలు విశేష ఫలితాలను ఇస్తాయి. కపిల

గోవును పూజించడం మన ఆయురారోగ్య వృద్ధి సంతాన క్షేమము లభిస్తుంది. కపిల గోవును దానం చేయడం వలన అనంతపుణ్యం లభిస్తుంది. ప్రియత్వంతో కపిల గోవుకు మేత సమకూర్చు వారికి కొదువ ఉండదు.

## మారేడు చెట్టు

మహాదేవునికి అత్యంత ప్రీతి పాత్రమైనది మారేడు. మారేడు చెట్టు లక్ష్మీ స్వరూపం కూడా కనుకనే మారేడు చెట్టును శ్రీ వృక్షం అంటారు. మారేడు చెట్టును భక్తిశ్రద్ధలతో పెంచడం వలన విశేషమైన ఫలితాలు లభిస్తాయి. మారేడు ఇంటి తూర్పు భాగంలో ఉంటే సుఖ సౌభాగ్యాలు వర్ధిల్లుతాయి. దక్షిణం వైపు ఉంటే అపమృత్యు బాధలు ఉండవు. పడమట దిక్కున ఉంటే సుపుత్ర ప్రాప్తి కలుగుతుంది. ఈశాన్యంలో ఉండటం వలన సమస్త ఐశ్వర్యాలు లభిస్తాయి.

## ఏలిన నాటి శని నుండి రక్షణకు

1. కాలభైరవ రూపు మెడలో ధరించండి.
2. నిత్యం 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ చేయండి.
3. ప్రతి శనిత్రయోదశికి శనీశ్వరునికి తైలాభిషేకం చేయించండి.
4. ప్రతి కృష్ణపక్ష అష్టమికి ఉపవసించి కాలభైరవున్ని పూజించండి. లేక యధాశక్తి కాలభైరవాష్టకం పఠించండి.
5. ప్రతిశనివారం నువ్వుల నూనెతో కాల్చిన చపాతీలు నల్లకుక్కకు ఆహారంగా సమర్పించండి.
6. మాంసాహారం మానివేయండి.
7. భూతదయ కలిగి ఉండండి. వృద్ధులకు తగు సహాయ సహకారాలు అందించండి.



8. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వజ్ర కవచం పఠిస్తూ..... శనివారాలు ఉపవసించండి.
9. శబరిగిరియాత్ర దీక్షతో చేయండి.
10. నవగ్రహాలలో ఉన్న శనీశ్వరుని ప్రసన్నతకు ప్రదక్షిణాలు చేస్తూ నిత్యం దశరథకృత శనిస్తోత్రం పఠించండి.
11. 19 వేలు శని జపం చేయించి నల్లని నువ్వులు దానం ఇవ్వండి.
12. మందపల్లి, కాశీ,తిరుమల క్షేత్రాలను దర్శించండి. లేక ఇంటిదగ్గరలోని శివకేశవాలయాను దర్శించి సేవించండి.
13. జమ్మి సమిధలతో శనికి హోమం చేయించండి.

## శ్రీ కృష్ణనామ మహత్యం



శ్రీకృష్ణున్ని స్మరించిన వారికి పది అశ్వమేధయాగాలు చేసిన ఫలం కలుగుతుందని భారతం చెబుతోంది. యాగాలు, యజ్ఞాలు చేసిన వారికి మరలజన్మ ఉంటుంది గాని కృష్ణనామస్మరణం చేసే వారికి మాత్రం మరల జన్మ ఉండదు. కృష్ణకృష్ణ అంటూ అనుక్షణం జపించే వారు సాక్షాత్తు శ్రీకృష్ణపరమాత్మ స్వరూపమే అవుతారు.

## తులసి



ప్రాతఃకాలం నిద్రలేవగానే తులసిని చూసి నమస్క రించిన వారికి సకల తీర్థములు దర్శించిన పుణ్యఫలం లభిస్తుంది. తులసికోట ఉన్నచోట శ్రీలక్ష్మీనారాయణు లు కొలువై ఉంటారు. కనుక ఎవరి ఇంట తులసి కోట ఉంటుందో ఆ ఇల్లు పుణ్యక్షేత్రమై వర్ధిల్లుతుంది. నిత్యం భక్తితో తులసి చెట్టు దగ్గర సంధ్యాసమయంలో దీపం వెలిగించిన వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుంది.

## తత్వవేత్త - తపస్వి - రావణబ్రహ్మ

ఒక్క వేదంలో ప్రావీణ్యత సాధించడం సామాన్యమైన విషయం కాదు. అలాంటిది నాలుగు వేదాలను ఉపాసించిన ఘనాపాటి రావణుడు. అనేక శాస్త్రాలలో అఖండ పరిజ్ఞానం గలిగినవాడు. బ్రహ్మ వంశంలో జన్మించిన ఈ కారణజన్ముడు 9 కోట్ల శివలింగాల్ని నిత్యం అర్చించేవాడు. అఖండ శివభక్తుడు, గొప్ప తపోశాలి, సమధర్మములను, ధర్మశాస్త్రమునందలి సూక్ష్మ విషయములు కూడా చాలా స్పష్టంగా తెలిసినవాడు రావణుడు. సామాన్య జనులకు ఇబ్బంది లేని పాలన చేశాడు. ఈ మహనీయుని పాలనలో లంకారాజ్యం అష్టైశ్వర్యాలతో తూలతూగింది. ప్రజలు నిత్య సంతోషంగా, సంబరంగా జీవితం గడిపారు. చెడ్డ విషయాలు ప్రచారంలోకి వచ్చినంత ఎక్కువగా మంచి విషయాలు రావు. ఆడవాళ్ళను చెరపట్టేవాళ్ళను రావణునితో పోలిస్తే వాళ్ళ గొప్ప వాళ్ళను చేసినట్లు అవుతుంది. సీత అను అగ్నిని చేతబట్టి లంకా సామ్రాజ్యానికి, బంధుమిత్ర, పుత్ర సపరివారసహితంగా అగ్ని సంస్కరణ, అంత్యక్రియలు చేశాడు. ఈ ఘోర తప్పిదమే రావణుని అంతం చేసింది. అయితే పరిపాలన సక్రమంగా చేయని వాళ్ళను రావణుని పోలుస్తున్నారు. అల్లకల్లోల రాజ్యాన్ని కూడా రావణ రాజ్యంతో పోలుస్తున్నారు. ఇది పొరపాటు సమాచారం. రావణుడు పాలించిన లంకా రాజ్యవైభోగం ఒక్కసారి సుందరకాండ పరిశీలిస్తే సాధారణ జనానికి కూడా అర్థమవుతుంది. ఆధునిక పరిజ్ఞానం, సౌకర్యాలు, సుఖాలు భోగాలు అన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చినది రావణుడే. ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న వాళ్ళు, స్త్రీలను, పిల్లలను, వృద్ధులను నానా బాధలకు గురిచేస్తున్న పాలకులు నేటి సమాజంలో కోకొల్లలు వున్నారు. ధైర్యం వుంటే వాళ్ళను ఉదహరించి చెప్పాలి. ప్రయోజనాలు వదులుకుని నిజం మాట్లాడాలి. నేటి సమాజానికి, త్రేతాయుగంలో విషయాలకన్నా, ప్రస్తుత విషయాలే ఉదాహరణగా చెబితే బాగా గుర్తుంటుంది. వాళ్ళలో కోరుకున్న మార్పు రావాలంటే కళ్ళముందే జరుగుతున్న విషయాల్ని ధైర్యంగా ఉదాహరణగా చెప్పాలి. "రావణుని పాలన గొప్పగా వుందని కొందరు, లేదని కొందరు చెబుతుంటారు. ఆయన పరిపాలన ఎట్లావున్నా ప్రస్తుతం మనకు వచ్చిన నష్టం ఏమీ లేదు". అయిపోయిన పెళ్ళికి మేళం దేనికి? చరిత్ర, పురాణాలు, చారిత్రక ఘట్టాల నుండి ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించుకొనడానికి అవసరమైన విషయాలు గ్రహించాలి. ఆ బోధనలు సమాజానికి ఉపయోగపడాలి. చరిత్రను వక్రీకరించి సమాజానికి తప్పుడు సంకేతాలు పంపడం దురదృష్టవశాత్తూ శాస్త్ర పరిశోధనగా ప్రశంశించబడుతుంది. ఎన్నో లోకాలను, చివరికి ఇంద్రుడిని కూడా జయించిన రావణబ్రహ్మ లంకా, సముద్రద్వీపం మాత్రమే పాలించాడు. మహోన్నత ఆధ్యాత్మిక శిఖరాలను అధిరోహించి శివకేశవుల్ని మెప్పించి పరమపదం పొందిన రావణుడు అనుపౌలస్త్య బ్రహ్మ. మోక్షగామి, తత్త్వవేత్త. ఈ మహనీయునికి సాటిరాగల వారు అరుదు. ప్రచారానికి నోచుకోనంత మాత్రాన ఈయన ఘనత మాసిపోదు. (ప్రస్తుత ఆస్ట్రేలియా ఖండం, శ్రీలంక ద్వీపంలో భాగం కలిసివుండేది).

## వివిధ హోమాలు ఫలితాలు

"అగ్నిముఖావై దేవాః" అగ్నిముఖముగానే సమస్తమైనటువంటి దేవతారాధనలు జరుగుచున్నవి. వైదికాగ్ని యందు మంత్రపూర్వకముగా ఆయా దేవీదేవతలను ఆవాహన చేసి తత్ దేవతలను సంతృప్తిపరచు విధానమే హోమము. వివిధ కోరికలను అనుసరించి వివిధమైన హోమములు చెప్పబడినవి. ఆయా హోమములు చేయటం వలన పరమేశ్వరానుగ్రహముననుసరించి ఆయా కోరికలు సిద్ధిస్తాయి.

### లక్ష్మీగణపతి హోమము

ఐశ్వర్యసిద్ధికి, ఆటంకములు లేకుండా కార్య విజయమునకు ఇంటర్వ్యూలు మొదలైన వాటికి వెళ్ళే ముందు విదేశీయత్నములు చేయుటకు పూర్వము, పదేపదే ఆటంకములు కలుగుచున్నప్పుడు అధికారుల మెప్పునకు ఈ హోమము చేయించుకొనుట వలన సత్ఫలితములు కలుగుతాయి. గణపతి స్వామి చతుర్థీ ప్రియుడు గనుక చవితినాడు ఈ హోమము చేయించుకొనడము విశేషము.

### ఋణవిమోచక గణపతి హోమము

ఋణపీడ అధికముగా ఉన్నప్పుడు దారిద్ర్యబాధ తీరుటకు, ఋణ ప్రయత్నములు చేయుటకు ముందు శుక్రవారం చవితి తిథి కలిసినాడు ఈ హోమము చేయించడం వలన మంచి ఫలితాలు పొందవచ్చు.

### రుద్రపాశుపత హోమము

పాశుపత ప్రక్రియలో తిరుగులేనిది. ఈ పాశుపత హోమము చేయించడము వలన పరమేశ్వరుడి పూర్ణానుగ్రహం లభిస్తుంది. వివిధ రకాల బాధలు తీవ్రమైన కష్టాలు తెలిసీ తెలియక

చేసిన పాపాలు పటాపంచలైపోతాయి. చతుర్ధశి సోమవారం కలిసిన తిథి ఈ హోమమునకు విశేషమైనది.

**మన్యుపాశుపత హోమము**

శత్రుపీడా పరిహారానికి శత్రువులపై విజయమునకు, శత్రుస్తంభనకు, తీవ్రమైన గ్రహబాధల నుండి ఉపశమనము పొందుటకు వ్యతిరేక ఫలితాల నుండి తప్పుకొని అనుకూల ఫలితాలు సాధించడానికి కోర్టుకు సంబంధించిన వ్యవహారములలో విజయం పొందడానికి ఈ హోమము ఎంతో ఉపకరిస్తుంది. శనివారంనాడు ఈ హోమమం చేయడం చాలా మంచిది.

**కుబేర పాశుపత హోమము**

వ్యాపారాభివృద్ధిని, ఐశ్వర్యమును కలుగజేసే ఈ హోమము లక్ష్మీప్రదము. ఐశ్వర్యాధిదేవత అయిన కుబేరునకు సంబంధించినది. పెద్ద మొత్తములో బ్యాంక్‌లో డబ్బు నిల్వ చేయునప్పుడు ఈ హోమము చేయించుకొనడము మంచిది. ఆర్థిక పురోగతి కోరుకునే వారు స్థిరమైన ఐశ్వర్యమునకు స్వాతి నక్షత్రం శుక్రవారం కలిసిన నాడు ఈ హోమము చేయించుకొనుట వలన మంచి ఫలితాలు సాధించవచ్చు.

**అమృత పాశుపతము**

అపమృత్యు యోగమును నివారించి అఖండ ఆయురారోగ్యములను ప్రసాదించే అద్భుతమైన హోమమే అమృత పాశుపత హోమము. తీవ్రమైన అనారోగ్యము, విష జ్వరాలు, ఆరోగ్యపరముగా సంభవించే వివిధ రకాల బాధల నుండి విముక్తి పొందుటకు దీర్ఘాయువునకు ఈ హోమము ఉపకరిస్తుంది. మృత్యుంజయ మహామంత్రజపము చేసి ఈ హోమము చేయుట వలన మంచి ఫలితం సిద్ధిస్తుంది.

**కన్యాపాశుపత హోమము**

వివాహము ఆలస్యమవుతున్నప్పుడు, జాతకము నందలి వైవాహిక భావ దోష పరిహారము కొరకు ఈ హోమము చేస్తారు. ఈ హోమము చేయుట వలన శీఘ్రగతిన వివాహ సంబంధములు కుదురుతాయి. యువతీ, యువకులకు కళ్యాణయోగమును సంప్రాప్తింపజేసే శుభప్రద హోమమే కన్యాపాశుపత హోమము.

**నవగ్రహ పాశుపత హోమము**

వ్యతిరేక దిశలో దశాంతర్దశనాథులు ఉన్నప్పుడు అనేకమైన గ్రహములు వ్యతిరేక స్థానములలో ఉన్నప్పుడు తీవ్రమైన గ్రహపీడ కలిగినప్పుడు గ్రహమౌఢ్యములో జన్మించినప్పుడు నవగ్రహ దుష్ఫలితముల నుండి రక్షణ పొందుటకు నవగ్రహముల పూర్ణానుగ్రహమునకు ఈ హోమము ఉపకరిస్తుంది. పుష్యార్క సప్తమీ యోగము నాడు ఈ హోమము విశేష ఫలప్రదము.

**అఘోరపాశుపత హోమము**

ఎంతో శక్తివంతమైనది. ఈ ప్రక్రియ తెలిసినవారు చాలా అరుదు. ప్రయోగ బాధల నుండి విముక్తి పొందడానికి ఇంతకు మించిన మార్గం లేదు. శత్రు పీడా పరిహారార్థం, జాతకము నందలి ఏలిన నాటి శని, అర్ధాష్టమ శని, శని మహర్దశ, శని అంతర్దశాసత్ఫలితాలకు, ఈ హోమము ఉపయుక్తమైనది. శనివారం పుష్యమీ నక్షత్రము చతుర్దశినాడు ఈ హోమము చేయుట వలన సత్ఫలితాలు పొందవచ్చు.

**మహాపాశుపత హోమము**

పాశుపతములలో మహాపాశుపతమునకు అత్యున్నతమైన స్థానం ఉన్నది. ఈ హోమము చేయుట వలన శివానుగ్రహం సిద్ధిస్తుంది. జాతకమునననుసరించి ఉండే పదహారు విధములైన కాలసర్పదోషముల నుండి రక్షణ పొందుటకు ఈ హోమము ఉపకరిస్తుంది. విధివిధానముగా ఈ హోమము చేయించుకొనుట వలన సత్ఫలితాలు పొందవచ్చు.

**భృగు పాశుపత హోమము**

భృగు షట్క దోషము, భృగాష్టమ దోషము, షష్ఠాష్టక దోషము ఉన్నప్పుడు, జీవితములో విలాసములకు, సుఖములకు కారకుడైన శుక్రుని యొక్క వ్యతిరేక ఫలితముల నుండి రక్షణ పొందుటకు భృగు పాశుపత హోమము ఉపకరిస్తుంది. స్వాతి నక్షత్రం శుక్రవారంనాడు ఈ హోమము చేయుట అత్యంత శుభప్రదం. శుక్రమౌఢ్యములో జన్మించిన వారు ఈ హోమము చేయించుకొనుట మంచిది. ఈ హోమము ద్వారా శుక్ర దశాంతర్దశలు నడుస్తున్నవారు సత్ఫలితములు పొందవచ్చు.

**స్వర్ణాకర్షణ భైరవ హోమము**

ఇచ్చిన ఋణములు వసూలు కానప్పుడు వాటిని రాబట్టుకొనుటకు ఋణబాధలు తీరుటకు వడ్డీ వ్యాపారము బాగా సాగుటకు, సమస్తమైన వ్యాపారకలాపములకు, లక్ష్మీ స్థిర నివాసమునకు, ఐశ్వర్యాభివృద్ధికి, దారిద్ర్యబాధా నివారణకు, ఈ హోమము ప్రశస్తమైనది.

**మేధాదక్షిణామూర్తి హోమము**

మేధాదక్షిణామూర్తి హోమము చేయుట వలన విద్యాభివృద్ధి కలుగుతుంది. మేధస్సు పెరుగుతుంది. ముఖవర్చస్సు పెంపొందుతుంది. సమయస్ఫూర్తి ఏర్పడుతుంది. వివేకము సత్ప్రవర్తన పెంపొందుతాయి. తీవ్రమైన ఒత్తిడుల నుండి విముక్తి కలిగి మనశ్శాంతి ఏర్పడుతుంది. కార్తీక పౌర్ణమినాడు ఈ హోమము చేయించడం వలన సత్ఫలితాలు కలుగుతాయి.

**సుదర్శన హోమము**

వైష్ణవంలో ఎంతో విశిష్టమైనది సుదర్శన హోమము. ఏ దారీ తోచనప్పుడు ఈ హోమము చేయుట వలన సరియైన మార్గము లభిస్తుంది. శత్రుబాధల నుండి విముక్తికి సమస్తమైన భూత, ప్రేత పిశాచ బాధా నివారణకు ప్రయోగముల నుండి రక్షణకు ఉద్యోగపరంగా వచ్చే చిక్కుల నుండి రక్షణ పొందడానికి ఉపయుక్తమైన హోమము.

**సరస్వతీ హోమము**

విద్యాధిదేవత అయిన సరస్వతీ హోమము చేయించుకొనడం వలన విద్యా లాభం కలుగుతుంది. వ్యాకరణము, సంగీతము, సాహిత్యము, వీణా, వేణువు, మొదలైన సాంప్రదాయ వాయిద్యములలో సంగీత కళలలో ప్రావీణ్యత, మనో నిర్మలత్వము, చక్కని వాక్కు లభిస్తాయి. మూలా నక్షత్రంనాడు ఈ హోమము చేయించడం విశేషం.

**చండీ హోమము**

నవరాత్రులలో మహర్నవమినాడు ఈ హోమము చేయడం ఆచారంగా వుంది. అపరాజితగా పేరు పొందిన చండీ హోమం చేయించడం వలన రాజకీయములలో గెలుపు ఉద్యోగ పదోన్నతి అసక్యమైనకార్యముల యందు సహితము విజయము సిద్ధిస్తాయి. రాహుగ్రహ పీడా పరిహారానికి ఇంతకు మించిన మంచి మార్గం లేదు. "కలౌచండి వినాయకౌ" కలియుగంలో చండీ, వినాయకులు ప్రత్యక్షఫలప్రదులు.

**మహాలక్ష్మీ హోమము**

అష్టైశ్వర్యములకు అధిదేవతైన మహాలక్ష్మీ హోమము విధివిధానముగా చేయుట వలన సిరిసంపదలు ధనధాన్య సమృద్ధి శుభయోగము, అదృష్టము, అఖండసౌభాగ్యము, ఓజస్సు, తేజస్సు కలుగుతాయి. దీపావళి పండుగనాటి అర్ధరాత్రి ఈ హోమం చేయడం వలన లక్ష్మీ ప్రసన్నత కలుగుతుంది. మాసములలో శ్రావణ మాసము, నక్షత్రములలో స్వాతి, శ్రవణా నక్షత్రములు ఈ హోమమునకు విశేషమైనవి.

**మహాకాళీ హోమము**

అపమృత్యునివృత్తికి, అంతఃశత్రు బహిఃశత్రు బాధా నివారణకు, ప్రయోగ బాధా నివృత్తికి, భూత, ప్రేత, పిశాచా ఉగ్రగ్రహ పీడా పరిహారానికి, భూత, భవిష్యత్ వర్తమానములలో రక్షా కవచమై రక్షించే అద్భుతమైన మహత్తర శక్తివంతమైనటువంటి హోమము మహాకాళీ హోమము. ఈ హోమము సాయం సంధ్యా సమయంలో చేయడం చెప్పదగినది. శాంతి కర్మలయందు చంద్రకళలు వృద్ధి చెందుతున్నప్పుడు ఉగ్ర కర్మలయందు చంద్రకళలు క్షీణించినప్పుడు ఈ హోమము చేయాలి.

**వనదుర్గాంబ హోమము**

తిరుగులేని సత్ఫలితాలను ఇచ్చే హోమములలో శిరోమణి వంటిది వనదుర్గాంబ హోమము. ఆశ్వీయుజ కార్తీక మాసములు ఈ హోమమునకు విశేషమైనవి. ఉన్నత పదవీ యోగము, విదేశీ యానము, చిరకాలముగా తీరని వివాదాలు, కోర్టు తగాదాలు, వ్యతిరేక గ్రహస్థితి, సర్పగ్రహ బాధా పరిహారానికి శుభపరంపరకు అన్నివిధములైన బాధలు, భయాలు, పీడలు తీరి శాంతి సంతోషం చేకూరుటకు దేవీ కృపకు విశేషమైన హోమము.

**అశ్వారూఢాంబా హోమము**

ఈ హోమము గురించి తెలిసినవారు చాలా అరుదు. అశ్వారూఢాంబా హోమము చేయించుట వలన సంఘములో గౌరవ ప్రతిష్ఠలు, పేరు పలుకుబడి, అధికారుల మెప్పు, ఉన్నత పదవి, విలాసవంతమైన వస్తు సమృద్ధి, అఖండ కీర్తితో కూడిన ఐశ్వర్యము, అన్నీ సమృద్ధిగా చేకూరతాయి. విశేషించి వ్యాపార స్థానమునకు, పేరు ప్రఖ్యాతులు రావడానికి, వ్యాపారము లాభదాయకముగా సాగుటకు ఈ హోమము ఉపకరిస్తుంది. పౌర్ణమీ తిథి ఈ హోమమునకు విశేషమైనది.

**గమనిక :- హోమము యొక్క ఫలము కచ్చితముగా నిర్దేశించగలిగినవాడు ఆ పరమేశ్వరుడే! మనది కేవలం ప్రయత్నం మాత్రమే.**

# 2008 నుండి 2030 వరకూ గ్రహణముల జాబితా

### 2008
- 07 ఫిబ్రవరి సూర్యగ్రహణం
- 21 ఫిబ్రవరి చంద్రగ్రహణం
- 01 ఆగస్టు సూర్యగ్రహణం
- 16 ఆగస్టు చంద్రగ్రహణం

### 2009
- 26 జనవరి సూర్యగ్రహణం
- 22 జూలై సూర్యగ్రహణం
- 31 డిసెంబర్ చంద్రగ్రహణం

### 2010
- 15 జనవరి సూర్యగ్రహణం
- 26 జూన్ చంద్రగ్రహణం
- 11 జూలై సూర్యగ్రహణం
- 21 డిసెంబర్ చంద్రగ్రహణం

### 2011
- 04 జనవరి సూర్యగ్రహణం
- 01 జూన్ సూర్యగ్రహణం
- 15 జూన్ చంద్రగ్రహణం
- 01 జూలై చంద్రగ్రహణం
- 25 నవంబర్ సూర్యగ్రహణం
- 10 డిసెంబర్ చంద్రగ్రహణం

### 2012
- 20 మే సూర్యగ్రహణం
- 04 జూన్ చంద్రగ్రహణం
- 13 నవంబర్ సూర్యగ్రహణం
- 28 నవంబర్ చంద్రగ్రహణం

### 2013
- 25 ఏప్రిల్ చంద్రగ్రహణం
- 10 మే సూర్యగ్రహణం
- 25 మే చంద్రగ్రహణం
- 18 అక్టోబర్ చంద్రగ్రహణం
- 03 నవంబర్ సూర్యగ్రహణం

### 2014
- 15 ఏప్రిల్ చంద్రగ్రహణం
- 29 ఏప్రిల్ సూర్యగ్రహణం
- 08 అక్టోబర్ చంద్రగ్రహణం
- 23 అక్టోబర్ సూర్యగ్రహణం

### 2015
- 20 మార్చి సూర్యగ్రహణం
- 04 ఏప్రిల్ చంద్రగ్రహణం
- 13 సెప్టెంబర్ సూర్యగ్రహణం
- 28 సెప్టెంబర్ చంద్రగ్రహణం

### 2016
- 09 మార్చి సూర్యగ్రహణం
- 23 మార్చి చంద్రగ్రహణం
- 18 ఆగస్టు చంద్రగ్రహణం
- 01 సెప్టెంబర్ సూర్యగ్రహణం
- 16 సెప్టెంబర్ చంద్రగ్రహణం

### 2017
- 11 ఫిబ్రవరి చంద్రగ్రహణం
- 26 ఫిబ్రవరి సూర్యగ్రహణం
- 07 ఆగస్టు చంద్రగ్రహణం
- 21 ఆగస్టు సూర్యగ్రహణం

### 2018
- 31 జనవరి చంద్రగ్రహణం
- 15 ఫిబ్రవరి సూర్యగ్రహణం
- 13 జూలై సూర్యగ్రహణం
- 27 జూలై చంద్రగ్రహణం

### 2019
- 06 జనవరి సూర్యగ్రహణం
- 21 జనవరి చంద్రగ్రహణం
- 02 జూలై సూర్యగ్రహణం
- 16 జూలై చంద్రగ్రహణం
- 26 డిసెంబర్ సూర్యగ్రహణం

### 2020
- 10 జనవరి చంద్రగ్రహణం
- 05 జూన్ చంద్రగ్రహణం
- 21 జూన్ సూర్యగ్రహణం
- 05 జూలై చంద్రగ్రహణం
- 30 నవంబర్ చంద్రగ్రహణం
- 14 డిసెంబర్ సూర్యగ్రహణం

### 2021
- 26 మే చంద్రగ్రహణం
- 10 జూన్ సూర్యగ్రహణం
- 19 నవంబర్ చంద్రగ్రహణం
- 04 డిసెంబర్ సూర్యగ్రహణం

### 2022
- 30 ఏప్రిల్ సూర్యగ్రహణం
- 16 మే చంద్రగ్రహణం
- 25 అక్టోబర్ సూర్యగ్రహణం
- 08 నవంబర్ చంద్రగ్రహణం

### 2023
- 20 ఏప్రిల్ సూర్యగ్రహణం
- 05 మే చంద్రగ్రహణం
- 14 అక్టోబర్ సూర్యగ్రహణం
- 28 అక్టోబర్ చంద్రగ్రహణం

### 2024
- 25 మార్చి చంద్రగ్రహణం
- 08 ఏప్రిల్ సూర్యగ్రహణం
- 18 సెప్టెంబర్ చంద్రగ్రహణం
- 02 అక్టోబర్ సూర్యగ్రహణం

### 2025
- 25 మార్చి చంద్రగ్రహణం
- 07 సెప్టెంబర్ చంద్రగ్రహణం

### 2026
- 17 ఫిబ్రవరి సూర్యగ్రహణం
- 03 మార్చి చంద్రగ్రహణం
- 12 ఆగస్టు సూర్యగ్రహణం

### 2027
- 02 ఆగస్టు సూర్యగ్రహణం
- 06 ఫిబ్రవరి సూర్యగ్రహణం
- 20 ఫిబ్రవరి చంద్రగ్రహణం
- 17 ఆగస్టు చంద్రగ్రహణం

### 2028
- 12 జనవరి చంద్రగ్రహణం
- 26 జనవరి సూర్యగ్రహణం
- 06 జూలై చంద్రగ్రహణం
- 22 ఫిబ్రవరి చంద్రగ్రహణం
- 31 డిసెంబర్ చంద్రగ్రహణం

### 2029
- 26 జూన్ చంద్రగ్రహణం
- 20 డిసెంబర్ చంద్రగ్రహణం

### 2030
- 01 జూన్ సూర్యగ్రహణం
- 15 జూన్ చంద్రగ్రహణం
- 25 నవంబర్ సూర్యగ్రహణం
- 09 డిసెంబర్ చంద్రగ్రహణం

అర్థరాత్రియందు స్నానము చేయకూడదు.

## జనన మరణ సంబంధిత శౌచము (మైల) విషయాలు తెలుసుకోదగిన సంగతులు

1. మగశిశువు జన్మించిన – 11 రోజులు.
2. ఆడ శిశువు జన్మించిన – 11 రోజులు పురిటిమయం జాత శౌచము.
3. గర్భస్రావము 4, 5, 6 నెలలో అయితే – తండ్రికి.
4. 7,8,9 నెలలో గర్భస్రావం జరిగిన సంబంధితులందరికి శౌచ (మైల) దోషము వర్తించును.
5. పురిటి మైలను పురిటి పుణ్యం అంటారు.
6. ప్రేగులు మెడలో వేసుకొని శిశువు జన్మిస్తే శౌనకేయనాళావేష్ట శాంతి చేయాలి.
7. వర్జ్యము, యమగండము, అతిగండము, రాహుకాలములో శిశువు జన్మించిన (దోష సంపుటీకరణ)తో ప్రసూతి శాంతి చేయాలి. నామకరణం చేస్తే తప్పని సరిగా చేయడం మంచిది.
8. మరణము సంభవించినపుడు మనం వెళ్ళి పరామర్శ చేసి, ఇంటికి వచ్చి (మరణము సంభవించినవారి ఇంటికి వెళ్ళినప్పుడు) స్నానం చేయాలి.
9. మృతదేహాన్ని చూసినా, స్నానం చేయాలి. తాకితే తలస్నానం చేయాలి.
10. శవం వద్ద పూలు తొక్కినా, మీద పడినా తలస్నానం చేయాలి. స్త్రీలయితే గుగ్గిలం పొగతో కేశములను సంప్రోక్షణం చేయాలి.

**ఆపదలో, కష్టంలో ఉన్నవారిని ఆదుకోవాలి, పరామర్శించాలి.**
**ఆ సమయంలో తప్పుకొన్న వారికి ఏ స్నానం చేసినా మానసిక మైల పోదు.**

## నక్షత్ర జనన (ప్రసూతి) ఫలితాలు

**అశ్విని నక్షత్ర జనన కాల దోషములు :** అశ్విని నక్షత్రములో మొదటి పాదము నందు స్త్రీ, పురుష జననమైనను తండ్రికి దోషము.

**భరణీ నక్షత్ర జనన కాల దోషములు :** భరణీ నక్షత్రములో ఒకటి, రెండు, నాలుగు పాదములలో జన్మించిన వారికి దోషము లేదు. మూడవ పాదములో పురుష జననమైన యెడల ఆ శిశువునకును, తండ్రికినీ, స్త్రీ జననమైన యెడల ఆ శిశువున కును, తల్లికి దోషము కలదు.

**కృత్తిక నక్షత్ర జనన కాల దోషములు :** ఈ కృత్తికా నక్షత్రములో ఏ పాదమునందు జననమైనను శిశువునకు సామాన్య దోషము కలుగును.

**రోహిణీ నక్షత్ర జనన కాల దోషములు :** ఈ రోహణీ నక్షత్రములో మొదటి పాదములో శిశు జననమైన యెడల మేనమామలకును, రెండవ పాదములో శిశు జననమైన తండ్రికిని, మూడవ పాదములో శిశు జననమైన యెడల తల్లికి దోషము కలదు. నాలుగవ పాదములో జననమైన యెడల దోషము లేదు.

**మృగశిర నక్షత్ర జనన కాల దోషములు :** ఈ మృగశిర నక్షత్రములో ఏ పాదములో జన్మించినను దోషము లేదు.

**ఆరుద్ర నక్షత్ర జనన కాల దోషములు :** ఈ ఆరుద్ర నక్షత్రములో ఏ పాదములో జన్మించినను దోషము లేదు.

**పునర్వసు నక్షత్ర జనన కాల దోషములు :** ఈ పునర్వసు నక్షత్రములో ఏ పాదములో జన్మించినను దోషము లేదు.

**పుష్యమి నక్షత్ర జనన కాల దోషములు :** ఈ పుష్యమి నక్షత్రములో మొదటి పాదములో స్త్రీ, పురుష జననమైన యెడల మేనమామకు, రెండవ పాదములో స్త్రీ, పురుష జననమైన యెడల తల్లిదండ్రులకు దోషము కలదు.

**ఆశ్లేషా నక్షత్ర జనన కాల దోషములు :** ఆశ్లేషా నక్షత్రము మొదటి పాదములో పురుష జననమైన, స్త్రీ జననమైనను దోషము లేదు. రెండవ పాదములో పురుష జననమైనను, స్త్రీ జననమైనను తండ్రికి దోషము. మూడవ పాదములో స్త్రీ, పురుష జననమైన తల్లికి దోషము. నాల్గవ పాదములో పురుష జననమైనను, స్త్రీ జననమైనను తండ్రికిని, ఆ శిశువునకు దోషము.

**మఖ నక్షత్ర జనన కాల దోషములు :** ఈ మఖా నక్షత్రములో మొదటి పాదములో స్త్రీ, పురుష జననమైన యెడల ఆ శిశువునకును, తండ్రికి దోషము. రెండవ పాదములో జన్మించినవారికి దోషము లేదు. మూడవ పాదములో జన్మించిన యెడల తండ్రికిని, పుత్రిక జన్మించి వారికి దోషము లేదు.

**పూర్వా ఫల్గుణీ నక్షత్ర జనన కాల దోషములు :** పూర్వ ఫల్గుణీ నక్షత్రములో ఏ పాదమున ఏ శిశువు జన్మించినను సామాన్య దోషము.

**ఉత్తరా ఫల్గుణీ నక్షత్ర జనన కాల దోషములు :** ఉత్తర ఫల్గుణీ నక్షత్రములో ఏ పాదమున ఏ శిశువు జన్మించినను సామాన్య దోషము.

**హస్తా నక్షత్ర జనన కాల దోషములు :** హస్తా నక్షత్రములో మొదటి రెండవ నాల్గవ పాదములలో జననమైన వారికి దోషము లేదు. మూడవ పాదములో పుత్రుడు జన్మించిన తండ్రికిని, పుత్రిక జన్మించిన తల్లికిని సామాన్య దోషము కలదు.

**చిత్తా నక్షత్ర జనన కాల దోషములు :** చిత్తా నక్షత్రము మొదటి పాదములో స్త్రీ పురుష జననమైన తండ్రికిని, రెండవ పాదములో స్త్రీ పురుష జననమైన తల్లికిని, మూడవ పాదములో స్త్రీ పురుష జననమైన సోదరులకు దోషము.

**స్వాతి నక్షత్ర జనన కాల దోషములు :**స్వాతి నక్షత్రములో ఏ పాదమునందు జన్మించినను దోషము లేదు.

**విశాఖ నక్షత్ర జనన కాల దోషములు :** విశాఖ నక్షత్రములో ఏ పాదములో జననమైనను సామాన్య దోషము కలదు.

**అనూరాధ నక్షత్ర జనన కాల దోషములు :** అనూరాధ నక్షత్రంలో ఏ పాదములో జననమైనను దోషము లేదు.

**జ్యేష్ఠా నక్షత్ర జనన కాల దోషములు :** జ్యేష్ఠా నక్షత్రములో ఏ పాదములో స్త్రీ పురుషులు జన్మించినను ప్రబల దోషము.

**మూల నక్షత్ర జనన కాల దోషములు :** మూల నక్షత్రములో మొదటి పాదములో పుత్ర జననమైన యెడల తండ్రికి దోషము. పుత్రిక జన్మించిన యెడల పశువులకు హాని కలుగును. రెండవ పాదములో పుత్రజననమైన యెడల తల్లికి దోషము. పుత్రిక జన్మించిన యెడల సాహన్య

## దిక్కులు, దిక్పాలురు వారి వివరములు

| దిక్కులు | దిక్కులను పాలించువారు | దిక్పాలకుల భార్యలు | దిక్పాలకుల వాహనములు | నివసించు పట్టణములు | ధరించు ఆయుధములు |
|---|---|---|---|---|---|
| తూర్పు | ఇంద్రుడు | శచీదేవి | ఏనుగు | అమరావతి | వజ్రాయుధము |
| ఆగ్నేయము | అగ్నిహోత్రుడు | స్వాహాదేవి | పొట్టేలు | తేజోపతి | శక్తి |
| దక్షిణము | యముడు | శ్యామలాదేవి | మహిషము | సంయమని | దండము |
| నైరుతి | నైరుతి | దీర్ఘాదేవి | నరుడు | కృష్ణాంగన | కుంతము |
| పడమర | వరుణుడు | కాళికాదేవి | మకరము | శ్రద్ధాపతి | పాశము |
| వాయువ్యం | వాయువు | అంజనాదేవి | లేడి | గంధనపతి | ధ్వజము |
| ఉత్తరము | కుబేరుడు | చిత్రలేఖ | గుఱ్ఱము | అలకాపురి | ఖడ్గము |
| ఈశాన్యం | సాంబమూర్తి | పార్వతీదేవి | వృషభము | కైలాసము | త్రిశూలము |

సౌఖ్యము. మూడవ పాదములో పుత్రుడు జన్మించిన యెడల ధననష్టము కలుగును. పుత్రికా జననమైన యెడల పితృ పక్షమునకు హాని కలిగించును. నాల్గవ పాదములో పుత్రుడు జననమైన యెడల సామాన్య దోషము. పుత్రిక జన్మించిన యెడల మాతృపక్షమునకు హాని కలిగించును.

**పూర్వాషాఢ నక్షత్ర జనన కాల దోషములు :** పూర్వాషాఢ నక్షత్రములో మొదటి పాదము, రెండవ పాదము, నాల్గవ పాదములో స్త్రీ పురుష జననమైన యెడల స్వల్ప దోషము కలుగును.

**ఉత్తరాషాఢ నక్షత్ర జనన కాల దోషములు :** ఉత్తరాషాఢ నక్షత్రములో ఏ పాదములో స్త్రీ పురుషులు జన్మించినను దోషము లేదు.

**శ్రవణా నక్షత్ర జనన కాల దోషములు :** శ్రవణా నక్షత్రములో స్త్రీ పురుషులు జన్మించినను దోషము లేదు.

**ధనిష్ఠ నక్షత్ర జనన కాల దోషములు :** ధనిష్ఠ నక్షత్రములో స్త్రీ, పురుషులలో ఎవరు పుట్టిన దోషము లేదు.

**శతభిషం నక్షత్ర జనన కాల దోషములు :** శతభిషం నక్షత్రములో పుత్రికా, పుత్రులు జన్మించిన దోషము లేదు.

**పూర్వాభాద్ర నక్షత్ర జనన కాల దోషములు :** పూర్వాభాద్ర నక్షత్రములో ఏ పాదములో పుత్రికా పుత్రులు జననమైనను సామాన్య దోషము కలుగును.

**ఉత్తరాభాద్ర నక్షత్ర జనన కాల దోషములు :** ఉత్తరాభాద్ర నక్షత్రములో ఏ పాదములో స్త్రీ, పురుష జన్మించినను దోషము లేదు.

**రేవతి నక్షత్ర జనన కాల దోషములు :** రేవతి నక్షత్రములో మొదటి రెండవ, మూడవ పాదములో స్త్రీ, పురుషులు కలిగిన యెడల దోషము లేదు. నాల్గవ పాదములో పుత్రుడు జన్మించిన తండ్రికి శిశువునకు, పుత్రిక జన్మించిన తల్లికి, శిశువుకు దోషము కలుగును. దోష నక్షత్రంలో జన్మించి నంత మాత్రాన దిగులు పడాల్సిన అవసరం లేదు. జీవితాంతం దోష నక్షత్ర ప్రభావం ఉండదు. ప్రసూతి శాంతితో ఈ దోషము పరిహారమవుతుంది. స్థానిక పురోహితులతో సంప్రదించి నక్షత్ర శాంతి చేయించండి చాలు.

## బంగారం తయారుచేయు విధానం

ఇటీవల కాలంలో బంగారం చేయడం పెచ్చుమీరి పోయినదిగా ప్రచారములోకి వచ్చినది. ఆకులు కలపటం వంటి రసవిద్యల ద్వారా బంగారం కడ్డీలు కడ్డీలుగా చేయవచ్చని కరిగించి అమ్ముకోవచ్చని ఆశపడుతున్నారు. పరిశోధనలు చేస్తూ లక్షలు నాశనము చేస్తున్నారని వింటున్నాము. మసిబొగ్గులు తప్ప బంగారం తయారుకావడం లేదు. వేపాకులను సైతం వదలని విదేశీయులు ఇలాంటివి ఫలించే స్థితి ఉంటే అదెప్పుడో కాజేసేవారు. మనదాకా మిగిల్చేవారు కాదు. బంగారం తయారుచేసే విధానం వినడానికి చదవడానికి ఆసక్తికరంగా ఉంటుంది. ఫలితాలు మాత్రం చాలా నిరాశాజనకంగా ఉంటాయి. క్రమశిక్షణ బంగారం కంటే మేలైనది. క్రమశిక్షణతో బంగారం వంటి ఫలితాన్ని సాధించవచ్చు. ఇది మన చేతుల్లో పని, చట్టబద్ధమైనవి, ఆరోగ్యాన్ని, మనశ్శాంతిని అభివృద్ధి ఇచ్చేది. ఇంతకు మించిన బంగారం ఏముందో పసరు విద్యల కోసం ప్రాకులాడేవారు ఆలోచన చేయాలి. బంగారం తయారుచేసే ప్రక్రియలో ఉన్న బంగారం ఊడ్చిపెట్టుకు పోవడం ఖాయం. ఇది చరిత్ర చెబుతున్న నిజం. యోగి వేమనను ఆదర్శంగా తీసుకోవాల్సిన విషయాలు ఉన్నాయి. వేమన పద్యాలు బంగారం కంటే విలువైనవేగా.

## ఆకస్మిక అదృష్టం, ధన లాభం, పుట్టుమచ్చల ఫలితాలు

పుట్టుమచ్చలు రెండు రకాలు. నల్లరంగు పుట్టుమచ్చలు, ఎరుపురంగు పుట్టుమచ్చలు. శరీర భాగంలో కొన్నిచోట్ల ఈ పుట్టుమచ్చలు ఏర్పడటం వల్ల ధన ప్రాప్తి, అదృష్టం, కలుగుతాయని కొందరి నమ్మిక. పుట్టుమచ్చలకు సంబంధించిన శాస్త్రములో కూడా ఎన్నో విధాలుగా ఫలితాలు తెలియజేయ బడ్డాయి. ఈ పుట్టుమచ్చలు అదృష్టాన్ని మోసుకొస్తాయని ఎదురు చూడడం నిరాశకు దారి తీస్తుంది. మానవ జీవితంపై ఈ పుట్టుమచ్చల ప్రభావం శూన్యం. కొన్నిచోట్ల ఈ పుట్టుమచ్చలు ఉండడం వల్ల అందంగా కనిపించవచ్చు. ఇది కాదనలేని విషయం. కొన్ని పుట్టుమచ్చలు పెద్దవిగా ఉండి వికారంగా ఉంటాయి. మనిషి అందాన్ని చెడగొడతాయి. అలాంటి వాటిని ప్లాస్టిక్ సర్జరీ ద్వారా నిర్మూలించడం ఉత్తమం. జీవితంలో అదృష్ట దురదృష్టాలకు ఈ పుట్టుమచ్చలకు ఎంత మాత్రం సంబంధం లేదు.

## అవయవాలు అదురుట వలన ఫలితాలు ఏమిటి?

శరీరంలో వాతం-వేడి పైత్యం అధికంగానున్నప్పుడు లేక వాటి పాళ్ళు సక్రమంగా లేక సమతుల్యం లోపించినప్పుడు, కొన్ని తేడాలు రావడం సహజం. అప్పుడు శరీరం లోని అవయవాలు అదురుట జరుగుతుంది. కుడి కన్ను అదిరితే ఓ ఫలితం ఎడం కన్ను అదిరితే ఓ ఫలితం ఉంటుందని శాస్త్రము. ఈ శాస్త్రం నిర్ణయించే నాటి యుగ ధర్మం పరిస్థితులు- మనుష్యుల శక్తి సామర్థ్యాలు వేరు. మనుషులలో ఉన్న ఆధ్యాత్మిక శక్తి శరీరం, మనస్సును, ఆవరించి ఉండేవి. శరీరంలోని ప్రతికుండలి ఉద్దీప్తమై ఉండేది.

న్యాయానికి, ధర్మానికి, దేవుడికి దగ్గిరగా నడిచిన జీవితాలు అవి. భవిష్యత్తును కొన్ని సందర్భాలలో "అశరీరవాణి" వినిపించేది. (ఉదా: కంసుని మరణహేతువు అశరీరవాణి తెలియజేయుట) ఆనాటి దేశకాలమాన పరిస్థితులను అనుసరించి మనుషులకు అంతర్గతంగా ఆధ్యాత్మిక శక్తి అధికంగా ఉండేది కనుక. అవయవాలు అదురుట వలన ఫలితాలు-శాస్త్ర సమ్మతమైనది. ఆనాటి ధనుర్ విద్యను కూడా ఓ ఉదాహరణకు తీసుకుంటే బాణం మనసు అనుకున్న చోటుకు వెళ్ళేది. మేఘాలు, అగ్ని వర్షాలు, వాయు వర్షాలు కురిపించేవి. ఇప్పుడు ధనుర్ విద్యతో వంద మీటర్ల లక్ష్యాన్ని ఛేదించడానికి వెయ్యి రకాల అగచాట్లు పడుతున్నారు. అయినా ఫలితం శూన్యం. ధనుర్ విద్య, పుట్టిన ఈ ఖండంలో ద్రోణాచార్యులవారు వారి శిష్యుడు, అర్జునుడు మహారథుడైన కర్ణుడు పరాక్రమం చూపి ధనుర్ విద్యకు, అధర్వణ వేదానికి ఎనలేని కీర్తితెచ్చారు. ఆనాటి పరిస్థితులు ఇప్పుడున్నాయా లేవు. ధనుర్ విద్యలో (ఆర్చరీ)లో మన దేశం ఖండం వెనుకబడి ఉంది. ఇతర దేశాల వారికి మెడల్స్ వచ్చినా, వాళ్ళు ఛేధించింది వంద మీటర్లు. మహా అయితే రెండు వందల మీటర్లు. కాకపోతే దీనికి కారణం ఒక్కటే యుగధర్మం మారింది. కనుక అవయవాలు అదరటం వల్ల చెడు ఫలితాలు గాని మంచి ఫలితాలు గాని లేవు. ఇది పైత్యవాత, పిత్త, వేడి సంబంధితమైనదిగానే గ్రహించాలి. ఆ మధ్య ఓ అమ్మాయి ఎడం కన్ను అదిరింది. మంచి సంబంధం వస్తుందని అందుబాటులో ఉన్న సంబంధాన్ని వద్దంది. మంచి సంబంధం రాలేదు. ఉన్నదీ పోయింది ఇంతవరకు పెళ్ళి కాలేదు. ఎడం కన్ను మాత్రం అదురుతూనే ఉంది. తాళ్ళూరు గ్రామంలో ఓ పెద్దమనిషి కుడి కన్ను అదిరిందని అదృష్టం కలిసి వస్తుందని పేకాటలో కూర్చున్నాడు. కళ్ళజోడు తప్ప అన్నీ పేకాటలో పోయాయి. కనుక ఇలాంటి అదురుళ్ళకు ఎలాంటి విలువ లేదు. కృషి చేసే వాళ్ళకు దైవానుగ్రహం గ్రహస్థితి అనుకూలిస్తుంది. వాస్తవ పరిస్థితులు గమనించి నిర్ణయాలు తీసుకోండి. మేలు జరుగుతుంది.

## బల్లిపాటు శకునాలు-తొండపాటు శకునాలు - ఫలితాలు

బల్లి శరీరం మీద ఏ భాగంలో పడినా ఎటువంటి చెడు ఫలితము లేదు. తినే పదార్థాలలోగాని, భోజనంలోగాని బల్లిపడితే ప్రమాదం తగిన జాగ్రత్తలు అప్పుడు తీసుకోండి. తొండ శరీరంపై ఏ భాగంలో పడినా ఏ రకమైన మంచి ఫలితం గాని చెడు ఫలితం గాని లేదు. తొండ కరిస్తే ప్రమాదం కావచ్చు. వైద్యుడిని సంప్రదించుట మేలు. మనల్ని అనుక్షణం ద్వేషించే వ్యక్తులు మనసులో ఏదో పెట్టుకొని అభినందన పూర్వకంగా దీవించడం, కరచాలనం చేయడం, భుజం మీద చేయి వేయడం వంటి కృత్రిమ హావభావ నటనాచారుల చేష్టల వల్ల కొన్ని చెడు ఫలితాలు సంభవించ వచ్చు. నా సెల్‌ఫోన్ ఎప్పుడూ రిపేరు వస్తుందిరా. నీ సెల్‌ఫోన్ టాప్. అస్సలు రిపేరు రాదు. దేనికయినా పెట్టిపుట్టాలిరా. ఇక అంతే. సెల్‌ఫోన్ 24 గంటల్లో పోతుంది. ఇలాంటి వైషమ్యం గలిగిన విషమనస్కులైన వ్యక్తులు ఎదురురావడం వల్ల, వీళ్ళ దృష్టి వల్ల ఇబ్బందులు రావడానికి అవకాశం ఉంది. నిత్యం ఇలాంటి వాళ్ళతో జాగ్రత్తగా ఉండాలి. శకునాలు వీళ్ళని బట్టి నిర్ణయించుకోగలిగితే మేలు. పాపం బల్లులూ- తొండలూ పురుగు మందు కొడితే చచ్చిపోయేవి. చిన్న చిన్న కీటకాలను తింటూ బతికేవి. వాటి వల్ల ఇబ్బందులు లేవు. విష మనస్కులై, స్నేహం నటించేవారే. అసలైన శత్రువులు. వాళ్ల వల్లనే శుభాశుభాలు నిర్ణయించాలని నా అభిప్రాయం.

## సమస్త వాస్తు దోష పరిహార తంత్రము

దోషము పారద్రోలి-సౌఖ్యములు పొందుటకు గణపతి స్థాపన గొప్ప ప్రక్రియ- వాస్తు దోషము వున్న దిక్కు నందు, గణపతిని స్థాపించినా ఆ దిక్పాలుడు అనుకూలుడై వాస్తు దోషమును ఇవ్వడు. ఖరీదయిన భవంతులను పగులగొట్టి నష్టపోక-గణపతి స్థాపన చేసి సౌఖ్యము పొందగలరు. అంగుష్ట ప్రమాణం కలిగిన గణపతి ప్రతిమను, వేప లేక మారేడు, గంధము, జిల్లేడు వృక్షములో ఏదేని ఒక దానిని ఉపయోగించి పుష్కార్క దినమున ముందుగా గణపతి ప్రతిమను చెక్కించి దోషమున్నదని నిర్ణయించిన దిక్కునందుంచవలెను. ముందుగా షోడశోపచార పూజ చేయవలెను. ప్రతిదినము పటికబెల్లం-అటుకులు నివేదన పెట్టవలెను. దీనికి సమయం కేవలం ఐదు నిమిషములు మాత్రమే. అనారోగ్య నివారణకు- విద్యాభివృద్ధికి-గంధపుచెక్కతో చేసిన ప్రతిమ, ఋణబాధ నివారణకు, ఆరోగ్యమునకు-స్త్రీల ఆరోగ్యానికి, వేప చెక్కతో, ఆకస్మిక

ఉపద్రవ నివారణ, ధనాకర్షణ, అభివృద్ధి, శత్రువులపై విజయం సమస్త అరిష్టాలు తక్షణం పోవడానికి, తెల్ల జిల్లేడు వేరులో గణపతి ప్రతిమ చెక్కించి స్థాపించవలెను. ఇందువల్ల నిశ్శంసయముగా వాస్తుదోష పరిహారమై. యజమాని సౌఖ్యం నొందగలడు...

## రాజకీయాధికారం గ్రహానుకూలత

యుద్ధంలో జయిస్తే సంప్రాప్తించేది రాజ్యము, అధికారము. ఎన్నికల్లో గెలిచినా సంప్రాప్తించేది అధికారమే. రాచరికానికి రవి కారకుడు. ఇప్పుడు ఉన్నది ప్రజాస్వామ్యం. దీనికి శనికారకుడు. శని రాహుగ్రహముల అనుకూల స్థితి జాతకంలో వున్న వారెందరో రాజకీయానికి అర్థం, దేశానికి హద్దులు తెలియకపోయినా, అధికారాన్ని పొందుతున్నారు. నిజమైన సేవ చేసేవాళ్ళు రాణించకపోవడం పదిమంది తెలియని వాళ్ళు పంచాయతీకి కూడా ఎన్నిక కాలేనివారు కేంద్ర స్థానాలలో వెలుగుతున్నారంటే శని తదుపరి రాహువు ఈ యోగానికి కారకులు. చెవులకు ఇంపుగా లేని ఈ విషయం యదార్థం. శని, రాహు గ్రహములు అనుకూలత ఉంటే రాజకీయంగా ఎదురుండదు. విజయోస్తు.

## నామ నక్షత్రాలు - నక్షత్ర గణములు

| | | | | |
|---|---|---|---|---|
| చూ చే చో లా<br>లీ లూ లే లో | అశ్విని 4పా మేషం<br>భరణి 4పా మేషం | దేవ<br>మను | గుర్రం<br>ఏనుగు | ఆది<br>మధ్య |
| ఆ ఈ ఊ ఏ | కృత్తిక 1పా మేషం<br>2-3-4 పా వృషభం | రాక్షస | మేక | అంత్య |
| ఓ వా వీ వూ | రోహిణి 4పా వృషభం | మను | పాము | అంత్య |
| వే వో కా కీ | మృగశిర 1-2 పా వృషభం<br>3-4 పా మిథునం | దేవ | పాము | మధ్య |
| కూ ఖం జ్ఞ ఛ్ఛ | ఆరుద్ర 4పా మిథునం | మను | కుక్క | ఆది |
| కే కో హా హి | పునర్వసు 3పా మిథునం<br>4వ పా కర్కాట | దేవ | పిల్లి | ఆది |
| హూ హే హో డా | పుష్యమి 4పా కర్కాటకం | దేవ | మేక | మధ్య |
| డీ డూ డే డో | ఆశ్లేష 4పా కర్కాటకం | రాక్షస | పిల్లి | అంత్య |
| మా మీ మూ మే | మఘ 4పా సింహం | రాక్షస | ఎలుక | అంత్య |
| మూ టా టీ టూ | పుబ్బ 4పా సింహం | మానుష్య | ఎలుక | మధ్య |
| టే టో పా పి | ఉత్తర 1పా సింహం<br>2-3-4పా కన్య | మను | గోవు | ఆది |
| పూ ష ణ త | హస్త 4పా కన్య | దేవ | దున్న | ఆది |
| పే పో రా రి | చిత్ర 1-2పా కన్య<br>3-4పా తుల | రాక్షస | పులి | మధ్య |
| రూ రె రో తా<br>తీ తూ తే తో | స్వాతి 4పా తుల<br>విశాఖ 3పా తుల<br>4పా వృశ్చిక | దేవ<br>రాక్షస | దున్న<br>పులి | అంత్య<br>అంత్య |
| నా నీ నూ నె | అనూరాధ 4పా వృశ్చిక | దేవ | లేడి | మధ్య |
| చో యా యీ యు | జ్యేష్ఠ 4పా వృశ్చికం | రాక్షస | లేడి | ఆది |
| యే యో భా భీ | మూల 4పా ధనుస్సు | రాక్షస | కుక్క | ఆది |
| భూ ధ ప ఢా | పూర్వాషాఢ 4పా ధనుస్సు | మను | కోతి | మధ్య |
| భే భో జా జి | ఉత్తరాషాఢ 1వపా ధనుస్సు<br>2-3-4పా మకరం | మను | ముంగిస | అంత్య |
| జూ జె జో జ | అభిజాత్ మకరం | | | |
| ఖ ఖు ఖి ఖో<br>గా గీ గూ గే | శ్రవణం 4పా మకరం<br>ధనిష్ఠ 1-2 పా మకర<br>3-4 పా కుంభం | దేవ<br>రాక్షస | కోతి<br>గుర్రం | అంత్య<br>ఆది |
| గో సా సీ సూ | శతభిషం 4పా కుంభం | రాక్షస | గుర్రం | ఆది |
| సే సో దా ది | పూ॥భాద్ర 1-2-3 సా<br>కుంభం 4వ పా మీనం | మను | సింహ | ఆది |
| దూ ఞ ఝ థా | ఉ॥భాద్ర-4పా మీనం | మను | గోవు | మధ్య |
| దే దో చా చి | రేవతి 4పా మీనం | దేవ | ఏనుగు | అంత్య |

చిత్తశుద్ధి లేక చేయు దానములు ఫలించవు.

## మాంగల్య బలం

లక్ష్మీ సమాన మాంగల్య బలప్రాప్తిరస్తు – సరస్వతీ సమాన మాంగల్య బలప్రాప్తిరస్తు అని దీవించరు. గౌరీ సమాన మాంగల్య బల ప్రాప్తిరస్తు అని దీవిస్తారు. కారణం ఆమె మాంగల్య బలం మీద నమ్మకంతోనే పరమశివుడు హాలాహలాన్ని కంఠంలో ధరించాడు. అంత గట్టి మాంగల్యబలం ఆ తల్లిది. అందుకే గౌరిపూజ పెళ్ళికి ముందు చేస్తారు. వివాహా నంతరం పెళ్ళి కుమార్తెను గౌరీ సమాన మాంగల్య బల ప్రాప్తిరస్తు అని దీవిస్తారు. శుక్రవారం కన్యాదానం చేయడం అమ్మాయికి వివాహం చేయడం తప్పు కాదు అప్పగింతలు శుక్రవారం కూడదు. విధి లేని స్థితిలోనే సోమవారం నాడు పెళ్ళి చేయండి (ముహూర్తాలు అసలు కుదరనప్పుడు) సోమవారం వివాహం వీరశైవులకు, లింగధారులకు, లింగాయతులకు, జంగమదేవరలకు నిషిద్ధం కాదు.



## దేవుని పీఠము

దేవుని విగ్రహములను గానీ చిత్ర పఠములను గానీ పెట్టుటకు ఒక పీఠము (పీట)ను వేయాలి. ఈ పీఠము మరీ ఎత్తుగా గానీ మరీ పొట్టిగా గానీ యుండరాదు. పీఠము పరిశుభ్రముగా కడిగి పసుపు, కుంకుమలను పెట్టి పై భాగమును ముగ్గుతో అష్టదళ పద్మమును వేయవలెను. వేరు రకము ముగ్గులైనా వేసికొనవచ్చును. ఇబ్బంది లేదు.

## అష్టమూలికా తైలము

అష్టమూలికా తైలము– "దీపారాధనకు ఉపయోగించు తైలము." ఈ తైలము దీపారాధనకు శ్రేష్ఠమైనది. లక్ష్మీ తామర గింజలు, కస్తూరి బెండ, శివ మారేడు, విష్ణు మారేడు, లక్ష్మీ మారేడు మొదలగు సుగంధ వృక్షముల గింజల నుండి తైలము తీసి; దీర్ఘాయువు మూలికలతో సమ్మేళనము చేయుట ద్వారా ఈ అష్ట మూలికా తైలమును తయారు చేస్తారు. ఈ పవిత్ర తైలము నిత్య దీపారాధనకు అతి శ్రేష్ఠమైనది. అష్టమూలికా తైలముతో దీపారాధన చేసి; అష్టైశ్వర్యములతో, ఆయురారోగ్యములతో వర్ధిల్లుదురు గాక! ఈ తైలము కాంతి ప్రత్యేకతను కలిగి ఉంటుంది.

అష్టమూలికా తైలముతో-దీపారాధన! భగవంతుని అనుగ్రహమునకు-చక్కని సాధన!!

## నాగసింధూరము

పవిత్రత, ఆకర్షణ ఉట్టిపడే కుంకుమ! స్త్రీలు, పురుషులు, బాల–బాలికలు ధరించ దగినది. శుభప్రదమైనది. విజయప్రాప్తి కలుగుతుంది. నొసటన ఈ సింధూరమును ధరించుట వలన శరీరములోని ఆయస్కాంత శక్తి బయటకు పోదు. జ్ఞాపకశక్తి, వర్చస్సు కలుగుతుంది. భృకుటి మధ్య, కంఠభాగమున ధరించవలెను. అసూయాపరమైన కంటి దృష్టి నుండి నాగ సిందూరము ధరించిన వారికి రక్షణ కలుగుతుంది. ముఖములో ఆకర్షణ కలుగుతుంది. ఈ నాగసింధూరములో మారేడు సమిధలు, గంధపు చెక్కలు, సంజీవి చెక్క, భుజపత్రి, రత్నపురుషాకు, రుద్రజడ, దేవదారు సమిధలు, మారేడుకాయలు, ఎండుకొబ్బరి, చెంద్ర సమిధలు మొ॥నవి ఆవు నెయ్యితో హోమము చేసి నాగ సింధూరములో మిశ్రమము చేస్తారు.

## సరస్వతీ తిలకము

జ్ఞాన వృద్ధికి, విద్యా రంగములో విజయ ప్రాప్తికి, జ్ఞాపకశక్తి వృద్ధికి, సరస్వతీ కటాక్షమునకు ధరించే కుంకుమ! ఈ సరస్వతీ తిలకము విద్యార్ధినీ, విద్యార్ధులే కాక పెద్దవారు కూడ ధరించదగినది. జ్ఞాపకశక్తి, మంచి ఆలోచనలు అందరికీ అవసరమే గనుక సరస్వతీ చెట్టు మూలము, అష్ట ద్రవ్యములు, సరస్వతీ తైలము, ఆవు నెయ్యి మొదలైన వాటితో మూలా నక్షత్రము శుక్రవారము నాడు సరస్వతీ హోమము 7 రోజులు చేసి; ఆ హోమ భస్మమును–కుంకుమ రాళ్ళతో, సరస్వతీ ఆకు పొడి, పసరు, దిష్టిచెట్టు చూర్ణముతో మిశ్రమము చేయుట జరుగుతుంది. మామూలుగా ధరించే కుంకుమునకు సరస్వతీ తిలకమునకు తేడా స్పష్టముగా తెలుస్తుంది.

## అష్టమూలికా గుగ్గిలము

పూజాకార్యక్రమములోను–శుక్ర, శని, మంగళవారములలో ఇంటిలో గుగ్గిలము పొగ వేయుట ఉత్తమము! ఇది దుష్టశక్తులకు ఉద్వాసన! అపకారము చేసే క్రిమి కీటకాలు నశిస్తాయని సైంటిస్ట్‌లు కూడా అంటారు. సాధారణముగా ఉపయోగించే గుగ్గిలము కన్నా అష్టమూలికలతో మేళవించిన అష్టమూలికా గుగ్గిలము శ్రేష్టమైనది. వ్యాపారసంస్థలలోను, వాస్తు దోషపరిహారమునకు, దేవతా మంత్రములకు, గృహములో – ఈ గుగ్గిలము పొగ శ్రేష్టమైనది.

## సిద్ధగంధము

ఇది శుభప్రదమైన గంధము. పూజాకార్యక్రమాలలో ఉపయోగించ దగినది. ధరించడానికి ఉత్తమమైనది. శ్రీ గంధముతోపాటు మూడురకాల గంధాలు ఇందులో కలుస్తాయి. ఇది సర్వదేవతా ప్రీతికరమైనది. సెంటు, రంగు వేసి తయారు చేసినది కాదు. ఉపయోగించి దీని విశిష్టత తెలుసుకోండి. మీకే అర్థమవుతుంది.

## అమృతయోగం – మృతయోగం

నలుగురికీ సహాయం చేయగలగడం అమృతయోగం

నలుగురి మీద ఆధారపడి జీవించడం మృతయోగం

ఎక్కడ సహాయపడవలసి వస్తుందోనని ముఖం చాటు చేసేవాడు మిత్ర ద్రోహి.

సహాయం అడగకుండా ఉండడానికి నిష్కారణ శత్రుత్వం వహించేవాడు పాతకుడు.

మేలు మరచి – కీడు చేసేవాడు – ఘాతకుడు

## చంపడానికి – చావడానికి కూడా ధర్మ సూత్రాలున్నాయి

@ నిరాయుధుడిని – రోగగ్రస్తుని చంపరాదు.

@ దుర్మార్గుడినైనా రాజాజ్ఞ లేకుండా చంపరాదు.

@ భయకంపితుడిని చంపరాదు.

@ నీళ్ళు త్రాగుతున్న సమయంలో క్రూర జంతువునైనా సంహరించకూడదు.

@ శృంగారంలో ఉన్న వన్య మృగములను వేటాడరాదు.

@ జంట పక్షులను వేటాడుట – వేట ధర్మానికే విరుద్ధం.

@ గర్భస్త జంతువులను వేటాడరాదు.

@ అంగ వైకల్యం గలిగిన జంతువును చంపకూడదు.

@ విద్యాలయాలు, ఆశ్రమ ప్రాంతాలు, ఆలయ ప్రాంతములు రోగ చికిత్సా కేంద్రముల యందు గాని పరిసర ప్రాంతములయందు గాని వేటాడుట వేట ధర్మానికి విరుద్ధము.

@ లోక కంటకుడిని నిర్మూలించడానికి ఎలాంటి ధర్మసూత్రాలు పాటించ నక్కరలేదు.

@ భార్య గర్భవతిగా నున్నప్పుడు భర్తను చంపరాదు.

@ చంపదలిచిన జీవిని హతం చేయునప్పుడు సామూహిక మరణాలు సంభవించే స్థితి ఉంటే హత్యాయత్నం మానుకోవాలి.

@ నిద్రా సమయంలో పగరాజునైనా చంపరాదు.

@ స్త్రీ హత్య–ఆత్మహత్య ధర్మవిరుద్ధం.

## గ్రహణ జాగ్రత్తలు – సూచనలు

@ గ్రహణం రోజున ఉపవాసం, ఇష్టదేవతా ప్రార్థన చేయాలి.

@ మంత్రోపదేశానికి, ఉపదేశమంత్ర పునశ్చరణకు మంచిది.

@ గ్రహణాన్ని చూడవద్దు, పట్టుడు స్నానం – విడుపు స్నానం చేయాలి.

@ ధూమపానం, మద్యపానం, సంభోగం పనికిరాదు.

@ గ్రహణ సమయంలో గర్భిణీ స్త్రీలు వెలుతురు సోకని ప్రదేశంలో విశ్రమించాలి.

@ గ్రహణ సమయంలో ఆహారం తీసుకోవద్దు.

@ గ్రహణం మరుసటి రోజు ప్రయాణం పనికిరాదు. గ్రహణ శూల అంటారు.

@ గ్రహణం సంభవించిన 27 రోజులలోపు శివాలయంలో రుద్రాభిషేకం చేయించండి.

@ గ్రహణం రోజున నూతన కార్యాలు ప్రారంభించవద్దు.

@ గ్రహణానంతరం పాలకుల ఆయుర్దాయం కొరకు ప్రార్థించాలి. ఇది కనీస ధర్మం. విస్మరించరానిది. గ్రహణం దుస్సంకేతం. గ్రహణ సమయంలో జలచర, భూచర, ఖేచార ప్రాణులు మైల పొందెదరు. గ్రహణం కనపడనంత మాత్రాన ఫలితంలో మార్పులు ఉండవు.

## మౌఢ్యమి – మూఢమి – నిర్ణయం

శుక్రమౌఢ్యమి 10.5.2008 నుండి 8.7.2008 వరకు మరల 23.3.2009 నుండి 1.4.2009 వరకు ఉంటుంది. గురుమౌఢ్యమి 11.1.2009 నుండి 8.2.2009 వరకు మూఢమి అంటే చీకటి అని అర్థము. రవి గ్రహముతో ఇతర గ్రహములు కలిసిన అస్తంగత్వము, గురు, శుక్ర గ్రహములు శుభగ్రహములు రవి గ్రహమునకు దగ్గరగా ఈ రెండు గ్రహములు సంచరించు కాలమును మౌఢ్యమి అందురు. మూఢమి సమయంలో గురు, శుక్రులు బలం కోల్పోతారు. కనుక ఈ సమయంలో శుభకార్యాలు నిషిద్ధము. పైన తెలిపిన గురు మౌఢ్యమి, శుక్ర మౌఢ్యమి కాలము దేశానికి ప్రబల అరిష్టము విషాద కాలముగా నిర్ణయింపదగినది.

## మూఢమి – అంటే – ఏమిటి?

మూఢమి అంటే చీకటి. గురు శుక్ర గ్రహములు రవిగ్రహానికి అత్యంత సమీపం లోకి వెళ్ళినప్పుడు మూఢమి ఏర్పడుతుంది. రవికి దగ్గరగా వెళ్ళిన గ్రహం తన స్వయంశక్తిని కోల్పోతుంది. నవగ్రహ సంచార కాలంలో ఈ మూఢమి ఈ కారణం వల్ల వస్తుంది. గురు, శుక్ర గ్రహాలు శుభ గ్రహాలు ఏ మంచి పని చేయాలన్నా ఈ గ్రహముల స్థితి, బలము, అనుకూలత ముఖ్యము. అందుచేతనే గురు, శుక్ర మౌఢ్యమి కాలాన్ని నిర్ణయించి తెలియజేయడం జరుగుతుంది. ఈ సమయంలో ఏ విధమైన శుభకార్యాలు, ప్రారంభోత్సవాలు, పనికిరావు.

## శ్రీ సర్వధారినామ సంవత్సర శుభ ముహూర్తములు

ఈ సంవత్సరం ముహూర్తాలు నిర్ణయించడానికి గ్రహగతులు అనుకూలంగా లేవు. మొత్తం మీద మూఢమి, గ్రహణాలు, కర్తరి, నెలపొడుపు, గ్రహగతులు బాగా లేకపోవుట మొత్తం వెరసి శుభముహూర్తాలు నిర్ణయించడం కష్టంగా ఉంది. నా పరిజ్ఞానం సహకరించిన మేరకు కొన్ని ముహూర్తాలు వ్రాయుచున్నాను. ఇవి సంపూర్ణ శుభముహూర్తాలుగా భావించవద్దు. స్థానిక పండితులు, మీ ఇంటి పురోహితుని సలహాలతో శుభకార్యాలు చేయండి. నేను వ్రాసిన ముహూర్తాన్నే నమ్ముకోవద్దు.

**చైత్రమాసము:**

2008 ఏప్రిల్ 7 సోమవారం చైత్రమాసము ఉగాది. చైత్రశుద్ధ పాడ్యమి, అశ్విని నక్షత్రం, వృషభలగ్నం ఉ.9.05 ని॥ దస్త్రం, నూతన వస్త్రధారణ, వ్యాపారాదులకు.

2008 ఏప్రిల్ 9 బుధవారం చైత్రమాసము శుద్ధ పంచమి, రోహిణి నక్షత్రం, మకరలగ్నం సమయం రా.1.36ని॥ వివాహం గృహప్రవేశం.

2008 ఏప్రిల్ 10 గురువారం చైత్ర శు॥పంచమి రోహిణి నక్షత్రం మేషలగ్నం సమయం ఉ.7.40ని॥ వివాహం, ఉపనయమనం, అక్షరాభ్యాసం. అన్నప్రాశన.

2008 ఏప్రిల్ 17 గురువారం చైత్ర శు॥త్రయోదశి, ఉత్తరానక్షత్రం, మకరలగ్నం సమయం రా.1.11ని॥ వివాహం.

2008 ఏప్రిల్ 20 ఆదివారం చైత్ర శు॥ పౌర్ణమి, చిత్తా నక్షత్రం, కర్కాటక లగ్నం సమయం ఉ.11.39 ని॥ వివాహం.

2008 ఏప్రిల్ 21 సోమవారం చైత్ర బ॥ పాడ్యమి, స్వాతి నక్షత్రం, కర్కాటక లగ్నం సమయం మ.12.16ని॥ వ్యాపారం.

2008 ఏప్రిల్ 23 బుధవారం చైత్ర బ॥ తదియ అనూరాధ నక్షత్రం, వృషభలగ్నం ఉ.7.16ని॥ అన్నప్రాశన.

2008 ఏప్రిల్ 25 శుక్రవారం చైత్ర బ॥ పంచమి, మూలా నక్షత్రం, మకరలగ్నం. సమయం రా.12.55 ని॥ వివాహం.

2008 ఏప్రిల్ 27 ఆదివారం చైత్ర బ॥ సప్తమి ఉత్తరాషాఢ నక్షత్రం, మీనలగ్నం సమయం తె.3.51 ని॥ వివాహం.

2008 ఏప్రిల్ 30 బుధవారం చైత్ర బ॥ దశమి ధనిష్ఠ నక్షత్రం, మిథున లగ్నం సమయం ఉ.9.05ని॥ గృహప్రవేశం.

**వైశాఖ మాసము :**

2008 మే 7 బుధవారం వైశాఖ శు॥ విదియ, రోహిణి నక్షత్రం మిథున లగ్నం, సమయం ఉ.9.16ని॥ అన్నప్రాశన.

**10-మే-2008 నుండి 8-జూలై-2008 వరకు**

**శుక్రమౌఢ్యమి శుభముహూర్తాలు లేవు.**

**4-జూలై-2008 నుండి 1-ఆగస్టు-2008 వరకు**

**ఆషాఢమాసము శుభముహూర్తాలు లేవు.**

**శ్రావణ మాసము :**

2008 ఆగస్టు 8 శుక్రవారం శ్రావణ శు॥ సప్తమి, స్వాతి నక్షత్రం, కన్యాలగ్నం, సమయం ఉ.9.30ని॥ ఉపనయనం, అక్షరాభ్యాసం, వ్యాపారం.

2008 ఆగస్టు 14 గురువారం శ్రావణ శు॥ త్రయోదశి, ఉత్తరాధ నక్షత్రం, మేషలగ్నం, సమయం రా.10.50ని॥ వివాహం.

2008 ఆగస్టు 21 గురువారం శ్రావణ బ॥పంచమి రేవతి నక్షత్రం తులాలగ్నం, సమయం ఉ.11.05ని॥ వివాహం.

**31-ఆగస్టు-2008 నుండి 29-సెప్టెంబరు-2008 వరకు**

**భాద్రపద మాసము శుభముహూర్తాలు లేవు.**

**అశ్వీయుజ మాసము :**

2008 అక్టోబరు 6 సోమవారం శ్రావణ శు॥ సప్తమి, మూలా నక్షత్రం, వృశ్చికలగ్నం, సమయం ఉ.9.56 ని॥ గృహప్రవేశం, వ్యాపారం

2008 అక్టోబరు 9 గురువారం అశ్వీయుజ శు॥దశమి, శ్రవణా నక్షత్రం, వృశ్చికలగ్నం, సమయం ఉ.10.55 ని॥ అక్షరాభ్యాసం, గృహప్రవేశం, అన్నప్రాశన, వ్యాపారం.

2008 అక్టోబరు 15 బుధవారం అశ్వీయుజ బ॥పాడ్యమి అశ్విని నక్షత్రం, వృశ్చికలగ్నం సమయం ఉ.9.36ని॥ వివాహం.

2008 అక్టోబరు 19 ఆదివారం అశ్వీయుజ బ॥ పంచమి, మృగశిర నక్షత్రం, వృశ్చికలగ్నం సమయం ఉ.9.07ని॥ గృహారంభం.

**కార్తీక మాసము :**

2008 నవంబరు 8 శనివారం కార్తీక శు॥దశమి శతభిషా నక్షత్రం, ధనుర్లగ్నం సమయం ఉ.10.41ని॥ అన్నప్రాశన.

2008 నవంబరు 9 ఆదివారం కార్తీక శు॥ఏకాదశి ఉత్తరాభాద్ర నక్షత్రం, మిథునలగ్నం సమయం రా.9.47ని॥ వివాహం.

2008 నవంబరు 14 శుక్రవారం కార్తీక బ॥విదియ, రోహిణి నక్షత్రం, మిథన లగ్నం, సమయం. రా.9.36ని॥ వివాహం.

2008 నవంబరు 15 శనివారం కార్తీక బ॥ తదియ మృగశిరా నక్షత్రం, మిథున లగ్నం, సమయం రా.9.21ని॥ వివాహం.

**మార్గశిర మాసము :**

2008 నవంబరు 29 శనివారం మార్గశిర శు॥ తదియ, మూలా నక్షత్రం, తులాలగ్నం సమయం తె.4.16ని॥ వివాహం, గృహప్రవేశం, (తెల్లవారితే ఆదివారం).

2008 నవంబరు 30 ఆదివారం మార్గశిర శు॥ తదియ మూలా నక్షత్రం, ధనుర్లగ్నం సమయం. ఉ.8.35ని॥ వివాహం.

2008 డిశంబరు 8 సోమవారం మార్గశిర శు॥దశమి రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం, సమయం ఉ.7.22ని॥ వివాహం.

2008 డిశంబరు 11 గురువారం మార్గశిర శు॥ చతుర్దశి రోహిణి నక్షత్రం, కన్యాలగ్నం రా. 1.38 ని॥ వివాహం.

**12-డిసెంబరు-2008 నుండి 26-జనవరి-2009 వరకు**
**పుష్యమాసము శుభముహూర్తాలు లేవు.**

**11-జనవరి-2009 నుండి 8-ఫిబ్రవరి-2009 వరకు**
**గురుమౌఢ్యమి శుభముహూర్తాలు లేవు.**

**మాఘ మాసము :**

2009 ఫిబ్రవరి 12 గురువారం మాఘ బ॥ తదియ, ఉత్తరానక్షత్రం, మీనలగ్నం, సమయం ఉ.8.30 ని॥ అన్నప్రాశన అక్షరాభ్యాసం.

2009 ఫిబ్రవరి 19 గురువారం మాఘ బ॥దశమి మూలా నక్షత్రం, కన్యాలగ్నం, సమయం రా.8.16ని॥ వివాహం.

**ఫాల్గుణ మాసము :**

2009 మార్చి 07 శనివారం ఫాల్గుణ శు॥ ఏకాదశి పునర్వసు నక్షత్రం వృషభలగ్నం ఉ.11.31ని॥ ఉపనయనం, అక్షరాభ్యాసం.

2009 మార్చి 12 గురువారం ఫాల్గుణ బ॥ విదియ హస్తా నక్షత్రం, ధనుర్లగ్నం రా. 1.50 ని॥ వివాహం.

**23-మార్చి-2009 నుండి శుక్రమౌఢ్యమి ప్రారంభం.**
**శుభముహూర్తాలు లేవు.**

**పాఠకులకు మనవి – త్వరలో నవగ్రహాల గురించి విపులంగా పుస్తకాలు విడుదల చేయబోతున్నాము. ముందుగా సంక్షిప్త ప్రస్తావన.**

## రవి గ్రహము

రవి నవగ్రహాలకు అధిపతి ఈ గ్రహం అనుకూలంగా ఉంటే జీవిత కాల అధికారము, మంచి ఆరోగ్యము, పుత్ర సంతానప్రాప్తి కలుగుతుంది. సంతానం మంచి స్థితికి చేరుకొనడం వారి ద్వారా ప్రఖ్యాతి వంశవృద్ధి. ప్రతిష్ట పెరుగుతాయి. విజ్ఞాన శాస్త్రవేత్త (సైంటిస్ట్)గా రాణింపు. మందుల తయారీ. నూతన వైద్యవిధానాలు కనుగొనుట వైద్య సంబంధిత వ్యాపారములు. మందులు అమ్మకము మొదలైన వాటిల్లో గొప్పగా రాణించడానికి రవిగ్రహ అనుకూల స్థితియే కారణము. మంచి డాక్టరుగా రాణించాలంటే, హస్తవాసి బాగుందన్న వైద్యుడుగా రాణించాలన్నా రవిగ్రహ అనుకూల స్థితి అవసరం వైద్య విద్యను అభ్యసించడానికి ముందు – ఈ రవిగ్రహ అనుకూలతను పరిశీలించడం ముఖ్యం. తండ్రివైపు తాతవైపు ఆస్థి, అంతస్థులకు ఈ రవిగ్రహమే కారణము. పిత్రార్జితం వల్ల జీవితంలో సౌఖ్యము, తండ్రి స్థాపించిన వ్యాపారము ద్వారా, వృత్తి ద్వారా ఉన్నత స్థితిలో జీవనం గడపడం – తండ్రి ద్వారా రాజకీయ అధికారం శ్రమలేకుండా లభించడం వంటివి. ఈ రవిగ్రహ అనుకూల ఫలితాలే కారణం. మానవ జీవితంలో ఈ గ్రహ ప్రాధాన్యత తిరుగులేనిది. సూర్య సంచారాన్ని అనుసరించి జ్యోతిషశాస్త్ర ఫలితాలు ప్రధానంగా ఆధారపడి ఉంటాయి. రవి క్షత్రియ గ్రహము. తరతరాల పోరాటానికి, చరిత్రకు మరిచిపోలేనటువంటి కక్షలకు, సహోదర, సహోదరీవర్గంలో న్యాయస్థానాలలో పోరాటాలకు ఈ గ్రహమే కారణం. సూర్యగ్రహణం ఏర్పడడం ప్రపంచారిష్టము ఈ గ్రహణ సమయాల్లో జన్మించే శిశువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరము. రవి గ్రహ అనుకూలత వల్ల జీవిత స్థిరత్వం కలుగుతుంది. గ్రహణాలను అనుసరించి భూకంపాదులు ఏర్పడతాయి. ప్రభుత్వాలు మారతాయి. పాలకులకు అరిష్టములు సంభవిస్తాయని ఋజువయింది.

## శుక్రుడు

మానవ జీవితంలో సుఖానికి, సౌఖ్యానికి, విలాస, వైభోగాలకు సంసార జీవితానికి, దాంపత్య సౌఖ్యానికి, భార్యాభర్తల అన్యోన్యతకు శుక్రుడే ప్రధానమైన నిర్ణయాత్మక గ్రహము. విలువైన వస్త్రాలు ధరించి, వివిధ భాషల్లో పరిజ్ఞానం కలిగి, విలువైన ఆభరణాలు ధరించి, రకరకాల వాహనాల్లో తిరిగే వైభోగం ఈ శుక్రగ్రహం వల్లనే కలుగుతుంది. నాటకంలో, నటనలో నేర్పుగలిగి చక్కని కంఠ స్వరం గలిగి అందరి మెప్పు పొందగలిగిన సామర్థ్యం. సినీమా రంగంలో, నాటక రంగంలో, టీవీలలో ప్రఖ్యాతిగాంచడానికి శుక్రగ్రహ అనుకూల ఫలితాలే కారణము. ఈ గ్రహం అనుకూల స్థితి వల్ల సాధారణ మానవుడు – భోగపురుషుడవుచున్నాడు. ఛిద్ర వస్త్రము గలిగినవాడు వెలకట్టలేని వస్త్రములను ధరించుచున్నాడు.

ప్రేమ సాఫల్యానికి స్త్రీ జన ఆకర్షణకు ముఖ్య గ్రహం శుక్రుడే. పర స్త్రీ వ్యామోహానికి కారణం శుక్ర గ్రహస్థితియే. జీవితంలో అదృష్టం స్త్రీ వల్ల ప్రత్యక్షంగాగాని పరోక్షంగాగాని సంభవించడానికి, వివాహం తదుపరి జీవనశైలి ఉన్నతంగా మారడానికి, అపూర్వ సౌందర్యవతుల పొందు ఖరీదైన మద్యం సేవించుట. దీర్ఘకాల రాజకీయ అధికార ప్రాప్తి. సుగంధ పరిమళాలు వెదజల్లే వాతావరణంలో నివశించుట. నలగని బట్ట, సెంట్స్ వాడే అలవాట్లు – భోగాలు – శుక్రగ్రహ శుభఫలితాలే.

విశేషించి కూతురు పట్ల అమిత ప్రేమ. దాంపత్య జీవితంలో తప్పులు చేసి సంసారాన్ని నిలబెట్టుకోవడం శుక్రుడు ఇచ్చే ఫలితాలు ఈ శుక్రునికి మొట్టమొదటి పేరు భృగువు. మృత సంజీవనీ విద్యా ఉపాసకుడైన భృగువు తన మంత్రబలం చేత రాక్షసులను రక్షించారు. యుద్ధాలలో రాక్షసులు మరణించడం – తిరిగివారిని బ్రతికించి యుద్ధానికి పంపడం – దేవతలకు మింగుడుపడని ప్రబల శక్తిగా మారిన భృగువు చివరకు ఈశ్వరుని కోపాగ్నికి గురి అయినారు. తదుపరి పరమేశ్వరుని శుక్రం నుండి – ప్రవహించారు. అందుకే శుక్రనామ ధేయం శాశ్వతం అయింది.

ఎందరో గొప్ప రాక్షస వీరులు తమ స్థానాలను కోల్పోయినా తన మంత్రిత్వాన్ని శాశ్వతం చేసుకున్న మేధావి ఈ శుక్రుడు పార్వతీదేవి శుక్రునికి జోతిష శాస్త్రానికి సంబంధించి 44 లక్షల శ్లోకాలు బోధించినది. పార్వతీదేవి తర్వాత జ్యోతిష శాస్త్రంలో ఘనాపాటి ఈయనే. విలాసవంతమైన జీవితానికి భిన్నంగా కఠోర నియమనిష్టలతో కూడిన జీవితాన్ని కూడా శుక్రుడు ఇవ్వగలడు. దేవతలకు గురువైన బృహస్పతితో బద్ధవైరం గలిగినవాడు. అయినా బృహస్పతి కుమారునికి విద్యనేర్పిన మహోన్నతుడు. అబద్ధం సహించని నైజం – తప్పు చేసినా క్షమిస్తాడుగాని అబద్ధం ఆడితే క్షమించడు. ధనుర్ – మీన లగ్నాలకు చెడు ఫలితాలు ఇస్తాడు. తులా మకర – కుంభ –

మిధున – కన్యాలగ్నాలకు రాజయోగం ఇస్తాడు. భరణి – పుబ్బ – పూర్వాషాఢ నక్షత్రాలకు అధిపతి – తులా – వృషభ రాశులకు అధిపతి. ఎందరో మహానుభావులు ఈ లగ్నాలలోనే జన్మించి మానవ జాతికి మహోపకారం చేశారు. శుక్రుడు స్త్రీ గ్రహం. దశాకాలం 20 సం॥లు పగ సాధించడం, ముఖ్య ధ్యేయంగా జీవిత పర్యంతం రాజీలేని పోరాటం సాగిస్తారు.

అందులో తర తమ భేదం ఉండదు. శుక్రగ్రహ అధిదేవత మహాలక్ష్మీ దేవి లక్ష్మీదేవి పూజ – హోమం – విధి విధానంగా చేసి శుక్ర గ్రహ అనుగ్రహం పొందవచ్చునని శాస్త్ర ఉవాచ – నేను పరిశీలించిన వేలాది జాతకాలలో శుక్రగ్రహం శాంతి ప్రక్రియల ద్వారా యోగం ఇవ్వదని నిర్ధారణకు వచ్చాను – ఎందుకో ఎంత చేసినా ఈ గ్రహం శాంతి ఫలితాలు అందుబాటులోకి రావడం లేదు. నేను గ్రహించినది చెబుతున్నాను. రాళ్ళు యంత్రాలు పరిష్కారం కానేకాదు. ఇందుకు తంత్ర విద్యే – మూలం – కొంత మేరకు ఈ గ్రహస్థితి అనుకూలంగా అవుతుంది. ద్వాదశ లగ్నాలకు – రాశులకు శుక్రగ్రహం ఇచ్చే ఫలితాలు – అందుకు సంబంధించిన శాంతి – తంత్ర విషయాలు – తెలుసుకొని సుఖ జీవితం సాగించగలరుగాక.

## గురు గ్రహము

దేవతలకు గురువైన బృహస్పతి నవగ్రహములలో ముఖ్యమైన గ్రహము. మానవ జీవితంలో అభివృద్ధి, గౌరవం ప్రతిష్ట, విద్య, వేదములు సంస్కృత భాషా పాండిత్యము, అష్టావధానము, సన్మానము, ఊహాత్మక రచనలు, సిద్ధాంతీకరణ. ఉన్నతమైన ఉద్యోగము, గౌరవం ఇచ్చి పుచ్చుకొనడం క్రమశిక్షణ, దురభ్యాసాలు లేని జీవితం, సమయపాలన, విస్పష్టమైన మనస్తత్వం, మొహమాటం, తన సామర్థ్యం వల్ల లభించిన పదవి. లేక స్థితి వల్ల ఆంతర్గత గర్వము మొదలైనవాటికి గురుగ్రహమే కారణము. ఏ జాతకానికయినా గురుగ్రహబలం ప్రధానమైనది. ఇదొక శుభ శూచకం ఏ ముహూర్తానికయినా గురుగ్రహబలం ప్రధానమైనది. ప్రబలమైన ఈ గురుగ్రహ ప్రభావం వల్ల మానవుడు. జీవితంలో తాను ఆశించిన రంగంలో పురోగతిని సాధిస్తాడు. దైవానుగ్రహం ఉంటుంది, దైవభక్తీ ఉంటుంది. స్వయంగా తీసుకున్న కఠినమైన నిర్ణయాలు పద్దతులు. వీరిని గిరిగీసిన విధంగా చేస్తాయి. తన చేతిలో ఉన్న సహాయాన్ని తన వారికి ఎన్నడూ చేయలేని తత్వం న్యాయం చెప్పాల్సి వస్తే కన్నకొడుకునైనా జైలుకు పంపే తత్వం – పక్షపాతం లేకుండా సరియైన నిర్ణయ ప్రకటనలు చేస్తారు. ఆంతరింగిక వర్గాన్ని ఎన్నుకొనడంలో పొరబడతారు. తాను నిజాయితీగా ఉన్నాను. గనుక అందరూ అలాగే ఉంటారని భావిస్తారు. శుభకార్యాలకు పెళ్ళిళ్ళకు ఈ గురుగ్రహ అనుకూల స్థితియే కారణము. కొందరి ఇళ్ళలో సంవత్సరాల తరబడి ఏ శుభకార్యమూ జరుగదు. ఇలాంటి దుర్యోగానికి కూడా గురుగ్రహమే కారణము. మరిన్ని వివరాలు పుస్తకంలో చూడండి.

## చంద్రుడు

మనోబలానికి చంద్రుడే కారకుడు చంద్రుడు జలగ్రహము. జల సంబంధమైన, వ్యాపారాలు, చల్లని పానీయాలకు సంబంధించిన వ్యాపారాలు, వివిధ రకాల కళలకు, మాతృ సౌఖ్యానికి తల్లివైపు నుండి వచ్చే సమస్తమైన భోగభాగ్యాలకు చంద్రుడే కారకుడు చతుష్షష్టి కళాకోవిదుడైన చంద్రుడు. మనసును రంజింప చేసే అనేక కళలకు కారకుడు. క్రీడలలో కొన్నింటికి కారకుడు. (ఉదా : క్రికెట్, స్విమ్మింగ్ బ్యాట్‌మింటన్) నిష్కల్మషమైన మనస్తత్వం ఎంతటి వార్తలు విన్నా చలించకపోవడం, సముద్రయానము, విదేశీయానము విద్యాసంబంధమైన విషయాల్లో మానసికంగా ఒత్తిడికి లోనుకావడం – మతిమరుపు, అతిగా నీళ్ళు త్రాగడం, తప్పని సరిగా స్నానం చేసే అలవాటు.

తెలుపు వస్తువులపై మక్కువ. వివాదాస్పద విషయాల్లో తల దూర్చకపోవడం, అనవసరంగా ఖర్చులు చేయడం. సౌకర్యాలు లేనిదే మనలేని తత్వం. పుష్కలంగా ఉన్న జలవనరులను, సరస్సులను ఆస్వాదించడం – ప్రకృతి శోభవల్ల మనోల్లాసం, విహారయాత్రలు జలవనరుల వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా లాభపడడం, కీర్తి ప్రతిష్టలు – అవార్డులు అందుకోవడం. చిన్న విషయాలకు అబద్ధాలు చెప్పడం. తల్లిపట్ల అమితమైన భక్తి కలిగి యుండుట చంద్రగ్రహము ఇచ్చే ఫలితాలు. మనసుపెట్టి చేసే వృత్తి ఉద్యోగాలు కాయ కష్టంలేని ఉద్యోగ, వ్యాపారాలు, మొదలైన వాటికి చంద్రగ్రహమే కారణము. ఎంతో ప్రాధాన్యత గలిగిన ఈ చంద్ర గ్రహము – శుక్లపక్షంలో బలవంతుడై ఉంటాడు – బహుళ పక్షంలో బలహీనుడై ఉంటాడు. జీవితం మీద అనురక్తికి – విరక్తికి కారకుడు. చంద్రగ్రహ గ్రహణం కారణంగా నౌకా విమాన ప్రమాదాలు తుఫానులు సంభవిస్తాయి. జీవితంలో త్వరిగతిన అభివృద్ధి సాధించడానికి చిన్నతనంలోనే మంచి ప్రఖ్యాతి సాధించడానికి చంద్రగ్రహ అనుకూలతే కారణం. పూర్తి వివరాలు చంద్రగ్రహ సంపూర్ణ ప్రస్థావన పుస్తకంలో చూడండి.

## కుజుడు (అంగారకుడు)

భూమి పుత్రుడిగా వర్ణించబడుతున్న కుజుడు శక్తివంతమైన గ్రహము చురుకుదనానికి, చొరవకు పోరాటానికి, యుద్ధానికి, యూనిఫారమ్ ధరించి చేసే ఉద్యోగాలకు, భూగర్భ సంపదలకు ఆరోగ్యకరమైన రక్తానికి, కలహాలకు, క్రిమినల్ కేసులకు, సాంకేతిక విద్యలో ఓ ప్రధానమైన భాగానికి, భూముల వల్ల అనంతమైన సంపద రావడానికి – పరిచయం లేకుండానే దూసుకుపోయే మనస్తత్వానికి, తనను తాను చక్కగా పరిచయం చేసుకొని, ఇతరుల శక్తి సామర్థ్యాలను తక్కువగా చెప్పడానికి వెనుకాడని మనస్తత్వం తన ప్రయోజనాలకు అడ్డంవస్తే వీరికి ప్రపంచంలో బంధువులే లేరు. కుజ గ్రహం ఇచ్చే ఫలితాలు ఇవి. పట్టుదలతో ఓ వర్గాన్ని ఏర్పాటు చేసుకొని వాళ్ళని పోషిస్తూ తాను నాయకుడిగా ఉంటూ జీవితంలో ఒక్కొక్కమెట్టూ ఎక్కి మంచి స్థితికి చేరుకోవడానికి మానవ జీవితంలో కుజగ్రహం ఇచ్చే ఫలితాలు ముఖ్యమైనవి.

శక్తిసామర్థ్యాలు తక్కువయినా పెద్దవాళ్ళను ఎదిరిస్తారు. పోరాటానికి కొట్లాటకు వెనుదీయరు. మారణాయుధాల వినియోగం పెద్ద విషయంగా పట్టించుకోరు. కోపం అధికంగా ఉంటుంది. ప్రయోజనాల ప్రాతిపదికన ఎందరినో మిత్రులుగా ఏర్పరుచుకుంటారు. స్నేహంలో కల్మషం ఉండదు. 'జాగ్రత్త ఉంటుంది' ముఠాకక్షలు, ద్వితీయ వివాహం అధికార పదవీ ప్రాప్తి కుజగ్రహ ఫలితాలలో చెప్పదగినవి. అమిత ధైర్యం ఈ గ్రహస్థితిని అనుసరించే ఉంటుంది. సాహిత్య కళారంగాలలో విప్లవ కవిత్వానికి, అధునాతనమైన సంగీత వాయిద్యాలలో నిపుణతకు కుజగ్రహమే కారణం. పెళ్ళిళ్ళ సందర్భంగా ప్రధాన చర్చ కుజ దోషం పైనే ఉంటుంది. కుజదోషం మాత్రం అభూత కల్పన 14 సంవత్సరాల తర్వాత జరిగే పెళ్ళిళ్ళకు కూజదోషం వర్తించదు. మేష వృశ్చిక రాశులకు కుజుడు అధిపతి.**పూర్తివివరాలు కూజగ్రహ సంపూర్ణ ప్రస్తావనాంశములో చూడండి. (అంగారకుడు పుస్తకము వెలువడినది)**

## బుధుడు

నవగ్రహములలో సౌమ్యగ్రహంగా వర్ణించబడినాడు – మేధస్సుకు గణితానికి, వ్యాపార మెళకువలకు, వ్యాపార నైపుణ్యానికి, బంధువర్గంలో ఆస్థి ఆకస్మికంగా కలిసి రావడానికి, చర్మ సౌందర్యానికి, వ్యాధులకు, అద్భుతమైన జ్ఞాపకశక్తికి, లెక్కలను ఎటుకావాలంటే అటు మలిచే నేర్పరితనానికి, ప్రతి కాగితాన్ని పరిశీలించిన తదుపరే సంతకం చేసే అలవాటు, డాక్యుమెంట్స్‌కు సంబంధించిన లావాదేవీలకు, వ్యవహార విషయాలకు, మధ్యవర్తిత్వం. రాయబారం నెరపడంలో చతురతకు గొప్ప గొప్ప ఆశయాలు మనసులోనే ఉంచుకొని బైటపడకుండా నిబ్బరంగా ఉండే గుణానికి బుధుడే కారకుడు.

ఈ గ్రహాన్ని కింగ్ మేకర్‌గా చెప్పవచ్చు – సలహాదారులు, ఎకౌంటెంట్స్ ఆర్థిక శాస్త్రంలో నిపుణులు – ఈ గ్రహం అనుకూలత వల్ల వర్ధిల్లుచున్నవారే. ఉదారగుణం – దానగుణం తక్కువగా ఉంటుంది. ఎత్తులకు పై ఎత్తులు వేయడంలో, వ్యవహారాలను అడ్డం తిప్పడంలో, ఎదుటి వాళ్ళను నమ్మించడంలో భేదం సృష్టించి వర్గాలను తనవైపు మళ్ళించుకొనడంలో, నకిలీని అసలుగా భ్రమింప చేయగల సామర్థ్యం మానవునికి ఏర్పడడానికి బుధగ్రహ బలమే కారణము. హింసాయుతమైన వాతావరణానికి దూరంగా ఉంటూ కాగితాలపైన న్యాయస్థానాల ద్వారా, మీడియా ద్వారా, పత్రికల ద్వారా, తాను అనుకున్న ఆశయాలను సాధించే సామర్థ్యం మానవునికి బుధగ్రహం వల్ల కలుగుతుంది. న్యాయవాదిగాను, న్యాయమూర్తిగాను, ఆధునిక సాంకేతిక విద్యలో ఒక విభాగంలో నైపుణ్యానికి బుధుడే కారకుడు. చదరంగం ఆటలో ప్రావీణ్యతకు కూడా బుధుడే కారకుడు. బుధుడు విష్ణు భక్తుడు. ఆధి దేవత వైకుంఠుడే. నిత్యం విష్ణు సహస్రనామ పారాయణ చేసేవారికి బుధగ్రహం వల్ల శుభఫలితాలు వస్తాయి. సుదర్శన కంకణం ధరించడం వల్ల మేలు జరుగుతుంది. మిధున – కన్యారాశులకు అధిపతి బుధుడు.

## శనైశ్చరుడు - శని

శనైః శనైః చరః – శనై శ్చరః మెల్లిగా సంచరించువాడు అని అర్థము. నవగ్రహములలో శనైశ్చరుని స్థానము ప్రత్యేకమైనది. ఫలితాలు వ్యక్తిగతంగాగాని, ప్రాంతీయపరంగా, ప్రపంచపరంగా ఇవ్వగలిగిన గ్రహము. ఇవి శుభఫలితాలు అయినా – అశుభఫలితాలు అయినా విపరీతంగా ఉంటాయి. రుద్రాంశ – కాలభైరవ ఉపాసన ప్రత్యధి దేవత ఈశ్వరుడు. ఏకాదశ రుద్రులలో ఒకడైన సూర్యునకు – ఛాయకు (సంజ్ఞ) జన్మించినవాడు సావర్ణి, వైవస్వత, యముడు, సత్యాఖ్యుడు, దస్రుడు ఇతని సోదరులు యమిసోదరి. సావర్ణి వైవస్వతుడు మనువులుగాను, సత్యాఖ్యుడు, దస్రుడు అశ్వనీ దేవతలుగాను శనైశ్చరుడు నవగ్రహములలో నొకడిగా యున్నారు. యమి విరాగియై యమునా నదిగా ప్రవహిస్తున్నది.

శనికి తన తల్లి ఛాయ అనిన గొప్ప భక్తి తండ్రితో ప్రబల ద్వేషము గలవాడు రాజగ్రహములతో ప్రబల విరోధం గలిగినవాడు రాజరికానికి వ్యతిరేకి, నియంతృత్వానికి వ్యతిరేకి, వేదాంతి, తపస్వి, శ్రమజీవితము. వైరాగ్యము, సమధర్మము శనిగ్రహ లక్షణాలు తమ్ముడు తన వాడయినా న్యాయం అందరికీ సమానమేనన్న వర్తన కలిగినవాడు. ప్రపంచంలో అనేక ఖండాలలో రాజరికం నశించి ప్రజాస్వామ్యం రావడానికి ఈ గ్రహ సంచార ఫలితాలే కారణము. ప్రజా సంబంధాలు, ప్రజాదరణ, ఖండాంచర ఖ్యాతి – అధికారము సాంకేతిక విద్యలు, ఉద్యమాలకు నాయకత్వం వహించుట.

జీవితాశయ సాధనకు అన్ని సౌఖ్యాలకు త్యాగం చేయుట, కాలం కొరకు వేచియుండుట, సామూహికంగా మేలు జరగాలని పోరాడుట – శనిగ్రహ లక్షణాలు. అన్నింటికీ మించి శని ఆయుర్ధాయానికి కారకుడు. జాతకంలో ఎన్ని మంచి యోగాలున్నా ఆయుర్ధాయం లేకపోతే ప్రయోజనం ఏంటి. మానవుడు అనేక రంగాల్లో అత్యున్నత స్థితి భోగభాగ్యాలు అనుభవించడానికి శాశ్వత కీర్తివంతుడు కావడానికి శని కారకుడు. శని స్వతంత్రించి విశేష రాజయోగం ఇవ్వగలడు శని దుష్ భావాలు మాత్రమే ఇస్తారన్న ప్రచారం సరియైనది కాదు. శని సంపూర్ణ ప్రస్తావనాంశములో అన్ని విశేషాలు చదవండి.

## కేతువు

అంత్య గ్రహము స్వతంత్రించి మోక్షము ఇవ్వగలిగిన గ్రహము. మానవ జీవితంలో ఎదురయ్యే ఆకస్మిక అదృష్ట దురదృష్టాలకు, అపనిందలకు, నిష్కారణంగా ఏర్పడే న్యాయపరమైన చిక్కులకు, ముఖ్య వ్యక్తులకు సలహాదారుగా ఉండటానికి, నిజమైన సంసార యోగానికి, నపుంసకత్వానికి విడాకులకు, విదేశీ కారాగార శిక్షకు, కరెంటు, పురుగుమందులు, సర్పకాటు వల్ల మరణానికి, గంజాయి సేవించడానికి ఈ కేతుగ్రహ ప్రభావమే కారణము. మంత్ర సిద్ధికి, గంజాయి, భంగు వంటి అలవాట్లకు, ఆలయాల నిర్వహణా బాధ్యతలకు, తీవ్రమైన కఠోరమైన ఉపాసాలకు ఆత్మ జ్ఞాన సిద్ధి ప్రయత్నాలకు జ్యోతిష శాస్త్ర పరిజ్ఞానానికి, జ్యోతిష సంబంధిత విషయాలు సఫలం కావడానికి, వాక్ శుద్ధికి, నిరాడంబరత్వానికి, అపశకునపు మాటలకు, ఘనమైన అంత్యక్రియలకు, నికృష్టమైన అంత్యక్రియలకు, ఆకస్మిక మరణానికి, గుర్రపు పందాలకు, కోడి పందాలు, అంతరిక్ష సంబంధిత విశిష్ట పరిజ్ఞానానికి, చనిపోయిన తదుపరి మూడు నాలుగు రోజుల తదుపరి అంత్యక్రియలకు – ముఖ్యంగా వారసులు లేని అంత్యక్రియలకు.

బ్రహ్మ చర్యానికి, అంతరిక్ష నౌకల పతనానికి దేవాలయాలల్లో వింతలకు, గాలిలో వస్తువులు సృష్టించే లాగవం, పులిపిరికి, మూర్ఛలకు, భ్రాంతికి అధైర్యానికి, వంశానుగత ప్రతిష్టకు, పోటీ వర్గం బలపడడానికి ఈ గ్రహమే కారణం. మరణానంతరం దేహం ముక్క చెక్కలగుటకు ఈ గ్రహమే కారణం. పాములతో చెలగాటం, ప్రాణాలు పోగొట్టుకోవడం వంటి అనేకమైన విషయాలకు ఈ కేతు గ్రహమే కారణం అధి దేవత బ్రహ్మ – ప్రత్యతి దేవత చిత్రగుప్తుడు. పూర్తివివరాలు సర్పగ్రహాలు సమస్త ప్రభావాలు పుస్తకంలో చూడండి.

## రాహువు

రాహువు ఛాయాగ్రహము శనికి మిత్రుడు సంతంత్రించి యోగాలు ఇవ్వగలడు. శనిగ్రహ సంబంధం చేత శని ఇచ్చే ఫలితాలనిస్తాడు. విదేశీయానము, విదేశీ నివాసము, విదేశాలలో స్థిరపడుట, విదేశీ ఉద్యోగము, ఎగుమతి, దిగుమతి వ్యాపారాలలో అఖండమైన లాభార్జన బొగ్గు గనులపై ఆధిపత్యం, హంతక యోగం, కారాగార యోగం కఠిన కారాగార శిక్ష. కాల సర్పదోషము – తీవ్రమైన అపఖ్యాతి. లాటరీల ద్వారా బహుసంపద, ఇతరుల మరణం వల్ల ధన, అధికార లాభము, పరస్త్రీలతో అక్రమ సంబంధాలు ప్రేమ సాఫల్యం, దొంగతనాలు, దొంగతనంలో నేర్పరితనం.

సమాజంలో పెద్దమనిషిగా చెలామణీ అవుతూ సంఘ వ్యతిరేక చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయుట, అన్యభాషల యందు ఆసక్తి. స్త్రీ దేవతా సంబంధిత ఆరాధన, క్షుద్ర పూజలు, బహు పుత్ర సంతానము, వైధవ్య స్త్రీని వివాహము చేసుకొనుట, దేశ రక్షణ దళంలో పనిచేయుట. దురలవాట్లను అదుపులో ఉంచుకోగల మనోనిబ్బరం రాహుగ్రహం వల్ల సంప్రాప్తిస్తాయి. ఆయుర్వేద వైద్యము, మూలికా వైద్యములలో నిపుణత రాహువు వల్ల కలుగుతాయి. పేగులు మెడలో వేసుకొని శిశువు జన్మించుట, 'నాళవేష్ట యోగము' అంటారు. ఇది అశుభ యోగం – దీనికి అధిపతి రాహువు. జీవితంలో ఆకస్మికంగా 'స్థాయి ఉన్నతంగా' మారడానికి, పొడుగు పెరగడానికి, డస్ట్ ఎలర్జీ, మిల్క్ ఎలర్జీలతో సహా అన్ని రకాల ఎలర్జీలకు, స్పెక్యులేషన్‌లో నష్టపోవడానికి, పేకాట వ్యసనంగా మారి దివాలా తీయడానికి, పురుగుమందుల వ్యాపారానికి, అత్యున్నత స్థాయి వ్యక్తుల మీద పోటీ చేసి అందరూ అశ్చర్యపోయేలా గెలుపొందడానికి, పోటీ పరీక్షలు నామమాత్రంగా వ్రాసి అధికారం సాధించే గొప్ప యోగానికి రాహువే కారకుడు. రాహుగ్రహ కారకత్వం వలన ధూమపానం అలవాటు అవుతుంది.

కాలసర్పయోగము, అపసవ్యకాల సర్పయోగము మొదలైన వివిధ రకముల కాల సర్పదోషాలకు రాహుకేతువులే కారణము. సంపూర్ణ ఫలితాలు సర్పగ్రహాలు సమస్త ప్రభావాలు పుస్తకంలో చూడండి.

## 1. అశ్వని నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

27 నక్షత్రములలో అశ్విని నక్షత్రము మొదటిది. ఇది కేతుగ్రహ నక్షత్రము. ఈ నక్షత్రానికి అధి దేవతలు అశ్వనీ దేవతలు దేవ గణ నక్షత్రము ఆది నాడి జంతువు గుఱ్ఱము దిక్కు నైఋతి పురుష జాతి, అడ్డరస వృక్షానికి నియంత్రణా నక్షత్రము. అశ్విని నక్షత్రములో ఏ పాదములో జన్మించిన వారైనను. తానున్న వృత్తి ఉద్యోగాలలో ప్రథమ స్థానాన్ని కోరుకుంటారు. అందుకోసం విశేషంగా కృషి చేస్తారు. ఎంతోమందిని సలహాలు అడిగి చివరికి తన నిర్ణయాన్నే అమలు చేస్తారు. సంగీత వాయిద్యాల మీద, వనమూలికలు, ఆయుర్వేద వైద్యము, హోమియో వైద్యము, క్రికెట్, ధనూర్ విద్యలయందు ఆసక్తి ఉంటుంది. వైద్య రంగంలోనూ, క్రీడా రంగంలోనూ, రాజకీయ రంగంలోనూ ఆసక్తి కలిగి ఉంటారు. అవకాశం వస్తే ఆ రంగంలో పురోగతి సాధిస్తారు. జీవితంలో 24 సంవత్సరాలు వచ్చే వరకు కష్టసుఖాలతో సంబంధం లేకుండా గడిపేస్తారు. సహోదర, సహోదరీ వర్గం వలన చికాకులు ఎదురవుతాయి. స్వశక్తితో అంచ లంచెలుగా ఎదుగుతారు. స్థిరాస్తులు సంపాదిస్తారు. భూమి మీద మోజు అధికం. పరస్త్రీల యందు ఆసక్తి కలిగి ఉంటారు. పైకి కనిపిస్తున్న జీవితం వేరు. అంతర్గత జీవితం వేరు సుమారుగా 50 సంవత్సరాలు వచ్చే వరకు వీళ్ళ యోగానికి ఎటువంటి భంగం వాటిల్లదు. బంధువులలోని ఒక వర్గం, స్త్రీలతో విభేదాలు వర్గ వైషమ్యాలు, కులమత వర్గ వైషమ్యాలు అత్యున్నత స్థితికి వెళ్ళకుండా అడ్డుకుంటాయి. అంతరంగిక వర్గం సలహాలు స్వీకరించకుండా వుంటే మీరు గొప్పవాళ్ళు అవుతారు. గణపతి పూజ, గో పూజ చేయడం వల్ల మంచి జరుగుతుంది. పూజలు తొందరగా ఫలిస్తాయి.

## 2. భరణీ నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

భరణీ నక్షత్రాధిపతి శుక్రుడు. అధిదేవత యముడు. మనుష్య గణము. మధ్యనాడి, జంతువు ఏనుగు, స్త్రీ జాతికి చెందిన ఈ నక్షత్రము దేవదారు. వృక్షానికి నియంత్రణా నక్షత్రము. భరణీ నక్షత్రంలో పుట్టినవారు అందంగా ఉంటారు. పరిశుభ్రతకు అధిక ప్రాముఖ్యతనిస్తారు. వీరు నిర్ణయాలను సమయానుకూలంగా మార్చుకుంటారు. ఎదుటివారిని ఎంత గొప్పగా పొగుడుతారో అదే నోటితో అంత కఠినంగా విమర్శిస్తారు. రెండు వాదనలను సమర్థించుకుంటారు. ధనం పట్ల, స్త్రీల పట్ల మోజు లేనట్లు నటిస్తారు. వీరి ఆంతర్యం వేరే విధంగా ఉంటుంది. విలాసవంతమైన, ఆధునాతనమైన వింత వస్తు సామాగ్రిని కొనుగోలు చేయడంలో వీరు ముందుంటారు. అలంకరణలు, విదేశీ సుగంధ పరిమళాల పట్ల ఎక్కువ ఆసక్తి, భార్య వల్ల అదృష్టం కలిసివస్తుంది. విభేదాలు కూడా సంభవం. వీరికి స్త్రీ సంతానం ఎక్కువగా ఉంటుంది. ప్రేమ కూడా వాళ్ళ మీదే ఉంటుంది. సంఘంలో ప్రతిష్ట, గౌరవం వ్యక్తిగత సంపాదన కలిగి ఉంటారు. అనేక మందికి జీవనాభివృద్ధి కలిగిస్తారు. వృద్ధాప్యంలో సుఖించడానికి అవసరమైన ప్రణాళికను రూపొందించుకుంటారు. తాను నమ్మిన సిద్ధాంతాలకు తిలోదకాలు ఇవ్వరు. వైఖరిలో మార్పు తెచ్చుకోరు. దీనివల్ల అనుకున్న స్థాయిలో అభివృద్ధి సాధించడానికి ఆటంకాలు ఎదురవుతాయి. వీరు నిత్యం మహాలక్ష్మీదేవి పూజ చేయడం వల్ల, సంవత్సరానికి ఒక్కసారైనా ఇంద్రాణీ హోమం చేయించడం వల్ల మంచి జరుగుతుంది. వీళ్ళ పట్ల సమాజంలో భయంతో కూడిన గౌరవం ఉంటుంది. వీళ్ళను నమ్మి భాగస్వాములుగా చేర్చుకొనవచ్చు. వీరి వ్యూహరచన చాలా గొప్పగా ఉంటుంది. సలహాదారులుగా గొప్పగా రాణిస్తారు. రాజకీయాల్లో అదృష్టం వరిస్తుంది.

## 3. కృత్తిక నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

కృత్తిక అగ్ని నక్షత్రము ఇది రవిగ్రహ నక్షత్రము అధిదేవత అగ్నిదేవుడు. రాక్షస గణములోని ఈ నక్షత్రము అంత్యనాడికి చెందినది. జంతువు మేక ఇది పురుష నక్షత్రము నియంత్రణా వృక్షము ఔదంబర వృక్షము. ఈ నక్షత్రంలో ఏ పాదములో జన్మించినను, బాల్యంలో ధనిక జీవితాన్ని గడుపుతారు. మంచి పోషణ పెంపుదల ఉంటుంది. కుటుంబపరంగా స్థిరచరాస్తులు క్రమంగా తగ్గిపోతాయి. వైద్య, విద్య, అత్యున్నత అధికారము ఇచ్చే చదువు, అన్య బాషల యందు నేర్పరితనము విశేషమైన పోటీతత్వము కలిగి ఉంటారు. చిన్న విషయాలకే అబద్ధాలు ఆడే మనస్తత్వము, స్త్రీలతో విభేదాలు జీవితంలో చెప్పుకోదగిన ప్రభావాన్ని చూపిస్తాయి. అన్నింటా ఆధిక్యత కొనసాగాలని ప్రయత్నించే ఫలితాలు మూడు వంతులు ఫలిస్తాయి. ఒక వంతు వికటిస్తాయి. అవమానాన్ని సహించలేరు. ఇతరుల సలహాలు స్వీకరించరు. స్వశక్తితో అనేక స్థిరచరాస్థులు కొనుగోలు చేస్తారు. మంచి జీర్ణశక్తి కలిగి ఉంటారు. అయినా మధుమేహ వ్యాధి పొంచి ఉంటుంది. సంతానాన్ని సమదృష్టితో చూస్తారు. క్రమశిక్షణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. దురాభ్యాసాలు కూడా ఒక పద్ధతి కలిగి ఉంటాయి. స్నానానికి, పరిశుభ్రతకు, వస్త్రధారణకు మంచి ప్రాముఖ్యతనిస్తారు. అనేక అధికార పదవులు కలిగి ఉంటారు. విశేషంగా దానం చేసే గుణం ఉంటుంది. అపాత్రదానం ఎక్కువ. సందర్భాన్ని బట్టి అభిప్రాయాన్ని మార్చుకుంటారు. ఈ నక్షత్రంలో

జన్మించినవారు "మ్యాన్ అఫ్ మూడ్స్"గా పేరు పడతారు. పురాతన వస్తువుల మీద మక్కువ కలిగి సేకరిస్తారు. స్త్రీ అధిపత్యం వలన జీవితంలో కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు చేయలేరు. మధ్యవర్తిత్వము బాగా చేయగలరు. స్నేహానికి ప్రాణం ఇస్తారు.

## 4. రోహిణి నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది చంద్రగ్రహమునకు ఇష్టమైన నక్షత్రము. రోహిణి ప్రియః చంద్రః అన్నారు. సర్పయోనికి చెందిన ఈ నక్షత్రమునకు అధిదేవత బ్రహ్మ అంత్యనాడి, మానుష్యగణము, నియంత్రణా వృక్షము జంబు (నేరేడు) వృక్షము ఈ నక్షత్రములో జన్మించినవారు మానసిక ధృఢత్వము కలిగి క్రీడలయందు, సాహస క్రీడలయందు మంచి ప్రవేశము కలిగి గుర్తింపు పొందుతారు. జీవితంలో అడుగడుగునా స్త్రీల ఆధిపత్యము, సహాయ సహకారాలు అండదండలు అన్నీ మిశ్రమ ఫలితాలను ఇస్తాయి. వీళ్ళ వ్యక్తిగత సామర్థ్యము వలన, అదనపు వైవిధ్య లక్షణముల వల్ల, మంచి ఉద్యోగాలకు ఎంపికవుతారు. మాతృ వర్గం మీద విశేషమైన అభిమానం కలిగి ఉంటారు. దూరప్రాంత ప్రయాణాలు విదేశాలలో చదువు ఆధునాతన విద్యలయందు రాణిస్తారు. జల సంపద కలిగిన భూ సంపదను సంపాదిస్తారు. ఎన్ని విషయాల్లో విమర్శలు వచ్చినా వాటిని మనస్సులోనే ఉంచుకొని తాను అనుకున్న విధానం అమలు చేస్తారు. తొందరగా కోపం రాదు. చిరునవ్వుతో ఉంటారు. విదేశీ సంబంధిత ఎగుమతి, దిగుమతి వ్యాపారాలలో పురోగతి ఆర్థిక స్థిరత్వం సాధిస్తారు. జీవితంలో ఒడిదుడుకులు చాలా ఎక్కువగా ఉంటాయి. అపనిందలు, ఆరోపణలు జీవితంలో ఒక భాగం అవుతాయి. రోహిణి నక్షత్ర జాతకులు హాస్యప్రియులు, కళాప్రియులు కళారంగంలో మంచి స్థితిని సాధిస్తారు. ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ అవార్డులు పొందుతారు. గురు మహార్ధశ, శని మహార్ధశ యోగిస్తాయి. సంతానంతో భేదాభిప్రాయాలు ఉంటాయి. కోర్టు వ్యవహారాలలో క్రీడలలో ఎక్కువ శాతం విజయం సాధిస్తారు. ప్రేమ వివాహాలు అచ్చిరావు. భార్యాభర్తల అన్యోన్యత బాగుంటుంది. వీలైనంత వరకు జీవితంలో సుఖ పడటానికి, తన ప్రక్కవాళ్ళను సుఖపెట్టడానికే ప్రయత్నిస్తారు. వంశానికి కుటుంబానికి మంచి పేరు తీసుకొని వస్తారు. తాను అనుకున్న విధంగా సంతానాన్ని తీర్చి దిద్దుతారు. గజ ఈతగాళ్ళు అవుతారు.

## 5. మృగశిర నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

మృగశిర దేవ గణ నక్షత్రము మధ్యనాడి సర్పయోని ఇది కుజ గ్రహ నక్షత్రము నియంత్రణా వృక్షము చంద్ర. ఈ నక్షత్రంలో పుట్టినవారు అదృష్ట జాతకులుగా చెప్పవచ్చు. ఉన్నత వ్యాపార సంస్థలు, స్థిరాస్థులు వంశపారం పర్యంగా వస్తాయి. బాల్యం విలాసవంతంగా గడుస్తుంది. స్నేహితులను ఆదరిస్తారు. సహాయం చేసే గుణం ఉంటుంది. చెప్పుడుమాటలు విని మంచివాళ్ళను దూరం చేసుకుంటారు. అంతర్గతంగా స్త్రీలతో స్నేహ సంబంధాలు ఉంటాయి. వస్తు నాణ్యతను చక్కగా నిర్ణయిస్తారు. ఇతరులు చెప్పే విషయాలు పూర్తిగా వినరు. ఆధునిక వైద్యంలో రాణిస్తారు. దేశభక్తి బంధు ప్రీతి ఎక్కువ. దూర ప్రాంత విషయాలు. ప్రేమ వివాహాలు లాభిస్తాయి. జీవితం పట్ల కనీసమైన క్రమశిక్షణాయుతమైన ప్రణాళిక ఉంటే గొప్పగా రాణిస్తారు. నరములకు సంబంధించిన వైద్యంలో, కీళ్ళు ఎముకలకు సంబంధించిన వైద్యంలో రాణిస్తారు. సంగీతంలో ప్రఖ్యాతి వస్తుంది. అభిరుచులు కలిగిన పనులు చేస్తారు. ఇది వృధా ఖర్చుగా చాలామంది భావిస్తారు. తల్లిదండ్రుల పట్ల ప్రేమ గౌరవం అంతర్గతంగా ఉంటుంది. జీవితంలో త్వరితంగా పైకివస్తారు. పుత్ర సంతానం విషయంలో కొంత క్లేశము ఉంటుంది. ఋణాలు త్వరగా చేస్తారు. త్వరగా తీరుస్తారు. దైవభక్తి అధికం – అనారోగ్యం జీవితానికి ఆటంకం కాదు. ఆయుర్భావ కాలం ఎక్కువ. సుబ్రహ్మణ్యస్వామి అర్చన వల్ల ఉన్నత స్థితికి చేరుకుంటారు. పోటీ ప్రపంచంలో దైవానుగ్రహం ఎప్పుడూ వెన్నంటే ఉంటుంది. రాజకీయ అధికారం లభిస్తుంది.

## 6. ఆరుద్ర నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది రాహుగ్రహ నక్షత్రము అధిదేవత రుద్రుడు ఆదినాడి మానుష్య గణము. నియంత్రణా వృక్షము రేల, శునకయోని ఈ నక్షత్రమందు జన్మించినవారికి వాక్చాతుర్యం, జ్ఞాపకశక్తి, అద్భుతమైన హాస్య సంభాషణలు చేయగలరు. వ్యాపారపరంగా గొప్ప నైపుణ్యం ఉంటుంది. అనేక రంగాల్లో పరిచయమేగాదు నిపుణత కూడా ఉంటుంది. ఇతరులు ఉన్నత స్థాయికి వెళ్ళడానికి ఇటుక రాళ్ళవలె ఉపయోగపడతారు. కృతఘ్నత వీరి జీవితంలో అడుగడుగునా వ్యతిరేక ప్రభావం చూపిస్తుంది. ఎన్నిసార్లు జారిపడినా పట్టువదలక ఉన్నత స్థితి సాధిస్తారు. కీర్తియోగం ప్రతిక్షణం వెన్నంటె ఉంటుంది. ఆర్థికపరమైన విషయాలపై సరియైన సమయంలో మంచి నిర్ణయాలు చేయలేరు. తప్పుడు సలహాలు, శక్తిసామర్థ్యాలు, పట్టుదల ప్రతీకార వాంఛ, పలుకుబడి మొండితనం జీవితంలో ఉత్థానపతనాలకు ఒడిదుడుకులకు కారణం అవుతాయి. అనేక నిర్ణయాలు అమలు చేస్తారు. అవమానాన్ని సహించరు. లౌకికం తక్కువ. జీవితంలో కావలసినవన్నీ వాటికవే ఏర్పడుతాయి. తల్లిదండ్రులవల్ల, సహోదర సహోదరీల పట్ల విశేషమైన ప్రేమ కలిగి ఉంటారు. రాత్రిపూట మంచి నిర్ణయాలు తీసుకుంటారు. ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ కొంతకాలం వేధిస్తుంది.

అందులో నుండి సుపిరియారిటీ కాంప్లెక్స్‌లోకి వస్తారు. ఎంతమంది వీడి వెళ్ళిపోయినా. అసాధారణ శక్తి సామర్థ్యాలు తెలివితేటలతో ఏ క్షణంలోనైనా సమాజంలో ఉన్నత స్థితి సాధిస్తారు. సామూహికంగా జనాన్ని నమ్మించగల శక్తి – సమ్మోహన శక్తి ఉంటుంది. స్త్రీల పట్ల గౌరవం కలిగి ఉంటారు. దుర్వ్యసనాలు కొంతకాలం ఉంటాయి. సంపూర్ణ ఆయుర్భావం కలిగియుంటారు. శివ భక్తి కలిగియుంటారు.

## 7. పునర్వసు నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది గురుగ్రహ నక్షత్రము అధిదేవత అధితి పురుష జాతికి చెందిన ఈ నక్షత్రము దేవ గణ నక్షత్రము ఆదినాడి మార్జాల యోని నక్షత్ర నియంత్రణా వృక్షము "వెదురు". ఈ నక్షత్రములో జన్మించినవారు ఇతరుల విషయాలపై అనవసరపు దృష్టి సారించరు. అవసర సమయంలో ఆదుకునే గుణం ఉంటుంది. సువర్ణం పట్ల మోజు ఉంటుంది. ధనుర్ విద్య, షూటింగ్, అలసట కలిగిన క్రీడల పట్ల ఆసక్తి, అభిప్రాయాలు మాటలు స్పష్టంగా ఉంటాయి. సమాజంలో ఉన్నతస్థాయి వర్గానికి నాయకత్వం వహిస్తారు. పరపతి బాగా ఉపయోగ పడుతుంది. పరిచయాలను కార్యసిద్ధికి ఉపయోగించుకుంటారు. సొంత పనుల కంటే ఇతరుల పనులు బాగా నెరవేర్చగలుగుతారు. సంసార జీవితంలో భేదాభిప్రాయాలు ఉంటాయి. అవి ప్రాథమిక దశలోనే సర్దుబాటు చేసుకోవడం వలన మేలు జరుగుతుంది. చెప్పిన విషయాన్నే పదే పదే చెప్పడం అతి జాగ్రత్తలు నమ్మి ఇతరుల మీద కార్యభారం అప్పగించని స్థితి మొదలైనవి. ధైర్యం లేని వ్యక్తిగా ప్రచారం జరిగే అవకాశం ఉంది. సువర్ణము భూమి, ఆయుర్వేద వైద్యం, ఎగుమతి దిగుమతులు లాభిస్తాయి. సౌకర్యవంతమైన ఉద్యోగాలలో స్థిరపడతారు. సంతానానికి సంబంధించిన క్లేశం కొంతకాలం ఇబ్బందిపెడుతుంది. మొత్తం మీద సమస్యలను పరిష్కరించగల వ్యక్తిగా, స్వయం శక్తి వ్యక్తిత్వం గలిగిన వ్యక్తిగా గుర్తింపు లభిస్తుంది.

## 8. పుష్యమి నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది శని గ్రహ నక్షత్రము అధిదేవత బృహస్పతి పురుష జాతికి చెందిన ఈ నక్షత్రము దేవ గణ నక్షత్రము మధ్యనాడి నియంత్రణా వృక్షము పిప్పలి, మేకయోని ఈ నక్షత్రములో జన్మించినవారు బాల్యము నుండి యవ్వనము వరకు కష్టపడి ఒక స్థాయికి చేరుకుంటారు. తదుపరి వ్యాపార రంగంలోగాని, రాజకీయ సినీ రంగంలోకాని రాణిస్తారు. విస్తృతమైన పరిధి, విస్తృతమైన ప్రజాబాహుళ్యమును నియంత్రించునటువంటి వృత్తి ఉద్యోగాలకు ఎంపికవుతారు. పోటీ పరీక్షలలో విజయం సాధించి ఉన్నత స్థితి సాధిస్తారు. యవ్వనం వచ్చినప్పటి నుంచి అదృష్టానికి దగ్గరిగా జాతకం నడుస్తుంది. వీరి ప్రజాసంబంధాలు, స్నేహ సంబంధాలు పటిష్టంగా ఉంటాయి. అధికంగా ఉంటాయి. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. తక్కువ వ్యవధిలో ఎక్కువ ఆలోచనలు చేయకుండా ముఖ్యమైన నిర్ణయాలు చేయుట ప్రత్యేక లక్షణం. మంచి దాన స్వభావం నిర్‌మొహమాటంగా మాట్లాడే తత్వం కలిగి ఉంటారు. మంచి సలహాదారులు వీళ్ళకి లభిస్తారు. ఒకళ్ళిద్దరు తప్పుడు సలహాదారులు దగ్గరవుతారు. వాళ్ళవల్ల సంస్థలోను వ్యక్తిగత జీవితంలోను, ప్రజా జీవితంలోను కొన్ని అపశృతులు దొర్లుతాయి. మచ్చలేని మనుషులుగా పేరొందిన తప్పుడు సలహాదారుల వల్ల కొంత అపఖ్యాతి మూట కట్టుకుంటారు. జీవితంలో గొప్ప విజయాలు అపజయాలు కూడా ఉంటాయి. స్థాయి తక్కువ వ్యక్తులతోటి పోరాడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది చాలా ఇబ్బందికరమైన అంశముగా మారుతుంది. నైతిక విలువలేని వైరివర్గం బంధువర్గం ఇబ్బందులకు గురిచేస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. ఆర్థికంగా మంచి స్థితి సాధించగలరు. సామాజిక వర్గ సమీకరణలు ప్రకృతి వైపరీత్యాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా నష్టానికి కారణం అవుతాయి. వైవాహిక జీవితం ఒడిదుడుకులు లేకుండా సాగిపోతుంది. ఆధ్యాత్మిక రంగంలో మంచి మనఃశాంతిని పొందగలుగుతారు. అనేక దైవ కార్యాలు చేస్తారు.

## 9. ఆశ్లేష నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది బుధ గ్రహ నక్షత్రము అధిదేవత సర్పము. రాక్షస గణముకు చెందిన ఈ నక్షత్రము అంత్యనాడి మార్జాల యోని నక్షత్ర నియంత్రణా వృక్షము నాగకేసరి. ఈ నక్షత్రములో జన్మించినవారు వివిధ రకాల సౌఖ్యాలను కోరుకుంటారు. ఏదోవిధంగా కోరికలను తీర్చుకోగలుగుతారు. పట్టుదల ప్రతీకారం స్పష్టమైన భావాలు రాజకీయ యోచన కలిగి ఉంటారు. స్త్రీల వల్ల, పెద్దలవల్ల జీవితంలో చెప్పుకోదగిన ఇబ్బందులు ఎదురవుతాయి. న్యాయపరమైన చిక్కులను అధిగమిస్తారు. అత్యున్నత విద్యాభ్యాసం పూర్తి చేస్తారు. కష్టపడి సుఖవంతమైన జీవితం ఏర్పరుచుకున్నా అపార్థాలు, అపోహల వల్ల మానసిక ప్రశాంతత తగ్గుతుంది. నమ్మకంలేని వ్యక్తులతోటి సహజీవనం చేయవల్సి వస్తుంది. సంతానపరంగా ఇబ్బందులను ఎదుర్కొంటారు. భూమి సంబంధమైన, గృహ సంబంధమైన వ్యాపారాలు కలిసివస్తాయి. ఉద్యోగంలో నిపుణతను నిరూపించుకోగలరు. వర్గ రాజకీయాలు సమర్థవంతంగా నడపగలరు. యూనియన్‌లలో ప్రజా జీవితంలో మంచి పేరు వస్తుంది.

ఉన్నతాధికారుల వల్ల సమాజంలో ఉన్నత స్థానాలలో వున్నవారివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. వయస్సు గడుస్తున్న కొద్దీ సుఖవంతమైన జీవితానికి దగ్గరవుతారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి ఎంతో ఓర్పును ప్రదర్శిస్తారు. ఎంతకాలమైనా వేచి ఉంటారు. నమ్మక ద్రోహులు స్నేహితులు కావడం దురదృష్టకరంగా పరిణమిస్తుంది. స్థిరాస్థులు దక్కించుకోగలుగుతారు. గనులు, పాల వ్యాపారం పెట్రోలు బంకులు వస్త్ర వ్యాపారం ఆయుర్వేద మందులు వనమూలికలు కాంట్రాక్టులు లాభిస్తాయి. అర్హులైన వారికి దానం చేస్తారు. వివాదాస్పదమైన విషయాల జోలికి తొందరగా వెళ్ళరు. జీవితం స్థిరంగా నడుస్తుంది.

## 10. మఖ నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది కేతుగ్రహ నక్షత్రము అధిదేవతలు పితృదేవతలు రాక్షస గణానికి చెందిన ఈ నక్షత్రము అంత్యనాడి మూషికయోని నియంత్రణా వృక్షము మర్రి ఈ నక్షత్రములో జన్మించినవారు ప్రతి విషయంలోను జాగ్రత్తగా ఉంటారు. సాహసోపేతమైన నిర్ణయాలు చేయరు. పొదుపు, జీవితంపట్ల అభద్రత భావం ఉంటుంది. ఇతరులకు ఎప్పుడూ మంచి విషయాలు నూరిపోస్తుంటారు. వీళ్ళు చెప్పే జాగ్రత్తలు. సూచనలు హేళనకు గురి అవుతాయి. ఆపదకు ముందు. జాగ్రత్తలు చెబుతారు. ఆపదవస్తే మాత్రం ఆదుకునే స్థితిలో ఉండరు. తనకు సంబంధించిన వస్తువులు, పత్రాలు, నిత్యం ఉపయోగించే చిన్న చిన్న వస్తువులు సైతం భద్రంగా చూస్తారు. వాటిని ఎవరైనా ముట్టుకున్నా, ఉపయోగించినా ఊరుకోరు. ఎన్నో ఏళ్ళ నుండి వాడుతున్న వస్తువులైనా వీరి దగ్గర కొత్త వస్తువుల వలె ఉంటాయి. ఇతరుల సొమ్మును ఆశించరు. ఇతరులకు తన సొమ్మును ఇవ్వరు. జీవితంలో కావలసినవన్నీ నిదానంగా ఏర్పరుచుకొంటారు. గణితంలోను, అడ్మినిస్ట్రేషన్‌లోను నిపుణత పద్ధతి కలిగి ఉంటారు. నిద్రలేమిని భరించలేరు. ఉదయం నుండి రాత్రి వరకు కష్టపడతారు. తన పనిని ఇంకొకరు గుర్తు చేసే స్థితి తెచ్చుకోరు. అన్యాయార్జిత విత్తం స్వీకరించరు. జరిగిపోయిన సంఘటనలను మరిచిపోరు. వాటినే తలుచుకొని బాధపడుతుంటారు. జీవితంలో దేనికీ లోటు ఉండదు. అయినా సంతృప్తి చెందరు. మంచి మనుషులుగా పేరు తెచ్చుకుంటారు, సొమ్ములు, సంతానయోగం, గృహయోగం ఆర్థికయోగం, విదేశీయాన యోగం మొదలైనవి కలిసివస్తాయి. స్పెక్యులేషన్ వ్యాపారాల్లో భాగస్వామిగా ఉంటే మంచి స్థితిని (ఆర్థికంగా) పొందగలరు.

## 11. పుబ్బ నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది శుక్రగ్రహ నక్షత్రము అధిదేవత “భర్గుడు” మానుష్య గణ నక్షత్రము మధ్యనాడి, మూషిక యోని, నియంత్రణా వృక్షము మోదుగ. ఈ నక్షత్రమందు జన్మించినవారు. ఆకస్మిక అదృష్టానికి దగ్గరగా ఉంటారు. చేతికి వచ్చిన అవకాశాలను ఉపయోగించుకొని తన వర్గాన్ని బలోపేతం చేసుకుంటారు. అర్హత లేనివారికి కూడా తన మనిషి అనుకుంటే అందలం ఎక్కిస్తారు. ఇతరుల అభిప్రాయాలు ఖాతరు చేయరు. ప్రజలు ఏమనుకుంటున్నారన్న భావన సమాజ స్పృహ ఉండదు. అలాగని సమాజానికి వ్యతిరేకం కారు. దాన ధర్మాలు, అన్నదాన సత్రాలు, విద్యాదానం. చేతనయినంత వరకు చేస్తారు. వీరు ఒక ఉత్తరం వ్రాసినా, ప్రకటన చేసినా ఒక్క లోపం లేకుండా గోడకట్టినట్లు ఉంటుంది. సివిల్ క్రిమినల్ కేసులను ఎదుర్కొంటారు. తాను కష్టపడి సాధించుకున్న స్థానాన్ని శత్రువర్గానికి చేజేతులా స్వయం కృతాపరాధాలతో అప్పచెబుతారు. కొందరు స్నేహితుల ఉచ్చునుండి జీవితపర్యంతం బైటపడలేరు. పైకి కనిపిస్తున్న జీవితం కాకుండా రహస్య జీవితం గత జీవితం, వేరు ప్రాంతంలో గడిపిన జీవిత కాలము గోప్యంగా ఉంటుంది. సన్నిహితులు, కుటుంబ సభ్యులు సైతం వాళ్ళ లోపాలను ఎదురుగా చెప్పలేరు. ఆ అవకాశం రాదు. ఆర్థిక విషయాల పురోగతి బాగుంటుంది. అన్ని భాషలు సైతం అనర్గళంగా మాట్లాడతారు. తన జీవనశైలికి భిన్నంగా సంతానాన్ని వేరు రంగాల్లో ప్రోత్సహిస్తారు. మార్షల్ ఆర్ట్స్‌లో ప్రవేశం ఉంటుంది. దేశ విదేశాలలో మంచి పరిచయాలు ఉంటాయి. స్నేహానికి వీరి జీవితం అంకితం సమాజ సేవలో మంచి చురుకైన పాత్ర పోషిస్తారు.

## 12. ఉత్తర నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది రవి గ్రహ నక్షత్రము అధిదేవత ఆర్యముడు. మానుష్య గణమునకు చెందిన ఈ నక్షత్రము, ఆది నాడి, గో యోని, నియంత్రణా వృక్షము, జువ్వి. ఈ నక్షత్రమందు జన్మించినవారు తండ్రి ద్వారా ప్రయోజనాలు పొందలేరు. సహోదరవర్గం బలంగా ఉంటారు. నైతిక బాధ్యతలు అధికం. సకాలంలో వివాహం ఉద్యోగం, లేక వ్యాపారం ఉంటుంది. అదృష్టానికి దగ్గరగా జాతకం నడుస్తుంది. స్థాయికి మించిన వ్యాపార వ్యవహారాలు కలిసి వస్తాయి. గుప్తంగా ధనం, స్థిరాస్థులు అధికంగా ఉంటాయి. తనకు అంతగా పరిచయంలేని రంగంలో ఉన్నత స్థితి సాధిస్తారు. పరోపకారం చాలా తక్కువ. చౌకగా ఆస్థులను కొనుగోలు చేస్తారు. సంపాదనలో బంధుత్వానికి పాపభీతికి

చోటు ఉండదు. డబ్బు విషయంలో ప్రచార స్వభావులని భావిస్తారు. ఆచరణలో పైసా ఖర్చు పెట్టరు. ఖర్చు బెట్టినదానికి వందరెట్లు ప్రతిఫలం ఉంటేనే ఖర్చు చేస్తారు. ఇతరులను అవమానించడం వీళ్ళకు అత్యంత సంతోషకరమైన పని. సంతానం వల్ల చిక్కులు ఎదుర్కొంటారు. తేనేటీగలాగా కూడబెట్టి వృద్ధి చేయడమే జీవితాశయం. సంఘ వ్యతిరేక చట్ట వ్యతిరేక పనులకు ముందు ఉంటారు. అంతర్గతంగా పిరికి మనస్తత్వం. భార్య ఆధిపత్యం అధికం, వరిబీజం వంటి సమస్యలు. మర్మాంగాలలో రోగాలు సంభవం. మంచి ఆశయాలతో ముందుకు వచ్చినా వాళ్ళను ప్రజలు సక్రమంగా అర్ధం చేసుకోలేరు. రాజకీయ, వ్యాపార రంగాలు బాగుంటాయి. ఇతరుల కుర్చీని లాగి అందులో వేరే వాళ్ళను కూర్చో బెట్టడం వీరి రాజకీయ చదరంగంలో ఓ భాగం. జీవితంలో రహస్యాలు బైటికి రానంతవరకూ ఇబ్బంది లేదు. జీవితం మీద వున్న భయం వీరిని అనేక అడ్డదారులలో నడిపిస్తుంది. రాహు, గురు దశలు యోగిస్తాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

## 13. హస్త నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది చంద్రగ్రహ నక్షత్రము నక్షత్రాధి దేవత రవి దేవగణ నక్షత్రము ఆది నాడి, మహిష యోని, నియంత్రణా వృక్షము కుంకుడు. ఈ నక్షత్ర జాతకులు ఆకర్షణ కలిగి ఉంటారు. ఎదుటి వాళ్ళ కష్ట సుఖాలను తేలికగా అర్ధం చేసుకోగలరు. అడక్కుండా సహాయం చేస్తారు. మంచి మైత్రి బృందం ఉంటుంది. ఆత్మీయ వర్గం కూడా ఉన్నత భావాలు కలిగిన వాళ్ళు లభిస్తారు. ప్రేమ వివాహాలు జీవితంలో ప్రధాన ప్రస్తావనాంశం అవుతాయి. రహస్యమైన ఆలోచనలు ఉన్నా కొందరికైనా ఉన్న విషయాన్ని చెబుతారు. చేసిన తప్పును బేషరతుగా ఒప్పుకుంటారు. దూరప్రాంత చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాలు జీవితంలో మంచి మలుపు. ఇవి కలసి వస్తాయి. వృత్తి, ఉద్యోగాలలో శక్తి సామర్థ్యాల గుర్తింపునకు కొంత కాలం వేచి యుండాల్సి వస్తుంది. కోర్టులు ఆశ్రయించవలసి రావచ్చు. బలహీనులైన వారు మంచి స్థానాలు సాధిస్తారు. వీళ్ళ సలహాలు తీసుకున్న వాళ్ళు ఉన్నత స్థానంలో ఉంటే వీళ్ళు మాత్రం అదే రంగంలో తక్కువ స్థానంలో ఉంటారు. తల్లితండ్రులకు, పెద్దలకు గౌరవం ఇస్తారు. తగిన విధంగా చూసుకుంటారు. వివాహ జీవితం ఏర్పడినా పాత జీవితాన్ని నైతిక బాధ్యతలను మరువరు. వ్రాయడం అంటే ఇష్టం చేతి వ్రాత రకరకాలుగా ఉంటుంది. వైవాహిక జీవితం సర్దుకుపోవడం వల్ల సజావుగా నడుస్తుంది. వ్యాపారాలు స్వంత తెలివితేటలతో అభివృద్ధి చేస్తారు. ఎంతో మందికి ఉపాధి కల్పిస్తారు. సహోదరీ వర్గం పట్ల మంచి అభిమానం కలిగి యుంటారు. ఇష్టమైన విద్య అనుకున్న చోట చదువుకుంటారు. బంధువుల వల్ల కొన్ని అపోహలు కొంతకాలం ప్రచారంలోకి వస్తాయి. వంశ వృద్ధి కీర్తి ప్రతిష్టలు సంభవం.

## 14. చిత్త నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది కుజ గ్రహ నక్షత్రము అధిదేవత త్వష్ట రాక్షస గణ నక్షత్రము మధ్యనాడి, వ్యాఘ్ర యోని, నియంత్రణా వృక్షము "తాటి చెట్టు". ఈ నక్షత్రములో జన్మించినవారు నిగూఢ మనస్తత్వం కలిగి ఉందురు. బాల్యంలో ఇబ్బందులు, ఆటపోట్లు, లేక స్వజనులకు దూరంగా పెరుగుట సంభవం. ఇతరుల ఆర్థిక సహాయం మీద జీవితంలో ముఖ్య ఘట్టాలు పూర్తిచేస్తారు. తాను అనుభవించిన బాధలు తన వాళ్ళు పడకూడదని. అవిశ్రాంతంగా కృషి చేస్తారు. అర్ధ రహితమైన క్రమశిక్షణ వల్ల స్వజనులు దారి తప్పుతారు. ఎక్కువగా అభిమానించి ప్రాణ ప్రదంగా భావించిన వాళ్ళు జీవితంలో దూరమవుతారు. వాదనా పటిమతో న్యాయస్థానాలలో, ప్రజా బాహుళ్యంలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. కాని కుటుంబంలో దానికి పూర్తి వ్యతిరేక ఫలితాలు వస్తాయి. సహోదరులందరూ సఖ్యతగా ఉండి ఈ నక్షత్ర జాతకులను దూరంగా ఉంచుతారు. పెద్దలు ఉన్నత స్థానాలలోని వారు అన్యాయమైన తీర్పులు చెబుతారు. విపరీతమైన కోపం. శపథాలు. పోరు బెట్టడం, జరిగిపోయిన వాటిని పదే పదే గుర్తుకు చేసుకోవడం ఇలాంటి చర్యలవల్ల కాణీ ఖర్చు లేకుండా అందరికీ దూరం అవుతారు. ప్రయోజనం లేని చర్చలు కోపతాపాలు జీవితంలో చేదు అనుభవాలకు కారణం అవుతుంది. సంతానం మంచి స్థితి సాధిస్తారు. విదేశీ వ్యవహారాలు ఆలస్యంగా కలిసి వస్తాయి. వస్తువుల రిపేరు, సాంకేతిక పరిజ్ఞానం, సాహస కృత్యాలు, అగ్నిని ఉపయోగించే వ్యాపారాలు కలిసి వస్తాయి. అందరిలో ప్రత్యేకత సాధించాలన్న వీరి కోరిక వివాదాస్పదం అయి అనుకూలిస్తుంది. దాంపత్య జీవితంలో భార్య అన్ని విషయాల్లో సర్దుకుపోతుంది. స్థిరాస్థులు జీవిత మధ్య భాగంలో కలిసి వస్తాయి. పాడిపంటలు, వ్యవసాయం పట్ల ప్రత్యేక అభిరుచి ఉంటుంది. కోడిగుడ్ల వ్యాపారం మంచిది కాదు.

## 15. స్వాతి నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది రాహు గ్రహ నక్షత్రము అధిదేవత వాయువు, దేవగణ నక్షత్రము, అంత్యనాడి, మహిషి యోని, నియంత్రణా వృక్షము మద్ది. ఈ నక్షత్రములో జన్మించినవారు మంచి మేధావులుగా, అధికారులుగా, సైంటిస్టులుగా రాణిస్తారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేసి చరిత్రలో శాశ్వత

స్థానం పొందుతారు. ఆకస్మిక రాజకీయ జీవితం ఏర్పడుతుంది. విద్య, ఉద్యోగం, ఆర్థిక స్థితి క్రమక్రమంగా వృద్ధి చెందుతారు. సౌందర్యాన్ని కంటే జీవితాన్ని, సాహిత్యాన్ని ఆరాధిస్తారు. సినిమా రంగంలో సంచలనాలను నమోదు చేస్తారు. కళా రంగంలో ప్రవేశం రాణింపు ఉంటుంది. కొన్ని విషయాలకు వీరే ప్రామాణికం, మార్గదర్శకత్వం అవుతారు. గుప్తమైన ధనం కలిగి ఉంటారు. నమ్మిన వాళ్ళ దగ్గర అబద్ధాలు చెప్పరు. వస్త్రధారణ వల్ల, అలంకరణ పట్ల విశేషమైన ఆసక్తి ఉంటుంది. వీరు సెలక్షన్ చేసిన వస్తు, వస్త్ర సామాగ్రి అందరికీ నచ్చుతుంది. సామాజిక స్పృహ కలిగి ఉంటారు. అంతర్గత బహిర్గత శత్రువులు వుంటారు. నిందలు, ఆరోపణలు వస్తాయి. వాటిల్లో ఏ మాత్రం నిజం ఉండదు. సామాజిక వర్గ విచక్షణకు లోను అవుతారు. ఇతరుల అసూయా ద్వేషాలు మనో వేదనకు కారణం అవుతాయి. సేవ చేసి మాటలు పడతారు. ఒకవైపు వాదనలు విని నిర్ణయం చేసుకొనడం వీళ్ళ లక్షణం. ఇది నష్టానికి దారి తీస్తుంది. వాళ్ళకు తెలియకుండానే చాలామంది దూరం అవుతారు. ఆర్థిక పురోగతి సాధించడానికి సమాజం అభిప్రాయం పట్టించుకోరు. ధనం ఖర్చు చేసే విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉంటారు. దాతృత్వాన్ని ప్రోత్సహిస్తారు. కాని దానం చేయరు. ముఖ్యమైన విషయాల్లో నిర్ణయాలు బాగుండవు. అయితే స్వయం అభివృద్ధికి నష్టం లేదు. ప్రపంచంలో అనేక దేశాలు చూస్తారు. విదేశీ ధనం అర్జిస్తారు. శని మహర్దశ, బుధ మహర్దశ యోగిస్తుంది.

## 16. విశాఖ నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది గురుగ్రహ నక్షత్రము, అధిదేవతలు ఇంద్రుడు, అగ్ని, రాక్షస గణ నక్షత్రము అంత్యనాడి, వ్యాఘ్ర యోని, నియంత్రణా వృక్షము నాగకేసరం ఈ నక్షత్రములో జన్మించినవారు మొండితనం కలిగి ఉంటారు. తనకు తోచినదే అమలు చేస్తారు. సలహాలు చెప్పి మార్చాలనుకోవడం వ్యర్థం. ఇతరుల ద్వారా సేవలు పొంది వాళ్ళకు సహాయం చేయడానికి చేయిరాదు. చేసిన చిన్న సహాయాన్ని భూతద్దంలో చూపిస్తారు. అనర్హులైన వారికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించి వాళ్ళవల్లనే ముప్పు తెచ్చుకుంటారు. భార్య – లేక స్త్రీ సహకారం లేనిదే వీళ్ళు జీవితంలో రాణించలేరు. వైద్య, వ్యాపార, సాంకేతిక రంగాల్లో ఆర్థికపరమైన వ్యాపారాల్లో (వడ్డీ వ్యాపారం) మంచి పట్టు సాధిస్తారు. రాజకీయంగా ప్రవేశం చేస్తే ఉన్నత పదవులే వస్తాయి. మంచి సలహాదారుల వల్ల లాభం పొందుతారు. స్థిర చరాస్థులు వంశపారంపర్యంగా లభిస్తాయి. స్వంతంగా అంతకంటే ఎక్కువ కూడబెడతారు. సంతానం వల్ల ప్రఖ్యాతి. ఆధ్యాత్మిక రంగంలోని వారివల్ల మోసపోతారు. అన్యభాషలు నేర్చుకుంటారు. సాంకేతిక విద్య ఆధారంగా. ఇతర రంగాల్లో ప్రవేశించి ఆ రంగంలో ప్రముఖులుగా రాణిస్తారు. చదివిన చదువుకు చేసే ఉద్యోగానికి సంబంధం ఉండదు. ఉద్యోగంలో బదిలీలు పొంచి ఉంటాయి. అవినీతి ఆరోపణలు వస్తాయి. రాజకీయ నాయకులతో సంబంధాలు జాగ్రత్తగా నడపాలి. వాళ్ళవలన ఉపయోగం – నష్టం సరి సమానంగా ఉన్నాయి. విదేశీ పౌరసత్వం లభిస్తుంది. కఠినమైన మనస్తత్వం ఉంటుంది. జీవితంలో కనీస అవసరాలను నెరవేర్చుకుంటారు. కుటుంబ సభ్యుల మీద మినహా ఇతరులపై ప్రేమాభిమానాలు తక్కువ. జీవితంలో జాగ్రత్త – భయం – పొదుపు విజ్ఞానం సరి సమానంగా ఉంటాయి.

## 17. అనూరాధ నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది శనిగ్రహ నక్షత్రము, అధిదేవత సూర్యుడు, దేవ గణ నక్షత్రము, మధ్యనాడి, జింక యోని, నియంత్రణా వృక్షము. పొగడ, ఈ నక్షత్రములో జన్మించినవారు. జల సంబంధమైన క్రీడల యందు ప్రవేశం ఆసక్తి కలిగి ఉంటారు. నైతిక ధర్మం, పెద్దలు, వృద్ధుల పట్ల గౌరవం భక్తి కలిగి ఉంటారు. అవసరమైన మేరకు మాత్రమే ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకుంటారు. కాస్త ఆలస్యంగా జీవితంలో స్థిరపడతారు. పెద్దల ద్వారా స్వల్పంగా అయినా ఆస్తులు వస్తాయి. ప్రేమ వివాహాలు చేసుకుంటారు. ఎలాంటి సర్టిఫికేట్ లేకుండా కొన్ని విద్యలలో నిపుణత కలిగి ఉంటారు. విద్య పట్ల ఆసక్తి, ఉన్నత విద్యలు అభ్యసించి అధికార పదవులు పొందుతారు. కుటుంబ ప్రతిష్ట కొరకు ప్రజా జీవితంలో పదవులు చేపడతారు. కీలక సమయంలో బంధువర్గం నుండి నమ్మకద్రోహం ఎదురు అవుతుంది. బంధువుల్లో ఒక వర్గంతో దీర్ఘకాల పోరాటం జరుగుతుంది. తల్లి మీద విశేషమైన అనురాగం. తండ్రి పద్ధతులు నచ్చవు. సహోదర సహోదరీ వర్గం బాధ్యతలు నెత్తిన వేసుకుంటారు. యంత్రాలు, వాహనాలు, గృహాలు, భూములకు సంబంధించిన వ్యవహారాలు లాభిస్తాయి. విదేశీయానము, దూరప్రాంత ఉద్యోగం, విద్యా, విధానం కలిసి వస్తాయి. సలహాలు చెప్పి మార్గాలు చూపి అనేక మంది పురోగతికి పునాది వేస్తారు. ఎందరు ఆత్మీయులు ఉన్నా. ఏకాంతంగా ఉన్న అనుభూతి, సాహిత్య, కళారంగాలకు వైరాగ్యం వేదాంతం మిశ్రితం చేసి చూస్తారు. అలాంటి ప్రయోగాలు చేస్తారు. వైద్య విద్యలో రాణిస్తారు. సంతానం వల్ల ప్రఖ్యాతి కలుగుతుంది. ఎవ్వరిపట్లా శాశ్వత బంధం ఉన్నట్లుగా భావించరు. స్పెక్యులేషన్ లాభించదు. ఒకసారి లాభాలు పొందిన రంగంలో తిరిగి ప్రవేశించరు. నికరంగా, నిలకడగా ఉండే వృత్తి, వ్యాపార ఉద్యోగాలలో స్థిరపడతారు. వృద్ధాప్యంలో అన్ని విధాలుగా బాగుంటుంది.

## 18. జ్యేష్ఠ నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది బుధ గ్రహ నక్షత్రము అధిదేవత ఇంద్రుడు, రాక్షస గణ నక్షత్రము ఆది నాడి, నక్షత్రయోని, హరిణ, నియంత్రణా వృక్షము విష్టి. ఈ నక్షత్రములో జన్మించినవారు. రహస్యాలు కాపాడుకొనడానికి, ఇతరుల రహస్యాలు తెలుసుకొనడానికి ప్రయత్నిస్తారు. చిన్న విషయాలను కూడా జాగ్రత్తగా పరిశీలించి లోపాలను ఎంచుతారు. తగాదాలు పెట్టడమే ధ్యేయంగా జీవిస్తున్నారన్న విమర్శలు వస్తాయి. తనకు శక్తి లేకపోయినా కార్యం సాధించడానికి ప్రయత్నిస్తారు. ఇతరుల సహాయాన్ని హక్కు లాగా వాడుకుంటారు. విమర్శలు సహించలేరు. ఓ రకమైన ఆత్మన్యూనతా భావం వుంటుంది. ఎదుటి వాళ్ళు సరదాగా చేసిన వ్యాఖ్యలు కూడా తమను కించ పరచడానికేనని వీరి ఉద్దేశ్యము. మిత్రభేదం కల్పించడంలోను, తప్పుడు సలహాలు ఇచ్చి ప్రజలలో అపఖ్యాతి పాలు చేయడం లోను అందెవేసిన చేయి నమ్మిన స్నేహితులు కూడా వీళ్ళని అలాగే మోసం చేస్తారు. తీవ్రమైన ద్వేషం పెంచుకుంటారు. విశేషమైన దైవభక్తి ఉంటుంది. సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుంటారు. తన జోలుకు రానంతవరకు ఏ సమస్య అయినా వీరికి అందమైన ద్వీపము. భాషలకు భాష్యాలు ప్రేమ గలిగిన పాండిత్యం, సౌకర్యవంతమైన ఉద్యోగం, అన్యోన్య దాంపత్యం. కొందరికి సంతాన నష్టం ఉంటుంది. అయినా సంతాన ప్రాప్తికి వంశవృద్ధికి ఇబ్బంది లేదు. అన్నమాట, ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోరు. సందర్భానుసారంగా అభిప్రాయాలు మార్చుకుంటారు. శాశ్వత విరోధం, శాశ్వత మిత్రత్వం ఉండదు. సాంకేతిక, వైద్య విద్యలలో ఓ ప్రత్యేక విభాగంలో నిపుణత ఉంటుంది. విదేశాల పట్ల మోజు, విహారయాత్రల పట్ల ఆసక్తి ఉంటుంది. వ్యసనాలకు దూరంగా ఉంటే జీవితం బాగుంటుంది.

## 19. మూలా నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది కేతుగ్రహ నక్షత్రము అధిదేవత నిరుతి రాక్షస గణము ఆదినాడి, శునకయోని, నియంత్రణా వృక్షము వేగిస. ఈ నక్షత్రములో జన్మించినవారు శక్తివంతులు అసాధారణమైన ప్రతిభా విశేషాలు వీరి స్వంతము. చిన్నతనంలో బంధువుల ఆత్మీయుల నిరాధారణకు లోను అవుతారు. జీవితంలో ప్రతి మెట్టునూ స్వయం కృషితో రూపొందించుకుంటారు. పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావడానికి అవసరమైన అన్ని తెలివితేటలూ ఉంటాయి. ఎక్కి వచ్చిన ప్రతి మెట్టుకూ దిగి కృతజ్ఞతలు చెప్పరు. జీవితంలో సాగిపోవడమే ధ్యేయం, అభివృద్ధి, ఆధిపత్యమే లక్ష్యం, బంధుత్వాలకు, స్నేహాలకు, నైతిక ధర్మానికి, దైవ భీతికి, తావు ఉండదు. కుటుంబం కోసం పెద్దల కోసం మాత్రం కొన్ని త్యాగాలు చేస్తారు. అణకువగా ఉండి సంసారం అన్యోన్యంగా ఉందనిపించుకుంటారు. ఆర్థిక సంబంధాలు, వ్యవహారాలు నిర్మొహమాటంగా నడిపిస్తారు. తాను పడ్డ కష్టాలు ఇతరులు పడుతుంటే సాయం చేయరు. తనకు తెలిసిన మంచి మార్గాలు, సూచనలు వేరొకరికి చెప్పరు. రవి, చంద్ర కుజ దశలు యోగిస్తాయి. స్త్రీ సంతానం వల్ల మానసిక సంతోషం వాళ్ళు మంచి అభివృద్ధిలోకి వస్తారు. శుభకార్యాలు చేయడం కష్టతరమైన యజ్ఞంగా మారుతుంది. కీలక సమయాల్లో బంధువర్గం అండ దండలు నయానో, భయానో సాధిస్తారు. ప్రయాణంలో జాగ్రత్తలు అవసరం. డాక్యుమెంట్స్‌పరంగా మోసపోయే అవకాశం ఉంది. భాగస్వాములు లెక్కల్లో మోసం చేస్తారు. ఆకస్మికంగా ప్రజా జీవితంలోకి వస్తారు. స్త్రీ దేవతా అర్చన ఉపాసన లాభిస్తుంది. ఆకాశయానం లాభిస్తుంది. ఆధ్యాత్మిక చింతన, దానగుణం సామాన్యం.

## 20. పూర్వాషాఢ నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది శుక్రగ్రహ నక్షత్రము, అధిదేవత, గంగ, మనుష్య గణమునకు చెందిన ఈ నక్షత్రము మధ్యనాడి, వానర యోని నియంత్రణా వృక్షము నెమ్మి ఈ నక్షత్రమునందు జన్మించినవారు ప్రత్యేక ఆకర్షణ కలిగి ఉందురు. విలాసవంతమైన జీవితాన్ని కోరుకొని సాధిస్తారు. స్త్రీలు జీవితంలో ఉత్థాన, పతనాలకు కారణం అవుతారు. పూర్వీకుల ఆస్థులు హరించుకుపోయి కొంత భాగం మాత్రం మిగులుతాయి. బాల్యంలో బంధువర్గం కుటుంబాన్ని మోసం చేస్తారు. పుట్టిన ప్రాంతానికి దూరంగా రాణిస్తారు. నాయకత్వ లక్షణాలు ఉంటాయి. జీవితంలో అనేక రకాల కోణాలను చూసి అనుభవించి అనుభవం గడిస్తారు. స్నేహితుల సహాయ సహకారంతో మంచి స్థానం సాధిస్తారు. స్నేహితులతో ఉమ్మడిగా జీవితంలో చెప్పుకోదగిన విజయాలు సాధిస్తారు. విద్యా, వ్యాపార, రాజకీయ రంగాల్లో ఖ్యాతి, రాణింపు. కొంతకాలం తర్వాత మీరున్న రంగంలోనే మీ స్నేహిత వర్గం ఉన్నతి సాధించి మిమ్ములను దూరంగా ఉంచుతారు. మీ ఓర్పుకి సహనాన్ని పరీక్షించే సంఘటనలు ఎదురవుతాయి. ఎక్కువ కాలం ఓర్పు వహించలేరు. సమాజంలో గౌరవం స్థానంలో భయం చోటు చేసుకుంటుంది. ఏ రంగంలోనయినా ఓటమిని అంగీకరించరు. సహోదర వర్గం వల్ల అపఖ్యాతి, నమ్మిన సేవకా జనం మోసం చేస్తారు. సహోదరీ వర్గం అన్ని విధాలుగా అండగా నిలుస్తారు. ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తి, స్వామీజీల పట్ల సదభిప్రాయం, దైవభీతి

వుంటుంది. విదేశీనివాసం. అక్కడ వ్యాపారాలు వ్యవహారాలు బాగుంటాయి. సంతానం మీద ఎవ్వరి నీడ పడకుండా జాగ్రత్త వహిస్తారు. వ్యక్తిగత విషయ వ్యాపార రాజకీయ ఉద్యోగ అధికార సంబంధమైన న్యాయస్థానాలకు సంబంధించిన అంశాల నీడలు ఏవీ కుటుంబం మీద ప్రభావం చూడకుండా జాగ్రత్త వహిస్తారు. కుటుంబ జీవితం వేరు. సామాజిక జీవితం వేరు. వీటి మధ్య గోడ నిర్మిస్తారు. ఇది మంచికి దారితీస్తుంది.

## 21. ఉత్తరాషాఢ నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది రవిగ్రహ నక్షత్రము, అధిదేవత విశ్వే దేవతలు, మానుష్య గణమునకు చెందిన ఈ నక్షత్రము అంత్యనాడి, ముంగిసయోని, నియంత్రణా వృక్షము పనస ఈ నక్షత్రంలో జన్మించినవారు సాధారణ జీవితం ఆరంభమయి జీవితంలో మంచి స్థితికి చేరుకుంటారు. అరుదైన అవకాశాలు లక్ష మందిలో ఒక్కరికి లభించేవి వీరికి లభిస్తాయి. వీరు మిత భాషులు, వినయం, విధేయతకలవారు. స్వజనులతో ప్రేమగా ఉంటారు. స్నేహాలు, పరిచయాలు, వినోదంగా భావిస్తారు. సెంటిమెంట్స్‌ను కీలక సమయంలో లెక్కచేయరు. అన్యాయమైన ప్రవర్తన గలిగిన వారికి అండగా నిలబడవలసి వస్తుంది. అందుకు తప్పించుకోలేని అనేక కారణాలు ఉంటాయి. ప్రలోభాలకు లొంగరు. బంధుత్వానికి, బంధానికి కట్టుబడి అనేక కష్టనష్టాలు అనుభవిస్తారు. నిందలుపడతారు. ఇతరుల అభిప్రాయాలు ప్రచారాలు ఎంత కఠినంగా ఉన్నా స్వజనులకు అండగా ఉంటారు. సరియైన సమయంలో నిజం చెప్పే అవకాశం వచ్చినా చెప్పరు. విద్యారంగంలో, వ్యాపార రంగంలో గొప్ప ఫలితాలు సాధిస్తారు. రాహు దశ యోగిస్తుంది. పూలతోటలు, పాలు, పాడి పంటలకు చెందిన వ్యాపారాలు లాభిస్తాయి. విదేశీయాన ప్రయత్నాలు లాభిస్తాయి. మరికొందరికి అవకాశం కల్పిస్తారు. భూమి వ్యాపారం, గనుల వ్యాపారం, శీతల పానీయాలు, ఔషధ సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. సంతానం మంచి తెలివితేటలు గలిగి ఉంటారు. చదువు విజ్ఞానంలో తల్లిదండ్రులను మించిపోతారు. కొందరికి ఆలస్యంగా సంతానం, అల్ప సంతానం సంభవం. దేవుడి పట్ల అచంచల విశ్వాసం ఉంటుంది. సేవా సంస్థలకు దేవాలయాలకు శక్తికి తగిన విధంగా సేవ చేస్తారు. ధన సహాయం చేస్తారు. తెలిసిన వాళ్ళకు అప్పు కూడా ఇవ్వరు. ఆర్థిక రహస్యాలు దాచుకొనడంలో వీరికి వీరే సాటి.

## 22. శ్రవణా నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది చంద్రగ్రహ నక్షత్రము, అధిదేవత మహా విష్ణువు, దేవ గణమునకు చెందిన ఈ నక్షత్రము అంత్యనాడి, వానరయోని, నక్షత్ర నియంత్రణా వృక్షము జిల్లేడు. ఈ నక్షత్రములో జన్మించినవారు ఎక్కువగా విని వీలైనంత తక్కువగా మాట్లాడతారు. తీర్పులు చక్కగా చెబుతారు. వీరి అంతర్గత ఆలోచనా మేథస్సు ఎవ్వరికీ అర్థం కాదు. ఓర్పు ఉంటుంది. దానికి కూడా ఓ హద్దు ఉంటుంది. చనువుగా మాట్లాడే స్వభావం ఉంటుంది. అయితే నెత్తికెక్కించుకోరు. ఎవరికి ఏ విధమైన మర్యాద ఇవ్వాలో, ఎవరిని ఎక్కడ ఉంచాలో వీరిని చూసి నేర్చు కోవాలి. ఆభరణాలు, విలువైన వస్తువులు, స్థిరాస్థులు కొద్దిగా సంప్రాప్తిస్తాయి. అధికంగా స్వార్జితమే ఉంటుంది. మనోధైర్యంతో నిబ్బరంతో సాహసవంతమైన నిర్ణయాలు తీసుకుంటారు. విజయాలు సాధించి అఖండ ఖ్యాతిని పొందుతారు. ఊహ తెలిసినప్పటి నుండే ధనానికి ఇబ్బందిపడరు. జీవితంలో అంచెలంచెలుగా పైకి వస్తారు. శత్రువర్గం ప్రతికోణంలోనూ ఇబ్బంది పెడుతుంది. ఓ బలమైన వర్గానికి నాయకత్వం వహిస్తారు. బంధు ప్రీతి, స్నేహితులకు సహాయం చేయడం వంటివి చేస్తారు. ఒకరికి చేసిన సహాయాన్ని మరొకరికి చెప్పరు. కుడి చేత్తో చేసే పని ఎడం చేతికి తెలియనివ్వరు. చదువుపట్ల శ్రద్ధ, సమాజంలో గౌరవస్థానం, వచ్చిన అవకాశాలను సద్వినియోగపరుచుకొనుట. సందర్భాను సారంగా వ్యూహం మార్చుకుంటారు. మొండివాళ్ళని అందరూ అనుకుంటారు. కాని సున్నితమైన, సువిశాలమైన మనసును గ్రహించలేరు. వ్యాపారంలో ప్రాథమికంగా భాగస్వాముల వల్ల నష్టపోయినా తదుపరి వ్యాపారంలో మంచి లాభాలు గడిస్తారు. వారసత్వ విషయాలు లాభిస్తాయి. ప్రతిష్ట నిలబెట్టుకుంటారు. జీవితంలో ఊహించని గొప్ప స్థాయికి చేరుకుంటారు. బాల్యంలో జీవితానికి జీవితంలో చేరుకున్న అంతస్థులకు ఎంతో తేడా. ఎంతో అభివృద్ధి దైవానుగ్రహం పుష్కలంగా ఉంటుంది. అడుగడుగునా దైవం కాపాడుతాడు. దైవభక్తి, గుప్త దానాలే ఇందుకు ప్రధాన కారణం. వైవాహిక జీవితం బాగానే ఉంటుంది. సంతానం వల్ల ప్రఖ్యాతి లభిస్తుంది.

## 23. ధనిష్ఠ నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది కుజ గ్రహ నక్షత్రము అధిదేవత అష్టవసుదు. రాక్షస గణమునకు చెందిన ఈ నక్షత్రము మధ్య నాడి సింహ యోని నక్షత్ర నియంత్రణా వృక్షము జమ్మి ఈ నక్షత్రమందు

జన్మించినవారు మంచి బుద్ధి కుశలత గలిగిన వారు. తెలివితేటల్ని సక్రమమైన మార్గంలో ఉపయోగిస్తే శాశ్వత కీర్తి లభిస్తుంది. జీవితంలో ఉన్నత శిఖరాలు పెద్దగా శ్రమ లేకుండా అందివస్తాయి. అండగా నిలబడే బలవంతులైన వ్యక్తులు, జీవితంలో ప్రతి సంఘటనలోను ఆదుకుంటారు. అధికారులుగా, వ్యాపారవేత్తలుగా, రాజకీయ నాయకులుగా రాణిస్తారు. మంచి వాక్చాతుర్యం ఉంటుంది. రహస్యాలు దాచలేరు. దానగుణం ఉంటుంది. మూర్ఖమైన నిర్ణయాలు తీసుకొని నష్టపోయి స్వజనులను కష్టపెడతారు. ప్రాధాన్యతలేని విషయాలను గోప్యంగా ఉంచే ఆత్మీయులను దూరం చేసుకుంటారు. ధనం పొదుపు చేయాలని భావిస్తారు. ఆచరణలో సాధ్యం కాదు. అందరికీ సాయం చేస్తారు. డబ్బు చేతిలో నిలబడదు. స్థిరాస్థుల రూపంలోనే నిలబడతాయి. మేధావులుగా భావిస్తారు. తప్పులేదు. కాని ఇతరులతో సంప్రదించకుండా కనీసం ఆత్మీయవర్గంతో సంప్రదించకుండా చేసే నిర్ణయాలు నష్టం తెస్తాయి. దుష్టులను భాగస్వాములుగా ఎన్నుకొని వ్యాపారం వాళ్ళకి అప్పజెప్పుతారు. ఫలితాలు కూడా తగినట్లుగానే ఉంటాయి. మధ్యవర్తి సంతకాల వల్ల, కోర్టు తీర్పులవల్ల నష్టపోతారు. పైసాకు చెల్లని, వ్యక్తిత్వంలేని మనుషులను నెత్తికెక్కించుకొని ఆపై అందలం ఎక్కించి కష్టాలు కొని తెచ్చుకుంటారు. చదువు సంస్కారం ఉపయోగపడి మంచి అధికారిగా రాణిస్తారు. దుర్వ్యసనాలకు దూరంగా ఉంచితే జీవిత పురోభివృద్ధి. సంతానాన్ని గారాబం చేయడం సహజం. అందులో అతివలికి రాదు. పెంపకంలో లోపాలు ఉన్నా సంతానం బాగుపడతారు. కుటుంబానికి ప్రఖ్యాతి తెస్తారు. శని, బుధ మహార్దలు శుక్ర మహర్దశ యోగిస్తాయి.

## 24. శతభిషా నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది రాహు గ్రహ నక్షత్రము అధిదేవత వరుణదేవుడు, రాక్షస గణమునకు చెందిన ఈ నక్షత్రము ఆది నాడి, అశ్వ యోని, నియంత్రణా వృక్షము అరటి చెట్టు. ఈ నక్షత్రంలో జన్మించిన వారికి అన్ని రంగాల్లో స్నేహితులు ఉంటారు. వీళ్ళవలన ఉపయోగాలు ఆశించరు. వాళ్ళకు ఎక్కువగా సహాయపడి న్యాయపరమైన, రాజకీయపరమైన చిక్కులు తెచ్చుకుంటారు. ఇంట్లో అనాదరణ, వ్యతిరేక వాతావరణం కలుగుతుంది. స్పెక్యులేషన్ లాభిస్తుంది. అధిక మొత్తంలో ధనాన్ని త్వరగా సంపాదిస్తారు. ఎగుమతి వ్యాపారం కలిసివస్తుంది. రవాణా వ్యాపారం కొంతకాలం కలుగుబాటు. మధ్యవర్తిగా, కమీషన్ ఏజంట్‌గా, బిజినెస్ ప్రమోటర్స్‌గా రాణిస్తారు. పురాతన సంపద వల్ల లాభాలు చిక్కులు వస్తాయి. వీలునామా వల్ల లాభపడతారు. స్థిరమైన ఉద్యోగం, సంపాదన లేక కొంత కాలం ఇబ్బందులు సంభవం. శని మహర్దశలో స్థిరత్వం సాధిస్తారు. రాజకీయ వ్యూహం ఫలిస్తుంది. ఉద్యోగంలో ఇబ్బందులు ఎప్పుడూ ఉంటాయి. వాటిని ఎప్పటికప్పుడు అధిగమిస్తారు. ఆర్థిక సహాయం ఎల్ల వేళలా ఎవరికో ఒకరికి చేయాల్సి వస్తుంది. జూదం వల్ల జీవితంలో అపశృతులు. సంతానం మంచి స్థితి సాధిస్తారు. వాళ్ళ కోసమే జీవితంలో అనేక సౌఖ్యాలు త్యాగం చేస్తారు. వివాహాది శుభకార్యాలు మొండికి బడతాయి. పట్టుదలతో వాటిని పూర్తిచేస్తారు. కోరికలు – అవసరాలు అనంతాలు ఒకదాని వెంట ఒకటి పుట్టుకొస్తాయి. ఇది మీ విషయంలో నిజం అవుతుంది. పొదుపు పాటించడం. ఆత్మీయులతో అన్ని విషయాలు అరమరికలు లేక తెలియజేయడం వల్ల మేలు జరుగుతుంది. ఎవరి మెప్పు కోసమో సొంత వారిని దూరం చేసుకోవద్దు. ఆధ్యాత్మిక చింతన, నైతిక ధర్మం ఎల్లవేళలా వెన్నంటి ఉంటుంది.

## 25. పూర్వాభాద్ర నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది గురు గ్రహ నక్షత్రము అధిదేవత అజైక పాదుడు, మానుష్య గణమునకు చెందిన ఈ నక్షత్రము ఆదినాడి, సింహయోని, నియంత్రణా వృక్షము మామిడి. ఈ నక్షత్రములో జన్మించినవారు గురువుల వల్ల, మేధావుల వల్ల సలహాదారుల వల్ల మంచి స్థితిని సాధిస్తారు. చాలా రంగాలకు సంబంధించి అవగాహన పరిజ్ఞానము ఉంటుంది. పెద్దలపట్ల గౌరవం, భయం కలిగి ఉంటారు. వృత్తి ఉద్యోగాల పరంగా ఎవ్వరి సలహాలు తీసుకోరు. ఏకపక్ష ధోరణి ఇందువల్ల కష్టాల నెదుర్కొంటారు. అన్నీ తనకే తెలుసునన్న భావన మంచికి దారి తీయదు. స్నేహాలు, విరోధాలు వెంట వెంటనే ఏర్పడతాయి. వ్యతిరేకమైన అభిప్రాయాలను వ్యక్తం చేయడం వల్ల నష్టం కలుగుతుంది. సమయం వచ్చేవరకు వేచి ఉండే ఓర్పు ఉండదు. నిజాయితీ, సత్ప్రవర్తన ఉద్యోగపరంగా వృత్తిపరంగా ఉంటుంది. నిజాయితీపరులకు అందరూ విరోధులేనని ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. వీరి శక్తిని ఇతరులు చెబితే తప్ప సద్వినియోగం చేసుకోలేరు. కళా, సాహిత్య, రంగాల్లో రాణిస్తారు. దేశదేశాలు విహరిస్తారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉంటాయి. కాని ధనం ఎప్పటికప్పుడు జీవితంలో అదృష్టం వల్ల పైకి వచ్చారన్న ప్రచారం ఉంటుంది. సంతానాన్ని అతిగారాబం చేస్తారు. లేకపోతే విచక్షణా రహితంగా బాదుతారు. ఆర్థికంగా స్థిరత్వం సాధించిన తదుపరి దానగుణం ఉంటుంది. తనకు మాలిన దానం చేయరు. పిసినారులు కారు. దైవభీతి ఉంటుంది. సామాజిక సేవలో పేరు వస్తుంది. రాజకీయ పదవులను సద్వినియోగం చేసుకుంటారు. ఆధిపత్య పోరు ప్రతిచోటా ఇబ్బంది పెడుతుంది. వైవాహిక జీవితం అన్యోన్యత సామాన్యం.

## 26. ఉత్తరాభాద్ర నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది శనిగ్రహ నక్షత్రము, అధిదేవత అహిర్‌ప్రద్యువుడు మానుష్య గణమునకు చెందిన ఈ నక్షత్రము మధ్యనాడి గోవు యోని, నక్షత్ర నియంత్రణా వృక్షము వేప ఈ నక్షత్రములో జన్మించినవారు వినయ విధేయతలు కలిగి ఉంటారు. పెద్ద, చిన్న వయస్సు తారతమ్యాలను గమనించి మసలుకుంటారు. చదువు మీద మంచి శ్రద్ధ ఉంటుంది. చదివించి చక్కని మార్గం చూపగలిగే వారుంటే మంచి స్థాయి సాధిస్తారు. ఉన్నత విద్యాభ్యాసం, విదేశీ విద్యాభ్యాసం, అధికార పదవులు కలిసి వస్తాయి. వివాహ జీవితం బాగుంటుంది. ఎప్పటికీ తమ యొక్క చక్కని వ్యూహరచనతో, పొదుపుగా సంసారాన్ని కొనసాగిస్తారు. హెచ్చులు చెప్పుకొనడం ఇతరులను కించపరచడం చేయరు. ఇతరులకు అనవసరంగా రూపాయి ఖర్చు చేయరు. ఇతరుల సొమ్ము పైసా కూడా అనవసరంగా ఆశించరు. భూమి వాహనం మీద హోదాలు కలిసి వస్తాయి. కుటుంబ చరిత్ర వల్ల తండ్రి వల్ల మేలు కలుగుతుంది. సంతానం వల్ల ప్రఖ్యాతి వస్తుంది. ఇతర భాషలు నేర్చుకుంటారు. మంచి హాస్య ప్రియులు ఓ రకమైన ఆకర్షణ కలిగి ఉంటారు. భోజన ప్రియులు అన్ని విషయముల పట్ల అవగాహన కలిగి ఉంటారు. అబద్ధాలు చెప్పి ఇతరులను మోసగించలేరు. మంచి స్నేహ స్ఫూర్తి కలిగి ఉంటారు. ఉన్నతమైన స్థానాలలోని వ్యక్తులకు ఇష్టులుగాను, సలహాదారులుగా ఉంటారు.

## 27. రేవతి నక్షత్రములో జన్మించిన వారి లక్షణములు

ఇది బుధ గ్రహ నక్షత్రము, అధిదేవత పూషణుడు, దేవగణ నక్షత్రమునకు చెందిన ఈ నక్షత్రము అంత్యనాడి, గజయోని, నియంత్రణా వృక్షము విప్ప. ఈ నక్షత్రములో జన్మించినవారు కనిపించని మేధావులు, ఆడంబరం తక్కువ గణితంలో మంచి ప్రజ్ఞ కలిగియుంటారు. దౌర్జన్యం, తగాదాలకు దూరంగా ఉంటారు. అనేక రకాల విజ్ఞాన గ్రంథాలను పఠిస్తారు. వేద వేదాంగాల సారాన్ని తెలుసుకోవాలన్న తపన వుంటుంది. ఇతరుల ధనానికి ఆశపడరు. కష్టపడే తత్వం, తొందరగా కోపం రాని తత్వము. ప్రశాంతంగా, నిబ్బరంగా సమాధానాలు చెప్పడం అన్ని సమస్యల్ని పక్కనబెట్టి చక్కగా నిద్రించడం, స్నానం పట్ల మక్కువ వీరి లక్షణాలు. ఆర్థికంగా మంచి స్థితిని, జీవిత మధ్య భాగం నుండి సాధిస్తారు. వ్యాపారంలో మోసం చేసే భాగస్వాముల ఎత్తుల నుండి తప్పించుకుంటారు. ముఖ్యమైన ఘట్టాలలో వెన్నుదన్నుగా ఉండే ఆత్మీయవర్గం ఉండదు. ఒక సందర్భంలో ఉన్నవాళ్ళ వల్ల పెద్ద ప్రయోజనం ఉండదు. దూర ప్రాంతాలు సందర్శిస్తారు. అక్కడ చదువుకునే యత్నాలు స్థిరపడే యత్నాలకు బంధువుల నుండి మంచి సహకారం లభిస్తుంది. వినూత్నమైన వ్యాపారాలలో, కీలకమైన అధికార పదవులలో రాణిస్తారు. ప్రజలలో మంచి పేరు ఉంటుంది. కుటుంబాన్ని, నమ్ముకున్న వాళ్ళను పైకి తీసుకురావాలని ప్రయత్నిస్తారు. సహాయం చేస్తారు. వివాహ జీవితం ఆరంభంలో కొన్ని ఒడిదుడుకులు వుంటాయి. తదుపరి సర్దుకుపోతారు. వీరి జ్ఞాపకశక్తి, సాహిత్య రంగంలో అభిరుచి, పాడి పంటలకు సంబంధించిన వ్యాపారాలు కలిసివస్తాయి. సంతానం ప్రేమగా గౌరవంగా చూస్తారు. మంచితనంతోనే జీవితంలో ముఖ్యమైన విషయాలను అనుకూలం చేసుకుంటారు.

## ఇచ్చిపుచ్చుకోవడానికి అనుకూలం ప్రతికూలం.

అప్పులు-చేబదుళ్ళు ఇచ్చు వారికి , వడ్డీ వ్యాపారం చేయువారికి ఓ సూచన - డబ్బునిచ్చి విరోధం, పిల్లనిచ్చి విరోధం అన్నారు. ఇది మాత్రం యదార్థం. అడగ్గానే చేబదులు ఇస్తే ఎక్కువై ఇచ్చి వుంటారు. ఇప్పుడప్పుడే కట్టనక్కరలేదని భావన. ఇవ్వకపోతే చెడు ప్రచారం, దీనాలాపన పోయేటప్పుడు కట్టుకుపోతారా! అని వైరాగ్యపరమైన తిట్లు, శాపనార్థాలు. సమాజ జీవులైన వారికి, డబ్బులు ఇచ్చిపుచ్చుకోవడాలు తప్పవు. (డబ్బులు ఏ నక్షత్రంలోనైనా తీసుకోవచ్చు.)

ధనం ఇచ్చేటప్పుడు మాత్రం ఈ నక్షత్రాలు ఉన్న రోజున మాత్రం అప్పు ఇవ్వడం చేయొద్దు. డబ్బు రాకపోగా విరోధాలు ఇతరత్రా ఏర్పడే అవకాశం వుంది. ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర,విశాఖ,కృత్తిక, రోహిణి, ఆరుద్ర, మఖ, భరణి,మూల ఈ నక్షత్రాలు ఉన్న రోజులు వస్తువులు తాకట్టు పెట్టడం మంచిది కాదు. ఋణాలు ఇచ్చే విషయమై పై నక్షత్రాల ఫలితం బ్యాంకులకు కూడా వర్తిస్తుంది.


విధి విధానంగా ఈ హోమములు చేయించవలసినవారు

సంప్రదించవలసిన చిరునామా :

**శ్రీ శివజ్యోతి జ్యోతిషాలయము**

డోర్.నెం.: 4-5-227/1, సెకండ్ ఫ్లోర్, నారాయణ్ నాయక్ కాంప్లెక్స్,

ఉమన్స్ కాలేజ్, గాంధీ జ్ఞాన మందిర్ ప్రక్కన, కోఠి సెంటర్,

సుల్తాన్ బజార్, హైదరాబాద్ - 500 195.

ఫోన్ : (040) 24758435 & 94409 27795

## శ్రీ సర్వధారినామ సంవత్సరము (2008-2009) నందు ముఖ్యమైన పండుగలు

### ఏప్రిల్ -2008

7. చైత్రమాసారంభం (ఉగాది)
11. స్కంధపూజ
12. సూర్యపూజ
13. అశోకాష్టమి
14. శ్రీరామ నవమి
17. వామనద్వాదశి
18. మహావీరజయంతి, అనంగత్రయోదశి
20. హనుమద్విజ యోత్సవము
27. భరణీకార్తె

### మే -2008

1. మేడే
3. వరాహజయంతి, శనిత్రయోదశి
4. మాస శివరాత్రి
6. వైశాఖ స్నానారంభం
7. అక్షయతృతీయ,పరశురామ జయంతి
9. శంకర జయంతి
   రామానుజాచార్యజయంతి
10. కృత్తికాకార్తె
12. ద్వాపరయుగాంతం
13. చండికాదేవి పూజ
14. బ్రహ్మంగారిఆరాధన
15. అన్నవరం శ్రీసత్యనారాయణ స్వామి
    వారి కళ్యాణం
17. శనిత్రయోదశి
18. నరసింహ జయంతి
19. అన్నమాచార్యజయంతి
19. బుద్ధజయంతి, మహా వైశాఖి
24. రోహిణీ కార్తె
30. హనుమజ్జయంతి

### జూన్-2008

2. మాసశివరాత్రి
4. కరవీర వ్రతం
5. కల్కిజయంతి
7. ఉమాదేవి పూజ, మృగశిర కార్తె
9. వనగౌరీవ్రతం
11. శ్రీ శుక్లాదేవి పూజ
12. బ్రహ్మాణీ పూజ
14. శ్రీ ఆదిశంకరుల కైలాస గమనము
15. రామలక్ష్మణద్వాదశి
18. ఏరువాక పౌర్ణమి కృషి పౌర్ణమి,
    సావిత్రీ వ్రతం
21. ఆరుద్ర కార్తె
26. త్రిలోచన పూజ
28. తిరువళ్ళూరు వీర రాఘవస్వామి
    ముడుపోత్సవం
30. కూర్మజయంతి

### జూలై-2008

1. మాస శివరాత్రి
3. వట సావిత్రీ వ్రతం
4. పూరీ జగన్నాథ స్వామి రథోత్సవం
5. పునర్వసు కార్తె
7. స్కంధ పంచమి
9. భానుసప్తమి
10. మహిషాసుర మర్ధినీదేవి పూజ
11. ఇంద్రపూజ
12. లక్ష్మీవ్రతం ప్రారంభం శాకవ్రతం
13. శయన ఏకాదశి, చాతుర్మాస ఆరంభం,
    తొలిఏకాదశి
14. వాసుదేవ ద్వాదశి
16. దక్షిణాయణం ప్రారంభం
18. వ్యాసపూర్ణిమ, గురుపూర్ణిమ,
    సింధు స్నాన పుణ్యదినం
19. పుష్యమి కార్తె
23. జయతీర్థపుణ్యదినం
31. చుక్కల అమావాస్య

### ఆగస్టు-2008

1. సూర్యగ్రహణం
2. గౌరీవ్రతంప్రారంభం, ఆశ్లేష కార్తె
4. స్వర్ణ గౌరీవ్రతం
5. నాగ చతుర్ధశి
6. నాగపంచమి,గరుడ పంచమి
7. కల్కిజయంతి, సూర్యషష్టి వ్రతం
11. దధివ్రతారంభం
12. పుత్రైదేకాదశి, లలితైకాదశి
13. దామోదరద్వాదశి
15. వరలక్ష్మీవ్రతం, స్వాతంత్ర్య దినోత్సవం
16. మఖ కార్తె, జంధ్యాల పౌర్ణమి,
    శ్రావణ పౌర్ణమి, రక్షాబంధన్,
    హయగ్రీవ అవతారం,
    పాక్షిక చంద్ర గ్రహణం
23. శీతలావ్రతం
24. కృష్ణాష్టమి
29. మాస శివరాత్రి
30. పుబ్బకార్తె
31. శైవకేశవ వ్రతం

### సెప్టెంబరు-2008

2. రంజాన్ నెల ప్రారంభం
2. బలరామజయంతి, గత గౌరీవ్రతం
3. వినాయక చవితి, చిత్తా చతుర్ధి
4. ఋషిపంచమి వరాహావతారజయంతి
5. ఉపాధ్యాయదినోత్సవం
9. శ్రీమద్భాగవతజయంతి
10. క్షీరవ్రతారంభం, గజలక్ష్మీవ్రతం
11. పరివర్తనైకాదశి
12. వామనజయంతి
13. శనిత్రయోదశి, ఉత్తర కార్తె
14. అనంత పద్మనాభవ్రతం
15. ఉమామహేశ్వర వ్రతం
16. మహాలయ పక్షారంభం
17. అశూన్యశయన వ్రతం
18. ఉండ్రాళ్ళతద్దె

19. సంకష్టహర చతుర్థి
22. రుద్రష్టమీ వ్రతం
26. హస్త కార్తె
27. శనిత్రయోదశి, మాస శివరాత్రి
29. మహాలయఅమావాస్య
30. శ్రీదేవీనవరాత్రులు తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**అక్టోబరు-2008**

1. ప్రీతి విదియ, రంజాన్
2. గాంధీజయంతి,స్తన్యవృద్ధి గౌరీవ్రతం
4. ఉపాంగ లలితాగౌరీ వ్రతం
6. మూల సరస్వతీ పూజ
7. దుర్గాష్టమి
8. మహానవమి, సువాసినీ పూజ
9. విజయదశమి, శమీ పూజ
10. చిత్త కార్తె
12. గోద్వాదశి,పద్మనాభ ద్వాదశి
14. శ్రీవాల్మీకి జయంతి
17. అట్లతద్దె
18 సంకష్టహర చతుర్దశీ వ్రతం
23. స్వాతి కార్తె
26. ధన త్రయోదశి
27. నరక చతుర్దశి, మాస శివరాత్రి
28. దీపావళి అమావాస్య,ధనలక్ష్మీ పూజ, ఇంద్రపూజకేదారవ్రతం
29. బలిపాడ్యమి, ఆకాశదీపంప్రారంభం
30. భగినీ హస్త భోజనం

**నవంబరు-2008**

1. ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం
1. త్రిలోచన గౌరీవ్రతం
2. నాగుల చవితి, వాల్మీకి పూజ
3. నాగపంచమి
4. మహాషష్ఠి,భీమరవ్రతం.
5. యజ్ఞవల్క్య జయంతి
6. గోష్పాష్టమీ వ్రతం 6.విశాఖ కార్తె
7. అక్షయ నవమివ్రతం
10. చిలుకుద్వాదశిక్షీరాబ్ది పూజ చాతుర్మాస వ్రతం సమాప్తి
12. తులసీ వివాహం, వైకుంఠచతుర్దశీ (అరుణోదయవేళ)
13. కార్తీక పౌర్ణమి
15.త్రేతాయుగాంతం
19. అనూరాధ కార్తె
19. భానుసప్తమి, సావిత్రీ కల్పాదిః
21. శ్రీ ఈశ్వరమ్మఆరాధన
23. శ్రీసత్య సాయి బాబా జన్మదినం
25. యమప్రీతి దీపదానం,మాసశివరాత్రి, ధన్వంతరీ జయంతి
26. పద్మనాభ తీర్థంపుణ్య దినం కృష్ణాంగారకచతుర్దశి

**డిసెంబరు-2008**

2. జ్యేష్ట కార్తె
4. శ్రీ సుబ్రహ్మణ్యషష్ఠి, చంపాషష్ఠి
5. మిత్రసప్తమి, నందా సప్తమి.
6. కాలభైరవాష్టమి
8. సత్యనిధితీర్థం,పుణ్య దినం
9. గీతా జయంతి, బక్రీద్
10. తుంగభద్రానది పుష్కరం
12. దత్తాత్రేయజయంతి
15. మూలకార్తె
20.ధనుర్మాసారంభం
25. మాసశివరాత్రి, క్రిస్మస్
28. పూర్వాషాఢ కార్తె
30. సావిత్రీ గౌరీవ్రతం
30. మొహరం నెల ప్రారంభం

**జనవరి-2009**

1. ఆంగ్ల సంవత్సరాది
2. సుబ్రహ్మణ్య పూజ,దుర్వషష్ఠి
7. ముక్కోటి ఏకాదశి
8. కూర్మద్వాదశి
10. సావిత్రి గౌరీవ్రతం శనిత్రయోదశి
10. ఉత్తరాషాఢ కార్తె
13. భోగి
14. మకర సంక్రాంతి
15. కనుమ, త్యాగరాజాస్వామి ఆరాధన
24. మాసశివరాత్రి, శనిత్రయోదశి
23. శ్రవణ కార్తె
26. సూర్యగ్రహణం
27. మాఘస్నానారంభం
30. తిలచతుర్దశి
31. శ్రీ పంచమి

**ఫిబ్రవరి-2009**

2. రథసప్తమి
3. భీష్మాష్టమి
6. భీష్మైకాదశి భీష్మపంచక వ్రతం
6. ధనిష్ఠ కార్తె
7. శనిత్రయోదశి
8. బ్రహ్మపూజ
19. శతభిషం కార్తె
23. మహాశివరాత్రి
24. ద్వాపరయుగాది
27. సత్యబోధ తీర్థర పుణ్యదినం
28. శాలివాహన శక సంవత్సరాది. పుత్రగణపతి వ్రతం.

**మార్చి-2009**

4. పూర్వాభాద్ర కార్తె
8. నృసింహ ద్వాదశి
11. మదన పౌర్ణిమ, హోళీపండుగ
17. ఉత్తరాభాద్ర కార్తె
24. శ్రీ బ్రహ్మంగారి కళ్యాణం
25. స్వామి దయానంద జయంతి మాసశివరాత్రి

# నవనాయక ఫలితములు

1. రాజు - చంద్రుడు
2. మంత్రి - రవి
3. సైన్యాధిపతి - శని
4. సస్యాధిపతి - బుధుడు
5. ధాన్యాధిపతి - చంద్రుడు
6. అర్ఘ్యాధిపతి - శని
7. మేఘాధిపతి - శని
8. రసాధిపతి - శుక్రుడు
9. నీరసాధిపతి - బుధుడు

**రాజు-చంద్రుడు** చంద్రుడు గ్రహణ బాధితుడు. చతుష్షష్ఠికళలకు అధిపతి. నెలలో పదిహేను రోజులు క్షీణించడం పదిహేను రోజులు వృద్ధి చెందడం చంద్రగ్రహ లక్షణం.



ఇట్టి చంద్రునకు రాజ్యాధిపత్యం వచ్చింది. జలకారకుడైన చంద్రునికి రాజ్యాధిపత్యం వచ్చిన కారణం చేత సముద్ర ఘోషలతో భూమ్యాకాశాలు ఏకమవుతాయి. జల ఉపద్రవాలు జలసంబంధమైన తగాదాలు అధికమవుతాయి. జలభీభత్సాలతో సామాన్య జన జీవనం అతలాకుతలం అవుతుంది. వినోదాన్ని పంచవలసిన కళలు వికృతరూపం దాల్చి అనారోగ్యకరమైన సందేశాలను ప్రజలలో చొప్పిస్తాయి. యువతీయువకుల మీద ఈ ప్రభావం ఎంతగానో ఉంటుంది. అధునాతనమైన పరికరాలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం యువతను చెడగొట్టడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. దేశానికి ఆశాజ్యోతిగా ఉండవలసిన యువతీయువకులు నిర్వీర్యం అవుతారు. మాయని మచ్చల వంటి సంఘటనలకు వాళ్ళే కారణమవుతారు. గూఢచారి వ్యవస్థ ఘోరంగా విఫలమవుతుంది. విద్రోహ చర్యలు అధికమవుతాయి. పాలకుల ఆదేశాలను అమలు చేయవలసిన అధికారులు అందుకు తిలోదకాలు ఇస్తారు. అన్యాయాలు, అక్రమాలు, వాస్తవాలు పాలకుల దృష్టికి వెళ్ళవు. క్రీడలలో రాజకీయాలు ఎప్పుడులేని విధంగా చోటు చేసుకుంటాయి. అయితే క్రీడల పట్ల ప్రజాభిమానం ఎక్కువ అవుతుంది. క్రీడల వల్ల దేశానికి ప్రఖ్యాతి లభిస్తుంది. క్షణికమైన అవేశంలో నేరాలు చేసే వారు అధికమవుతారు. నేర ప్రపంచంలో స్త్రీల పాత్ర అధికమవుతుంది. నల్లబజారు వ్యాపారం ప్రజలను ఇక్కట్లకు గురిచేస్తుంది. దేశవ్యాప్తంగా మద్యపాన వినియోగం అధికమవుతుంది. పట్టణాలలో పడవ ప్రయాణాలు, గ్రామాలు జలదిగ్బంధమగుట సర్వసాధారణ అంశం అవుతుంది. తుఫానుల వల్ల వర్షం, నష్టం రెండూ సంభవిస్తాయి. ఈ చంద్రునికి గ్రహణ దోషం ఉంది. కనుకు భూకంపాలు సంభవిస్తాయి. చంద్రునికి రాజ్యాధిపత్యం రావడం శుభప్రదం కాదు. భార్యాభర్తల మధ్య విభేదాలు అధికమవుతాయి. విడాకులు తీసుకొనే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ప్రేమ వివాహాలు నిజాయితీ నిబద్ధతలను కోల్పోతాయి. పిల్లల పెంపకంలో విపరీతమైన ఆటుపోట్లు చోటు చేసుకుంటాయి. పిల్లల పెంపకం అత్యంత కష్టంగా మారుతుంది. అనారోగ్యకరమైన తినుబండారాలు అనారోగ్యకరమైన పానీయాలు ప్రజలలో విస్తృతంగా చోటుచేసుకుంటాయి. తీవ్రవాద చర్యలు అణచివేయడానికి ప్రభుత్వపరంగా ఎన్నడు లేని విధంగా కఠిన చర్యలు తీసుకోబడతాయి. ఇరుగుపొరుగు దేశాల వల్ల భారతదేశానికి ఇబ్బందులు ఏర్పడతాయి.

**మంత్రి-రవి** కళింగదేశాధిపతి రవికి ఈ సంవత్సరం మంత్రిత్వం వచ్చింది. పరాక్రమశాలియైన శూరునకు మంత్రిత్వం రావడం శుభపరిణామం. చంద్రునితో మిత్రత్వం కలిగిన రవికి రాజ్యాధిపత్యం రావడం పాలకులు, అధికారుల మధ్య సమన్వయాన్ని సూచిస్తోంది. పరిపాలనాపరంగా నూతనమైనటువంటి విధానాలు ప్రవేశపెట్ట బడతాయి. పాలకులు ప్రజలపట్ల కరుణతో వ్యవహరిస్తారు. సమన్యాయం జరుగుతుంది. చట్టాలు పదును కోల్పోవు. న్యాయవ్యవస్థ ప్రజల జీవనంలో ఓ ప్రధాన భాగమవుతుంది. చాలా విషయాలలో న్యాయ వ్యవస్థ జోక్యం అనివార్యంగా తోస్తుంది. న్యాయవ్యవస్థకు ప్రభుత్వానికి మధ్య విభేదాలు ఏర్పడే పరిస్థితి సంభవిస్తుంది. చట్టసభకు, న్యాయ వ్యవస్థకు,ప్రభుత్వానికి మధ్య విభేదాలు పొడచూపుతాయి. ప్రభుత్వపరమైన ఉత్తర్వులకు వక్రభాష్యం చెప్పి సొంత పనులు చక్కపెట్టుకునే అధికారులు అధికమవుతారు. ముఖ్యమైన బాధ్యతలు నిర్వహించవలసిన అధికారులు వివిధ రకాల కారణాల వల్ల తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహించలేక పోతారు. కొందరు అధికారులు పోటీ ప్రభుత్వం నడుపుతారు. నీతి నిజాయితీలను తుంగలో తొక్కి అవినీతికి కేంద్రబిందువులుగా మారతారు. ప్రభుత్వ సంబంధమైన ఆస్తులు, భూములు బలవంతుల



చేత ఆక్రమించుకో బడతాయి. ఆకుకూరలు, దుంపకూరలు విశేషమైన ధర కలిగి ఉంటాయి. మంత్రిత్వం వచ్చిన రవి కూడా గ్రహణ బాధితుడే కనుక రాజకీయ అస్థిరత్వం, కుహానారాజకీయాలు అధికమవుతాయి. నాయకులు హుందాగా ప్రవర్తించరు. ఆదర్శవంతమైన నాయకులు నల్లపూసలు అవుతారు. తీవ్రవాద చర్యల వల్ల, ఉగ్రవాద చర్యల వల్ల ప్రజానాయకులను కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వన్యమృగ సంరక్షణకు, వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడానికి, పురాతన వస్తు సంపదను కాపాడుకొనటానికి ప్రభుత్వపరంగా గట్టి చర్యలు తీసుకొనబడతాయి. చట్టనిబద్ధతలేని పోరాట యోధుల కూటములు పెనుసవాళ్ళు విసురుతాయి. వ్యవసాయరంగం వృద్ధి చెందుతుంది. వ్యవసాయదారులకు ఊరటకలుగుతుంది.

**సేనాధిపతి-శని** మందగమనుడైన శనికి సేనాధిపత్యం వచ్చింది. ఇందువల్ల పోరాటాలు



యుద్ధాలు అధికమవుతాయి. ఆయుధాల ప్రయోగం అధికమవుతుంది. స్వీయ రక్షణ దళాలు అధికమవుతాయి. వ్యక్తిగత రక్షణ, ఆస్తుల రక్షణ, పౌరహక్కుల రక్షణ పెనుసవాలుగా మారుతుంది. గూఢచర్యం పాత్ర పెరుగుతుంది. మిలటరీ పోలీసు ఉద్యోగాల ప్రాధాన్యత పెరుగుతుంది. భర్తీ అధిక మవుతుంది. చాలామంది నిరుద్యోగులకు ఇందులో ఉద్యోగాలు లభిస్తాయి. నిషేధిత సంస్థలు కూడా తమబలాన్ని పెంచుకోగలుగుతాయి. ప్రజలలో అభద్రతా భావం పెరుగుతుంది. ముఖ్యపట్టణాలలో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకుంటాయి. ముఖ్యమైన నేరగాళ్ళను, తీవ్రవాదులను పట్టుకోవడం జరుగుతుంది. విదేశాలకు వలస వెళ్ళే మేధావులు, యువతీయువకులు అధికమవుతారు. విదేశీ మోజు అనేక రకాల ఇక్కట్లకు కారణమవుతుంది.



**సస్యాధిపతి-బుధుడు** సస్యాధిపత్యం బుధుడికి వచ్చిన కారణం చేత వ్యవసాయ భూముల ధరలు పెరుగుతాయి. ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుకూల ఫలితాలను ఇస్తాయి. వాణిజ్యపరమైన పంటలు అధికమవుతాయి. మద్దతు ధర లభిస్తుంది. ప్రభుత్వ సహకారం లభిస్తుంది. వాణిజ్య పంటల దిగుమతి బాగుంటుంది. ధాన్యం, పొగాకు, మిర్చి, పత్తి, నూనెగింజలు, అపరాలు, మినుములు, వేరుశనగ మంచి దిగుబడి ధర కలిగి ఉంటాయి. బంగారు, వెండి, కూరగాయలు, పాలు, వెన్న, నెయ్యి ధరలు పెరుగుతాయి. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులను అరికట్టడంలో ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలను ఇస్తాయి. పెనుగాలుల వల్ల తుఫాను వల్ల వ్యవసాయ రంగానికి, దిగుబడులకు కొంత మేరకు ఆటంకాలు కలుగుతాయి. మొత్తం మీద వ్యవసాయానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది.



**ధాన్యాధిపతి-చంద్రుడు** రాజ్యాధిపత్యం వచ్చిన చంద్రునికి ధాన్యాధిపత్యం రావడం శుభమే. ధాన్యం యొక్క పరమార్థం పేద ప్రజలకు అందుతుంది. ఉల్లి, వెల్లుల్లి, మిరపకాయలు, మెంతులు, ధనియాలు దిగుబడి బాగుంటుంది. అధిక ధర కలిగి ఉంటాయి. ఆహారధాన్యాలు నిత్యావసరవస్తు సామాగ్రి విషయాలలో కఠినమైన నిర్ణయాలు, కఠినమైన శిక్షలు అమలులోకి వస్తాయి నిత్యావసర వస్తువుల విషయంలో అధికారుల పనితీరు చిత్తశుద్ధి శంకించబడుతుంది. కలుషిత ఆహారాలు ప్రధాన ప్రస్తావనాంశాలు అవుతాయి.



**ఆర్ఘాధిపతి-శని** నల్లని వస్త్రాలు, పెట్రోలు, డీజిల్ అన్ని రకాల నూనెలు, అధికధరకలిగి వుంటాయి. నల్ల నువ్వులు కూడా అధిక ధర కలిగి ఉంటాయి. నల్లరేగడి నేలలో, వ్యవసాయం ఆశాజనకంగా ఉంటుంది. కులపర్వతముల యందు, నిర్జనారణ్యముల యందు అధిక వర్షపాతం కలుగుతుంది. సముద్రగర్భ అగ్నిపర్వతాలు విస్ఫోటనం చెందుతాయి. సముద్ర మధ్యదీవులకు ప్రతికూల కాలము. కళింగ (ఒరిస్సా), కౌసల్య (అయోధ్య పరిసర ప్రాంతాలు) మగధ (బీహారు), సౌరాష్ట్ర (గుజరాత్) బర్బర (బరోడా), మరాఠ(మహారాష్ట్ర), మేరు పర్వత ప్రాంతము (కర్నాటక), హిమాలయ పర్వత ఆవలి ప్రాంతములకు, పాకిస్తాన్, గాంధార దేశము (ఆఫ్ఘనిస్థాన్), జంబూద్వీపమునకు ప్రతికూల కాలము. అరిష్ట సంఘటనలు, జననష్టం సంభవం.



**మేఘాధిపతి - శని** మేఘాడంబరము అధికంగా ఉంటుంది. నల్లని మేఘాలు వర్షిస్తాయి. పిడుగుపాటు ఎక్కువ. వర్షపాతం భయం కొలుపుతుంది. నల్లని కొండలను పోలిన మేఘాలు ఆకాశంలో దృశ్యమానమవుతాయి. వర్షపాతం వల్ల పట్టణాలలో తీవ్ర అసౌకర్య పరిస్థితి ఏర్పడుతుంది. పురాతన కట్టడాలకు ముప్పు ఏర్పడుతుంది. ఈదురుగాలి, వడగాల్పులు, సంభవిస్తాయి. సూర్యప్రతాపానికి భూచర, ఖేచర జలచరప్రాణులు సొమ్మసిల్లిపోతాయి. భూగర్భజలసంపద అందుబాటులో ఉంటుంది. చలికాలం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది.



**రసాధిపతి- శుక్రుడు** స్త్రీల ఆధిపత్యం అనేక రంగాలలో విస్తృతంగా పెరుగుతుంది. రాజకీయరంగంలో స్త్రీల ప్రాధాన్యత పెరుగుతుంది. ఫలపుష్పజాతులు అభివృద్ధి చెందుతాయి. మామిడి పండు మధురఫలాలు సామాన్యులకు అందవు. గంజాయి మొక్కలు, శృంగార ఉత్ప్రేరక ఔషధాల మొక్కలు, విషాముష్టి చెట్లు, తాటి చెట్లు, మత్తునిచ్చే చెట్లు తత్సంబంధిత పానీయాలు వస్తువులు వృద్ధి చెందుతాయి. తులసీ వనాలు, మారేడు వనాల పెంపకం అధికమవుతుంది.



**నీరసాధిపతి - బుధుడు** యువకశక్తి సద్వినియోగం కాదు. ప్రజలలో భయం పెరుగుతుంది. మానసిక అనారోగ్యాలు అధికమవుతాయి. ఆహారపదార్థాలు సహజత్వాన్ని కోల్పోతాయి. తినకపోతే నీరసం, తింటే అరగని స్థితి జనులలో అధికమవుతుంది.

# నవగ్రహముల అనుకూలతకు సులభమైన ఉపాయాలు

## అయ్యలారా/అమ్మలారా!

నవగ్రహ శాంతి కొరకు నాకు తెలిసిన సులభమైన ఉపాయాలు తెలియజేస్తున్నాను. సామాన్య జనులు, పేదవారు, మధ్యతరగతివారు కూడా ఆచరించదగినవి తెలియజేయడమైనది. కరక్కాయ, ఉలవలు వంటి సులభమైన స్వల్ప ఖర్చు కలిగినవి మాత్రమే చాలా వరకు రాశాను. సమస్యలు–రోగాలు, మనుషులకు వస్తాయి గాని, అందులో ధనవంతులకు మాత్రమే సమస్యలు రావు. పేదవాళ్ళకు కూడా రావచ్చు. ఆధ్యాత్మికం– పూజలు, ఖరీదయిన ఈ రోజుల్లో సామాన్య మానవుల పరిస్థితి ఏమిటి కొబ్బరికాయ 10 నుండి 20 రూపాయల వరకు అమ్ముతోంది. భక్తి ఉండి కొబ్బరి కాయ కొట్టలేని (ఆర్థికశక్తిలేక) వాళ్ళను ఎందరినో నేను చూశాను.

మా తాతగారు గంధం కొనే శక్తిలేక శివమారేడు సమిధను మంచి గంధంగా ఉపయోగించేవారు. సాంబ్రాణి కడ్డీ రెండు మూడు ముక్కలు చేసి ఉపయోగించేవారు. భక్తి వేరు, సమస్యలు వేరు, ఆర్థిక పరిపుష్టి వేరు. నేను తెలియజేసిన సులభ తంత్రాలు ఉపయోగమైనవని నా అభిప్రాయం–నా పరిజ్ఞానం–ఇది పెద్ద ఖర్చుతో గురించినది కాదు కనుక ప్రయోజనం ఉండదని భావించవద్దు. తప్పక ప్రయోజనం కలుగుతుంది. డాక్టరు కూడా 10 రకాల మందులు ఖరీదైనవి రాస్తే గొప్పగా అనుకుంటారు. ఒకటి రెండు మాత్రలు తక్కువ రేటులోవి రాస్తే ఈ డాక్టరు మంచిగా చూడలేదంటారు. పెద్ద పెద్ద ఖరీదైన వాళ్ళు లక్షలాది రూపాయల ఖర్చుతో కూడిన యజ్ఞ యాగాదులు చేయిస్తే గొప్ప సిద్ధాంతి అనుకుంటారు.

ఏదో పొట్లకాయ తినద్దు, ఖర్జూరపు కాయ, కరక్కాయ జేబులో వేసుకోండి. ఆవుకు ఉలవలు పెట్టండి, కుక్కకు అన్నం పెట్టండి అని నేను చెబితే ఎగతాళిగా అనుకునే వాళ్ళుండ వచ్చు. హేళనగా మాట్లాడేవారు ఉంటారు. వీటిని నేను హుందాగానే స్వీకరిస్తాను. డబ్బు ఖర్చు పెట్టనంత మాత్రాన అనుకూలించకపోవడానికి నవగ్రహాలు–పైరవీ మంత్రులు కాదు. అవినీతి నాయకులూ కాదు. త్రిమూర్తుల ఆజ్ఞతో సమస్త బ్రహ్మాండ మును నియంత్రిస్తూ–కాలగమనాన్ని–భవిష్యత్–వర్తమానాలను నిర్దేశిస్తున్న నవగ్రహాలు–ఉపగ్రహాలు. భగవత్ స్వరూపులు, ప్రత్యక్ష దైవాలు. కొబ్బరికాయ కొట్టకపోతే సూర్య మంత్రం పఠించకుండా

సూర్యహోమం చేయకుండా, సూర్యనమస్కారాలు చేయకుండా ఉంటే సూర్యుడు ఉదయించడా? కలువపూలతో పూజించి, ముత్యాల మాల వేసుకోక పోతే చంద్రుడు ఉదయించడా? డబ్బుతో ఎన్నో ముడిపడి ఉంటాయి. అన్నీ మాత్రం కాదు. మనసు పెట్టి నవగ్రహాలను అర్చించి శుభవంతమైన ఫలితాలు పొందండి. మీకు మంచి జరిగితే సంతోషించే వాళ్ళలో నేను మొదటివాడిని.

## రవిగ్రహ అనుకూలతకు చేయవలసినవి

### సులభతంత్రాలూ-ఉపాయాలు:

@ రవి గ్రహ అనుకూలత కొరకు తూర్పువైపున తిరిగి ముఖ ప్రక్షాళన చేయవద్దు.

@ రవి గ్రహ గ్రహణం రోజున ఉపవాసం ఉండి మరుసటి రోజు శివాలయంలో సర్పసూక్త సహిత రుద్రాభిషేకాన్ని చేయించండి.

@ రామాలయాన్ని దర్శించి తులసీదళాలతో పూజ నిర్వహించండి.

@ గోధుమలు దంపుడు చేసి అందులో పంచదార మిశ్రమం వేసి పక్షులకు ఆహారంగా వేయండి.

@ అందుబాటులో ఉన్న సూర్యదేవాలయన్ని దర్శించండి.

@ ఆదివారంనాడు ఎరుపు వత్తులతో దీపారాధన చేయండి.

@ కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ నక్షత్రాలు ఉన్నరోజున 6 వత్తులతో దీపారాధన చేయండి.

@ గోధుమలతో చేసిన వంటకాలు-చపాతీలు, పూరీలు వంటివి అర్హులైనవారికి మీ శక్తిమేరకు సమర్పించి ఆకలి తీర్చండి.

@ చపాతీలు, పూరీలు శునకానికి కూడా సమర్పించవచ్చు. మంచి ఫలితం ఉంటుంది. వ్యంగ్య వక్రభాష్యాలు పట్టించుకోవద్దు.

@ రవి గ్రహ శ్లోకం, ప్రార్థన చేయడం. మీకు అవకాశం ఉన్న సమయం వరకు చాలు.

@ ఎర్రని వస్త్రాలు రామాలయంలో ఇవ్వండి.

@ వృద్ధులకు, పేదలకు ఎరుపురంగు శాలువాలు దానం చేయండి. (శక్తికి మించి కాదు).

@ రవి గ్రహ అనుగ్రహం-అనుకూతలకూ ఇవి సులభమైన ఉపాయాలు.

@ సూర్యపాశుపత హోమం విశిష్టమైనది. (ఇది సులభ తంత్రము కాదు).

@ సర్వరక్షా చూర్ణంతో స్నానమాచరించండి (ఎంతో సులభమైన తంత్రం).

## చంద్రగ్రహ అనుకూలతకు చేయవలసినవి

@ ప్రతి సోమవారం-దుర్గాదేవి పూజ చేయండి. నిత్యం దుర్గా స్తోత్రం పఠించండి.

@ నీళ్ళను వృధా చేయడం, పుక్కిలించిన నీళ్ళను అందరు తిరిగే చోట్ల ఉమ్మేయడం వంటివి పనికిరాదు.

@ చంద్ర ప్రతిష్ట శివలింగాన్ని అర్చించండి. (కోటిపల్లి).

@ బియ్యం, తెల్లని వస్త్రాలు, అర్హులైనవారికి దానం చేయండి.

@ తెల్ల కలువపూలతో చంద్రగ్రహ జపం చేసిన అనంతరం మహాలక్ష్మీ పూజ చేయండి.

@ తెల్ల కలువ పూలతో ప్రతి శుక్రవారం లక్ష్మీదేవిని అలంకరించండి.

@ చేటలో పోసిన బియ్యం నుండి భిక్ష వేయండి.

@ సూర్యాస్తమయం తదుపరి బియ్యం బదులుగాఇవ్వద్దు. (దానం ఎప్పుడైనా చేయవచ్చు).

@ ప్రతి మాస శివరాత్రి రోజున చంద్రగ్రహ ప్రార్థన వీలైనన్ని ఎక్కువసార్లు పఠించి, అదే రోజున ముత్యపుజలంతో రుద్రాభిషేకం చేయించండి.

@ చంద్రగ్రహ గ్రహణ సమయంలో ఉపవాసం ఉండాలి. మరుసటి రోజు శాంతి- దానాదులు (శక్తి మేరకు) చేయాలి.

@ చంద్రుని ధరించిన శివుని విగ్రహాన్ని పూజించండి. చంద్రబింబాన్ని శివాలయంలో దానం చేయండి.

@ రోహిణీ నక్షత్రం ఉన్న రోజున అనాచారపు పనులు మాని బియ్యం, నూకలు కలిపి పక్షులకు ఆహారంగా సమర్పించండి.

@ వేపచెట్టుకు నీళ్ళు పోయండి.

@ శక్తి ఉన్న వాళ్ళు మహాలక్ష్మీ హోమం (తెల్ల కలువపూలతో) చేయండి.

@ ఆరావళి కుంకుమతో లక్ష్మీదేవి పూజ చేయండి. ఆ కుంకుమ ధరించండి.

@ సర్వరక్షా చూర్ణంతో స్నానమాచరించండి.

## కుజగ్రహ అనుకూలతకు చేయవలసినవి

@ విధి విధానంగా రూపొందించిన సర్ప ఉంగరాన్ని ధరించి నిత్యం గంధ, పుష్పాక్షత లతో (గంధం, పూలు, అక్షింతలతో) పూజించండి.

@ శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి దేవాలయంలో పాలాభిషేకం చేయించండి. 21 రోజుల ప్రదక్షిణ చేసి అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉంగరాన్ని ధరించండి. లాకెట్ ధరించవచ్చు.

@ సుగంధపాల వేర్లతో, మారేడు, చంద్ర సమిధలతో కుజగ్రహ హోమం శివా లయంలో చేయండి. (ఇది సులభ తంత్రం కాదు).

@ మోపిదేవి (కృష్ణాజిల్లా) కాకాని (గుంటూరుజిల్లా) క్షేత్రాలను దర్శించి ఒక రాత్రి నిద్ర చేయండి.

@ సుబ్రహ్మణ్య షష్టినాడు ఉపవాసం ఉండి ఇద్దరు బాలురకు భోజనం పెట్టండి. (తదుపరి భోజనం చేయవచ్చు).

@ ఎరుపురంగు కుక్కలకు గోధుమ చపాతీలు ఆహారంగా సమర్పించండి.

@ కందులతో శిరోదిష్టి తీసి పారే నీళ్ళలో కందులను వదిలేయండి.

@ ఎర్రని మందార పూలు, తాంబూలం, ఎర్రజాకెట్టు చందనం పూసి ఇద్దరు లేక నలుగురు ముత్తయిదువలకు ఇవ్వండి.

@ 108 మందార పూలతో మాలకట్టి శ్రీ ఆంజనేయ స్వామి వారికి సమర్పించండి.

@ 9 వత్తులతో దీపారాధన చేసి అదేరోజు భూశయనం చేయండి.

@ నిష్కారణంగా గడ్డపలుకు చేతబట్టవద్దు. నేలమీద ఉమ్ములు వేయవద్దు. అల్పాచమానం చేయవద్దు.

@ రక్తదానం చేయండి (మంగళవారం)

@ కోడిమాంసము, కోడిగుడ్డు ఆహారంలో నిషేధించండి. తప్పక మంచి ఫలితం ఉంటుంది.

@ నిత్యం సర్వరక్షా చూర్ణంతో స్నానమాచరించండి.

## బుధగ్రహ అనుకూలతకు చేయవలసినవి

ఉత్తరం దిక్కుగా కూర్చుని భోజనం చేయుట మంచిది. గ్రంథాలు, పుస్తకాలు, న్యూస్‌పేపర్లను పద్ధతిగా ఉంచాలి. కాళ్ళు గ్రంథాలవైపు, పుస్తకాలవైపు పెట్టడం, ఫ్రిజ్ మీద, టివి మీద పుస్తకాలు పెట్టడం మంచిదికాదు. సందేశాత్మకమైన విషయాలు, ఆధ్యాత్మిక విషయాలు చిన్న కరపత్రం ద్వారా ప్రజల్లోకి పంపించండి. (గుళ్ళ దగ్గర పంచవచ్చు) గోళ్ళు కొరకడం, చెవిలో పుల్లలు పెట్టి కెలకడం, చీటికిమాటికి ఉమ్ములు వేయడం మానుకోవాలి. తులసిగంధం ధరించండి. తులసి చెట్లకు నీళ్ళు పోయండి. తులసిమాలతో విష్ణు స్వరూపాన్ని అలంకరించండి. తులసి తీర్థం ఉత్తమం. బుధగ్రహ జపం చేయించి. క్షీర తర్పణం చేసి. పెసలు, దానం చేయాలి. సంపంగి చెట్టును పెంచాలి. సంపెంగ పూలు సమంత్రకంగా దానం చేయాలి. పిల్లి, రామచిలుకలను హింసించరాదు. బుధుడు కన్యారాశిలో సంచరించు కాలమున ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్రాలలో సంచరించు కాలమున బుధగ్రహ హోమం, సుదర్శన హోమం,సుదర్శన కవచాపారాయణ చేయాలి.

## గురు గ్రహ అనుకూలతకు చేయదగిన సులభ తంత్రాలు

@ గురుగ్రహం (బృహస్పతి) అనుకూతలత కొరకు నిత్యం సుదర్శన కవచ పారాయణ చేయండి. విధానం తెలుసుకొని విష్ణు సహస్రనామాలు రుద్ర శాప విమోచన సహితంగా చేయండి.

@ రామాయణ, భారత, భాగవత, సుందరకాండ, స్కందపురాణం, శివపురాణం వంటి మహోన్నత గ్రంథాలను పూజించండి. పవిత్ర .స్థలంలో ఉంచండి.

@ మంచిని బోధించే పుస్తకాలు రెండో, మూడో అర్హులైనవారికి ఇవ్వండి.

@ వ్రాసుకొనడానికి పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేయండి (10 లేక 15) మీ శక్తి కొలదీ.

@ ఉత్తరం దిక్కుగా పాకిన వేపకొమ్మ నుంచి చిటికెన వ్రేలు ప్రమాణంలో ఉండే విధంగా ఓ పుల్లను గ్రహించి పునర్వసు, పూర్వాభాద్ర నక్షత్రాలు ఉన్న రోజున పూజలో ఉంచండి. ఆ వేపపుల్ల ఎండిన తరువాత దానిని చాది గంధం ధరించండి. (వేపగంధం).

@ రెండు యజ్ఞోపవీతములు గంధము, పూలు, పండ్లు శివాలయంలో, విష్ణువు ఆలయంలో ఇవ్వండి.

@ శనగపిండి శనగలు తినడం మాని 1 కె.జి శనగలు గురువారం దానం ఇవ్వండి.

@ పసుపు కొమ్ముతో చేసిన గణపతి విగ్రహాన్ని లేక వేపచెక్కతో చేసిన గణపతి విగ్రహాన్ని పూజాగృహంలో ఉంచి పూజించండి.

@ కుబేర కంకణం ధరించండి.

@ పూర్వాభాద్ర నక్షత్రం ఉన్న రోజున ఆంజనేయ స్వామి వారికి గంగ సింధూరం సమర్పించి ఆకు పూజ చేయించండి.

@ మంచి గుమ్మడికాయ తలమీద ఉంచుకుని నదిలో మునిగి వదిలేయండి.

@ సువర్ణాన్ని తాకట్టు పెట్టవద్దు.

@ సువర్ణపూజలంతో రుద్రాభిషేకం చేయించండి.

@ సుదర్శన హోమం చేయించండి. (ఇది సులభమైన తంత్రం గాదు).

@ నిత్యం సర్వరక్షా చూర్ణంతో స్నానమాచరించండి.

## శుక్ర గ్రహ అనుకూలతకు చేయదగిన సులభ తంత్రములు (ఉపాయములు)

@ ఇంద్రాణి జపం చేయించండి. బొబ్బట్లు దానం చేయండి.

@ ఆవు, దూడ బొమ్మ గలిగిన ఉంగరాన్ని వైష్ణవాలయంలో పూజించి ధరించండి.

@ మద్యపానం మానండి. స్త్రీలను గౌరవించండి. అన్యస్త్రీల పట్ల మాతృభావం పెంచుకోండి.

@ ఇంట్లో స్త్రీలను ఏడిపించవద్దు. శుక్రవారంనాడు రాహుకాల సమయంలో శుక్ర గ్రహ స్తోత్రాన్ని పఠించండి. లక్ష్మీ తామర వత్తులతో దీపారాధన చేయండి.

@ స్నానం చేసి పరిశుభ్రమైన బట్టలు ధరించండి. లేత నీలి రంగు గలిగిన దిండుపై శిరస్సునుంచి శయనించండి.

@ ఉత్తరం దిక్కుగా తల పెట్టవద్దు. తూర్పు, పడమర తలగా నిద్ర మంచిది.

@ కలువ పూలతో మహాలక్ష్మీదేవి పూజ చేయండి. పూజలో ఆరావళి కుంకుమ ఉపయోగించండి.

@ శ్రీ వేంకటేశ్వరస్వామివారికి కళ్యాణం జరిపించండి.

@ ఏకాదశినాడు ఉపవాసం ఉండి కనకధారా స్తోత్రము పఠించి మహాలక్ష్మీదేవికి పాయసం నివేదన చేయాలి. నివేదితమైన పాయసం భుజించవచ్చు.

@ పుష్యమీ నక్షత్రం ఉన్న రోజున భార్గవ గోత్రము గలవారికి కనీసం నలుగురుకు భోజనం తాంబూలం ఇవ్వండి. చిన్న వెండి ఉంగరాన్ని దానం చేయండి.

@ శక్తి ఉన్నవారు ఇంద్ర గురుత్వ పారాయణ, అత్తి సమిధలతో శుక్రపాశుపతం చేయించండి.

@ నిత్యం సర్వరక్షా చూర్ణంతో స్నానమాచరించండి.

## శుక్రగ్రహ అనుగ్రహం-గోపూజ

నవగ్రహాలలో శక్తివంతమైన శోభాయమానమైన గ్రహము శుక్రుడు. ఈ గ్రహ స్థితిని అనుసరించే జీవితంలో కనీస సౌకర్యాలు-విలాసవంతమైన జీవితం ఆధారపడి ఉంటుంది. ఈ గ్రహం అనుకూల ఫలితాల కొరకు కొంత కష్టపడక తప్పదు. వివాహానికి, వైవాహిక జీవిత సౌఖ్యానికి ఈ శుక్రుడే కారణం. ఆవు-దూడ వెండి ప్రతిమలను చేయించి పూజా మందిరంలో ఉంచి నిత్యం పూజించండి. పాలు, పండ్లు, తేనె నివేదన చేయండి. శుక్రవారంనాడు ఓ కిలో ఉలవలను పరిశుభ్రం చేసి నీళ్ళలో నానపెట్టి రుబ్బించి గోవుకు ఆహారంగా సమర్పించండి. ఈ కార్యక్రమం స్త్రీలు పురుషులు చేయవచ్చు. ఈ గోపూజను కొన్నాళ్ళు చేయండి. జున్ను తినడం మానేయండి. తోబుట్టువులను ఆదరించుట మంచి ఫలితాలకు దారి తీస్తుంది. ప్రచార ఆర్భాటం లేకుండా ఈ కార్యక్రమం చేయండి. తప్పక మేలు జరుగుతుంది.

## శనైశ్చర గ్రహ అనుకూలతకు పాటించవలసిన సులభ తంత్రములు (ఉపాయములు)

@ శనైశ్వరుని దైవంగా ఆరాధించండి.

@ వీలైనంత వరకు నైతిక ధర్మానికి కట్టుబడి ఉండి వయోవృద్ధుల పట్ల సముచిత గౌరవం కలిగి ఉండండి.

@ తమలపాకులో బెల్లం, తేనె రంగరించి నల్ల చీమలకు ఆహారంగా సమర్పించండి. (శనివారంనాడు).

@ నల్ల నువ్వులు బెల్లం కలిపి దంపుడు పొడి చేసి చీమలకు ఆహారంగా వేయండి. (మంగళవారం లేక ఉత్తరాభాద్ర నక్షత్రం ఉన్న రోజున)

@ పెంపుడు జంతువుల్ని కాలితో తన్నడం-కాలితో ఆడించడం వద్దు.

@ అన్నం ముద్ద చేసి రెండు చుక్కలు వేరు శనగ నూనె బొట్లు వేసి దక్షిణం దిక్కుగా విస్తరిలో ఉంచి శునకానికి ఆహారంగా సమర్పించండి. (శనివారం ప్రారంభించి శనివారం వరకు చేయాలి). ఈ ప్రక్రియ మీరు భోజనం చేయడానికి ముందు చేయాలి.

@ వండుకొనడానికి సిద్ధంగా ఉంచిన బియ్యంలో కొంతభాగం తీసి వృద్ధులైన యాచకులకు దానం చేయండి. (శుక్రవారం-లేక పుష్యమీ నక్షత్రం ఉన్న రోజు)

@ అనూరాధ నక్షత్రం ఉన్న రోజున శివాలయంలో రుద్రాభిషేకం చేయించి నల్లగుడ్డలో మరమరాలు, జొన్న పేలాలు మూటగట్టి పారే నీటిలో వదిలేయండి. చేపలు తింటే మరింత మంచిది.

@ దశరథ కృత శని స్తోత్రాన్ని ప్రతి రోజూ ఒకే సమయంలో పఠించి రాత్రి పూట నల్లని వస్త్రం పరుచుకొని శయనించండి. (శుభప్రదం)

@ బియ్యంతో వేరు శనగగింజలు కొన్ని వేసి ఉడికించిన అన్నాన్ని పళ్ళెంలో ఉంచి పడమర దిక్కుగా నున్న గోడమీద ఉంచండి.

@ పళ్ళెం కింద నల్లని గుడ్డ కొద్దిగా నల్ల నువ్వులు ఉంచండి. కాకులు అన్నాన్ని తింటే మంచి జరుగుతుంది. (తల్లితండ్రులు ఉన్న వాళ్ళు ఇది చేయరాదు)

@ మందపల్లి క్షేత్రాన్ని సందర్శించి తైలాభిషేకం చేయండి.

@ జమ్మి చెట్టును పూజించి ముగ్గు వేసి దీపారాధన చేయండి.

@ కాలభైరవుని గుడిలో పూజలు-కాలభైరవాష్టకం పఠించుట రుద్రకవచం పఠించుట శుభప్రదం.

@ 19 వేలు శని మూలమంత్ర జపం చేయించండి. నువ్వులు దానం చేయండి. సింగణాపురాన్ని దర్శించండి.

@ అయ్యప్పస్వామి దీక్ష, శివ దీక్ష, హనుమత్ దీక్ష శుభప్రదం.

@ వేరుశనగ పాకం చేసి చిన్నపిల్లలకు పంచండి. తీసుకున్న వాళ్ళకు ఇచ్చిన వాళ్ళకూ శుభప్రదమే. (ఒక్కరోజు మాత్రమే)

@ నల మహారాజు చరిత్ర వినండి. శనైశ్వరుని సహోదరుడు కర్ణుని చరిత్ర వినండి.

@ సుందరకాండ పారాయణ-పార్వతీ కళ్యాణం పారాయణం చేయించండి.

@ నేరేడు, జమ్మి చెట్లకు నీరు పోయుట.

@ అమావాస్య శనివారంనాడు-జమ్మి, రుద్రజడలతో, రుద్రపాశుపతం చేయించుట. (ఇది ప్రత్యేకమైనది సామాన్య తంత్రము కాదు.)

@ నిత్యం సర్వరక్షా చూర్ణంతో స్నానమాచరించండి.

## రాహు గ్రహ అనుకూలతకు ఆచరించవలసిన సులభ తంత్రములు (ఉపాయములు)

@ పొట్లకాయలు తినడం, ధూమపానం మానేయండి.

@ ఆస్తీక మహామునిని స్మరించండి. ఆ మహర్షి పేరుమీద ఏదైనా మంచి పని చేయండి. రాహుగ్రహ జపం చేయించి మినుములు దానం ఇవ్వండి. రాహుగ్రహ కవచం పఠించండి.

@ కనకదుర్గ అష్టోత్తరనామాలు పఠిస్తూ కొన్ని వారాలు శుక్ర, శనివారాలు రాహుకాల దీపం వెలిగించండి.

@ సర్ప అంగుళీయం విధి విధానంగా ధరించి నియమాలు పాటించండి. ఇది సర్వదా రక్షా కవచం.

@ నాగ ప్రతిష్ఠ చేయండి. నాగపంచమి, సుబ్రహ్మణ్యషష్టి పర్వదినాలలో యథావిధి పూజా కార్యక్రమం చేయండి.

@ కాకాని, మోపిదేవి, దర్శించండి. శ్రీ కాళహస్తిలో నాలుగుసార్లు సర్పపూజ చేయించండి. (రాహు కేతువుల పూజ)

@ స్కందపురాణం పారాయణ చేయండి.

@ కోడిగుడ్లు తినడం మానేయండి.

@ శివలింగానికి నాగాభరణం చేయించండి. శుభప్రదం.

@ సర్ప సూక్తసహిత మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం స్వాతీ నక్షత్రం ఉన్న రోజున చేయించండి.

@ గో పూజ ఉత్తమం. గోశాలకు చేతనయిన విరాళం ఇవ్వండి.

@ ఆవు పాలతో (దశమానువాకం విశేషం) రుద్రాభిషేకం విశేష ఫలం.

@ తేనెతో అష్టమానువానువాక, నవమానువాక విశేష అభిషేకం. ఈ రుద్రాభిషేకం పుట్ట తేనెతో చేయాలి. రాహుగ్రహ విషయోగం పోయి అమృతపాన యోగం లభిస్తుంది.

@ కనకదుర్గ అమ్మవారి రూపుతో బంగారు ఉంగరాన్ని చేయించి ధరించండి. లేక లాకెట్ మెడలో ధరించండి.

@ నాగ ప్రతిమను దానం చేయండి.

@ నిత్యం సర్వరక్షా చూర్ణంతో స్నానమాచరించండి.

## కేతు గ్రహ అనుకూలతకు ఆచరించలసిన సులభ తంత్రములు (ఉపాయములు)

@ శ్రీ మహాగణపతి పూజ నిత్యం చేయండి. గణపతి ఉంగరం వేలికి ధరించండి. సూర్యనమస్కారాలు చేయండి. కేతు గ్రహ కవచం పఠించండి. 7 వేలు జపం చేయించి ఉలవలు దానం ఇవ్వండి.

@ ఒక అరటిలో ఉలవలు గుడ్డలో చుట్టి తల కింద పెట్టుకుని పరుండాలి.

@ 3 రోజులు నిద్ర చేసిన తరువాత ఆ ఉలవల్ని పారే నీటిలో విడువండి. ఉలవలు చుట్టిన గుడ్డను భూమిలో పాతేయండి.

@ పూజలకు దర్భాసనం ఉపయోగించండి. అత్యంత శుభప్రదం.

@ దర్భాసనాలను దానం చేయండి. మంచిది.

@ ఖర్జూరపు పండును ఎప్పుడూ దగ్గర ఉంచుకోండి. మంచిది. ఆశించిన మార్పు రాకపోతే కరక్కాయను ఎప్పుడూ దగ్గర ఉంచండి. మేలు జరుగుతుంది.

@ సర్పసూక్త పారాయణ చేయించండి. ఆస్తీక మహామునిని స్మరించండి.

@ నాగప్రతిమను దానం చేయండి. వినాయక చవితి రోజున పూజ బాగా చేయండి. శుభప్రదం.

@ శ్రీకాళహస్తిలో నాలుగుసార్లు రాహు-కేతువుల పూజ చేయించండి. కాకాని, మోపిదేవి పుణ్యక్షేత్రాలను సందర్శించండి.

@ ఉలవచారుతో భోజనం చేయండి.

@ పొట్లకాయ, గుమ్మడి, కోడిగుడ్డు, కోడిమాంసం నిషేధించండి.

@ ఉలవలు, వేరుశనగ, పేలాలు కోళ్ళకు, పావురాళ్ళకు ఆహారంగా వేయండి.

@ శక్తి ఉన్నవాళ్ళు అఘోర పాశుపతం చేయించండి.

@ నిత్యం సర్వరక్షా చూర్ణంతో స్నానమాచరించండి.

## అత్యున్నత మహాపాశుపత హోమము - విశిష్టత

రుద్రపాశుపతము, అమృతపాశుపతము, కన్యాపాశుపతము అఘోర పాశుపతము, మహాపాశుపతము మొత్తం 16 విధములైన పాశుపతములు ప్రసిద్ధి చెందినవి. పాశుపత మంత్ర పారాయణ అనంతరము హోమం చేయాలి. ఈ హోమం చేయునప్పుడు తప్పనిసరిగా లింగతోభద్రమండలి కూటమి. ఈ కూటమి సహస్ర లింగసహితం (వెయ్యి శివలింగాలు-మహా శివలింగానికి-ఆవృతంగా ఉంటాయి) శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి.

| | | | |
|---|---|---|---|
| 1. మొదటి క్రమంలో | 8 | శివలింగాలు | అష్టదిక్కులకు |
| 2. రెండవ క్రమంలో | 12 | శివలింగాలు | ద్వాదశ ఆదిత్యులు |
| 3. మూడవ క్రమంలో | 24 | శివలింగాలు | త్రిశూలములు |
| 4. నాలుగవ క్రమంలో | 400 | శివలింగాలు | తాండశేశ్వరులు |
| 5. అయిదవ క్రమంలో | 8 | శివలింగాలు | అష్టభేతాళులు |
| 6. ఆరవ క్రమంలో | 4 | శివలింగాలు | నాలుగు వేదములు |
| 7. ఏడవ క్రమంలో | 16 | శివలింగాలు | షోడశద్వారపాలకులు |
| 8. ఎనిమిదవ క్రమంలో | 16 | శివలింగాలు | సపత్నీసహిత అష్టమూర్తులు |
| 9. తొమ్మిదవ క్రమంలో | 25 | శివలింగాలు | పంచబ్రహ్మలు |
| 10. పదవ ఆవరణలో | 56 | శివలింగాలు | అష్టాష్టవసువులు |
| 11. పదకొండవ ఆవరణలో | 9 | శివలింగాలు | నవగ్రహాలు |
| 12. పన్నెండవ ఆవరణలో | 28 | శివలింగాలు | సప్తపర్వతాలు, సప్తర్షులు, సప్తనదులు, సప్త సముద్రాలు |
| 13. పదమూడవ ఆవరణలో | 6 | శివలింగాలు | షట్ తారకలింగాలు |
| 14. పదునాలుగవ ఆవరణలో | 2 | శివలింగాలు | గంగ, పార్వతి |
| 15. పదిహేనవ ఆవరణము | 11 | శివలింగాలు | ఏకాదశ రుద్రులు |
| 16. పదహారవ అవరణము | 1 | శివలింగము | దక్షిణామూర్తి |

వాయువ్యంలో 1-చండీశ్వరుడు 1 చిత్రురు, చిత్రగుప్తుడు, యముడు గణపతి 4 శివలింగాలు-1 మహా లింగము-అదనపు శివలింగములతో కలిపి చంద్రకళ-మధ్య స్థాపిత శివలింగముతో కలిపి మొత్తం 1116.... శివలింగాలు

మహాలింగ సహితముగా-లింగతో భద్రమండలి ఏర్పరిచి రుద్రపాశుపతాది హోమములు చేయవలెను. విధానానికి వ్యతిరేకంగా చేయడంకన్నా - విధి విధానంగా చేయడమే మంచిది.

## పుట్టిన పిల్లలకు క్షేమం - ఆయుష్య హోమం

పుట్టిన పిల్లల క్షేమం కొరకు - లింగతో భద్రమండలి సహితంగా ఆయుష్య హోమం చేయుట మంచిది. బాలారిష్ట దోషాలు, సిజేరియన్ ఆపరేషన్ దోషాలు, దుర్ ముహూర్త, రాహుకాల వర్జ్య, యమగండ కాలములలో జన్మించిన దోషములు పోయి మంచి జరుగుతుంది.

## శుభప్రద కంకణాలు - శక్తివంతమైనవి

1. **అష్టగణపతి పీఠం** : వాస్తు దోషాలు నశిస్తాయి. అనవసర వివాదాలు పోతాయి.
2. **స్వర్ణాకర్షణ భైరవయంత్రం** : ఐశ్వర్య సిద్ధి, దారిద్ర్య నిర్మూలన, వ్యాపారవృద్ధికి ఉపకరించు యంత్రము (11,21,41 రోజులు పూజించాలి.)
3. **ఇంద్రాణి రూపు** : రూపుమెడలో ధరించాలి. శుభప్రదం, శుక్రగ్రహదోషం పోయి సౌఖ్యం కలుగుతుంది. స్త్రీ సంబంధిత సమస్యలు ఉపశమిస్తాయి.
4. **కాలభైరవ రూపు** : మెడలో ధరించాలి. శని దోషం పోయి జనాకర్షణ ఏర్పడు తుంది.
5. **మేధా దక్షిణామూర్తి రూపు** : రూపును మెడలో ధరించాలి. జ్ఞాపకశక్తి పెరుగు విద్యాభివృద్ధి కలుగు తుంది. మన శ్శాంతి ఏర్పడుతుంది. విద్యార్థినీ, విద్యార్థులకుఉత్తమమైనది.
6. **శక్తి కంకణం** : వృత్తిలో స్థిరత్వం,మనోబలం,మనశ్శాంతి,రోధాలు తగ్గుతాయి. విద్యారంగంలో మంచి స్థితి.
7. **పాశుపత కంకణం** : ఉద్యోగప్రాప్తి-వివాహ ప్రాప్తి-విఘ్నాలు నశిస్తాయి.
8. **మహాపాశుపత కంకణం** : శక్తివంతమైనది. త్రిశూలం ఆకారంలో ఉంటుంది. తిరుగులేని శక్తి కలిగినది అనిపండితులు చెబుతారు.
9. **సౌరకంకణం** : రవిగ్రహ దోషం పోతుంది. దీర్ఘకాలిక వ్యవహారాలు పరిష్కారం.
10. **కుబేర కంకణం** : మంచి శకునం-డబ్బులు దాచే చోట, వ్యాపార ప్రదేశంలో ఉంచటం వల్ల మంచి జరుగుతుంది. దీనినే అక్షయ కంకణం అని కూడా అంటారు.

వివరాలకు : **వి. ఉమాదేవి** - ఆదిత్య హోటల్ ఎదురుగా, 3వ లైను, బ్రాడీ పేట, గుంటూరు-6. ఫోన్ : 0863-2354252, సెల్ : 9394117003, 9849238958
**శ్రీ శివజ్యోతి జ్యోతిషాలయం** - 2వ అంతస్థు, నారాయణ్ నాయక్ కాంప్లెక్స్, కోఠి సెంటర్, హైదరాబాద్-500 095. ఫోన్ : 040-24758435, సెల్ : 94409 27795

## పేరు మార్పువల్ల అదృష్టం

జన్మించినప్పుడు పెట్టిన పేరు వివాహం సందర్భంగా మార్చుకునే వీలుందని శాస్త్ర సమ్మతము. పేరు మార్చుకుంటే అదృష్టం కలిసి వస్తుందని ఇటీవల కాలంలో చాలా మందిలో ఒక అభిప్రాయం వచ్చింది. ఏ విధంగా పేరు మార్పు చేస్తే అదృష్టం వరిస్తుందో చెప్పమని ఇటీవల చాలామంది అడుగుతున్నారు. ఇది ప్రయోజనం లేని పని. ఎదుటివాళ్ళ అమాయకత్వాన్ని మోసగాళ్ళు తమ స్వార్థానికి వినియోగించుకునే అవకాశం ఉంది. నా పేరు వై.యస్. రాజశేఖరరెడ్డి అని మార్చుకుంటే నా జాతకం మారుతుందా! జార్జి బుష్ అని, బిల్‌గేట్స్ అని మార్చుకుంటే నాకు అదృష్టం కలిసి వస్తుందా! రాదు. చూసిన వాళ్ళు, విన్నవాళ్ళు నవ్విపోయే అవకాశాలే ఎక్కువ. శాస్త్రం చెప్పవలసిన పరిష్కార మార్గాలు ఇవి కాదు. పేర్లు మార్చుకున్నంత మాత్రాన తలరాత చెరిగిపోదు. ఈ పేర్ల మార్పును సమర్థించే వారు కొందరు ఓ వాదన లేవదీస్తున్నారు. ఏమిటంటే ఉదా : సుబ్బారావు, రామారావు, కామేశ్వరరావు, ఇలా రకరకాల పేర్లతో ఉన్నవాళ్ళకు పేర్లు మారిస్తు నవగ్రహాలు పొరపాటుబడి శుభయోగాన్ని ఇచ్చే అవకాశం పుష్కలంగా ఉందిట. నవగ్రహాలు పొరపాటుబడే అవకాశమే లేదు. పోని వాళ్ళ అభిప్రాయాన్నే కొద్దిసేపు నమ్ముదాం. పేరు మార్చుకున్న తరువాత నవ గ్రహాలకు బదులు యమభటులు పొరపాటుబడితే పరిస్థితి ఏమిటి? వాళ్ళ వాదన ప్రకారం యమపురికి పోవడమేగా ! భగవంతుడు బతుకుల్ని ఒక్కసారే వ్రాస్తాడు - పలుమార్లు రాయడు.

వ్యక్తిగత జాతకం సక్రమంగా పరిశీలనచేసి, దైవ సంబంధిత శాస్త్ర సంబంధిత వేదప్రోక్తమైన శాంతిక్రతువులు, అనుష్టానము పూజ, నిర్వహిస్తే కొంతలో కొంత మేలు జరుగుతుంది. పేర్లు మార్చుకున్నంత మాత్రాన రాజయోగాలు పట్టవు. సంతకంలో మార్పు వస్తుంది. ఇంతకు మించి మారేది ఏమీ ఉండదు.

## అందమైన అమెరికా

సువిశాలమైన సుసంపన్నమైన అగ్రరాజ్యం అమెరికా. ఈ దేశానికి వెళ్లి ఉద్యోగం చేయడమంటే చాలామంది ఇష్టపడతారు. ఈ అమెరికా మోజు నానాటికీ విపరీతం అవుతోంది. కొద్ది సంవత్సరాలు కష్టపడి డాలర్లు సంపాదిస్తే వాటితో స్వదేశంలో ధనవంతులుగా జీవించవచ్చని కొంతమంది అభిప్రాయం. శాశ్వతంగా అక్కడి పౌరసత్వం తీసుకొని ఉండి పోవాలనుకునే వారి సంఖ్య కూడా తక్కువేమీ కాదు. ఇది ధర్మ సమ్మతమా కాదా అనే విషయాన్ని నేను చర్చించదలుచు

కోలేదు. ఈ అమెరికా వ్యామోహం వెర్రితలలు వేసి అపశృతులకు అవాంఛనీయ ఘటనలకు దారితీస్తుంది. దీని గురించే ఈ వ్యాసం వ్రాస్తున్నది. అబ్బాయి అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడని ముచ్చటపడి వైభవంగా వివాహం చేసి అమ్మాయి తల్లిదండ్రులు ఎందరో తల్లడిల్లుతున్నారు. అంతకుమునుపే వివాహం కావడం ఒకటి. అమెరికాలో ఖాళీగా ఉంటు పెద్ద ఉద్యోగం చేస్తున్నానని భ్రమింపచేయడం రెండు. కట్న కానుకలు పేరుతో సర్వం ఊడ్చడం మూడవది. పూర్వాపరాలు ఆలోచన చేయకుండా అమ్మాయి అమెరికాలో సుఖపడుతుందని జీవితాంతం కష్టపడి దాచిన సొమ్మును ఖర్చుచేసి తదుపరి రకరకాల ఇబ్బందులు ఎదుర్కొన్న, ఎదుర్కొంటున్న వారిని నేటి సమాజంలో చూస్తున్నాము.

ఈ విషయంలో ఆడపిల్లలు కూడా కొందరు తెలివి మీరిపోయారు. అమెరికాలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్న అబ్బాయికి ఓ అమ్మాయితో వివాహం నిశ్చయం అయింది. పెళ్ళి వైభోగంగా చేశారు. పెళ్ళయిన తరువాత సెలవలు తక్కువగా ఉన్నాయని భార్యను తీసుకొని అమెరికా వెళ్ళాడు. అమెరికాలోని ఓ మహా పట్టణం ఎయిర్‌పోర్ట్‌లో నవదంపతులు దిగారు. ఎయిర్ పోర్ట్‌నుండి బయటకు రాగానే ఆ అమ్మాయి తన లగేజ్ తీసుకొని అంతకు ముందే సిద్ధంగా ఉన్న తన ప్రియుడితో వెళ్ళిపోయింది. ఇదేమని ఆ అబ్బాయి (నూతన వరుడు) అడిగితే, 'నా ప్రియుణ్ని చేరుకొనడానికి వీసా రాలేదు. ఆ వీసా నీ వల్ల వస్తుందని పెళ్ళి చేసుకున్నాను. అమెరికా వచ్చేశాను. విడాకులు తీసుకొని గౌరవంగా విడిపోదాం. ఈసారి ఇండియా వెళ్ళినప్పుడు మీరు మళ్ళీ ఎవరినైనా పెళ్ళిచేసుకోండి' అనిచెప్పి, తన ప్రియుడితో వెళ్ళిపోయింది. అమెరికా వీసా కొరకు ఎంతటి తెగింపు వచ్చిందో ఈ సంఘటనతో అర్థమవుతుంది. విదేశీ వ్యామోహం హద్దులు దాటిపోతుంది. ఇది దేశానికి మంచి శకునం కాదు. మితిమీరిన వ్యామోహం ప్రతి విషయంలోను అనర్థానికి దారితీస్తుంది.

## అల్పులైన వారికి – అందలం – దీనికి కారణం ఏమిటి

ఎదుటి వ్యక్తి చాలా అల్పమైన వాడని, వానికి గొప్పయోగం పట్టింది. కారణం ఏమిటి? ఎన్ని పూజలు చేసినా, మంచిగా ఉన్నా, సామర్థ్యం, నమ్మకం బుజువు చేసుకున్నా నాకు యోగం పట్టలేదు అదృష్టం కలిసిరాలేదు పాపాత్ముడికే దేవుడు మంచి రోజులు కల్పిస్తూ ఉన్నాడు. ఇక మేము దేవుడిని నమ్మినందువల్ల ప్రయోజనం ఏమిటి? ఆ పాపాత్ముడు చెయ్యని ఘోరం లేదు, అయినా నిక్షేపంగా ఉన్నాడు. సంస్థను దోచుకుంటున్నాడు. అయినా వాడినే అందరూ నమ్ముతారు. ఇక నీతి, నిజాయితీకి స్థానం ఏది? ఈ విధంగా చాలా మంది అడుగుతారు, బాధపడతారు. దీనికి కారణం వ్యక్తిగతమైన అదృష్టం వల్ల వెలుగులోకి రావడం కాదు, పాపాత్ములకు యోగం పట్టడం. సామూహికమైన దురదృష్టం, సమాజం దుర్యోగం అనుభవించాల్సినప్పుడు దుర్మార్గునికి మంచి యోగం పడుతుంది. అప్పుడే అందర్నీ బాధించగలుగుతాడు. హిరణ్యాక్ష, హిరణ్యకశపుల మాట ఏమిటి. కనుక వ్యక్తిగతంగా బాధపడకూడదు. అనంతకాల చక్రంలో మంచి వాళ్ళకూ, చెడ్డవాళ్ళకూ యోగావయోగాలు సాధారణమైనవే.

## నవగ్రహ సంచార భాష్యాలు - 2008 - 2009

- వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాలు అధికం అవుతాయి.
- ప్రతికూల గ్రహస్థితి ప్రభావం వల్ల విడాకుల సంఖ్య అధికం అవుతుంది. ఆధిపత్య పోరులో స్త్రీలది పై చేయి అవుతుంది.
- ఆంధ్రప్రదేశ్‌లో కుగ్రామంలో సైతం భూముల ధరలు అకాశాన్ని అంటుతాయి.
- పాకిస్థాన్ అధ్యక్షుడు ముషారఫ్ గ్రహస్థితి తిరోగమనం.
- మహేందర్ సింగ్‌ధోని భారత క్రికెట్ టీం కెప్టెన్‌గా రాణిస్తాడు.
- అమెరికాలో డెమోక్రాట్స్ ముందంజ హిల్లరిక్లింటన్‌కు అఖండ రాజకీయ భవిష్యత్తు.
- ములాయాంసింగ్‌కు గడ్డుకాలమని గత సం॥ చెప్పిన జోస్యంలో మార్పులేదు.
- ఇండోనేషియాకు అరిష్టకాలం– సుమిత్ర దీవులకు తప్పని త్సునామీ ముప్పు.
- ఉత్తరప్రదేశ్‌లో భీభత్సకాండ,
- బంగ్లాదేశ్ ప్రబల శత్రు దేశంగా మారుతుంది.
- న్యాయస్థానానికి, చట్ట సభలకు విభేదాలు అన్ని హద్దులను దాటిపోతాయి.
- ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ సమీకరణాలు – మూడవ ఫ్రంట్ ఏర్పాటు.
- సమస్యల వలయంలో విశాఖ తీవ్ర అపశృతులు సంభవం.
- అమెరికా ఆర్థిక పరిస్థితి దివాళ దిశగా నడుస్తుంది.
- అమెరికా విదేశాంగ వ్యవహారాలు తీవ్ర విమర్శలకు గురి అవుతాయి.
- రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ బలం పుంజుకుంటుంది. అధికార ప్రాప్తి.
- కర్నాటకలో రాజకీయాలు వెగటు పుట్టిస్తాయి. అయోమయంలో జె.డి.ఎ.
- సమాజంలో వచ్చే ఆధునీకరణమైన మార్పులు చెడు ఫలితాల్నిస్తాయి. (ఎక్కువగా భారత్)
- ఉత్తరభారతదేశంలో భూ ప్రకంపనలు

✞ మెక్సికో దేశానికి ప్రకృతి భీభత్సాల వల్ల తీవ్ర నష్టం.
✞ కేంద్రంలో మారనున్న రాజకీయ సమీకరణాలు
✞ హోమియోపతి వైద్యానికి అత్యంత ఆదరణ.
✞ తోకచుక్క సందర్శనం.
✞ ఖేచర జీవులకు సంకటకాలం.
✞ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఊపు అందుకుంటుంది. రాజకీయ సమీకరణాలు మారతాయి. 2009సం॥లోపు కీలకమైన నిర్ణయాలు వెలువడుతాయి.
✞ హైదరాబాద్‌లో శాంతిభద్రతలకు పెనువిఘాతం గత సం॥ చెప్పిన ఈ జోస్యంలో మార్పులేదు.
✞ సోనియా, మన్మోహన్ సింగ్‌లు రాజకీయంగా కీలక నిర్ణయాలు.
✞ సచిన్ సెంచరీ ఫోబియాకు తెరపడుతుంది. జనులకు హర్షం క్రీడాభిమానులకు హర్షం.
✞ తమిళనాడులో విషాద దినాలు.
✞ అండర్‌వరల్డ్ ముఖ్యులకు ప్రతికూల కాలం.
✞ సచిన్, యువరాజ్, జహీర్, అనిల్ కుంబ్లే, రాబిన్ ఉతప్ప, గౌతమ్ గంభీర్, ఆర్.పి.సింగ్, శ్రీశాంత్,ఇర్ఫాన్‌పఠాన్, భట్, సంగార్కర్, వి.వి.ఎస్.లక్ష్మణ్ రాణిస్తారు.
✞ ఉమాభారతి రాజకీయ జీవితంలో సంచలన నిర్ణయాలు
✞ హెచ్చుమీరనున్న కిడ్నాప్ నేరాలు గత సంవత్సరం చెప్పిన ఈ జోస్యంలో మార్పులేదు.
✞ ఆధ్యాత్మిక యాత్రలలో అపశృతులు
✞ పంథామార్చుకుని నూతన రూపాల్లో ఉగ్రవాదం (భారత్‌లో)
✞ 'కళా'శాలల్లో రక్తపాతాలు ఎక్కువ అవుతాయి.
✞ విశాఖా నక్షత్రయుక్త కన్యా లగ్న జాతకుడు పర్వేజ్ ముషారఫ్ గ్రహస్థితి బాగాలేదు. భద్రతాపరమైన చిక్కులు సంభవం.
✞ బలపడనున్న భారత్, రష్యా సంబంధం (అనుబంధం)
✞ దళాల్ స్ట్రీట్‌లో బయల్‌పడనున్న సంఘవ్యతిరేక శక్తులు.
✞ సెన్స్‌లేని సెన్సెక్స్ పోకడ
✞ విమానరంగాన్ని శాసించనున్న విజయ్ మాల్యా
✞ ఏజన్సీ ప్రాంతాలలో పోలీసు మనుగడకు రాబోయే రోజుల్లో పెనుసవాళ్ళు.
✞ అమెరికా పూర్తి నియంత్రణలో పాక్.
✞ పాకిస్థాన్‌లో బయటపడనున్న బిన్‌లాడెన్ ఉనికి (లాడెన్ దొరకడు).
✞ భారత్ అమెరికా అణు ఒప్పందం అనివార్యం.
✞ పాలస్తీనా అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్‌కు ప్రతికూల కాలం.
✞ విదేశాలలో సైతం వినుతికెక్కనున్న విఘ్నేశ్వరుని మహిమలు
✞ లంకలో టైగర్లకు ప్రతికూల కాలం. సైన్యం ఆధిక్యత.
✞ ప్రభుత్వాలకు సవాళ్ళు కానున్న అంటువ్యాధులు (దక్షిణాదిలో)
✞ ఉగ్రవాద చర్య ఎక్కడైనా మూలం మాత్రం భాగ్యనగరంలోనే
✞ కాశ్మీర్ లోయలో శాంతి విషయంలో కేంద్రం ఘోరవైఫల్యం
✞ పెచ్చుమీరనున్న మిలిటెంట్ల ఆత్మాహుతి దాడులు (కాశ్మీర్‌లోయలో) సైనికుల కన్నా మాజీ సైనికులకే మహర్దశ (పాకిస్థాన్)
✞ రాజకీయాలలో రాహుల్ గాంధీ హవా.
✞ కేంద్రంలో లక్‌సభ ఎన్నికలు ఎప్పుడైనా! ఏకైక పెద్ద పార్టీగా అవతరించబోయేది కాంగ్రెస్సే.
✞ సాంప్రదాయాలను సమర్థించే శాస్త్రీయ అధారాలు దొరుకుతాయి.
✞ ముకుతాడు వేయలేని ఉల్ఫా ఉగ్రవాదం (అస్సాం) ముఖ్యులకు ప్రాణగండం.
✞ దక్షిణ రాష్ట్రాలలో బలపడనున్న బి.ఎస్.పి.
✞ గ్రహాల గుట్టురట్టుకు చేసే ప్రయత్నాలు విఫలం.
✞ శ్రీలంకలో తెరలేవనున్న ప్రచ్ఛన్న యుద్ధం. అమాయకుల బలిదానం.
✞ సైనిక స్థావరాలు పులుల హస్తగతం. (శ్రీలంకలో కొన్ని)
✞ సైనికాధికారులకు ప్రాణగండం (ఎయిర్ మార్షల్ గుణతిలకేకు భద్రతాపరమైన చిక్కులు)
✞ అమెరికాలో పదవులలో రాణించనున్న తెలుగు తేజాలు
✞ అపవిత్ర పొత్తులలో ఆశ్చర్యపడనున్న ఆంధ్రప్రజానీకం
✞ ప్రత్యేక తెలంగాణా అనివార్యం....
✞ మనుషుల చేతిలో అడవులు ధ్వంసం. జంతువుల చేతిలో ఊర్లు ధ్వంసం.
✞ సిద్ధాంతాలకు సమాధి అధికారమే పరమావధి (పార్టీల పోకడ)
✞ హాకీ క్రీడలో భారత్ ముందంజ.
✞ భారత్ అంతరిక్ష ప్రయోగాలలో అపశృతులు,
✞ అకాల ప్రకృతి వైపరీత్యాలతో కోస్తా విలవిల.
✞ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తలకెక్కనున్న సీతారాం ఏచూరి.
✞ విలాస్‌రావ్ దేశ్‌ముఖ్‌కు సొంత మనుషుల వల్లే చికాకులు.

- పాకిస్థాన్ ముఖ్యపట్టణాలలో రాజకీయనేతలపై దాడులు.
- పెరగనున్న బంగారం ధర వినియోగం.
- వైద్యం, అకౌంటింగ్, న్యాయరంగాలలో అమెరికాలోనూ తెలుగువారి ముందంజ. (రాజకీయ పదవులు.)
- దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్‌మండేలా అనారోగ్యం, తీవ్ర ఆందోళనకరం.
- నారావారి నోట తెలంగాణా మంత్రాలు వినబడతాయి.
- పశ్చిమ రాష్ట్రాలలో బలపడనున్న మావోయిస్టులు.
- భారత్‌కు మరింత తలనొప్పిగా మారనున్న మయంనార్, బంగ్లాదేశ్, సరిహద్దు ఉగ్రవాదం.
- పాక్‌లో మానవ బాంబులు ఇక విద్యార్థులే!
- పోలీసుల, ప్రభుత్వ అధికారుల ప్రాణాలకు (వేలసంఖ్యలో) పాక్‌లో పొంచి వున్న మానవ బాంబులముప్పు.
- బట్టబయలు కానున్న పాక్, అమెరికాల లోపాయికారి ఒప్పందాలు.
- చత్తీస్‌ఘడ్ ప్రభుత్వానికి న్యాయపరమైన చిక్కులు.
- బంగ్లాదేశ్ పాక్ ఆఫ్ఘన్‌లలో ఘోర రైలు ప్రమాదాలు.
- ఇజ్రాయెల్ ప్రధాని ఎహుద్‌అల్మర్ట్ కు భద్రతా సంబంధమైన చికాకులు.
- రాజకీయాలలోకి తిరిగి రామనామం (రాముడు)
- ప్రపంచానికి మరిన్ని లాడెన్ జీహాద్ సందేశాలు.
- ప్రాంతీయ పార్టీలకు అనివార్యమవనున్న ఆధిపత్య పోరు.
- నైజీరియా అధ్యక్షుడు బెతెప్లికాకు భద్రతకు సంబంధించిన చికాకులు.
- విఫలం కానున్న అల్‌ఖైదా దాడులు. (అమెరికా, బ్రిటన్)
- స్టాలిన్ గ్రహస్థితి ముందంజలో ఉంది.
- హిమాలయాలలో ప్రాణనష్టం.
- అంతర్యుద్ధాలతో ఇరాక్ అతలాకుతలం.
- ఇరాక్‌లో స్తంభించనున్న ప్రభుత్వ ప్రక్రియలు.
- కాందహార్‌లో కదం తొక్కనున్న తాలిబన్ తీవ్రవాదులు.
- చైనాలో కార్మికుల ఆర్తనాదాలు.
- ఆయుర్వేదానికి అగ్రతాంబూలమివ్వనున్న విదేశీ వైద్యులు.
- కేరళలో ఎర్రజెండాకు తుప్పు మరకలు.
- పార్టీలో ముఖ్య వ్యక్తులకు (విజయన్) ముఖ్యమంత్రికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుతాయి. (కేరళ)
- ఎన్నికల అనంతరం మోడీ రాజ్‌నాథ్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం. (గుజరాత్‌లో)
- ఇరాక్ ప్రధానిని పదవీచ్యుతున్ని చేయడానికి అమెరికా చేసే కుట్రలు బట్టబయలవుతాయి. (అల్‌మాలిక్).
- ఆఫ్ఘన్ నుంచి భారీగా మాదక ద్రవ్యాలు ఎగుమతి అవుతాయి. (భారత్‌లోనికి).
- ఆఫ్ఘన్ రాజకీయాలలో అమెరికా జోక్యం అధికం.
- మెక్సికో పట్టణానికి ప్రకృతి శాపాలు.
- సంక్షోభంలో ఎల్.టి.టి.ఇ తిరోగమనంలో ప్రభాకరన్ గ్రహస్థితి.
- భారతదేశంలో అల్‌ఖైదా దాడులు.
- పాకిస్థాన్‌లో అల్లకల్లోలం వల్ల భారత్‌కు కూడా ఇబ్బందికరమైన పరిణామంగా మారుతుంది.
- భారతదేశంలో తీవ్రవాద దాడులు
- ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి మాయావతి, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు భద్రతాపరమైన చిక్కులు.
- పాకిస్థాన్‌లో ప్రముఖులపై దాడులు కొనసాగుతాయి. ఆత్మాహుతి దాడులు మరిన్ని జరుగుతాయి.
- శ్రీలంకలో తీవ్ర సంక్షోభం ఎదుర్కొన్న ఎల్.టి.యి. అగ్రనాయకులకు ముప్పు. గత సంవత్సరం చెప్పిన ఈ జోస్యంలో ఏ మార్పు లేదు.
- బ్రిటన్‌లో లేబర్ పార్టీకి గడ్డుకాలం అధికార వియోగం.
- అకస్మాత్తుగా టెర్రరిస్టులు విరుచుకుపడతారు. (భారత్, బ్రిటన్)
- తెలుగుదేశం పార్టీకి అగ్నిపరీక్షా కాలం.
- ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడుగారికి భద్రతపరమైన చిక్కులు. ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవల్సిన పరిస్థితి.
- అమెరికాలో డెమోక్రట్స్ ముందంజ.
- మార్క్సిస్ట్ పార్టీలో సిద్ధాంతపరమైన విభేదాలు.
- దక్షిణ భారతంలో బి.జె.పి. బలం పుంజుకుంటుంది.
- ఢిల్లీ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్ గ్రహస్థితి బాగాలేదు. అధికార వియోగం.
- రాజకీయ ముఖచిత్రం నుండి అదృశ్యమవనున్న కొందరు రాజకీయ ప్రముఖులు.

- రికీపాంటింగ్‌కు ఇంకా కొనసాగనున్న అపఖ్యాతి.
- ప్రవాస భారతీయులకు మరింత ఇక్కట్లు.
- క్రికెట్‌లో రాజకీయాలకు తెరపడదు. అంపైర్ల పక్షపాత ధోరణి కొనసాగుతుంది.
- క్రికెట్‌లో ఆస్ట్రేలియాకు చేదు అనుభవాలు.
- రావల్‌పిండీలో ఆత్మాహుతిదాడులు. భయం నీడలో జనం.
- అనిల్‌కుంబ్లేకు అఖండఖ్యాతి.
- వి.వి.యస్. లక్ష్మణ్ గొప్పగా రాణిస్తారు.
- తెలంగాణా ఉద్యమం తీవ్రంగా బలపడుతుంది.
- జలచర, ఖేచర, భూచర ప్రాణులలో వింత, విచిత్ర మార్పులు.
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారి గ్రహస్థితి బాగుంది. భద్రతపరమైన ఇబ్బందులు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవల్సిన పరిస్థితి.

**గమనిక- జ్యోతిష్యశాస్త్ర ధర్మాన్ని అనుసరించి ఏ వ్యక్తి జాతకం నందు ఆయుః ప్రమాణాన్ని పరిశీలించడం లేదు.**

## 1.8.2008 కేతుగ్రస్త కృష్ణవర్ణ దక్షిణ గోళ అపసవ్య సూర్యగ్రహణం

కర్కాటకరాశిలో పుష్యమి ఆశ్లేష నక్షత్రాలలో ఈ గ్రహణం ఏర్పడుతుంది. భారత కాలమానం ప్రకారం గ్రహణ సమయం సా. 4.28 నుండి సా. 6.08 వరకు ఈ గ్రహణం న్యూయార్క్‌లో సా.5.21 .07 నుండి 7.21.07 వరకు కనిపిస్తుంది. 12 రాశుల వారు గ్రహణ శాంతి ప్రక్రియలు చేయించాలి. పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, ఆశ్లేష,జ్యేష్ఠ, రేవతి నక్షత్రముల వారు కర్కాటకరాశిలో జన్మించిన వారు విశేష గ్రహణశాంతి చేయించవలెను. ఈగ్రహణ ప్రభావం వల్ల కెనడా, గ్రీన్‌ల్యాండ్, సెంట్రల్ ఆర్కెటిక్, రష్యా, మంగోళియా, చైనా దేశాలకు అరిష్టకాలం.

## 16.8.2008 రాహుగ్రస్త పింగళవర్ణ ఉత్తరగోళ అపసవ్య చంద్రగ్రహణం

మకర కుంభరాశులలో ధనిష్ఠా నక్షత్రంలో ఈ గ్రహణ ఏర్పడుతుంది. భారతకాలమాన ప్రకారం ఈ గ్రహణ సమయం రా. 1.04 నుండి తె.4.17 వరకు ఉంటుంది. ఈ గ్రహణం న్యూయార్క్‌లో 15.36.7 నుండి 18.44.16 సె॥ వరకు కనిపిస్తుంది. ధనిష్ఠ, చిత్త, మృగశిరా నక్షత్రముల వారు, మకర, కుంభరాశుల వారు విశేష గ్రహణ శాంతి చేయించుకొనువలెను. 12 రాశుల వారు సామాన్య గ్రహణ శాంతి చేయించుకోవాలి. ఈ గ్రహణ ప్రభావం వల్ల సౌత్ అమెరికా, న్యూజిలాండ్, సౌత్ ఆఫ్రికా,భారత్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా దేశాలకు అరిష్టకాలం.

## 26.1.2009 రాహుగ్రస్త కృష్ణవర్ణ దక్షిణగోళ కేతుగ్రస్త సవ్యసూర్యగ్రహణం

ఈ గ్రహణం మకరరాశిలో శ్రవణా నక్షత్రంలో ఏర్పడుతుంది. భారతకాలమాన ప్రకారం ఈ గ్రహణ సమయం మ.2.44 నుండి సా.4.02 వరకు ఉంటుంది. న్యూయార్క్ సమయాన్ని అనుసరించి 1గం॥ 2ని॥ 30సె॥ నుండి 4 గం॥54 ని॥44సె॥ వరకు ఉంటుంది. ఈ గ్రహణ ప్రభావం వలన దక్షిణ భారతదేశానికి అరిష్టకాలం. మకరరాశి వారు శ్రవణం,హస్త, రోహిణి నక్షత్రముల వారు విశేష గ్రహణ శాంతి చేయించుకోవాలి. 12 రాశుల వారు సామాన్య గ్రహణ శాంతి చేయించుకోవాలి.

## వాస్తు కర్తరీ



ది.4.5.2008 సోమవారం చైత్ర బహుళ అమావాస్య నుండి ది.28.5.2008 బుధవారం వైశాఖ బహుళ అష్టమి వరకు వాస్తు కర్తరి. ఈ సమయంలో గృహనిర్మాణ, గృహప్రవేశ, వడ్రంగి పనులు నిషిద్ధము.

## తుంగభద్రానదీ పుష్కరం

10.12.2008 తుంగభద్రానదీ పుష్కరం ప్రారంభమై 21.12.2008 వరకు పుష్కరకాలము ఉండును. తుంగభద్రానదీ తీరప్రాంత వాసులు ఈ కాలంలో ఎట్టి శుభకార్యాలు నిర్వహించరాదు. 9.12.2008 రాత్రి 1.20ని॥ గురువు మకరరాశి ప్రవేశము చేయుట చేత ఈ పుష్కరాలు సంప్రాప్తమవుతాయి.

